# ద చర్చ్ ఆఫ్ ద నజరేన్

# మాన్యువల్

2017 - 2021

CHURCH OF THE NAZARENE
HOLINESS UNTO THE LORD

Church of the Nazarene Manual
(*Telugu*)

# ద చర్చ్ ఆఫ్ ద నజరేన్

## మాన్యువల్

2017-2021

చరిత్ర
రాజ్యాంగం
పరిపాలన
సంస్కారాలు, ఆచారాలు

**సంఘ రాజ్యాంగం, క్రైస్తవ ప్రవర్తన ఒడంబడిక**

(1-99 సిరీస్)

**స్థానిక పరిపాలన**

(100 సిరీస్)

**జిల్లా పరిపాలన**

(200 సిరీస్)

**సాధారణ పరిపాలన**

(300 సిరీస్)

**ఉన్నత విద్య**

(400 సిరీస్)

**పరిచర్య, క్రైస్తవ సేవ**

(500 సిరీస్)

**న్యాయబద్ధ నిర్వహణ**

(600 సిరీస్)

**సంస్కారాలు, ఆచారాలు**

(700 సిరీస్)

**నజరేన్ అంతర్జాతీయ యువత** (యూత్ ఇంటర్నేషనల్)

**నజరేన్ అంతర్జాతీయ పరిచర్యలు** (మిషన్స్ ఇంటర్నేషనల్)

**సండే స్కూల్, అంతర్జాతీయ శిశ్వత్వపు పరిచర్యలు** (డిసైపుల్ షిప్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్)

(800 సిరీస్)

**పత్రాలు**

(800 సిరీస్)

**అనుబంధం**

(900 సిరీస్)

CHURCH OF THE NAZARENE MANUAL - TELUGU
Copyrights 2018
Church of the Nazarene
Published by the authority of the Twentyninth General Assembly held in
Indianapolis, Indiana, USA, 25-29 June 2017

Edition 2017-2021

Copies 75

Editing Committee
DEAN G. BLEVINS
STANLEY J. RODES
TERRY S. SOWDEN
JAMES W. SPEAR
DAVID P. WILSON

Published by
Nazarene Holiness Literature
#3,4th Cross, 2nd Main
Horamavu Main Road
Dodda Banswadi
BANGALORE -560043
Email: holinessliterature@nazareneindia.org

Literature Coordinator
Vinod Jaykumar Tode
16, Natraj Housing Society
Behind Rainbow Market
Gorewada, Nagpur- 440 013
Email: vtode@nazareneindia.org
Mobile: 7620486514, 9326211064

Printed and bound in India by
GS Media, Secunderabad 500 067
E-mail: printing@ombooks.org

# విషయసూచిక


ముందుమాట 7

**భాగం I**
చారిత్రాత్మక ప్రకటన 11

**భాగం II**
సంఘ రాజ్యాంగం 23

**భాగం III**
క్రైస్తవ ప్రవర్తన ఒప్పందం 45

**భాగం IV**
సంఘ పరిపాలన (CHURCH GOVERNMENT) 65

**భాగం V**
ఉన్నత విద్య 195

**భాగం VI**
క్రైస్తవ సేవ, పరిచర్య 201

**భాగం VII**
న్యాయ సంబంధ పరిపాలన 257

**భాగం VIII**
సంఘ సంస్కారాలు, విధులు 273

**భాగం IX**
అధికార పత్రం & పరిచర్య ప్రణాళికలు/రాజ్యాంగం/నియమాలు 297

**భాగం X**
పత్రాలు 299

**భాగం IX**
అనుబంధం 305

# ముందుమాట

దేశాలలో క్రీస్తుని పోలిన శిష్యులను తయారు చెయ్యడం ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ లో కర్తవ్య పరిచర్య ప్రకటన.

ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ అంతర్భాగ విలువలు – క్రైస్తవ్యం, పరిశుద్ధత, పరిచర్యపూరితం.

చర్చ్ ఆఫ్ ద నజరేన్ యొక్క ఏడు *గుణలక్షణాలు* – అర్ధవంతమైన ఆరాధన, వేదాంత పొందిక, ఉద్రేకపూరిత సౌవార్తీకరణ, ఉద్దేశ పూరిత శిష్యత్వం, సంఘ అభివృద్ధి, పరివర్తక నాయకత్వం, నిశ్చితమైన కరుణ

"ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రాథమిక ఉద్దేశం – లేఖనాలలో పేర్కొనబడిన విధంగా క్రైస్తవ పరిశుద్ధతను పరిరక్షించడమూ, ప్రచురించడమూ ద్వారా దేవుని రాజ్యాన్ని ముందుకు తీసుకొనివెళ్ళడం."

"ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ విశేషమైన ఉద్దేశాలు – 'పరిశుద్ధ క్రైస్తవ సహవాసం, పాపుల పరివర్తన, విశ్వాసులు పూర్ణంగా పరిశుద్ధపరచబడడం, పరిశుద్ధతలో వారు పెంపొందించబడడం, ఆదిమ కొత్తనిబందన సంఘంలో బయలుపడిన సరళత, ఆత్మీయ శక్తి, ప్రతీ వ్యక్తికీ సువార్త ప్రకటన." (19)

ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ లోకమంతటిలో సువార్త ప్రకటన, బోధల ద్వారా దేవుని రాజ్య విస్తరణ కోసం ఒక సాధనంగా సేవ చెయ్యడానికి ఉనికి కలిగి ఉంది. పాపుల పరివర్తన, విశ్వాసంలో వెనుకంజవేసిన వారిని పునరుద్ధరించడం, విశ్వాసులు పూర్ణంగా పరిశుద్ధపరచబడడం ద్వారా లేఖనాలలో పేర్కొనబడిన విధంగా క్రైస్తవ పరిశుద్ధతను పరిరక్షించడమూ, ప్రకటించడమూ ద్వారా దేవుని రాజ్యాన్ని ముందుకు తీసుకొనివెళ్ళడం స్పష్టంగా నిర్వచించబడిన మా నియామకం.

మా లక్ష్యం ఆత్మీయం, "మీరు వెళ్లి సర్వదేశాలను శిష్యులనుగా చేయడానికి" అని ప్రభువు ఇచ్చిన గొప్ప ఆజ్ఞకు స్పందనగా సౌవార్తీకరణ చెయ్యడం" (మత్తయి 28:19; సరిపోల్చండి – యోహాను 20:21. మార్కు 16:15). సిద్ధాంత సంబంధ

విశ్వాస సిద్ధాంతాలూ, కాలంచేత పరీక్షించబడిన నైతికత, జీవిత విధానం ప్రమాణాలతో సహా అంగీకరించిన విధానాలూ, పద్ధతుల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చునని మేము విశ్వసించుచున్నాము.

ఈ 2017–2021 మాన్యువల్ సంకలనంలో సంక్షిప్త 'చారిత్రాత్మక సంఘ ప్రకటన'; మన విశ్వాస ప్రమాణాలూ, సంఘం గురించిన మన అవగాహనా, పరిశుద్ధ జీవితం కోసం క్రైస్తవ ప్రవర్తన ఒడంబడికా, నిర్వహణ, పరిపాలన సూత్రాలూ, సమకాలీన సమాజంలోని కీలక అంశాలను పరిష్కరించే క్రైస్తవ ప్రవర్తన ఒడంబడికా, స్థానిక, జిల్లా, సాధారణ సంఘ నిర్వహణను పరిష్కరించే సంఘ పరిపాలన విధానాలనూ నిర్వచించే 'సంఘ రాజ్యాంగం' ఉంటుంది.

ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ కు సంబంధించి సిద్ధాంత సూత్రీకరణ, చట్టాలను తయారు చెయ్యడంలో జనరల్ అసెంబ్లీ (సాధారణ సమావేశం) సర్వోన్నత సంస్థ. 25–29, జూన్ 2017, ఇండియానా పోలిస్, ఇండియానా, అమెరికాలో జరిగిన ఇరవయ్యి తొమ్మిదవ సాధారణ అసెంబ్లీకు చెందిన సంఘాధికారులూ, సాధారణ ప్రతినిధుల నిర్ణయాలూ, తీర్పులూ ఈ మాన్యువల్ లో ఉన్నాయి. అందువల్ల కార్యార్థంకోసం అధికారపూరిత మార్గదర్శకునిగా ఉంది. ఎందుకంటే ఇది అధికారపూరిత విశ్వాస ప్రకటన గానూ, సంఘ అభ్యాసంగానూ ఉంది. లేఖనాల ఉపదేశాలతో స్థిరంగా ఉంది. ప్రతీ చోట ఉన్న మా ప్రజలు సిద్ధాంత సూత్రాలనూ, మార్గదర్శకాలనూ అంగీకరించాలనీ, దానిలోని పరిశుద్ధ జీవితానికి సహకరించాలని ఎదురు చూస్తున్నాము. ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘ సభ్యత్వ ప్రమాణాలను నియమం ప్రకారం స్వీకరించిన తరువాత ఈ విధంగా చెయ్యడంలో వైఫల్యం చెందినట్లయితే వారు సంఘ సాక్ష్యాన్ని పాడు చెయ్యడం, మనసాక్షిని అతిక్రమించడం, నజరేనులు అని పిలువబడే ప్రజల సహవాసాన్ని విచ్ఛిన్నం చేసిన వారవుతారు.

ద చర్చ్ ఆ ద నజరేన్ యొక్క ప్రభుత్వం విలక్షణమైనది. సంఘ సంబంధ నిర్మాణంలో ప్రాతినిధ్యంతో కూడుకొన్నది – ఇది బిషప్పు పాలన సంబంధమైనదీ లేదా సమాజ సంబంధమైనదీ కాదు. ఎందుకంటే సంఘానికి సంబంధించిన పర్యాలోచనా, చట్టాలు చేసే సంఘ విభాగాలలో సాధారణ ప్రజలకూ, సంఘాధికారులకూ సమాన అధికారం ఉంది, వాంఛనీయమైనా, సమర్థవంతమైనా అధికార సమతుల్యత ఉంది. సంఘంలో భాగస్వాములు కావడానికీ, సేవచేయ్యడానికీ అవకాశంగా మాత్రమే దీనిని మేము చూడడం లేదు గానీ సంఘాధికారులూ, సాధారణ ప్రజలకు సంబంధించి ఇది ఒక భాద్యత అని మేము చూస్తాము.

సమర్పణా, ఖచ్చితమైన ఉద్దేశమూ ప్రాముఖ్యమైనవి. అయితే విధానాలూ, పద్ధతుల విషయంలో సాధారణంగా అంగీకరించిన జ్ఞాన వంతులూ వివేకవంతులూ రాజ్యాన్ని వేగంగా ముందుకు తీసుకొని వెళ్తారు, క్రీస్తు కోసం తమ సాక్ష్యాన్ని వృద్ధి చేస్తారు. అందుచేత ఈ మాన్యువల్ తో పరిచయాన్ని కలిగియుండాల్సిన కర్తవ్యం మా సభ్యుల మీద ఉంది – సంఘ చరిత్ర, ఆదర్శవంతమైన నజరేన్ సిద్ధాంతాలూ, నైతిక అభ్యాసాలూ తెలుసుకొని ఉండాలి. ఈ కాగితాలలో ఉన్న ఆదేశాలన్నిటికి అంటిపెట్టుకొని యుండడము దేవునికీ, సంఘానికీ నమ్మకంగా ఉండేలా సంఘాధికారులను తర్ఫీదు చేస్తాయి, మా ఆత్మీయ ప్రయత్నాలలో కార్యసాధకతా, సామర్ధ్యతలను వృద్ధిచేస్తాయి.

పరిశుద్ధాత్మ చేత ప్రకాశించబడిన బైబిలు మా సర్వోత్కృష్ట మార్గదర్శినిగా, అధికారపూరిత అంగీకారం పొందిన విశ్వాస ప్రకటన, అభ్యాసము, సంఘనిర్మాణముగా మా మాన్యువల్ తో నూతన నాలుగు సంవత్సరాల కాలంకోసం సంతోషంతోనూ, ప్రభువైన యేసుక్రీస్తులో అచంచలమైన విశ్వాసంతోనూ ఎదురుచూస్తున్నాము.

ద బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంటులు (సాధారణ సూపరింటెండెంటుల బోర్డు)
యూగెనియో ఆర్. డ్వార్టే
డేవిడ్ డబ్ల్యూ. గ్రేవ్స్
డేవిడ్ ఎ. బుసిక్
గుస్టావో ఎ. క్రోకర్
ఫిలిమో ఎం. చాంబో
కార్లా డి. సన్‌బెర్గ్

# భాగం I

# చారిత్రాత్మక ప్రకటన

## చారిత్రాత్మక ప్రకటన

చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రభువైన క్రీస్తు 'ఏక, పరిశుద్ధ, సార్వత్రిక, అపోస్తలుల' సంఘంలోని భాగం అని తనను తాను ఒప్పుకొంటుంది. పాతనిబంధన, కొత్తనిబంధనలలోనూ, తరతరాలుగా దేవుని ప్రజలద్వారా నమోదు అయిన దేవుని ప్రజల చరిత్రనూ, క్రీస్తు సంఘానికి చెందిన ఎటువంటి వ్యక్తీకరణ అయినా దానిని తనదిగా హత్తుకొంటుంది. మొదటి ఐదు క్రైస్తవ శతాబ్దాల సార్వత్రిక ప్రమాణాలను తన సొంత విశ్వాస వ్యక్తీకరణలుగా స్వీకరిస్తుంది. దేవుని వాక్యాన్ని బోధించడంలోనూ, పరిశుద్ధ ఆచారాలను అమలుపరచడంలోనూ, అపోస్తలుల విశ్వాసం, ఆచరణల పరిచర్యను నిర్వహించడంలోనూ, క్రీస్తును పోలిన జీవితం, సేవల క్రమశిక్షణలను మనసులో చొప్పించడంలోనూ చారిత్రాత్మక సంఘంతో తననుతాను ఐక్యపరచుకొంటుంది. పరిశుద్ధ జీవితానికైన వాక్యసంబంధ పిలుపును లక్ష్యపెట్టే పరిశుద్ధులతో ఇది ఏకీభవిస్తుంది. సంపూర్ణ పవిత్రీకరణ వేదాంతం ద్వారా ఇది ప్రకటిస్తుంది.

మా క్రైస్తవ వారసత్వం 16వ శతాబ్దం ఇంగ్లీషు సంస్కరణ, 18వ శతాబ్దం వెస్లీ ఉజ్జీవంల ద్వారా మధ్యవర్తిత్వం పొందింది. జాన్ వెస్లీ, చార్లెస్ వెస్లీల బోధనల ద్వారా ఇంగ్లాండ్, స్కాట్లాండ్, ఐర్లాండ్, వేల్స్ అంతటా ప్రజలు తమ పాపల నుండి రక్షించబడి క్రైస్తవ సేవకోసం స్ఫూర్తిదాయక ప్రోత్సాహం పొందారు. ఈ ఉజ్జీవంలో

సాధారణ ప్రజల బోధలూ, సాక్ష్యాలూ, క్రమశిక్షణ, "సమాజాలు," "తరగతులు," "బృందాలు"గా పిలువబడే చిత్తశుద్ధిగల శిష్యుల సమూహాలూ ప్రస్ఫుట లక్షణాలుగా కనిపించాయి. వెస్లీయన్ ఉజ్జీవ వేదాంత సరిహద్దుగుర్తులలో: విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడడం, పరిశుద్ధపరచబడడం లేదా క్రైస్తవ సంపూర్ణత, అదే విధంగా విశ్వాసం ద్వారా కృపచేత; కృపా నిశ్చయతకు ఆత్మ సాక్ష్యం. జాన్ వెస్లీ విశిష్టమైన తోడ్పాటులో సంపూర్ణ పవిత్రీకరణ మీద నొక్కివక్కాణించడం జరిగింది. క్రైస్తవ జీవితానికి ఇది దేవుని కృపగల ఏర్పాటు. ఆయన ఉద్ఘాటన ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. ఉత్తర అమెరికాలో 1784 సంవత్సరంలో "ఖండాన్ని సంస్కరించడానికీ, ఈ భూభాగాలన్నిటి మీద ఆత్మీయ పవిత్రతను విస్తరించడానికీ" మెథడిస్ట్ ఎపిస్కోపాల్ (బిషప్పు పాలనసంబంధ) సంఘం నిర్వహించబడింది.

19 వ శతాబ్దం మధ్యభాగంలో క్రైస్తవ పవిత్రతమీద నూతన ఉద్ఘాటన ఇవ్వడం జరిగింది. బోస్టన్ లోని మసాసుసెట్స్ నందు "గైడ్ టు క్రిష్టియన్ పెర్ఫెక్షన్" సంపాదకుడుగా తిమోతి మెరిట్ దీనికి సంబంధించి ఆసక్తిని రేకెత్తించాడు. పరిశుద్ధత బోధను వృద్ధిచెయ్యడం కోసం ఫీబే పాల్మర్ న్యూ యార్క్ నగరంలో మంగళవారం సమావేశాన్ని నడిపించాడు. ప్రముఖమైన ప్రసంగీకుడు, రచయిత, సంపాదకుడుగా మారాడు. 1867 సంవత్సరంలో బోధకులైన జె. ఉడ్, జాన్ ఇన్స్కిప్, ఇతరులు న్యూజెర్సీ వైన్ యార్డ్ నందు సుదీర్ఘ మైన పరిశుద్ధత శిబిరాల మొదటి సమావేశాలు నిర్వహించడంలో చొరవ చూపారు. ఇవి ప్రపంచ వ్యాప్తంగా పరిశుద్ధత కోసం వెస్లీ అన్వేషణను పునరిద్ధరింప చేసాయి. వెస్లీ మెథడిస్టులూ, ఫ్రీ మెథడిస్టులూ, సాల్వేషన్ ఆర్మీ వారూ, మెన్నోనైట్ లోని కొందరూ, బ్రదరన్ వారూ, క్వేకర్సూ క్రైస్తవ పవిత్రతను ఉద్ఘాటించి చెప్పారు. సువార్తీకులు ఈ ఉద్యమాన్ని జర్మనీ, యునైటెడ్ కింగ్ డమ్, స్కాండినేవియా, ఇండియా, ఆస్ట్రేలియా దేశాలకు తీసుకొని వెళ్ళారు. ఈ ప్రయత్నంనుండి నూతన పవిత్రత సంఘాలు ఆరంభం అయ్యాయి. వీటిలో చర్చ్ ఆఫ్ గాడ్ (ఆండెర్సన్, ఇండియానా, యు.ఎస్.ఎ), పవిత్రత సంఘాలు, అర్బన్ మిషనులు, మిషనరీ సహవాసాలు ఉన్నాయి. వీటిలో అనేకమైన వాటిని ఒకే ఒక పవిత్రత సంఘంలోనికి ఐక్యపరచాలనే ప్రేరణలోనుండి చర్చ్ ఆఫ్ ద నజరేన్ జన్మించింది.

## పవిత్రతలో ఐక్యత

ఫ్రెడ్ హిల్లెరి 1887 సంవత్సరంలో పీపుల్స్ ఇవాంజెలికల్ సంఘాన్ని (ప్రొవిడెన్స్, రోడే ద్వీపం) నిర్వహించాడు. తరువాత మిషన్ సంఘం (లిన్, మసాచుసెట్స్)

1888 లో ఆరంభం అయ్యింది. 1890 సంవత్సరంలో వారూ, మరో ఎనిమిది నూతన ఇంగ్లాండ్ సహవాసాలూ సెంట్రల్ ఇవాంజెలికల్ పరిశుద్ధ సమితిని ఏర్పరచాయి. అన్నా ఎస్. హాన్స్కం 1892 లో అభిషేకించబడింది. నజరేన్ సంతతిలో ఈమె అభిషేకం పొందిన మొట్టమొదటి స్త్రీ పరిచారకురాలు. 1894-95 సంవత్సరంలో, న్యూయార్క్ లోని బ్రూక్లిన్ లో విలియం హోవార్డ్ హూపిల్ మూడు పరిశుద్ధ సమాజాలను నిర్వహించాడు. ఫలితంగా అసోసియేషన్ ఆఫ్ పెంటెకోస్టల్ చర్చస్ ఆఫ్ అమెరికా ఏర్పడింది. "పెంతెకోస్తు" అను పదం వీరికీ, నజరేన్ వ్యవస్థాపకులకూ "పరిశుద్ధత"కు పర్యాయపదం. హిల్లెరి, హూపిల్ గుంపులు 1896 లో కలిసిపోయాయి. భారతదేశంలో పరిచర్య స్థిరపడింది (1899). కేప్ వెర్దేలో (1901) సంవత్సరం ఆరంభం అయ్యింది. మిషను పరిచర్య ముఖ్య కార్యనిర్వహణాధికారి, హిరం రేనాల్డ్స్ కెనడాలో (1902)లో సమావేశాలు నిర్వహించాడు. ఈ గుంపు నోవాస్కోషియా, కెనడా నుండి 1907 లో లోవాకు చేరింది.

రాబర్ట్ లీ హారిస్ 1894లో కొత్తనిబంధన చర్చ్ ఆఫ్ క్రైస్ట్ (మిలాన్, టెన్నెస్సీ) ని విర్వహించాడు. ఆయన చనిపోయిన తరువాత ఆయన సతీమణి, మేరి లీ కాగిల్, 1895 లో దీనిని పశ్చిమ టెక్సాస్ కు విస్తరించింది. సి.బి.జెర్నిగన్ 1901 లో మొదటి స్వతంత్ర పరిశుద్ధ సంఘాన్ని (వాన్ ఆలస్ట్యెయిన్, టెక్సాస్) ఆరంభించింది. 1904 లో ఈ సంఘాలన్నీ రైసింగ్ స్టార్, టెక్సాస్ లో విలీనమై హోలినెస్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఏర్పరచాయి. 1908 సంవత్సరం నాటికి జార్జియా నుండి న్యూ మెక్సికో వరకూ విస్తరించింది, వెలివేయబడినవారికీ, అవసరంలో ఉన్నవారికీ పరిచర్య చేస్తూ, అనాధలు, అవివాహిత తల్లలకు సహాయం చేస్తూ, ఇండియా, జపాన్ లలో ఉన్న కార్మికులతో సంబంధాన్ని పెంచుకొంటూ వచ్చింది.

ఫినేహాస్ ఎఫ్. బ్రేసీ, జోసెఫ్ పి. విండే మరొక 100 మంది 1895 సంవత్సరంలో చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఏర్పాటు చేసారు. విశ్వాసం ద్వారా పవిత్రపరచబడిన క్రైస్తవులు క్రీస్తు మాదిరిని అనుసరించాలనీ, పేదలకు సువార్త ప్రకటించాలనీ నిర్ణయించారు. ఆత్మల రక్షణ, అవసరతలో ఉన్నవారికి సాయం కోసం క్రీస్తుని పోలిన పరిచర్యలకు తమ సమయం ఇవ్వాలనీ, దానం చెయ్యాలనీ వారు విశ్వసించారు. ద చర్చ్ ఆఫ్ నజరేన్ తన పరిచర్యను ప్రధానంగా అమెరికా పశ్చిమ తీరానికి విస్తరించింది, కొన్ని సమావేశాలను అమెరికాలోని ఇల్లినొయిస్ అంత దూరంగా తూర్పు ప్రాంతంలో ఏర్పాటు చేసారు. వారు భారత దేశంలోని కలకత్తాలో స్వదేశీయ మిషను పరిచర్యను ఆరంభించారు.

1907 సంవత్సరం అక్టోబర్ మాసంలో ది అసోసియేషన్ ఆఫ్ పెంటెకోస్టల్ చర్చెస్ ఆఫ్ అమెరికా, ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంయుక్తంగా చికాగో, ఇల్లినోయిస్ లో సంఘపర హక్కులతో పర్యవేక్షకత్వాన్ని సమతౌల్యం చెయ్యడంలో సంఘ పాలనను రూపొందించడానికి హాజరయ్యారు. పర్యవేక్షకులు (సూపరింటెండెంటులు) స్థాపించబడిన సంఘాలను ప్రోత్సహిస్తూ, వాటిని గురించిన శ్రద్ధతీసుకొంటూ, వాటిని నిర్వహిస్తూ, నూతన సంఘాలను ప్రోత్సహించవలసి ఉంది. అయితే పూర్తిగా నిర్వహించబడుతున్న సంఘాల స్వతంత్ర చర్యలలో అంతరాయం కలిగించకూడదు. హోలీనెస్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటి సర్వసభ్యసమావేశం రెండు సంస్థలనుండి వచ్చిన ఒక పేరును: పెంటెకోస్టల్ చర్చ్ ఆఫ్ నజరేన్ ను స్వీకరించింది. బ్రేసీ, రేనాల్డ్స్ జనరల్ సూపరింటెండెంటులుగా ఎన్నిక చెయ్యబడ్డారు.

1908 సంవత్సరం సెప్టెంబర్ లో పెంటెకోస్టల్ నజరేనులతో కలిసి హెచ్. జి.ట్రంబార్ నాయకత్వంలో పెన్సిల్వేనియా కాన్ఫరెన్సు ఆఫ్ హోలీనెస్ క్రిష్టియన్ చర్చ్ నిర్వహించబడింది.

అక్టోబర్ లో టెక్సాస్, పైలట్ పాయింట్ లో రెండవ సాధారణ సమావేశం (జనరల్ అసెంబ్లీ) జరిగింది. దీనిలో జనరల్ కౌన్సిల్ ఆఫ్ హోలినెస్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ పాల్గొంది. మంగళ వారం 13 అక్టోబర్ న ఆర్.బి.మిచ్చుం ప్రతిపాదించగా సి.డబ్ల్యు. రూత్ దానిని బలపరచారు: “రెండు సంఘాల ఐక్యత ఇప్పుడు నెరవేర్చబడాలి” ఈ ఫలితం కోసం బ్రేసీ నిరంతర ప్రయాస చూపాడు. ఉదయం 10.40 గంటలకు అత్యంత ఉత్సాహం మధ్యలో చెయ్యబడిన ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

జె.ఓ.మాక్ లుర్కన్ నాయకత్వంలో పెంటెకోస్టల్ మిషను నాష్ విల్లె లో 1898 సంవత్సరం ఆరంభం అయ్యింది. టెన్నెస్సీ, దానికి దగ్గర రాష్ట్రాలలో ఉన్న హోలీనెస్ సభ్యులను ఐక్యపరచారు. వారు క్యూబా, గౌట్ మల, మెక్సికో, ఇండియా దేశాలను కాపరులనూ, భోధకులనూ పంపారు. 1906 లో క్రైస్తవ పరిశుద్ధత సిద్ధాంతాన్ని బోధించడానికి స్కాట్ లాండ్ లోని గ్లాక్సోలో ఉన్న పార్క్ హెడ్ కాంగ్రిగేషనల్ చర్చ్ నుండి జార్జియా షార్పే ఆరంభం అయ్యింది. ఇతర సమావేశాలు నిర్వహించబడ్డాయి, పెంటెకోస్టల్ చర్చ్ ఆఫ్ స్కాట్ లాండ్ 1909 లో ప్రారంభించబడింది. 1915 లో పెంటెకోస్టల్ మిషను, పెంటెకోస్టల్ చర్చ్ఆఫ్ స్కాట్ లాండ్ కలిసి పెంటెకోస్టల్ నజరేనులతో ఐక్యం అయ్యాయి.

ఐదవ జనరల్ అసెంబ్లీ (1919) సంస్థ అధికారపూర్వక పేరును చర్చ్ ఆఫ్ ద నజరేన్ గా మార్చారు. "పెంటెకోస్టల్" పదం ఇకమీదట పరిశుద్ధత సిద్ధాంతానికి పర్యాయ పదంగా లేదు. ఇది 19 వ శతాబ్దం చివరిలో వ్యవస్థాపకులు ప్రధమంగా సంఘం పేరును స్వీకరించారు. నూతన డినామినేషన్ సంపూర్ణ రక్షణ సువార్త ప్రకటన ఆరంభ పరిచర్యకు నమ్మకంగా మిగిలింది.

## సార్వత్రిక సంఘం

చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఆవశ్యక స్వభావం 1915 నాటికి విలీనం అయిన ఆదిమ సంఘాల ద్వారా రూపొందించబడింది. ఈ స్వభావానికి అంతర్జాతీయ కోణం ఉంది. ఈ డినామినేషన్ అమెరికా, ఇండియా, కేప్ వర్దె, క్యూబా, కెనడా, మెక్సికో, గ్యూటెమల, జపాన్, అర్జెంటీనా, యునైటెడ్ కింగ్ డమ్, స్వాజిలాండ్, చైనా, పెరూ దేశాలలో ఇంతకుముందే స్థిరపడిన సంఘాలను బలపరచింది. 1930 సంవత్సరం నాటికి, ఇది సౌత్ ఆఫ్రికా, సిరియా, పాలస్తీనా, మోజంబిక్, బార్బోడోస్, ట్రినిడాడ్ ప్రాంతాలకు చేరింది. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటులు వి.జి.సంటిన్ (మెక్సికో), హిరోషి కిటగవ (జపాన్), శామ్యూల్ భుజ్ పాల్ (ఇండియా) మొదలైన జాతీయనాయకులు ఈ విధానానికి అత్యవసరం అయ్యారు. నూతన ప్రవేశాల ద్వారా ఈ అంతర్జాతీయ స్వభావం బలపడింది.

1922 లో జె.జి.మోరిసన్ సాధరణ వ్యక్తుల పరిశుద్ధ సమాజాలను అనేకమైనవాటిని నడిపించాడు. డకోటాస్, అమెరికా, మిన్నోసోటా, అమెరికా, మోంటనా, అమెరికా లలో 1,000 మందికి పైగా పరిచారకులను సంఘంలోనికి నడిపించాడు. రాబర్ట్ చుంగ్ 1930 సంవత్సరాలలో కొరియాలోని కాపరుల సహవాసాలనూ, సమాజాలనూ చర్చ్ ఆఫ్ ద నజరేన్ లోనికి జతచేసాడు. ఎ.ఎ.ఇ. బెర్గ్ నాయకత్వంలో ఆస్ట్రేలియాలోని సంఘాలు 1945లో సమైక్యం అయ్యాయి. 1948 లో ఆల్ఫ్రెడో డెల్ రోస్సో ఇటాలియన్ సంఘాలను డినామినేషన్ లోనికి నడిపించాడు. 1950 సంవత్సరకాలంలో హెప్సిబా మిషనరీ సహవాసముకు చెందిన దక్షిణ ఆఫ్రికా పరిచర్య, టోబొర్, లోవా, అమెరికా లలో ఉన్న వారి పరిచర్య నజరేనులతో ఐక్యం అయ్యింది .

అంతర్జాతీయ హోలీనెస్ మిషను 1907 సంవత్సరం లండన్ లో డేవిడ్ థామస్ గారి ద్వారా స్థాపించబడింది. డేవిడ్ జోన్స్ నాయకత్వంలో దక్షిణ ఆఫ్రికాలో విస్తృత పరిచర్యగా వృద్ధిచెందింది. 1952 లో జె.బి.మాక్లాగన్ నాయకత్వంలో ఇంగ్లాండ్

లోని సంఘాలూ, ఆఫ్రికాలోని పరిచర్య నజరేనులతో విలీనం అయ్యింది. 1934 లో మేనార్డ్ జేమ్స్, జాక్ ఫోర్డ్ లు బ్రిటన్ లో కల్వరి హోలీనెస్ సంఘాన్ని ఆరంభించారు. 1955లో దానిని నజరేనులతో ఐక్యం చేసారు. 1918 సంవత్సరం కెనడాలోని ఒంటోరియాలో ఫ్రాంక్ గోస్ చేత గాస్పెల్ వర్కర్స్ సంఘం ఆరంభించబడింది. ఈ సంఘం 1958 లో చర్చ్ ఆఫ్ ద నజరేన్ తో విలీనం అయ్యింది. 1940 సంవత్సరంలో నజరేనులు స్వదేశీయ నజరేన్ సంఘాన్ని ఏర్పాటు చేసారు, 1988 సంవత్సరంలో జెరెమియా యు.ఇకేడెం నాయకత్వంలో అంతర్జాతీయ శాఖతో ఐక్యం అయ్యారు. ఇటువంటి వివిధ విలీన ప్రవేశాలు చర్చ్ ఆఫ్ ద నజరేన్ అతర్జాతీయ స్వభావాన్ని బలపరచాయి.

ఈ అభివృద్ధి పరిణామాల వెలుగులో నజరేనులు ఉద్దేశపూరితంగా ప్రొటస్టంట్ కట్టుబాటుకు భిన్నమైన రీతిలో ఒక నమూనా సంఘాన్ని వృద్ధిచేసారు. 1976 సంవత్సరం డినామినేషన్ భవిష్యత్తు రూపాన్ని అధ్యయనం చెయ్యడానికి ఒక అధ్యయన విచారణ సంఘం ఏర్పాటు చెయ్యబడింది. 1980 సంవత్సరంలో ఈ సంఘం తన నివేదికను ఇచ్చింది, రెండు సూత్రాల ఆధారంగా జనరల్ అసెంబ్లీ వారు అంతర్జాతీయీకరణ విధానాన్ని అవలంబించాలని సిఫారాసు చేసింది. మొదటిది, నజరేను సంఘాలూ, జిల్లాలు “ప్రపంచ వ్యాప్త సహవాసాన్ని” ఏర్పరచారు, “దానిలో వారి వారి సాంస్కృతిక నేపథ్యాలలో పూర్తి అంగీకారం ఉంది” అని అంగీకరించారు. రెండవది, “చర్చ్ ఆఫ్ ద నజరేన్ విశిష్ట పరిచర్యను గురించిన సాధారణ నిబద్ధతను” ఇది గుర్తించింది, దానిని “నజరేన్ గుర్తింపును కనుపరచేలా అధిగమించలేని సారాంశంలో కీలక అంశం – ‘లేఖనానుసారమైన పవిత్రతను వ్యాప్తిచెయ్యడం’ అని పిలిచారు.

1980 జనరల్ అసెంబ్లీ విశ్వాస నిబంధనల చుట్టూ ఉన్న “అంతర్జాతీయ వేదాంత ఏకరూపత” ను స్వీకరించింది. పరిచారకులందరికీ వేదాంత శిక్షణ ప్రాముఖ్యతను స్థిరపరచింది. ప్రపంచంలోని ప్రతీ ప్రాంతంలోని వేదాంత విద్య సంస్థలకు తగినంత సహకారం ఇవ్వాలని పిలుపునిచ్చింది. “లోకం వైపు పూర్తిగా నూతన విధానంలో చూస్తున్నానని ఒకరు భావించడం; భాగస్వాములందరి బలాలనూ, సమానత్వాన్ని ఒకరు గుర్తిస్తున్నారు” అనే భావనకు దారి తీసే “బలవంతులూ, బలహీనులూ,” “దాతలూ, గ్రహీతలూ” అనే పదాలలో ప్రజలనూ, దేశాలనూ వలస మనస్తత్వంతో విలువకట్టే ఒకే ఒక సంబంధ రూపంలో నజరేనులు అంతర్జాతీయ సమాజంగా పరిపక్వత చెందాలని నజరేనులకు పిలుపునిచ్చింది.”

*గమనిక: ట్వంటియత్ జనరల్ అసెంబ్లీ జర్నల్, చర్చ్ ఆఫ్ ద నజరేన్ (1980): 232. ఫ్రాంక్లిన్ కుక్, ది ఇంటర్నేషనల్ డైమెన్షన్ (1984):49.*

క్రమంగా చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రోటస్టంటుల మధ్య విలక్షణమైన వృద్ధి నమూనాను కలిగియుంది. 1998 సంవత్సరం నాటికి నజరేనులలో సగం మంది అమెరికా, కెనడాలలో నివసించలేదు, 2001 జనరల్ అసెంబ్లీ లో 41 శాతం మంది ఇంగ్లీషును తమ రెండవభాషగా మాట్లాడారు, లేదా మాట్లాడనే లేదు. ఒక ఆఫ్రికా జాతీయుడు, కేప్ వెర్డే కు చెందిన యూగేనియో వార్డె 2009 లో సంఘానికి ఒక జనరల్ సూపరింటెండెంటుగా ఎన్నికయ్యారు. 2013 సంవత్సరంలో సెంట్రల్ అమెరికా దేశస్థుడు గువటేమాలకు చెందిన గుష్టవో క్రోకర్ సంఘానికి ఒక జనరల్ సూపరింటెండెంటుగా ఎన్నికయ్యారు. 2017 సంవత్సరంలో ఆఫ్రికా దేశీయుడు మరొకరు, మొజాంబియా దేశీయుడు ఫిలిమాఓ చంబో సంఘానికి ఒక జనరల్ సూపరింటెండెంటుగా ఎన్నికయ్యారు, మొట్టమొదటి సారి జనరల్ సూపరింటెండెంటుల బోర్డులో ఉన్నవారిలో సగానికి పైగా సభ్యులు ఉత్తర అమెరికాకు వెలుపలనే పుట్టి పెరిగినవారే.

2017 సంవత్సరం నాటికి సంఘంలో 2.5 మిలియన్ మంది సభ్యులు, 471 జిల్లాలు, 160 కి పైగా ప్రపంచదేశాలు ఉన్నాయి. నజరేనులలో 28 శాతం మంది ఆఫ్రికా దేశీయులు, 29 శాతం మంది లాటిన్ అమెరికాలోనూ, కరేబియన్ లోనూ నివసిస్తున్నారు. అయితే నాలుగవభాగం అమెరికాలోనూ, కెనడాలోనూ నివసిస్తున్నారు. సంఘం ద్వారా స్థాపించబడిన ఐరోపా జిల్లాలు ఉత్తర ఐరోపా పరిచర్యకు సహకరించాయి, ఆసియాలోని సంఘ కొరియా, జపాన్ దేశాలలోని సాంప్రదయ స్థావరాలకు వెలుపల ప్రదేశాలకు వెళ్లింది, ఇతర స్థలాలతో పాటుగా ఆసియా ఆగ్నేయ ప్రాంతానికి వెళ్లింది. 2017 సంవత్సరం నాటికి ఆసియా, ఆఫ్రికాలలో అతి పెద్ద మూడు నజరేన్ జిల్లాలు ఉన్నాయి, మూడు అతిపెద్ద ఆరాధనా హాజరు సమాజాలు దక్షిణ అమెరికా, కరేబియన్ దేశాలలో ఉన్నాయి.

## అంతర్జాతీయ పరిచర్య విశిష్టతలు

నజరేన్ వ్యూహాత్మక పరిచర్యలు చారిత్రాత్మకంగా సౌవార్తీకరణ, సాంఘీక పరిచర్య, విద్యల చుట్టూ కేంద్రీకృతం అయ్యాయి. వివిధ సంస్కృతుల మిషనరీలు, వెస్లీ సూత్రాలను తమ సొంత సంస్కృతులలో స్వదేశీకరింప చేసిన వేల కొలది కాపరులూ, సాధారణ నాయకుల పరస్పర సహకారం ద్వారా అవి విస్తరించాయి.

**సౌవార్తీకరణ**. వివిధ మిశ్రమ సంస్కృతులలో నజరేన్ పరిచర్యలను ప్రారంభించడంలోనూ, వృద్ధి చెయ్యడంలోనూ హీరాం.ఎఫ్.రేనాల్డ్స్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. జనరల్ సూపరింటెండెంటుగా ఆయన పాతిక సంవత్సరాల కాలంలో ఆయన నిరంతర అనుకూల వాదన సంఘశాఖ ప్రాదాన్యతకు పరిచర్యను లేవనెత్తడానికి సహాయం చేసింది. 1915 సంవత్సరం నుండీ నజరేన్ మిషన్ ఇంటర్నేషనల్ (ఆరంభంలో ఉమన్స్ మిషనరీ సొసైటీ) ప్రపంచం యావత్తూ సమాజాలలో విద్యా పరిచర్యను ప్రోత్సహించడానికి నిధులు సమకూర్చింది. ఉత్తర అమెరికా సౌవార్తీకరణలో హోమ్ మిషన్స్ ముఖ్యస్థానంగా ఉన్నాయి. జాతీయ మిషనరీలు అయిన జాన్ డియాజ్ (కేప్ వెర్డే), సెంటోస్ ఎలిజోండో (మెక్సికో), శామ్యూల్ క్రికోరియన్ (పాలస్తీనా), జె.ఐ.నాగమట్సు (జపాన్), రాబర్ట్ చుంగ్ (కొరియా)లు ఆరంభ నాయకులు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ సౌవార్తీకరణ దిశగా "ఆత్మలకోసం మధ్య శతాబ్ద సువార్త యాత్ర" నూతన శక్తులను కలిగించింది. ఉత్తర అమెరికాలో హోమ్ మిషన్ పరిచర్య విస్తరించింది. ఇతర ఖండాలలో నూతన పరిచర్య క్షేత్రాలు ఆరంభించబడ్డాయి. 1970 సంవత్సరాలలో పట్టణ సౌవార్తీకరణ సంఘం పరిచర్య ప్రాథమిక బిందు స్థానంగా పట్టణాన్ని తిరిగి పరిశోధించేలా బలవంతపెట్టింది. నూతన విదానాలైన పట్టణ పరిచర్యలు వృద్ధి చెందాయి. సంఘం 1980 సంవత్సరాలలో అంతర్జాతీయ "నగరాలకు ప్రోత్సాహం" ఉద్ఘాటనను చేపట్టింది. 1990 సంవత్సరాలలో సంఘం తూర్పు ఐరోపాలో ప్రవేశించింది. నజరేనులు తూర్పు ఆఫ్రికా ఉజ్జీవంలో పాల్గొన్నారు, బంగ్లాదేశ్ లాంటి భిన్న దేశాలలో సేవలోనూ పాల్గొన్నారు. అక్కడ 24 మార్చ్ 2010 సంవత్సరంలో ఒకే ఆరాధన కార్యక్రమంలో 193 మంది పరిచర్య కోసం అభిషేకించబడ్డారు — క్రైస్తవ చరిత్రలో ఒక గుర్తింపదగిన సంఘటన.

**కరుణ**. ఆరంభ నజరేనులు కరుణ చూపిన వ్యక్తులు, భారత దేశంలో కరువు ఉపశమనం కోసం నిధులు సమకూర్చడంలో వారు దేవుని కృపకు సాక్ష్యాన్ని చూపారు. అనాధ శరణాలయాలు, అవివాహిత యవ్వన స్త్రీలు, స్త్రీలకూ మాతృత్వ గృహాలు ఏర్పాటుచెయ్యడం, వ్యసనాలకు బానిసలూ, గూడులేని వారికి పరిచర్య చేసే సేవాస్థానాలను ఏర్పాటు చెయ్యడంలో చేయూత నిచ్చారు. 1920 సంవత్సరంలో సంఘం సామాజిక పరిచర్య ప్రాదాన్యత ఔషధాలకు మళ్ళింది, ఎందుకంటే చైనా, స్వాజిలాండ్ లలో ఆసుపత్రులు నిర్మించబడ్డాయి, తరువాత భారతదేశంలోనూ,

పాపువాన్యూగినిలోనూ నిర్మించబడ్డాయి. నజరేన్ వైద్య నిపుణులు అనారోగులను గురించి శ్రద్ధ వహించారు. శస్త్ర చికిత్సలు నిర్వహించారు. నర్సులకు శిక్షణ ఇచ్చారు. ప్రపంచంలోనే అత్యంత పేదవారి మధ్య సంచార క్షేత్ర వైద్యశాలలకు నిధులు సహాయం చేసారు. ఆఫ్రికాలో కుష్టరోగుల కోసం ప్రత్యేకమైన వైద్యశాలను ఏర్పాటు చేసారు. 1980 సంవత్సరంలో నజరేన్ కంపాషనేట్ పరిచర్యలను ఏర్పాటుచెయ్యడం విస్తృత పరిధిలో సామాజిక సేవలు జరిగేలా చేసింది. అవి ఈనాటికీ కొనసాగుతున్నాయి, వాటిలో బాలల సహాయం, సహజ విపత్తుల ఉపశమనం, ఎయిడ్స్ విద్య, అనాధల సహాయం, నీటి ప్రాజెక్టులు, ఆహారం పంపిణీ మొదలైన కార్యక్రమాలు ఉన్నాయి.

**విద్య.** నజరేన్ సండేస్కూళ్ళు, బైబిలు అధ్యయనాలు నిరంతరం సమాజ జీవితంలో ఒక భాగంగా అయ్యాయి. క్రీస్తును పోలిన శిష్యులను తయారు చెయ్యడంలో అవి కీలక పాత్ర పోషించాయి. ఆరంభ దినాల్లో 1905 సంవత్సరంలో కలకత్తాలో హోప్ స్కూల్ ఫర్ గర్ల్స్ ప్రారంభించినప్పటి నుండీ సంఘం ప్రాధమిక విద్యలోనూ, అక్షరాస్యతలోనూ వెచ్చిస్తూనే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు సాంఘిక, ఆర్థిక, ఆధ్యాత్మిక జీవితంలో సంపూర్తిగా పాల్గొనేలా నజరేన్ పాఠశాలలు ప్రజలను సిద్ధపరచాయి. 20 వ శతాబ్దం మధ్య కాలం వరకూ వీటితో అనుసంధాన మయిన గ్రేడ్ పాఠశాలను, ఉన్నత పాఠశాలనూ అమెరికాలోని ఆరంభ నజరేన్ కళాశాలలూ, పాఠశాలలూ కలిగియున్నాయి. నజరేన్ వ్యవస్థాపకులు ఉన్నత విద్య మీద గుర్తింపదగిన స్థాయిలో వెచ్చించారు. కాపరులనూ, ఇతర క్రైస్తవ పరిచారకులను తర్ఫీదు చెయ్యడంలోనూ, సాధారణ నాయకత్వాన్ని రూపొందించడంలోనూ ఇది అత్యంత ప్రాముఖ్యమైనదని విశ్వసించారు. ఇంటర్నేషనల్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ వారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 53 నజరేన్ ఉన్నత విద్యా సంస్థలను గుర్తించారు. వీటిలో ఆఫ్రికా, కెనడా, కొరియా, స్విట్జర్లాండ్, ట్రినిడాడ్, అమెరికా దేశాలలో ఉన్న సరళమైన కళల కళాశాలలు ఉన్నాయి. వీటితో పాటు భారతదేశంలోనూ, పాపువాన్యూగినిలోని బైబిలు కళాశాలలూ, సంస్థలూ, నర్సింగ్ కళాశాలలూ, ఆస్ట్రేలియా, కోస్టారికా, ఇంగ్లండు, ఫిలిప్పైన్స్, అమెరికాలోని గ్రాడ్యుయేట్ కళాశాలలూ ఉన్నాయి.

కాలం గడిచేకొద్దీ ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ అంతర్జాతీయంగా ఉనికి కలిగిన సంఘంనుండి సార్వత్రిక విశ్వాసుల సమాజంగా మార్పు చెందింది. వెస్లీ సంఘ

సాంప్రదాయాలలో పాతుకొన్నదిగా ఉంది, నజరేనులు తాము క్రైస్తవులుగానూ, ప్రవిత్రులుగానూ, పరిచర్య చేయువారిగానూ తమను గురించి తాము అర్థం చేసుకొన్నారు. "సర్వదేశాలలో క్రీస్తును పోలిన శిష్యులను తయారు చెయ్యడం" అనే మిషను వాక్యాన్ని హత్తుకొన్నారు.

## సంఘ పాలన సంస్థ చార్ట్
## (వివరాలతో)

గ్లోబల్ చర్చ్ ఆఫ్ ద నజరేన్
రాజ్యాంగం, పాలన నిబంధనలు – మాన్యువల్ పేరాలు 22–27

### చాతుర్వార్షిక జనరల్ అసెంబ్లీ

ప్రపంచవ్యాప్తంగా జిల్లాల నుండి సిద్ధాంతపరమైన, శాసన సంబంధ అధికార ప్రతినిధులు
పేరాలు 25–25.8

### జనరల్ పరిపాలన

పేరాలు 300 లు

### డిస్ట్రిక్ట్ పరిపాలన

పేరాలు 200 లు

### స్థానిక పరిపాలన

పేరాలు 22.3, 23, 100 లు

### జనరల్ బోర్డు

పేరా 335
(జనరల్ అసెంబ్లీ మధ్యకాలంలో అంతర్జాతీయ సంఘ పరిచర్యల విధానం, విశ్వసనీయ విషయాల కోసం జనరల్ అసెంబ్లీ ప్రతినిధులు ఎన్నుకున్న కార్పొరేట్ బోర్డు)

### జనరల్ సూపరింటెండెంట్లు

పేరాలు 306–307.16

(అంతర్జాతీయ సంఘ పరిచర్యల నిర్వహణకూ, జనరల్ బోర్డుకు, జిల్లా బోర్డుకు అధ్యక్షత వహించడానికి, పరిచర్య లక్ష్యాలకు నాయకత్వం వహించడానికి జనరల్ అసెంబ్లీ చేత ఎన్నుకొనబడినది.)

### జిల్లా అసెంబ్లీ

పేరాలు 24, 200 లు
(స్థానిక సంఘాల నుండి పరిచారకులను అభిషేకించడానికీ, జిల్లా సూపరింటెండెంటును, అధికారులను, బోర్డులను ఎన్నుకోడానికీ ఏర్పాటు చెయ్యబడిన ప్రతినిధులు.)

### స్థానిక సంఘం

పేరాలు 23, 100 లు
(కాపరిని, స్థానిక సంఘ బోర్డును ఎన్నుకుంటుంది)

### జిల్లా సూపరింటెండెంట్

పేరాలు 22.2, 208, 211–213.1
(ఆధ్యాత్మిక, ఆర్థిక, కాపరి అంశాలలో నాయకత్వం ఇవ్వడానికి జిల్లా అసెంబ్లీ చేత ఎన్నుకోబడినవారు)

### డిస్ట్రిక్ట్ బోర్డులు

పేరా 224
(సలహా, పరిచర్య యోగ్యతలు, పరిచర్య విద్య, ఇతర జిల్లా బోర్డులు, అధికారులు)

### స్థానిక సంఘ బోర్డు

పేరాలు 127–127.1, 129–130
(స్థానిక సంఘ ఆర్థిక వ్యవహారాల నిర్వహణకూ, స్థానిక సంఘ జీవితం, కార్యకలాపాల బాధ్యత తీసుకోడానికీ స్థానిక సంఘముచేత ఎన్నుకోబడిన బోర్డు.)

### కాపరి

పేరాలు 115, 514–522
(స్థానిక సంఘాన్ని పర్యవేక్షించడానికి, సంఘ బోర్డు ద్వారా ప్రతిపాదించబడి జిల్లా సూపరింటెండెంట్ ఆమోదించినబడినవారు)

# భాగం II

# సంఘ రాజ్యాంగం

సంఘ విశ్వాస ప్రమాణాలకు ఉపోద్ఘాతము
సంస్థ నిబంధనలు,
పరిపాలన సవరణలు

## సంఘ రాజ్యాంగానికి ఉపోద్ఘాతము

దేవుడు మనకు అనుగ్రహించిన స్వాస్థ్యమును కాపాడుకోడానికీ పరిశుద్ధులకు ఒక్కసారి ఇవ్వబడిన విశ్వాసం, ప్రత్యేకించి సంపూర్ణ పవిత్రీకరణ అనుభవమునూ, సిద్ధాంతమునూ కృపకు చెందిన రెండవకార్యముగా కాపాడుకోవడానికీ, దేవుని రాజ్య విస్తరణలో యేసుక్రీస్తు సంఘంలోని ఇతర విభాగాలతో సమర్థవంతంగా సహకరించడానికీ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘ పరిచారకులమూ, సాధారణ సభ్యులమైన మేము, మన మధ్య స్థిరపరచబడిన రాజ్యాంగ చట్ట సూత్రాలకు అనుగుణంగా మూలాధారమైన చట్టంగానూ లేదా చర్చ్ ఆఫ్ ద నజరేన్ రాజ్యాంగ విశ్వాస ప్రమాణాలుగా, క్రైస్తవ స్వభావం నిబంధన, సంస్థ, పరిపాలన సూత్రాలుగా అనుసరించడానికి ఇక్కడ వివేకంతో నియమిస్తున్నాము, అంగీకరిస్తున్నాము, నిర్దేశిస్తున్నాము:

## విశ్వాస ప్రమాణాలు

గమనిక: లేఖన రిఫరెన్సులు విశ్వాస ప్రమాణాలకు మద్దతుగా ఉన్నాయి, 1976 జనరల్ అసెంబ్లీ చర్య ద్వారా ఇక్కడ పొందుపరచబడ్డాయి, అయితే వాటిని రాజ్యాంగ గ్రంథంలో భాగంగా పరిగణించకూడదు

## I. త్రియేక దేవుడు

**1.** నిత్యుడూ, అనంతుడూ, సార్వభౌమ సృష్టికర్త, విశ్వమంతటి నిర్వాహకుడు అయిన యేక దేవుని విశ్వసించుచున్నాము. ఆయనే దేవుడనియు, స్వభావములోనూ, దైవ గుణలక్షణములలోనూ, ఉద్దేశములోనూ పరిశుద్ధుడనియూ విశ్వసించుచున్నాము. పరిశుద్ధ ప్రేమ, పరిశుద్ధ వెలుగు అయిన దేవుడు మూర్తిమత్వంలో త్రియేక దేవుడనియూ; తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మడుగా ప్రత్యక్ష పరచుకున్నాడనియూ మేము విశ్వసించుచున్నాము.

(ఆదికాండమ 1; లేవీయకాండం 19:2; ద్వితీయోపదేశకాండము 6:4–5; యెషయా 5:16; 6:1–7; 40:18–31;

మత్తయి 3:16–17; 28:19–20; యోహాను 14:6–27; 1 కొరింథీ 8:6; 2 కొరింథీ 13:14;గలతీ 4:4–6; ఎఫెసీ 2:13–18; 1 యోహాను 1:5; 4:8)

## II. యేసుక్రీస్తు

**2.** త్రియేక దైవత్వంలోని రెండవ వ్యక్తి యేసు క్రీస్తును విశ్వసించుచున్నాము, ఆయన తండ్రితో నిత్యమూ ఉన్నవాడు; ఆయన పరిశుద్ధాత్మ ద్వారా శరీరధారిగా కన్య మరియ యందు జన్మించెను గనుక ఆయన యందు సంపూర్ణం, ఖచ్చితమూ అయిన దైవత్వమూ, మానవత్వమూ ఏకమైయున్న సంపూర్ణ దేవుడు, సంపూర్ణ మానవుడైన దైవనరుడు అని మేము విశ్వసించుచున్నాము.

యేసు క్రీస్తు మన పాపాల నిమిత్తం మరణించెననియూ, నిశ్చయముగా మృతులలోనుండి లేచి, తన శరీరమును పరిపూర్ణ మానవ స్వభావ సంబంధమైన వాటన్నిటితో తిరిగి పొందుకొని, పరలోకమునకు ఆరోహనుడై మనకొరకు విజ్ఞాపన చేయుచున్నాడనియూ మేము విశ్వసించుచున్నాము.

(మత్తయి 1:20–25; 16:15–16; లూకా 1:26–35; యోహాను 1:1–18; అపో. కా. 2:22–36; రోమా 8:3, 32–34;

గలతీ 4:4–5; ఫిలిప్పీ 2:5–11; కొలస్సీ 1:12–22; 1 తిమోతి 6:14–16; హెబ్రీ1:1–5; 7:22–28; 9:24–28; 1

యోహాను 1:1–3; 4:2–3, 15)

## III.పరిశుద్ధాత్ముడు

**3**. త్రియేక దైవత్వంలోని మూడవ వ్యక్తి పరిశుద్ధాత్ముని విశ్వసించుచున్నాము, ఆయన నిత్యమూ ఉన్నవాడై, క్రీస్తు సంఘంలోనూ, సంఘంతోనూ ప్రభావశీలుడై, లోకమును పాపమును గూర్చి ఒప్పింపచేయుచూ, మారుమనస్సు పొంది, విశ్వసించు వారిని పునర్జీవింపచేయువాడునూ, విశ్వాసులను పవిత్రీకరణ చేయుచూ, యేసునందున్న సర్వ సత్యములోనికి నడిపించువాడునని మేము విశ్వసించుచున్నాము.

(యోహాను 7:39; 14:15–18, 26; 16:7–15; అపొ.కా. 2:33; 15:8–9; రోమా 8:1–27; గలతీయులకు 3:1–14; 4:6;

ఎఫెసీ 3:14–21; 1 థెస్స. 4:7–8; 2థెస్స2:13; 1 పేతురు 1:2; 1 యోహాను 3:24; 4:13)

## IV. పరిశుద్ధలేఖనాలు

**4.** పరిశుద్ధలేఖనములు అనగా పాత, కొత్తనిబంధనలలోని 66 పుస్తకములు సంపూర్ణ దైవావేశం వలన కలిగినవనియూ, దైవప్రేరేపితములనియూ, మన రక్షణ కొరకు అవసరమైన సమస్త దైవ చిత్తమును లోపరహితముగా బయలు పరచుచున్నవనియూ మేము విశ్వసించుచున్నాము. గనుక ఇందులో లేనివాటిని విశ్వాసప్రమాణంగా చేర్చకూడదు.

(లూకా 24:44–47; యోహాను 10:35; 1 కొరింథీ 15:3–4; 2 తిమోతి 3:15–17; 1 పేతురు 1:10–12; 2 పేతురు 1:20–21)

## V. పాపము, ఆదిమ పాపం మరియు వ్యక్తిగత పాపం.

**5.** మన ఆదిమ తల్లిదండ్రుల అవిధేయత మూలముగా పాపము, పాపము మూలముగా మరణమూ లోకములోనికి వచ్చెనని విశ్వసించుచున్నాము. పాపము ఆదిమ పాపము లేక నైతిక భ్రష్టత్వం; వాస్తవపాపం లేక వ్యక్తిగత పాపము అను రెండు రకాలుగా ఉంది.

**5.1.** ఆదిమ పాపము లేక నైతిక భ్రష్టత్వంఅనగా, ఆదాము సంతానం అందరి అవినీతిమయమైన స్వభావం వలన ప్రతీ ఒక్కరూ మన మొదటి తల్లిదండ్రుల సృష్టి సమయాన ఉన్న మొదటి నీతి లేక పరిశుద్ధ స్థితి నుండి తొలగి, బహుదూరం అయ్యారు. అది దేవునికి వ్యతిరేకం అయ్యింది, ఆత్మీయ జీవితం లేకుండా, భ్రష్టత్వం వైపు మొగ్గుచూపి దానిలో కొనసాగుతున్నారు. ఈ ఆదిమ పాపము పునర్జీవింపబడిన మన నూతన జీవితంలో కూడా ఉన్నదనీ, పరిశుద్ధాత్మతో బాప్తిస్మం ద్వారా మన హృదయం సంపూర్ణంగా శుద్ధిచేయబడేవరకూ కొనసాగునని మేము విశ్వసించుచున్నాము.

**5.2.** వాస్తవ పాపం ఆదిమ పాపం నుండి భిన్నమైనది, ఆది పాప నైతిక భ్రష్టత్వం సహజసిద్ధంగా వాస్తవ పాపములోనికి సంక్రమించియున్నదనీ, ఎవరైననూ దైవానుగ్రహ పరిహారాన్ని నిర్లక్ష్యం చేసినా లేక తృణీకరించినా తాను చేయు వాస్తవ పాపమునకు తానే బాధ్యుడు అని మేము విశ్వసించుచున్నాము.

**5.3.** నైతిక బాధ్యతగల వ్యక్తి తనకు తెలిసిన దేవుని చట్టాన్ని స్వచ్ఛందంగా ఉల్లంఘించడమే వాస్తవ పాపము లేక వ్యక్తిగత పాపము. అసంకల్పిత, తప్పించుకోలేని లోపాలు, బలహీనతలు, దోషాలు, పొరపాట్లు, వైఫల్యాలు లేక నిర్దేశిత ప్రామాణిక ప్రవర్తన నుండి పతనం ద్వారా కలిగే ప్రభావాలైన ఇతర ఉల్లంఘనల విషయంలో ఎటువంటి కలవరం చెందనవసరంలేదు. అయినా అటువంటి అమాయక ప్రభావాలలో క్రీస్తు ఆత్మకు వ్యతిరిక్తంగా ఉన్న ప్రవర్తనలు, స్పందనలను చేర్చకూడదు. వీటిని ఆత్మవిషయమైన అపరాధములుగా పిలుస్తారు. వ్యక్తిగత పాపం అనగా ప్రాధమికంగా, ప్రాముఖ్యంగా ప్రేమా నిబంధనను ఉల్లంఘించడం, కాబట్టి వ్యక్తిగత పాపం అనగా క్రీస్తునందు విశ్వాసముంచకపోవడం అని మేము విశ్వసించుచున్నాము.

(ఆదిమ పాపము : ఆదికాండము 3; 6:5; యోబు15:14; కీర్తనలు 51:5; యిర్మీయా 17:9-10; మార్కు 7:21-23;

రోమా 1:18-25; 5:12-14; 7:1-8:9; 1 కొరింథీ 3:1-4; గలతీ 5:16-25; 1 యోహాను 1:7-8

వ్యక్తిగతమైన పాపము: మత్తయి 22:36-40; (యోహాను 3:4 తో కలిపి); యోహాను 8:34-36; 16:8-9; రోమా 3:23; 6:15-23; 8:18-24; 14:23; 1 యోహాను 1:9-2:4; 3:7-10)

## VI. ప్రాయశ్చిత్తార్థ బలియాగం

**6.** యేసుక్రీస్తు తన శ్రమల ద్వారా, తన స్వరక్తమును చిందించడం ద్వారా, సిలువమీద తన మరణము ద్వారా మానవవాళి పాపము కోసం పూర్తి ప్రాయశ్చిత్తబలి యాగాన్ని చేసాడు, ఈ ప్రాయశ్చిత్త బలియాగమే రక్షణకు ఆధారం, ఆదాము సంతతిలో ప్రతీఒక్కరికి ఇది చాలినది, అమాయకులైన పిల్లలు, తమ కొరకు మానసిక నీతి నిర్ణయాలు తీసుకోలేనివారికి రక్షణ ఇవ్వడంలో ఇది సమర్థనీయమైన కృప. అయితే విచక్షణా వయస్సునందున్న వారు మాత్రం మారుమనస్సు పొంది, విశ్వాసముంచినప్పుడే ఈ ప్రాయశ్చిత్తార్థబలి యాగం వారి రక్షణకు సమర్ధవంతమైంది.

(యెషయా53:5-6,11; మార్కు10:45; లూకా 24:46-48; యోహాను 1:29; 3:14-17; అపొ.కా 4:10-12;

రోమా 3:21-26 ;4:17-25; 5:6-21; 1 కొరింథీ 6:20; 2కొరింథీ 5:14-21; గలతీ 1:3-4; 3:13-14; కొలొస్సీ 1:19-23;

1 తిమోతి 2:3-6; తీతు 2:11-14; హెబ్రీ 2:9; 9:11-14; 13:12; 1పేతురు 1:18-21; 2:19-25; 1యోహాను 2:1-2)

## VII. ముందుగా పోయెడు కృప

**7.** మానవులను దేవుని యొక్క స్వరూపములోనే సృష్టించబడటమే కాకుండ తప్పు ఒప్పులను ఎంచుకొనే సామర్థ్యత కూడ ఇచ్చెను, నీతి న్యాయముగా నడుచుకొనే బాధ్యత కూడ ఇచ్చెను. అయితే పాపములో పడిపోయిన ఆదాము ద్వారా దుర్నీతిలో వున్నాడు కాబట్టి ఇప్పుడు తనకు తాను బయటకువచ్చుటకు తన సహజశక్తి వలన కాని విశ్వాస కార్యముల వలన కానీ, దేవుణ్ణి పిలవడం ద్వారా గానీ ఎంతమాత్రము సాధ్యము కాదని మేము విశ్వసించుచున్నాము. అయితే క్రీస్తుయేసు ద్వారా దేవుని కృప ఉచితముగా ప్రజలందరి మీద కుమ్మరించుట వలన ఎవరైతే

పాపక్షమాపణకునూ, పవిత్రులగుట కొరకునూ క్రీస్తుయేసుని విశ్వసించి, ఆయన దయను పొందుటకు, దేవుని దృష్టికి అంగీకారమైన మంచి కార్యములు చేయుచూ ఆయనను అంగీకరించినప్పుడు పాపములో నుంచి నీతిమంతులగుదురని మేము విశ్వసించుచున్నాము.

(దేవుని పోలిక, నీతి భాద్యతలు:- ఆదికాండము 1:26–27; 2:16–17; ద్వితీయోపదేశము 28:1–2; 30:19; యెహోషువ 24:15; కీర్తనలు 8:3–5; యెషయా 1:8–10; యిర్మీయా 31:29–30; యెహేజ్కేలు 18:1–4; మీకా6:8; రోమా 1:19–20; 2:1–16; 14:7–12; గలతీ 6:7–8

సహజమైన అసమర్ధత– యోబు 14:4; 15:14; కీర్తనలు 14:1–4;51:5; యోహాను 3:6; రోమా 3:10–12 ; 5:12–14,

20; 7:14–25

ఉచితమైన కృప, విశ్వాస క్రియలు— యెహేజ్కేలు 18:25–26; యోహాను 1:12–13; 3:6; అపో.కా 5:31; రోమా 5:6–8,18;

6:15–16,23; 10:6–8; 11:22; 1 కొరింథీ 2:9–14; 10:1–12; 2 కొరింథీ 5:18–19; గలతీ 5:6; ఎఫెసీ 2:8–10; ఫిలిప్పీ 2:12–13; కొలొస్సీ 1:21–23; 2 తిమోతి 4:10; తీతు 2:11–14; హెబ్రీ 2:1–3; 3:12–15; 6:4–6; 10:26–31; యాకోబు 2:18–22; 1 పేతురు 1:10–11; 2:20–22)

## VIII. మారుమనస్సు

**8.** దేవుని ఆత్మ పశ్చాత్తాపం చెందే ప్రతీఒక్కరికీ ప్రాయశ్చితంతో కూడిన హృదయం విషయంలో కృపాసహిత సహాయం, వారు క్షమాపణ, ఆత్మీయ జీవితములను విశ్వసించేలా కరుణా నిరీక్షణను అనుగ్రహిస్తాడని మేము విశ్వసించుచున్నాము. వ్యక్తిగత అపరాధ గుర్తింపు, పాపము విషయమై సంపూర్ణ మనసు మార్పు ద్వారా కలిగిన యధార్ధత, పశ్చాత్తాపము ద్వారా పాపమునుండి ఇష్టపూర్వకంగా తొలిగిన స్థితి అను ఇవన్నియూ దేవునికి వ్యతిరేకంగా క్రియ లేక ఉద్దేశపూరితంగా పాపులుగా మారిన వారందరి నుండి కోరబడుతుంది.

మనుష్యులందరూ కృపనుండి వైదొలగి, భ్రష్టులౌతారు, వారు తమ పాపముల విషయంలో పశ్చాత్తాపపడకపోతే నిరీక్షణ లేనివారుగా ఉండి వారు శాశ్వతంగా నశించిపోతారని మేము విశ్వసిస్తున్నాము. తిరిగి జన్మించినవారు పాపములోనికి తిరిగి వెళ్ళవలసిన అవసరం లేదు, అయితే మనము దేవుని పిల్లలమని మన

ఆత్మలతో సాక్ష్యమిస్తూ, మనలో నివసిస్తూ ఉండే పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవునితో తెగిపోని సహవాసంలో జీవించెదరని మేము విశ్వసించుచున్నాము.

(2 దినవృత్తాంతములు 7:14; కీర్తనలు 32:5–6; 51:1–17; యెషయా 55:6–7; యిర్మీయా 3:12–14; యెహెజ్కేలు 18:30–32; 33:14–16; మార్కు 1:14–15; లూకా 3:1–14; 13:1–5; 18:9–14; అపో.కా 2:38; 3:19; 5:31; 17:30–31; 26:16–18; రోమా 2:4; 2 కొరింథీ 7:8–11; 1 థెస్సలో 1:9; 2 పేతురు 3:9)

## IX. నీతిమంతునిగా తీర్చబడడం, తిరిగి జన్మించడం, దత్తత తీసుకోబడడం

**9.** నీతిమంతునిగా తీర్చబడడం అంటే దేవుని యొక్క కనికరముతో కూడిన న్యాయపరమైన కార్యమని మేము విశ్వసించుచున్నాము. ఎవరైతే యేసుక్రీస్తునందు విశ్వసించి ఆయనే నా ప్రభువు మరియు రక్షకుడు అని స్వీకరిస్తారో వారి సమస్త దోషములకు పూర్తి క్షమాపణయూ, చేసిన పాపములకు శిక్షకు బదులుగా పూర్తి విడుదలనూ ఆయన అనుగ్రహించి, వారిని నీతిమంతులుగా తీర్చి అంగీకరించును.

**9.1.** తిరిగి జన్మించుట లేదా క్రొత్తజన్మ అనేది దేవుని దయగల కార్యమని మేము విశ్వసించుచున్నాము. ఇందువలన మారుమనస్సు కలిగి వున్న విశ్వాసి యొక్క నీతి స్వభావము ఆధ్యాత్మిక చురుకుదనము పొందుకొని ఆధ్యాత్మక జీవితములో విశిష్టత, విశ్వాస సామర్థ్యం, ప్రేమ, విధేయతలను కలిగి యుండును.

**9.2.** దత్తత చేసుకోవడం అనేది దేవుని దయగల కార్యమని మేము విశ్వసించుచున్నాము దాని ద్వారా నీతిమంతునిగా తీర్చబడి, తిరిగి జన్మించిన వాడు దేవుని కుమారుడుగా కొనసాగగలడు.

**9.3.** నీతిమంతునిగా తీర్చబడడమూ, తిరిగిజన్మించడమూ, దత్తత తీసుకొనబడడమూ దేవుని వెతికే వారి అనుభవములో ఏక కాలములో ఉంటాయనీ, పశ్చాత్తాప పడడము ద్వారానూ, విశ్వాసము ద్వారానూ అవి స్వీకరించబడతాయి. ఈ కార్యానికీ, కృపాస్థితికీ పరిశుద్ధాత్ముడు సాక్ష్యము కలిగియుంటాడు అని మేము విశ్వసించుచున్నాము.

(లూకా 18:14; యోహాను 1:12–13; 3:3–8; 5:24; అపో.కా 13:39; రోమా 1:17; 3:21–26, 28; 4:5–9, 17–25;

5:1, 16–19; 6:4; 7:6; 8:1, 15–17; 1 కొరింథీ 1:30; 6:11; 2 కొరింథీ 5:17–21; గలతీ 2:16–21; 3:1–14, 26;

4:4–7; ఎఫెసీ 1:6–7; 2:1, 4–5; ఫీలిప్పీ 3:3–9; కొలొస్సీ 2:13; తీతు 3:4–7; 1 పేతురు 1:23; 1 యోహాను 1:9;

3:1–2, 9; 4:7; 5:1, 9–13, 18)

## X. క్రైస్తవ పరిశుద్ధత, సంపూర్ణ పరిశుద్ధత

**10.** పవిత్ర పరచబడడం అనేది దేవుని యొక్కకార్యమనీ, ఇది విశ్వాసులను క్రీస్తు పోలికలో రూపాంతరము చేయును అని మేము విశ్వసించుచున్నాము. ఇది పరిశుద్ధాత్మద్వారా ప్రథమముగా పవిత్రపరచబడడము లేక తిరిగి జన్మించడము (నీతిమంతునిగా తీర్చబడడముతో పాటుగా), సంపూర్ణ పరిశుద్ధత, పరిశుద్ధాత్మ ద్వారా దేవుని కృప చేత తీసుకొనిరాబడుతుంది, పరిపూర్ణముగా కొనసాగుచున్న పరిశుద్ధాత్మ కార్యము మహిమపరచబడడంలో అత్యున్నత స్థాయిని పొందుతుంది. మహిమ పరచబడడములో మనము కుమారుని స్వరూపములోనికి పూర్తి సమరూపం కలిగిన వారముగా ఉంటాము.

సంపూర్ణ పరిశుద్ధత దేవుని యొక్క కార్యమని మేము విశ్వసించుచున్నాము. ఇది తిరిగి జన్మించడం తరువాత కొనసాగింపుగా జరుగుతుంది. దీని ద్వారా విశ్వాసులందరూ తమ ఆదిమ పాపం నుండి లేక వారి పతనస్థితినుండీ విడుదల పొంది, దేవునికి సంపూర్తిగా అంకిత స్థితిలోనికి తీసుకొని రాబడతారు, పవిత్ర విధేయత ప్రేమలో పరిపూర్ణత పొందుతారని మేము విశ్వసించుచున్నాము.

ఇది పరిశుద్ధాత్మబాప్తిస్మము, లేదా పరిశుద్ధాత్మ నింపుదల ద్వారా తీసుకొనిరాబడుతుంది. పాపము నుండి పవిత్రపరచబడడం, నిలిచియుండి నివాసం ఉండే పరిశుద్ధాత్మ సన్నిధిని కలిగియుండడం, జీవితం కోసం, పరిచర్యకోసం విశ్వాసిని శక్తితో నింపడం ఒకని అనుభవములో అర్థం చేసుకోబడతాయి. క్రీస్తు రక్తము ద్వారా సంపూర్ణ పవిత్రత సమకూర్చబడింది. విశ్వాసము ద్వారా కృప చేత తక్షణమే తీసుకొని రాబడింది. దాని తరువాత సంపూర్ణ సమర్పణ వస్తుంది. ఈ కార్యానికీ, కృపాస్థితికీ పరిశుద్ధాత్ముడు సాక్ష్యము కలిగియుంటాడు అని మేము విశ్వసించుతున్నాము.

ఈ అనుభవము దీనిలోని వివిధ దశలను సూచిస్తూ వివిధ పదాలతో పిలువబడుతుంది – "క్రైస్తవ పరిపూర్ణత," "పరిపూర్ణ ప్రేమ," హృదయ ఐక్యత,"

"పరిశుద్ధాత్మ బాప్తిస్మము లేక నింపుదల," "ఆశీర్వాదం సంపూర్ణత," "క్రైస్తవ పరిశుద్ధత."

**10.1.** పవిత్ర హృదయము, పరిపక్వమైన స్వభావం మధ్య గుర్తింపదగిన వ్యత్యాసం ఉందని మేము విశ్వసించుచున్నాము. మొదటిది తక్షణమే ప్రాప్తమవుతుంది, సంపూర్ణ పవిత్రతకు ఇది ప్రతిఫలము. రెండవది కృపలో యెదుగుదల ఫలితము.

సంపూర్ణమైన పవిత్రత కృపలో క్రీస్తును పోలిన శిష్యునిలా కృపలో యెదిగే దైవిక ప్రేరణ ఉంటుంది అయితే ఈ ప్రేరణ నిరంతరం పోషించ బడుతుండాలి, ఆవశ్యకాలకూ, ఆత్మీయ అభివృద్ధి విధానాలకూ, క్రీస్తును పోలిన స్వరూపము, వ్యక్తిత్వంలో మెరుగుపడడంలో నిరంతరము పోషించబడవలెను. ఇటువంటి ఉద్దేశపూర్వకమైన ప్రయత్నము లేకపోయినట్లయితే, ఒకరి సాక్ష్యము బలహీనపడును, కృప దాని అంతట అది అతనిలో నిరుపయోగమై చివరకు అది తప్పిపోవును.

కృపా విధానాలలో పాల్గొనడం ప్రత్యేకించి సహవాసము, క్రమశిక్షణ, సంఘ సంస్కారములలో పాల్గొనడం ద్వారా, విశ్వాసులు కృపలోనూ, దేవుని పట్లా, పొరుగువాని పట్లా హృదయపూర్వక ప్రేమలోనూ ఎదుగుతారు.

(యిర్మీయా31:31–34; యెహెజ్కేలు 36:25–27; మలాకి 3:2–3; మత్తయి 3:11–12; లూకా 3:16–17; యోహాను 7:37–39; 14:15–23; 17:6–20; అపొ.కా 1:5; 2:1–4; 15:8–9; రోమా 6:11–13, 19; 8:1–4, 8–14; 12:1–2; 2 కొరింథీ 6:14–7:1; గలతీ 2:20; 5:16–25; ఎఫెసీ 3:14–21; 5:17–18, 25–27; ఫిలిప్పీ 3:10–15; కొలస్సీ 3:1–17; 1థెస్స 5:23–24; హెబ్రీ 4:9–11; 10:10–17; 12:1–2; 13:12; 1 యోహాను 1:7, 9)

("క్రైస్తవపరిపూర్ణత"పరిపూర్ణ ప్రేమ: –ద్వితీయోప 30:6; మత్తయి 5:43–48; 22:37–40; రోమా 12:9–21; 13:8–10; 1 కొరింథీ 13; ఫిలిప్పీ 3:10–15; హెబ్రీ 6:1; 1 యోహాను 4:17–18

"హృదయ పవిత్రత": మత్తయి 5:8; అపొ.కా 15:8–9; 1 పేతురు 1:22; 1 యోహాను 3:3

"పరిశుద్ధాత్మతో బాప్తిస్మము":యిర్మీయా 31:31–34; యెహెజ్కేలు 36:25–27; మలాకి 3:2–3; మత్తయి 3:11–12; లూకా 3:16–17; అపొ.కా 1:5; 2:1–4; 15:8–9

"ఆశీర్వాదం సంపూర్ణత": రోమా 15:29

"క్రైస్తవ పరిశుద్ధత": మత్తయి 5:1–7:29; యోహాను 15:1–11; రోమా 12:1–15:3; 2 కొరింథీ 7:1; ఎఫెసీ 4:17–5:20; ఫిలిప్పీ 1:9–11; 3:12–15; కొలస్సీ 2:20–3:17; 1 థెస్స 3:13; 4:7–8;5:23; 2 తిమోతి 2:19–22; హెబ్రీ 10:19–25; 12:14; 13:20–21; 1 పేతురు 1:15–16; 2 పేతురు 1:1–11; 3:18; యూదా 20–21)

## XI. సంఘము

**11.** మేము సంఘము యందు విశ్వసించియున్నాము, యేసుక్రీస్తుని ప్రభువుగా అంగీకరించే సమూహము, క్రీస్తులో నూతనముగా చేయబడిన దేవుని నిబంధన ప్రజలము, వాక్యముద్వారాపరిశుద్ధాత్మ ద్వారా పిలువబడిన క్రీస్తుశరీరము.

ఐక్యతతోనూ, ఆత్మ సహవాసములోనూ జీవితాన్ని వ్యక్తపరచాలనీ దేవుడు సంఘాన్ని పిలుస్తున్నాడు. దేవుని వాక్య బోధన ద్వారా ఆరాధనలో, సంఘ సంస్కారాలను ఆచరించడం, ఆయన నామములో పరిచర్య, క్రీస్తుకు విధేయత చూపించడంద్వారా, పరిశుద్ధ జీవితం ద్వారా, పరస్పర జవాబుదారితనము కనుపరచడం.

పరిశుద్ధాత్మ శక్తిలో ప్రభువైన క్రీస్తు విమోచనా, సమాధానపరచు పరిచర్యను ఈ లోకంలో పంచుకోవడమే సంఘం లక్ష్యపూరిత పరిచర్య. సౌవార్తీకరణ, విద్య, కరుణ చూపించడం, న్యాయం కోసం పనిచెయ్యడం, దేవుని రాజ్యానికి సాక్షాన్ని భరించడం ద్వారా శిష్యులను తయారు చెయ్యడం చేత సంఘం తన కర్తవ్య పరిచర్యను నెరవేరుస్తుంది.

సంఘము చారిత్రాత్మక వాస్తవం. సాంస్కృతిక వ్యవస్థిత రూపాలలో తనను తాను నిర్వహించుకొంటుంది. స్థానిక సంఘంగానూ, సార్వత్రిక సంఘంగానూ ఉనికి కలిగియుంది. నిర్దిష్టమైన పరిచర్యలకు దేవుని చేత పిలువబడిన వ్యక్తులను ప్రత్యేకపరుస్తుంది. మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడలో ముగింపును ఎదురుచూస్తూ ఆయన పాలన కింద జీవించాలని దేవుడు సంఘాన్ని పిలుస్తున్నాడు.

(నిర్గమ 19.3 యిర్మీయా 31:33; మత్తయి 8:11; 10:7; 16:13–19, 24; 18:15–20; 28:19–20; యోహాను 17:14–26; 20:21–23; అపొ.కా 1:7–8; 2:32–47; 6:1–2; 13:1; 14:23; రోమా 2:28–29; 4:16; 10:9–15;

11:13–32; 12:1–8; 15:1–3; 1 కొరింథీ 3:5–9; 7:17; 11:1, 17–33; 12:3, 12–31; 14:26–40; 2 కొరింథీ

5:11–6:1; గలతీ 5:6, 13–14; 6:1–5, 15; ఎఫెసీ 4:1–17; 5:25–27; ఫిలిప్పీ 2:1–16; 1 థెస్స 4:1–12; 1 తిమోతి 4:13; హెబ్రీ 10:19–25; 1 పేతురు 1:1–2, 13; 2:4–12, 21; 4:1–2, 10–11; 1 యోహాను 4:17;

యూదా 24; ప్రకటన 5:9–10)

## XII. బాప్తిస్మము

**12.** క్రైస్తవ బాప్తిస్మమును మేము విశ్వసించుచున్నాము, ఇది యేసుక్రీస్తు చేత ఆజ్ఞాపించబడిన సంస్కారము. ప్రభువైన యేసు ప్రాయశ్చిత్తబలియాగము, ఆయన శరీరములోనికి ఏకం కావడంలోని ప్రయోజనాలను అంగీకరించడంలోని ప్రాముఖ్యతను తెలియపరస్తుంది. రక్షకుడిగా ప్రభువైన యేసుక్రీస్తులో విశ్వాసాన్ని ప్రకటించే కృపావిధానం. విశ్వాసులు పరిశుద్ధతలోనూ, నీతిలోనూ విధేయత లోనూ వారి పూర్తి ఉద్దేశాన్ని జ్ఞాపకము చెయ్యడానికి ఇది నిర్వహించబడవలసి ఉంది. నూతన నిబంధనలో పాల్గొన్నవారిగా, చిన్నబిడ్డలూ, నైతికంగా మానసిక మాంద్యముగల వారి తల్లిదండ్రులు లేక సంరక్షకుల మనవి మేర బాప్తిస్మం పొందవచ్చు. సంఘం వారి నిమిత్తం క్రైస్తవ తర్ఫీదుకు నిశ్చయత ఇవ్వవలసి ఉంది. బాప్తిస్మము చిలకరింపు ద్వారా గానీ, కుమ్మరింపు ద్వారా గానీ, ముంచడం ద్వారా గానీ నిర్వహించబడవచ్చును.

(మత్తయి 3:1–7; 28:16–20; అపో.కా 2:37–41; 8:35–39; 10:44–48; 16:29–34; 19:1– 6; రోమా 6:3–4; గలతీ 3:26–28; కొలస్సీ 2:12; 1 పేతురు 3:18–22)

## XIII. ప్రభు రాత్రి భోజనము

**13.** ప్రభురాత్రి భోజనం మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా నియమించబడిన సంస్కారము అనియూ, అది ఆయన జీవితమునూ, శ్రమలనూ, త్యాగసహితమైన మరణమునూ, పునరుత్థానమునూ, ఆయన తిరిగి వస్తాడనే నిరీక్షణను ప్రకటించేదనియూ మేము విశ్వసించుచున్నాము. బాప్తిస్మము ప్రభువైన క్రీస్తు ఆత్మ ద్వారా మన మధ్య ఉన్నాడనే కృపావిధానము. క్రీస్తు ద్వారా మనుష్యులందరూ

దీనిలో పాల్గొనడానికి ఆహ్వానించబడుచున్నారు, సంఘంగా ఐక్యతలోనూ, జీవితంలోనూ, రక్షణలోనూ పునరుద్ధరింపబడడానికి ఆహ్వానించబడ్డారు. దాని ప్రాముఖ్యతను బట్టి గౌరవపూరితంగా శ్లాఘించడానికి అందరూ రావలసిఉంది. ఈ రీతిగా ఆయన వచ్చువరకు ప్రభువు మరణాన్ని చూపించగల్గుతారు. క్రీస్తునందు విశ్వాసం ఉంచిన వారూ, పరిశుద్ధుల పట్ల ప్రేమ కలిగినవారూ సాధ్యమైనంత తరచుగా పాలుపంపులు పొందాలని క్రీస్తు ద్వారా ఆహ్వానించబడుతున్నారు.

(నిర్గమ 12:1–14; మత్తయి 26:26–29; మార్కు 14:22–25; లూకా 22:17–20; యోహాను 6:28–58; 1 కొరింథీ 10:14–21; 11:23–32)

## XIV. దైవిక స్వస్థత

**14.** వాక్యానుసార దైవిక స్వస్థత సిద్ధాంతమును మేము విశ్వసించుచున్నాము, రోగుల స్వస్థత కొరకు విశ్వాస ప్రార్థనలు అర్పించాలని మా ప్రజలను అర్థిస్తున్నాము. వైద్యశాస్త్ర ఔషధాల విధానం ద్వారా కూడా దేవుడు స్వస్థపరుస్తాడని మేము విశ్వసించుచున్నాము.

(2 రాజులు 5:1–19; కీర్తనలు 103:1–5; మత్తయు 4:23–24; 9:18–35; యోహాను 4:46–54; అపొ.కా 5:12–16; 9:32–42; 14:8–15; 1 కొరింథీ 12:4–11; 2 కొరింధీ 12:7–10; యాకోబు 5:13–16)

## XV. క్రీస్తు రెండవ రాకడ

**15.** ప్రభువైన యేసుక్రీస్తు మరల తిరిగి వచ్చునని మేము విశ్వసించుచున్నాము. ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము క్రీస్తుయేసులో నిద్రించినవారి కంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. అయితే మనము ప్రభునందు నిలిచియున్న యెడల మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదము కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము.

(మత్తయి 25:31–46; యోహాను 14:1–3; అపొ.కా 1:9–11; ఫిలిప్పీ 3:20–21; 1 థెస్స 4:13–18; తీతు 2:11–14; హెబ్రీ 9:26–28; 2 పేతురు 3:3–15; ప్రకటన 1:7–8; 22:7–20)

## XVI. పునరుత్థానము, తీర్పు, మరియు అంతిమ గతి

**16.** మృతుల పునరుత్థానమును మేము విశ్వసించుచున్నాము. నీతిమంతులు, అనీతిమంతుల శరీరములు జీవములోనికి లేపబడతాయి, వారి ఆత్మలతో ఐక్యం అవుతాయి –"మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు."

**16.1.**భవిష్యత్తు తీర్పులో ప్రతీ ఒక్కరూ ఈ జీవితంలో తాము చేసిన క్రియలను బట్టి తీర్పు తీర్చబడుటకు దేవుని యెదుట హాజరుకావలసి ఉన్నదని మేము విశ్వసించుచున్నాము.

**16.2.** మన ప్రభువైన యేసుక్రీస్తు నందురక్షణార్ధమై విశ్వాసముంచి, ఆయనను విధేయతతో అనుసరించేవారందరికీ మహిమాయుక్తమైనదీ, శాశ్వత జీవం నిశ్చయమైయున్నదనీ, అంతిమంగా కఠినహృదయులు నరకంలో శాశ్వత కాలం శ్రమపడతారనీ మేము విశ్వసించుచున్నాము.

(ఆదికాండము 18:25; 1 సమూయేలు 2:10; కీర్తన 50:6; యెషయా 26:19; దానియేలు 12:2-3; మత్తయి 25:31-46; మార్కు 9:43-48; లూకా 16:19-31; 20:27-38; యోహాను 3:16-18; 5:25-29; 11:21-27; అపొస్తలులకార్యములు 17:30-31, రోమా 2:1-16; 14:7-12; 1 కొరింథీ 15:12-58; 2 కొరింథీ 5:10; 2 థెస్స 1:5-10; ప్రకటన 20:11-15; 22:1-15)

## సంఘం

## I. సాధారణ సంఘం

**17.** దేవుని సంఘం ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింప బడిన వ్యక్తులతో కూడి ఉంది, వీరి పేర్లు పరలోకంలో వ్రాయబడ్డాయి.

## II. అనేకంగా ఉన్న సంఘాలు

**18.** అనేకంగా ఉన్న సంఘాలు దైవానుగ్రహ అనుమతి ద్వారానూ, పరిశుద్ధాత్మ నాయకత్వంతోనూ నడిపింపబడిన వారుగా ఉన్న పునరుజ్జీవింపబడిన వ్యక్తులతో నిండి ఉంది, వారు పరిశుద్ధాత్మ సహవాసం, పరిచర్యల కోసం కలిసి సహవాసం చేస్తారు.

## III. నజరేన్ సంఘం

**19.** నజరేన్ సంఘ సిద్ధాంతాలు, రాజ్యాంగం ప్రకారం స్వచ్ఛందంగా తమ్మును తాము సహవాసంలోని ఉంచుకోడానికి వచ్చిన వ్యక్తులతో నజరేన్ సంఘం ఉంటుంది. వారు పరిశుద్ధ క్రైస్తవ సహవాసాన్నీ, పాపుల పరివర్తననూ, విశ్వాసుల సంపూర్ణ పవిత్రీకరణనూ, పరిశుద్ధతలో కట్టబడడమూ, ఆరంభ కొత్త నిబంధన సంఘంలో బయలు పడిన ఆత్మీయ శక్తి, సరళత, ప్రతీ సృష్టికీ సువార్తను ప్రకటించడం కోసం ఎదురు చూస్తారు.

## IV. అంగీకరించిన విశ్వాస ప్రమాణం

**20.** సంఘ సభ్యత్వానికి వ్యక్తుల హక్కు. ఆధిక్యతలను గుర్తించడం వారు పునరుజ్జీవింప బడిన వాస్తవం మీద ఆధారపడి ఉంటుందని గుర్తించాలి, క్రైస్తవ అనుభవానికి ఆవశ్యాలుగా అటువంటి ఒప్పుదలలు మనం కలిగియుండాలి. కాబట్టి మనం ఈ క్రింది సంక్షిప్త ప్రమాణాల మీద విశ్వసాన్ని కలిగియుండడం సరిపోతుంది. మన విశ్వాసం:

**20.1.** తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ యేక దేవుని విశ్వసించుచున్నాము

**20.2.** పాత, కొత్త నిబంధన లేఖనం సంపూర్ణ దైవావేశం వలన కలిగినవని, విశ్వాసానికీ, క్రైస్తవ జీవితానికి అవసరమైన సర్వ సత్యం దీనిలో ఉన్నాదని విశ్వసించుచున్నాము

**20.3.** మానవుడు పతనమైన స్వభావంతో జన్మించాడు, భ్రష్టత్వం వైపు మొగ్గు చూపి దానిలో కొనసాగుతున్నాడని విశ్వసించుచున్నాము

**20.4.** పశ్చాత్తాపపడనివారు అంతిమంగా నిరీక్షణ లేనివారుగా ఉండి శాశ్వతంగా నశించిపోతారని విశ్వసిస్తున్నాము

**20.5.** ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా జరిగిన ప్రాయశ్చిత్త బలియాగం సర్వమావనజాతికోసం అనీ, ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వసించిన వారు నీతిమంతులుగా తీర్చబడతారు, పునరుజ్జీవింపబడతారు, పాపం అధికారం నుండి రక్షించబడతారనీ విశ్వసిస్తున్నాము.

**20.6.** ప్రభువైన యేసు క్రీస్తు నందు విశ్వాసముంచడం ద్వారా తిరిగి జన్మించడం తరువాత కొనసాగింపుగా విశ్వాసులు సంపూర్ణంగా పరిశుద్ధపరచబడతారని విశ్వసిస్తున్నాము

**20.7.** విశ్వాసుల నూతన జన్మకూ, వారి సంపూర్ణ పరిశుద్ధతకూ పరిశుద్ధాత్మ దేవుడు సాక్ష్యం ఇస్తాడని విశ్వసిస్తున్నాము

**20.8.** మన ప్రభువు తిరిగి రాబోతున్నాడు, మృతులు తిరిగి లేపబడతారు, అంతిమ తీర్పు జరగబోతున్నదని విశ్వసిస్తున్నాము.

## V. క్రైస్తవుని స్వభావం నిబంధన

**21.** దృశ్యమైన సంఘంతో గుర్తించబడడం ధన్యకరమైన ఆధిక్యత, తమ పాపాల నుండి రక్షింపబడి, ప్రభువైన క్రీస్తుయేసులో పరిపూర్ణతను కోరుకునే వారందరి పవిత్రమైన కర్తవ్యం. చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘంతో ఐక్యమవ్వాలని కోరుకునే వారందరికీ ఇది అత్యవసరం. మనతో సహవాసంలో నడవడానికీ, వారు తమ దైవిక జీవితం, ప్రాముఖ్యమైన భక్తి జీవితం ద్వారా పాపముల నుండి రక్షణ పొందిన దానికి రుజువులు చూపించాలి. వారు తమలో నివసిస్తున్న పాపం నుండి శుద్ధి చెయ్యబడడానికి యదార్థంగా కోరుకొని ఉండాలి. దేవునికి తమకు ఉన్న సమర్పణను రుజువుగా చూపిస్తారు.

**21.1.** మొదటిది. దేవుని వాక్యంలో ఆజ్ఞాపించిన పనిని చేయడం ద్వారా, ఇది మన విశ్వాసమూ, అభ్యాసమూ అయి ఉంది. దీనిలో:

(1) దేవుణ్ణి పూర్ణ హృదయంతోనూ, పూర్ణ ఆత్మతోనూ, పూర్ణ మనస్సుతోనూ, పూర్ణ బలంతోనూ ప్రేమించడం, తనను వలే తన పొరుగువానిని ప్రేమించడం. (నిర్గమకాండము 20:3–6; లేవీయకాండము 19:17–18; ద్వితీయోపదేశకాండము 5:7–10; 6:4–5; మార్కు 12:28–31; రోమా 13:8–10).

(2) సువార్త ప్రకటనలను రక్షణ పొందని వారికి అందించడం మీద గమనాన్ని నిలపడం, ప్రభువు మందిరానికి వారిని ఆహ్వానించడం, రక్షణ వారికి దొరికేలా ప్రయత్నించడం (మత్తయి 28:19–20;

అపొస్తలుల కార్యములు 1:8; రోమా 1:14–16 ; 2 కొరింథీయులు 5:18–20).

(3) ప్రజలందరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం (ఎఫెసీయులు 4:32; తీతు 3:2; 1 పేతురు 2:17; 1 యోహాను 3:18).

(4) విశ్వాసం ఉన్నవారికి సహాయపడడం, ప్రేమలో ఒకరినొకరు సహించుకోవడం (రోమా 12:13; గలతీయులు 6:2, 10; కొలొస్సయులు 3:12–14).

(5) ప్రజల శరీరాలకు, ఆత్మలకు క్షేమాన్ని కలుగ చెయ్యాలని కోరుకోవడం; ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇవ్వడం, వస్త్రాలు లేని వారికి వస్త్రాలు ఇవ్వడం, రోగులనూ, చెరలో ఉన్నవారినీ సందర్శించడం, అవకాశం, సామర్ధ్యం ఉన్నంతవరకూ అవసరతలో ఉన్నవారికి సహాయం చెయ్యడం. (మత్తయి 25:35–36; 2 కొరింథీయులు 9:8–10; గలతీయులు 2:10; యాకోబు 2:15–16; 1 యోహాను 3:17–18).

(6) పరిచర్యకూ, సంఘానికీ, సంఘ కార్యక్రమాలకూ దశమ భాగాలు, అర్పణల ద్వారా సహకరించడం. (మలాకీ 3:10; లూకా 6:38; 1 కొరింథీయులు 9:14; 16:2; 2 కొరింథీయులు 9:6–10; ఫిలిప్పీయులు 4:15–19).

(7) దేవుణ్ణి బహిరంగంగా ఆరాధించడం (హెబ్రీయులు 10:25), వాక్య పరిచర్య (అపొస్తలుల కార్యములు 2:42), ప్రభువు రాత్రి భోజన పరిశుద్ధ సంస్కారం (1 కొరింథీ 11:23–30) లతో కూడా దేవుని శాసనాలన్నిటినీ, కృపా విధానాలను నమ్మకంగా ఆచరించడం. లేఖనాలను పరిశోధించడం, వాటిని ధ్యానించడం (అపొస్తలుల కార్యములు 17:11; 2 తిమోతి 2:15; 3:14–16); కుటుంబం, వ్యక్తిగత ధ్యానాలు. (ద్వితీయోపదేశకాండము 6:6–7; మత్తయి 6:6).

**21.2.** రెండవది. ప్రతి రకమైన చెడును నివారించడం ద్వారా: దీనిలో:

(1) దేవుని నామాన్ని నిరుపయోగంగా చెయ్యడం (నిర్గమకాండము 20:7; లేవీయకాండము 19:12; యాకోబు 5:12).

(2) అనవసరమైన లౌకిక కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా ప్రభువు దినాన్ని అపవిత్రపరచడం, తద్వారా దాని పవిత్రతను తిరస్కరించే పద్ధతుల్లో పాల్గొనడం (నిర్గమకాండము 20:8–11; యెషయా 58:13–14; మార్కు 2:27–28; అపొస్తలుల కార్యములు 20:7; ప్రకటన 1:10).

(3) వివాహానికి ముందు, వివాహేతర, లేదా స్వలింగ లైంగిక కార్యకలాపాలతో కూడిన లైంగిక అపవిత్రత; ఏదైనా రూపంలో వక్రీకరణ, చెడునడత, అనుచితత్వం (ఆదికాండము 19:4–11; నిర్గమకాండము 20:14; లేవీయకాండము 18:22; 20:13; మత్తయి 5:27–32; రోమా 1:26–27; 1 కొరింథీయులు 6:9–11; గలతీయులకు 5:19; 1 థెస్సలొనీకయులు 4:3–7; 1 తిమోతి 1:10).

(4) శారీరక, మానసిక శ్రేయస్సును నాశనం చేసే అలవాట్లు లేదా అభ్యాసాలు. క్రైస్తవులు తమను తాము పరిశుద్ధాత్మ కు ఆలయాలుగా భావించాలి (సామెతలు 20:1; 23:1–3; 1 కొరింథీయులు 6:17–20; 2 కొరింథీయులు 7:1; ఎఫెసీయులకు 5:18).

(5) తగాదా, కీడుకు ప్రతిగా కీడు చెయ్యడం, ఇచ్చకాలాడడం, అపవాదులెయ్యడం, ఇతరుల మంచి పేరుకు హాని కలిగించడం. (2 కొరింథీయులు 12:20; గలతీయులు 5:15; ఎఫెసీయులు 4:30–32; యాకోబు 3:5–18; 1. పేతురు 3:9–10).

(6) నిజాయితీలేని తనం, కొనుగోలు, అమ్మకాలలో సొంత లాభాన్ని చూసుకోవడం, తప్పుడు సాక్ష్యం పలకడం, చీకటి కార్యాలను చెయ్యడం (లేవీయకాండము 19:10, 11; రోమా 12:17; 1 కొరింథీయులు 6:7–10).

(7) వస్త్ర ధారణ లేదా ప్రవర్తనలో అహంకారం కలిగి ఉండడం. మన ప్రజలు క్రైస్తవ సరళత, నమ్రతతో దుస్తులు ధరించాలి. (సామెతలు 29:23; 1 తిమోతి 2:8–10; యాకోబు 4:6; 1 పేతురు 3:3–4; 1 యోహాను 2:15–17).

(8) దేవుణ్ణి అగౌరవపరిచే సంగీతం, సాహిత్యం, వినోదం (1 కొరింథీ 10:31; 2 కొరింథీయులు 6:14–17; యాకోబు 4:4).

**21.3.** మూడవది. సంఘంతో హృదయపూర్వక సహవాసంలో ఉండడం, సంఘ సిద్ధాంతాలకు, ప్రయోజనాలకూ వ్యతిరేకంగా దూషించకుండా పూర్తి సమర్పణ కలిగియుండడం, దాని నిరంతర సాక్ష్యం, సువార్త పరిచర్యలో కొనసాగడం. (ఎఫెసీయులు 2:18–22; 4:1–3, 11–16; ఫిలిప్పీయులు 2:1–8; 1 పేతురు 2:9–10).

## సంస్థ, పరిపాలన నియమనిబంధనలు (ఆర్టికల్స్)
## ఆర్టికల్ I. పరిపాలన రూపం

**22.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రాతినిధ్య పరిపాలనను కలిగి యుంది.

**22.1.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ నిర్మాణంలో మూడు శాసన సంస్థలు ఉన్నాయని మేము అంగీకరిస్తున్నాము: స్థానిక, జిల్లా, జనరల్. పరిచర్య వ్యూహం, దాని అమలు కోసం ఈ ప్రాంతాలు పరిపాలనా సంస్థలుగా పనిచేస్తాయి.

**22.2.** సంఘ కర్తవ్యం, లక్ష్యాలు నెరవేర్చబడడంలో స్థానిక సంఘానికి సహాయపడదానికీ, ప్రోత్సహించడానికీ, ఒక సూపరింటెండెంట్ విధానం ఆవశ్యకతను మేము అంగీకరిస్తున్నాము. ఈ విధానం నైతిక ధైర్యాన్ని పెంచుతుంది, ప్రేరణను అందిస్తుంది, నిర్వహణ విధానాన్నీ, సహాయ పద్ధతినీ సరఫరా చేస్తుంది, ప్రతీ చోట ఉన్న నూతన సంఘాలు, పరిచార్యాల నిర్వహణను ప్రోత్సహిస్తుంది.

**22.3.** సూపరింటెండెంట్లకు ఇవ్వబడిన అధికారం పూర్తి వ్యవస్థీకృత సంఘ స్వతంత్ర చర్యకు అంతరాయం కలిగించదని మేము అంగీకరిస్తున్నాము. ప్రతి సంఘం దాని స్వంత కాపరిని ఎన్నుకునే హక్కును కలిగియుంటుంది, ఇది జనరల్ సూపరింటెండెంట్ జ్ఞానయుక్త ఏర్పాటుకు లోబడి యుంటుంది. ప్రతి సంఘం వివిధ సమావేశాలకు ప్రతినిధులను ఎన్నుకొంటుంది, స్వంత ఆర్థిక నిర్వహణ కలిగియుంటుంది, స్థానిక జీవనం, కార్యకలాపాలకు సంబంధించిన అన్ని అంశాల మీద బాధ్యతలను కలిగి ఉంటుంది.

## ఆర్టికల్ II. స్థానిక సంఘాలు

**23.** స్థానిక సంఘ సభ్యత్వంలో అధికారం ఉన్నవారి ద్వారా సంఘంగా నిర్వహించబడేవారి చేత నిండి యుంటుంది. వ్యక్తులు తమ రక్షణ అనుభవాన్నీ,

మన సిద్ధాంతాలలో తమ విశ్వాసాన్నీ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరిపాలనకు ఇష్టత చూపినవారు సరియైన అధికారం ఉన్నవారి చేత బహిరంగంగా స్వీకరించబడివ వారుగా ఉంటారు. (100–107)

## ఆర్టికల్ III. డిస్ట్రిక్ట్ అసెంబ్లీలు

**24.** సంఘ సభ్యత్వాన్ని జనరల్ అసెంబ్లీ డిస్ట్రిక్ట్ అసెంబ్లీలుగా నిర్వహిస్తుంది, జనరల్ అసెంబ్లీ యదార్ధమైనదిగానూ, న్యాయమైనదిగానూ భావించిన విధంగా సాధారణ, సేవకులకు ప్రాతినిధ్యాలను ఇస్తుంది. అటువంటి ప్రతినిధుల యోగ్యతలను నిర్ధారిస్తుంది. నియమితులైన అభిషిక్తులందరూ సభ్యులుగా ఉండాలి. జనరల్ అసెంబ్లీ వారు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అధికారాలు, విధులను కూడా నిర్వచిస్తుంది. (200–207.6)

## ఆర్టికల్ IV. జనరల్ అసెంబ్లీ

**25. ఏ విధంగా ఏర్పరచబడింది.** జనరల్ అసెంబ్లీ పరిచారకులూ, సాధారణ సభ్యులు సమాన సంఖ్యలో ఉన్న ప్రతినిధులతో ఏర్పరచబడింది. చర్చ్ ఆఫ్ ద నజరేన్ డిస్ట్రిక్ట్ అసెంబ్లీల ద్వారా ఇది ఎన్నుకోబడుతుంది; జనరల్ అసెంబ్లీ వంటి ఎక్స్-అఫిషియో సభ్యులు ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా ఉండాలి; అటువంటి ప్రతినిధులు [చర్చ్ ఆఫ్ ద నజరేన్ గ్లోబల్ మిషన్ కమిటీ పరిపాలనలో ఉన్న జిల్లాల] జనరల్ అసెంబ్లీ ద్వారా అందించబడవచ్చు.

**25. 1 ప్రతినిధుల ఎన్నిక.** జనరల్ అసెంబ్లీ సమావేశం జరిగిన 16 నెలలలోపు లేదా ప్రయాణ వీసాలు లేదా ఇతర అసాధారణ సన్నాహాలు అవసరమయ్యే ప్రాంతాలలో 24 నెలల్లోపు ఒక డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో, సమాన సంఖ్యలో పరిచారకులు, సాధారణ అసెంబ్లీకి ప్రతినిధులు బహుళ ఓటు ద్వారా ఎన్నుకోబడతారు. పరిచారకులైన ప్రతినిధులను చర్చ్ ఆఫ్ ద నజరేన్ అభిషేకించబడిన సేవకులుగా నియమించబడాలి. ప్రతి దశ 3 అసెంబ్లీ డిస్ట్రిక్ట్ కనీసం ఒక పరిచారకుడైన ప్రతినిధి, ఒక సాధారణ ప్రతినిధికి అర్హత ఉంటుంది, దాని సభ్యత్వం గా అటువంటి అదనపు ప్రతినిధులు జనరల్ అసెంబ్లీ నిర్ణయించిన ప్రాతినిధ్యం ఆధారంగా హామీ ఇవ్వవచ్చు. ప్రతి అసెంబ్లీ డిస్ట్రిక్ట్ దాని ప్రతినిధుల సంఖ్య కంటే రెట్టింపుకు మించని ప్రత్యామ్నాయ ప్రతినిధులను ఎన్నుకోవాలి. ప్రయాణ వీసాలు సమస్యాత్మకమైన పరిస్థితులలో,

అదనపు ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడానికి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ, జిల్లా సలహా బోర్డుకు అధికారం ఇవ్వవచ్చు. (205.23, 301–301.1)

**25.2. యోగ్యతలు.** ప్రతి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కార్యదర్శి జనరల్ అసెంబ్లీకి ప్రతినిధుల ఎన్నికకు ధృవీకరణ పత్రాలను సిద్ధపరచాలి. జనరల్ అసెంబ్లీకి అనేకమారులు ఎన్నికైన ప్రత్యామ్నాయ ప్రతినిదులకూ సిద్ధపరచాలి. డిస్ట్రిక్ట్ అసెంబ్లీని వాయిదా వేసిన వెంటనే అటువంటి ఎన్నికల ధృవపత్రాలను చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రధాన కార్యదర్శికి పంపాలి.

**25.3**. **కోరం** (సమావేశ పూరక సమాఖ్య). జనరల్ అసెంబ్లీకి సంబంధించి ఏదైనా సమావేశంలో కోరం జనరల్ అసెంబ్లీ యోగ్యతల కమిటీ ప్రదేశంలో నమోదు చేయబడిన ఓటింగ్ ప్రతినిధుల కంటే ఎక్కువమంది ఉండాలి. ఒకసారి కోరం సమాఖ్య వచ్చినప్పుడు, తక్కువ సంఖ్య అనుమతి లేని తీర్మానాలను ఆమోదించవచ్చు, వాయిదా వేయవచ్చు.

**25.4. జనరల్ సూపరింటెండెంట్లు.** జనరల్ అసెంబ్లీ చర్చ్ ఆఫ్ ద నజరేన్ పెద్దల నుండి ఆరుగురు జనరల్ సూపరింటెండెంట్లను బ్యాలెట్ ద్వారా ఎన్నుకుంటారు. వారు బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లగా ఏర్పడతారు. జనరల్ అసెంబ్లీల మధ్యంతర కాలంలో జనరల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఏదైనా ఖాళీ ఉంటే, చర్చ్ ఆఫ్ ద నజరేన్ జనరల్ బోర్డ్ మూడింట రెండు వంతుల ఓటుతో ఆ ఖాళీని భర్తీ చేయాలి. (305.2, 316)

**25.5. అధ్యక్షత వహించే అధికారులు.** బోర్డు ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ ద్వారా నియమించబడిన జనరల్ సూపరింటెండెంట్ జనరల్ అసెంబ్లీ రోజువారీ సమావేశాలకు అధ్యక్షత వహించాలి. అయితే జనరల్ సూపరింటెండెంట్‌ను నియమించకపోతే లేదా హాజరు కాకపోతే, జనరల్ అసెంబ్లీ తన సభ్యుల్లో ఒకరిని తాత్కాలిక అధ్యక్షత వహించే అధికారిగా ఎన్నుకొంటుంది. (300.1)

**25.6. రూల్స్ ఆఫ్ ఆర్డర్** (క్రమ నియమాలు). జనరల్ అసెంబ్లీ దాని సంస్థ నిర్వహణ, విధానం, కమిటీలు, దాని కార్యకలాపాల క్రమబద్ధమైన నిర్వహణకు సంబంధించిన అన్ని ఇతర విషయాలను నియంత్రించే క్రమ నియమాలను

అవలంబించాలి. ఇది దాని స్వంత సభ్యుల అర్హతలకూ, ఎన్నికకూ తీర్పుగా ఉంటుంది. (300.2–300.3)

**25.7. సాధారణ పునర్విచారణ న్యాయ స్థానం** (జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్). జనరల్ అసెంబ్లీ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యుల నుండి జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ కు ఎన్నుకొంటుంది, దాని అధికార పరిధినీ, అధికారాలను నిర్వచిస్తుంది. (305.7)

**25.8.** అధికారాలు, పరిమితులు.

(1) జనరల్ అసెంబ్లీ చర్చ్ ఆఫ్ ద నజరేన్ కు శాసనాలు చెయ్యడానికి అధికారం కలిగియుంటుంది. దానికి సంబంధించిన లేదా అనుబంధంగా ఉన్న అన్ని విభాగాలకూ ప్రతీ అంశంలోనూ నియమ నిబంధనలను తయారు చెయ్యడానికి అధికారం కలిగియుంది. (300, 305–305.8)

(2) అవసరం మేరకు సంఘ కాపరిని పిలిచే హక్కును ఏ సంఘమూ కోల్పోకూడదు. దీనికి గాను జనరల్ అసెంబ్లీ జ్ఞానయుక్తంగా ఏర్పరచిన ఆమోదానికి లోబడి యుండాలి. (115)

(3) స్థానిక సంఘాలు అన్నీ, అధికారులూ, సేవకులూ, సాధారణ సభ్యులకు ఎల్లప్పుడూ న్యాయమైన, క్రమమైన విచారణకు హక్కు ఉంటుంది, పై అధికారికి అభ్యర్ధన చేసే హక్కు ఉంటుంది.

## సవరణలు

**26.** ఈ రాజ్యాంగంలోని నిబంధనలు సాధారణ అసెంబ్లీ సభ్యుల యొక్క మూడింట రెండు వంతుల ఓటు ద్వారా, ఓటు వేసినప్పుడు రద్దు చేయబడతాయి లేదా సవరించబడతాయి. చర్చ్ ఆఫ్ ద నజరేన్ దశ 3, దశ 2 డిస్ట్రిక్ట్ అసెంబ్లీలు మూడింట రెండు వంతులకు తక్కువ కాకుండా ధృవీకరణ చేసినప్పుడు రద్దు చెయ్యబడడం లేదా సవరణ చెయ్యబడడం జరుగుతుంది. ప్రతీ రాజ్యాంగ సవరణ అంశంపై ఏదైనా దశ 3 లేదా దశ 2 డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ద్వారా మూడింట రెండు వంతుల ఓటు అవసరం. అటువంటి సవరణలను ప్రతిపాదించే విషయంలో జనరల్ అసెంబ్లీ గానీ లేదా ఏదైనా దశ 3 లేదా దశ 2 డిస్ట్రిక్ట్ అసెంబ్లీ చొరవ తీసుకోవచ్చు. ఇక్కడ సమకూర్చబడిన విధంగా అటువంటి సవరణలు ఆమోదించబడిన వెంటనే, ఓటు ఫలితాన్ని బోర్డ్ ఆఫ్

జనరల్ సూపరింటెండెంట్స్ ప్రకటిస్తారు, ఆ తరువాత అలాంటి సవరణలు పూర్తి అధికారాన్నీ, ప్రభావాన్నీ కలిగి ఉంటాయి.

**27.** విశ్వాస ప్రమాణాలను సవరించే తీర్మానాలు (పేరా 1—16.2) జనరల్ అసెంబ్లీ చేత బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లకు ఒక అధ్యయన కమిటీ చేత సమీక్ష కోసం సూచించబడతాయి. దీనిలో వేదాంతవేత్తలు, అభిషేకించబడిన సేవకులతో సహా మన సంఘం సార్వత్రిక స్వభావాన్ని ప్రతిఫలింప జేసే విధంగా బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లచే నియమించబడినవారు ఉంటారు. కమిటీ ఏదైనా సిఫార్సులు లేదా తీర్మానాలను జనరల్ సూపరింటెండెంట్ల బోర్డుకు నివేదిస్తారు. వారు తదుపరి జనరల్ అసెంబ్లీకి నివేదిస్తారు.

# భాగం III

# క్రైస్తవ ప్రవర్తన ఒప్పందం

క్రైస్తవ జీవితం, మానవ జీవిత పరిశుద్ధత
మానవ లైంగికత, వివాహం
క్రైస్తవ జవాబుదారితనం
సంఘ అధికారులు
శాసనం నియమాలు
క్రైస్తవ ప్రవర్తన ఒప్పందాన్ని సరిచేయడం

## A. క్రైస్తవ జీవితం

**28.** మనము అన్ని పాపముల నుండి క్రీస్తులో క్రొత్త జీవితం కోసం విముక్తి పొందగల సువార్తను సంఘం సంతోషంగా ప్రకటిస్తుంది. దేవుని కృప ద్వారా క్రైస్తవులమైన మనం "పాత స్వభావాన్ని నిలిపివేయడం" – పాత ప్రవర్తనా విధానాలు, పాత శరీరానికి సంబంధించిన మనస్సు — నూతన, పవిత్ర జీవిత విధానాన్నీ, క్రీస్తు మనస్సునూ – "నూతన పురుషుడిని ధరించడం" – (ఎఫెసీయులు 4:17–24)

**28.1.** సంఘం సిద్ధాంతాలు, ఒడంబడికలు అనేక దేశాలలో, వివిధ సంస్కృతులలో తెలుసుకోగలిగే విధంగా సమకాలీన సమాజానికి శాశ్వత కాలం నిలిచియుండే బైబిల్ సూత్రాలను వివరించడానికి చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఉద్దేశించబడింది. యేసుక్రీస్తు క్రొత్త నిబంధన బోధనలలో పునరుద్ఘాటించినట్లుగా, గొప్ప ఆజ్ఞలో

పూర్తిగానూ, సంక్షిప్తంగానూ చెప్పబడినవిగా పది ఆజ్ఞలనూ, ప్రభువైన యేసు కొండ మీద చేసిన ప్రసంగాన్ని క్రైస్తవ ప్రాథమిక నైతికతగా మేము హత్తుకొని యున్నాము.

**28.2.** సామూహిక క్రైస్తవ మనస్సాక్షి భావన ప్రకాశవంతమైనది గానూ, పరిశుద్ధాత్మ చేత నడిపించబడినది గానూ రుజువు చెయ్యబడినదని మరింత గుర్తించబడింది. చర్చ్ ఆఫ్ ద నజరేన్, క్రీస్తు శరీరం అంతర్జాతీయ వ్యక్తీకరణగా, పవిత్ర నీతికి దారితీసే విధంగా క్రైస్తవ జీవితాన్ని వివరించడానికి మార్గాలను అన్వేషించాల్సిన బాధ్యతను గుర్తించింది. సంఘం చారిత్రాత్మక నైతిక ప్రమాణాలు ఈ క్రింది అంశాలలో కొంతవరకు వ్యక్తీకరించబడ్డాయి. ఇవి మార్గదర్శకులుగా జాగ్రత్తగా, పవిత్ర జీవనానికి సహాయపడేవిగా మనఃపూర్వకంగా అనుసరించబడవలసి ఉంది. సంఘం మనస్సాక్షిని ఉల్లంఘించే వారు తమ స్వంత అపాయంలో ఉంటారు, సంఘ సాక్ష్యాన్ని పాడుచేసే వారుగా ఉంటారు. సాంస్కృతికంగా షరతులతో కూడిన అనుసరణలు బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంటుల చేత సూచించబడతాయి, వారి చేత ఆమోదించబడతాయి.

**28.3.** ఈ నూతన పవిత్ర జీవన విధానంలో నివారించాల్సిన ఆచరణలు, మన ఆత్మలు, మనస్సులు, శరీరాలు, ఇతరుల కోసం పూర్తిచెయ్యవలసిన ప్రేమా విమోచన చర్యలు ఉంటాయి అని చర్చ్ ఆఫ్ ద నజరేన్ విశ్వసిస్తుంది. ప్రేమ విమోచనా పరిధిలో యేసు కలిగి ఉన్న ప్రత్యేక సంబంధం ఉంటుంది, ఈ ప్రపంచంలోని పేదలతో తన శిష్యులను కలిగి ఉండాలని ఆజ్ఞాపించింది; ఆయన సంఘం, మొదట, తనను తాను సరళంగా ఉంచుకోడానికీ, సంపద, దుబారాల మీద అధిక అభిలాషనుండి స్వేచ్ఛగా ఉండాలి, రెండవది, పేదవారూ, అట్టడుగున ఉన్నవారి సంరక్షణ, ఆహారం, దుస్తులు, ఆశ్రయం కోసం తనను తాను సమర్పించుకోవాలి. బైబిల్ అంతటా, ప్రభువైన యేసు జీవితం, మాదిరిలో పేదలు, అణచివేతకు గురైనవారు, సమాజంలో తమ కోసం తాము మాట్లాడుకోలేనివారితోనూ, వారికి సహాయం చెయ్యడంలోనూ దేవుడు ఐక్యపరచుకొంటున్నాడు. అదే విధంగా, మేము కూడా, పేదలతో గుర్తించబడడానికీ, పేదవారితో సంఘీభావంలోకి ప్రవేశించడానికి పిలువబడ్డాము. పేదవారికి కరుణగల పరిచర్యను కలిగియున్నాము, దీనిలో దానధర్మాలు, పేదలకోసం అవకాశాలు, సమానత్వం, న్యాయం అందించే పోరాటం ఉంది. ప్రేమ ద్వారా కార్యం చేసే విశ్వాసాన్ని కోరుకునే ప్రతి విశ్వాసి జీవితంలో పేదల విషయంలో క్రైస్తవుని బాధ్యత ఒక ముఖ్యమైన అంశం అని మేము ఇంకా

విశ్వసిస్తున్నాము. క్రైస్తవ పవిత్రత పేదలకు చేసే పరిచర్య నుండి విడదీయరానిదని మేము విశ్వసిస్తున్నాము. అది క్రైస్తవుడిని వారి వ్యక్తిగత పరిపూర్ణతకు మించి, మరింత న్యాయం, సమ సమాజం, ప్రపంచాన్ని సృష్టించే దిశగా నడిపిస్తుంది. పవిత్రత, ఈ ప్రపంచంలోని ప్రజల తీరని ఆర్థిక అవసరాల నుండి విశ్వాసులు తమను తాము దూరం చేయకుండా, అటువంటి అవసరాన్ని తగ్గించే సేవలో మన విధానాలను ఉంచడానికీ, ఇతరుల అవసరాలకు అనుగుణంగా మన కోరికలను సర్దుబాటు చేయడానికి మనల్ని ప్రేరేపిస్తుంది.

(నిర్గమకాండము 23:11; ద్వితీయోపదేశకాండము 15:7; కీర్తనలు 41:1; 82:3; సామెతలు 19:17; 21:13; 22:9; యిర్మీయా 22:16; మత్తయి 19:21; లూకా 12:33; అపొస్తలుల కార్యములు 20:35; 2 కొరింథీయులు 9:6; గలతీయులు 2:10).

**28.4.** తప్పించవలసిన ఆచరణల జాబితాలో ఏ విభాగమూ అది ఎంతగా కలుపుకోగలిగినదిగా ఉన్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా అన్ని రకాల చెడులను కలిగి ఉంటుందని మేము గుర్తిస్తున్నాము. అందువల్ల మన ప్రజలు కేవలం ధర్మశాస్త్ర అక్షరాన్ని మించిన చెడు పట్ల సున్నితత్వాన్ని పెంపొందించడంలో ఆత్మ సహాయాన్ని హృదయపూర్వకంగా కోరడం అత్యవసరం. ఉపదేశాన్ని గుర్తుంచుకోవాలి: “సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుడి.”

(1 థెస్సలొనీకయులు 5:21-22)

**28.5.** మన నాయకులు, కాపరులు మన పత్రికలలోనూ, మన వేదికలనుండి అటువంటి ప్రాథమిక బైబిలు సత్యాలకు బలమైన ప్రాధాన్యత ఇవ్వాలనీ, మంచి చెడుల మధ్య వివక్షత చూపించగల సమర్థతను వృద్ధి చేసుకోవాలని కోరబడుతున్నారు.

**28.6.** సమాజం సామాజిక, ఆధ్యాత్మిక క్షేమం కోసం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఉంది.సండే స్కూళ్ళు, పాఠశాలలు (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు), బాలల సంరక్షణ కేంద్రాలు, వయోజన సంరక్షణ కేంద్రాలు, కళాశాలలు, బైబిలు కళాశాలలు వంటి నజరేన్ విద్యాసంస్థలూ, వ్యవస్థలూ బాలలు, యువజనులు, పెద్దలకు బైబిల్ సూత్రాలనూ, నైతిక ప్రమాణాలనూ మన సిద్ధాంతాలు తెలియబడేలా నేర్పించాలని కోరబడుతున్నాయి. లేదా అభ్యాసం ప్రభుత్వ పాఠశాలలకు బదులుగా లేదా

అదనంగా ఉండవచ్చు. ప్రజా వనరుల నుండి వచ్చే విద్య ఇంటిలో పవిత్రత బోధన ద్వారా సంపూర్తి చెయ్యబడాలి. దేవుని రాజ్యం కోసం ఈ సంస్థలకు సాక్ష్యమివ్వడానికి, ప్రభావితం చేయడానికి క్రైస్తవులు కూడా ప్రభుత్వ సంస్థలతో కలిసి పనిచేయాలని ప్రోత్సహించబడుతున్నారు.

(మత్తయి 5:13–14)

**29.** కింది విధానాలను నివారించాలని మేము నిర్దిష్టంగా కాంక్షిస్తున్నాము.

**29.1. క్రైస్తవ నీతిని దెబ్బతీసే వినోదాలు.** మన ప్రజలు, క్రైస్తవ వ్యక్తులు, క్రైస్తవ కుటుంబ విభాగాలు, మూడు సూత్రాల ద్వారా తమను తాము పరిపాలించుకోవాలి. ఒకటి విశ్రాంతి సమయం విషయం గృహనిర్వాహకత్వం, రెండవ సూత్రం – క్రైస్తవ జీవన అత్యున్నత నైతిక ప్రమాణాలను వర్తింపజేసుకోవడంలో క్రైస్తవ బాధ్యతను గుర్తించడం. ప్రస్తుత సాహిత్యం, రేడియో, టెలివిజన్, వ్యక్తిగత కంప్యూటర్లు, ఇంటర్నెట్ వంటి వివిధ మార్గాల ద్వారా మన గృహాల పవిత్ర ఆవరణలోకి ప్రతీ దినం శక్తివంతంగా ఆక్రమించడంలో మనం ఎదుర్కొంటున్న గొప్ప నైతిక గందరగోళంలో ఉన్న రోజులలో మనం జీవిస్తున్నాం. మన గృహాలు లౌకికం, ప్రాపంచికం కాకుండా ఉండటానికి చాలా కఠినమైన భద్రతలను పాటించడం చాలా అవసరం. ఏది ఏమయినప్పటికీ, పవిత్ర జీవనాన్ని ఆమోదించే, ప్రోత్సహించే వాటినీ, లేఖనాత్మక విలువలను ధృవీకరించే వాటినీ, వివాహ ఒడంబడిక పవిత్రతను ప్రోత్సాహించే దానినీ, వివాహ ఒడంబడిక ప్రత్యేకతనూ ధృవీకరించాలి, ప్రోత్సహించాలి. వ్యాప్తి చెందుతున్న ఈ ప్రస్తుత సంస్కృతి భాగాన్ని సానుకూలంగా ప్రభావితం చేయడానికి మన యవ్వనస్తులు వారి తలంతులను మాధ్యమాలలోనూ, కళలలోనూ ఉపయోగించాలని మనం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాము. మూడవ సూత్రం — వాణిజ్య వినోద పరిశ్రమా, దాని అనేక రూపాల ద్వారా చూపించబడుతున్న హింస, ఇంద్రియలోలుపత, అశ్లీల సాహిత్యం, అపవిత్రత, క్షుద్ర విద్యలు వంటి సామాజిక దుర్మార్గతల ద్వారా దేవుణ్ణి దూషించడం, అల్పంగా భావించబడేలా చేసే వాటికి వ్యతిరేకంగా సాక్ష్యమివ్వవలసిన బాధ్యత, ఈ రకమైన వినోద పరిరక్షకులుగా పిలువబడే సంస్థల ముగింపును తీసుకురావడానికి ప్రయత్నించడం. వినోద సాహసాలూ, మాధ్యమాలు తయారు చేసేవీ, వాటి ఉత్పత్తులూ, ప్రోత్సాహకాలూ, హింసాత్మక ప్రదర్శనలూ, హింస, ఇంద్రియలోలుపతలూ, అశ్లీల సాహిత్యాలూ, అపవిత్రతలూ, క్షుద్ర విద్యలూ, ప్రపంచ లౌకికత్వ తత్వాన్ని చూపించేవీ, ఆకర్షణీయం

చేసేవీ, ఇంద్రియ సౌఖ్యం, భౌతిక వాదం, హృదయ పవిత్రత, జీవిత పవిత్రత విషయంలో దేవుని ప్రమాణాలను తక్కువ చెయ్యడం మొదలైన వాటితో ఈ ప్రపంచం నిండియుంది.

ఈ పరిస్థితి క్రైస్తవ జీవన నైతిక ప్రమాణాల బోధన, ప్రకటననూ అవసరం అని తెలియజేస్తుంది. పవిత్ర జీవన "ఎత్తైన రహదారిని" నిరంతరం ఎన్నుకోవడంలో ప్రార్థనపూర్వక వివేచనను ఉపయోగించాలని మన ప్రజలు నేర్పించబడాలి. ఆ కారణంగా మన నాయకులు, కాపరులు మన పత్రికలలోనూ, మన వేదికలనుండి అటువంటి ప్రాథమిక బైబిలు సత్యాలకు బలమైన ప్రాధాన్యత ఇవ్వాలనీ, మంచి చెడుల మధ్య వివక్షత చూపించగల సమర్ధతను వృద్ధి చేసుకోవాలని కోరబడుతున్నారు.

జాన్ వెస్లీకి అతని తల్లి ఇచ్చిన ప్రమాణం మీకు సూచిస్తున్నాము, "మీ కారణాన్ని బలహీన పరచేదీ, మీ మనస్సాక్షి సున్నితత్వాన్ని బలహీనపరచేదీ, దేవుని భావాన్ని అస్పష్ట పరచేదీ, ఆధ్యాత్మిక విషయాల ఆనందాన్ని తొలగించేదీ ఏదైనా; మనస్సు మీద మీ శరీర అధికారాన్ని పెంచేదేదైనా మీ విషయంలో అది పాపం" ఇది ఈ వివక్షత బోధనకు ఆధారాన్ని ఏర్పరస్తుంది. (28.2-28.4, 926—931)

(రోమా 14:7-13; 1 కొరింథీయులకు 10:31-33; ఎఫెసీయులకు 5:1-18; ఫిలిప్పీయులకు 4:8-9; 1 పేతురు 1:13-17; 2 పేతురు 1:3-11)

**29.2. లాటరీలు, ఇతర రకాల జూదం, చట్టబద్ధమైనవి లేదా చట్టవిరుద్ధ మైనవి.** ఈ పద్ధతుల తుది ఫలితం వ్యక్తికి, సమాజానికి హానికరమని సంఘం అభిప్రాయపడుతుంది.

(మత్తయి 6:24-34; 2 థెస్సలొనీకయులు 3:6-13; 1 తిమోతి 6:6-11; హెబ్రీయులు 13:5-6; 1 యోహాను 2:15-17)

**29.3. ప్రమాణాలతో కూడిన రహస్య ఆదేశాలు లేదా సమాజాలలో సభ్యత్వం లేదా విశ్వసౌహృద సౌభ్రాతృత్వములననుష్ఠింప సంకల్పించిన రహస్య సంఘము వంటి వాటితో సహా, దీనికి పరిమితం కాదు**. అటువంటి సంస్థల పాక్షిక-మత స్వభావం క్రైస్తవుని నిబద్ధతను తగ్గిస్తుంది, వారి గోప్యత క్రైస్తవుని బహిరంగ సాక్ష్యానికి విరుద్ధంగా ఉంటుంది. ఈ అంశం సంఘ సభ్యత్వానికి సంబంధించి పేరా 112.1 తో కలిసి పరిగణించబడుతుంది.

(1 కొరింథీయులకు 1:26–31; 2 కొరింథీయులు 6:14–7:1; ఎఫెసీయులకు 5:11–16; యాకోబు 4:4; 1 యోహాను 2:15–17)

**29.4. ఆధ్యాత్మిక పెరుగుదల నుండి మరల్చేవీ, సరైన నైతిక ఆటంకాలూ, ఆత్మాభిమానాన్నీ విచ్ఛిన్నం చేసే అన్ని రకాల నృత్యాలు.**

(మత్తయి 22:36–39; రోమన్లు 12:1–2; 1 కొరింథీయులు 10:31–33; ఫిలిప్పీయులు 1:9–11; కొలొస్సయులు 3:1–17)

**29.5. మత్తు మద్యాలను పానీయంగా ఉపయోగించడం లేదా అందులో అక్రమ రవాణా; దానికి ప్రభావాన్ని ఇవ్వడం, ఆమోదం తెల్పడం, దాని అమ్మకం కోసం స్థలాల అనుమతి ఇవ్వడం, అక్రమ మాదకద్రవ్యాల వినియోగం, లేదా అక్రమ రవాణా; ఏ రూపాల్లోనైనా పొగాకు వినియోగం, లేదా అక్రమ రవాణా.**

పవిత్ర లేఖనాల వెలుగులో, మద్యపానాన్ని పానీయంగా ఉపయోగించడం వల్ల కలిగే వినాశకరమైన పరిణామాలకు సంబంధించిన మానవ అనుభవాల వెలుగులో, మద్యం, పొగాకు రెండూ శరీరానికి, మనసుకూ కలుగ జేసే హానికరమైన ప్రభావానికి సంబంధించి వైద్య శాస్త్రం కనుగొన్న విషయాల వెలుగులో, సమాజంగా పవిత్ర జీవితాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉన్న విశ్వాసం, మన స్థానం, అభ్యాసం మితంగా కాకుండా సంయమనం పాటించడం. మన శరీరం పరిశుద్ధాత్మ ఆలయం అని పవిత్ర గ్రంథం బోధిస్తుంది. మనపట్లా, ఇతరుల పట్లా ప్రేమతో, అన్ని మత్తుపదార్థాల నుండి పూర్తిగా సంయమనం పాటించాలని మన ప్రజలను అభ్యర్థిస్తున్నాము.

ఇంకా, మా క్రైస్తవ సామాజిక బాధ్యత ఇతరులకు పానీయం మద్యం, పొగాకు రెండింటి లభ్యతను తగ్గించడానికి ఏదైనా న్యాయబద్ధమైన, చట్టపరమైన మార్గాలను ఉపయోగించమని అభ్యర్థిస్తుంది. మన ప్రపంచంలో విస్తృతంగా మద్యం దుర్వినియోగం సంభవిస్తూ ఉండగా మన స్థితి ఇతరులకు సాక్షిగా నిలబడే స్థితిని మనం కలిగి ఉండాలని కోరుతుంది. (929–931)

(సామెతలు 20:1; 23:29–24:2; హోషేయ 4:10–11; హబక్కూకు 2:5; రోమన్లు 13:8; 14:15–21; 15:1–2; 1 కొరింథీయులు 3:16–17; 6:9 –12, 19–20; 10:31–33; గలతీయులకు 5:13–14, 21; ఎఫెసీయులకు 5:18)

(ప్రభురాత్రి భోజనంలో పులియబెట్టని ద్రాక్షారసాన్ని మాత్రమే వినియోగించాలి.) (515.4, 532.7, 533.2, 534.1, 700)

**29.6.** అటువంటి పదార్థాల వాళ్ళ కలిగే ప్రమాదాలను చూపిస్తున్న వైద్య రుజువుల వెలుగులో, శరీరాన్నీ, మనసునూ నియంత్రణలో ఉంచుకోవాల్సిన బాధ్యత కలిగియుండడంలో లేఖన హెచ్చరికలను బట్టి సరైన వైద్య సంరక్షణ, మార్గదర్శకత్వం లేకుండా ఉత్తేజకాలు, ఉపశానకారి మందులు, భ్రమింపచేసే మందులు, ఇతర మాదక పదార్థాల వాడకం నుండి విముఖంగా ఉండడానికి మనం ఎంపిక చేసుకొన్నాము. ఈ విషయంలో చట్టబద్ధత, పదార్థాల లభ్యత ఉన్నప్పటికీ మనం ఈ ఎంపిక చేసుకొన్నాము.

(మత్తయి 22:37–39; 27:34; రోమా 12:1–2; 1 కొరింథీయులు 6:19–20; 9:24–27)

## B. మానవ జీవితం పవిత్రత

**30.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ మానవ జీవిత పవిత్రతను విశ్వసిస్తుంది, గర్భస్రావం, పిండ మూల కణ పరిశోధన, అనాయాసమరణం, వికలాంగుకూ లేదా వృద్ధులకూ సహేతుకమైన వైద్య సంరక్షణను నిరాకరించడానికి వ్యతిరేకంగా పోరాడుతుంది.

**30.1. ప్రేరేపిత గర్భస్రావం**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ మానవ జీవితపు పవిత్రతను సృష్టికర్త దేవుని చేత స్థాపించబడినట్లు ధృవీకరిస్తుంది, అలాంటి పవిత్రత ఇంకా జన్మించని బిడ్డకూ విస్తరిస్తుందని విశ్వసిస్తుంది. జీవితం దేవుడిచ్చిన వరం. గర్భంలో అభివృద్ధి చెందుతున్న జీవితంతో సహా అన్ని మానవ జీవితాలు దేవుని చేత తన స్వరూపంలో సృష్టించబడ్డాయి, అందువల్ల ఈ జీవితాలు పోషించబడాలి, బలపరచబడాలి. గర్భం దాల్చిన క్షణం నుండి, పసిబిడ్డ మానవుడిగా ఉన్నాడు, మానవ జీవితంలోని అన్ని అభివృద్ధి చెందుతున్న లక్షణాలను కలిగియున్నాడు. ఈ జీవితం దాని నిరంతర అభివృద్ధి కోసం తల్లిపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, గర్భం దాల్చిన క్షణం నుండి మానవ జీవితం గౌరవించబడాలి, భద్రపరచా బడాలి అని మేము విశ్వసిస్తున్నాము. వ్యక్తిగత సౌలభ్యం లేదా జనాభా నియంత్రణ కోసం ఉపయోగించినప్పుడు ఏవిధంగానైనా ప్రేరేపిత గర్భస్రావాన్ని మేము వ్యతిరేకిస్తాము. గర్భస్రావం అనుమతించే చట్టాలను మేము వ్యతిరేకిస్తున్నాము. తల్లి లేదా పుట్టబోయే బిడ్డ, లేదా ఇద్దరూ గర్భం నుండి బయటపడలేకపోతున్న అరుదైనదీ, నిజమైన వైద్య పరిస్థితులు ఉన్నాయని గ్రహించి, గర్భం ముగింపును మంచి వైద్య, క్రైస్తవ సలహా తరువాత మాత్రమే చెయ్యబడాలని ఉద్దేశిస్తున్నాము.

గర్భస్రావం పట్ల బాధ్యతాయుతమైన వ్యతిరేకత తల్లులకూ, బిడ్డలకూ సంరక్షణ అందించడానికి రూపొందించిన కార్యక్రమాల చొరవకూ, వాటికి సహకారం ఇవ్వడానికీ మన నిబద్ధత అవసరం. అవాంఛిత గర్భం వల్ల ఏర్పడే సంక్షోభం విశ్వాసుల సమాజం కోసం (సంక్షోభం గురించి జ్ఞానం సముచితమైన వారిని సూచిస్తుంది) ప్రేమ, ప్రార్థన, సలహాల వాతావరణాన్ని అందించాలని కోరుతుంది. అటువంటి సందర్భాల్లో, కౌన్సెలింగ్ కేంద్రాలు, ప్రసవం కాబోయే తల్లులకు గృహాలు, క్రైస్తవ దత్తత సేవలను కలిగించడం, వినియోగం వంటి రూపాలలో సహాయం అందించవచ్చు.

గర్భధారణను అంతం చేసే సాధనంగా గర్భస్రావం పరిగణించడం తరచుగా సంభవిస్తుందని చర్చ్ ఆఫ్ ద నజరేన్ గుర్తించింది ఎందుకంటే లైంగిక బాధ్యతలో క్రైస్తవ ప్రమాణాలు విస్మరించబడ్డాయి. అందువల్ల క్రొత్త నిబంధన నైతికతను వ్యక్తులు అభ్యాసం చెయ్యాలని సంఘం కోరుతుంది, ఎందుకంటే అది మానవ లైంగికతపై ముద్రను కలిగి ఉంది. నైతిక నిర్ణయం తీసుకోవడానికి మార్గదర్శకత్వం అందించే బైబిల్ సూత్రాల పెద్ద చట్రంలో ఉంచడం ద్వారా గర్భస్రావం సమస్యను పరిష్కరించాలని సంఘం కోరుతుంది

(ఆదికాండము 2:7,9:6; నిర్గమకాండము 20:13; 21:12–16,22–25; లేవీకాండము 18:21; యోబు 31:15;

కీర్తనలు 22:9; 139:3–16; యెషయా 44:2, 24; 49:5; యిర్మీయా 1:5; లూకా 1:15,23–25, 36–45;

అపొస్తలుల కార్యములు 17:25; రోమా 12:1–2; 1 కొరింథీయులు 6:16; 7:1 ఎఫ్ఎఫ్; 1 థెస్సలొనీకయులు 4:3– 6)

గర్భస్రావం విషాదం వల్ల అనేకమంది నష్టపోయారని చర్చ్ ఆఫ్ ద నజరేన్ గుర్తించింది. ప్రతి స్థానిక సమాజం, వ్యక్తిగత విశ్వాసి గర్భస్రావం అనుభవించిన ప్రతి వ్యక్తికి దేవుడు క్షమించే సందేశాన్ని అందించమని కోరబడుతున్నారు. మన స్థానిక సంఘాలు గర్భాన్ని ఉద్దేశపూర్వక రద్దు చేసిన ఫలితంగా కలిగే శారీరక, భావోద్రేక, ఆధ్యాత్మిక గాయంతో బాధపడే వారందరికీ విముక్తీ, ఆశాభావంతో కూడిన సమాజాలుగా ఉండాలి.

(రోమా 3:22–24; గలతీయులు 6:1)

**30.2. జన్య సంబంధ శాస్త్రం, జన్యు చికిత్స.** జన్యు చికిత్సను సాధించడానికి జన్యు సంబంధ శాస్త్రాన్ని చర్చ్ ఆఫ్ ద నజరేన్ బలపరుస్తుంది. జన్యు చికిత్స వ్యాధిని నివారించడానికీ, దానిని నయం చేయడానికీ, శరీర నిర్మాణ సంబంధమైనా, మానసిక సంబంధమైనా రుగ్మతలను బాగు చెయ్యడానికి జన్యు చికిత్స దారితీస్తుందని మేము గుర్తించాము. సామాజిక అన్యాయాన్నీ, వ్యక్తుల గౌరవాన్ని విస్మరించడం లేదా ఇతరుల (వంశ వృద్ధి) మీద జాతిసంబంధ, మేధోసంబంధ, లేదా సామాజిక ఆధిపత్యాన్ని సాధించడానికి ప్రయత్నించడంలో జన్యు శాస్త్ర వినియోగాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. సజీవ జననం పదానికి ప్రత్యామ్నాయంగా మానవ గర్భస్రావం ప్రోత్సహించే లేదా మద్దతు ఇచ్చే డి.ఎన్.ఏ అధ్యయనాలను ప్రారంభించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. అన్ని సందర్భాలలో, వినయం, దాటలేని మానవ జీవితం హుందాతనం కోసం గౌరవం, దేవుని ముందు మానవ సమానత్వం, కరుణ, న్యాయానికి సమర్పణ జన్యు శాస్త్రాన్నీ, జన్యు చికిత్సనూ నియంత్రించాలి.

**30.3. మానవ పిండోత్పత్తి మూల కణం పరిశోధన, ప్రసవం తరువాత మానవ జీవితాన్ని నాశనం చేసే ఇతర వైద్య/శాస్త్రీయ ప్రయత్నాలు**. వయోజన మానవ కణజాలాలు, అండ సంయోగ స్థానం (మావి), బొడ్డు త్రాడు రక్తం, జంతు వనరులు, ఇతర మానవుల పిండోత్పత్తి ఆధారాల నుండి పొందిన మూల కణ శాస్త్రంలో పురోగతిని బలముగా కొనసాగించాలని చర్చ్ ఆఫ్ ద నజరేన్ గట్టిగా ప్రోత్సహిస్తుంది. మానవ జీవిత పవిత్రతను ఉల్లంఘించకుండా, అనేకమందికి స్వస్థత తీసుకురావడానికి ప్రయత్నించడంలో నీతివంతమైన ప్రయత్నం. మానవ పిండ మూల కణ పరిశోధనపై మన వైఖరి మానవ పిండం దేవుని స్వరూపంలో తయారైన వ్యక్తి అని మన ధృవీకరణ నుండి ప్రవహిస్తుంది. అందువల్ల, మానవ పిండాల నుండి ఉత్పత్తి చేయబడిన మూలకణాలను పరిశోధన, చికిత్సా జోక్యం లేదా మరేదైనా ప్రయోజనం కోసం ఉపయోగించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము.

భవిష్యత్ శాస్త్రీయ పురోగతులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందుబాటులోకి తెచ్చినందున, ఈ పరిశోధన మానవ జీవిత పవిత్రతను లేదా ఇతర నైతిక, బైబిల్ చట్టాలను ఉల్లంఘించనప్పుడు మేము ఈ పరిశోధనను గట్టిగా సమర్ధిస్తున్నాము. ఏదేమైనా, మానవ పిండాలను ఏ ఉద్దేశానికైనా నాశనం చేయడాన్ని మేము వ్యతిరేకిస్తాము, గర్భం దాల్చిన తరువాత మానవుని జీవితాన్ని ఏ ఉద్దేశంతో నైనా ఏ

రకమైన పరిశోధన కోసం అయినా మానవ పిండాల నుండి తీసుకొన్న కణజాలాలను నాశనం చెయ్యడాన్ని మేము వ్యతిరేకిస్తాము.

**30.4. మానవ సంబంధ సమరూప జీవుని సృష్టి** (హ్యూమన్ క్లోనింగ్) ఒక వ్యక్తికి సంబంధించి మానవ సమూప జీవుని సృష్టిని మేము వ్యతిరేకిస్తున్నాము. తన స్వరూపంలో మనలను సృష్టించిన దేవుని చేత మానవాళి విలువైనదిగా ఎంచాబడుతుని. ఒక వ్యక్తిగత మానవుని సమరూప జీవి ఆ మానవుడిని ఒక వస్తువుగా చూస్తుంది, ఆ విధంగా దేవుని చేత మనకు అనుగ్రహించిన విలువ, వ్యక్తిగత గౌరవం, ఖండించబడతాయి.

**30.5. అనాయాస మరణం (వైద్యుడి సహాయక ఆత్మహత్యతో సహా)**. అనాయాస మరణం (అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి జీవితాన్ని ఉద్దేశపూర్వకంగా ముగించడం, లేదా వెంటనే ప్రాణహాని లేకుండా బలహీనపరిచే, తీర్చలేని వ్యాధి ఉన్న వ్యక్తి బాధలను అంతం చేసే ఉద్దేశ్యం) క్రైస్తవ విశ్వాసానికి విరుద్ధంగా ఉందని మేము విశాసిస్తున్నాము. పూర్తి అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి (స్వచ్ఛంద అనాయాస మరణం) కోరినప్పుడు లేదా అంగీకరించినప్పుడు ఇది వర్తిస్తుంది. అనారోగ్యంతో ఉన్న వ్యక్తి సమ్మతి ఇవ్వడానికి మానసికంగా సమర్థుడు కానప్పుడు (అసంకల్పిత అనాయాసమరణం) ఇది వర్తిస్తుంది. క్రైస్తవ సంఘం అనాయాసను చారిత్రాత్మకంగా తిరస్కరించడం క్రైస్తవ విశ్వాసాల ద్వారా ధృవీకరించబడిందని మేము విశ్వసిస్తున్నాము. అది బైబిల్ నుండి తీసుకోబడింది. ప్రభువైన యేసుక్రీస్తును ప్రభువుగా సంఘ విశ్వాస ఒప్పుకోలుకు ఇది కేంద్రమైనది. అనాయాస తనకు తాను సార్వభౌమాధికారాన్ని ఆపాదించుకోవడం ద్వారా దేవుణ్ణి సార్వభౌమ ప్రభువుగా దేవునిపై క్రైస్తవ విశ్వాసాన్ని ఉల్లంఘిస్తుంది; ఇది దేవుని ముందు గృహనిర్వాకులుగా మన బాధ్యతను ఉల్లంఘిస్తుంది. మానవ జీవితం, సమాజముల పై బైబిల్ ఉంచిన విలువ కరిగిపోడానికి దోహదపడుతుంది. ఇది బాధనుండి విరమణకు చాలా ప్రాముఖ్యతను ఇస్తుంది; అది కృపగల సార్వభౌమ దేవుని ముందు మానవ అహంకారాన్ని ప్రతిబింబిస్తుంది. అనాయాసను చట్టబద్ధం చేసే అన్ని ప్రయత్నాలను వ్యతిరేకించాలని మేము మా ప్రజలను కోరుతున్నాము.

**30.6. చనిపోవడానికి అనుమతించడం**. మానవ మరణం ఆసన్నం అయినప్పుడు క్రైస్తవ విశ్వాసం, అభ్యాసం పరిధిలో కృత్రిమ జీవిత–సహాయక వ్యవస్థలను

ఉపసంహరించుకోవడంగానీ లేదా కలుగచెయ్యడంగానీ అనుమతించబడ వచ్చునని మేము విశ్వసించుచున్నాము. ఈ పరిస్థితి నిరంతరం అచేతన స్థితిలో ఉన్న వ్యక్తులకూ, జీవిత కాలాన్ని పొడిగించడం కోసం ఆరోగ్యానికి తిరిగి రావడానికి సహేతుకమైన ఆశాభావాన్ని అందించని వారికి అసాధారణమైన మార్గాల వినియోగం వారికి వర్తిస్తుంది. మరణం ఆసన్నమైనప్పుడు, చనిపోయే ప్రక్రియను కృత్రిమంగా వాయిదా వేయడం క్రైస్తవ విశ్వాసంలో అవసరం లేదని మేము విశ్వసిస్తున్నాము. క్రైస్తవులుగా మనం దేవుని విశ్వాస్యతను నమ్ముతాము. నిత్యజీవమును గురించిన ఆశాభావాన్ని కలిగి ఉన్నాము. మనకు బదులుగా మరణాన్ని జయించి, దానిపై విజయం పొందిన ప్రభువైన క్రీస్తులో ఉంచిన విశ్వాసానికి వ్యక్తీకరణగా మరణాన్ని అంగీకరించడం క్రైస్తవులకు సాధ్యపడుతుంది.

## C. మానవ లైంగికత, వివాహం

**31.** సృష్టికర్త దేవుడు ఉద్దేశించిన పవిత్రత, రమ్యతలకు ఒక వ్యక్తీకరణగా చర్చ్ ఆఫ్ ద నజరేన్ మానవ లైంగికతను దృష్టిస్తుంది. మానవులందరూ దేవుని స్వరూపంలో సృష్టించబడిన జీవులు కాబట్టి, వారు కొలవలేని విలువా, యోగ్యతా కలిగియున్నారు. పర్యవసానంగా, మానవ లైంగికత అనేది ఇంద్రియ అనుభవాల కంటే అధికం అనే అర్థాన్ని కలిగియుందని మేము విశ్వసిస్తున్నాము. మన భౌతిక, సంబంధపర సృష్టి మొత్తం ప్రతిబింబించేలా రూపొందించిన దేవుని బహుమతి. పవిత్రమైన ప్రజలుగా, చర్చ్ ఆఫ్ ద నజరేన్ మానవ శరీరం దేవునికి ముఖ్యమని ధృవీకరిస్తుంది. మన శరీరాలతో దేవునిని మహిమ పరచడానికి పరివర్తన కలిగించడం, పరిశుద్ధ పరచే పరిశుద్ధాత్మ కార్యం ద్వారా క్రైస్తవులు పిలువబడ్డారు, సామర్థ్యంతో నింపబడ్డారు. మన ఇంద్రియాలు, మన లైంగిక కోరికలు, ఆనందాన్ని అనుభవించే మన సామర్థ్యం, మరొకరికి అనుసంధానం కావాలనే మన కోరిక దేవుని స్వభావం నుండి రూపొందించబడ్డాయి. మన శరీరాలు మంచివి, చాలా మంచివి.

ప్రేమ కార్యం ద్వారా సృష్టిని చేసిన దేవునిపై విశ్వాసాన్ని మేము ధృవీకరిస్తున్నాము. దేవుణ్ణి పవిత్ర ప్రేమగా అనుభవించిన తరువాత, త్రిత్వమైన దేవుడు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ మధ్య ప్రేమ పూరిత ఐక్యత అని మనం అర్థం చేసుకున్నాము. అందువల్ల, మన ఉనికిలోని ప్రధాన భాగంలో ఇతరులతో అనుసంధానం కావాలనే బలమైన కోరికతో చెయ్యబడ్డాము, మనం దేవునితోనూ, సృష్టితోనూ ఒడంబడిక సంబంధంలో జీవిస్తున్నందున, తనవలె తన పొరుగువానిని

ప్రేమిస్తున్నందున ఆ బలమైన కోరిక అంతిమంగా నెరవేరుతుంది. సామాజిక జీవులుగా మన సృష్టి మంచిదీ, అందమైనది. సంబంధ పరచుకోవడంలోనూ, సంబంధ పరచుకోవాలనే సంబంధంలో ఉన్న మన సామర్థ్యంలో దేవుణ్ణి మనం ప్రతిబింబిస్తున్నాము. దేవుని ప్రజలు క్రీస్తులో ఏకంగానూ, ఉన్నతమైన ప్రేమా, కృపా సమాజంగా ఏర్పడ్డారు.

ఈ సమాజంలో విశ్వాసులు క్రీస్తు శరీరంలో నమ్మకమైన సభ్యులుగా జీవించడానికి పిలువబడ్డారు. దేవుని ప్రజల మధ్య ఒంటరితనం సంఘ సహవాసం, పరిశుద్ధుల సమాజంలో విలువైనదిగానూ, నిలిచేదిగానూ ఎంచబడాలి. ఒంటరి వ్యక్తిగా జీవించడం అంటే యేసు చేసినట్లుగా, సమాజం సాన్నిహిత్యంలో, స్నేహితుల చుట్టూ చేరడం, స్వాగతించడం, భోజనాలకు స్వాగతించడం, నమ్మకమైన సాక్ష్యం వ్యక్తపరచడంలో పాల్గొనాలి.

ఈ సమాజంలో కూడా, కొందరు విశ్వాసులను వివాహం చేసుకోవాలని పిలువబడతారని మేము ధృవీకరిస్తున్నాము. ఆదికాండములో నిర్వచించినట్లుగా, "*కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును. వారు ఏక శరీరమైయుందురు.*" (ఆదికాండము 2:24). వివాహ ఒడంబడిక, దేవునికీ, దేవుని ప్రజలకూ మధ్య ఉన్న ఒడంబడిక ప్రతిబింబం, ప్రత్యేకమైన లైంగిక విశ్వసనీయత, నిస్వార్థ సేవ, సామాజిక సాక్ష్యం. దేవుడు ప్రేమించే విధానానికి సాక్ష్యంగా ఒక స్త్రీ, పురుషుడు బహిరంగంగా ఒకరినొకరు అంకితం చేసుకుంటారు. వైవాహిక సాన్నిహిత్యం క్రీస్తు, సంఘం ఐక్యతను ప్రతిబింబించేలా ఉద్దేశించబడింది, ఇది కృప రహస్యం. ఈ పరిశుద్ధ ఐక్యతలో పురుషుడు, స్త్రీ లైంగిక సాన్నిహిత్యం ఆనందం, సంతోషాన్ని అనుభవించవచ్చునీ, ఈ సన్నిహిత ప్రేమ కార్యం నుండి నూతన జీవితం ప్రపంచంలోకి ప్రవేశిస్తుంది, సంరక్షణ సమాజ ఒడంబడికలోకి వస్తుందని దేవుని ఉద్దేశం. క్రీస్తు కేంద్రీకృత గృహం ఆధ్యాత్మిక నిర్మాణానికి ప్రాధమిక ప్రదేశంగా పనిచేయాలి. వివాహానికి ముందు సలహాలను ఇవ్వడం, వివాహ పవిత్రతను సూచించే బోధనా చెయ్యడం ద్వారా వివాహం ఏర్పడటానికి సంఘం చాలా శ్రద్ధ వహించాలి.

అయితే బైబిలు వృత్తాంతంలో పతనంలో మానవ కోరిక విచ్ఛిన్నం అయిన విచారకరమైన అధ్యాయం కూడా ఉంది. దీని ఫలితంగా స్వీయ–సార్వభౌమత్వాన్ని పెంచడం, మరొకదానిని పాడు చెయ్యడం, అభ్యంతరపరచడం, మానవ అభిలాషను చీకటి పరచడం లాంటి ప్రవర్తనలు కలిగాయి. పతనమైన వ్యక్తులముగా మనం ఈ

చెడును ప్రతి స్థాయిలో–వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ అనుభవించాము. పతనం అయిన ప్రపంచంలోని రాజ్యాలు శక్తులు మన లైంగికత గురించిన అబద్ధాలతో మనలను సంతృప్తిపరిచాయి. మన కోరికలు పాపం చేత వక్రీకృతమయ్యాయి, మనల్ని మనం మనవైపుకు తిప్పుకున్నాము. దేవుని ప్రేమను ఉల్లంఘించడానికీ, దేవుని నుండి మనల్ని మన సొంత విధానాలలో జీవించడానికి మన ఉద్దేశపూర్వక ఎంపిక ద్వారా సృష్టి విచ్ఛిన్నానికి మనం దోహద పడ్డాము.

లైంగికత రంగాలలో మన విచ్ఛిన్నత అనేక రూపాలను తీసుకుంటుంది. కొన్ని మన స్వంత ఎంపికల వలన, కొన్ని విచ్ఛిన్నం అయిన లోకం ద్వారా మన జీవితంలోకి తీసుకురాబడ్డాయి. అయితే మన బలహీనతలలో దేవుని కృప సరిపోతుంది, జీవితంలో ఒప్పుదలను తీసుకొని రావడానికీ, పరివర్తన, పవిత్రతను తీసుకురావడానికి దేవుని కృప చాలినది. అందువల్ల, పాపం విచ్ఛిన్నతకు జోడించడాన్ని నిరోధించడానికి, మన శరీరాల కోసం దేవుని పవిత్ర ఉద్దేశాల విలక్షణతకు, రమ్యతకు సాక్ష్యమివ్వడానికి, క్రీస్తు శరీరంలోని సభ్యులు, ఆత్మ చేత సమర్థులవుతారనీ, తమను తాము నిరోధించుకొంటారు, నిరోధించుకోవాలి.

- **అవివాహితులైన లైంగిక సంబంధం, ఇతర రకాల అనుచిత లైంగిక బంధం.** ఒక స్త్రీ, ఒక పురుషుడి మధ్య ఒడంబడిక సంబంధంలో మన లైంగికత జీవించాలనేది దేవుని ఉద్దేశ్యం అని మేము విశ్వసిస్తున్నాము. ఈ అభ్యాసాలు తరచూ ఒక సంబంధంలో మరొకరి నిష్పాక్షిక దృక్పథానికి దారితీస్తాయని మేము విశ్వసిస్తున్నాము. మనం పూర్తిగా క్రైస్తవ వివాహం పవిత్రతలోనికీ, దాని అందంలొనికీ, ప్రవేశించే సామర్థ్యాన్ని అన్ని రూపాలలో ఇది హాని కలిగిస్తుంది.
- **ఒకే లింగానికి చెందిన వ్యక్తుల మధ్య లైంగిక చర్య.** ఒక స్త్రీ ఒక పురుషుడి మధ్య ఒడంబడిక ఐక్యత మన లైంగికత జీవించబడాలనేది దేవుని ఉద్దేశం అని మేము విశ్వసిస్తున్నాము. స్వలింగ లైంగిక సాన్నిహిత్యం అభ్యాసం మానవ లైంగికత విషయంలో దేవుని ఇష్టానికి విరుద్ధమని మేము నమ్ముతున్నాము. ఒక వ్యక్తి స్వలింగసంపర్క లేదా ద్వి–లైంగిక ఆకర్షణ సంక్లిష్టమైన విభిన్నమైన మూలాలను కలిగి యుండగా ఈ స్థితి నుండి లైంగిక స్వచ్ఛత కొరకై పిలుపు ఎంతో ఖరీదైనది. అలాంటి పిలుపుకు దేవుని కృప సరిపోతుందని మేము విశ్వసిస్తున్నాము. క్రీస్తు శరీరంలోని పంచుకోబడిన బాధ్యత ఆతిథ్యం

మిచ్చేదిగానూ, క్షమించేదిగానూ, ఆతిథ్యం, ప్రోత్సాహం, పరివర్తన, అందరికీ అందుబాటులో ఉన్న జవాబుదారీతనం ఉన్న ప్రేమగల సమాజంలో ఉంటుందని మేము నమ్ముతున్నాము.

- **వివాహేతర లైంగిక సంబంధాలు**. ఈ ప్రవర్తన దేవుని ముందు, క్రీస్తు శరీరంలో చేసిన ప్రతిజ్ఞల ఉల్లంఘన అని మేము నమ్ముతున్న కారణంగా వ్యభిచారం అనేది ఒక స్వార్థపూరిత చర్య, కుటుంబ–వినాశన ఎంపిక, మనలను పవిత్రంగానూ, దీక్షగానూ ప్రేమించిన దేవునికి విరుద్ధం.
- **విడాకులు.** వివాహం జీవితాంత సమర్పణగా ఉండటానికి ఉద్దేశించినది కనుక, వివాహం ఒడంబడిక విచ్ఛిన్నం, అది వ్యక్తిగతంగా ప్రారంభించినా, లేదా జీవిత భాగస్వామి ఎంపిక అయినా, అది దేవుని ఉత్తమ ఉద్దేశాలకు తగినట్టుగా ఉండదు. వివాహ బంధం జ్ఞానయుక్తంగానూ, సాధ్యమైనదిగానూ ఉండేలా భద్రపరచడంలో జాగ్రత్త తీసుకోవాలి. విడాకుల ద్వారా గాయపడిన వారికి సలహాలూ, కృపనూ అందించడంలో సంఘం జాగ్రత్త వహించాలి.
- **బహుభార్యాత్వం లేదా భతృత్వం వంటి అభ్యాసాలు**. దేవుని ఒడంబడిక నమ్మకత్వం భార్యాభర్తల ఏకస్వామ్య నిబద్ధతలో ప్రతిబింబిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ఈ అభ్యాసాలు వివాహంలో ఉద్దేశించిన విశిష్టత, ప్రత్యేకమైన విశ్వసనీయత నుండి దూరంగా తీసి వేస్తాయి.

లైంగిక పాపం, విచ్ఛిన్నత వ్యక్తిగతమైనది మాత్రమే కాదు, ప్రపంచంలోని వ్యవస్థలు నిర్మాణాలను విస్తరిస్తుంది.

అందువల్ల, దేవుని సంఘం పవిత్ర ఉద్దేశాల రమ్యత వాస్తవానికీ, విలక్షణతకూ సాక్ష్యం ఇస్తుండగా సంఘం వాటికి దూరంగా ఉండాలనీ, వాటికి వ్యతిరేకంగా వాదించాలని మేము నమ్ముతున్నాము:

- **అన్ని రూపాలలో అశ్లీలత. అంటే కోరిక త^ దోవ పట్టింది**. ఇది స్వార్థపూరిత లైంగిక సంతృప్తి కోసం ప్రజల లక్ష్యపూరిత స్థితి. ఈ అలవాటు నిస్వార్థంగా ప్రేమించే మన సామర్థ్యాన్ని నాశనం చేస్తుంది.
- **ఏ రూపంలో నైనా లైంగిక హింస. దీనిలో మానభంగం, లైంగిక దౌర్జన్యం, ద్వేషపూరిత ప్రసంగం, వైవాహిక దుర్వినియోగం, వరుస**

**కాని స్త్రీ పురుష సంగమం, అక్రమ రవాణా, బలవంతపు వివాహం, స్త్రీ జననాంగ అంగచ్ఛేధం, జంతువులతో లైంగిక సంబంధం, లైంగిక వేధింపులు, చిన్నవారిని వేధించడం, ఇతర నిస్సహాయ జనాభా దుర్వినియోగం చేయడం**. లైంగిక హింసకు పాల్పడే ప్రజలందరూ, వ్యవస్థలన్నీ పొరుగువారిని ప్రేమించడం, వారిని భద్రపరచడం అనే ఆజ్ఞను ఉల్లంఘిస్తున్నాయి. క్రీస్తు శరీరం ఎల్లప్పుడూ న్యాయం, రక్షణ, నిరంతరం లైంగిక హింసకు గురైనవారు, గురి అవుతున్నవారు, గురికాబోయే ప్రజలకు, స్వస్థత ఇచ్చే ప్రదేశంగా ఉండాలి, 18 సంవత్సరాలలో లోపు ఉన్న వారిని మైనర్ గా నిర్వచించబడ్డారు. ఒక రాష్ట్రం లేదా దేశం సొంత దేశీయ చట్టం ప్రకారం మెజారిటీ వయస్సు సాధించగల్గినట్లయితే తప్పించి ఈ వయసును మైనర్ గా పరిగణిస్తారు..

అందువల్ల మేము దీనిని ధృవీకరిస్తున్నాము:

- **పాపం విస్తరించిన చోట కృప విస్తరిస్తుంది**. పాపం ప్రభావాలు సార్వత్రికమైనవి, సంపూర్ణమైనవి అయినప్పటికీ, కృప సమర్థత కూడా సార్వత్రికమైనది, సంపూర్ణమైనది. క్రీస్తులో, పరిశుద్ధాత్మ ద్వారా, మనం దేవుని స్వరూపంలో పునరుద్ధరించబడ్డాము. పాతవి గతించి పోయింది, నూతనమైనది వస్తుంది. మన జీవితాలను నూతన సృష్టిగా మన జీవితాలను ఏర్పరుచుకోవడం క్రమంగా జరిగే ప్రక్రియ అయినప్పటికీ, లైంగికత విభాగాలలో మానవత్వం విచ్ఛిన్నం కావడంలో దేవుని స్వస్థత ప్రభావవంతంగా ఉంటుంది.
- **మానవ శరీరం పరిశుద్ధాత్మకు ఆలయం**. మన లైంగికత కోసమైన అవసరత దేవుని చిత్తానికి అనుగుణంగా ఉండవలసినదని మేము ధృవీకరిస్తున్నాము. మన శరీరాలు మనవి కావు అవి విలువతో కొనబడ్డాయి. అందువల్ల, లోబడే విధేయతతో కూడిన జీవితం ద్వారా మన శరీరాల్లో దేవుణ్ణి మహిమపరచడానికి మనం పిలువబడ్డాము.
- **దేవుని ప్రజలు పవిత్ర ప్రేమతో గుర్తించబడ్డారు**. అన్ని సద్గుణాలకన్నా, దేవుని ప్రజలు తమను తాము ప్రేమతో ధరించుకోవలసిందని మేము ధృవీకరిస్తున్నాము. విచ్ఛిన్నమైన ప్రజలను మన మావేశానికి దేవుని ప్రజలు ఎల్లప్పుడూ స్వాగతిస్తున్నారు. ఇటువంటి క్రైస్తవ ఆతిథ్యం

వ్యక్తిగత అవిధేయతను క్షమించేదిగా ఉండదు లేదా విచ్ఛిన్నత మూలాలను వివేచించడానికి విడుదల కలుగ చెయ్యడంలో పాల్గొనడానికి నిరాకరించదు. ప్రభువైన యేసును పోలిన మానవులను పునరుద్ధరించడానికి ఒప్పుకోలు, క్షమాపణ, రూపుదిద్దే విధానాలు, పవిత్రీకరణ, దైవిక నడిపింపు అవసరం. అయితే అన్నింటికంటే మించి విచ్ఛిన్నం అయిన వ్యక్తిని సంఘం అని పిలువబడే కృపా వలయంలోనికి ప్రేమా స్వాగత దీనిలో ఉంది. పాపాన్నీ, విచ్ఛిన్నతను నిజాయితీగా ఎదుర్కోవడంలో విఫలమైతే, మనం ప్రేమించబడలేకపోతే, ప్రేమించడంలో మనం విఫలమైతే, విచ్ఛిన్నత విషయంలో దేవుని స్వస్థతలో మనం పాల్గొనలేము.

గ్లోబల్ సంఘం మన ప్రపంచ ప్రజలకు స్వీకరించి, వారికి పరిచర్య చేస్తుండగా సమాజాలుగా ఈ ప్రకటనల నమ్మకమైన యంత్రాంగం చాల సంక్లిష్టంగా ఉంటుంది, వాటిని జాగ్రత్త, వినయం, ధైర్యం, వివేచనతో నడిపించాలి.

## D. క్రైస్తవ గృహనిర్వహకత్వం

**32. గృహనిర్వహకత్వం అర్థం.** దేవుడు మనుష్యులందరికీ, వస్తువులన్నిటికీ, యజమాని అని లేఖనాలు బోధిస్తున్నాయి. అందువల్ల, మనం ఆయన గృహనిర్వాకులం. సంపాద్యం. దేవుని హక్కుదారత్వం, మన గృహ నిర్వాహకత్వం గుర్తించబడాలి. మన గృహ నిర్వాహకత్వాన్ని అభ్యసించడంలో దేవునికి మనం వ్యక్తిగతంగా జవాబుదారత్వాన్ని మనం కలిగి యుండాలి. దేవుడు తన అన్ని మార్గాల్లో పద్ధతికీ, క్రమానికీ దేవుడై ఉన్నాడు. అన్ని మానవ వనరులు, సంబంధాల మీద ఆయన హక్కుదారత్వాన్ని అంగీకరించే ఒక వ్యవస్థను ఆయన ఏర్పాటు చేశాడు. ఈ క్రమంలో దేవుని బిడ్డలందరూ సువార్తను బలపరచడం కోసం విశ్వసనీయంగా దశమభాగాలనూ, సమర్పణలనూ అర్పించాలి. (140)

(మలాకీ 3:8–12; మత్తయి 6:24–34; 25:31–46; మార్కు 10:17–31; లూకా 12:13–24; 19:11–27; యోహాను

15:1–17; రోమా 12 :1——13; 1 కొరింథీయులు 9:7–14; 2 కొరింథీయులు 8:1–15; 9:6–15; 1 తిమోతి 6:6–19; హెబ్రీయులు 7:8; యాకోబు 1:27; 1 యోహాను 3:16–18)

**32.1. మందిరపు నిధికి దశమభాగం. మందిరపు నిధి** గృహం అనేది సభ్యులు చెందియున్న సంఘంలో దశమభాగాలను నమ్మకంగా, క్రమం తప్పకుండా ఇవ్వడం వాక్యానుసారమైనా, ఆచరణీమైన అభ్యాసం. అందువల్ల, సంఘానికి ఆర్థిక సహకారం చెయ్యడం మందిరపు నిధికి దశమభాగాలు ఇవ్వడం మీద ఆధారపడి ఉంది. చర్చ ఆఫ్ ద నజరేన్ స్థానిక సంఘం దాని ప్రజలందరినీ మందిరపు నిధి గృహంగా పరిగణించాలి. చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘంలో భాగమైన వారందరూ వారి పెరుగుదలలో పదోవంతును ప్రభువుకు కనీస ఆర్థిక బాధ్యతగానూ, స్వేచ్ఛాపూరిత అర్పణలుగానూ, దానికి అదనంగా దేవుడు వారికి వృద్ధి కలుగ చేసి యుండగా పూర్తి సంఘం – స్థానిక, జిల్లా, విద్యా, సాధారణ సహాయం కోసం ఇవ్వడం ఇతర అవకాశాలన్నిటిలో ముఖ్య ప్రాధాన్యతగా పరిగణించాలని సభ్యులను అభ్యర్థిస్తుంది. దీనికోసం పూర్తి సంఘ సహాయంలో దేవుడు తన నమ్మకమైన గృహనిర్వాహకుల హృదయాలలో ఆ మనసును ఉంచుతాడు.

**32.2. నిధుల సేకరణ, పంపిణీ.** సువార్తను బలపరచడం, సంఘ నిర్మాణాలు కట్టడం కోసం దశమభాగాలూ, అర్పణలూ ఇవ్వడం గురించి లేఖనాల బోధ వెలుగులో ఈ సూత్రాలనుండి తప్పించడం, సువార్త సందేశానికి ఆటంకం కలిగించడం, సంఘ పేరును దుర్వినియోగం చెయ్యడం, పేదల పట్ల వివక్ష చూపడం, సువార్తను ప్రోత్సహించకుండా ప్రజల శక్తిని తప్పుదారి పట్టించడంలో ఎటువంటి విధానాలలోనూ ఏ చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘం పాల్గొనదు.

స్థానిక, జిల్లా, విద్యా, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సాధారణ కార్యక్రమాల అవసరాలను తీర్చడంలో, స్థానిక సంఘాలు ఆర్థిక విభజన ప్రణాళికను అవలంబిస్తూ, దానిని ఆచరించడానికి, సాధారణ, విద్యా, జిల్లా నెలవారీ కేటాయింపులను చెల్లించాలని కోరబడుతున్నారు. (130, 153, 154–154.2, 516.13)

**32.3. పరిచర్య సహకారం.** "ఆలాగున సువార్త ప్రచురించువారు సువార్తవలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు." (1 కొరింథీయులు 9:14). సంఘం తన సేవకులకు సహాయం చెయ్యడానికి బాధ్యతే తీసుకోవలసి ఉంది. వారు దేవుని చేత పిలువబడ్డారు. సంఘ నడిపింపులో వారు పరిచర్యకు తమను తాము పూర్తిగా సమర్పించుకొన్నారు. అందువల్ల ఈ పవిత్ర కర్తవ్యానికి వారానికి ఒకసారి డబ్బు వసూలు చేయడం ద్వారానూ, ప్రతీ వారం కాపరి జీతం సక్రమంగా

చెల్లించబడేలా పరిచర్యకు స్వచ్ఛందంగా సహకరించాలని సభ్యులను కోరుతున్నాము. (115.4, 115.6, 129.8)

**32.4. జీవిత ఆదాయ బహుమతులు, ప్రణాళిక చేసినవి, వాయిదా వేసినవి.** క్రైస్తవ గృహనిర్వాహకత్వ అభ్యాసంలో ఇది చాలా అవసరం. ఈ జీవితంలో ఒక క్రైస్తవుడిని దేవుడు గృహనిర్వాహకునిగా నియమించిన ఆదాయం, ఆస్తులను గురించి జాగ్రత్తతో కూడిన ఆలోచన ఇవ్వాలి. ఈ జీవితంలో నమ్మకమైన గృహనిర్వాహకత్వం అవసరాన్ని, భవిష్యత్తు కోసం ఒక వారసత్వాన్ని విడిచిపెట్టడానికి దేవుడు ఇచ్చిన దర్శనాన్ని గుర్తించిన చర్చ్ ఆఫ్ ద నజరేన్, ప్రణాళికాబద్ధమైన, వాయిదా వేస్తూ ఇవ్వడం ద్వారా క్రైస్తవ నిర్వాహకత్వాన్ని పెంచడానికి చర్చ్ ఆఫ్ నజరేన్ ఫౌండేషన్ ను స్థాపించింది. దేవుణ్ణి మహిమపరిచే విధంగా భూముల పంపిణీకి పౌర చట్టాలు తరచుగా సమాచారాన్ని అందించవు. ప్రతి క్రైస్తవుడు చివరి వీలునామా, ప్రకటనలను జాగ్రత్తగానూ, చట్టబద్ధంగానూ తయారుచేయడంపై దృష్టి పెట్టాలి, చర్చ్ ఆఫ్ ద నజరేన్ దాని వివిధ పరిచర్యల మిషన్లు, సౌవార్తీకరణ విద్య, ఉపకారాల ద్వారా – స్థానిక, జిల్లా, విద్య, సాధారణం– పరిశీలన కోసం సిఫార్సు చేయబడింది.

**32.5. సంఘ శాఖ పరిచర్య కోసం బాధ్యతను పంచుకోవడం.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరిపాలన ప్రాతినిధ్య సంబంధితం. ప్రతి స్థానిక సమాజం జనరల్ అసెంబ్లీ నిర్వచించిన విధంగా పూర్తి సంఘం సంపూర్ణ పరిచర్యకు మద్దతు ఇస్తుంది, ప్రపంచ సౌవార్తీకరణ, విద్య, పరిచర్య సహకారం, జిల్లా పరిచర్యలలో జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు నాయకత్వం ద్వారా అమలు చేయబడుతుంది.

ప్రపంచ సౌవార్తీక నిధిని పెంచడానికీ, అసెంబ్లీ జిల్లాల ద్వారా స్థానిక చర్చిల కోసం, నిధుల లక్ష్యాలు, బాధ్యతలను ఏర్పాటు చేయడంలో ఒక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి, సవరించడానికి, నిర్వహించడానికి బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంటులు జనరల్ బోర్డ్ అధికారం కలిగి యున్నారు, శక్తితో నింపబడియున్నారు.

పేరా 337.1 కు లోబడి, జాతీయ బోర్డులు, ప్రాంతీయ సలహా బోర్డులు వారి ప్రాంతంపై పదవీ విరమణ పొదుపు ప్రణాళికలను ఏర్పాటు చేయడానికి అధికారం కలిగి యున్నారు, శక్తితో నింపబడియున్నారు. అటువంటి ప్రణాళికల నివేదించడం

పేరా 337.2 లో ఇవ్వబడింది. పేరా 32.5 నిబంధనలు బోర్డ్ ఆఫ్ పెన్షన్స్ అండ్ బెనిఫిట్స్ యు.ఎస్.ఏ కు వర్తించవు.

జాతీయ బోర్డులు, ప్రాంతీయ సలహా బోర్డులు కూడా తమ ప్రాంతంలోని ఉన్నత విద్యా సంస్థలకు మద్దతునిచ్చే అధికారం కలిగి యున్నాయి, శక్తితో నింపబడ్డాయి.

డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆర్థిక కమిటీ ద్వారా జిల్లా పరిచర్యను ప్రోత్సహించడం కోసం స్థానిక సంఘాలకు నిధుల లక్ష్యాలు, బాధ్యతలను ఏర్పాటు చేయడానికి అధికారం ఉంది, శక్తితో నింపబడి ఉంది. (238.1, 317.10, 345, 346.3)

## E. సంఘ అధికారులు

**33.** సంపూర్ణ పవిత్రీకరణ అనుభవాన్ని ఒప్పుకొని, మనలను పవిత్ర జీవితానికి పిలిచేలా దేవుని కృపకు బహిరంగ సాక్ష్యాన్ని కలిగియున్నవారూ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సిద్ధాంతాలకు, రాజ్యాంగానికీ, ఆచరణలకు అనుగుణంగా ఉండే క్రియాశీల సభ్యులను సంఘ అధికారులుగా ఎన్నిక చెయ్యాలని స్థానిక సంఘాలను మేము నడిపిస్తున్నాము. వారు స్థానిక సంఘానికి హాజరుకావడంలో నమ్మకంగా ఉండాలి, క్రియాశీల సేవలో ఉన్నవారు, దశమ భాగాలు ఇవ్వడంలో చురుకుగా ఉన్నవారుగా ఉండాలి. సంఘ అధికారులు సంపూర్తిగా "సర్వదేశాలలో క్రీస్తును పోలిన శిష్యులను తయారుచెయ్యడంలో" పాల్గొనే వారిగా ఉండాలి. (113.11, 127, 145–147)

## F. శాసనం నియమాలు

**34.** వర్తించే చట్టం, విలీన నియమాలు, మాన్యువల్‌లోని పరిపాలన విధివిధానాలు, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సమావేశాలు, సభ్యుల కార్యకలాపాలు, స్థానిక, జిల్లా, జనరల్, సంస్థ కమిటీల సమావేశాలు, పార్లమెంటరీ విధానం కోసం రాబర్ట్ రూల్స్ ఆఫ్ ఆర్డర్ న్యూలీ రివైజ్డ్ (తాజా ఎడిషన్) ప్రకారం క్రమబద్ధీకరించబడతాయి, నియంత్రించబడతాయి. (113, 205, 300.3)

## G. క్రైస్తవ ప్రవర్తన ఒడంబడికను సవరించడం

**35.** క్రైస్తవ ప్రవర్తన నిబంధనల అంశాలు జనరల్ అసెంబ్లీలో హాజరయిన సభ్యుల మూడింట రెండు వంతుల ఓటు వేసినప్పుడు రద్దు చేయబడవచ్చు లేదా సవరించవచ్చు.

# భాగం IV

# సంఘ పరిపాలన (CHURCH GOVERNMENT)

ఉపోద్ఘాతం (Preamble)
స్థానిక పరిపాలన (Local Government)
డిస్ట్రిక్ట్ పరిపాలన (District Government)
సాధారణ పరిపాలన (General Government)

## సంఘ పరిపాలనకు ముందుమాట

యేసుక్రీస్తులో పాప క్షమాపణ, హృదయ శుద్ధి ద్వారా పరివర్తన చెందించే దేవుని కృపను మనుష్యులందరికి తెలియ చెయ్యడం చర్చ్ ఆఫ్ నజరేన్ కర్తవ్యం. మన మొట్టమొదట పరిచర్య "దేశాలలో క్రీస్తులాంటి శిష్యులను తయారు చెయ్యడం", విశ్వాసులను సహవాసం, సభ్యత్వం (సమాజాలు) లో చేర్చడం, విశ్వాసానికి స్పందించే వారందరినీ పరిచర్య కోసం సన్నద్ధం చేయడం (బోధించడం). "విశ్వాస సమాజం" అంతిమ లక్ష్యం అంత్య దినాన్న ప్రతి ఒక్కరినీ క్రీస్తులో పరిణతి చెందిన వారిగా నిలువబెట్టడం (కొలొస్సయులు 1:28).

స్థానిక సంఘంలో రక్షణ కార్యం, పరిపూర్ణత, బోధన, నియామకం జరుగుతుంది. స్థానిక సంఘం, క్రీస్తు శరీరం, మన విశ్వాసం, మన పరిచర్యకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ సంఘాలు పరిపాలనాపరంగా జిల్లాలూ, ప్రాంతాలుగా విభజించబడ్డాయి.

చర్చ్ ఆఫ్ ద నజరేన్ లో ఐక్యత ఆధారాలు చర్చ్ ఆఫ్ ద నజరేన్ మాన్యువల్ లో వివరించబడిన ఆ నమ్మకాలు, రాజ్యాంగం, నిర్వచనాలు, విధానాలు.

ఈ ఐక్యత ప్రధాన అంశం చర్చ్ ఆఫ్ ద నజరేన్ మాన్యువల్ లోని విశ్వాస ప్రమాణంలో ప్రకటించబడింది. దీనిని అనువదించాలనీ, విస్తృతంగా పంపిణీ – ఈ నమ్మకాలను మన సమాజానికి నేర్పించాలనీ అన్ని ప్రాంతాలు, భాషలలోని సంఘాన్ని మేము ప్రోత్సహిస్తున్నాము — ఇది నజరేనుల మనందరి దుస్తులలోనూ, మనందరం చేసేదానంతటిలోను అల్లిన బంగారు పోగు.

ఈ ఐక్యతను గురించిన కనిపించే ప్రతిబింబం జనరల్ అసెంబ్లీ చేత ప్రాతినిధ్యం వహించ బడుతుంది. ఇది "చర్చ్ ఆఫ్ ద నజరేన్ సర్వోత్తమ సిద్ధాంతం– సూత్రీకరణ, శాసనం చేసే సభ, ఎన్నుకునే అధికారం." రెండవ ప్రతిబింబం అంతర్జాతీయ జనరల్ బోర్డ్, ఇది సంఘం మొత్తాన్ని సూచిస్తుంది.

మూడవ ప్రతిబింబం బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్, వారు మాన్యువల్‌ను అర్థీకరిస్తారు, సాంస్కృతిక అనుసరణలను ఆమోదిస్తారు, పరిచర్యకు నియమిస్తారు.

చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరిపాలన ప్రాతినిధ్య పూరితం. అందువలన అది ఒక వైపు సంఘాదికారుల తీవ్రతనూ మరోవైపు అపరిమిత సమాజవాదాన్నీ తప్పిస్తుంది.

సాంస్కృతిక, రాజకీయ వ్యత్యాసాలు అవసరమయ్యే ప్రదేశంలోనూ సంఘ పరిచర్య జరుగుతున్న ప్రపంచ ప్రాంతాలలో భాగం IV లో ఉన్న విభాగాలు 100, 200, 300 లలో ఉన్న స్థానిక, జిల్లా, ప్రాంతీయ సంఘ విధానాల అనుసరణలు అమలు పరచబడవచ్చు. అటువంటి అనుసరణలన్నిటికోసం అభ్యర్థనలు లిఖితపూర్వకంగా సమర్పించబడతాయి, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లు ద్వారా ఆమోదించబడతాయి (300).

## I. స్థానిక పరిపాలన

## ఎ. స్థానిక సంఘ సంస్థ, పేరు, విలీనం, ఆస్తి, పరిమితులు, విలీనాలు, అస్తవ్యస్తత

**100.** సంస్థ. స్థానిక సంఘాలను డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, లేదా అధికార పరిధి ఉన్న జనరల్ సూపరింటెండెంట్ నిర్వహిస్తారు. లేదా వారిలో ఒకరి ద్వారా అధికారం పొందిన పెద్దలు నిర్వహించవచ్చు. కొత్త సంఘాల అధికారిక నివేదికలు సంబంధిత

అధికార పరిధి కార్యాలయం ద్వారా ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో దాఖలు చేయబడతాయి. (23, 107, 211.1, 538.15)

**100.1. సంఘం – నమూనా పరిచర్య.** పేరా 100 ప్రకారం ఇంకా నిర్వహించబడని కొత్త సమాజం కార్యకలాపాలను నూతన పరిచర్య జరుగుతున్న ప్రాంతంలోని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదంతో సంఘం– నమూనా పరిచర్య గా ప్రధాన కార్యదర్శి ద్వారా నమోదు చేయవచ్చు. సంఘం నమూనా పరిచర్యలో కాపరిగా లేదా సహాయకులు (అసోసియేట్)గా పనిచేస్తున్న సంఘాదికారుల సభ్యుడు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదంతో నియమించబడిన సేవకునిగా పరిగణించబడతారు. పేరా 102 ప్రకారం సంఘం – నమూనా పరిచర్య చేర్చబడుతుంది, సభ్యులను స్వీకరిస్తుంది, వారికి నివేదిస్తుంది. (100.2, 107.2, 138.1, 159, 211.6)

**100.2. వివిధ సమాజాల సంఘం.** వ్యవస్థీకృత స్థానిక సంఘాలు ఈ సంఘాల వనరులను ఉపయోగించి వివిధ భాషలలో బైబిల్ తరగతులను ఏర్పాటు చేయడం ద్వారా వారి పరిచర్యను విస్తరించవచ్చు. ఈ బైబిల్ తరగతులు సంఘ – నమూనా పరిచర్య లేదా వ్యవస్థీకృత సంఘాలుగా అభివృద్ధి చెందుతాయి. దీనివల్ల డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదంతో ఒకటి కంటే ఎక్కువ సమాజాలు ఒకే సంఘం పేరుతో ఉండవచ్చు. అన్ని వ్యక్తిగత సమాజాలు అన్నీ వ్యవస్థీకృత సంఘాలుగా ఉందని వివిధ సమాజాల సంఘంలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, అధికార పరిధిలో ఉన్న సాధారణ సూపరింటెండెంట్ ఆమోదంతో జిల్లా సలహా బోర్డు, అటువంటి సమాజాలకు ఒక వ్యవస్థీకృత స్థానిక సంఘం హక్కులు, అధికారాలను ఇవ్వవచ్చు. ఈ క్రింది షరతులకు అవి లోబడి యుండాలి:

1. ఇటువంటి సమాజాలు వ్యవస్థీకృత స్థానిక సంఘం నుండి వేరుగా చేర్చబడవు.
2. ఇటువంటి సమాజాలు వ్యవస్థీకృత స్థానిక సంఘం నుండి వేరుగా ఆస్తి హక్కులు కలిగి ఉండవు.
3. జిల్లా సూపరింటెండెంట్, వ్యవస్థీకృత స్థానిక సంఘం యొక్క సంఘం బోర్డు, జిల్లా సలహా బోర్డు ఆమోదం లేకుండా ఇటువంటి సమాజాలు రుణపడి ఉండవు.

4. స్థానిక సంఘం కాపరి సంప్రదింపులతో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ వ్యక్తపరచిన అనుమతితో తప్పించి అటువంటి సమాజం వ్యవస్థీకృత స్థానిక సంఘం నుండి ఒక భాగంగా ఉపసంహరించుకోదు, లేదా దాని సంబంధాన్ని ఏ విధంగానైనా విడదీయదు. (100–100.1)

**101. పేరు**. కొత్తగా వ్యవస్థీకృత సంఘం పేరును స్థానిక సంఘం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి జిల్లా సలహా బోర్డు ఆమోదంతో నిర్ణయిస్తుంది. (102.4)

**101.1. పేరు మార్పు**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ స్థానిక సంఘం ఈ ప్రక్రియ ద్వారా తన పేరును మార్చవచ్చు:

1. స్థానిక సంఘం బోర్డు ప్రతిపాదిత మార్పును డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు సమర్పిస్తుంది, వారు జిల్లా సలహా బోర్డు యొక్క వ్రాతపూర్వక అనుమతి పొందుతారు.
2. సంఘ సభ్యత్వం వార్షిక లేదా ప్రత్యేక సమావేశంలో మెజారిటీ బ్యాలెట్ ఓటు;
3. జిల్లా సలహా బోర్డు మార్పును డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నివేదిస్తుంది, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ దానిని ఆమోదించడానికి సమ్మతిని తెలియజేస్తుంది. (102.4)

**102. విలీనం**. శాసనాలు అనుమతించే అన్ని ప్రదేశాలలో, సంరక్షకులు స్థానిక సంఘాన్ని విలీనం చేస్తారు. పైన చెప్పబడిన సంరక్షకులూ, వారి వారసులు పైన చెప్పిన విలీనానికి సంరక్షకులుగా ఉంటారు. పౌర చట్టానికి విరుద్ధంగా లేని చోట, విలీనం నియమాలు సంస్థ అధికారాలను నిర్దేశిస్థాయి. సంఘం జనరల్ అసెంబ్లీ ద్వారా సంఘ మాన్యువల్ లో ఎప్పటికప్పుడు అధీకృతం చెయ్యబడి, ప్రకటించబడుతూ ఉన్న చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరిపాలనకు లోబడి యుండేలా చేస్తుంది. ఈ సంస్థ ఆస్తి అంతా స్థానిక సంఘ ఆమోదానికి లోబడి సంరక్షకులచే నిర్వహించబడుతుంది, నియంత్రించబడుతుంది.

**102.1.** స్థానిక సంఘం కోసం జిల్లా సలహా బోర్డు ఆస్తి కొనుగోలు చేసి, అభివృద్ధి చేసిన చోట లేదా కొత్త సంఘం ఏర్పడిన చోట, జిల్లా సలహా బోర్డు పెట్టుబడి పెట్టిన

డబ్బును స్థానిక సంఘం తిరిగి చెల్లించిన మీదట జిల్లా సలహా బోర్డు స్థానిక సంఘానికి అధికార పత్రాన్ని బదిలీ చేయాలని సిఫార్సు చేయబడింది.

**102.2.** స్థానిక సంఘం విలీనం అయినప్పుడు, సంపాదించిన ఆస్తి అంతా సాధ్యమైనప్పుడు నేరుగా దాని సంస్థ పేరుతో సంఘానికి దస్తావేజు చేయబడుతుంది. (102.6)

**102.3.** సంఘ బోర్డు కాపరి, కార్యదర్శి విలీనం అయిన లేదా విలీనం కాని సంఘానికి అధ్యక్షుడు, కార్యదర్శిగా ఉంటారు. భూసంబంధ వ్యవహారాలూ, తనఖాలు, తనఖాల విడుదలలు, ఒప్పందాలు, సంఘానికి చెందిన ఇతర చట్టపరమైన పత్రాల అన్ని ఒప్పందాలను అమలు చెయ్యడం, వాటి మీద సంతకాలు చెయ్యడం చెయ్యాలి. ఇది మాన్యువల్ లో పొందుపరచబడిన విధంగా ఉండాలి, 104–104.3 పేరాల్లో పేర్కొన్న పరిమితులకు లోబడి ఉంటుంది.

**102.4.** ప్రతి స్థానిక సంఘం విలీన నియమాలు ఈ క్రింది వెసలుబాటును కలిగి ఉంటాయి.

1. సంస్థ పేరులో “చర్చ్ ఆఫ్ ద నజరేన్” అనే పదాలు ఉంటాయి.
2. చర్చ్ ఆఫ్ ద నజరేన్ మాన్యువల్ సంస్థ నియమ నిబంధనలుగా ఉంటుంది.
3. అదే ప్రాంతంలోని సంఘాలకు అందుబాటులో ఉన్న పన్ను మినహాయింపుకు స్థానిక సంఘం అర్హత సాధించకుండా నిరోధించే ఏ నిబంధనను విలీన నియమాలు కలిగి ఉండవు.
4. రద్దు చేసిన తరువాత, సంస్థ ఆస్తులు జిల్లా సలహా బోర్డుకు పంపిణీ చెయ్యబడాలి. విలీనం నియమాలు స్థానిక చట్టం ప్రకారం తగిన అదనపు నిబంధనలను కలిగి ఉండవచ్చు. స్థానిక సంఘం ఆస్తిని చర్చ్ ఆఫ్ ద నజరేన్ నుండి మళ్లించటానికి కారణమయ్యే ఏ నిబంధన కూడా దీనిలో చేర్చబడదు. (101 – 101.1, 104.3, 106.1–106.3)

**102.5.** ఒకటి కంటే ఎక్కువ వ్యవస్థీకృత సంఘాలు తమ వనరులను వినియోగిస్తున్న చోట బహుళసమాజాల సంఘాలలో స్థానిక చట్టాలు అనుమతించే భాగస్వామ్యంలో విలీనం జరగవచ్చు.

**102.6.** విలీనం సాధ్యం కాని ప్రాంతాలలో, సంఘం పేరు అన్ని చట్టపరమైన పత్రాలపై "చర్చ్ ఆఫ్ ద నజరేన్" అనే పదాలను కలిగి ఉంటుంది, దీనిలో సంస్థ దస్తావేజు, దస్తావేజులు ఉంటాయి, అయితే ఇవి మాత్రమే పరిమితం కావు. (102.2)

**103.** ఆస్తి. స్థానిక సంఘాలు భూమి కొనుగోలు, అమ్మకాలు, సంఘ కట్టడాల నిర్మాణం లేదా సంఘ సంబంధ నిర్మాణాల కట్టడాలు, ప్రధాన పునర్నిర్మాణం లేదా ఏదైనా కారణంతో భూమిని అద్దెకు ఇవ్వడం వంటి వాటిని గురించి ఆలోచిస్తున్నట్లయితే తన ప్రతిపాదనను డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సంఘ ప్రాపర్టీస్ బోర్డుకి ఆమోదం కోసం సమర్పించాలి. తనఖాలో ఉండడం గానీ తనఖాలో ఉండకపోవడం గానీ, భూమి కొనుగోలు, కట్టడాలు నిర్మించడం, ఏదైనా ప్రధాన పునర్నిర్మాణం గానీ, సంఘ ప్రాపర్టీస్ బోర్డు నుండి రాత పూర్వక అనుమతి లేకుండా ఎటువంటి ఋణగ్రస్తత ఉండకూడదు. స్థానిక సంఘం త్రైమాసిక ఆర్థిక నివేదికలనూ, స్థితిగతుల నివేదికలనూ నిర్మాణం జరుగుతున్న కాలంలో ఈ బోర్డుకు సమర్పిస్తూ ఉండాలి (236–237.5)

**103.1.** ఒకవేళ సంఘ బోర్డు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సంఘ ప్రాపర్టీస్ బోర్డు మధ్య ఒప్పందం కుదుర్చుకోలేకపోతే, నిర్ణయం కోసం అధికార పరిధి ఉన్న జనరల్ సూపరింటెండెంట్‌కు సమస్యను సమర్పించ వచ్చు. సంఘం గానీ, లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ గానీ అంతిమ నిర్ణయం కోసం బోర్డు ఆఫ్ జనరల్ సూపరిండెంటులకు అభ్యర్ధించుకోవచ్చును. అటువంటి అభ్యర్ధనలూ, అభ్యర్ధనల తిరస్కరణలూ, దానికి సంబంధించిన వాదనలూ, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంటు లేదా బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంటుకు రాత పూర్వకంగా సమర్పించాలి. సంఘం బోర్డు గానీ లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటు ద్వారా అభ్యర్ధన కాపి, అభ్యర్ధనల తిరస్కరణ ప్రతి, లేదా దానికి సంబంధించిన వాదాల కాపి ప్రతివాదికి పంపించబడవచ్చు, సంఘ నిర్ణయాల నమోదు గ్రంథంలో అభ్యర్ధన తీర్మానం, దానిని బలపరచే వాదనలు, తీసుకొన్న అంగీకారాలు ఉండాలి.

**104. పరిమితులు**. స్థానిక సంఘం భూముల కొనుగోలు లేదా అమ్మకం లేదా లీజుకు ఇవ్వడం, తనఖా, అదనపు అప్పులు, మార్పిడి, లేదా మరేదైనా ఆస్తులను ఆక్రమించుకోవడం లేదా భూములను ఇచ్చివేయ్యడం వాటన్నిటినీ వార్షిక సమావేశాలలో గాని వాటికోసం పిలువబడిన ప్రత్యేక సమావేశాలలో మూడింట

రెండు వంతుల ఓటు ద్వారా ఆమోదించకపోతే వీటిని చెయ్యకూడదు. ఒక సంఘం ఇప్పటికే ఉన్న రుణాన్ని తిరిగి ఋణం కోసం పెడుతున్నప్పుడు, ఈ ప్రక్రియ సంఘం రుణాన్ని పెంచకపోతే, సంఘం భూములను మరింతగా చుట్టుముట్టకపోతే, ఈ ప్రక్రియ కోసం ఆమోదం ఈ విషయంపై సమాజం ఓటు తీసుకోవలసిన అవసరం లేకుండా బోర్డులోని మూడింట రెండు వంతుల ఓటు ద్వారా ఇవ్వబడుతుంది. స్థానిక సంఘానికి నిధులు సమకూర్చే నిర్దిష్ట ప్రయోజనం కోసం విరాళంగా ఇచ్చిన ఆస్తులను మార్చడాన్ని సంఘ బోర్డు దాని సభ్యుల మూడింట రెండు వంతుల ఓటు ద్వారానూ, వారు ఓటు వెయ్యడం ద్వారానూ ఆమోదించవచ్చు. పైన పేర్కొన్న అన్ని అంశాలకూ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సంఘ ప్రాపర్టీస్ బోర్డు నుండి వ్రాతపూర్వక అనుమతి అవసరం. (113.3113.4, 113.7–113.8, 237.3–237.4)

**104.1.** ప్రస్తుత ఖర్చులను తీర్చడానికి స్థానిక సంఘ భూములను తనఖా పెట్టకూడదు.

**104.2.** భూములను తనఖా పెట్టడం లేదా విక్రయించడం లేదా భూముల మీద భీమా క్లెయిమ్‌లను స్వీకరించే స్థానిక సంఘం భూముల కొనుగోలు లేదా మూలధనం అభివృద్ధి, కొత్త సంఘాన్ని స్థాపించడం లేదా ఇతర భూముల రుణాలను తగ్గించడానికి మాత్రమే ఉపయోగించాలి. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు ఆమోదంతో మాత్రమే వచ్చే ఆదాయాన్ని ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించాలి.

**104.3**. సంరక్షకులు లేదా స్థానిక సంఘం చర్చ్ ఆఫ్ ద నజరేన్ వినియోగార్థం నుండి ఆస్తులను మళ్లించకూడదు. (113–113.1)

**104.4**. **సంఘాల** ఉపసంహరణ. చర్చ్ ఆఫ్ ద నజరేన్ చర్చి నుండి ఒక స్థానిక సంఘం ఒక భాగంగా ఉపసంహరించుకోదు, లేదా జనరల్ అసెంబ్లీ నిబంధనల ద్వారానూ, అంగీకరించిన షరతులు, ప్రణాళికల మినహా దాని సంబంధాన్ని ఏ విధంగానైనా విడదీయదు. (106.2106.3)

**105. విలీనాలు.** రెండు లేదా అంతకంటే ఎక్కువ సంఘాలు బ్యాలెట్ ద్వారా సభ్య సంఘాల ప్రత్యేక సమావేశాలలో మూడింట రెండు వంతుల అనుకూలమైన ఓటుపై విలీనం చేయబడవచ్చు. దీనికి గాను: సంఘ బోర్డులలోని సభ్యులందరి అధిక ఆమోదం ద్వారా విలీనం సిఫారసు చెయ్యబడాలి, విలీనాన్ని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్,

జిల్లా సలహా బోర్డు మరియు అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్ లిఖితపూర్వకంగా ఆమోదించాలి.

అధికారులను ఎన్నుకోవడం, కాపరుల సంబంధ ఏర్పాట్లు చేయడం కోసం కొత్త సమాజం యొక్క ప్రత్యేక సమావేశంలో విలీనం ఖరారు అవుతుంది. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటు లేదా సూపరింటెండెంటు నియమించిన పెద్ద అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది.

ఈ విధంగా సృష్టించబడిన సంస్థ పూర్వ సంఘాల మొత్తం సభ్యత్వం, ఆ సంఘాల అన్ని విభాగాల సభ్యత్వాన్ని మిళితం చేస్తుంది. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఆమోదానికి లోబడి ఆ సంఘాల ఆస్తులు, భారాలలో కొంతభాగం లేదా పూర్తి మొత్తాన్ని మిళితం చేయవచ్చు, సాధారణ, విద్యా, జిల్లా నియామకాలను కూడా కూడా మిళితం చేస్తుంది.

డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సూచనను బట్టి సంఘం పట్టికలోనుండి నిష్క్రియాత్మక సంఘాల పేర్లను తొలగించడానికి చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రధాన కార్యదర్శికి అధికారం ఉంది.

**106. సంఘాలను క్రియారహితంగా లేదా అస్తవ్యస్తంగా ప్రకటించడం**, పునరుజ్జీవింప బడడం, లేదా పునర్వ్యవస్థీకరణకు అధికారికంగా ప్రకటించడానికి ముందు జిల్లా సలహా బోర్డు చర్య ద్వారా సంఘాలు పరివర్తన కాలానికి క్రియారహితంగా ప్రకటించబడతాయి.

**106.1.** స్థానిక సంఘం ఈ క్రింది విధంగా అస్తవ్యస్తంగా ఉండవచ్చు:

1. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నుండి సిఫార్సు;
2. అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ నుండి ధృవీకరించే ప్రతిస్పందన;
3. జిల్లా సలహా బోర్డు యొక్క మూడింట రెండు వంతుల ఓటు.

**106.2**. ఒకవేళ ఒక స్థానిక సంఘం క్రియారహితంగా లేదా అస్తవ్యస్తంగా మారినట్లయితే, లేదా చర్చ్ ఆఫ్ ద నజరేన్ నుండి ఉపసంహరించుకోవడం లేదా ఉపసంహరించుకోవటానికి ప్రయత్నించినప్పుడు (జిల్లా సలహా బోర్డు ధృవీకరించినట్లు), ఉనికిలో ఉన్న ఏదైనా సంఘం ఆస్తి ఏ విధంగానైనా ఇతర

ప్రయోజనాలకు మళ్లించబడదు. అయితే డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సూచించిన మేరకు విలీనం చేయబడిన జిల్లాకు లేదా ఇతర అధీకృత ప్రతినిధులకోసం, చర్చ్ ఆఫ్ ద నజరేన్ ముఖ్య ఉపయోగం కోసం, ఒక ప్రతినిధిగా ఉండి అధికార పత్రాన్ని జిల్లా సలహా బోర్డుకు అందిస్తుంది.

నిష్క్రియాత్మక లేదా అస్తవ్యస్తమైన సంఘాల ఆస్తిని కలిగి ఉన్న స్థానిక సంఘ సంరక్షకులు జిల్లా సలహా మండలి లేదా డిస్ట్రిక్ట్ అసెంబ్లీ నియమించబడిన ఇతర ప్రతినిధుల ఆదేశాల మేరకు, అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్ యొక్క వ్రాతపూర్వక ఆమోదంతో మాత్రమే అమ్ముతారు లేదా ధారాదత్తం చేస్తారు. ఇది అధికార పరిధిలో ఉన్న డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటు రాత పూర్వక ఆమోదంతో చెయ్యాలి. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ లేదా దాని జిల్లా సలహా బోర్డు నిర్దేశించిన విధంగా చెప్పిన ఆస్తిని తెలియజేయడం లేదా అమ్మకం ద్వారా వచ్చే ఆదాయాన్ని పంపిణీ చేయడం. (104.4, 106, 225.23)

**106.3**. క్రియారహితమైన లేదా అస్తవ్యస్తమైన సంఘ సంరక్షకుడు లేక సంరక్షకులు చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘం నుండి ఉపసంహరించుకునేవారు లేదా ఉపసంహరించుకునే ప్రయత్నం చేసేవారు ఎవరూ కూడా చర్చ్ ఆఫ్ ద నజరేన్ వినియోగం నుండి ఆస్తిని మళ్లించకూడదు. (104.4, 141–144, 225.23)

**106.4**. అధికారికంగా అస్తవ్యస్తంగా ఉన్న సంఘాలు మాత్రమే ప్రధాన కార్యదర్శి రికార్డుల నుండి తొలగించబడవచ్చు.

**106.5.** స్థానిక సంఘం క్రియారహితంగా ప్రకటించబడినప్పుడు, సంఘానికి సంబంధించిన అన్ని ఆర్థిక, భద్రతా ఖాతాల సంతకాల దారులు జమకోసం వాటిని జిల్లా సలహా మండలికి బదిలీ చేయాలి. అమలు పరచడానికి నిరాకరించడం అన్ని ఖాతాలను మూసివేయడానికి, చట్టం అనుమతించే అన్ని ఆస్తుల అధికార పరిధిని స్వీకరించడానికి తీర్మానం ద్వారా జిల్లా సలహా మండలికి అధికారం ఇవ్వడమే.

## B. స్థానిక సంఘ సభ్యత్వం

**107. పూర్తి సభ్యత్వం**. స్థానిక సంఘం పూర్తి సభ్యత్వం స్థానిక సంఘంలోనికి అధికారం కలిగిన చేత నిర్వహించబడిన వ్యక్తులతో నిండి యుంటుంది. వీరు తమ రక్షణ అనుభవాన్నీ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సిద్ధాంతాలలో తమ విశ్వాసాన్నీ, సంఘ

పరిపాలనకు తమ ఇష్టతనూ ప్రకటించిన తరువాత, సంఘ కాపరి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా జనరల్ సూపరింటెండెంట్ చేత బహిరంగంగా స్వీకరించబడిన వారు. స్థానిక సంఘ నాయకత్వం ప్రతీ సభ్యుడిని సేవా పరిచర్యలో ఉంచాలనీ, వారిని సంరక్షణ, సహకార వృత్తంలో ఉంచడానికి చూస్తుంది. (23, 107.2, 111, 113.1, 516.1, 520, 532.8, 538.8–538.9)

**107.1.** వ్యక్తులు సంఘంతో ఏకం కావాలని కోరుకున్నప్పుడు, కాపరి వారికి సంఘం సభ్యత్వం హక్కులు, బాధ్యతలు, విశ్వాస ప్రమాణం, క్రైస్తవ స్వభావం నిబంధన, క్రైస్తవ ప్రవర్తన నిబంధన ఆవశ్యకాలు, చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఉద్దేశం, కర్తవ్యం గురించి వివరిస్తారు.

సౌవార్తీకరణ, సంఘ సభ్యత్వం కమిటీతో సంప్రదించిన తరువాత అర్హతగల అభ్యర్థులను సంఘ సభ్యత్వంలోనికి కాపరి ఒక బహిరంగ కార్యక్రమంలో వారిని తీసుకొంటారు. ఇందుకోసం సభ్యుల స్వీకృత పత్రాన్ని వినియోగిస్తారు. (21, 28–33, 110–110.4, 228, 704)

**107.2. సంఘం నమూనా-పరిచర్య**. స్థానిక సంఘం తన ప్రభావాన్ని చూపించని చోట సంఘం – నమూనా పరిచర్య పారాగ్రాపు 107, 107.1 ప్రకారం వార్షిక గణాంకాలలో సంఘ సభ్యులను స్వీకరిస్తుంది, వారికి నివేదిస్తుంది.

**107.3. ఓటింగ్, బాధ్యతలను స్వీకరించడం**. స్థానిక సంఘంలో సంపూర్ణంగానూ చురుకుగానూ ఉన్న సభ్యులు మాత్రమే, తమ 15 వ జన్మదినాన్ని జరుపుకున్నవారు స్థానిక సంఘం తమను అనుమతించిన చోట సంఘ బాధ్యతలను చేపట్టవచ్చును, వార్షిక సమావేశాలలోనూ, ప్రత్యేక సమావేశాలలోనూ తమ అంగీకారాన్ని తెలుపవచ్చు, జిల్లా అసెంబ్లీకి ప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించవచ్చు.

**108. సహవాసం సభ్యత్వం** జిల్లా సదుపాయాన్ని కల్పించినప్పుడు స్థానిక సంఘం సహవాసం సభ్యులను కలిగియుండ వచ్చు. వారికి సంఘ సభ్యులకున్న ఆదిక్యతలు ఉంటాయి. సంఘ బాధ్యతలూ, ఓటు వెయ్యడం ఉండవు. (205.24)

**108.1**. సహవాసం సభ్యులు ఏ సమయంలోనైనా కాపరి, సౌవార్తీకరణ, సంఘ సభ్యత్వ కమిటీ అభీష్టానుసారం పూర్తి సభ్యత్వంలోకి స్వీకరించబడవచ్చు లేదా ఎప్పుడైనా వదిలివేయబడవచ్చు.

**109**. **నిష్క్రియాత్మక సభ్యత్వం**. స్థానిక సంఘం ఒక సభ్యుడిని 109.1, 109 పేరాలలో చెప్పబడిన కారణాలను బట్టి "క్రియారహిత సభ్యులుగా" పేర్కొన వచ్చు. (112.3, 133)

**109.1**. మరొక సమాజానికి మారిన ఒక స్థానిక సంఘ సభ్యుడు, తన సంఘ సభ్యత్వంలో చురుకుగా ఉండకుండా ఉన్నప్పుడు అక్కడ ఉన్న చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘానికి హాజరుకావడానికి కోరబడాలి. ఆ సంఘ సభ్యత్వానికి బదిలీ కోసం అభ్యర్థించాలి.

**109.2**. సంఘ సభ్యుడు సంఘంలో జరిగే అన్ని సంఘపరమైన సేవలకు వరుసగా ఆరు నెలలు హాజరుకానప్పుడు, సంఘ బోర్డు దానిని సమర్థించదగినదిగా భావించకుండా ఉండి నప్పుడు, సాధ్యమైనప్పుడు చురుకుగా ఉండటానికి అతన్ని లేదా ఆమెను ప్రోత్సహించే ప్రయత్నం జరిగినప్పుడు, సౌవార్తీకరణ, సంఘ సభ్యత్వ కమిటీ సిఫారసు మేరకు ఆ సభ్యుని సభ్యత్వం నిష్క్రియాత్మకంగా ప్రకటించబడవచ్చు. సంఘ బోర్డు చర్య తీసుకొన్న వారం రోజులలోపు కాపరి ఆ సభ్యునికి విమోచన పత్రం ద్వారా ఆ సభ్యునికి తెలియజేస్తాడు. సంఘ బోర్డు ఆవిధమైన చర్య తీసుకొనిన తరువాత కాపరి స్థానిక సంఘ సభ్యత్వం జాబితాను నవీకరణ చేస్తారు. "సంఘ బోర్డు ద్వారా నిష్క్రియాత్మక జాబితాలో చేర్చబడ్డారు (తారీకు)" అని తెలియచేస్తారు.

**109.3.** క్రియాశీల సభ్యులతో స్థానిక సంఘ పూర్తి సభ్యత్వంలో నిష్క్రియాత్మక సభ్యులు చేర్చబడాలి. సంఘ సభ్యత్వం ప్రత్యేక విభాగాలలో డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నివేదించబడుతుంది. (1) క్రియాశీల సభ్యులు, (2) నిష్క్రియాత్మక సభ్యులు.

**109.4**. నిష్క్రియాత్మక సభ్యులు వార్షిక లేదా ప్రత్యేక సంఘ సమావేశాలలో ఓటు వేయడానికి లేదా పదవిలో ఉండటానికి అర్హులు కాదు.

**109.5**. నిష్క్రియాత్మక సభ్యుడు సంఘ బోర్డును తన పేరును సంఘ క్రియాశీల సభ్యత్వ జాబితాకు తిరిగి చేర్చమని వ్రాతపూర్వకంగా అభ్యర్థించ వచ్చు. అటువంటి అభ్యర్ధనలో సభ్యత్వంలోని నిబంధనలను తిరిగి ధృవీకరించడం, స్థానిక సంఘంలోని ఆరాధనా కార్యకలాపాలలో పాల్గొనడం గురించిన పునరుద్ధరణ మనవి ఉండాలి. సంఘ బోర్డు ఆ మనవికి 60 రోజుల లోపు స్పందించాల్సి ఉంది. సౌవార్తీకరణ,

సంఘ సభ్యత్వ బోర్డు సిఫారసు మేరకు అటువంటి సభ్యుని పూర్తి సభ్యత్వం పునరుద్ధరించబడవచ్చు.

## C. స్థానిక సంఘం సౌవార్తీకరణ, సంఘ సభ్యత్వ కమిటీ

**110.** సంఘ బోర్డు కాపరికి సలహా సామర్థ్యంతో పనిచేసే ముగ్గురు వ్యక్తుల కంటే తక్కువ మంది కాకుండా సౌవార్తీకరణ, సంఘ సభ్యత్వ కమిటీని అందించాలి. కాపరి దానికి అధ్యక్షుడిగా ఉంటారు. (138.3). దాని విధులు:

**110.1**. స్థానిక సంఘంలో సౌవార్తీకరణను ప్రోత్సహించడానికీ, సువార్త ప్రకటన ఫలాలను పరిరక్షించడానికి చూస్తారు. (107–107.1, 129.24)

**110.2**. సంఘం పూర్తి జీవనంలో సౌవార్తీకరణను ప్రధానంగా తెలియపరచే విధానాలను అధ్యయనం చెయ్యడం, వాటిని సంఘ బోర్డుకూ, విభాగాలను సిఫారసు చెయ్యడం.

**110.3**. సాధారణ, జిల్లా సంఘ శాఖ సౌవార్తీకరణ కార్యక్రమాలను అమలు పరచడానికి స్థానిక కమిటీగా సేవ చెయ్యడం.

**110.4.** సంఘ సభ్యత్వాల కోసం నూతనంగా మార్పు చెందిన వారిని స్థిరమైన భక్తి జీవితం, బైబిలు అధ్యయనం, మాన్యువల్ అధ్యయనం చెయ్యడం, వ్యక్తిగతంగా గానీ, కాపరి నిర్వహించే సభ్యత్వ తరగతులు ద్వారా వారిని అభ్యర్థించడం. వారు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడం ద్వారా వారు అంగీకరించబడ్డారనీ, సౌవార్తీకరణ ఫలాలను పరిరక్షించుకొనేలా సహాయం చెయ్యాలని జ్ఞాపకం ఉంచుకోవాలి.

**110.5**. నూతన సభ్యులను సంఘం పూర్తి సహవాసం, సేవలోకి తీసుకురావడానికి ప్రయత్నించడం.

**110.6**. నూతన సభ్యుల కోసం ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం నిరంతర కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడంలో కాపరితో కలిసి పనిచేయడం.

**110.7**. స్థానిక సువార్త శిబిరాల కోసం సువార్తీకులను కాపరి సూచన మేరకు సంఘ బోర్డుకు సిఫారసు చెయ్యడం. సువార్తీకుని పదవీకాలంలో, నియమించబడిన,

నమోదు చెయ్యబడిన సువార్తీకుడు ప్రతీ సంవత్సరానికి కనీసం ఒక సువార్త శిబిరం నిర్వహించాలని సుఫారాసు చెయ్యడం.

**110.8.** ఒక వ్యక్తిని స్వీకరించడానికి కాపరి మొదట సౌవార్తీకరణ, సంఘు సభ్యత్వ కమిటీతో సంప్రదించకుండా ఏ వ్యక్తినీ స్థానిక సంఘుం పూర్తి సభ్యత్వంలోకి స్వీకరించరు. (107.1)

## D. స్థానిక సంఘు సభ్యత్వం మార్పు

**111**. **బదిలీ**. ఒక సభ్యుడు కోరినప్పుడు, సంఘు సభ్యత్వ బదిలీని పేరు పెట్టబడిన చర్చ్ ఆఫ్ ద నజరేన్ స్థానిక సంఘుం దేనికైనా మంజూరు చేయవచ్చు (పేరా 817 లోని పత్రాన్ని చూడండి), అటువంటి బదిలీ మూడు నెలలు మాత్రమే చెల్లుతుంది. బదిలీని స్వీకరించిన స్థానిక సంఘుం దానిని గుర్తించిన తరువాత పూర్వపు స్థానిక సంఘుంలో ఆ సభ్యుని సభ్యత్వం ఆగిపోతుంది. (818)

**111.1. ప్రశంసా పూరిత సిఫారసు**. ఒక సభ్యుడు కోరినప్పుడు, పేరు పెట్టబడిన ఏదైనా సౌవార్తీకరణ సంఘునికి ప్రశంసాపూరిత పత్రాన్ని (పేరా 815 లోని పత్రాన్ని చూడండి) ఇవ్వవచ్చు, దాని తరువాత సర్టిఫికేట్ జారీ చేసిన స్థానిక సంఘుంలో ఆ సభ్యుని సభ్యత్వం వెంటనే ఆగిపోతుంది. (112.2, 539.5, 815)

## E. స్థానిక సంఘు సభ్యత్వం రద్దు

**112**. **పరిచారకులు**. ఆమోదించబడిన లేక అభిషేకించబడిన సేవకుడు చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంబంధించకుండా ఉండే సంఘు సభ్యత్వంతో ఐక్యమైనప్పుడు లేదా సంఘు పరిచర్యలో కలిసినప్పుడు, ఆ సభ్యుడు ఉన్న స్థానిక సంఘుం కాపరి ఆ విషయాన్ని వెంటనే జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు లేక జిల్లా పరిచర్య బోర్డుకు తెలియపరచాలి. జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు లేక జిల్లా పరిచర్య బోర్డు ఆ సభ్యుని గురించిన వివరాలను పరిశోధించి, ఆ సంఘు సంబంధ నాయకుని పరిస్థితిని నిర్ధారిస్తుంది. ఒకవేళ జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు లేక జిల్లా పరిచర్య బోర్డు ఆ సభ్యుడు పరిచారకుల జాబితానుండి తొలగించబడాలని నిర్ణయించినట్లయితే స్థానిక సంఘు కాపరి కూడా సంఘు సభ్యత్వ జాబితాలోనుండి ఆ వ్యక్తి పేరును తొలగిస్తారు, సభ్యత్వ జాబితాను నవీకరణ చేస్తాడు, "ఇతర సంఘుంతో, సంఘు శాఖతో లేదా పరిచర్యతో

ఏకం అయిన కారణంగా తొలగించబడ్డారు" అని తెలియపరచాలి. (532.9, 538.10, 538.13–538.14)

**112.1. సాధారణ వ్యక్తులు**. స్థానిక సంఘంలోని సాధారణ సభ్యుడు ఇతర సంఘ సంఘసంస్థల నుండి సభ్యత్వాన్నీ, బోధించడానికి అనుమతినీ లేదా అభిషేకాన్ని అంగీకరించినప్పుడు లేదా ఏదైనా సంఘ పరిచర్యలో నిమగ్నమై ఉన్నప్పుడు, ఆ వాస్తవం కారణంగా స్థానిక సంఘంలో అతడు లేదా ఆమె సభ్యత్వం వెంటనే నిలిచిపోతుంది. స్థానిక సంఘం బోర్డు వార్షిక వ్రాతపూర్వక ఆమోదం, ఆ సంఘం సభ్యత్వంతో ఉన్న జిల్లా సలహా బోర్డు వార్షిక వ్రాతపూర్వక ఆమోదం ఉన్నట్లయితే ఆ వ్యక్తి సభ్యత్వం కొనసాగించవచ్చు.

**112.2**. **సభ్యత్వం నుండి విడుదల**. ఒక సభ్యుడు కోరినప్పుడు, విడుదల లేఖను కాపరి మంజూరు చేయవచ్చు. (పారాగ్రాఫు 816 లోని పత్రాన్ని చూడండి) తద్వారా అటువంటి వ్యక్తి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చెయ్యబడుతుంది. (111.1, 112)

**112.3.** ఒక వ్యక్తి సభ్యత్వం క్రియారహితంగా ప్రకటించిన తేదీ నుండి రెండు సంవత్సరాల తరువాత, సంఘ బోర్డు చర్య ద్వారా అతడు లేదా ఆమె పేరు సంఘ సభ్యత్వ జాబితా నుండి తొలగించబడవచ్చు. ఆ తరువాత సంఘ సభ్యుల జాబితాను కాపరి నవీకరణ చేస్తాడు. "సంఘ బోర్డు ద్వారా తొలగించబడ్డారు (తారీకు)" అని తెలియపరుస్తాడు. (109, 133)

## F. స్థానిక సంఘ సమావేశాలు

**113.** సదస్సు, వ్యాపార లావాదేవీల కోసం స్థానిక సభ్యులకు జరిగే సమావేశాన్ని సంఘ సమావేశంగా పిలువబడుతుంది. వర్తించే చట్టానికి లోబడి, మాన్యువల్‌లోని విలీనం నియమాలు, పరిపాలన నియమ నిబంధనలు, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యుల సమావేశాలు, తీర్మానాలు, స్థానిక, జిల్లా, సాధారణ విలీన కమిటీలు రాబర్ట్ రూల్స్ ఆఫ్ ఆర్డర్ న్యూలీ రివైజ్డ్ (తాజా ఎడిషన్) ప్రకారం క్రమబద్ధీకరించబడతాయి, నియంత్రించబడతాయి. (34, 104, 113.7–113.8, 115, 518)

**113.1.** సంపూర్ణంగా ఉన్నవారూ, క్రియాశీలక సభ్యులు, తమ 15 వ పుట్టినరోజుకు చేరుకున్న వ్యక్తులు మాత్రమే సంఘ సమావేశాలలో ఓటు వేయడానికి అర్హులు. (107.3, 109–109.4)

**113.2.** సంఘ సమావేశాలకు హాజరు కానివారు ఓటింగ్‌లో పాల్గొనే నిబంధన లేదు.

**113.3**. **వ్యాపార లావాదేవీలు**. ఎన్నికలతో సహా వ్యాపార లావాదెవీలు సంఘం వైఖరితోనూ, సంఘ క్రమంతోనూ అనుగుణంగా ఉండాలి. ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యబడినట్లయితేనే అవి సంఘ సమావేశాలలో నిర్వహించవచ్చు.

**113.4. ప్రజా చట్టానికి లోబడి ఉండడం**. సంఘ సమావేశాలను పిలవడం, వాటిని నిర్వహించడంలో పౌర చట్టానికి ఒక నిర్దిష్ట విధి విధానం అవసరమయ్యే అన్ని సందర్భాల్లో ఆ విధి విధానాన్ని ఖచ్చితంగా పాటించాలి. (142)

**113.5. నిర్వహణ అధికారి**. స్థానిక సంఘానికి అధికార రీత్యా అధ్యక్షుడిగా ఉండే కాపరి, లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, లేదా అధికార పరిధి కలిగిన జనరల్ సూపరింటెండెంట్ లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా జనరల్ సూపరింటెండెంట్ నియమించిన వారు వార్షిక లేదా ప్రత్యేక సంఘ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. (213.1, 307.10, 516.15)

**113.6. కార్యదర్శి** సంఘ బోర్డు కార్యదర్శి అన్ని సంఘ సమావేశాలకు కార్యదర్శిగా ఉంటాడు. అతడు లేక ఆమె హాజరు కానప్పుడు తాత్కాలిక కార్యదర్శి ఎన్నుకోబడతారు. (135.4)

**113.7 వార్షిక సమావేశం**. జిల్లా సమావేశానికి 90 రోజులకు ముందు సంఘ వార్షిక సమావేశం జరగాలి. సమావేశం జరగానికి ముందు రెండు వారాలు సంఘ వేదిక నుండి వార్షిక సమావేశం ప్రకటన బహిరంగంగా ప్రకటించబడాలి. సంఘ బోర్డు అనుమతతితో వార్షిక సమావేశం ఒకటి కంటే ఎక్కువ రోజులలో లేదా ఒక సేవా కార్యక్రమం కంటే ఎక్కువసార్లు నిర్వహించ బడవచ్చు.

**113.8. ప్రత్యేక సమావేశాలు**. ప్రత్యేక సమావేశాలు కాపరి ద్వారా ఎప్పుడైనా పిలువబడవచ్చు. లేదా కాపరి లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా అధికార పరిధి ఉన్న జనరల్ సూపరింటెండెంట్ అనుమతి ద్వారా సంఘ బోర్డు ఈ ప్రత్యేక సమావేశాన్ని పిలువవచ్చు. సమావేశం జరగానికి ముందు రెండు వారాలు క్రమ కార్యక్రమాలలో సంఘ వేదిక నుండి వార్షిక సమావేశం ప్రకటన బహిరంగంగా ప్రకటించబడాలి లేదా పౌర చట్టం ఆవశ్యకాల ప్రకారం ఇది నిర్వహించబడవచ్చు. 104, 113.1, 115–115.1, 123–123.7, 137, 139, 142.1, 144)

**113.9**. **నివేదికలు**. సంఘ వార్షిక సమావేశాలలో కాపరి, ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్, ఎన్వైఐ అధ్యక్షుడు, ఎన్ఎంఐ అధ్యక్షుడు, పరిచారకులు, స్థానిక సేవకులు, కార్యదర్శి, సంఘ బోర్డు కోశాధికారి తమ నివేదికలు ఇస్తారు. (135.2, 136.5, 146.6, 152.2, 508, 516.7, 531.1)

**113.10**. **నియామక కమిటీ**. నియామక అధికారులు, బోర్డులు, మరెక్కడా అందివ్వబడని ప్రతిపాదించబడని జిల్లా అసెంబ్లీ ప్రతినిధులను నియమించడానికి నియామక కమిటి వినియోగించబడుతుంది.

నియామక కమిటీలో కాపరితో సహా చర్చిలో ముగ్గురు కంటే తక్కువ కాకుండా లేదా ఏడుగురు కంటే ఎక్కువ సభ్యులు ఉండకూడదు. నియామక కమిటీని కాపరి నియమిస్తారు. సంవత్సరానికి ఒకసారి సంఘ బోర్డు ఈ కమిటీని ఆమోదిస్తుంది. ఈ కమిటీకి కాపరి అధ్యక్షత వహిస్తారు. ఈ కమిటీ ద్వారా నియమించబడిన సభ్యులందరూ 33 పారాగ్రాఫులో సంఘ అధికారులకు కావలసిన యోగ్యతలను నెరవేరుస్తారు.

**113.11 ఎన్నికలు**. సంఘ వార్షిక సమావేశంలో బాధ్యతగలవారూ, సంరక్షకులూ, ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్, ఎస్.డి.ఎం.ఐ బోర్డు సభ్యులూ, తదుపరి సంఘ సంవత్సరంలో సేవ చెయ్యడానికీ, తదుపరి నాయకులను ఎన్నిక చెయ్యడానికీ, వారిని యోగ్యులుగా చేయడానికి వారందరి చేత బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహించబడుతుంది. చట్టాలు అనుమతించబడే చోట, హాజరయిన సంఘ సభ్యుల అధిక ఓటుతో ఆమోదించాబడినప్పుడు ఎన్నిక చెయ్యబడిన సభ్యులు రెండు సంవత్సరాల కాలపరిమితిలో సేవ చేస్తారు. ఎన్నిక చెయ్యబడిన వారందరూ అదే స్థానిక చర్చ్ ఆఫ్ ద నజరేన్ లో క్రియాశీలక సభ్యులుగా ఉంటారు.

సంపూర్ణ పవిత్రీకరణ అనుభవాన్ని ఒప్పుకొని, మనలను పవిత్ర జీవితానికి పిలిచేలా దేవుని కృపకు బహిరంగ సాక్ష్యాన్ని కలిగియున్నవారూ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సిద్ధాంతాలకు, రాజ్యాంగానికీ, ఆచరణలకు అనుగుణంగా ఉండే క్రియాశీల సభ్యులను సంఘ అధికారులుగా ఎన్నిక చెయ్యాలని స్థానిక సంఘాలను మేము నడిపిస్తున్నాము. వారు స్థానిక సంఘానికి హాజరుకావడంలో నమ్మకంగా ఉండాలి, క్రియాశీల సేవలో ఉన్నవారు, దశమ భాగాలు ఇవ్వడంలో చురుకుగా ఉన్నవారుగా ఉండాలి. సంఘ అధికారులు సంపూర్తిగా "సర్వదేశాలలో క్రీస్తును పోలిన శిష్యులను

తయారుచెయ్యడంలో" పాల్గొనే వారిగా ఉండాలి. (33, 127, 137, 141, 142.1, 145–147).

**113.12** చట్టాలు అనుమతించబడే చోట, అటువంటి విధానం అనుమతించబడే మన సంఘాలలో, హాజరయిన సంఘ సభ్యుల అధిక ఓటుతో ఎన్నిక చెయ్యబడే సంఖ్య, సంఘ బోర్డు ఎన్నిక చెయ్యబడడం, తరువాత గృహనిర్వాహకులూ, సంరక్షకులుగా సరియైన నిష్పత్తిలో నియమించబడడం 137, 141 పారాగ్రాఫులకు అనుగుణంగా ఉండాలి.

ఈ విధానంలో సంఘ బోర్డు ఎన్నిక చెయ్యబడినప్పుడు వారికి ఇవ్వబడిన బాధ్యతలను నిర్వర్తించడానికి సంఘ బోర్డు దానికదే కమిటీలుగా నిర్వహించుకొంటుంది. 145 పేరాకు అనుకూలంగా సంఘ బోర్డులో భాగంగా సంఘం విద్యా కమిటీని ఎన్నుకొన్నప్పుడు ఆ కమిటీ సంఘ బోర్డు విద్యా కమిటీను ఏర్పాటు చేస్తుంది. పరిచర్య, సేవా కార్యకలాపం విషయంలో తనను తాను నిర్వహించు కోవడం కోసం ప్రత్యామ్నాయ బోర్డు, కమిటీ నిర్మాణం సంఘం చేత వినియోగించబడుతుంది. అటువంటి ప్రత్యామ్నాయాలు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు లిఖితపూర్వకంగా ఆమోదించబడాలి, అటువంటి నిర్మాణాలు పౌర సంబంధ ఆవశ్యకాలను కలిగియుంటుంది. (145–145.10).

**113.13**. చట్టాలు అనుమతించబడే చోట, అటువంటి విధానం మన సంఘాలలో, సరిగా పిలువబడిన వార్షిక సమావేశంలో హాజరయిన సంఘ సభ్యుల అధిక ఓటుతో ఆమోదించబడుతుంది. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ యొక్క వ్రాతపూర్వక ఆమోదం పొందిన తరువాత సంఘం తన సంఘ బోర్డులో సగం మందిని రెండు సంవత్సరాల కాలపరిమితికి ఎన్నిక చెయ్యవచ్చును. లేదా తన సంఘ బోర్డు సభ్యులలో మూడింట రెండు వంతుల సభ్యులను మూడు సంవత్సరాల కాలపరిమితి కోసం ఎన్నిక చెయ్యవచ్చు. రెండు సందర్భాలలో వార్షికంగా ఎన్నిక చెయ్యబడడానికి సమాన సంఖ్యలో సభ్యులు నియమించబడతారు. ఈ విధంగా సంఘ బోర్డు ఎన్నిక చెయ్యబడినప్పుడు ఎన్నిక చెయ్యబడిన గృహనిర్వాహకులు, సంరక్షకుల సంఖ్య 137, 141 పారాగ్రాఫులకు అనుగుణంగా ఉండాలి.

**113.14** సంఘ వార్షిక సమావేశంలో డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కోసం బ్యాలెట్ ద్వారా సాధారణ అభ్యర్థుల ఎన్నిక జరుగుతుంది. లేదా వార్షిక సమావేశంలో సంఘ అధిక మెజారిటీ ఓటుతో ఆమోదించబడినట్లయితే అభ్యర్థులు కాపరి చేత సిఫారసు చెయ్యబడవచ్చు,

201–201.2 పారాగ్రాఫుల ప్రకారం జనరల్ అసెంబ్లీ చేత నిర్దేషించబడిన ప్రాతినిద్యం ఆధారంగా స్థానిక సంఘ బోర్డు చేత ఆమోదించబడాలి. ప్రతినిదులుగా ఎన్నిక కాబడిన వీరందరూ అదే చర్చ్ ఆఫ్ ద నజరేన్ లో క్రియాశీలక సభ్యులుగా ఉంటారు. (107.3, 113.11).

**113.15.** 33, 201.1, 201.2 పేరాగ్రాఫులలో పేర్కొన్న ప్రమాణాల ఆధారంగా సంఘం–నమూనా పరిచర్య నుండి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ప్రతినిధులు కాపరి ద్వారా నియమించబడవచ్చు. సంఘం – నమూనా పరిచర్య కాపరి ప్రతినిధులను జిల్లా సదస్సుల కోసం నజరేన్ యూత్ ఇంటర్నేషనల్ చార్టర్, నజరేన్ ఇంటర్నేషనల్ రాజ్యాంగం, సందేస్కూల్, శిష్యత్వపు పరిచర్యల అంతర్జాతీయ నియమనిబంధనల ప్రకారం ఏర్పాటు చెయ్యవచ్చు.

## G. స్థానిక సంఘ సంవత్సరం

**114**. పరిపాలనా సంవత్సరం స్థానిక సంఘం గణాంక సంవత్సారానికి సమానంగా నడుస్తుంది. సంఘ సంవత్సరంగా గుర్తించబడుతుంది.

**114.1**. జిల్లా అసెంబ్లీ ప్రారంభానికి 90 రోజుల ముందు గణాంక సంవత్సరం ముగుస్తుంది. అది ముగిసిన తరువాత రోజు కొత్త గణాంకా సంవత్సరం ఆరంభం అవుతుంది. ఈ పరిమితుల మధ్య గణాంక సంవత్సరం ఖచ్చితమైన ఆరంభ ముగింపు రోజులు జిల్లా సలహా బోర్డు చేత ఏర్పాటు చెయ్యబడతాయి. (225.1).

## H. కాపరి పిలుపు

**115.** అభిషేకించబడిన సంఘ పెద్ద లేక అనుమతి పొందిన పరిచారకుడు (పెద్దల వరుస) హాజరయిన ఓటు వెయ్యగల వయసుగలవారు ఓటు ద్వారా మూడింట రెండు వంతుల మెజారిటీ చేత కాపరిగా ఉండడానికి పిలువబడవచ్చు. సరిగా పిలువబడిన వార్షిక లేక ప్రత్యేక సంఘ సమావేశంలో ఓటింగ్ జరగాలి. దీనికి గాను:

1. నియామకం కోసం ప్రతిపాదించడానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ముందస్తు ఆమోదం కావాలి.
2. నియామకం కోసం ప్రతిపాదించిన సభ్యుడు అదే స్థానిక సంఘంలో సభ్యుడిగా ఉన్నప్పుడు లేదా ఆ స్థానిక సంఘంలో జీతబత్యాలు తీసుకునే

వ్యక్తిగా నైనా లేదా తీసుకోని వ్యక్తిగా నైనా సహకారుడిగా పనిచేస్తున్నప్పుడు అతని ప్రతిపాదన జిల్లా సలహా బోర్డు ఆమోదిస్తుంది.

3. ఆ సభ్యుడు ఇతర సంఘ సభ్యులందరి బ్యాలెట్ ద్వారానూ, సంఘ బోర్డు మూడింట రెండు వంతుల ఓటుతో సంఘానికి ప్రతిపాదించబడి ఉండాలి. ఈ గమనిక దీని తరువాత వివరించిన విధంగా సమీక్షకూ, కొనసాగింపుకూ లోబడి ఉంటుంది. (119, 122–125.5, 129.2, 159.8, 211.10, 225.16, 514, 532, 533.4, 534.3)

**115.1**. కాపరి సంబంధాలకోసం పిలుపుకు అంగీకారం సంఘ సమావేశానికి ఓటు వేసిన తారీకునుండి 15 రోజుల లోపు సేవకుని నుండి ఇవ్వబడుతుంది.

**115.2** సంఘ బోర్డు, కాపరి వారి లక్ష్యాలనూ, ఉద్దేశాలనూ ప్రతి ఒక్కరికీ రాత పూర్వకంగా స్పష్టంగా తెలియపరచాలి. (122, 129.3–129.4)

**115.3** కాపరి సేవ చెయ్యడం ప్రారంభించిన వెంటనే కాపరి, సమాజం ఒక నియామక లేక సంబంధ పరచే కార్యక్రమంలో పాల్గొనవచ్చును. దేవుని చిత్తం విషయంలో నడిపింపుకోసం, ఐక్యత కోసం వేడుక చేసుకోవడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అధ్యక్షత వహిస్తారు.

**115.4**. నియామక పత్రాన్ని జారీ చేసిన తరువాత, స్థానిక సంఘం ప్రతిపాదిత వేతనం తెలుపుతుంది. ఈ వేతనం మొత్తాన్ని సంఘ బోర్డు నిర్ణయిస్తుంది. సంఘం లేదా సంఘ బోర్డు, కాపరి మధ్య ఒప్పందం కుదిరినప్పుడు, కాపరి జీతం పూర్తిగా చెల్లించడం సంఘ నైతిక బాధ్యతగా పరిగణించబడుతుంది. అయితే సంఘం అంగీకరించిన జీతం చెల్లింపును కొనసాగించలేకపోతే, అటువంటి అసమర్థత, వైఫల్యం సంఘానికి వ్యతిరేకంగా కాపరి చేత సివిల్ చర్యకు తగిన కారణంగా పరిగణించబడదు; కాపరి వాస్తవ సేవకు సంబంధించిన వ్యవధిలో సేకరించిన నిధుల విషయంలో సంఘం లేదా జిల్లా సలహా బోర్డు చట్టబద్ధంగా బాధ్యత వహించదు, అది మరొక విధంగా కూడా నియమించబడలేదు. ప్రస్తుత లేదా గత కాపరి సంఘం లేదా జిల్లా సలహా మండలిపై సివిల్ చర్య తీసుకుంటే, ఆ జిల్లా కాపరి యోగ్యతా పత్రాలను పొందటానికి చర్యలు తీసుకోవచ్చు, తరువాత ఆ పరిచారకుని పేరును పరిచారకుల జాబితా నుండి తొలగించవచ్చు.

కాపరి ప్రయాణం, మార్పుల ఖర్చులకు కూడా స్థానిక సంఘం తగిన సదుపాయం కల్పించాలి. (32–32.3, 129.8–129.9)

**115.5**. కాపరి వేతనం స్థానిక సంఘానికి మొదటి అధికారిక ఆదివారం సేవకు ముందు సోమవారం ప్రారంభమవుతుంది.

**115.6**. స్థానిక సంఘాలు ఆయా జిల్లాల సహకారంతో కాపరి సంబంధమైన మద్దతు కోసం ప్రత్యామ్నాయ ప్రణాళికలను గురించి ఆలోచించవచ్చు. (32.3, 129.8)

**116**. కుటుంబం విలువను, సమాధానపూరిత సమగ్ర జీవితాలను మాదిరిగా చూపించే కాపరుల ప్రాముఖ్యతను ధృవీకరిస్తూ, స్థానిక సంఘాలు కాపరి, సహచరుల కోసం ప్రసూతి లేదా పితృత్వ సెలవులను అందించడాన్ని పరిగణించాలి. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్లు స్థానిక సంఘాలు ప్రసూతి లేదా పితృత్వ సెలవు విధానాలను అవలంబించాలని ప్రోత్సహించాలి, వాటి అభివృద్ధికి చేయూత అందించాలి. ఇటువంటి విధానాలు క్రింది నిబంధనలను కలిగి ఉండవచ్చు:

1. ప్రసూతి లేదా పితృత్వ సెలవు సమయం, వ్యవధి కాలం ప్రసవం లేదా దత్తత నియామకానికి ముందు కాపరి, చర్చి బోర్డుల పరస్పర ఒప్పందం ద్వారా నిర్ణయించబడాలి.
2. ప్రసూతి లేదా పితృత్వ సెలవులను సెలవులకు అదనంగానూ, విడిగానూ పరిగణించాలి.
3. ప్రసూతి లేదా పితృత్వ సెలవు కాలంలో సదుపాయాల విషయంలో ఏర్పాట్లు చేయడానికి స్థానిక సంఘం, కాపరి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించాలి.
4. ప్రసూతి లేదా పితృత్వ సమయంలో కాపరి పూర్తి జీతం, ప్రయోజనాలు కొనసాగుతాయి. ఏమైనా ఇతర ఏర్పాట్లు కోసం అభ్యర్థనలను లిఖితపూర్వకంగా ఉంచాలి, దాని మీద కాపరి, సంఘ బోర్డు కార్యదర్శి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సంతకం చేయాలి.

**117**. ఐదు సంవత్సరాల కన్నా తక్కువ కాలం పాటు పని చేసిన సంఘ కాపరి లేదా మునుపటి వార్షిక సంఘ సమావేశంలో 35 కంటే తక్కువ మంది సభ్యులు ఓటు వేసిన సందర్భం, లేదా జిల్లా నుండి క్రమం తప్పకుండా ఆర్థిక సహాయం

పొందుతున్నవారు జిల్లా సలహా బోర్డు సమ్మతితో, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ చేత నియమించబడవచ్చు లేదా తిరిగి నియమించబడవచ్చు. (211.17)

**117.1**. ఒక సంఘ 35 ఓటింగ్ సభ్యులను మించినప్పుడు లేదా కనీసం ఐదేళ్లపాటు కొనసాగినప్పుడు, వారి కాపరి కనీసం రెండు సంవత్సరాలు నియమించబడిన కాపరిగా పనిచేసినప్పుడు, "నియమించబడిన స్థితి" నుండి తరలించబడే ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఇటువంటి విధానంలో సంఘం/కాపరి సంబంధాల సమీక్ష ఉండాలి, హాజరయిన సంఘ బోర్డు సభ్యుల మెజారిటీ ఓటు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదం, జిల్లా సలహా బోర్డు ఆమోదం ఉండాలి. భవిష్యత్తు నాలుగు సంవత్సరాల సంఘం/కాపరి సంబంధాల క్రమమైన సమీక్షల వార్షికోత్సవ తారీకు చివరి ఆమోదం పొందిన తారీకు అవుతుంది.

**118**. కాపరి సంబంధ ఏర్పాట్లకు సంబంధించి సంఘ బోర్డు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ మధ్య విభేదాలు ఉన్నట్లయితే, సంఘ బోర్డు లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ వారి నిర్ణయాన్ని అధికార పరిధి ఉన్న సాధారణ సూపరింటెండెంట్‌కు ఈ విషయాన్ని సమర్పించవచ్చు. అటువంటి నిర్ణయం నుండి బోర్డు లేదా సంఘ బోర్డు గానీ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ గానీ జనరల్ సూపరింటెండెంటుల బోర్డుకు విజ్ఞప్తి చెయ్యవచ్చు. అటువంటి అభ్యర్ధనలూ, అభ్యర్ధనల తిరస్కరణలూ, దానికి సంబంధించిన వాదనలూ, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంటు లేదా బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంటుకు రాత పూర్వకంగా సమర్పించాలి. సంఘం బోర్డు గానీ లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటు ద్వారా అభ్యర్ధన కాపి, అభ్యర్ధనల తిరస్కరణ ప్రతి, లేదా దానికి సంబంధించిన వాదాల కాపి ప్రతివాదికి పంపించబడవచ్చు, సంఘ నిర్ణయాల నమోదు గ్రంథంలో అభ్యర్ధన తీర్మానం, దానిని బలపరచే వాదనలు, తీసుకొన్న అంగీకారాలు ఉండాలి. పరిశీలనలో ఉన్న సేవకుడు తన పేరును తొలగించుకొన్నప్పుడు లేక సేవకునిగా పరిశీలనలో ఉన్న అభ్యర్ధి అందుబాటులో లేనప్పుడు అభ్యర్ధన విధానం వెంటనే ముగిసిపోతుంది. సంఘ బోర్డు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కాపరి సంబంధిత ఏర్పాట్లతో కొనసాగుతాయి.

**119**. లైసెన్సు పొందిన కాపరి (ఎల్డర్ ట్రాక్) తన డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ముగింపుకు పునరుద్దరించబడకపోతే ఆ కాపరి పిలుపు ముగుస్తుంది.

**120**. కాపరి సంబంధమైన నియామకానికి రాజీనామా చేయాలనుకునే కాపరి ఈ విధంగా చెయ్యాలి:

1. మొదట డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించండి;
2. కాపరి బాధ్యత ముగియడానికి కనీసం 30 రోజుల ముందు సంఘ బోర్డుకి వ్రాతపూర్వక రాజీనామా అందించండి,
3. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు ఒక కాపీని పంపండి.

**120.1** రాజీనామాను సంఘ బోర్డు స్వీకరించి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లిఖితపూర్వకంగా ఆమోదించినప్పుడు, ముగింపు తేదీ 30 రోజుల్లో ఖరారు అవుతుంది.

**120.1**. రాజీనామా చేసిన కాపరి సంఘ బోర్డు కార్యదర్శి సహకారంతో, ప్రస్తుత సభ్యత్వాలతో సరియైన సభ్యత్వ జాబితాను సిద్ధం చేయాలి. ఈ జాబితా ప్రస్తుత సంవత్సరానికి తొలగింపులు, చేర్పులు చివరిగా ప్రచురించిన జిల్లా తీర్మానాలతో సంఖ్యాపరంగా అనుగుణంగా ఉండాలి.

**121**. సంఘ సిఫారసు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదం మేరకు ఒక సమాజం సహ–కాపరులను సేవ చేయడానికి ఎన్నుకోవచ్చు. ఈ సందర్భంలో కింది నిబంధనలు వర్తిస్తాయి:

1. సహ–కాపరులు సంఘ బోర్డుతో, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నడిపింపుతో, భాగస్వామ్య బాధ్యత, అధికారం కోసం ఒక ప్రణాళికను రూపొందించాలి.
2. కాపరి బాధ్యతలలో సహ కాపరులు సమానంగా ఉంటారు. చట్టం ప్రకారం అవసరమైతే, ఒక వ్యక్తిని సంఘ బోర్డు అధికారికంగా నిర్వహణాధికారిగా అధికారిగా నియమించాలి, అతడు ఆ సంస్థ అధ్యక్షుడిగానూ, సంఘ బోర్డు అధ్యక్షునిగానూ పనిచేస్తారు.
3. 123–123.7 పేరాల్లో అందించిన విధంగా సంఘం/కాపరి సంబంధ సమీక్ష ప్రక్రియ నిర్వహించబడుతుంది.
4. ఈ ప్రక్రియ కోసం 115 వ పేరాను అనుసరించడం ద్వారా కాపరి నియమించబడని సంఘం, కనీసం రెండు సంవత్సరాలు పనిచేసిన

కాపరిని కలిగియున్న స్థానిక సంఘం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది సేవకులను సహ-కాపరులుగా చేర్చుకోవచ్చును. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదం, సంఘ బోర్డు సభ్యులందరిలో మూడింట రెండు వంతుల ఓటు పొందిన తరువాత, సంఘం ఎవరైనా సహ-కాపరులను చేర్చాలా వద్దా అని ఓటు వేస్తుంది. సహ-కాపరి అభ్యర్థి ఆ స్థానిక సంఘానికి సహ-కాపరిగా పనిచేయడానికి ఆమోదించబడడంలో సమాజంలో మూడింట రెండు వంతుల ఓటును పొందవలసి ఉంటుంది.

5. అవసరమైన మూడింట రెండు వంతుల ఓటు లభించినట్లయితే, రెండేళ్ల కాలపరిమితి ప్రతి కాపరికి అదే తేదీన ప్రారంభమవుతుంది. సహ-కాపరుల కాపరి సంబంధమైన సేవ రెండవ వార్షికోత్సవం జరిగిన 60 రోజులలోపు ఒక సాధారణ సంఘం /కాపరి సంబంధ సమీక్ష ఏర్పాటు చేయబడుతుంది. (115, 123–123.7).

**121.1.** సహ కాపరి రాజీనామా లేదా పదవీ విరమణ చేసిన అరవై రోజులలోపు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా నియమించబడిన ప్రతినిధి 123–123.7 పేరాగ్రాఫ్లలో చెప్పినట్లుగా సాధారణ సంఘం/కాపరి సంబంధ సమీక్షను నిర్వహించాలి. సంఘ బోర్డు ఇకపై సహ కాపరిని పిలవకూడదని నిర్ణయించుకుంటే, అలాంటి నిర్ణయానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదం, స్థానిక సంఘం సభ్యత్వంలో మూడింట రెండు వంతుల ఓటు అవసరం.

## I. స్థానిక సంఘం/కాపరి సంబంధం

**122.** ప్రతి సంవత్సరం, కాపరి, సంఘ బోర్డు సంఘం-కాపరి అంచనాలనూ, లక్ష్యాలనూ పునరుద్ధరించడానికి ఒక ప్రణాళికా సమావేశాన్ని నిర్వహించాలి. సంఘం, కాపరి మధ్య లక్ష్యాలూ, ప్రణాళికలూ, ఉద్దేశాల మధ్య వ్రాతపూర్వక అవగాహన నవీకరించబడుతుంది. ఇటువంటి వ్రాతపూర్వక అవగాహన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు దాఖలు చేయాలి. (115.2, 129.4)

**122.1**. కాపరి, సమాజాలు ఒకరి అంచనాలను ఒకరు స్పష్టంగా అర్థం చేసుకోవడానికీ, వ్యత్యాసాలను పరిష్కరించుకోడానికీ మత్తయి 18:15–20, గలతీ 6:1–5లో ఉన్న బైబిల్ సూత్రాలను హృదయపూర్వకంగా పాటించడం ద్వారా పరిష్కరించడానికి సంఘంలో సహకారం, సయోధ్య స్ఫూర్తితో ప్రయత్నిస్తారు,

1. సమాజంలోని వ్యక్తిగత లేదా సామూహిక సభ్యులు కాపరితో ముఖాముఖిగా లేదా సంఘం బోర్డు సభ్యుడితో నేరుగా చర్చించడం ద్వారా వ్యత్యాసాలను పరిష్కరించడానికి ప్రోత్సహించబడతారు. సంఘం బోర్డు సభ్యులు వ్యక్తిగతంగానూ లేదా సామూహికంగానూ కాపరితో ముఖాముఖిగా చర్చించడం ద్వారా వ్యత్యాసాలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తారు.
2. పైన పేర్కొన్న ముఖాముఖి చర్చలు తీర్మానం చేయడంలో విఫలమైతే, ఫిర్యాదుదారుడు వ్యత్యాసాలను పరిష్కరించడంలో సమాజం లేదా సంఘం బోర్డులో ఆధ్యాత్మికంగా పరిణతి చెందిన ఒకరు లేదా ఇద్దరు సభ్యుల సహాయం కోరాలి.
3. ఇటువంటి చిన్న-సమూహ ప్రయత్నాలలో పాల్గొన్న వ్యక్తులు ముఖాముఖి చర్చలు, చిన్న-సమూహ ప్రయత్నాలు విఫలమైన తర్వాత మాత్రమే ఆ వ్యత్యాసాలను పూర్తి సంఘ బోర్డు దృష్టికి తీసుకువస్తారు. ఆ విధంగా తీసుకొని వచ్చినప్పుడు ప్రేమ, అంగీకారం, క్షమించే వైఖరితో వ్యత్యాసాలను పరిష్కరించడంలోనూ, సంఘం క్రమశిక్షణకు అనుగుణంగా సంఘ బోర్డు పని చేస్తుంది. (123–126.2, 129.1)

## J. స్థానిక సంఘం/కాపరి సంబంధాన్ని పునరుద్ధరించడం

**123**. క్రమమైన సంఘం/కాపరిసంబధిత సంబంధాన్ని సమీక్షించడం. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సమావేశం కావడం, లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియమించిన అభిషేకించబడిన సేవకుడు లేదా సాధారణ సభ్యుడు ద్వారా కాపరి సంబధిత సేవ రెండవ వార్షికోత్సవం జరిగిన 60 రోజులలోపు, తరువాత ప్రతి నాలుగు సంవత్సరాలకు సంఘం/కాపరి సంబంధాలను సంఘం బోర్డు సమీక్షిస్తుంది. ఈ సమీక్ష సమావేశంలో సంఘం /కాపరి సంబధిత సంబంధాన్ని కొనసాగించే అంశం చర్చించబడుతుంది. అధికారిక సంఘం బోర్డు ఓటు అవసరం లేకుండా ఏకాభిప్రాయాన్ని కనుగొనడం దీని లక్ష్యం.

**123.1**. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియమించిన ఒక అభిషేకించబడిన పరిచారకుడు లేదా సాధారణ సభ్యుడు సంఘ బోర్డుతో సమీక్ష సమావేశం (ల) ను ఏర్పాటు చేయడానికీ, దానిని నిర్వహించడానికి బాధ్యత

వహించాలి. సమీక్ష పద్దతిని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నిర్ణయిస్తారు. సమీక్ష సమావేశం (లు) కాపరితో సంప్రదించి ఏర్పాటు చేయబడాలి. సమీక్ష సమావేశం (లు) కార్యనిర్వహణ విభాగం (సంఘ బోర్డు, కాపరితో సహా) లో నిర్వహించబడతాయి. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అభీష్టానుసారం, సమీక్షలో కొంత భాగాన్ని కాపరి లేనప్పుడు నిర్వహించవచ్చు. ఒకవేళ కాపరి జీవిత భాగస్వామి బోర్డులో ఎన్నుకోబడిన సభ్యులైతే, అతను లేదా ఆమె సమీక్షలో పాల్గొనకూడదు. అదనంగా, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా నియమించబడిన ప్రతినిధి అభ్యర్ధన మేరకు కాపరికి చెందిన ఇతర తక్షణ బంధువులను సమీక్ష నుండి తప్పించవచ్చు.

**123.2**. ఈ సంఘ బోర్డు సమావేశం ఉద్దేశ్యాన్ని వివరించే బహిరంగ లేదా ముద్రిత ప్రకటన సంఘ బోర్డు కలుసుకోడానికి ముందు, సంఘం/కాపరి సంబంధిత సంబంధాల సమీక్ష కోసం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సమావేశానికి ముందు ఆదివారం సమాజానికి తెలియజేయబడుతుంది.

**123.3**. సంఘం సభ్యత్వానికి సంఘం/కాపరి సంబంధిత సంబంధాన్ని కొనసాగించే అంశాన్ని సమర్పించడానికి సంఘ బోర్డు ఓటు వేయకపోతే, సంఘం/కాపరి సంబంధిత సంబంధం కొనసాగుతుంది.

**123.4**. కాపరి సంబంధిత పిలుపును కొనసాగించే అంశాన్ని సంఘ సభ్యత్వానికి సమర్పించడానికి సంఘ బోర్డు ఓటు వేయవచ్చు. బోర్డు ఓటు బ్యాలెట్ ద్వారా ఉంటుంది, సంఘ బోర్డు సభ్యులందరిలో మూడింట రెండు వంతుల ఓటు అవసరం.

**123.5.** సంఘ సభ్యత్వానికి సంఘం/కాపరి సంబంధిత సంబంధాన్ని కొనసాగించే అంశాన్ని సమర్పించడానికి సంఘ బోర్డు ఓటు వేస్తే, ఈ ఉద్దేశం కోసం అటువంటి చర్య తీసుకొన్న తరువాత 30 రోజులలోపు సక్రమంగా పిలువబడిన సంఘ సమావేశంలో సమర్పించబడుతుంది. ఈ అంశం "ప్రస్తుత సంఘం/కాపరి సంబంధిత సంబంధం కొనసాగుతుందా?" అని ఉండాలి. ఓటు బ్యాలెట్ ద్వారా ఉండాలి, దేశం పౌర చట్టానికి ఆవశ్యక మైనప్పుడు మూడింట రెండు వంతుల ఓటు అవసరం

**123.6**. సంఘం/కాపరిసంబంధిత సంబంధాన్ని కొనసాగించడానికి సంఘ సభ్యత్వం ఓటు వేస్తే, సంఘం/కాపరిసంబందిత సంబంధం అటువంటి ఓటు

తీసుకోనట్లుగానే కొనసాగుతుంది. లేకపోతే, సంఘం/కాపరిసంబందిత సంబంధం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నిర్ణయించిన తేదీన 30 కంటే తక్కువ లేదా 180 రోజుల కంటే ఎక్కువగా కాకుండా ముగుస్తుంది. సమాజం ఓటుతో కొనసాగకూడదని కాపరి ఎంచుకుంటే లేదా ఓటును అంగీకరించకూడదని ఎంచుకుంటే, అతను లేదా ఆమె రాజీనామాను సమర్పించాలి. అటువంటప్పుడు, కాపరి సమాజ ఓటును బట్టి కొనసాగాలి లేదా కొనసాగించకూడదు అని తీసుకొన్న నిర్ణయాన్ని అనుసరించి సంఘం/కాపరిసంబందిత సంబంధం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నిర్ణయించిన తేదీలో 30 కంటే ఎక్కువ లేదా 180 రోజుల కంటే తక్కువగా కాకుండా ముగుస్తుంది. (120)

**123.7**. సాధారణ సమీక్షలో భాగంగా, సంఘం పరిచర్య కర్తవ్యం, లక్ష్యం, ప్రాముఖ్య విలువలను నెరవేర్చడంలో పురోగతిని గురించి కాపరి, సంఘ బోర్డులు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు ఒక నివేదికను ఇస్తారు.

**124**. ఏదైనా బహిరంగ ప్రకటన చేయడానికి ముందే కాపరి సంబంధమైన ఓటు ఫలితాలను సమీక్షల బోర్డు అధ్యక్షుడు వ్యక్తిగతంగా కాపరికి తెలియజేయాలి.

**125**. ప్రత్యేక సంఘం/కాపరి సంబంధిత సంబంధాల సమీక్ష. క్రమమైన సమీక్షల మధ్యకాలంలో, స్థానిక సంఘం బోర్డు సమావేశం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో మొత్తం ఎన్నుకోబడిన సంఘ బోర్డు మెజారిటి ఓటు ద్వారా లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియమించిన ఒక పెద్ద అధ్యక్షునిగా హాజరు అయినప్పుడు అది అధికారికంగా ప్రత్యేక సమీక్షగా మారుతుంది.

**125.1**. ఈ ప్రత్యేక సంఘం/కాపరి సంబంధిత సంబంధం సమీక్ష సమావేశం కార్యనిర్వహణా విభాగంలో (సంఘ బోర్డు, కాపరితో సహా)నిర్వహించబడుతుంది. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అభీష్టానుసారం, సమీక్షలో కొంత భాగాన్ని కాపరి లేనప్పుడు నిర్వహించవచ్చు. ఒకవేళ కాపరి జీవిత భాగస్వామి బోర్డులో ఎన్నుకోబడిన సభ్యులైతే, అతను లేదా ఆమె సమీక్షలో పాల్గొనకూడదు. అదనంగా, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా నియమించబడిన ప్రతినిధి కాపరి ఇతర తక్షణ బంధువులను సమీక్ష నుండి తప్పించవచ్చు.

**125.2**. సంఘం/కాపరిసంబంధిత సంబంధాల కొనసాగింపు అంశాన్ని సంఘానికి సమర్పించాలని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, స్థానిక సంఘ బోర్డు అభిప్రాయపడినట్లయితే, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, స్థానిక సంఘం బోర్డు మూడింట రెండు వంతుల ఓటు ద్వారా బ్యాలెట్ ద్వారా దేశ పౌర చట్టంలో ప్రత్యేకంగా ప్రస్తావిస్తే తప్పించి, దాని సభ్యులందరూ ప్రత్యేక సంఘ సమావేశంలో ఓటు కోసం అంశం సమర్పించబడడానికి ఆదేశించవచ్చు. అంశం ఈ క్రింది రూపంలో సమర్పించబడుతుంది: "ప్రస్తుత సంఘం/కాపరిసంబందిత సంబంధాన్ని కొనసాగించాలా?"

**125.3**. ఓటింగ్ వయస్సు కలిగిన సంఘ సభ్యులు, సంఘ సభ్యుల బాలెట్ ఓటింగ్ ద్వారా మూడింట రెండు వంతుల ఓటుతో, దేశ పౌర చట్టంలో ప్రత్యేకంగా ప్రస్తావిస్తే తప్పించి సంఘం తన ప్రస్తుత సంఘం/కాపరిసంబంధిత సంబంధాన్ని కొనసాగించాలని నిర్ణయించుకుంటుంది, కాపరి బాధ్యత కాల పరిమితి అటువంటి ఓటు తీసుకొన్నట్లుగానే కొనసాగుతుంది.

**125.4**. అయితే, ప్రస్తుత సంఘం/కాపరిసంబందిత సంబంధాన్ని కొనసాగించడానికి సంఘం అటువంటి ఓటు ద్వారా నిర్ణయించడంలో విఫలమైతే, కాపరి పదవీకాలం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నిర్ణయించిన తేదీన ముగుస్తుంది, ఓటు తరువాత 180 రోజుల కన్నా మించి ఇది ఉండదు.

**125.5**. కాపరి సమాజం ఓటుతో కొనసాగకూడదని ఎంచుకుంటే లేదా ఓటును అంగీకరించకూడదని ఎంచుకుంటే, అతను లేదా ఆమె రాజీనామాను సమర్పించాలి. అటువంటప్పుడు, సంఘం/కాపరిసంబందిత సంబంధం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నిర్ణయించిన తేదీన ముగుస్తుంది, సమాజ ఓటుతో కొనసాగకూడదని లేదా అంగీకరించకూడదని కాపరి తీసుకున్న నిర్ణయం తరువాత 30 కన్నా తక్కువ లేదా 180 రోజులకు ఎక్కువగా ఉండకూడదు. (113.8, 123–124)

**126.** సంక్షోభంలో స్థానిక సంఘం. స్థానిక సంఘం సంక్షోభానికి చేరుకుందని తెలుసుకున్న తరువాత, జిల్లా సలహా మండలి ఆమోదంతో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు పరిస్థితిని సమీక్షించడానికి, సంక్షోభాన్ని నివారించడంలో విధానాలను అమలు చేయడానికి ఒక కమిటీని నియమించే అధికారం ఉంటుంది. ఈ కమిటీలో అభిషేకించబడిన ఇద్దరు సేవకులు, జిల్లా సలహా బోర్డులోని ఇద్దరు సాధారణ

సభ్యులు, అధ్యక్షునిగా పనిచెయ్యడానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌లు ఉంటారు. (211.3)

**126.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు అభిప్రాయం ప్రకారం, ఒక స్థానిక సంఘం –ఆర్థిక, ధైర్యం లేదా ఇతరత్రా కారణాలను బట్టి సంక్షోభంలో ఉన్నట్టు ప్రకటించబడినప్పుడు, ఈ సంక్షోభం సంఘ స్థిరత్వం, భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది, (ఎ) సంఘం/కాపరిసంబందిత సంబంధాన్ని కొనసాగించడం గురించిన అంశం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియమించిన జిల్లా సలహా బోర్డు సభ్యుడు స్థానిక సమాజానికి సమర్పించవచ్చు. సంఘ బోర్డు పేరా 123–**123.7** కింద ఓటు కోరినట్లుగా దీనిని చేస్తారు, లేదా (బి) కాపరి పదవీకాలం లేదా సంఘ బోర్డు అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ ఆమోదంతోనూ, జిల్లా సలహా బోర్డు యొక్క మెజారిటీ ఓటుతో ముగించబడవచ్చు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు ఆమోదంతో, సంక్షోభంలో ప్రకటించిన ఏదైనా సంఘానికి సంఘ బోర్డు సభ్యులను నియమించవచ్చు. జిల్లా సలహా బోర్డు చర్య ప్రకటన 30 రోజుల్లోపు అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్‌కు పంపబడుతుంది. (211.3)

**126.2** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అభిప్రాయం ప్రకారం, 126.1 పేరా ప్రకారం ఒక స్థానిక సంఘం సంక్షోభంలో ఉన్నట్టు ప్రకటించబడినప్పుడు, జిల్లా సలహా బోర్డు అధ్యధిక ఓటు ద్వారా స్థానిక సంఘ సంక్షోభం నుండి బయట పడిందని ప్రకటించడానికి అది ఆ స్థానంలో ఏర్పాటు చెయ్యబడిన జోక్యాలను నెరవేర్చింది, సాధారణ పరిస్థితులలో అది తన పరిచర్యను తిరిగి ఆరంభించడానికి సిద్ధంగా ఉంది. అధికార పరిధిలో ఉన్న డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కు జిల్లా సలహా బోర్డు తీర్మానం తెలియపరచబడుతుంది. (211.4)

## K. స్థానిక చర్చి బోర్డు

**127. సభ్యత్వం**. ప్రతీ స్థానిక సంఘానికి సంఘ బోర్డు ఉండాలి. దీనిలో కాపరి, ఇందులో కాపరి, ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్, ఎన్.వై.ఐ అధ్యక్షుడు, ఎన్ఎంఐ అధ్యక్షుడు, పరిచారకులు, సంఘ సంరక్షకుడు, వార్షిక సమావేశం ద్వారా సంఘ బోర్డు విద్యా కమిటీగా ఎన్నిక అయిన ఎస్.డి.ఎం.ఐ బోర్డు సభ్యులు ఉంటారు. ఎన్.ఎం.ఐ. ప్రెసిడెంట్ కాపరి జీవిత భాగస్వామి అయితే, బోర్డులో సేవ చేయకూడదని

ఎంచుకుంటే, ఉపాధ్యక్షుడు సేవ చేయవచ్చు. అయితే అధ్యక్షుడు కాపరి జీవిత భాగస్వామి అయి, బోర్డులో సేవ చేయడానికి ఎంచుకుంటే, అతను లేదా ఆమె కాపరికి సంబంధించి సంఘం/కాపరి సంబంధిత సమీక్షం ప్రక్రియలో భాగంగా ఉండకూడదు.

సంఘ బోర్డులో 25 మంది కంటే ఎక్కువ సాధారణ సభ్యులు ఉండకూడదు. కాపరి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లు ఆమోదించిన వ్యక్తులలో అభిషేకించబడిన వారు, జిల్లా అనుమతి పొందిన సేవకులు ఉంటారు. వేతనాలు తీసుకొనే సభ్యులు సంఘ బోర్డులో సేవ చెయ్యడానికి అర్హులు కారు. కాపరి, సంఘ బోర్డు సిఫారసు మేరకు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ పాఠ్య ప్రణాళిక అధ్యయనంలో ఉన్న విద్యార్థులు లేక నజరేన్ లో ఉన్న విద్యాసంస్థలలో నియామకం పొందని వారికి ప్రత్యేకంగా అనుమతి ఇవ్వవచ్చు. అటువంటి సేవకులు జిల్లా సేవకుల లైసెన్సు పునరుద్ధరణ కోసం జిల్లా అసెంబ్లీకు సేవకులను సిఫారసు చెయ్యడం విషయంలో తప్పించబడ్డారు.

సంపూర్ణ పవిత్రీకరణ అనుభవాన్ని ఒప్పుకొని, మనలను పవిత్ర జీవితానికి పిలిచేలా దేవుని కృపకు బహిరంగ సాక్ష్యాన్ని కలిగియున్నవారూ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సిద్ధాంతాలకు, రాజ్యాంగానికీ, ఆచరణలకు అనుగుణంగా ఉండే క్రియాశీల సభ్యులను సంఘ అధికారులుగా ఎన్నిక చెయ్యాలని స్థానిక సంఘాలను మేము నడిపిస్తున్నాము. వారు స్థానిక సంఘానికి హాజరుకావడంలో నమ్మకంగా ఉండాలి, క్రియాశీల సేవలో ఉన్నవారు, దశమ భాగాలు ఇవ్వడంలో చురుకుగా ఉన్నవారుగా ఉండాలి. సంఘ అధికారులు సంపూర్తిగా “సర్వదేశాలలో క్రీస్తును పోలిన శిష్యులను తయారుచెయ్యడంలో” పాల్గొనే వారిగా ఉండాలి. (33, 113.11, 137, 141, 145–147, 152.2, 159.4)

**127.1**. కాపరి ఒక చోటనుండి మరొక చోటికి మార్పు చెందుతున్న సమయంలో స్థానిక సంఘం వార్షిక సమావేశం వచ్చినప్పుడు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అధ్యక్షతన స్థానిక ప్రతిపాదన కమిటీ, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదంతో, సమాజానికి ఒక తీర్మానాన్ని సమర్పించవచ్చు, ఇది వార్షిక సమావేశానికి 30 రోజుల ముందు జరగాలి, రాబోయే సంఘ సంవత్సరానికి ప్రస్తుత సంఘ బోర్డును నిలుపుకోవటానికి దీనిని చేస్తారు. ఈ తీర్మానాన్ని సంఘంలో ఓటింగ్ వయస్సు, మరియు ఓటు వేసే సంఘ సభ్యుల బ్యాలెట్ ద్వారా మెజారిటీ అనుకూలమైన ఓటు ద్వారా ఆమోదించవచ్చు. తీర్మానం ఆమోదించడంలో విఫలమైతే, సంఘ బోర్డు యథావిధిగా వార్షిక సమావేశం ద్వారా ఎన్నుకోబడుతుంది.

**128**. **సమావేశాలు**. సంఘ సంవత్సరం ప్రారంభంలో సంఘ బోర్డు అధికారం తీసుకుంటుంది, కనీసం రెండు నెలలకు ఒకసారి ఇది సమావేశాన్ని కలిగి ఉండాలి. కాపరి, లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ పిలిచినప్పుడు ప్రత్యేకంగా కలుసుకోవాలి. సంఘ బోర్డు కార్యదర్శి బోర్డు ప్రత్యేక సమావేశాన్ని కాపరి ఆమోదంతో లేదా కాపరి లేనప్పుడు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదంతో మాత్రమే పిలవాలి. ఓటింగ్‌తో సహా సంఘ బోర్డు సమావేశాలు ఎలక్ట్రానిక్‌గా నిర్వహించబడతాయి. ఇటువంటి సమావేశాలు, ఓట్లు ఒక గది లేదా ప్రాంతంలో సేకరించిన సభ్యుల సమావేశంలో ఓట్ల మాదిరిగానే శక్తినీ, ప్రభావాన్నీ కలిగి ఉంటాయి. వార్షిక సంఘ సమావేశం, సంఘ సంవత్సరం ప్రారంభం మధ్య, కొత్తగా ఎన్నికైన సంఘ బోర్డు వారు సంస్థ ప్రయోజనాల కోసం కలుసుకోవచ్చు, ఆ సమయంలో ఇది సంఘ బోర్డు కార్యదర్శినీ, సంఘ కోశాధికారినీ, ఇతర అధికారులనెవరినైనా ఎన్నుకోవలసి వస్తే వారిని ఎన్నుకోవలసిన బాధ్యత వారి మీద ఉంది. (129.19–130)

**129.** సంఘ బోర్డు కార్యనిర్వహణ ఇలా ఉండాలి:

**129.1**. సంఘం యొక్క ప్రయోజనాలనూ, దాని పనినీ చూసుకోవటానికి, మరోకవిధమైన బాధ్యత అందించబడక పోయినట్లయితే వారు కాపరికి అనుగుణంగా ఉండాలి. (155, 518)

**129.2.** సంఘానికి ప్రతిపాదించడానికి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించిన తరువాత, కాపరి కావడానికి తయారవడానికి నిర్దేశించిన సంఘ పెద్ద ఎవరైనా లేక అనుమతి పొందిన పరిచారకుడు (ఎల్డర్ ట్రాక్), పేరా 115 ప్రకారం నామినేషన్ ఆమోదించబడినవానిగా ఉండాలి. (159.8, 211.10, 225.16)

**129.3.** రాత పూరిత ప్రకటించబడిన లక్ష్యాలు, అంచనాల అభివృద్ధిలో రాబోతున్న కాపరితో సహకరించడం. (115.2)

**129.4.** సంవత్సరానికి కనీసం ఒకసారి, కాపరితో పాటు, అంచనాలు, లక్ష్యాలు, ప్రణాళికలు లక్ష్యాలపై ఉన్న స్పష్టంగా రాయబడినదానిపై అవగాహనను నవీకరించే ఉద్దేశ్యంతో ఒక ప్రణాళిక సదస్సును నిర్వహించడం.(122)

**129.5.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదంతో కాపరిసంబంధమైన సహాయాన్ని ఏర్పాటు చెయ్యడం, అప్పటి వరకూ కాపరిగా ఉన్నవారిని సంఘం క్రమంగా పిలుస్తుంది. (212, 524)

**129.6**. సంఘం, ఎన్.ఎం.ఐ; ఎన్.వై.ఐ; ఎస్.డి.ఎం.ఐ, ఏదైనా పిల్లల సంరక్షణ/పాఠశాలలు (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు) ఆదాయ, వ్యయాలను అంచనా వేసే వార్షిక బడ్జెట్ అభివృద్ధి, స్వీకరణ కోసం ప్రణాళిక చెయ్యడం.

**129.7**. బోర్డు కమిటీకి కేటాయించడం, దాని బాధ్యతలలో: (ఎ) సంఘ బడ్జెట్‌ను పర్యవేక్షించడం, (బి) సంఘ ఆర్థిక పరిస్థితులు, సమస్యలపై బోర్డుకి నివేదించడం, ఉంటాయి.

**129.8**. పదవీ విరమణ ప్రయోజనాలతో సహా పారితోషికం, ప్రయోజనాల మొత్తాన్ని నిర్ణయించడానికి, కాపరి అందుకోవాలి, కనీసం సంవత్సరానికి ఒకసారి వాటిని సమీక్షించాలి. (32.3, 115.4, 115.6, 123–123.7)

**129.9**. కాపరి సహాయం కోసం, కాపరి సేవాసంబంధ సదుపాయాలను కలిగించడం, లేదా సంఘంలో వేతనాలు పొందే ఇతర వ్యక్తులను సమకూర్చడం, ప్రణాళిక, బడ్జెట్ ల ద్వారా కాపరి, సిబ్బంది జీవితకాలం నేర్చుకొనే తీర్మానాన్ని ప్రోత్సహించడానికి తగిన వివిధ మార్గాలను అందించడానికి ప్రయాసపడడం. (115.4)

**129.10.** ఆరోగ్యవంతమైన కాపరి పరిచర్యను ప్రోత్సహించడానికీ, కాపరి బలమైన ఆధ్యాత్మిక జీవితాన్ని ప్రోత్సహించడానికి, సంఘ బోర్డు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి, ఒక సమాజంలో వరుసగా ఏడవ సంవత్సరపు సేవలో కాపరికి విశ్రాంతి సెలవు ఇవ్వాలి. కాపరి, సంఘ బోర్డు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి విశ్రాంతి సమయం, వ్యవధిని నిర్ణయిస్తారు. కాపరి జీతం పూర్తిగా కొనసాగాలని, విశ్రాంతి కాలంలో సంఘ వేదిక సహాయం కాపరికి అందించాలని సంఘ బోర్డు గట్టిగా కోరబడుతుంది. ఈ అంశాన్ని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సంఘం/కాపరిసంబంధిత సంబంధాల సమీక్షా ప్రక్రియలో భాగంగా ప్రస్తావించాలి, ఇది రెండు సంవత్సరాల తరువాత, ఆరవ సంవత్సరంలో తిరిగి వస్తుంది, ఒకసారి సంబంధాన్ని కొనసాగించే సాధ్యత ఏర్పడుతుంది. స్థానిక సంఘాలు విశ్రాంతి

సెలవు విధి విధానం, పద్ధతులను స్థాపించడంలో స్థానిక సమాజాన్ని నడిపించడంకోసం సార్వత్రిక సంఘాధికారుల అభివృద్ధి కార్యాలాయం ద్వారా పరికరాలు తయారు చెయ్యబడతాయి, అవి పంపిణీ చెయ్యబడతాయి. సంఘ బోర్డు అభీష్టానుసారం, అటువంటి కార్యక్రమ కాపరుల పరిచర్యలో సభ్యులకు కూడా అమలు చెయ్యబడవచ్చు.

**129.11**. సంఘ బోర్డు పిలుపు సమయంలో సువార్తికునిగా పిలువబడిన వ్యక్తి పొందబోయే కనీస ఆర్థిక సహాయం, గృహ భత్యం నిర్ణయించడం, దానిని అతనికి తెలియజెయ్యడం.

**129.12**. (ఎ) స్థానిక సేవకుడు లేదా (బి) సాధారణ సేవకుని కోసం కాపరి సిఫారసు చేసిన ఏ వ్యక్తి అయినా సంఘం అభీష్టానుసారం లైసెన్స్ పొందడం లేదా పునరుద్ధరించబడడం. (503.3–503.5, 531.1–531.3, 813)

**129.13**. పరిచర్యలో ఎటువంటి బాధ్యతకైనా సరిపడే యోగ్యతా పత్రాన్ని పొందాలనుకొనే ఎవరినైనా కాపరి సంఘం అభీష్టానుసారం, డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి ప్రతిపాదించడానికీ, స్థానిక సంఘానికి పరిచర్యల కోసం గుర్తించబడాలని కోరుకొనే సేవకులైన అభ్యర్థులను సహితం ప్రతిపాదించడానికి కావలసిన సిఫారసులు మాన్యువల్ ఆవశ్యకాలుగా ఉండాలి.

**129.14**. అనుమతి పొందిన సేవకుని యోగ్యతలు లేక దాని పునరుద్ధరణ కోరుకొనే ఎవరినైనా సంఘం అభీష్టం మేరకు జిల్లా అసెంబ్లీకి కాపరి ప్రతిపాదన చెయ్యడం. (531.5, 532.1)

**129.15**. 508 పేరాతో అనుగుణంగా పరిచారకుల అనుమతి పునరుద్ధరణను దాని అభీష్టానుసారం డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి కాపరి ప్రతిపాదన చెయ్యడం.

**129.16**. కాపరి ఆమోదంతో ఎస్.డి.ఎం.ఐ బోర్డును ప్రతిపాదించడం, బాలల పరిచర్య సంచాలకుడిని, వయోజనుల సంచాలకుడిని ఎన్నిక చెయ్యడం.(145.6)

**129.17**. ఎన్.వై. ఐ లో సూచించన విధంగా స్థానిక సంఘ ఎన్.వై.ఐ సంస్థ చేత అధ్యక్షునిగా ఎంపిక అయినవానిని ఆమోదించడం.

**129.18.** నజరేన్ బాలల సంరక్షణ/పాఠశాలల నిర్వాహకుల ఎంపికను ఆమోదించడం. (పుట్టుకనుండి మాధ్యమిక విద్య వరకు). (151, 159.1, 211.13, 516.10)

**129.19**. పేరా 33 లో పేర్కొన్న విధంగా సంఘ అధికారులకు అర్హతలను కలిగి ఉన్నవారిని సంఘ సభ్యత్వంలో ఒక కార్యదర్శిని ఎన్నుకోవడం. అలాంటి ఎన్నికలు కొత్త బోర్డు మొదటి సమావేశంలో జరుగుతాయి. అలా ఎన్నుకోబడిన వ్యక్తి సంఘ సంవత్సరం ముగిసే వరకు, తదనంతర వారసుడు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు సేవ చేయాలి. సమాజంలోని సభ్యుల సమావేశంలో సంఘ బోర్డుకు ఎన్నుకోబడితేనే ఓటింగ్ హక్కులు ఉంటాయి. (33, 113.6–113.8, 113.11, 128, 135.1–135.7)

**129.20**. పేరా 33 లో పేర్కొన్న విధంగా సంఘ అధికారులకు అర్హతలను నెరవేర్చగల వారిని సంఘ సభ్యత్వం నుండి కోశాధికారిని ఎన్నుకోవడం. అలాంటి ఎన్నికలు కొత్త బోర్డు యొక్క మొదటి సమావేశంలో జరుగుతాయి. అలా ఎన్నుకోబడిన వ్యక్తి సంఘ సంవత్సరం ముగిసే వరకు, తదనంతర వారసుడు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు సేవ చేయాలి. సమాజంలోని సభ్యుల సమావేశంలో సంఘ బోర్డుకు ఎన్నుకోబడితేనే ఓటింగ్ హక్కులు ఉంటాయి. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు అనుమతి లేకుండా కాపరి తక్షణ కుటుంబ సభ్యులెవరూ స్థానిక చర్చి కోశాధికారిగా పనిచేయకూడదు. కాపరి తక్షణ కుటుంబంలో జీవిత భాగస్వామి, పిల్లలు, తోబుట్టువులు లేదా తల్లిదండ్రులు ఉంటారు. (33, 113.7–113.8, 113.11, 128, 136.1–136.6)

**129.21**. ఏదైనా బాలల సంరక్షణ / పాఠశాలు, (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు), ఎన్.ఎం.ఐ; ఎన్.ఎం.ఐ; ఎస్.డి.ఎం.ఐ సహా సంఘం స్వీకరించిన, పంచి పెట్టిన డబ్బు అంతటి విషయంలో శ్రద్ధతో కూడిన లెక్కలు చూడడం, దానిని సంఘ సాధారణ నెలవారీ సమావేశాలలో, వార్షిక సమావేశాలలో నివేదిక ఇవ్వండి. (136.3–136.5)

**129.22**. సంఘం స్వీకరించిన డబ్బు అంతటిని లెక్కించడానికి ఇద్దరు సభ్యుల కంటే తక్కువ మంది ఉండని ఒక కమిటీని ఏర్పరచడం.

**129.23**. తనిఖీ లేదా పరీక్ష చెయ్యడానికి ఒక ఆడిటింగ్ కమిటీని లేదా స్వతంత్ర పరీక్షకుల కమిటీని లేదా ఇతర అర్హతగల వ్యక్తులను నియమించడం, జాతీయ లేదా రాష్ట్ర చట్టానికి అవసరమైన అవసరమైతే కనీస ప్రమాణాలకు, లేదా ఇతర గుర్తింపు పొందిన వృత్తిపరమైన ప్రమాణాలకు, కనీసం ఏటా, సంఘ కోశాధికారి ఆర్థిక నివేదికలు, ఎన్.ఎం.ఐ., ఎస్.డి.ఎం.ఐ. బోర్డు, నజరేన్ బాలల సంరక్షణ/పాఠశాలలు (పుట్టుకనుండి మాధ్యమిక విద్య వరకు), సంఘానికి చెందినా ఏదైనా ఇతర ఆర్థిక రికార్డులకోసం నియమించడం. స్థానిక సంఘం అన్ని రికార్డులు కాపరికి అందుబాటులో ఉండాలి.

**129.24**. ముగ్గురు వ్యక్తుల కంటే తక్కువ కాకుండా సౌవార్తీకరణ, సంఘ సభ్యత్వ కమిటీని అందించడం. (110)

**129.25.** 75 మంది సభ్యులకు మించని సంఘాలలో సూచించబడిన ప్రకారం ఎస్.డి.ఎం.ఐ బోర్డు వలె పనిచేయడం. (145).

**129.26.** సంఘం సభ్యుడిపై వ్రాతపూర్వక ఆరోపణలు ఉన్నట్లయితే ఐదుగురితో కూడిన విచారణ కమిటీని నియమించడం. (605)

**129.27.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ యొక్క వ్రాతపూర్వక ఆమోదంతో, కాపరి ప్రతిపాదనతో వేతనం పొందుతున్న సహచరులు స్థానిక సంఘంగా గుర్తించబడవచ్చు. (151, 159159.1, 211.13)

**129.28**. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ప్రతి సంవత్సరం లిఖితపూర్వకంగా అనుమతి ఇచ్చినట్లయితే స్థానిక సేవకుడు లేదా అనుమతి పొందిన సేవకుడు వేతనం పొందని సహచరుని కాపరిగా ఎన్నుకోవడం. (115.6)

**129.29.** ఒక అధికార పూరిత అధ్యక్షునిగా కాపరితో సంఘం కోసం దీర్ఘ కాలం ప్రణాళిక కమిటీని ఏర్పాటు చెయ్యడం.

**129.30.** సంఘంలో అధికార స్థానాల్లో ఉంచబడిన వ్యక్తులు దుష్ప్రవర్తనకు పాల్పడటానికి నమ్మకం లేదా అధికార స్థానాన్ని ఉపయోగించుకునే ప్రమాదాన్ని తగ్గించడానికి ఒక ప్రణాళికను అవలంబించడం, దానిని అమలు చేయడం. ప్రతి స్థానిక సంఘ ప్రణాళిక దానికున్న స్వంత ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి.

**130**. సంఘ బోర్డు కాపరితో కలిసి ప్రపంచ సువార్త నిధి, స్థానిక సంఘం చేత జిల్లా పరిచర్య నిధులను సేకరించడానికి జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు, జనరల్ బోర్డు అనుసరించిన ప్రణాళికలను అనుసరించాలి. ఈ మొత్తాలను క్రమంగా సాధారణ కోశాధికారికీ, జిల్లా కోశాధికారికీ జమ చేస్తుండాలి. (317.10, 335.7)

**131**. **గృహనిర్వాహకత్వం అర్థం** 32.5–32 పేరాలు చూడండి.

**132**. ఎస్.డి.ఎం.ఐ బోర్డు దాని లాంటి బోర్డు క్రమంగా ఎన్నిక చెయ్యబడే వరకు నూతనంగా స్థాపించబడిన సంఘంలో సంఘం బోర్డు ఎస్.డి.ఎం.ఐ బోర్డులా కర్తవ్యాలు నిర్వహించాలి. (145).

**132.1**. ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ ఎప్పుడు ఎన్నుకోబడతారో సంఘ బోర్డు, నూతనంగా వ్యవస్థీకృతం అయిన సంఘ కాపరి నిర్ణయిస్తారు. (129.25, 145, 146)

**133**. సంఘ బోర్డు సంఘం సభ్యత్వ జాబితా నుండి నిష్క్రియాత్మక సంఘ సభ్యుని పేరును తొలగించవచ్చు, అతని పేరు ఆమె క్రియారహితంగా ప్రకటించిన తేదీ నుండి రెండు సంవత్సరాల కాలం వరకూ క్రియారహితంగా ప్రకటించబడుతుంది. (109–109.4, 112.3)

**134**. స్థానికంగా లైసెన్స్ పొందిన వ్యక్తి యొక్క అనుమతిని సంఘ బోర్డు ఎప్పుడైనా నిలిపివేయవచ్చు లేదా ఉపసంహరించుకోవచ్చు.

**135. సంఘ కార్యదర్శి, సంఘ బోర్డు కార్యదర్శి విధులు**:

**135.1** బోర్డు సమావేశాలు, సంఘ బోర్డు సమావేశాల చర్చల తీర్మానాలను సరిగ్గా నమోదు చేయడం, నమ్మకంగా సంరక్షించడం. కార్యాలయానికి సంబంధించిన దేనినైనా చెయ్యడం. ఓటు చెయ్యగల బోర్డు సభ్యులందరూ సమావేశం తీర్మానాలను గుర్తించాలి, సమావేశం కోరం నమోదు చేయడానికి సభ్యుల హాజరు, వారి గైర్హాజరులను గుర్తించాలి. (120.1, 129.19)

**135.3** స్థానిక సంఘానికి సంబంధించిన అధికారిక పత్రాలు, రికార్డులు, చట్టపరమైన పత్రాలు, దస్తావేజులు, సారాంశాలు, బీమా పాలసీలు, రుణ పత్రాలు, చర్చి సభ్యత్వ జాబితా, చారిత్రక రికార్డులు, సంఘ బోర్డు తీర్మానాలు, విలీన పత్రాలు,

అగ్ని తాకని లేదా స్థానిక సంఘంలో సురక్షిత అలమారాలలో స్థానిక సంఘ ప్రాంగణంలో సాధ్యమైనప్పుడు, వాటిని స్థానిక బ్యాంకులు లేదా ఇలాంటి సంస్థలలో సురక్షిత డిపాజిట్ సౌకర్యాలలో ఉంచవచ్చు. వాటి లభ్యత కాపరి, సంఘ కోశాధికారి మధ్య పంచుకోబడుతుంది. అటువంటి వాటి భద్రత సంఘ తదుపరి కార్యదర్శి కార్యాలయానికి వాటిని అందించేలా చూడాలి.

**135.4** సంఘ వార్షిక, ప్రత్యేక సమావేశాలకు కార్యదర్శిగా ఉండడం. అటువంటి వార్షిక, ప్రత్యేక సమావేశాల చర్చల తీర్మానాలకూ, రికార్డులకు, పత్రాలకూ భద్రతను ఇచ్చేవానిగా ఉండాలి.

**135.5** కాపరి నియామకం విషయం, సంఘం/కాపరిసంబంధ సంబందాల విషయంలో ఓటు ఫలితాల తీర్మానాల ప్రతిని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు లిఖితపూర్వకంగా ధృవీకరించడం. ఓటు వేసిన ఒక వారంలోనే ఇటువంటి ధృవీకరణ ఇవ్వబడుతుంది.

**135.6.** స్థానిక సంఘంలో కాపరి లేనప్పుడు అటువంటి సంఘంలో సమావేశాలు జరిగిన మూడు రోజులలోపు అన్ని సంఘ సమావేశాలు, సంఘ బోర్డు సమావేశాల తీర్మానాల ప్రతిని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు పంపడం.

**135.7**. సంఘానికి చెందినా భూములూ, తనఖాలు, తనఖాల విడుదలలు, ఒప్పందాలు, మాన్యువల్‌లో ప్రస్తావించిన ఇతర చట్టపరమైన పత్రాల అన్ని ఒప్పందాలను కాపరితో కలిసి సంతకం చేయడం. (102.3, 103–104.2)

**136**. **సంఘ కోశాధికారి**. సంఘ బోర్డు కోశాధికారి విధులు:

**136.1.** అన్ని డబ్బులను మరొక విధంగా చెప్పడం మినహాయించి స్వీకరించడం, సంఘ బోర్డు ఆదేశాల మేరకు మాత్రమే పంపిణీ చెయ్యడం. (129.21)

**136.2.** అన్ని జిల్లా నిధులను మరొక విధంగా చెప్పడం మినహాయించి నెలవారీగా జిల్లా కోశాధికారికి, అన్ని సాధారణ నిధులను సాధారణ కోశాధికారికి తగిన కార్యాలయం ద్వారా పంపడం. (516.9)

**136.3**. అందుకున్నవీ, పంపిణీ చేసినవి అన్ని నిధుల విషయంలో సరైన పుస్తక రికార్డును నిర్వహించడం. (129.21)

**136.4**. సంఘ బోర్డు పంపిణీకి వివరణాత్మక నెలవారీ ఆర్థిక నివేదికను సమర్పించడం. (129.21)

**136.5.** వార్షిక సంఘ సమావేశానికి వార్షిక ఆర్థిక నివేదికను సమర్పించడం. (113.9, 129.21)

**136.6**. సంఘ బోర్డుకి కోశాధికారి తన పదవిని ముగించే సమయంలో కోశాధికారి తన పూర్తి కోశాధికారి రికార్డులను అందజేయడం.

## L. స్థానిక సంఘ కార్య నిర్వాహకులు

**137**. సంఘం కార్యనిర్వాహకులు మూడు కంటే తక్కువ లేదా పదమూడు కంటే ఎక్కువ ఉండకూడదు. వారు సంఘం నుండి, లేదా సంఘ సభ్యుల నుండి, తదుపరి సంఘ సంవత్సరంలో సేవ చేయడానికి, వారి తదుపరి వారసులు ఎన్నుకోబడి అర్హత సాధించే వరకు బ్యాలెట్ ద్వారా ఎన్నుకోబడతారు. (33, 113.7, 113.11, 127)

**138. కార్య నిర్వాహకుల విధులు:**

**138.1.** సంఘ వృద్ధి కమిటీగా పనిచేయడానికి, నూతన సంఘాలనూ పోషించడం, సంఘం-నమూనా పరిచర్యలతో సహా ఆవలి పరిచర్య, సౌవార్తీకరణ, విస్తృత పరిచర్యల నిర్వహణను మరొక విధంగా చెప్పడం మినహాయించి వీటిని చూడాలి. ఈ కమిటీకి కాపరి అధికారపూరిత సభ్యునిగా ఉంటారు.

**138.2.** అవసరతలో ఉన్నవారికీ, కృంగిన వారికీ చేయూతా, సహాయం అందించడం. ఆచరణాత్మక సేవా రంగాలలో సేవ చేయడం సాధారణ నాయకులకు వాక్యానుసారమైన బాధ్యత. (రోమా 12:6-8). అందువల్ల కార్యనిర్వాహకులు వారి సమయాన్నీ, ఆత్మీయ వరాలనూ, సేవలోనూ, పరిపాలనలోనూ, ప్రోత్సాహంలోనూ, కరుణలోనూ, దర్శింపులలోనూ, ఇతర పరిచర్యలలోనూ చూపించాలి.

**138.3.** 110-110.8 పేరాల్లో చెప్పినట్లుగా, సంఘ బోర్డు అభీష్టానుసారం, సౌవార్తీకరణ, సభ్యత్వ కమిటీగా సేవ చెయ్యాలి.

**138.4.** సంఘాన్ని నిర్వహించడంలో కాపరికి సహాయం చేయడం ద్వారా సభ్యులందరికీ క్రైస్తవ సేవా అవకాశాలు లభించేలా చెయ్యడం. తక్షణ, సమీప

సమాజాలలో ఇతర సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక నేపథ్యాల పరిచర్యల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి.

**138.5.** సమాజ క్రైస్తవ పరిచర్య, సేవా సంస్థలకు అనుసంధానంగా పనిచేయడం.

**138.6.** స్థానిక సంఘంలో బహిరంగ ఆరాధన, క్రైస్తవ పోషణలో కాపరికి సహాయం అందించడం.

**138.7.** ప్రభువు రాత్రి భోజనం కోసం పరికరాలను అందించడం, కాపరి కోరినప్పుడు వాటిని అందించడంలో సహాయం చెయ్యడం. (29.5, 515.4)

**139.** కార్య నిర్వాహకుల కార్యాలయంలోని ఖాళీని స్థానిక సంఘం సరియైన సంఘ సమావేశంలో భర్తీ చెయ్యవచ్చు. (113.8)

**140.** కార్యనిర్వాహకులు కార్యనిర్వాహక కమిటీని కలిగి ఉంటారు, కాపరి, కార్యనిర్వాహకుల పరిచర్యల కార్యాలయం సహకారంతో స్థానిక సంఘంలో జీవన వనరుల విషయంలో క్రైస్తవ గృహనిర్వాహకత్వం కారణాన్ని ప్రోత్సహించడం వారి కర్తవ్యం. (32–32.5)

## M. స్థానిక సంఘం సంరక్షకులు (ట్రస్టీలు లేక ధర్మకర్తలు)

**141.** సంఘం సంరక్షకులు మూడు కంటే తక్కువ లేదా తొమ్మిది కంటే ఎక్కువ ఉండకూడదు. వారు తరువాతి సంఘ సంవత్సరానికి సేవ చేయడానికి స్థానిక సంఘ సభ్యుల నుండి ఎన్నుకోబడతారు, వారి తదనంతర వారసులు ఎన్నుకోబడి వారు అర్హత పొందేంత వరకూ సేవ చేస్తారు. (33, 113.11, 127)

**142.** పౌర చట్టానికి సంఘ సంరక్షకులు ఎన్నిక యొక్క నిర్దిష్ట ఎన్నిక విధానం అవసరమయ్యే అన్ని సందర్భాల్లో, ఆ విధానం ఖచ్చితంగా పాటించబడుతుంది. (113.4)

**142.1.** పౌర చట్టం ద్వారా ప్రత్యేకమైన ఎన్నికల విధానం అవసరం లేని చోట, సంరక్షకులు స్థానిక సంఘం వార్షిక సమావేశంలో లేదా ఆ ప్రయోజనం కోసం పిలువబడే ప్రత్యేక సమావేశంలో బ్యాలెట్ ద్వారా ఎన్నుకోబడతారు. (113.7, 113.11)

## 143. సంరక్షకుల విధులు:

**143.1.** సంఘం విలీనం కాని చోట సంఘ ఆస్తికి హక్కుదారత్వాన్ని కలిగి ఉండటం, స్థానిక సంఘం సంరక్షకులుగా బాధ్యతను నిర్వహించడం, లేదా పౌర చట్టం అవసరమయ్యే చోట, లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా జిల్లా సలహాదారుడు అవసరం అని భావిస్తారో అక్కడ వారు దానిని కలిగియుంటారు. 102-104.4 పేరాల్లో పేర్కొన్న మార్గదర్శకత్వం, పరిమితులకు ఇది లోబడి ఉంటుంది.

**143.2.** సంఘ బోర్డుకు మరొక విధమైన బాధ్యతలు ఇవ్వడం తప్పిస్తే అది భౌతిక సౌకర్యాల అభివృద్ధికి, ఆర్థిక ప్రణాళికకు మార్గదర్శకత్వం ఇవ్వడం.

**144.** సంరక్షకుల కార్యాలయంలోని ఖాళీని స్థానిక సంఘం చేత సరిగా పిలువబడిన సమావేశంలో నింపబడవచ్చు. (113.8)

## N. స్థానిక సంఘం సండే స్కూల్, క్రమశిక్షణా పరిచర్యల అంతర్జాతీయ (ఎస్.డి.ఎం.ఐ) బోర్డు

**145.** ప్రతీ స్థానిక సంఘం సంఘ క్రైస్తవ విద్యా పరిచర్యల శాఖలకు బాధ్యత వహించడానికి వార్షిక సంఘ సమావేశంలో సంఘ బోర్డులో భాగంగా ఒక (ఎస్.డి.ఎం.ఐ) బోర్డు లేదా విద్యా కమిటీని ఏర్పాటు చేయాలి. 75 మంది లేదా అంతకంటే తక్కువ మంది ఉన్న సంఘాలలో, బాధ్యతలను సంఘ బోర్డు నిర్వహిస్తుంది. సభ్యులు: అధికార పూర్వక అధికారి (ఎస్.డి.ఎం.ఐ) సూపరింటెండెంట్; కాపరి, ఎన్.ఎం.ఐ అధ్యక్షుడు; ఎన్.వై.ఐ అధ్యక్షుడు; బాలల పరిచర్యల శాఖ డైరెక్టర్; వయోజన పరిచర్యల శాఖ డైరెక్టర్; దీనికి తోడు వార్షిక సంఘ సమావేశంలో సంఘ సభ్యత్వం నుండి మూడు నుండి తొమ్మిది మంది సభ్యుల వరకూ ఎన్నుకోబడతారు. సభ్యులను రెండేళ్ల కాలపరిమితితో, వారి తదనంతర వారసులు ఎన్నుకోబడే వరకు వారు పదవిలో ఉంటారు. ఎన్నుకోబడిన సభ్యుల ఖాళీ ఏర్పడినప్పుడు, క్రమమైన రీతిలో ఏర్పాటు చెయ్యబడిన సంఘ సమావేశంలో నింపబడవచ్చు. సంఘ బోర్డులో భాగంగా ఒక సంఘ విద్యా కమిటీని ఎన్నుకొన్నట్లయితే అది కనీస సంఖ్యలో కార్యనిర్వాహకులు, సంరక్షకుల కోసం మాన్యువల్ అవసరాలను అనుసరిస్తుంది. కొంతమంది సంఘ బోర్డు సభ్యులు కాకపోయినప్పటికీ, ఎక్స్-అఫిషియో సిబ్బంది కమిటీలో సభ్యులుగా ఉండాలి.

సంపూర్ణ పవిత్రీకరణ అనుభవాన్ని ఒప్పుకొని, మనలను పవిత్ర జీవితానికి పిలిచేలా దేవుని కృపకు బహిరంగ సాక్ష్యాన్ని కలిగియున్నవారూ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సిద్ధాంతాలకు, రాజ్యాంగానికీ, ఆచరణలకు అనుగుణంగా ఉండే క్రియాశీల సభ్యులను సంఘ అధికారులుగా ఎన్నిక చెయ్యాలని స్థానిక సంఘాలను మేము నడిపిస్తున్నాము. వారు స్థానిక సంఘానికి హాజరుకావడంలో నమ్మకంగా ఉండాలి, క్రియాశీల సేవలో ఉన్నవారు, దశమ భాగాలు ఇవ్వడంలో చురుకుగా ఉన్నవారుగా ఉండాలి. సంఘ అధికారులు సంపూర్తిగా "సర్వదేశాలలో క్రీస్తును పోలిన శిష్యులను తయారుచెయ్యడంలో" పాల్గొనే వారిగా ఉండాలి. (33, 137, 141, 146).

## (ఎస్.డి.ఎం.ఐ) బోర్డు లేదా విద్యా కమిటీ విధులు, అధికారాలు:

**145.1.** స్థానిక సంఘం కోసం క్రైస్తవ విద్య పరిచర్యల విభాగాన్ని ప్రణాళిక చేయడానికీ, దానిని నిర్వహించడానికీ, ప్రోత్సహించడానికీ ఏర్పాటు చెయ్యబడింది. జనరల్ బోర్డు స్థాపించబడి, సార్వత్రిక పరిచర్య కమిటీ, వయోజన పరిచర్యల అధికారులూ, ఎం.వై.ఐ, బాలల పరిచర్యల ద్వారా పరిచయం చెయ్యబడిన పదోన్నతి పొందిన మతశాఖల లక్ష్యాలు, ప్రమాణాలకు అనుగుణంగా కాపరి ప్రత్యక్ష సంరక్షణ, (ఎస్.డి.ఎం.ఐ) సూపరింటెండెంట్ నాయకత్వం, స్థానిక సంఘం బోర్డు ఆదేశాలకు లోబడి ఇది జరగాలి. దీనిలో వయోజనులకూ, యవనస్తులకూ, బాలలకూ పాఠ్యప్రణాళిక, కార్యక్రమ లక్ష్య పరిచర్యలు ఉండాలి. సండే స్కూల్/బైబిల్ అధ్యయనాలు/చిన్న సమూహాలు, బోధనా పరిచర్యతో పాటు, సంఘానికి అత్యంత ప్రాముఖ్యమైన లేఖనాలు, సిద్ధాంత అధ్యయనాలను అందిస్తాయి. బాలల సంరక్షణ/పాఠశాలలు (పుట్టుకనుండి మాధ్యమిక విద్య వరకు), వార్షిక/ప్రత్యేక తర్ఫీదు — కారవాన్, విరామకాల బైబిల్ పాఠశాలలు, ఒంటరివారికోసం పరిచర్యలు, లేఖనాత్మక సిద్ధాంతాలను జీవితంలో నివసింపచేసే అవకాశాలను కల్పిస్తాయి, సమాజం జీవితంలోని సమగ్రం కాగలిగే అవకాశాలను అందిస్తాయి. (516.15)

**145.2.** క్రీస్తు కోసం, సంఘం కోసం అత్యధిక సంఖ్యలో నూతన వ్యక్తులను చేరుకోవడం, వారిని సహవాసంలోకి తీసుకురావడం, దేవుని వాక్యాన్ని సమర్థవంతంగా బోధించడం, వారి రక్షణను బలపరచడం, క్రైస్తవ విశ్వాసం సిద్ధాంతాలను బోధించడం, క్రీస్తుని పోలిన స్వభావం, వైఖరి, అలవాట్లలోనికి వృద్ధి చెయ్యడం, క్రైస్తవ గృహాలను స్థాపించడంలో సహాయం చేయడం; సంఘ సభ్యత్వం

కోసం విశ్వాసులను సిద్ధం చేయడం, తగిన క్రైస్తవ పరిచార్యలకు వారిని సిద్ధం చేయడం.

**145.3.** వివిధ పరిచార్యలకు పాఠ్యాంశాలను నిర్ణయించడానికి, బైబిల్ అధ్యయనం, సిద్ధాంతపరమైన వివరణ ఆధారాన్ని రూపొందించడానికి ఎల్లప్పుడూ చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరికరాలను ఉపయోగించడం.

**145.4.** ఎస్.డి.ఎం.ఐ నియమ నిబంధలకు అనుగుణంగా స్థానిక సంఘం పూర్తి ఎస్.డి.ఎం.ఐ కోసం ప్రణాళికను కలిగియుండడం, దానిని నిర్వహించడం. (812)

**145.5.** ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ కార్యాలయానికి ఎన్నిక కోసం, కాపరి ఆమోదించిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులను వార్షిక సంఘ సమావేశానికి ప్రతిపాదించడం. ప్రస్తుత అధికారంలో ఉన్న సూపరింటెండెంట్ హాజరుకాని సమావేశంలో నామినేషన్లు అందించవలసి ఉంది.

**145.6.** కాపరి ఆమోదించిన సంఘ బోర్డు సభ్యులను ప్రతిపాదించడానికి, బాలల పరిచర్యల సంచాలకులుగానూ, వయోజన పరిచర్యల సంరక్షకులుగా పనిచేయడానికి.

**145.7** కాపరి, ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ ఆమోదంతో ఈ పరిచర్యల డైరెక్టర్ల నామినేషన్ల నుండి బాలల పరిచర్యలు, వయోజన పరిచర్యల మండలిని ఎన్నుకోవడం.

**145.8** అన్ని వయసు గుంపుల సండేస్కూల్ / చిన్న గుంపులు / బైబిలు అధ్యయనాలకు సంబంధించి పర్యవేక్షకులు, ఉపాధ్యాయులు ఎన్నిక చెయ్యడం. వీరు క్రైస్తవులుగా చెప్పుకొనేవారు, మాదిరికరమైన జీవితాన్ని చూపించేవారు, చర్చ్ ఆఫ్ ద నజరేన్ రాజ్యాంగం, సిద్ధాంతాలకు పూర్తి అనుగుణంగా ఉండేవారు. ఎన్.వై.ఐ అధ్యక్షుడు, బాలల యువజనుల పరిచర్యల సంచాలకుల ప్రతిపాదనల ద్వారా వీరు వస్తారు. వీరి ప్రతిపాదనలు కాపరి చేతా, ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ చేతా ఆమోదించబడతాయి.

**145.9** ఎస్.డి.ఎం.ఐ పనివారికీ, మొత్తం సభ్యత్వానికి క్రమమైన శిక్షణా తరగతులను నిర్వహించడం, ప్రోత్సహించడం, పర్యవేక్షించడానికి కొనసాగే తర్ఫీదుకు స్థానిక

సంచాలకుడిని ఎన్నిక చెయ్యడం. సి.ఎల్.టి డైరెక్టరును ఈ బోర్డుకు అధికారపూరిత సభ్యునిగా ప్రతిపాదించే అవకాశం ఉంది.

**145.10.** సాధారణ సమావేశాలు నిర్వహించడం, సంఘ సంవత్సరం అయిన ఎస్.డి.ఎం.ఐ సంవత్సరం ఆరంభంలో అవసరంగా భావించి కార్యదర్శినీ, ఇతర అధికారులను ఎన్నిక చెయ్యడం. ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ కానీ కాపరి కానీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యవచ్చు.

**146. ఎస్.డి.ఎం.ఐ-సూపరింటెండెంట్.** సంఘ వార్షిక సమావేశంలో హాజరు అయిన సభ్యులు, ఓటు వేసిన వారి పూర్తి సభ్యులనుండి ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ ను ఒక సంవత్సరం పాటు లేదా తదనంతర వారసుడిని తయారు చేసేవరకూ ఎన్నుకోవాలి. కాపరి ఆమోదంతో తాత్కాలిక అధికారం ఉన్న ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ "అవును" లేదా "కాదు" అని చెపుతూ ఎన్నిక చెయ్యబడవచ్చు. సరిగ్గా పిలువబడిన సంఘ సమావేశంలో ఖాళీ పూర్తి చేయ్యవచ్చు. నూతనంగా ఎన్నిక కాబడిన ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో అధికార పూరిత సభ్యుడు అవుతాడు.

సంపూర్ణ పవిత్రీకరణ అనుభవాన్ని ఒప్పుకొని, మనలను పవిత్ర జీవితానికి పిలిచేలా దేవుని కృపకు బహిరంగ సాక్ష్యాన్ని కలిగియున్నవారూ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సిద్ధాంతాలకు, రాజ్యాంగానికీ, ఆచరణలకు అనుగుణంగా ఉండే క్రియాశీల సభ్యులను సంఘ అధికారులుగా ఎన్నిక చెయ్యాలని స్థానిక సంఘాలను మేము నడిపిస్తున్నాము. వారు స్థానిక సంఘానికి హాజరుకావడంలో నమ్మకంగా ఉండాలి, క్రియాశీల సేవలో ఉన్నవారు, దశమ భాగాలు ఇవ్వడంలో చురుకుగా ఉన్నవారుగా ఉండాలి. సంఘ అధికారులు సంపూర్తిగా "సర్వదేశాలలో క్రీస్తును పోలిన శిష్యులను తయారుచెయ్యడంలో" పాల్గొనే వారిగా ఉండాలి. (33, 113.11, 127, 145, 145.5, 201). ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ విధులు, అధికారాలు:

**146.1.** స్థానిక సంఘాలలో ఎస్.డి.ఎం.ఐ కార్యనిర్వహణ పర్యవేక్షణ కలిగి ఉండాలి.

**146.2.** ఎస్.డి.ఎం.ఐ విధులూ, నియమాలకు అనుగుణంగా ఎస్.డి.ఎం.ఐ ని నిర్వహించడం. (812)

**146.3.** నమోదు, హాజరు, నాయకత్వ శిక్షణలో వృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం.

**146.4.** ఎస్.డి.ఎం.ఐ బోర్డు, లేదా సంఘం బోర్డు విద్యా కమిటీ సాధారణ సమావేశాలకు అధ్యక్షత వహించడం, ఎస్.డి.ఎం.ఐ బోర్డు తన విధులను నిర్వర్తించడంలో నాయకత్వం వహించడం.

**146.5.** ఎస్.డి.ఎం.ఐ–కోసం వార్షిక బడ్జెట్‌ను సంఘ బోర్డుకి సమర్పించడం.

**146.6.** సంఘ బోర్డుకు నెలవారీ నివేదిక ఇవ్వడం, వార్షిక సంఘ సమావేశానికి వ్రాతపూర్వక నివేదికను సమర్పించడం.

**147. బాలల పరిచర్యలు, వయోజన పరిచర్యల కౌన్సిల్లు, డైరెక్టర్లు**. ఎస్.డి. ఎం.ఐ. పని వయసు–గుంపుల చేత ఉత్తమంగా నిర్వహించబడుతుంది. బాలలు, యువజనులు, పెద్దలు. ప్రతి వయస్సువారికి, పనిని ఏర్పాటు చెయ్యడానికీ, దానిని నిర్వహించడానికి ఒక మండలి బాధ్యత వహిస్తుంది. ఇటువంటి కౌన్సిల్ నందు వయస్సు–గుంపు డైరెక్టర్, సండే స్కూల్/బైబిల్ అధ్యయనాలు/చిన్న గుంపులు, ఇతర పరిచర్యల మండలి ప్రతినిధులతో కూడి ఉంటుంది. ప్రతీ గుంపు కోసం పరిచర్యను ప్రణాళిక చెయ్యడానికి గుంపు వయసు డైరెక్టర్ తో కలిసి పనిచెయ్యడం, ఆ ప్రణాళికలు అమలు పరచడానికి సదుపాయాలూ కల్పించడం కౌన్సిల్ ప్రధాన కర్తవ్యం. కౌన్సిల్స్ చేసే అన్ని పనులు దాని డైరెక్టర్, ఎస్.డి.ఎం.ఐ బోర్డు ఆమోదానికి లోబడి ఉంటాయి.

### వయస్సు-గుంపు డైరెక్టర్ల విధులు:

**147.1.** అతను లేదా ఆమె నడిపించే వయస్సు–గుంపు మండలికి అధ్యక్షత వహించడం, ఆ వయస్సులోని వ్యక్తుల కోసం మొత్తం ఎస్.డి.ఎం.ఐని నిర్వహించడం, ప్రోత్సహించడం, దానిని సమన్వయం చేయడం కోసం కౌన్సిల్‌కు నాయకత్వం వహించడం.

**147.2.** ఎస్.డి.ఎం.ఐ. బోర్డు సహకారంతో స్థానిక సంఘంలోని బాలలు, యువజనులు లేదా పెద్దల నమోదు, హాజరు పెరుగుదల కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా ఎస్.డి.ఎం.ఐ సంబందించిన తగిన వయస్సు–గుంపుకు నాయకత్వం ఇవ్వడం.

**147.3.** అదనపు ఆదివారం కార్యక్రమానికి నాయకత్వం ఇవ్వడం, బాలల సంరక్షణ/పాఠశాలలు (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు), వార్షిక, ప్రత్యేక

పరిచర్యలు, సౌవార్తాకరణ, తాము ప్రాతినిధ్యం వహిస్తున్న వయస్సు గుంపుకు సహవాస కార్యకలాపాలు.

**147.4.** సండే స్కూల్/బైబిల్ అధ్యయనాలు/చిన్న గుంపుల పర్యవేక్షకులు, ఉపాధ్యాయులు, అధికారులతో సహా వారికి కేటాయించిన వయస్సు గుంపుకు కేటాయించిన వివిధ పరిచర్యల కోసం నాయకత్వాన్ని ఎస్.డి.ఎం.ఐ బోర్డుకి ప్రతిపాదించడానికి, యువజనులు, సండే స్కూల్/బైబిల్ అధ్యయనాలు/చిన్నగుంపుల పర్యవేక్షకులు, ఉపాధ్యాయులు, అధికారులను ప్రతిపాదించే ఎన్.వై.ఐ. మినహాయయింపు ఉంది. ప్రతిపాదించబడినవారు కాపరి, ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ లచేత ఆమోదించబడతారు. (33)

**147.5.** అనుబంధ పాఠ్యాంశాలను ఉపయోగించే ముందు ఎస్.డి.ఎం.ఐ బోర్డు అనుమతి పొందడం.

**147.6.** ఎస్.డి.ఎం.ఐ బోర్డు సహకారంతోనూ, కొనసాగించే శిక్షణ ఇచ్చే డైరెక్టర్ సహకారంతోనూ వయస్సు–గుంపు కార్యకర్తలకు నాయకత్వ శిక్షణ ఇవ్వడం.

**147.7.** ఎస్.డి.ఎం.ఐ బోర్డు, సంఘ బోర్డుకు వార్షిక బడ్జెట్ అభ్యర్థనను సమర్పించడం, అటువంటి బడ్జెట్ ఆమోదానికి అనుగుణంగా నిధులను నిర్వహించడం.

**147.8.** వారి నాయకత్వంలో స్థానిక సంఘం వయస్సు–గుంపులలో పనిచేస్తున్న వివిధ పరిచర్యలకు సంబంధించిన అన్ని నివేదికలను స్వీకరించడం. అన్ని శిష్యత్వపు పరిచర్యల (సండే స్కూల్ /విస్తరించిన పరిచర్యల బాధ్యతలు/శిష్యత్వం/బైబిలు అధ్యయనం) నెలవారీ నివేదికను ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్‌కు సమర్పించాలి.

**147.9**. స్థానిక సంఘం పూర్తి ఎస్.డి.ఎం.ఐ తో సమన్వయం చేసుకోవడానికి వారి వయసు గుంపు కార్యకలాపాల త్రైమాసిక క్యాలెండర్‌ను ఎస్.డి.ఎం.ఐ బోర్డుకి సమర్పించడం.

**148. బాలల పరిచర్యల కౌన్సిల్లు**. స్థానిక సంఘంలో పుట్టినప్పటి నుండి 12 సంవత్సరాల వయస్సు బాలలకు పూర్తి ఎస్.డి.ఎం.ఐ ని ప్రణాళిక చేయడానికి బాలల పరిచర్య కౌన్సిల్ బాధ్యత వహిస్తుంది. కౌన్సిల్ నందు కనీసం ఒక సండే స్కూల్/బైబిల్ అధ్యయనాలు/చిన్న గుంపు ప్రతినిధి, స్థానిక సంఘంలో

అందించబడుతున్న ఇతర బాలల పరిచర్య డైరెక్టర్ల ఉంటారు. అవి: బాలల సంఘం, కారవాన్, విరామ కాల బైబిల్ పాఠశాల, బైబిల్ ప్రశ్నా పోటీలు, పరిచర్యలు. పసిపాపల జాబితా, మరితర అవసర పరిచర్యలు. స్థానిక సంఘం లోని బాలల పరిచర్యల శాఖల సంఖ్యతో కౌన్సిల్ పరిమాణం మారుతుంది.

### బాలల పరిచర్యల డైరెక్టర్ విధులు:

**148.1.** 147.1–147.9 పేరాల్లో అన్ని వయసుల డైరెక్టర్లకు కేటాయించిన విధులను నిర్వహించడం.

**148.2.** బాలల పరిచర్య డైరెక్టర్‌ను నియమించడంలో స్థానిక సంఘం ఎన్.ఎం.ఐ కార్యనిర్వాహక కమిటీతో కలిసి పనిచేయడం. నియమించబడిన వ్యక్తి ఎన్.ఎం.ఐ, బాలల పరిచర్యల కౌన్సిల్ లో సభ్యుడవుతాడు. ఈ పదవికి ప్రతిపాదించబడినవారిని కాపరి, ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్ ఆమోదించాలి.

**149. వయోజన పరిచర్యల కౌన్సిల్**. స్థానిక సంఘం లోని పెద్దల కోసం మొత్తం ఎస్.డి.ఎం.ఐ ని ప్రణాళిక చేయడానికి వయోజనుల పరిచర్యల కౌన్సిల్ బాధ్యత వహించాలి. కౌన్సిల్ నందు కనీసం ఒక సండే స్కూల్, బైబిల్ అధ్యయనాలు, లేదా చిన్న గుంపుల ప్రతినిధి, స్థానిక సంఘంలో అందించబడుతున్న మరే ఇతర పరిచర్యల కౌన్సిల్ డైరెక్టర్లు ఉంటారు. అవి: వివాహం, కుటుంబ జీవితం, సీనియర్ వయోజన పరిచర్యలు, ఒంటరిగా ఉండేవారి కోసం పరిచర్యలు, సాధారణ వ్యక్తులకు పరిచర్యలు, మహిళా పరిచర్యలు, పురుషుల పరిచర్యలు, ఇంకా అవసమైన తదితర పరిచర్యలు. స్థానిక సంఘంలో పెద్దవారికి పరిచర్యల సంఖ్యను బట్టి దాని పరిమాణం మారుతుంది.

### వయోజన పరిచర్య డైరెక్టర్ విధులు:

**149.1.** 147.1–147.9 పేరాల్లో అన్ని వయసు-గుంపు డైరెక్టర్లకు కేటాయించిన విధులను నిర్వహించడం.

## O. నజరేన్ యూత్ ఇంటర్నేషనల్ (NYI)

**150.** స్థానిక సంఘంలో ఎం.వై.ఐ ఆధ్వర్యంలో నజరేన్ యువజన పరిచర్య నిర్వహించబడుతుంది. స్థానిక గుంపులు ఎం.వై.ఐ చార్టర్, స్థానిక సంఘ బోర్డు అధికారం క్రింద నిర్వహించబడతాయి.

**150.1.** స్థానిక ఎం.ఎం.ఐ తనను తాను ఎం.వై.ఐ పరిచర్య ప్రణాళిక నిర్వహించుకొంటుంది. (810.100–810.118). ఇది స్థానిక యువజన పరిచర్య అవసరాలకు అనుగుణంగా (810.103 చూడండి), ఎన్.ఎం.ఐ చార్టర్, ఆఫ్ ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ మాన్యువల్ కు అనుగుణంగా ఉంటుంది.

## P. స్థానిక సంఘం నజరేన్ బాలల సంరక్షణ/పాఠశాలలు (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు)

**151.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా మండలి ఆమోదం పొందిన తరువాత స్థానిక సంఘ బోర్డు (లు), ఎస్.డి.ఎం.ఐ కార్యాలయం బాలల పరిచర్యలు ఏర్పాటు చేసిన ప్రమాణాలను అనుసరించి నజరేన్ బాలల సంరక్షణ/పాఠశాలలు (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు) నిర్వహించవచ్చు. డైరెక్టర్, పాఠశాల బోర్డు జవాబుదారీగా ఉండాలి. స్థానిక సంఘ బోర్డు (ల) కు వార్షిక నివేదికను సమర్పించాలి. (129.18, 211.13–211.14, 225.14, 516.15, 517)

**151.1. పాఠశాల మూసివేతలు**. ఒకవేళ స్థానిక సంఘం తన బాలల సంరక్షణ/పాఠశాల (ల) ద్వారా (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు) కార్యకలాపాలను నిలిపివేయడం అవసరమైతే, అది డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా మండలిని సంప్రదించి ఆర్థిక నివేదికను సమర్పించిన తర్వాత మాత్రమే చేయాలి.

## Q. నజరేన్ మిషన్స్ ఇంటర్నేషనల్ (NMI)

**152.** సంఘ బోర్డు అధీకృతం తరువాత, గ్లోబల్ ఎన్.ఎమ్.ఐ కన్వెన్షన్, జనరల్ బోర్డ్ గ్లోబల్ మిషన్ కమిటీ ఆమోదించిన ఎన్.ఎమ్.ఐ రాజ్యాంగానికి అనుగుణంగా ఏ వయసులోనైనా ఎన్.ఎమ్.ఐ యొక్క స్థానిక సంస్థలు ఏర్పడవచ్చు. (811)

**152.1.** స్థానిక ఎన్.ఎం.ఐ స్థానిక సంఘంలో ఒక భాగంగా ఉంది, కాపరి, సంఘ బోర్డు పర్యవేక్షణ, మార్గదర్శకత్వానికి లోబడి ఉంటుంది. (516)

**152.2.** స్థానిక ఎన్.ఎం.ఐ అధ్యక్షుడిని కాపరి నియమించిన ఎన్.ఎం.ఐ లోని ముగ్గురు నుంచి ఏడుగురు సభ్యుల కమిటీ ప్రతిపాదిస్తుంది. వారు అధ్యక్షునిగా పనిచేస్తారు. ఈ కమిటీ అధ్యక్షుడి కార్యాలయానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పేర్లను సంఘ బోర్డు ఆమోదానికి లోబడి సమర్పించాలి. హాజరైన సభ్యుల బ్యాలెట్ (అసోసియేట్ మినహా), ఓటింగ్ ద్వారా అధ్యక్షుడిని మెజారిటీ ఓటుతో ఎన్నుకోవాలి. అధ్యక్షుడు స్థానిక సంఘంలో సభ్యుడిగా ఉండాలి, ఈ స్థానిక సంఘంలో ఎన్.ఎం.ఐ సేవ చేస్తుంది. సంఘ బోర్డు సభ్యుడు (లేదా కాపరి జీవిత భాగస్వామి అధ్యక్షుడు అయిన సంఘాలలో ఉపాధ్యక్షుడు సంఘ బోర్డులో పనిచేయవచ్చు), డిస్ట్రిక్ట్ అసెంబ్లీ తాను పదవి చేపట్టిన సంవత్సరానికి బాధ్యత వహించాలి. అధ్యక్షుడు స్థానిక సంఘం వార్షిక సమావేశానికి ఒక నివేదికను సమర్పించాలి. (113.9, 114, 123, 127, 201)

**153.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ సాధారణ ప్రయోజనాల కోసం స్థానిక ఎన్.ఎం.ఐ సేకరించిన అన్ని నిధులలో పది శాతం కమిటీ ఆమోదించిన మిషన్ ప్రత్యేక ప్రాజెక్టులను మినహాయించి మిగిలిన దంతా ప్రపంచ సువార్త నిధికి వర్తించబడతాయి.

**153.1** ప్రపంచ సౌవార్తీకరణ నిధికి పూర్తి చెల్లింపుకు ప్రాథమిక పరిగణన వచ్చిన తరువాత స్థానికి సంఘాలు ప్రత్యేక పరిచర్యల ఆమోదం ద్వారా ఇతర ప్రపంచ వ్యాపిత పరిచర్యకు సహకరించడానికి స్థానిక సంఘాలు ప్రోత్సహించబడుతున్నాయి.

**154.** సాధారణ ప్రయోజనాల సహకారం కోసం నిధులు ఈ క్రింది విధాలుగా సేకరించబడతాయి.

**154.1** ప్రపంచ సౌవార్తీకరణ నిధి, సాధారణ ప్రయోజనాల కోసం కానుకలు, అర్పణల నుండి.

**154.2** ఈస్టర్, కృతజ్ఞత అర్పణలు లాంటి ప్రత్యేక అర్పణల నుండి.

**154.3** పైన పేర్కొన్న నిధులలో ఏ భాగమూ స్థానిక లేక జిల్లా ఖర్చుల కోసం లేక ఇతర స్వచ్ఛంద ప్రయోజనాల కోసం వినియోగించబడకూడదు.

## R. స్థానిక సంఘం కోసం ఆర్థిక విజ్ఞప్తి నిషేధం

**155.** స్థానిక సంఘానికి గానీ, దాని అధికారులకు గాని ఇతర స్థానిక సంఘాలు, వారి అధికారులు, సభ్యులకు విజ్ఞప్తులు పంపడం, వారి స్థానిక సంఘ అవసరాలకు

లేదా వారు కోరుకునే ప్రయోజనాల కోసం డబ్బు లేదా ఆర్థిక సహాయం కోరడం చట్టబద్ధం కాదు. అయితే అటువంటి విన్నపం వకీలు ఉన్న డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ప్రాంతంలో స్థానిక సంఘాలలోనూ, సంఘ సభ్యుల మధ్య చెయ్యవచ్చు. అయితే డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు లిఖితపూర్వకంగా అభ్యర్థనను ఆమోదించాలనే షరతు ఉంది.

**156.** జనరల్ బోర్డు, దానిలోని ఒక కమిటీ చేత ధృవీకరణ చెయ్యబడని చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘ సభ్యులు మిషనరీ పరిచారకులకూ లేదా ప్రపంచ సౌవార్తీకరణ కాకుండా ఇతర స్వచ్ఛంద కార్యకలాపాలకు స్థానిక సంఘాలనుండి లేక అటువంటి సంఘాల సభ్యుల నుండి నిధులు కోరకూడదు.

## S. స్థానిక సంఘం పేరును వినియోగించడం

**157.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ పేరు, ఏదైనా స్థానిక సంఘం, ఏదైనా సంస్థ, వ్యవస్థ, ఏవిధంగా నైనా చర్చ్ ఆఫ్ ద నజరేన్ తో అనుసంధానం అయినట్లయితే, అటువంటి పేరుతో భాగం అయినట్లయితే చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘ సభ్యులు దానిని వినియోగించకూడదు. సంఘంలోని ఒకరు లేక అంతకు మించిన సభ్యులు వినియోగించకూడదు. లేదా ఎటువంటి సంస్థ, భాగస్వామ్యం, సంబంధం, గుంపు, లేదా ఏదైనా కార్యకలాపంతో సంబంధం (వ్యాపార సంబంధం, సామాజికం, విద్యాపరమైన, దయాపూరితం, లేదా ఇతరములు) సంఘ జనరల్ బోర్డు, జనరల్ సూపరింటెండెంటు నుండి ముందస్తు అనుమతి లేకుండా చెయ్యకూడదు. అధికార పూరిత మాన్యువల్ చేత అధీకృతం చెయ్యబడినట్లయితే వాటి విషయం మినహాయింపు ఉంటుంది.

## T. సంఘ-ప్రాయోజిత సంస్థ

**158.** ఏ స్థానిక సంఘం, స్థానిక సంఘం బోర్డు, డిస్ట్రిక్ట్ కార్పొరేషన్, డిస్ట్రిక్ట్ బోర్డు, లేదా వారిలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు, వ్యక్తిగతంగా లేదా ఇతరత్రా వ్యవహరిస్తూ, ప్రత్యక్షంగానూ లేదా పరోక్షంగా ఏదైనా కార్పొరేషన్, అసోసియేషన్, భాగస్వామ్యం, సమూహం, లేదా ఇతర కార్యకలాపాలను ప్రోత్సహించే, సహకరిస్తూ, ప్రోత్సహించే, లేదా ఏ విధంగానైనా (వాణిజ్య, సామాజిక, విద్యా, స్వచ్ఛంద, లేదా ఇతర స్వభావంతో కూడినది) పాలుపంపులు

పొందుతున్నట్లయితే అటువంటి చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘ సభ్యులు కోరబడతారు. లేదా వారు ఏ విధంగానైనా పాల్గొంటున్న వారుగా ఉన్నా, కస్టమర్లు, అద్దెదారులు, క్లయింట్లు, సభ్యులు లేదా సహచరులు లేదా ఏదైనా కార్యకలాపాలలో (వాణిజ్య, సామాజిక, విద్యా, స్వచ్ఛంద లేదా ఇతర స్వభావం) ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పోషించబడాలానే భావం కలిగియుండి, ప్రాథమికంగా లేదా ప్రత్యేకంగా నిర్వహించబడాలని, లేదా చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యుల ప్రయోజనం లేదా సేవ కోసం, లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు, జనరల్ సూపరింటెండే బోర్డు యొక్క నుండి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పాల్గొనకూడదు.

## U. స్థానిక సంఘంలో సహచరులు

**159.** కొన్ని కీలకమైన సాధారణ సేవల కోసం కొందరు స్వల్పకాలం లేదా పూర్తి సమయం తమను తాము సిద్ధం చేసుకోవాలని పిలవబడే వారుగా ఉన్నామని తలంచుతూ ఉండవచ్చు. సంఘం అటువంటి సాధారణ పరిచారకుల స్థానాన్ని గుర్తిస్తుంది, అయినప్పటికీ ఇది ప్రాథమికంగా ఒక స్వచ్ఛంద సంస్థగా ఏర్పడింది. సంఘంలోని సభ్యులందరి సామర్థ్యాల ప్రకారం వారు దేవునికీ, ఇతరులకు సేవ చెయ్యడం వారి బాధ్యత, ఆధిక్యత. స్థానిక సంఘంలో వేతనం పొందుతున్న సహచరులు లేదా తదనుగుణమైన లేక సంబంధిత సంస్థలు, సేవసంబంధమైనదైనా, సాధారణ సంబంధ మైనా, అధిక సామర్థ్యంతో కూడుకొన్న అవసరమైనప్పటికీ, సంఘంలోని సభ్యులందరి స్వేచ్ఛాపూరిత ఆరాధన స్ఫూర్తిని శక్తిహీనంగా చెయ్యలేదు, సంఘ ఆర్థిక వనరులకు భారంగా మారదు. దీనిలో ఆర్థిక ఒప్పందాలన్నిటిని తిరిగి చెల్లించడం ఉంటుంది. అయితే డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు సమీక్ష కోసం లిఖితపూర్వకంగా అభ్యర్థించవచ్చు. (129.27)

**159.1.** స్థానిక సంఘ నేపథ్యంలో ప్రత్యేక పరిచర్యను అందించేవారు, సంఘంతో వృత్తిపర సంబంధంలోనికి ప్రవేశించేవారు, జీతాలు తీసుకొనేవారూ, జీతాలు తీసుకొని వారందరూ, బాలల సంరక్షణ /పాఠశాలల డైరెక్టర్లతో సహా (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు) సంఘ బోర్డుతో ఎన్నిక చెయ్యబడతారు. కాపరి చేత ప్రతిపాదించబడతారు. అన్ని ప్రతిపాదనలు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ చేత వ్రాతపూర్వకంగా ముందస్తు అనుమతి కలిగి ఉండాలి, అభ్యర్థన అందిన 15 రోజుల్లోపు వారు స్పందించాలి. (159.4, 211.13)

**159.2.** అటువంటి సహచరుల ఉద్యోగం ఒక సంవత్సరానికి మించకూడదు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ముందస్తు వ్రాతపూర్వక ఆమోదం, సంఘ బోర్డు అనుకూలమైన ఓటుతో కాపరి సిఫారసుపై పునరుద్దరింపబడుతుంది. ప్రతీ సిబ్బందికి సంబంధించి వార్షిక సమీక్ష విషయం కాపరి బాధ్యత వహించాలి. సంఘ బోర్డుతో సంప్రదించి సిబ్బంది వృద్ధి కోసం సిఫారసులు చెయ్యవచ్చు. సమీక్షలో చెప్పబడినట్లు వారి ఉద్యోగ బాధ్యతల జాబితాలో మార్పులు సూచించవచ్చు. ఉద్యోగ కాల పరిమితికి ముందే స్థానిక సహచరుల తొలగింపు (సంఘ సంవత్సరం ముగింపు) కాపరి సిఫారసు మేరకు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదం, సంఘ బోర్డు ఆమోదంతోనూ, సంఘ బోర్డు మెజారిటి ఓటుతో ఇది జరుగుతుంది. తొలగింపు ప్రకటన, పునరుద్ధరణ చెయ్యకపోవడం గురించిన ప్రకటన తొలగించడానికి ముందు 30 రోజులకు తక్కువకాకుండా రాత పూర్వకంగా ఉద్యోగ ముగింపు పత్రాన్ని అందచెయ్యాలి. (129.27)

**159.3.** అటువంటి సహచరుల విధులూ, సేవలూ కాపరి చేత నిర్ధారించబడాలి, పర్యవేక్షించబడాలి. స్పష్టమైన రాతపూర్వక బాధ్యతల ప్రకటన (ఉద్యోగ బాధ్యతల వివరణ) అటువంటి సహచరులకు సంఘంలో వారి బాధ్యతల ఆరంభానికి 30 రోజులకు ముందుగా వారికి అందుబాటులో ఉంచాలి.

**159.4.** సంఘంలో వేతనం పొందుతున్న ఉద్యోగస్తులెవరూ సంఘ బోర్డులో సభ్యులుగా ఉండకూడదు. సంఘ బోర్డులోని సభ్యుడు సంఘంలో వేతనం పొందే సభ్యునిగా మారినప్పుడు వారు సంఘ బోర్డులో సభ్యులుగా ఉండకూడదు.

**159.5.** కాపరులు మార్పుచెందుతున్న కాలంలో స్థానిక సంఘ స్థిరత్వం, ఐక్యత, కొనసాగుతున్న పరిచర్య అత్యంత కీలకమైనవి, దానిని బట్టి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, లేక డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియమించిన ప్రతినిధి స్థానిక సంఘ బోర్డుతో కలిసి పని చేస్తాడు. ఈ క్రింది దశలను అమలు చెయ్యడానికి సంఘంతో కలిసి పనిచేస్తాడు, (ఎ) కనీసం మార్పులు జరిగే కాలంలో సిబ్బందిని కొంతకాలం నిలిపి వేయడానికి అనుమతిస్తాడు, (బి) నూతన కాపరి తనకు తాను నూతన సహచర సభ్యులను కలిగియుండడానికి అనుమతిస్తాడు. (సి) సిబ్బంది మారుతున్న కాలంలో వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ అవసరమైన మార్పులు చేసుకోడానికి అవసరమైన సమయాన్ని ఇవ్వవలసిందని బోర్డు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అభీష్టానికి విడిచిపెడతాడు. మొదటిగా కాపరి రాజీనామా, ముగింపు నిర్ణయం మీద

సహచారులెవరైనా కాపరితో పాటుగా తమ రాజీనామాలను సమర్పిస్తారు. రెండవది, సంఘ బోర్డు ఎవరైనా సహచరులు లేక సహచరులందరి కొనసాగింపును డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటును అభ్యర్ధించవచ్చు. ఈ ఆమోదం లభించినట్లయితే నూతన కాపరి వచ్చేంతవరకూ 90 రోజుల వరకూ వారు తమ పదవిలో కొనసాగవచ్చు. లేదా 159 పేరాకు అనుగుణంగా రాబోతున్న కాపరి జీతం తీసుకొనే తన సహచరులను ప్రతిపాదించవచ్చును. బాలల సంరక్షణ/పాఠశాలలు (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు) డైరెక్టర్లు తమ రాజీనామాలను నూతన కాపరి తన బాధ్యతలను చేపట్టే సంవత్సరం సమర్పించవచ్చు. సంబంధిత, అనుబంధ సంస్థల ముఖ్య కార్యనిర్వహణా అధికారులు తమ రాజీనామాలను కాపరి తన బాధ్యతలను చేపట్టే సంవత్సరమే సమర్పిస్తారు. రాబోతున్న కాపరి గతంలో ఉద్యోగులుగా ఉన్న సిబ్బందిని ఉద్యోగం కోసం సిఫారసు చేసే అధికృత కలిగియున్నాడు.

**159.6.** కాపరులు ఉద్యాగాల మార్పు జరుతున్న సమయంలో 159.5 పేరా ప్రభావానికి సంబంధించి సిబ్బంది, సంఘ బోర్డు, సమాజంతో సమాచారం విషయంలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటుదే బాధ్యత.

**159.7** ఒక సమాజానికి కాపరికి స్థానిక సంఘానికి 100.2 పేరాగ్రాఫు ప్రకారం స్థానిక సంఘ కాపరిగా పనిచెయ్యడానికి ఆమోదం కలిగియున్నాడు. అతడు సిబ్బంది సభ్యుడుగా ఎంచబడడు.

**159.8.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటు. జిల్లా సలహా బోర్డు అనుమతి లేకుండా తాను సభ్యుడిగా ఉన్న సంఘానికి కాపరిగా పిలువబడడానికి జీతాన్ని పొందుతున్న ఏ సిబ్బంది అయినా అర్హులు కాదు.

## II. జిల్లా పరిపాలన
## A. జిల్లా హద్దులు, పేరు

**200.** జనరల్ అసెంబ్లీ సంఘ సభ్యత్వాన్ని జిల్లాలుగా నిర్వహిస్తుంది.

ఒక జిల్లా అనేది పరస్పర ఆధారిత సంఘాలతో, పరస్పర సహకారం, వనరులను ఒకరికొకరు పంచు కోవడం, పరస్పర భాగస్వామ్యముల ద్వారా నిర్వహించబడుతుంది.

జిల్లా హద్దులు, పేరు సాధారణ సరిహద్దుల కమిటీ చేత ప్రకటించబడి, పాల్గొనిన అసెంబ్లీ జిల్లా(లు) చేత మెజారిటీ ఓటుతో ఆమోదించబడి, అంతిమంగా సాధారణ సూపరింటెండెంట్ లేదా అధికార పరిధి కలిగిన సూపరింటెండెంట్ల తుది ఆమోదంతో జిల్లా సరిహద్దులు, పేరు నిర్దేశించిబడుతుంది.

ఒకటి కంటే ఎక్కువ విద్యా ప్రాంతాల నుండి జిల్లాలు ఒక జిల్లాలో విలీనం చెయ్యడానికి పరిగణించేటప్పుడు, అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్లతో సంప్రదించి, కొత్త జిల్లాలో భాగమైన ప్రాంతాన్ని సాధారణ సరిహద్దుల కమిటీ నిర్ణయిస్తుంది. (24)

**200.1.** కొత్త జిల్లాల ఏర్పాటు. చర్చ్ ఆఫ్ ద నజరేన్‌లో కొత్త జిల్లాలు ఈ విధంగా ఏర్పాటు కావచ్చును:

1. ఒక జిల్లాను రెండు లేదా అంతకంటే ఎక్కువ జిల్లాలుగా విభజించడం (జిల్లా అసెంబ్లీలో మూడింట రెండు వంతుల ఓటు అవసరం).
2. రెండు లేక అంతకంటే ఎక్కువ జిల్లాల కలయిక, వీటిలో జిల్లాల విభిన్న రూపం ఏర్పడవచ్చు.
3. ఇప్పటికే ఏ జిల్లా ఉండని ప్రాంతంలో కొత్త జిల్లా ఏర్పాటు;
4. రెండు లేదా అంతకంటే ఎక్కువ జిల్లాల విలీనం; లేదా
5. కొత్త జిల్లాను స్థాపించడానికి సిఫారసు అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ (ల) కు సమర్పించబడుతుంది. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ (లు), జిల్లా సలహా బోర్డు (లు) లేదా జాతీయ బోర్డు (లు) బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంటులు, అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ (లు) ల ఆమోదంతో ఓటు కోసం జిల్లా అసెంబ్లీ / అసెంబ్లీలకు ఈ విషయాన్ని సూచించవచ్చు, ఆమోదించవచ్చు (24, 200, 200.4)

**200.2**. చర్చ్ ఆఫ్ ద నజరేన్‌లో పని ఒక ఆరంభ ప్రాంతంగా ప్రారంభమై కొత్త జిల్లాలు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సరిహద్దుల స్థాపనకు నడిపించబడుతుంది. కింది నమూనా ప్రకారం దశ 3 జిల్లాలు వీలైనంత త్వరగా కలిసిపోవచ్చును:

**దశ 1.** వ్యూహాత్మక అభివృద్ధి, సౌవార్తీకరణ మార్గదర్శకాలలో, కొత్త ప్రాంతంలోకి ప్రవేశించే అవకాశం వచ్చినప్పుడు దశ 1 జిల్లా నియమించబడుతుంది.

అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ (లు), బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల తుది ఆమోదం కోసం ప్రాంతీయ డైరెక్టర్, ప్రాంతీయ సలహా మండలి ద్వారా స్పాన్సరింగ్ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా జిల్లా సలహా బోర్డు ద్వారా అభ్యర్థనలు చేయవచ్చు.

ప్రాంతీయ డైరెక్టర్ గ్లోబల్ మిషన్ డైరెక్టర్‌తో ఒక దశ 1 డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ విషయంలో సంప్రదించి, అధికార పరిధి కలిగిన జనరల్ సూపరింటెండెంట్‌కు సిఫారసు చేస్తారు. ఆయన నియమిస్తారు. అందుబాటులో ఉన్న వనరుల అభివృద్ధి కోసం దశ 1 జిల్లాకు ఈ ప్రాంతం విభాగం మార్గదర్శకత్వాన్ని ఇస్తుంది. స్పాన్సరింగ్ జిల్లాలు ఉన్న సందర్భాల్లో, స్పాన్సరింగ్ జిల్లా (లు) డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ (లు), సలహా బోర్డు (ల) తో సంప్రదించిన తరువాత డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌ను అధికార పరిధిలో జనరల్ సూపరింటెండెంట్ నియమిస్తారు.

ఫీల్డ్ స్ట్రాటజీ కోఆర్డినేటర్, రీజినల్ డైరెక్టర్ అభిప్రాయం ప్రకారం, ఒక దశ 1 జిల్లా సంక్షోభంలో ఉంది–ఆర్థిక, నైతిక, ఇతర విధాలుగా ఉంది. ఈ సంక్షోభం జిల్లా స్థిరత్వాన్నీ, భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది, ఒక జిల్లా అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఆమోదంతో, గ్లోబల్ మిషన్ డైరెక్టర్‌తో సంప్రదింపులతో సంక్షోభంలో ఉంది అని ప్రకటించబడవచ్చు. ప్రాంతీయ డైరెక్టర్, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఆమోదంతో, జిల్లా నిర్వహణ కోసం, ప్రస్తుతమున్న అన్ని బోర్డులకు బదులుగా, తరువాతి క్రమంగా ఏర్పాటుచెయ్యబడిన డిస్ట్రిక్ట్ అసెంబ్లీ వరకు తాత్కాలిక బోర్డును నియమించవచ్చు.

**దశ 2.** అటువంటి హోదాను సిఫారసు చేయడానికి తగినంత సంఖ్యలో వ్యవస్థీకృత సంఘాలు, నియమించబడిన పరిచారకులు, తగినంత పరిపక్వత కలిగిన జిల్లా మౌలిక సదుపాయాలు ఉన్నప్పుడు దశ 2 జిల్లాను నియమించవచ్చు.

గ్లోబల్ మిషన్ డైరెక్టర్, రీజినల్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియామకంలో పాల్గొన్న ఇతర వ్యక్తులు, బోర్డులతో సంప్రదించిన తరువాత అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ సిఫారసు మేరకు ఇటువంటి హోదా బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లచే నియమించబడుతుంది. జిల్లా సూపరింటెండెంట్‌ను ఎన్నుకుంటారు లేదా నియమిస్తారు.

లెక్కించదగిన మార్గదర్శకాలలో కనీసం 10 వ్యవస్థీకృత సంఘాలు, 500 మంది పూర్తి సభ్యులు, 5 మంది సేవకులు ఉంటారు, జిల్లా పరిపాలన వ్యయంలో కనీసం 50% జిల్లా పరిచర్యల నిధుల ఆదాయం ద్వారా నియమించబడుతుంది. ఈ

ప్రమాణాలకు మినహాయింపు కోసం జిల్లా సలహా బోర్డు లేదా జాతీయ బోర్డు అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్‌ను అభ్యర్థించవచ్చు.

క్షేత్ర వ్యూహ సమన్వయకర్త, ప్రాంతీయ డైరెక్టర్ అభిప్రాయం ప్రకారం, ఒక దశ 2 జిల్లా సంక్షోభంలో ఉన్నప్పుడు –ఆర్థిక, నైతిక, ఇతర కారణం – ఈ సంక్షోభం జిల్లా స్థిరత్వాన్నీ, భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది, ఒక జిల్లా అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఆమోదంతో సంక్షోభంలో ఉంది అని ప్రకటించబడవచ్చు. ప్రాంతీయ డైరెక్టర్, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఆమోదంతో, జిల్లా నిర్వహణ కోసం, ప్రస్తుతమున్న అన్ని బోర్డులకు బదులుగా, తరువాత క్రమంగా ఏర్పాటు చేయబడే జిల్లా అసెంబ్లీ వరకు తాత్కాలిక బోర్డును నియమించవచ్చు.

**దశ 3.** అటువంటి హోదాకు తగిన సంఖ్యలో వ్యవస్థీకృత సంఘాలు, నియమించబడిన సభ్యులు ఉన్నప్పుడు 3 వ దశ జిల్లాను ప్రకటింపబడవచ్చు. నాయకత్వం, మౌలిక సదుపాయాలు, బడ్జెట్ బాధ్యత, సిద్ధాంతపరమైన సమగ్రతను కనుపరచాలి. ఒక దశ 3 జిల్లా ఈ భారాలను భరించగలదు, అంతర్జాతీయ సంఘ ప్రపంచ పరిధిలో గ్రేట్ కమిషన్ (గొప్ప ఆజ్ఞ) సవాళ్లను పంచుకోగలదు.

గ్లోబల్ మిషన్ డైరెక్టర్, రీజినల్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియామకంలో పాల్గొన్న ఇతర వ్యక్తులు, బోర్డులతో సంప్రదించిన తరువాత అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ సిఫారసుపై జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు చేత అటువంటి హోదా ఉంటుంది. మాన్యువల్ నిబంధనలకు అనుగుణంగా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఎంపిక చెయ్యబడతారు.

లెక్కించదగిన ప్రమాణాలలో కనీసం 20 వ్యవస్థీకృత సంఘాలు, 1,000 మంది పూర్తి సభ్యులు, 10 మంది నిర్వాహకులు ఉన్నారు. జిల్లా బోర్డు సలహా లేదా జాతీయ బోర్డు అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ను ఈ ప్రమాణాలకు మినహాయింపును అభ్యర్థించవచ్చును. 3 వ దశ జిల్లా పరిపాలనకు సంబంధించి 100% స్వీయ సహాయంగా ఉండాలి.

3 వ దశ జిల్లాలు ఆయా ప్రాంతాలలో అంతర్భాగం. ప్రాంతీయ డైరెక్టర్ ఉన్న ప్రాంతాలలో, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ జిల్లాతో సంబంధాలనూ, పర్యవేక్షణను సులభతరం చేయడానికి ప్రాంతీయ డైరెక్టర్ సహాయాన్ని పొందవచ్చు.

అధికార పరిధిలో ఉన్న ఒక సాధారణ సూపరింటెండెంట్ అభిప్రాయం ప్రకారం, ఒక జిల్లా సంక్షోభంలో ఉన్నప్పుడు –ఆర్థిక, నైతిక, లేదా ఇతర కారణం – ఈ సంక్షోభం జిల్లా స్థిరత్వాన్నీ, భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుంది, జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు ఆమోదంతో ఒక జిల్లా సంక్షోభంలో ఉందని ప్రకటించబడవచ్చు. అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల ఆమోదంతో ఈ క్రింది చర్యలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చర్యలు తీసుకోవచ్చు:

1. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌ను తొలగించడం.
2. తరువాత క్రమంగా ఏర్పాటు చేయబడిన జిల్లా అసెంబ్లీ వరకు, ఇప్పటికే ఉన్న అన్ని బోర్డులకు బదులుగా జిల్లా నిర్వహణ కోసం తాత్కాలిక బోర్డును నియమించడం;
3. జిల్లా ఆరోగ్యం, పరిచర్య ప్రభావాన్ని పునరుద్ధరించడానికి అవసరమైన ప్రత్యేక జోక్యాలను ప్రారంభించడం. (200.1, 205.12, 206.2, 209.1, 307.9, 322)

**200.3. జిల్లా విభాగం లేదా జిల్లా సరిహద్దు మార్పులకు ప్రమాణాలు.** ప్రాంతీయ కార్యాలయం, జాతీయ బోర్డు లేదా జిల్లా సలహా బోర్డు చేత తయారుచెయ్యబడిన జిల్లా అభివృద్ధి లేదా జిల్లా సరిహద్దు మార్పుల ప్రతిపాదనను అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్‌కు సమర్పించవచ్చు. ఇటువంటి ప్రణాళికను పరిగణనలోకి తీసుకోవాలి:

1. ప్రతిపాదిత కొత్త జిల్లాలు లేదా పునర్వ్యవస్థీకరించబడిన జిల్లాలు జనాభా కేంద్రాలను కలిగి ఉన్నాయి, ఇవి అటువంటి జిల్లాల సృష్టి లేదా పునర్వ్యవస్థీకరణ రూపకల్పనను సమర్థిస్తాయి;
2. జిల్లాల పనిని సులభతరం చేయడానికి సమాచారం, రవాణా మార్గాలు అందుబాటులో ఉన్నాయి;
3. జిల్లాల పని కోసం తగిన సంఖ్యలో పరిణతి చెందిన అభిషేకించ బడిన పరిచారకులు, సాధారణ నాయకులు అందుబాటులో ఉన్నారు;

4. సాధ్యమైన చోట స్పాన్సరింగ్ జిల్లాలు తమ 3 వ దశ జిల్లా స్థితిని కొనసాగించడానికి తగినంత జిల్లా పరిచర్యల నిధి, ఆదాయం, తగినంత సభ్యత్వం, వ్యవస్థీకృత సంఘాలను కలిగి ఉంటాయి.

**200.4. విలీనాలు**. పాల్గొన్న ప్రతి డిస్ట్రిక్ట్ అసెంబ్లీలు మూడింట రెండు వంతుల అనుకూలమైన ఓట్లపై రెండు లేదా అంతకంటే ఎక్కువ దశ 3 జిల్లాలను విలీనం చేయవచ్చు, దీనికిగాను: విలీనాన్ని సంబంధిత జిల్లా సలహా బోర్డులు సిఫార్సు చేయాలి (జాతీయ బోర్డు వర్తించే చోట), పాల్గొన్న జిల్లాల అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్లచే వ్రాతపూర్వకంగా ఆమోదించబడింది.

విలీనం, సంబంధిత అన్ని సంబంధిత విషయాలను జిల్లా సమావేశాలు, అధికార పరిధిలో ఉన్న సంబంధిత జనరల్ సూపరింటెండెంట్లు నిర్ణయించే సమయం, ప్రదేశంలో ఖరారు చేస్తారు.

ఈ విధంగా సృష్టించబడిన సంస్థ ఆయా జిల్లాల ఆస్తులు, బాధ్యతలను మిళితం చేస్తుంది.

పేరా 1, దశ 2 జిల్లాలను పేరా 200.2 లో పేర్కొన్న కొత్త జిల్లా ఏర్పాటుకు సంబంధించిన నిబంధనలకు అనుగుణంగా విలీనం చేయవచ్చు. (200.1)

**200.5.** పాల్గొన్న జిల్లా అసెంబ్లీలలో ఏదైనా లేదా అన్ని చర్యలు విఫలమైతే, లేదా అనేక జిల్లా సమావేశాల చర్యలు విభేదిస్తే, బాధిత జిల్లా సలహా బోర్డులలో మూడింట రెండొంతుల మంది అభ్యర్థించినట్లయితే, చర్య కోసం సిఫారసు తదుపరి సర్వసభ్య సమావేశానికి సమర్పించవచ్చు.

**200.6.** ఒక డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సహాయం చేయడానికి జోన్ సహాయకులనూ లేదా మిషన్ ఏరియా డైరెక్టర్లను ఉపయోగించవచ్చు:

1. ఆ జోన్ లేదా మిషన్ ప్రాంతంలోని కాపరుల మధ్య సహోదరత్వాన్నీ, స్నేహ భావనను ఏర్పరచడం;
2. పరిచర్య అభివృద్ధి, సంఘం పెరుగుదల, సౌవార్తీకరణ, సంఘాలను ప్రారంభించడం, సంఘాలను తిరిగి ప్రారంభించడం కోసం ప్రోత్సహించడం, వ్యూహరచన చేయడం ద్వారా క్రీస్తు కారణాన్ని ప్రోత్సహించడం;

3. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు తరపున నిర్దిష్ట పనులను చేపట్టడం;
4. స్థానిక సమాజాలు, జిల్లా మధ్య సంబంధాల వారధిగా పనిచేస్తోంది.

**B. సభ్యత్వం, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమయం**

**201. సభ్యత్వం**. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కేటాయించిన పెద్దలందరూ, కేటాయించబడిన పరిచారకులు, కేటాయించబడిన అనుమతి పొందిన సేవకులు, విశ్రాంత నియమిత సేవకులు అందరు; జిల్లా కార్యదర్శి; జిల్లా కోశాధికారి, డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నివేదించే స్టాండింగ్ జిల్లా కమిటీల అధ్యక్షులు, జిల్లాలో స్థానిక సంఘ సభ్యత్వం ఉన్న నజరేన్ ఉన్నత విద్యా సంస్థల సాధారణ అధ్యక్షులు, జిల్లా ఎస్‌డిఎంఐ అధ్యక్షుడు, జిల్లా వయస్సు-గుంపు పరిచర్యల అంతర్జాతీయ డైరెక్టర్లు (బాలలు, వయోజనలు), జిల్లా ఎస్‌డిఎంఐ బోర్డు, జిల్లా ఎన్.వై.ఐ అధ్యక్షుడు, జిల్లా ఎన్.ఎం.ఐ అధ్యక్షుడు, ప్రతి స్థానిక ఎస్.డి.ఎం.ఐ. బోర్డుకు కొత్తగా ఎన్నికైన సూపరింటెండెంట్ లేదా ఉప సూపరింటెండెంట్, ప్రతి స్థానిక ఎన్.వై.ఐ కు కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడు, ప్రతి స్థానిక ఎం.ఎం.ఐ కు కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడు, లేదా ఎన్నుకోబడిన ప్రత్యామ్నాయం జిల్లా అసెంబ్లీలోని ఎన్.ఎం.ఐ, ఎన్.వై.ఐ, ఎస్.డి.ఎం.ఐ సంస్థలను సూచిస్తుంది, కేటాయించిన బాధ్యతలలో పనిచేస్తున్న వారు, జిల్లా సలహా బోర్డు సాధారణ సభ్యులు, జిల్లాలో స్థానిక సంఘ సభ్యత్వం ఉన్న మిషనరీలు, పదవీ విరమణ సమయంలో చురుకైన మిషనరీలుగా ఉంటూ జిల్లాలో స్థానిక సంఘ సభ్యత్వం ఉన్న విశ్రాంత సాధారణ మిషనరీలు అందరూ, అసెంబ్లీ జిల్లాలోని ప్రతి స్థానిక సంఘం, సంఘం-నమూనా పరిచర్యల నుండి సాధారణ ప్రతినిధులు ఉంటారు. (24, 113.14–113.15, 146, 152.2, 201.1–201.2, 219.2, 222.2, 224.4, 242.2, 244.2, 505–528.1, 532.8, 533–533.4, 534–534.3, 535–535.1, 536–536.2, 538.9)

**201.1.** జిల్లాలలో 5,000 మంది, లేదా అంతకంటే ఎక్కువమంది పూర్తి సంఘం సభ్యులు ఉన్న స్థానిక సంఘాలు, సంఘం-నమూనా పరిచర్యలు డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహించడానికి అర్హులుగా ఉన్నారు — ప్రతీ స్థానిక సంఘం లేదా సంఘం — నమూనా పరిచర్యల నుండి 50 లేదా అంతకంటే తక్కువ పూర్తి సంఘ

సభ్యులు, ప్రతి 50 మంది పూర్తి సంఘ సభ్యులకు ఒక అదనపు సాధారణ ప్రతినిధి, 50 మంది పూర్తి సంఘం సభ్యులలో చివరి భాగం. (24, 113.14–113.15, 201)

**201.2.** 5,000 మంది పూర్తి సంఘ సభ్యులు లేక అంతకంటే ఎక్కువమంది సభ్యులతో ఉన్న స్థానిక సంఘాలు లేక సంఘ నమూనా పరిచర్యలు జిల్లా అసెంబ్లీకు ఈ విధంగా ప్రాతినిధ్యం వహించగల్గుతుంది. 50 మంది సభ్యులు ఉన్న లేక అంత కంటే తక్కువమంది సభ్యుల ఉన్న ప్రతీ స్థానిక సంఘం లేదా సంఘం నమూనా పరిచర్యనుండి ఒక సాధారణ ప్రతినిధి, తరువాత ఉండే ప్రతీ 50 సభ్యులకు అదనంగా ఒక సాధారణ సభ్యుడు, తరువాత చివరి ప్రధాన భాగం నుండి ఒక సభ్యుల చొప్పున ఉంటారు. (24.113.14–113.15, 201)

**202. సమయం**. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సంవత్సరానికి ఒకసారి అధికార పరిధి ఉన్న జనరల్ సూపరింటెండెంట్ చేత నియమించబడిన సమయంలో, జిల్లా సలహా బోర్డు నియమించిన లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ చేత ఏర్పాటు చేయబడిన ప్రదేశంలో జరుగుతుంది.

**203. ప్రతిపాదించే కమిటీ**. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశం నిర్వహించడానికి ముందు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ జిల్లా సలహా బోర్డుతో సంప్రదించి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సేవ చేయడానికి నామినేటింగ్ కమిటీని నియమించాలి. ఈ కమిటీ డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశానికి ముందుగానే సాధారణ కమిటీలు, కార్యాలయాలకు నామినేషన్లు సిద్ధం చేయవచ్చు. (215.2)

**204.** అన్ని జిల్లా సంస్థలకు ఎలక్ట్రానిక్‌గా కలవడానికి అధికారం ఉంటుంది. ఓటింగ్ పద్ధతులను జిల్లా సలహా బోర్డు ఆమోదించాలి. అవసరమైన అన్ని సమాచారాలూ, ఓటింగ్ ప్రక్రియలకూ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా కొనసాగించబడవచ్చు.

## C. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కార్యవిధానం

**205. శాసన నియమాలు**. వర్తించే చట్టానికి లోబడి, విలీనం నియమాలు, మాన్యువల్‌లో ఉన్న పరిపాలన నిబంధనలు, చర్చ్ ఆఫ్ ద నజరేన్ (స్థానిక, జిల్లా, సాధారణ) సభ్యుల సమావేశాలు, కార్యకలాపాలు, సంస్థ కమిటీలు పార్లమెంటరీ విధానం కోసం రాబర్ట్ రూల్స్ ఆఫ్ ఆర్డర్ న్యూలీ రివైజ్డ్ (తాజా ప్రచురణ) ప్రకారం క్రమబద్దీకరించబడతాయి, నియంత్రించబడతాయి. (34)

**205.1.** జిల్లా అసెంబ్లీ కార్య విధానం ఇలా ఉండాలి:

**205.2.** కొత్తగా వ్యవస్థీకృత సంఘాలతో సహా జిల్లా పరిచర్యను సంగ్రహించే డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ వార్షిక నివేదికను వినడం, దానిని స్వీకరించడం.

**205.3.** కాపరులుగా లేదా నియమించబడిన సువార్తికులుగా పనిచేస్తున్న, లైసెన్స్ పొందిన సేవకులందరి నుండి నివేదికలను వినడం, లేదా స్వీకరించడం, పెద్దలు, పరిచారకులు, స్త్రీ పరిచారకులందరి పాత్రను పరిగణలోకి తీసుకోవడం. పెద్దలూ, పరిచారకులూ, స్త్రీ పరిచారకులూ, క్రియాశీల సేవలో నిమగ్నమై ఉండని లైసెన్స్ పొందిన సేవకులు, 505–528.2 పేరాల్లో చెప్పబడిన పరిచర్యలోని అన్ని బాధ్యతల కోసం జిల్లా యోగ్యతా పత్రాలు కలిగియున్న సేవకులందరి నుండి కార్యదర్శి అందుకున్న వ్రాతపూర్వక నివేదికల రికార్డును డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఓటు ద్వారా అంగీకరించబడవచ్చు. (521, 532.8, 538.9)

**205.4.** లైసెన్స్ పొందిన సేవకులుగా లైసెన్స్ పొందటానికి, జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, సంఘ బోర్డులు లేదా జిల్లా సలహా బోర్డు సిఫార్సు చేసిన వ్యక్తులు, పరిచర్యకు పిలువబడిన వారు పరీక్షించ బడడానికి వచ్చినవారు, జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్య బోర్డు అనుకూలమైన సిఫారసుపై అటువంటి లైసెన్స్‌ను పునరుద్ధరించాలని భావిస్తారు. (129.14, 531.5, 532.1, 532.3)

**205.5.** లైసెన్స్ పొందిన స్త్రీ పరిచారకులుగా పునరుద్ధరించడానికి, జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, సంఘ బోర్డులచే సిఫారసు చేయబడిన వ్యక్తులు, జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్య బోర్డు అనుకూలమైన సిఫారసుపై కార్యాలయ స్త్రీ పరిచారకులుగా పిలవబడతారు. (129.15)

**205.6.** పెద్దల క్రమానికీ, లేదా పరిచారకుని క్రమానికీ ఎన్నుకోబడటానికి, పరీక్షించబడిన వ్యక్తులు జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్య బోర్డు అనుకూలమైన సిఫారసుపై ఇటువంటి పరిచర్య బోర్డు ఆదేశాల కోసం అన్ని ఆవశ్యకతలను నెరవేర్చినట్లు నిర్ధారించారు. (533.3, 534.3)

205.7. జిల్లా పరిచర్య యోగ్యతల బోర్ద్ లేదా జిల్లా పరిచర్య బోర్ద్ అనుకూలమైన సిఫారసుపై చర్చ ఆఫ్ ద నజరేన్ నియామకానికి అర్హత, అర్హత ఉన్నట్లు

నిర్ణయించబడునట్లు ఇతర సంఘ శాఖల నుండి నుండి వచ్చిన వ్యక్తుల పరిచర్య క్రమం, వారి యోగ్యతలను గుర్తించడం. (532.2, 535–535.2)

**205.8.** జిల్లా సలహా బోర్డు ఆమోదించిన మధ్యంతర బదిలీలతో సహా, జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు అనుకూలమైన సిఫారసుపై అసెంబ్లీ జిల్లాలో సభ్యత్వానికి కోరబడిన వారుగా పరీక్షించబడిన వారినీ, పరిచర్య యోగ్యతలున్నవారు, సంఘనాయకులలో సభ్యులు, పరిచర్య బాధ్యతలలో నియామకం కలిగిన వారిని ఇతర జిల్లాల నుండి బదిలీ చేయడం, స్వీకరించడం. (231.9–231.10, 505, 508–511.1, 537–537.2)

**205.9.** పరిచర్యలో నియామక బాధ్యతలు ఉన్నవారు, జిల్లా సలహా బోర్డు ఆమోదించిన మధ్యంతర బదిలీలతో సహా, మరొక జిల్లాకు బదిలీ చేయాలనుకునే వారు జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్య బోర్డు అనుకూలమైన సిఫారసుపై సంఘ అధికార సభ్యుల బదిలీని జారీ చేయడం. (505, 508–511.1, 231.9–231.10, 537–537.1)

**205.10.** జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డ్ లేదా జిల్లా పరిచర్య బోర్డు అనుకూలమైన సిఫారసుపై 505–528.2 పేరాగ్రాఫులలో నిర్వచించబడిన, ప్రస్తావించబడిన పరిచర్య బాధ్యతల కోసం అర్హత ఉన్నట్లుగా భావించిన వ్యక్తులను ఒక సంవత్సరానికి నియమించడం, వారిని నమోదు చెయ్యడం.

**205.11.** మూడింట రెండు వంతుల అనుకూలమైన ఓటు ద్వారా, బ్యాలెట్ ద్వారా, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కార్యాలయానికి ఒక పెద్దగా, అతని లేదా ఆమె ఎన్నిక తరువాత రెండవ డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అంతిమ వాయిదా తరువాత 30 రోజుల వరకు, వారసుడు ఎన్నుకోబడే వరకు లేదా నియమించబడిన, అర్హత పొందేంతవరకూ ఎన్నుకోవడం. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌ను తిరిగి ఎన్నుకునే విధానం “అవును” లేదా “లేదు” బ్యాలెట్ ఓటు ద్వారా ఉండాలి. క్రమశిక్షణా కారణాల వల్ల ఎప్పుడైనా అతని లేదా ఆమె ఆధారాలను ఈ కార్యాలయానికి అప్పగించినట్లయితే ఎన్నికలకు అర్హత ఉన్న పెద్దగా పరిగణించబడరు. అతడు లేదా ఆమె 70 వ పుట్టినరోజు తరువాత ఏ సూపరింటెండెంట్ ఎన్నుకోబడరు లేదా తిరిగి ఎన్నుకోబడరు.

**205.12.** దశ 2 లేదా దశ 3 జిల్లాకు చెందిన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కనీసం రెండు అసెంబ్లీ సంవత్సరాలు జిల్లాకు సేవలందించిన తరువాత, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆ సూపరింటెండెంట్ ను తిరిగి నాలుగు సంవత్సరాలకు ఎన్నుకోవచ్చును, అయితే అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఆమోదానికి లోబడి ఈ నిర్ణయం ఉండాలి. పొడిగించిన పదవీకాలం వరకు ఎన్నిక చేసే విధానం మూడింట రెండు వంతులు అనుకూలమైన “అవును” లేదా “లేదు” బ్యాలెట్ ద్వారా ఉండాలి. (200.2)

**205.13.** ఒకవేళ జనరల్ సూపరింటెండెంట్, జిల్లా సలహా కమిటీ, ప్రస్తుత సంవత్సరానికి మించి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సేవలు కొనసాగకూడదని అభిప్రాయపడినట్లయితే అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్, కమిటీ డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఓటు కోసం సమర్పించిన ప్రశ్నకు ఆదేశించవచ్చు. ప్రశ్న ఈ క్రింది రూపంలో సమర్పించబడుతుంది: “ప్రస్తుత డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌ను ఈ డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి మించి అధికారంలో కొనసాగించాలా?” డిస్ట్రిక్ట్ అసెంబ్లీ, మూడింట రెండు వంతుల బ్యాలెట్ ద్వారా ఓటు వేసి, జిల్లా సూపరింటెండెంట్‌ను కార్యాలయంలో కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లయితే, లేదా అలాంటి ఓటు తీసుకోనట్లుగా అతడు లేక ఆమె సేవలో కొనసాగుతారు.

అయితే, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అటువంటి ఓటు ద్వారా నిర్ణయించడంలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌ను పదవిలో కొనసాగించడానికి విఫలమైతే, అతడు లేదా ఆమె పదవీకాలం ఆ డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ముగిసిన తరువాత 30–180 రోజులు ముగుస్తుంది, ఆ తేదీని అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ జిల్లా సలహా కమిటీతో సంప్రదించి నిర్ణయిస్తారు. (206.2, 208, 239)

**205.14.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ నిర్ణయించినట్లు, వారి వారసులు ఎన్నుకోబడి యోగ్యుల అయ్యేంత వరకూ, నాలుగు సంవత్సరాలు మించకుండా ఉండటానికీ, వారి వారసులు ఎన్నుకోబడి, అర్హత పొందేంత వరకు జిల్లా సలహా బోర్డుకు బ్యాలెట్ ద్వారా, ముగ్గురు నియమితులైన పరిచారకులు, ముగ్గురు సాధారణ నాయకులను ఎన్నిక చెయ్యడం.

అయితే జిల్లా 5,000 సభ్యులను మించినప్పుడు, ప్రతి 2,500 మంది సభ్యులకూ, 2,500 సభ్యులలో చివరి ముఖ్య భాగానికి ఒక అదనపు నియమితులైన సెవకుడినీ, ఒక అదనపు సాధారణ నాయకుడినీ ఎన్నిక చెయ్యవచ్చు. (224)

**205.15.** జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డుకు నియమితులైన ఐదుగురు పరిచారకులకు తగ్గకుండా ఎన్నిక చెయ్యడం, వారిలో ఇద్దరు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా కార్యదర్శి. నాలుగు సంవత్సరాలు పనిచేయడానికి నియమితులైతే, వారి తదనంతర వారసులు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు వారిని ఎన్నిక చెయ్యడం. సాధారణ సభ్యుడైన జిల్లా కార్యదర్శి బోర్డులో ఓటింగ్ లేని సభ్యుడిగా ఉంటారు. ఈ బోర్డు తన అధికారానికి లోబడి అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవడానికి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి ముందు సమావేశమవుతుంది, సాధ్యమైనంతవరకు, డిస్ట్రిక్ట్ అసెంబ్లికి ముందు దాని పనిని పూర్తి చేస్తుంది. (229–231.10)

**205.16.** ఐదు లేదా అంతకంటే ఎక్కువ నియమితులైన సేవకులతో జిల్లా పరిచర్య అధ్యయన బోర్డును నాలుగు సంవత్సరాల వరకూ, వారి వారసులు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు ఎన్నుకోవడం. (232)

**205.17.** అభ్యర్థులను అభిషేకం కోసం సిద్ధం చేయడానికీ, సేవకులకు సహాయాన్ని అందించడానికీ, సంఘాధికారులకు అభివృద్ధి అవకాశాలను అందించడానికి, జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు, జిల్లా పరిచర్య అధ్యయన బోర్డులు ఒక జిల్లా పరిచర్య బోర్డుగా సేవ చెయ్యడానికి అవసరమైన పూర్తి సంఖ్యను జిల్లా ఎన్నుకోవచ్చును. ఎన్నుకోబడిన ఆ సేవకులు నాలుగు సంవత్సరాలు పనిచేస్తారు. జిల్లా పరిచర్య బోర్డు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో అధికార పూరిత అధికారిగా జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు, జిల్లా పరిచర్య అధ్యయన బోర్డుల విధులూ, బాధ్యతలూ కొనసాగించడానికి జిల్లా పరిచర్య బోర్డును నిర్వహిస్తుంది. (216, 229–234.4)

**205.18.** పేరా 236 లోని నిబంధనలకు అనుగుణంగా జిల్లా సంఘం ప్రాపర్టీస్ బోర్డును ఎన్నుకోవడం. (206.1)

**205.19.** దాని అభీష్టానుసారం లేదా ఈ క్రింది రెండింటిని ఎన్నుకోవడం:

1. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సహా ఆరుగురు కంటే తక్కువ మంది సభ్యులతో కూడిన జిల్లా సౌవార్తిక బోర్డు,
2. జిల్లా సౌవార్తీకరణ డైరెక్టర్.

ఎన్నుకోబడిన వ్యక్తులు తదుపరి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ యొక్క చివరి వాయిదా వరకు, వారి తదనంతరం వారసులు ఎన్నుకోబడి వారు అర్హత సాధించే వరకు పనిచేస్తారు. (206.1, 215)

**205.20.** పేరాగ్రాఫ్ 241 లో పేర్కొన్న విధానానికి అనుగుణంగా జిల్లా ఎస్.డి. ఎం.ఐ బోర్డును ఎన్నుకోవడం, వారి తదనంతరం వారి వారసులు ఎన్నుకోబడి అర్హత సాధించే వరకు సేవ చేయడం. (206.1, 215)

**205.21.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ నిర్ణయించినట్లుగా, వారి వారసులు ఎన్నుకోబడి, అర్హత సాధించే వరకు, నాలుగు సంవత్సరాలు మించకుండా సాధారణ సభ్యులూ, నియమితులైన సేవకులు సమాన సంఖ్యలో ఉండేలా డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆర్థిక కమిటీని ఎన్నుకోవడం. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా కోశాధికారి సభ్యులు ఎక్స్-అఫిషియోలుగా ఉండాలి. (238–238.3)

**205.22.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, ఇద్దరు సాధారణ సంఘ నాయకులతో కలిపి, ముగ్గురు నియమితులైన సేవకులతో కూడిన జిల్లా అప్పీలు కోర్టును ఎన్నుకోవడం, ఇది నాలుగు సంవత్సరాలు మించకుండా, వారి వారసులు ఎన్నుకోబడి అర్హత సాధించే వరకు ఉంటుంది. (610)

**205.23.** బ్యాలెట్ ద్వారా, జనరల్ అసెంబ్లీ సమావేశం జరిగిన 16 నెలలలోపు, లేదా ప్రయాణ వీసాలు లేదా ఇతర అసాధారణ సన్నాహాలు అవసరమయ్యే ప్రాంతాలలో 24 నెలలలోపు సాధారణ సంఘ ప్రతినిదులందరూ, పరిచర్యలో ఒకరు మినహా ప్రతినిధులందరూ, ఎందుకంటే వారు ఒకరు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఉంటారు. ప్రతి దశ 3 డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సమాన సంఖ్యలో సేవకులూ, సాధారణ ప్రతినిధులచే సాధారణ సభలో ప్రాతినిధ్యం ఉంటుంది. జనరల్ అసెంబ్లీ సమావేశం సమయంలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సేవకుల ప్రతినిధులలో ఒకరు. మిగిలిన సేవకులు నియమిత సేవకులుగా ఉంటారు. ఒకవేళ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ హాజరు కాలేకపోతే, లేదా ఖాళీగా ఉంటే, నూతన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌ను నియమించకపోతే, ప్రత్యామ్నాయంగా ఎన్నికైన వారు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ స్థానంలో కూర్చుంటారు. ప్రతిపాదన కమిటీ ప్రతి విభాగం, పరిచర్య సంబంధం, సాధారణ విభాగాలలో ఆ జిల్లా నుండి అర్హత కలిగిన ప్రతినిధుల సంఖ్య కనీసం ఆరు రెట్లు ఉన్న ప్రతిపాదన బ్యాలెట్ను సమర్పించాలి. ప్రతిపాదించబడిన ఈ నామినీల

నుండి, ఎన్నుకునే బ్యాలెట్ పేర్ల సంఖ్య ఎన్నుకోబడే వారి సంఖ్య కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉండకూడదు. అప్పుడు, 301.1–301.3 పేరాగ్రాఫ్ల ప్రకారం, అనుమతించబడిన ప్రతినిధులు, ప్రత్యామ్నాయ సభ్యులు బహుళ ఓటు ద్వారా ఎన్నుకోబడతారు. ప్రతి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ప్రతినిధుల సంఖ్య కంటే రెండు రెట్లు మించకుండా ప్రత్యామ్నాయాలను ఎన్నుకోవచ్చు. ప్రయాణ వీసాలు సమస్యాత్మకమైన పరిస్థితులలో, అదనపు ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడానికి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ జిల్లా సలహా మండలికి అధికారం ఇవ్వవచ్చు. ఎన్నుకోబడిన ప్రతినిధులు జనరల్ అసెంబ్లీకి సంబంధించిన అన్ని సమావేశాలకు విశ్వసనీయంగా హాజరు కావాలని కోరబడుతున్నారు. (25–25.2, 301.1–301.3, 303, 332.1)

**205.24.** దాని అభీష్టానుసారం, దాని స్థానిక సంఘాల ఫెలోషిప్ సభ్యత్వ వ్యవస్థను స్థాపించడం. (ఫెలోషిప్ సభ్యులను ప్రాతినిధ్య ప్రయోజనాల కోసం పూర్తి సభ్యులుగా పరిగణించరాదు.) (108)

**205.25.** సంవత్సరానికి ఒకసారి అన్ని జిల్లా కోశాధికారుల పుస్తకాల ఆడిటింగ్ కోసం, జాతీయ లేదా రాష్ట్ర చట్టానికి అవసరమైతే కనీస ప్రమాణానికి, లేదా ఇతర గుర్తింపు పొందిన వృత్తిపరమైన ప్రమాణాలకు, జిల్లా ఆడిటింగ్ కమిటీ, స్వతంత్ర పరీక్షకుల కమిటీ లేదా జిల్లా సలహా బోర్డు ఎన్నుకున్న తగిన అర్హత కలిగిన ఇతర వ్యక్తుల ద్వారా సమర్పించాలి. (225.24)

**205.26.** జనరల్ అసెంబ్లీకి సమర్పించడానికి, జిల్లా కార్యదర్శి ద్వారా, ముందు రాబోతున్న చతుర్వార్షిక కాలంకోసం అధికారిక పత్రిక, భద్రపరచబడి దాఖలు చేయబడాలి. (207.3–207.4, 220.7)

**205.27.** జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్య బోర్డు సిఫారసుపై సేవకునికి విశ్రాంత సంబంధం ఇవ్వడం. హోదాలో ఏదైనా మార్పును జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్య బోర్డు సిఫారసు మేరకు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆమోదించాలి. (231.8, 536)

**205.28.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సరిహద్దుల్లోని చర్చ్ ఆఫ్ ద నజరేన్ మొత్తం పనిని పరిగణనలోకి తీసుకోవడం, దాని విషయం శ్రద్ధ వహించడం.

**205.29.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ స్వభావం, క్రమానికి అనుగుణంగా పనికి సంబంధించిన ఇతర కార్యకలాపాలను నిర్వహించడం.

**206.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీలకు సంబంధించిన ఇతర నియమాలు. దేశ చట్టం అనుమతించిన చోట జిల్లా సలహా బోర్డు విలీనానికి జిల్లా అసెంబ్లీ అధికారం ఇవ్వవచ్చు. పైన పేర్కొన్న విధంగా విలీనం చేసిన తరువాత, జిల్లా సలహా బోర్డుకు దాని స్వంత తీర్మానం ప్రకారం, కొనుగోలు, స్వంతం, అమ్మకం, మార్పిడి, తనఖా, నమ్మకంతో దస్తావేజు, అద్దెకు ఇవ్వడం, లీజుకు ఇవ్వడం, ఏదైనా ఆస్తిని – భూమిపరంగానూ, వ్యక్తిగతంగా తెలియజేయడం, సంస్థ ప్రయోజనానికి అవసరం, సౌకర్యాన్ని బట్టి అధికారం ఉంటుంది. (225.6)

**206.1.** మాన్యువల్ ద్వారా ప్రత్యేకంగా తెలియపరచబడక పోవడం మినహా జిల్లా బోర్డులు, కమిటీల సభ్యత్వం సేవకులు, సాధారణ వ్యక్తుల మధ్య సమానంగా ఉంటుంది.

**206.2.** దశ 1, దశ 2 జిల్లాల డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్లను పేరా 200.2 ప్రకారం ఎన్నుకోవాలి. దశ 2 జిల్లా దశ 2 జిల్లా స్థితి నుండి దశ 2 ఆవశ్యకాలను నెరవేర్చే వరకూ దశ 1 స్థితికి తిరిగి వస్తుంది.

**206.3.** ఒక డిస్ట్రిక్ట్ అసెంబ్లీ నిర్వహణా అధికారి జిల్లా అసెంబ్లీ కార్యకలాపాలను ప్రారంభించడం లేదా కొనసాగించడం అసాధ్యమని భావించినప్పుడు, అందువల్ల డిస్ట్రిక్ట్ అసెంబ్లీని వాయిదా వేయడం, రద్దు చేయడం లేదా వాయిదా వేయడం చేసినప్పుడు అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ జనరల్ సూపరింటెండెంట్ల బోర్డుతో సంప్రదించి, డిస్ట్రిక్ట్ అసెంబ్లీని వాయిదా వేయడానికి ముందు ఎన్నుకొనబడని అన్ని జిల్లా అధికారులను ఒక సంవత్సరం పాటు నియమించాలి.

## D. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ దినచర్య గ్రంథం (జర్నల్)

**207.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ క్రమమైన కార్యకలాపాలను నమోదు జర్నల్.

**207.1.** జనరల్ సెక్రటరీ కార్యాలయం అనుమతించిన రూపంలో జర్నల్‌ను తయారు చేయాలి. కాగితం ప్రతులు స్థానికంగా ముద్రించబడవచ్చు.

**207.2.** కార్యకలాపాల ప్రత్యేక అంశాలు ప్రత్యేక పేరాల్లో ఉంచబడతాయి.

**207.3.** జనరల్ అసెంబ్లీ దాని పరీక్షను దృష్టిలో ఉంచుకుని జర్నల్‌ను జాగ్రత్తగా సంకలనం. (205.26, 220.7)

**207.4.** ప్రతి చతుర్వార్షిక కాలానికి పూర్తి అధికారిక పత్రిక సంరక్షించబడి ఉండాలి, జిల్లా, జనరల్ అసెంబ్లీ ఫైళ్ళతో దాఖలు చెయ్యబడాలి. (220.5, 220.7)

**207.5.** జనరల్ సూపరింటెండెంట్ల బోర్డుతో సంప్రదించి ప్రధాన కార్యదర్శి తయారుచేసిన విషయాల పట్టిక ప్రకారం జర్నల్‌ను సాధ్యమైనంతవరకు ఏర్పాటు చేయాలి. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశానికి ముందు విషయాల పట్టికను పూర్తి చేసి జిల్లా కార్యదర్శికి అందజేయాలి.

**207.6.** జర్నల్‌లో స్థానిక సంఘాలకు పాస్టర్ల బాధ్యతలు మాత్రమే కాకుండా, డిస్ట్రిక్ట్ అసెంబ్లీలోని సేవకులు, సాధారణ సభ్యులు నమోదు చేసిన క్రమమైన, ప్రత్యేకమైన కార్యక్రమాలు ఉంటాయి. ఆ జిల్లా పాల్గొనే కార్యక్రమ ప్రయోజనాల కోసం బాధ్యత కలిగియున్న పెన్షన్ బోర్డు నుండి ప్రయోజనాల కోసం వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారు సంఘపరమైన సేవల క్రమంలో దేనిలోనైనా నిమగ్నమైన ఉన్నప్పుడు అవి పరిగణించబడాలి. (115)

## E. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్

**208.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో ఎన్నికైన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు ప్రారంభ పదవీకాలం డిస్ట్రిక్ట్ అసెంబ్లీని వాయిదా వేసిన 30 రోజుల తరువాత ప్రారంభమవుతుంది. ఎన్నికల రెండవ వార్షికోత్సవం సందర్భంగా అసెంబ్లీ వాయిదా వేసిన ముప్పై రోజులు ముగిసిన రెండు పూర్తి అసెంబ్లీ సంవత్సరాలకు ఇది నడుస్తుంది. పైన చెప్పబడిన అసెంబ్లీ సమయంలో, సూపరింటెండెంట్‌ను తిరిగి ఎన్నుకోవచ్చు లేదా వారసుడిని ఎన్నుకోవచ్చు లేదా నియమించబడవచ్చు, అర్హత పొందవచ్చు. అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ చేత నియమించబడిన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ప్రారంభ పదవీకాలం నియామకం సమయంలో ప్రారంభమవుతుంది, సూపరింటెండెంట్ నియమించబడిన సంఘ సంవత్సరంలో మిగిలిన భాగం ఉంటుంది. తరువాతి రెండు సంఘ సంవత్సరాలకు విస్తరించి ఉంటుంది. రెండవ పూర్తి అసెంబ్లీ సంవత్సరం సేవ ముగింపును సూచించే అసెంబ్లీ వాయిదా వేసిన 30

రోజుల తరువాత పదవీ కాలం ముగుస్తుంది. అసెంబ్లీలో సూపరింటెండెంట్ మరొక పదవీ కాలానికి ఎన్నుకోబడవచ్చు లేదా వారసుడు ఎన్నుకోబడతారు లేదా నియమించబడతారు, అర్హత పొందుతారు. జిల్లా సలహా బోర్డు, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ (115 పేరాకు అనుగుణంగా) అనుమతి లేకుండా వారు పనిచేస్తున్న జిల్లాలోని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కార్యాలయానికి ఎన్నుకోబడటానికి లేదా నియమించబడటానికి జిల్లా కార్యాలయంలో పనిచేసే పెద్దలు అర్హులు కాదు. (205.11–205.13)

**209.** ఏ కారణం చేతనైనా డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశాల్లో ఖాళీ ఏర్పడితే, సాధారణ సూపరింటెండెంట్లు సంయుక్తంగా, అనేకసార్లు జిల్లా సలహా కమిటీతో సంప్రదించి ఖాళీని భర్తీ చేయవచ్చు. సంప్రదింపులలో అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ముందుకు తెచ్చిన పేర్లతో పాటు, పరిశీలన కోసం పేర్లను సమర్పించడానికి కమిటీకి ఆహ్వానం ఉంటుంది. (239, 307.7)

**209.1.** దశ 1 లేదా దశ 2 డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కార్యాలయం అధికార పరిధి కలిగిన ఉన్న జనరల్ సూపరింటెండెంట్ సిఫారసుపై ఖాళీని కారణంతో పాటు ప్రకటించవచ్చు. దశ 3 లో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని జిల్లా సలహా కమిటీ మూడింట రెండు వంతుల ఓటుపై ఖాళీగా ప్రకటించవచ్చు. (239, 321)

**209.2.** ప్రస్తుత డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ యొక్క తాత్కాలిక అసమర్థత సందర్భంలో, అధికార పరిధి ఉన్న జనరల్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డుతో సంప్రదించి, తాత్కాలిక డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌గా పనిచేయడానికి అర్హతగల పెద్దను నియమించవచ్చు. అసమర్థత సమస్య అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు నిర్ణయిస్తుంది. (307.8)

**209.3.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ రాజీనామా లేదా రద్దు కావడం తరువాత, జిల్లా కార్యాలయ సిబ్బంది, ప్రధాన కార్యనిర్వహణాధికారి లేదా జిల్లాలోని ఏదైనా సహచర లేదా అనుబంధ సంస్థలు, జీతాలు తీసుకొన్నవారు, జీతాలు తీసుకానివారు, అసిస్టెంట్ సూపరింటెండెంట్, కార్యాలయ కార్యదర్శి వంటి వారు తమ రాజీనామాలను సమర్పించాలి. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ తుది తేదీతో పాటు అమలులోకి వస్తుంది. అయితే ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది అధికార పరిధిలో ఉన్న సాధారణ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు

వ్రాతపూర్వక ఆమోదంతోనే నిలిచిపోతారు. అయితే కొత్త సూపరింటెండెంట్ విధులు చేపట్టిన తేదీ కంటే ఎక్కువ కాలం కాదు. (245.3)

**209.4.** జిల్లా సలహా బోర్డుతో సంప్రదించి, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఆమోదం పొందిన తరువాత, కొత్తగా ఎన్నికైన లేదా నియమించబడిన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ గతంలో పనిచేసిన సిబ్బంది సభ్యులను సిఫారసు చేసే అధికారాన్ని కలిగి ఉండవచ్చు. (245.3)

**210.** జిల్లా కాపరి, సమాజాలకు పర్యవేక్షణ, ఆధ్యాత్మిక నాయకత్వాన్ని అందించడం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ పాత్ర:

- ప్రార్థన, లేఖనాల పట్ల భక్తితో కూడిన జీవితాన్ని మాదిరిగా చూపించడం
- జిల్లా సంఘాధికారులలో వాక్యానుసారమైన కాపరిసంబంధ వేదాంతం, అభ్యాసాలను ప్రోత్సహించడం
- వెస్లియన్–పవిత్రత వేదాంతం, అభ్యాసాలను జిల్లా అంతటా ప్రోత్సహించడం
- జిల్లాలో సౌవార్తీకరణ, సంఘ స్థాపన కోసం దర్శనాన్ని కలిగించడం
- సంస్థాగత ఆరోగ్యం వైపు జిల్లా సమాజాలకు వనరులను సమకూర్చడం

**211. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ విధులు**:

**211.1.** అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఆమోదానికి లోబడి అతడు లేక ఆమె ఉన్న అసెంబ్లీ జిల్లా పరిధిలో స్థానిక సంఘాలను నిర్వహించడం, గుర్తించడం, పర్యవేక్షించడం, (100, 538.15)

**211.2.** అతడు లేదా ఆమె ఉన్న అసెంబ్లీ జిల్లాలోని స్థానిక సంఘాలకు అవసరమైన విధంగా అందుబాటులో ఉండడం, అవసరమైనప్పుడు, ఆధ్యాత్మిక, ఆర్థిక, కాపరి సంబంధ అంశాల గురించి సంఘ బోర్డును కలిసి, సంప్రదించి, సూపరింటెండెంట్ కు తగిన విధంగా సహాయాన్నీ, సహాయకార సలహాలూ ఇవ్వడం.

**211.3.** ఒక సంఘం అనారోగ పరిస్థితులలో, దిగజారిన స్థితిలో ఉన్నాడని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నిర్ధారించిన పరిస్థితులలో ఉన్నట్లయితే దాని కొనసాగింపు సంఘ ఆచరణ సాధ్యత, పరిచర్య ప్రభావం బెదిరించబడుతుంది, ఆటంకం

కలిగించిన పరిస్థితులకు దారితీసిన సమస్యల పరిష్కారానికి కాపరి, సంఘ బోర్డుతో కలిసి పనిచేయడానికి ప్రతి ప్రయత్నాలు చేయాలి.

డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, కాపరి, బోర్డు లేదా ఇద్దరూ తరువాత మరింత జోక్యం అవసరమని తేల్చినట్లయితే, అతడు లేదా ఆమె, జిల్లా సలహా బోర్డు ఆమోదంతో, పరిస్థితిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవచ్చు. ఇటువంటి చర్యలో ఈ క్రింది అంశాలు ఉండాలి, అయితే వీటికి మాత్రమే పరిమితం కాదు:

1. కాపరి తొలగింపు;
2. చర్చి బోర్డు రద్దు;
3. సంఘం ఆరోగ్యం, పరిచర్య ప్రభావాన్ని పునరుద్ధరించడానికి అవసరమైన ప్రత్యేక జోక్యాల చొరవ

పేరాగ్రాఫ్ 106.5 ప్రకారం క్రియారహితంగా ప్రకటించకపోతే లేదా 106.1 పేరాకు అనుగుణంగా అస్తవ్యస్తంగా ఉన్నాదని ప్రకటించకపోతే, వ్యవస్థీకృత సంఘం ఆస్తులు విలీనం చేయబడిన స్థానిక సంఘ నియంత్రణలో ఉంటాయి. అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్‌కు 30 రోజుల్లో తీసుకున్న చర్యల గురించి తెలియజేయబడుతుంది.

**211.4.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అభిప్రాయంలో, పేరా 126.1 ప్రకారం స్థానిక సంఘం సంక్షోభంలో ఉన్నదని ప్రకటించబడినప్పుడు, స్థానిక సంఘం ఏర్పాటు చెయ్యబడిన జోక్యాలను నెరవేర్చి, సాధారణ పరిస్థితులలో తన పరిచర్యను తిరిగి ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, స్థానిక సంఘం జిల్లా సలహా బోర్డు మెజారిటీ ఓటు ద్వారా సంక్షోభం నుండి బయటికి వచ్చినట్టు ప్రకటించబడవచ్చు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ 30 రోజుల్లోపు అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్‌కు ఈ అంశాన్ని తెలియజేయాలి.

**211.5.** 123–123.7 పేరాగ్రాఫుల నిబంధనల ప్రకారం సాధారణ సంఘం/కాపరి సంబంధ సమీక్ష ప్రతీ స్థానిక సంఘ బోర్డుతో ఏర్పాటు చెయ్యడం, నిర్వహించడం. జిల్లా సలహా బోర్డు, అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ నిర్వహించిన సాధారణ సంఘం/కాపరిసంబంధ సమీక్షల వార్షిక నివేదికను డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అందించాలి.

**211.6.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ తన డిస్ట్రిక్ట్ అసెంబ్లీ పరిధిలో చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘం–నమూనా పరిచర్య లన్నిటి మీద జిల్లా ప్రత్యేక పర్యవేక్షణను కలిగి ఉండడం. జిల్లా కార్యదర్శి కార్యాలయంలో ఏర్పడిన ఖాళీని ఖాళీని భర్తీ చేయడానికి జిల్లా సలహా బోర్డుకు ఎవరినైనా ప్రతిపాదించడం. (219.1)

**211.8.** జిల్లా కార్యదర్శి కార్యాలయంలో ఏర్పడిన ఖాళీని భర్తీ చెయ్యడానికి జిల్లా సలహా బోర్డుకు ఎవరినైనా ప్రతిపాదించడం. (222.1)

**211.9.** ప్రత్యేక పరిచర్య కాపరత్వం ద్వారా పరిశుద్ధ సౌవార్తీకరణను విస్తరించడానికి జిల్లా కాపరుల డైరెక్టర్ ని నియమించడం.(240)

**211.10.** సంఘ పెద్ద లేదా అనుమతి పొందిన సేవకుల (ఎల్డర్స్ ట్రాక్) నియామకం గురించి సంఘ బోర్డుతో, సంప్రదించడం, స్థానిక సంఘ కాపరిగా ఉండడానికీ, 115 వ పేరాలో కావలసిన విధంగా జిల్లా సలహా బోర్డు అదనపు అనుమతితో, అటువంటి నియామకాన్ని ఆమోదించడం, ఆమోదించకుండా ఉండడం.(129.2, 159.8, 225.16)

**211.11.** సంఘం /కాపరిసంబంధం కొనసాగింపు మీద అటువంటి సమీక్ష కోసం సంఘం బోర్డు కోరిన 90 రోజులలోపు, సంఘం /కాపరిసంబంధ సమీక్షను ఏర్పాటు చెయ్యడం. (125)

**211.12.** ఒక సంఘ పెద్ద కాపరిగా ఉందని స్థానిక సంఘం బోర్డు నుండి స్థానిక సేవకుని లైసెన్సు కోసం లేదా స్థానిక సేవకుని లైసెన్సు పునరుద్ధరణ కోసం అభ్యర్థిస్తున్న చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యుడెవరైకైనా లైసెన్సు ఇవ్వడానికి ఆమోదించడం, ఆమోదించక పోవడం. (531.1, 531.3)

**211.13.** జీతాలు చెల్లించని సహచర కాపరులు కలిగి యుండడానికి లేదా నియమించుకొడానికీ లేదా జీతాలు చెల్లించవలసిన పాస్టర్లను కలిగి యుండడానికీ లేదా నియమించు కోడానికీ స్థానిక సహచరులను (అసోసియేట్ కాపరి, సేవకులు, లేదా క్రైస్తవ విద్య డైరెక్టర్లు, బాలలు, యువజనులు, యవనస్తులు, సంగీతం, బాలల సంరక్షణ/పాఠశాలలు (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు) కలిగి యుండడం లేదా నియమించడం. సూపరింటెండెంట్ నిర్ణయాలు ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి ప్రాథమిక ప్రమాణం, భావన ప్రకారం, స్థానిక, జిల్లా సాధారణ

బాధ్యతలను నెరవేర్చడానికి జీతాలతో కూడిన సిబ్బందిని నియమించడం సంఘం సామర్థ్యం, ఇష్టత మీద ఆధారపడి ఉంది. కాపరి సంబంధ సహచరులను ఎంపిక చెయ్యడం, వారిని పరీక్షించడం కాపరి బాధ్యత. అయితే, ప్రతిపాదించబడిన వానిని నిరాకరించే హక్కు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు ఉంటుంది. (129.27, 159–159.8)

**211.14.** జిల్లా సలహా బోర్డుతో క్రైస్తవ బాలల సంరక్షణ /పాఠశాల (జననం నుండి మధ్యమ విద్యవరకు) లను నిర్వహించడానికి స్థానిక సంఘాలనుండి అభ్యర్ధనలను అమూదించడం లేదా నిరాకరించడం. (151, 225.14, 517)

**211.15**. జిల్లా సలహా బోర్డు కార్యదర్శితో పాటు, జిల్లాలోని అన్ని చట్టపరమైన పత్రాలు అమలు చేయడం, సంతకం చేయడానికి, (225.6)

**211.16.** జిల్లా సలహా బోర్డుకు సభ్యులను ప్రతిపాదించడం, జిల్లాలో జీతాలు తీసుకొనే సహాయకులను పర్యవేక్షించడం. (245)

**211.17.** 117 పేరాకు అనుగుణంగా కాపరులను నియమించడం.

**211.18**. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు ఆమోదంతో, సంఘ బోర్డు సభ్యులను (గృహనిర్వాహకులు, సంరక్షకులు), ఎస్.డి.ఎం.ఐ బోర్డు అధ్యక్షుడు, ఇతర సంఘ అధికారులను (కార్యదర్శి, కోశాధికారి) నియమించవచ్చు. ఒక సంఘం ఐదు సంవత్సరాల కన్నా తక్కువ కాలం నిర్వహించబడినట్లయితే, లేదా మునుపటి సంఘ వార్షిక సమావేశంలో ముప్పై ఐదు కంటే తక్కువ ఓటింగ్ సభ్యులను కలిగి ఉన్నప్పుడు, లేదా జిల్లా నుండి క్రమం తప్పకుండా ఆర్థిక సహాయం పొందుతన్నట్లయితే, లేదా సంక్షోభంలో ఉన్నదని ప్రకటించబడినట్లయితే సభ్యులను నియమిస్తారు. అటువంటి బోర్డు సభ్యుల పూర్తి సంఖ్య మూడు కంటే తక్కువ ఉండకూడదు. (117, 126)

**211.19.** 606–606.3 పేరాగ్రాఫుల ప్రకారం, ఒక పరిచారాకుని మీద అతని లేదా ఆమె అసెంబ్లీ జిల్లాలో వ్రాతపూర్వక ఆరోపణలను విచారించడానికి కారణం ఏర్పరచడం.

**211.20.** జిల్లా సలహా బోర్డులో అర్హతగల సంఘాధికారులూ, సాధారణ పెద్దలతో సంప్రదించి సేవకునికీ, తన కుటుంబానికీ, సంఘానికీ, సంఘ నాయకునికీ, దుష్ప్రవర్తన పరిస్థితుల్లో సమయానుసారమైనా, విమోచనార్థమైన ప్రతిస్పందనను

అందించడానికి సిద్ధమైన రికవరీ బృందంగా పనిచేయడానికి నియమించడం. అటువంటి పరిస్థితులు తలెత్తినప్పుడు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ వీలైనంత త్వరగా జిల్లా ప్రణాళిక ప్రకారం రికవరీ బృందాన్ని నియమించాలి. (225.5, 540.1)

**211.21.** 510.4 పేరాకు అనుగుణంగా పదవీకాలంలో ఉన్న సేవకునితో సంప్రదించి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ స్వీయ-అంచనా, సమీక్షను నిర్వహించాలి.

**211.22.** జిల్లా నాయకత్వంతో పాటు, ప్రతి స్థానిక సంఘం తన వ్యక్తిగత, జనరల్, జిల్లా, విద్యా నిధుల లక్ష్యాలను సాధించడానికి గట్టిగా ప్రోత్సహిస్తుంది.

**212.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, సంఘ బోర్డు సమ్మతితో, తదుపరి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ వరకు పాస్టర్ కార్యాలయంలో ఖాళీని భర్తీ చేయడానికి ఒక కాపరి సంభంద సహాయకుడిని నియమించవచ్చు. సంఘ బోర్డు, స్థానిక సంఘానికి అతడు లేదా ఆమె సేవలు సంతృప్తికరంగా లేనప్పుడు ఆ విధంగా నియమించబడిన కాపరిసంబంద సహాయకులు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ చేత తొలగించబడతారు. (129.5, 524, 531.6)

**212.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, సంఘ బోర్డు, జిల్లా సలహా బోర్డు సమ్మతితో, శాశ్వత కాపరిని నియమించే వరకు, కాపరి కార్యాలయంలో ఖాళీని భర్తీ చేయడానికి తాత్కాలిక కాపరిని నియమించవచ్చు. సంఘ బోర్డుతో సంప్రదించి అతను లేదా ఆమె అవసరమని భావించినందున తాత్కాలిక కాపరి సేవ సమయాన్ని పొడిగించడానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు అధికారం ఉంటుంది. కాపరి అన్ని బాధ్యతలను నెరవేర్చడానికి తాత్కాలిక పాస్టరుకు అధికారం ఉంటుంది. మధ్యంతర నియామక జిల్లాలో కాపరి సభ్యత్వం కలిగి ఉండి తాత్కాలిక కాపరి ఆ సంఘం నుండి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి ప్రతినిధిగా పనిచేస్తారు.

అటువంటి నియమిత తాత్కాలిక కాపరి అన్ని సమయాల్లో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు అధికారానికి లోబడి ఉంటాడు. తాత్కాలిక కాపరి సంఘ బోర్డుతో సంప్రదించి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ద్వారా తొలగింపుకు లోబడి ఉండాలి. (526)

**213.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ స్థానిక సంఘానికి కాపరి లేదా కాపరిసంబంధ వ్యక్తులను నియమించడం పాస్టర్ కున్న అన్ని విధులను అతడు లేదా ఆమె డిస్ట్రిక్ట్ అసెంబ్లీ పరిధిలో నిర్వహించడానికి అధికారం కలిగి ఉంటారు. (514)

**213.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ స్థానిక సంఘ వార్షిక లేదా ప్రత్యేక సమావేశంలో అధ్యక్షత వహించవచ్చు లేదా అటువంటి బాధ్యతకు ప్రతినిధులను నియమించవచ్చు. (113.5)

**214.** ఏ కారణం చేతనైనా అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ హాజరుకావడం లేదా డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో అతని లేదా ఆమె స్థానంలో హాజరుకావడానికి ఒక ప్రతినిధిని నియమించడంలో విఫలమైతే, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఇతర సదుపాయం చేసేంత వరకూ అధ్యక్షత వహిస్తాడు, నియమించమని డిస్ట్రిక్ట్ అసెంబ్లీని కోరతాడు. (307.5)

**215.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఈ క్రింది కమిటీలలో ఖాళీలను భర్తీ చేయవచ్చు:

1. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆర్థిక కమిటీ;
2. జిల్లా ఆడిటింగ్ కమిటీ;
3. జిల్లా బోర్డు ఆఫ్ మినిస్ట్రీ (లేదా మినిస్టీరియల్ క్రెడెన్షియల్స్ బోర్డ్ మరియు మినిస్టీరియల్ స్టడీస్ బోర్డ్);
4. జిల్లా సువార్త బోర్డు లేదా సువార్త జిల్లా డైరెక్టర్;
5. జిల్లా సంఘం ప్రాపర్టీస్ బోర్డు;
6. జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు;
7. జిల్లా కోర్టు ఆఫ్ అప్పీల్స్;
8. మాన్యువల్‌లో లేదా అసెంబ్లీ చర్య ద్వారా ఏర్పాటు చెయ్యబడని ఇతర జిల్లా బోర్డులు, స్టాండింగ్ కమిటీలు. (205.21, 205.25, 229.1, 232.1, 235, 236, 241, 610)

**215.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అన్ని చైర్‌పర్సన్‌లు, కార్యదర్శులు, జిల్లా బోర్డుల సభ్యులు, స్టాండింగ్ కమిటీలను మాన్యువల్‌లో లేదా అసెంబ్లీ చర్య ద్వారా సమకూర్చబడని వారిని నియమించవచ్చు.

**215.2.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డును సంప్రదించి, జిల్లా అసెంబ్లీకి ముందుగానే సాధారణ కమిటీలు, కార్యాలయాలకు నియామకాలను సిద్ధం చేయడానికి నామినేటింగ్ కమిటీని నియమించాలి. (203)

**216.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ జిల్లా సలహా బోర్డు, జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్యలకు ఎక్స్-అఫిషియో చైర్‌పర్సన్‌గా ఉండాలి. (224.2, 230.1)

**216.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అతను లేదా ఆమె సేవ చేస్తున్న జిల్లాలో ఎన్నికైన స్టాండింగ్ బోర్డులు, కమిటీలలో అధికార పూరిత సభ్యుడుగా ఉంటారు. (205.20–205.21, 237, 241, 810, 811)

**217.** జిల్లా సలహా బోర్డు మెజారిటీ ఓటు ద్వారా అధికారం పొంది, నిర్దేశించబడితే తప్ప డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ జిల్లాకు ఆర్థిక సంబంధ బాధ్యతలను సృష్టించడం, డబ్బును లెక్కించడం లేదా నిధులను పంపిణీ చెయ్యడం లాంటివాటిని చెయ్యకూడదు. అలాంటి చర్య తీసుకుంటే, జిల్లా సలహా బోర్డు చర్చా తీర్మానాల్లో వాటిని సరిగ్గా నమోదు చేయాలి. జిల్లా సలహా బోర్డు చేత స్పష్టంగా ఆమోదించబడి, నిర్వచించబడి, వ్రాతపూర్వక అంతర్గత నియంత్రణలు లేకుండా జిల్లా ఆర్థిక ఖాతాలు లేదా ఆస్తులను ఏ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా అతడు లేదా ఆమె కుటుంబంలోని ఏ సభ్యుడయినా అనియంత్రిత ప్రవేశం కలిగి ఉండటానికి అధికారం కలిగి ఉండరు. తక్షణ కుటుంబంలో జీవిత భాగస్వామి, బాలలు, తోబుట్టువులు లేదా తల్లిదండ్రులు ఉంటారు. (218, 222–223.2)

**218.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అన్ని అధికారిక చర్యలు జిల్లా అసెంబ్లీ సమీక్ష, పునర్విమర్శకు లోబడి ఉంటాయి, అప్పీలుకు లోబడి ఉంటాయి.

**218.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కార్యాలయానికి సంబంధించి కాపరి సంబంధ ఏర్పాట్లు, ఇతర విషయాలను పరిగణనలోకి తీసుకొని అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల సలహాలకు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఎల్లప్పుడూ తగిన గౌరవం చూపుతారు.

## F . జిల్లా కార్యదర్శి

**219.** జిల్లా సలహా మండలిచే ఎన్నుకోబడిన జిల్లా కార్యదర్శి ఒకటి నుండి మూడు సంవత్సరాల వరకు, అతడు లేదా ఆమె వారసులు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు పనిచేస్తారు. (225.22)

**219.1.** ఏ కారణం చేతనైనా జిల్లా కార్యదర్శి తన పదవిని నిలిపివేసినట్లయితే జిల్లా అసెంబ్లీ తాత్కాలిక సమావేశాలూ, జిల్లా సలహా బోర్డులు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియామకం చేత అతడు లేదా ఆమె వారసులను ఎన్నిక చేస్తాయి. (211.7)

**219.2.** జిల్లా కార్యదర్శి జిల్లా అసెంబ్లీకి ఎక్స్-అఫిషియో సభ్యుడిగా ఉంటాడు. (201)

**220.** జిల్లా కార్యదర్శి విధులు:

**220.1.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ చర్చా తీర్మాలన్నిటినీ సరిగ్గా నమోదు చెయ్యడం, నమ్మకంగా భద్రపరచడం.

**220.2.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ గణాంకాలన్నిటినీ సరిగ్గా నమోదు చెయ్యడం, వాటిని సంరక్షించడం

**220.3.** అధికారిక గణాంక పటాలను అధికారిక పుస్తకంలో ప్రచురించడానికి ముందు పరీక్షించబడడం కోసం ప్రధాన కార్యదర్శికి పంపిస్తాడు. (326.6)

**220.4.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అన్ని పత్రాలకు సంరక్షకుడిగా ఉండడం, వాటిని వెంటనే అతని లేదా ఆమె వారసుడికి అప్పగించండి.

**220.5.** ప్రతి చతుర్వాషికం కోసం పూర్తి అధికారిక పత్రికను భద్రపరచడం, దానిని దాఖలు చేయడం. (207.4)

**220.6.** ప్రతి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ యొక్క ముద్రిత పత్రిక యొక్క తగినంత కాపీలను గ్లోబల్ మినిస్ట్రీ సెంటరు పంపించటానికి చర్చ్ ఆఫ్ ద నజరేన్ యొక్క సాధారణ అధికారుల మధ్య పంపిణీ.

**220.7.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కోసం జనరల్ అసెంబ్లీకి రాబోతున్న చాతుర్వాషికం కోసం పూర్తి అధికారిక పత్రికను భద్రపరచడం, దానిని దాఖలు చేయడం. (205.26, 207.3-207.4)

**220.8.** అతడు లేదా ఆమె కార్యాలయానికి సంబంధించిన ఏదైనా చెయ్యడం.

**220.9**. సంవత్సరంలో అతనికి లేదా ఆమెకు వచ్చే అన్ని కార్యకలాపాల అంశాలను సరైన అసెంబ్లీ కమిటీ లేదా స్టాండింగ్ బోర్డుకు సూచించడం.

**221.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఎన్నుకున్నట్టుగా జిల్లా కార్యదర్శికి ఎక్కువ మంది సహాయకులు ఉండవచ్చు.

## G. జిల్లా కోశాధికారి

**222.** జిల్లా సలహా బోర్డుచే ఎన్నుకోబడిన జిల్లా కోశాధికారి ఒకటి నుండి మూడు సంవత్సరాల వరకు, అతడు లేదా ఆమె వారసులు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు పని చేస్తాడు. (225.21)

**222.1.** జిల్లా కోశాధికారి ఏ కారణం చేతనైనా, డిస్ట్రిక్ట్అసెంబ్లీ సమావేశాల మధ్యకాలంలో సేవలను నిలిపివేస్తే, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నామినేషన్‌పై జిల్లా సలహా బోర్డు అతడు లేదా ఆమె వారసుని ఎన్నుకొంటారు. (211.8)

**222.2.** జిల్లా కోశాధికారి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి ఎక్స్–అఫిషియో సభ్యుడిగా ఉంటారు. (201)

**223.** జిల్లా కోశాధికారి విధులు:

**223.1.** జనరల్ అసెంబ్లీ, లేదా డిస్ట్రిక్ట్ అసెంబ్లీ, లేదా జిల్లా సలహా బోర్డు, లేదా చర్చ్ ఆఫ్ ద నజరేన్ అవసరాలకు కావలసిన లేదా పంపిణీ చేయటానికి అతని లేదా ఆమె జిల్లా నుండి డబ్బులన్నింటినీ స్వీకరించడానికి, పంపిణీ చేయడానికి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ, జిల్లా సలహా బోర్డు లేదా రెండింటి నడిపింపు, విధానాల ప్రకారం స్వీకరిస్తారు.

**223.2.** తాను స్వీకరించిన, పంపిణీ చేసిన అన్ని డబ్బుల సరైన రికార్డును ఉంచడం. జిల్లా సలహా బోర్డు పంపిణీ కోసం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు నెలవారీ నివేదికను, డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి వార్షిక నివేదికను ఇవ్వడం, దాని విషయంలో అతను లేదా ఆమె అనుకూలంగా ఉంటారు.సౌకర్యవంతంగా ఉండాలి.

## H. జిల్లా సలహా బోర్డు

**224.** జిల్లా సలహా బోర్డులో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఎక్స్–అఫిషియో సభ్యునిగా, నియమించబడిన ముగ్గురు సేవకులు, ఏటా జిల్లా అసెంబ్లీ చేత బ్యాలెట్ ద్వారా ఎన్నుకోబడిన ముగ్గురు సాధారణ సభ్యులతో లేదా తదుపరి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ చివరి వాయిదా వరకు పదవీ కాలం నాలుగు సంవత్సరాలు మించకూడదు, వారి

వారసులు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు ఉండాలి. అయితే ఏటా బోర్డు లోని నిష్పత్తిని ఎన్నుకోవడం ద్వారా వారి సేవా నిబంధనలు అస్థిరంగా ఉండవచ్చు.

ఒక జిల్లా మొత్తం 5,000 సభ్యత్వాలను మించినప్పుడు, ప్రతి 2,500 మంది సభ్యులకు ఒక అదనపు నియామక సేవకుడు, ఒక అదనపు సాధారణ సభ్యుడు, లేదా 2,500 మంది సభ్యులలో చివరి ప్రధాన భాగాన్ని ఎన్నుకోవచ్చు. (205.14)

**224.1.** జిల్లా సలహా బోర్డులో ఖాళీని మిగిలిన సభ్యులు భర్తీ చేయవచ్చు.

**224.2.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ జిల్లా సలహా బోర్డుకు ఎక్స్-అఫిషియో చైర్‌పర్సన్‌గా ఉంటాడు.

**224.3.** బోర్డు దాని సభ్యత్వం నుండి ఒక కార్యదర్శిని ఎన్నుకుంటుంది, అతను బోర్డు అన్ని చర్యలను జాగ్రత్తగా నమోదు చేస్తాడు, వాటిని వెంటనే అతని లేదా ఆమె వారసుడికి పంపిస్తాడు.

**224.4.** జిల్లా సలహా బోర్డు లోని సాధారణ సభ్యులు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఎక్స్-అఫిషియో సభ్యులుగా ఉంటారు. జిల్లా ఎస్.డి.ఎం.ఐ కన్వెన్షన్ యొక్క ఎక్స్-అఫిషియో సభ్యులు, జిల్లా ఎన్‌ఎమ్‌ఐ కన్వెన్షన్ ఎక్స్-అఫిషియో సభ్యులు, జిల్లా ఎన్.ఎం.ఐ కన్వెన్షన్ ఎక్స్-అఫిషియో సభ్యులుగా ఉంటారు. (201, 224)

**225.** జిల్లా సలహా బోర్డు విధులు:

**225.1.** పేరాగ్రాఫ్ 114.1 లోని నిబంధనలకు అనుగుణంగా గణాంక సంవత్సరం ప్రారంభానికి, ముగింపుకు తేదీని నిర్ణయించడం.

**225.2.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీలోని సేవకులనూ, స్థానిక సంఘాలను గౌరవిస్తూ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు సమాచారం ఇవ్వడం, వారిని సంప్రదించడం. (115.6, 519)

**225.3.** సంఘ నాయకుల సభ్యుడిపై ఆరోపణలు నమోదైతే ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది నియమిత సేవకులు, ఇద్దరు సాధారణ సభ్యులకంటే తక్కువ కాకుండా ఉన్న సభ్యులతో కూడిన దర్యాప్తు కమిటీని నియమించడం. (606–606.3)

**225.4.** సంఘ నాయకులపై అభియోగాలు మోపబడినప్పుడు ట్రయల్ కోర్టును ఎన్నిక చెయ్యడం. (606.5–606.6)

**225.5.** ఒక సేవకునికీ, వారి కుటుంబాలకు, పాల్గొన్న సమాజానికి, సంఘనాయకుల సభ్యులకు, సకాలంలో, దయగల, సమాచార స్పందనను అందించడంలో దాని ప్రయత్నాలకు మార్గనిర్దేశం చేయడానికి మాన్యువల్ ఆదేశాలకు అనుగుణంగా ఉండే వ్రాతపూర్వక, సమగ్రమైన ప్రణాళికను అభివృద్ధి చేయడం, ఏటా సమీక్షించడం. (538.20, 539–539.13)

**225.6.** విలీనం చేయడానికి, పౌర చట్టం అనుమతించే చోట, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అధికారం పొందినప్పుడు. విలీనం చేసిన తరువాత, పైన పేర్కొన్న విధంగా, జిల్లా సలహా బోర్డుకు దాని స్వంత తీర్మానం ప్రకారం, కొనుగోలు, స్వంతం, అమ్మకం, మార్పిడి, తనఖా, నమ్మకంతో దస్తావేజు, అద్దెకు ఇవ్వడం, లీజుకు ఇవ్వడం, ఏదైనా ఆస్తిని భూములూ, వ్యక్తిగత ఆస్తులూ, తెలియజేయడానికి అధికారం ఉంటుంది. సంస్థ ప్రయోజనం కోసం అవసరమైనదిగా లేదా అనుకూలంగా ఉండడం. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు కార్యదర్శి, లేదా జిల్లా సలహా బోర్డు చేత అధికారం పొందిన, విలీనం చేయబడిన లేదా విలీనం చేయబడని ఇతర వ్యక్తులు, భూములూ, తనఖాలు, తనఖాల విడుదలలు, ఒప్పందాలు, జిల్లా సలహా బోర్డుకు సంబంధించిన ఇతర చట్టపరమైన పత్రాలపై అన్ని ఒప్పందాలను అమలు చేసి సంతకం చేయాలి. (206)

**225.7.** ఒక జిల్లా సలహా బోర్డు విలీనం చేసినప్పుడు, విలీన నియమాలు, నిబంధనలు లేదా పోల్చదగిన చట్టపరమైన పత్రాలు చర్చ్ ఆఫ్ ద నజరేన్ మాన్యువల్ నిబంధనల ద్వారా సంస్థ నియంత్రించబడేలా చేస్తాయి. చర్చ్ ఆఫ్ ద నజరేన్ ను రద్దు చేయడానికి లేదా రద్దు చెయ్యడానికి ప్రయత్నించినప్పుడు, సంస్థ ఆస్తులు చర్చ్ ఆఫ్ ద నజరేన్ నుండి మళ్లించబడవని నిర్ధారించడానికి అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ సిఫారసు చేయవలసిన నిబంధనలను వారు కలిగి ఉంటారు. జిల్లా విలీనం బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లచే ఆమోదించబడిన తరువాత, అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ సిఫారసుపై, ప్రతిపాదిత సంస్థ విలీన నియమాలు జనరల్ సెక్రటరీ కార్యాలయానికి సమీక్ష, దాఖలు కోసం పంపబడతాయి, అవి

102.4. పేరాలో ఉన్న నిబంధనలను కలిగి ఉంటాయి (225.6)

**225.8.** పౌర చట్టం అటువంటి విలీనానికి అనుమతించని ప్రాంతాల్లో, జిల్లా అసెంబ్లీ తన స్వంత తీర్మానం మేరకు, కొనుగోలు, స్వంతం, అమ్మకం, మార్పిడి, తనఖా, ట్రస్ట్ ఇన్ ట్రస్ట్, అద్దెకు ఇచ్చిన జిల్లాలో తన పనిని కొనసాగించడానికి అవసరమైన లేదా సౌకర్యవంతంగా ఉండే, భూములూ, వ్యక్తిగత ఆస్తి ఏదైనా లీజుకు ఇవ్వడం, దానికి తెలియ జెయ్యడం. (102.6, 106.2, 225.6)

**225.9.** స్థానిక సంఘాలు విలీనానికి సాధ్యపడే చోట జిల్లా సలహా బోర్డు సమర్థ న్యాయ సలహాదారుల సలహాతో, దాని జిల్లాలోని ప్రాంతాలకు తగిన నమూనా విలీన రూపాలను అందించాలి. ఈ నమూనా విలీన రూపం ఎల్లప్పుడూ 102–102.5 పేరాల్లో పేర్కొన్న నిబంధనలను కలిగి ఉంటుంది.

**225.10.** జిల్లాలోని అన్ని విభాగాలు, బోర్డులు, కమిటీల పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు సలహా సామర్థ్యంలో పనిచేయడం.

**225.11.** ఆరోగ్యకరమైన సూపరింటెండెంటు బాధ్యతనూ, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ బలమైన ఆధ్యాత్మిక జీవితాన్ని ప్రోత్సహించడానికి, జిల్లా సలహా బోర్డు, అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్‌తో సంప్రదించి, వరుసగా జిల్లాకు సేవలో ప్రతి ఏడవ సంవత్సరంలో జిల్లా సూపరింటెండెంట్‌కు విశ్రాంతి సెలవు ఇవ్వాలి. విశ్రాంతి సమయంలో, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ జీతం, ప్రయోజనాలు పూర్తిగా కొనసాగుతాయి. వ్యవధి, వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళిక, విశ్రాంతి కాలంలో అవసరమైన విధుల కోసం శ్రద్ధ వహించే ప్రణాళికతో సహా విశ్రాంతి కోసం ప్రతిపాదనను అభివృద్ధి చేయడానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ జిల్లా సలహా బోర్డుతో కలిసి పనిచేయాలి.

**225.12.** జిల్లా కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదించిన ప్రణాళికలను జనరల్ సూపరింటెండెంట్ల బోర్డుకు సమర్పించడం. ఇటువంటి ప్రణాళికలు అమలులోకి రాకముందే బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల వ్రాతపూర్వకంగా అనుమతి అవసరం. (319)

**225.13.** కాపరి గా పనిచేస్తున్న అనుమతి పొందిన సేవకునికి ప్రాథమిక లైసెన్స్ మంజూరు చేయమని లేదా లైసెన్స్ పునరుద్ధరించమని సిఫారసు చేయడం. (532.5)

**225.14.** క్రైస్తవ బాలల సంరక్షణ/పాఠశాల (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు) పరిచర్యను నిర్వహించడానికి స్థానిక సంఘాల నుండి వచ్చిన అభ్యర్థనలను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు అభీష్టానుసారం, జిల్లా క్రైస్తవ బాలల సంరక్షణ/ పాఠశాలలు (పుట్టుక నుండి మాధ్యమిక వరకు) కమిటీని ఏర్పాటు చేయవచ్చు. స్థానిక సంఘ బాలల సంరక్షణ/ పాఠశాలలో (పుట్టుక నుండి మాధ్యమిక విద్యవరకు) దరఖాస్తు కోసం జిల్లా సలహా బోర్డుకు విధానం, విధానాలు, తత్వశాస్త్రం సిఫారసు చేయడం, అటువంటి బాలల సంరక్షణ/పాఠశాలలను స్థాపించడం, సహాయం చెయ్యడం, పర్యవేక్షించడంలో సహాయపడడం. (జననం నుండి మాధ్యకిక విద్య వరకు) (151, 211.14, 517)

**225.15.** ప్రాంతీయంగా ఏర్పాటు చేసిన మార్గదర్శకాల ప్రకారం కరుణపూరిత పరిచర్య కేంద్రాలను ఏటా ఆమోదించడం. పేరా 153.1 కు అనుగుణంగా సహకార ప్రయోజనాల కోసం ఒక జిల్లా ఆమోదించిన కరుణా పూరిత పరిచర్య కేంద్రాలు మాత్రమే "ఆమోదించబడిన మిషన్ ప్రత్యేకతలుగా" గా అర్హత పొందుతాయి.

**225.16.** ఒక వ్యక్తి స్థానిక సంఘం సభ్యుడై ఉండి ఆ స్థానిక సంఘంలో జీతం తీసుకొంటూ లేక జీతం తీసుకోకుండా సేవచేస్తున్నప్పుడు అటువంటి వ్యక్తిని నియమించడానికి అనుమతి పొందిన కాపరిగా పిలువబడానికి లేక నియమింతులైన పెద్దగా పిలువడానికి స్థానికి బోర్డునుండి వచ్చిన అభ్యర్థననూ ఆమోదించడం, లేక నిరాకరించడం. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకోబడుతుంది. (115, 129.2, 159.8, 211.10)

**225.17.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ నడిపింపులో లేని స్వతంత్ర సంఘ కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహించడానికి, లేదా స్వతంత్ర మిషన్లు లేదా అనధికార సంఘ కార్యకలాపాలను కొనసాగించడానికి లేదా కార్యకలాలపాలను నిర్వహించే సిబ్బందితో సంబంధ పడాలనే సంఘ నాయకుల సభ్యుడి, స్వతంత్ర సంఘం లేదా ఇతర సంఘ శాఖ లేదా గుంపు అభ్యర్థనను ఆమోదించడం లేదా నిరాకరించడం. అటువంటి అభ్యర్థన ఆమోదం ఏటా అవసరం. (528, 538.13)

**225.18.** జిల్లా ద్వారా నియమితులైన జీతాలు తీసుకొనే సహాయకులను ఎన్నుకోవడం లేదా తొలగించడం. (245–245.1)

**225.19.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి, కార్యాచరణ బడ్జెట్‌లను అవసరమని భావించి, డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నివేదించడానికి అధికారం ఉన్న సమావేశాల మధ్య ఆర్థిక కమిటీగా వ్యవహరించడం. (223.1)

**225.20.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ కు మినహా ఇతర వ్యక్తిగత లేదా సామూహిక వాడకానికి మళ్లించకుండా, అన్ని ఈక్విటీలతో సహా భూములూ, లేదా వ్యక్తిగత ఆస్తులటినీ రక్షించడం. (102.4, 106.5, 206) 225.21. జిల్లా కోశాధికారిని ఒకటి నుండి మూడు సంవత్సరాల వరకు, అతని లేదా ఆమె వారసుడు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు.ఎన్నుకోవడం, (222)

**225.22.** జిల్లా కార్యదర్శిని ఎన్నుకోవడం, ఒకటి నుండి మూడు సంవత్సరాల వరకు, అతని లేదా ఆమె వారసుడు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు. (219)

**225.23.** పేరా 106.2 లో అందించిన విధంగా నిజమైన ఆస్తికి హక్కుదారత్వాన్ని బదిలీని అమలు చేసే ఉద్దేశ్యంతో చర్చ్ ఆఫ్ ద నజరేన్ నుండి ఏదైనా స్థానిక సంఘాన్ని ఉపసంహరించుకోవడం లేదా ఉపసంహరించుకోవటానికి ప్రయత్నించడం.

**225.24.** అవసరమైతే, 205.25 పేరాకు అనుగుణంగా, కింది డిస్ట్రిక్ట్ అసెంబ్లీని వాయిదా వేసే వరకు పనిచేయడానికి జిల్లా ఆడిటింగ్ కమిటీని ఎన్నుకోవాలి. (205.25)

**225.25.** సమావేశమైన సమావేశాల సంఖ్యతో సహా బోర్డు కార్యకలాపాల సంగ్రహాన్ని డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి వార్షిక నివేదిక ఇవ్వడం.

**226.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశానికి ముందు, సంఘాధికారుల సభ్యుడికి, క్రైస్తవ విద్యాశాఖ పరిచారకునికి లేదా మరొక డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి బదిలీ చేయాలనుకునే పరిచారకురాలికి సభ్యత్వ బదిలీని జిల్లా సలహా బోర్డు జారీ చేయవచ్చు. అప్పుడు ఆ సభ్యుని సభ్యత్వం నిలిచిపోతుంది. అటువంటి బదిలీలను స్వీకరించిన జిల్లా సలహా బోర్డు ఆమోదించవచ్చు, బదిలీ చేయబడిన వారికి పూర్తి హక్కులు, సభ్యత్వం హక్కులను అందుకున్న జిల్లాపై మంజూరు చేస్తుంది. స్వీకరించే జిల్లా అసెంబ్లీకి జిల్లా మంత్రిత్వ యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్య అనుకూలమైన సిఫారసుపై

అటువంటి అన్ని జిల్లా సలహా బోర్డు బదిలీ స్వీకరణకు తుది ఆమోదం ఉంటుంది. (205.8–205.9, 231.9–231.10, 508, 511, 537–537.2)

**226.1.** జిల్లా సలహా బోర్డు, అభ్యర్థన మేరకు, మరొక సంఘ శాఖతో ఏకం కావాలని కోరుకునే డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సభ్యునికి సిఫారసు పత్రాన్ని ఇవ్వవచ్చు. (815)

**227.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదంతో జిల్లా సలహా బోర్డు, సంఘ మంచి కోసం అవసరమైనప్పుడు లైసెన్స్ పొందిన పరిచారకురాలిని నిలిపివేయవచ్చు, స్థానిక సంఘం సంఘం బోర్డుతో సమావేశం తరువాత, లైసెన్స్ పొందిన పరిచారకురాలికి న్యాయమైన వినికిడి ఇచ్చిన తరువాత ఆమె సభ్యురాలు అవుతుంది. .

**228.** ఒకవేళ లైసెన్స్ పొందిన లేదా నియమించబడిన పరిచారకుడు మరొక సంఘ శాఖ నుండి యోగ్యతా పత్రాలు సమర్పిస్తే, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశాల మధ్యకాలంలో, చర్చ్ ఆఫ్ ద నజరేన్ తో ఏకం కావడానికి దరఖాస్తు చేసుకోవాలి, అతడు లేదా ఆమె తమ యోగ్యతలను జిల్లా సలహా బోర్డు పరిశీలిస్తుంది . జిల్లా సలహా బోర్డు అనుకూలమైన సిఫారసుతో మాత్రమే అటువంటి దరఖాస్తుదారుడు స్థానిక సంఘంలో సభ్యత్వం పొందుతారు. (520, 532.2, 535)

## I. జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు

**229.** జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు ఐదుగురు కంటే తక్కువ నియమిత సేవకులతో కూడి ఉంటుంది. వీరిలో ఇద్దరు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా కార్యదర్శిగా ఉంటారు. సాధారణ సభ్యులైన జిల్లా కార్యదర్శి బోర్డులో ఓటింగ్ లేని సభ్యుడిగా పనిచేస్తున్నారు. ఎన్నుకోబడిన వారు నాలుగు సంవత్సరాల పాటు, వారి వారసులు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు పనిచేస్తారు. అయితే ఏటా బోర్డు నిష్పత్తిని ఎన్నుకోవడం ద్వారా వారి సేవా నిబంధనలు అస్థిరంగా ఉండవచ్చు. (205.15)

**229.1.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీల మధ్యంతర కాలంలో జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డులో ఏర్పడిన ఖాళీని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియామకం ద్వారా భర్తీ చేయవచ్చు. (215)

**230.** జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు ఎన్నికను అనుసరించి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సంస్థ కోసం బోర్డు సమావేశాన్ని ఈ క్రింది విధంగా పిలుస్తారు:

**230.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ బోర్డు అధ్యక్షుడు ఎక్స్–అఫిషియోగా పనిచేస్తారు; అయితే అతడు లేదా ఆమె అభ్యర్థన మేరకు బోర్డు తదుపరి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ముగిసే వరకు అలాంటి సంబంధంలో పనిచేయడానికి ఒక క్రియాశీల అధ్యక్షుడిని ఎన్నుకోవచ్చు. (216)

**230.2.** బోర్డు దాని సభ్యత్వం నుండి శాశ్వత కార్యదర్శిని ఎన్నుకోవాలి, వారు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఖర్చులకు సంబంధించిన తగిన రికార్డుల వ్యవస్థను అందించాలి, ఇది జిల్లా ఆస్తి. కార్యదర్శి బోర్డు అన్ని చర్యలను జాగ్రత్తగా రికార్డ్ చేయాలి, బోర్డు పనికి సంబంధించిన ఇతర రికార్డులతో పాటు వాటిని నమ్మకంగా సంరక్షించాలి, వాటిని వెంటనే అతడు లేదా ఆమె వారసుడికి పంపించాలి.

**231.** జిల్లా పరిచర్య యోగ్యతల బోర్డు విధులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**231.1.** పెద్దల క్రమం, పరిచారకుని క్రమం, సేవకుని లైసెన్స్ కోసం ఎన్నిక చెయ్యడానికి కోసం జిల్లా అసెంబ్లీకి సరియైన విధానంలో సమర్పించబడిన వ్యక్తులందరినీ జాగ్రత్తగా పరిశీలించి, అంచనా వేయండం.

**231.2**. స్థానికి సంఘానికి మించి, మాన్యువల్ లో పొందుపరచబడిన ఇతర ప్రత్యేక సంబంధాలు, పరిచర్యలకోసం గుర్తింపబడాలని కోరిక కల్గిన పరిచర్య అభ్యర్థుల, సాధారణ సభ్యులతో పాటు పరిచర్య బాధ్యతలలో యోగ్యతా పత్రాలను పొందాలని కోరుకున్న వ్యక్తులందరినీ జాగ్రత్తగా పరీక్షించడం, సమీక్షించడం.

**231.3.** ప్రతి అభ్యర్థిని జాగ్రత్తగా విచారించడం, అతడు లేదా ఆమె వ్యక్తిగత రక్షణ అనుభవానికి సంబంధించి మరేదైనా దర్యాప్తు చెయ్యడం, పరిశుద్ధాత్మతో బాప్తిస్మం ద్వారా సంపూర్ణ పవిత్రీకరణ విషయంలో వ్యక్తిగత అనుభవం; బైబిల్ సిద్ధాంతాల జ్ఞానం; సిద్ధాంతాల పూర్తి అంగీకారం, క్రైస్తవ స్వభావం ఒడంబడిక, క్రైస్తవ ప్రవర్తన ఒడంబడిక, సంఘం రాజ్యాంగం, కృపా రుజువులు, ఆత్మీయ వరాలు, మానసిక, నైతిక, ఆధ్యాత్మిక అర్హతలు, అభ్యర్థి పిలవబడే పరిచర్య విషయంలో సాధారణ యోగ్యతల విచారణ చెయ్యడం.

**231.4.** అభ్యర్థి ఏదైనా ప్రవర్తనా విధానంలో నిమగ్నమై ఉన్నారా లేదా దానిలో కొనసాగుతున్నారా అనే విషయంలో ప్రతి అభ్యర్థి ప్రవర్తనను జాగ్రత్తగా

పరిశోధించడం, ఇది కొనసాగితే అభ్యర్థి దరఖాస్తు చేసిన పరిచర్యకు అది భిన్నంగా ఉంటుంది.

**231.5.** నియామకం తరువాత డిస్ట్రిక్ట్ అసెంబ్లీ తరువాత అటువంటి సేవను కొనసాగించాలంటే అందించబడిన పాస్టరుగా నియమించబడిన స్థానిక సేవకుడిని తిరిగి నియమించడానికి ఆమోదం కోసం సమీక్షించడం. (531.6)

**231.6.** వరుసగా రెండు సంవత్సరాలు డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నివేదించడంలో ఒక నిర్దేశిత సేవకుడు విఫలమైన కారణాన్ని పరిశోధించి, సమీక్షించి, ప్రచురించిన సేవకుల జాబితాలో పేరును కొనసాగే జాబితా చేయడానికి సంబంధించి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సిఫారసు చేయడం.

**231.7.** అతడు లేదా ఆమె తన సంఘ సభ్యత్వాన్ని మరే ఇతర సంఘంతోనైనా కలిగియున్నారని లేదా అతడు లేదా ఆమె మరొక సంఘ శాఖ లేదా గుంపు సేవకులలో చేరినట్లు లేదా సరైన అధికారం లేకుండా స్వతంత్ర కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని సూచించే ఒక సేవకునికి సంబంధించిన నివేదికలను పరిశోధించడానికి, సేవకుల జాబితాలో అతడు లేదా ఆమెను నిలిపి వెయ్యడానికి సంబంధించి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సిఫారసు చేయండి. (112, 538.13)

**231.8.** వయస్సు లేదా వైకల్యం కారణంగా క్రియాశీలక సేవకుని సేవను నిలిపివేయాలని కోరుకునే సేవుకుడు అటువంటి సంబంధాన్ని అభ్యర్థించే సేవకుని కోసం జిల్లా అసెంబ్లీ విశ్రాంత సంబంధానికి సిఫార్సు చేయడం.. (205.27, 536)

**231.9.** జిల్లా సలహా బోర్డు ఆమోదించిన మధ్యంతర బదిలీలతో సహా మరొక జిల్లాకు బదిలీ చేయడానికి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ, సంఘాధికారుల సభ్యులు, పరిచర్య లైసెన్స్ పొందిన బాధ్యతలకు సిఫార్సు చేయడం. (205.9, 537–537.2)

**231.10.** జిల్లా సలహా మండలి ఆమోదించిన మధ్యంతర బదిలీలతో సహా ఇతర జిల్లాల నుండి బదిలీని స్వీకరించడానికి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి, పరిచర్య యోగ్యతలు కలిగిన వ్యక్తులు, సంఘాధికారుల సభ్యులు, పరిచర్య లైసెన్స్ పొందిన బాధ్యతలకు సిఫార్సు చెయ్యడం. (205.8, 537–537.2)

## J. జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు

**232.** జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు ఐదు లేదా అంతకంటే ఎక్కువ నియమిత సేవకులతో కూడి ఉంటుంది, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ చేత నాలుగు సంవత్సరాల కాలానికి, వారి వారసులు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు ఎన్నుకోబడతారు. అయితే ఏటా బోర్డు నిష్పత్తిని ఎన్నుకోవడం ద్వారా వారి సేవా నిబంధనలు అస్థిరంగా ఉండవచ్చు. (205.16)

**232.1.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశాల మధ్యకాలంలో జిల్లా పరిచర్య అధ్యయన బోర్డులో సంభవించే ఖాళీలను డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియామకం ద్వారా భర్తీ చేయవచ్చు. (215)

**233.** బోర్డు ఎన్నుకోబడిన డిస్ట్రిక్ట్ అసెంబ్లీని ముగించే ముందు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా జిల్లా కార్యదర్శి బోర్డు సభ్యులందరి సమావేశాన్ని సంస్థ నియామకం కోసం ఈ క్రింది విధంగా పిలుస్తారు:

**233.1.** బోర్డు దాని సభ్యుల నుండి అధ్యక్షుడిని ఎన్నుకొంటుంది, వారు నియమిత సేవకుడిని కార్యదర్శిగా ఎన్నుకుంటారు, ఇతర సభ్యులతో కలిసి అభిషేకం కోసం చెల్లుబాటు అయ్యే అధ్యయనం ద్వారా అభ్యర్థులను పరిశీలించి, ముందుకు వెళ్ళే బాధ్యత ఉంటుంది. వారు విద్యార్థులందరికి చెందిన శాశ్వత రికార్డును కలిగి ఉంటారు. (233.5, 529.1–529.3)

**233.2.** పరిచర్య సిద్ధబాటు కోసం చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సులో చేరిన అభ్యర్థులందరి బాధ్యత, పర్యవేక్షణను బోర్డులోని ఇతర సభ్యులకు అధ్యక్షుడు అప్పగిస్తారు. కమిటీ సభ్యుల పదవీకాలంలో అభ్యర్థులు పరస్పరం ఏర్పాటు చేయకపోతే అభ్యర్థులు క్రియాశీలంగా చేరినంత కాలం అలాంటి నియామకం కొనసాగుతుంది.

**233.3.** అధ్యక్షుడు తాత్కాలికంగా నిరోధించితే తప్పించి బోర్డుకి చెందిన అన్ని సమావేశాలకు హాజరు అవుతారు. ప్రతి సంవత్సరం బోర్డు పనిని పర్యవేక్షిస్తారు. అధ్యక్షుడు అవసరంమెదట హాజరు కానప్పుడు కార్యదర్శి తన పనిని అనుకూలంగా చేస్తాడు.

**233.4.** కార్యదర్శి, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కారణంగా పరిచర్య అధ్యయనాల తగిన రికార్డు పుస్తకాన్నిఏర్పాటు చెయ్యాలి. ఇది డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆస్తిగా ఉంటుంది, సోర్స్ బుక్ ఆన్ ఆర్డినేషన్ లోని సూచనల ప్రకారం ఇది ఉపయోగించబడుతుంది.

**233.5.** బోర్డులోని ఇతర సభ్యులు బోర్డు సమావేశాలకు నమ్మకంగా హాజరు అవుతారు, అభ్యర్థులందరినీ ఈ విధంగా పర్యవేక్షిస్తారు (1) ప్రోత్సాహం, సలహా, నడిపింపు; (2) సంఘాధికారుల సభ్యుడు లైంగిక దుష్ప్రవర్తనను ఎలా తప్పించగలడనే దాని విషయంలో ప్రత్యేక శ్రద్ధతో సంఘాధికారుల సభ్యుడిగా ఉండడంలో నైతిక సంబంధ సంభాషణల ద్వారా, మాదిరి ద్వారా తర్ఫీదు ఇవ్వడం. (233.1)

**233.6.** నజరేన్ ఉన్నత విద్యాసంస్థలో చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సులను అభ్యసించే అభ్యర్థులను ప్రోత్సహించడానికి, సహాయం చేయడానికి, మార్గనిర్దేశం చేయడానికి మార్గాలను అన్వేషించడంలో సంబంధిత ప్రాంతీయ కోర్సు అధ్యయన సలహా కమిటీ ద్వారా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, గ్లోబల్ సంఘాధికారుల అభివృద్ధి కార్యాలయంతో బోర్డు సహకరిస్తుంది.

**234.** లైసెన్స్ పొందిన సేవకులు, లేదా ఇతర అభ్యర్థులకు వివిధ రీతులలో చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సుల సాధనలో బోర్డు తరగతులు లేదా సెమినార్లు ఏర్పాటు చేయవచ్చు. అవసరమైనప్పుడు రుణం కోసం అన్ని పుస్తకాల కేంద్ర గ్రంథాలయాలను ఆమోదించిన జిల్లా నిధులకు లోబడి ఏర్పాటు చేయవచ్చు.

**234.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి పరిచర్య విద్య కోసం చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సులో విద్యార్థిని చేర్చే అధికారం జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు కార్యదర్శికి ఉంది. (233.1–233.2, 529.1–529.3)

**234.2.** బోర్డు తన బాధ్యతలను సోర్స్‌బుక్‌పై ఆర్డినేషన్‌కు అనుగుణంగా నిర్వహిస్తుంది.

**234.3.** ప్రతి అభ్యర్థి యొక్క విద్యా పురోగతికి సంబంధించిన సంబంధిత డేటా అంతటినీ డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ముందు ఆ డేటాను వివరించడానికి జిల్లా బోర్డు పరిచర్య యోగ్యతల బోర్డుకి నివేదిస్తుంది. జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ నియామకం, వివిధ రీతులలో చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సుల నుండి

గ్రాడ్యుయేషన్ లో పురోగతి కోసం సిఫారసు చేస్తుంది. అటువంటి నియామకం, పురోగతి లేదా గ్రాడ్యుయేషన్ రీజినల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీ ద్వారా గ్లోబల్ సంఘాధికారుల అభివృద్ధి కార్యాలయం అందించే మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంటాయి.

**234.4.** అభిషేకించబడిన సేవకులు, జిల్లాలోని ఇతర పరిచర్య సిబ్బంది కోసం జీవితకాల అభ్యాషణను అందించడం కోసం జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు బాధ్యత వహిస్తుంది. దీనిని నజరేన్ పరిచర్య సిద్ధబాటు, గ్లోబల్ సంఘాధికారుల అభివృద్ధి కార్యాలయ సంతలతో అధికార పూరితంగా ప్రాంతీయ కోర్సు అధ్యయన సలహా కమిటీ ద్వారా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటు మార్గదర్శకత్వంలో చేస్తుంది. జీవితకాల అభ్యాసనలో సంఘాధికార సభ్యునిగా ఉండడంలోని నైతవిలువల గురించిన అధ్యయనం ఉంటుంది. సంఘాధికార సభ్యుడు లైంగిక సంబంధ దుష్ప్రవర్తనను ఏవిధంగా తప్పిస్తాడు అనే అధ్యయనం ఉంటుంది.

## K. జిల్లా సౌవార్తారణ బోర్డు లేదా సౌవార్తీకరణ డైరెక్టర్

**235.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ జిల్లా సౌవార్తీకరణ బోర్డు లేదా సౌవార్తీకరణ ప్రచార జిల్లా డైరెక్టర్‌ను ఎన్నుకోవచ్చు. ఎన్నుకోబడిన వ్యక్తులు తదుపరి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ యొక్క తుది వాయిదా వరకు, వారి వారసులు ఎన్నుకోబడే వరకు, వారు అర్హత సాధించే వరకు పనిచేస్తారు. (205,19)

**235.1.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సహకారంతో, జిల్లా సౌవార్తీకరణ బోర్డు లేదా సౌవార్తీకరణ జిల్లా డైరెక్టర్, పవిత్రత సౌవార్తీకరణ అవసరాన్ని ప్రోత్సహించడానికి, దానిని విస్తరించడానికి ప్రయత్నిస్తారు, దీనికి శిక్షణా అవకాశాలను అందించడం, ర్యాలీలు, సదస్సులు నిర్వహించడం ద్వారా, స్థానిక సంఘం పునరుద్ధరణల అవసరాన్ని దేవుడు పిలిచిన సువార్తీకులతో చెప్పడం ద్వారా, మరియు అందుబాటులో ఉన్న ప్రతి ఇతర మార్గాల ద్వారా, క్రీస్తు శరీరం పనితీరులో యేసుక్రీస్తు గొప్ప ఆజ్ఞ మొదటి ప్రాధాన్యతగా జిల్లాను ప్రభావితం చేయడం.

## L. జిల్లా సంఘ ఆస్తుల బోర్డు

**236.** జిల్లా సంఘ ఆస్తుల బోర్డులో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఎక్స్-అఫిషియో సభ్యునిగా ఉంటారు. ఇద్దరు సేవకులు, ఇద్దరు సాధారణ సభ్యుల కంటే తక్కువ

కాకుండా ఉంటారు. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ నాలుగు సంవత్సరాల కాలానికి లేదా వారి వారసులు ఎన్నుకోబడి అర్హత సాధించే వరకు ఎన్నుకొనబడవచ్చు. డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి అనుకూలమైన ఓటుపై జిల్లా సలహా బోర్డు జిల్లా సంఘ ఆస్తుల బోర్డుగా పనిచేయవచ్చు.

**237. జిల్లా సంఘ ఆస్తుల బోర్డు విధులు**:

**237.1.** జిల్లా సలహా బోర్డు సహకారంతో అసెంబ్లీ జిల్లా సరిహద్దుల్లో సంఘానికి సంబంధించిన భవనాలను నిర్మించబడేలా ముందుకు నడిపించడం.

**237.2.** స్థానిక సంఘ ఆస్తికి హక్కుదారత్వాన్ని ధృవీకరించడం, వాటిని భద్రపరచడం.

**237.3.** భూముల కొనుగోలు లేదా అమ్మకం లేదా సంఘ భవనాలు లేదా కాపరి గృహాల నిర్మాణానికి సంబంధించి స్థానిక సంఘాలు సమర్పించిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవడం, సమర్పించిన ప్రతిపాదనలకు సంబంధించి వారికి సలహా ఇవ్వడం. (103–104)

**237.4.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో, సంఘ భవన ప్రణాళికలకు సంబంధించి స్థానిక సంఘాలు సమర్పించిన ప్రతిపాదనలు, భూములు కొనుగోలు లేదా భవనాల నిర్మాణంలో ఏర్పడిన రుణగ్రస్తతలను ఆమోదించడం లేక నిరాకరించడం. సంఘ ఆస్తుల బోర్డు సాధారణంగా ఈ క్రింది మార్గదర్శకాలకు లోబడి రుణాన్ని పెంచే అభ్యర్థనను ఆమోదించాలి

1. రుణాన్ని పెంచడానికి అనుమతి కోరుతున్న స్థానిక సంఘం అభ్యర్థనకు ముందు రెండేళ్లపాటు అన్ని ఆర్థిక కేటాయింపులను పూర్తిగా చెల్లించింది.
2. మొత్తం రుణపడి ఉన్న మొత్తం మునుపటి మూడు సంవత్సరాల్లో ప్రతి ప్రయోజనాల కోసం సేకరించిన మొత్తానికి సగటు కంటే మూడు రెట్లు మించదు.
3. ప్రణాళికాబద్ధమైన పునర్నిర్మాణం లేదా నిర్మాణం వివరాలను సంఘ ఆస్తుల బోర్డు ఆమోదించింది.
4. రుణభారం, చెల్లింపు నిబంధనలు సంఘం ఆధ్యాత్మిక జీవితానికి హాని కలిగించవు.

ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లేని అభ్యర్థనలను సంఘ ఆస్తుల బోర్డు జిల్లా సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు ఆమోదంతో మాత్రమే ఆమోదించవచ్చు. (103–104)

**237.5.** స్థానిక సంఘ ఆస్తి విషయంలో డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సూచించదానికి దేనినైనా చెయ్యడం.

## M. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆర్థిక కమిటీ

### 238. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆర్థిక కమిటీ విధులు:

**238.1.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి ముందు కలవడం, అన్ని ఆర్థిక కేటాయింపుల విషయం, స్థానిక సంఘాలకు ఆ కేటాయింపుల విషయంలో డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సిఫారసు చేయడం. (32.5)

**238.2.** జిల్లా ఆర్థిక రంగాలలో డిస్ట్రిక్ట్ అసెంబ్లీ నిర్దేశించడానికి దేనినైనా చెయ్యడం. (205.21)

238.3. జిల్లా పత్రికలో ప్రచురించడానికి ఉపయోగించిన విధానం, అంగీకరించిన అన్ని ఆర్థిక కేటాయింపులకు మూల నిధి శాతం నిర్ణయించడం

## N. జిల్లా సలహా కమిటీ

**239.** జిల్లా సలహా కమిటీలో జిల్లా సలహా బోర్డు, జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు ఛైర్‌పర్సన్, జిల్లా ఎన్.ఎం.ఐ అధ్యక్షుడు, డిస్ట్రిక్ట్ ఎన్.వై.ఐ అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, జిల్లా కోశాధికారి ఉంటారు. ఈ కమిటీ అవసరమైన మేరకు సమావేశమవుతుంది, జిల్లా సూపరింటెండెంట్ లేదా అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ లేదా అతడు/ ఆమె ప్రతినిధి అధ్యక్షత వహిస్తారు. (209)

## O. జిల్లా చాప్లిన్సీ డైరెక్టర్

**240.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ జిల్లా చాప్లిన్సీ డైరెక్టర్‌ను నియమించవచ్చు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సహకారంతో, జిల్లా చాప్లిన్సీ డైరెక్టర్ ప్రత్యేక ప్రార్థనా పరిచర్య ద్వారా పవిత్రత సౌవార్తీకరణను ప్రోత్సహించడానికి, విస్తరించడానికి ప్రయత్నిస్తారు. పారిశ్రామిక, సంస్థాగత, క్యాంపస్, సైనిక అవకాశాల ద్వారా డైరెక్టర్ సౌవార్తీకరణకు

సాయాన్ని అందిస్తాడు. సైనిక స్థావరాలపై ఉన్న నజరేన్ సేవ సభ్యులు, తర సైనిక సభ్యులకు డైరెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తాడు. ఈ స్థావరాల దగ్గర ఉన్న నియమింత కాపరుల నియమించడం, వారికి సహాయం చేయడం, క్రీస్తు కోసం సేవా సభ్యులను, వారి కుటుంబాలను ప్రభావితం చేయడం, వారు తమ దేశానికి సేవ చేస్తున్నప్పుడు మన సంఘానికి బంధాన్ని కలిగించడం. (211.9)

## P. జిల్లా సండే స్కూల్, క్రమశిక్షణా పరిచర్య అంతర్జాతీయ (ఎస్.డి. ఎం.ఐ) బోర్డు

**241.** జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డులో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా ఎన్.ఎం.ఐ అధ్యక్షుడు, జిల్లా ఎన్.వై.ఐ అధ్యక్షుడు, కార్యనిర్వాహక కమిటీని కలిగి ఉన్న జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు అధ్యక్షుడు, కనీసం ముగ్గురు అదనపు సభ్యులు ఉంటారు. అదనపు సభ్యులను డిస్ట్రిక్ట్ అసెంబ్లీ లేదా జిల్లా ఎస్.డి.ఎం.ఐ సమావేశం ద్వారా మూడేళ్ల కాలపరిమితితో ఎన్నుకొంటారు. వారసులు ఎన్నుకోబడి అర్హత పొందే వరకు వారు ఉంటారు. జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు ప్రారంభ సంస్థ తరువాత, ముగ్గురు అదనపు సభ్యులను, ఆరుగురు ప్రతిపాదించబడినవారినుండి ఎన్నుకోవలసి ఉంటుంది, ఒకరు మూడేళ్ల కాలానికి, ఒకరు రెండేళ్ల కాలానికి, ఒకరు ఏడాది కాలానికి ఎన్నుకోబడతారు. అయితే జిల్లా మొత్తం సభ్యత్వం 5,000 దాటినప్పుడు, ప్రతిపాదించబడిన ఎన్నుకోబడిన సభ్యుల సంఖ్య రెట్టింపు కావచ్చు. సాధ్యమైనప్పుడు, పది మంది బోర్డు సభ్యులలో కనీసం నలుగురు సాధారణ సభ్యులు ఉండాలి. ఎస్.డి.ఎం.ఐ బోర్డులో ఖాళీలు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశాల మధ్యకాలంలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియామకం ద్వారా భర్తీ చేయవచ్చు. (215)

### జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు విధులు:

**241.1.** వారి ఎన్నిక తరువాత ఒక వారంలో కలుసుకోవడం, ఒక కార్యదర్శి, కోశాధికారి, వయోజన పరిచర్యల జిల్లా డైరెక్టర్లు, బాలల పరిచర్యలు, కొనసాగే సాధారణ శిక్షణను ఎన్నుకోవడం ద్వారా నిర్వహించడానికి, వారు ఎస్.డి.ఎం.ఐ బోర్డు మాజీ అఫిషియో సభ్యులుగా మారతారు. ఇతర జిల్లా డైరెక్టర్లను, అవసరమైనట్లుగా, కార్యనిర్వాహక కమిటీ ప్రతిపాదించి బోర్డు ఎన్నుకుంటుంది.

**241.2.** జిల్లాలోని అన్ని ఎస్.డి.ఎం.ఐ ప్రయోజనాలకు పర్యవేక్షణ ఇవ్వడం.

**241.3.** బాలల పరిచర్యల బోర్డును ఎన్నుకోవడం, దీని అధ్యక్షుడు బాలల పరిచర్య జిల్లా డైరెక్టర్‌గా ఉంటారు, దీని సభ్యులు జిల్లా డైరెక్టర్లుగా ఉంటారు. బాలురు, బాలికల శిబిరాలు, కారవాన్, విరామ కాల బైబిలు పాఠశాల, బైబిల్ ప్రశ్నలు, బాలల సంఘం, పసిపిల్లల జాబితా, అవసరం అని భావించిన ఇతరులు. గమనిక: బాలలు, వయోజన పరిచర్యల విధుల గురించి అదనపు సమాచారం కోసం ఎస్.డి.ఎం.ఐ చేతి పుస్తకాన్ని చూడండి.

**241.4.** ఒక వయోజన పరిచర్యను మండలిని ఎన్నుకోవడం, దీని అధ్యక్షుడు వయోజన పరిచర్య మండలి జిల్లా డైరెక్టర్‌గా ఉంటారు. దీని సభ్యులు జిల్లా డైరెక్టర్లుగా ఉంటారు. వివాహం, కుటుంబ జీవితం, సీనియర్ వయోజన పరిచర్యలు, ఒంటరి వయోజనుల పరిచర్యలు, సాధారణ సభ్యుల సదస్సులు, చిన్న గుంపు బైబిలు అధ్యయనాలు, స్త్రీల పరిచర్యలు, పురుషుల పరిచర్యలు, అవసరం అని భావించిన ఇతర పరిచర్యలు.

**241.5.** వార్షిక జిల్లా ఎస్.డి.ఎం.ఐ సమావేశానికి ఏర్పాట్లు చేయడం.(241)

**241.6.** జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు సభ్యులు, అధ్యక్షుని కోసం ఎన్నికలు డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో జరుగుతాయా లేదా జిల్లా ఎస్.డి.ఎం.ఐ సమావేశంలో జరుగుతాయో లేదో నిర్ణయించడానికి జిల్లా సూపరింటెండెంట్‌తో సంప్రదించడం.

**241.7.** స్థానిక ఎస్.డి.ఎం.ఐ సూపరింటెండెంట్లు, వయసు గుంపుల పరిచర్యల డైరెక్టర్లు, ఎన్.వై.ఐ అధ్యక్షులు, జిల్లా ఎస్.డి.ఎం.ఐ సమావేశానికి హాజరుకావాలని, అవకాశాల మేరకు పాల్గొనమని ప్రోత్సహించడం.

**241.8.** జిల్లాను మండలాలుగా నిర్వహించడానికి మరియు జోన్ చైర్‌పర్సన్‌లను నియమించడానికి, జిల్లాపై ఎస్.డి.ఎం.ఐ పనిని ముందుకు తీసుకెళ్లడానికి బోర్డు దాని దిశలో సహాయం చేస్తుంది.

**241.9.** జిల్లా లేదా జోన్ నిరంతర సాధారణ సభ్యుల శిక్షణా తరగతులను ప్రణాళిక చేసి అమలు చేయడం.

**241.10.** జిల్లా, స్థానిక ఎస్.డి.ఎం.ఐ ప్రయోజనాలకు సంబంధించిన సమాచారాన్ని భద్రపరచడంలో ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇంక్ ఎస్.డి.ఎం.ఐ కార్యాలయానికి సహాయం చేయడం.

**241.11.** వార్షిక జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు బడ్జెట్‌ను డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆర్థిక కమిటీకి సిఫార్సు చేయడం.

**241.12.** జిల్లా సాధారణ సభ్యుల సదస్సుకు బాధ్యత వహించడం, వయోజన పరిచర్యల జిల్లా డైరెక్టర్, జిల్లా సాధారణ సభ్యుల కమిటీ సభ్యుడు ఎక్స్-అఫిషియోగా ఉంటాడు.

**241.13.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సమర్పించాల్సిన అధ్యక్షుని నివేదికను ఆమోదించడం.

**241.14.** బోర్డు బాధ్యతల విషయం సమర్థవంతమైన ప్రణాళిక చెయ్యడానికి, అమలు పరచడానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు అధ్యక్షుడు ద్వారా అవసరమని భావించి తరచుగా కలవడం.

**242**. జిల్లా ఎస్.డి.ఎం.ఐ అధ్యక్షుడు. జిల్లా నామినేటింగ్ కమిటీ సమర్పించిన ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రతిపాదిత సభ్యుల నుండి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ లేదా ఎస్.డి.ఎం.ఐ సమావేశం జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు అధ్యక్షుడిని రెండేళ్ల కాలపరిమితి కోసం ఎన్నుకొంటారు. అటువంటి ఓటును జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు సిఫారసు చేసి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదించినప్పుడు, ప్రస్తుత ఛైర్‌పర్సన్‌ను అనుకూలమైన "అవును" లేదా "లేదు" ఓటు ద్వారా తిరిగి ఎన్నుకోవచ్చు. పేరా 215 లోని నిబంధనల ప్రకారం డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశాల మధ్య ఖాళీని భర్తీ చేయవచ్చు. (241.6)

## జిల్లా ఎస్‌డిఎంఐ ఛైర్‌పర్సన్ విధులు మరియు అధికారాలు:

**242.1.** జిల్లాపై ఎస్.డి.ఎం.ఐ కి బాధ్యతాయుతమైన నాయకత్వం ఇవ్వడానికి:

1. నమోదు, హాజరు పెరుగుదల కార్యక్రమాలను ప్రోత్సహించడం;
2. బాలలు, వయోజన పరిచర్యలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను సమన్వయం చేయడం,
3. యువజనులు, సండే స్కూల్/బైబిల్ అధ్యయనాలు/చిన్న గుంపులను సమన్వయం చేయడానికి ఎన్.వై.ఐ సహకారంతో పనిచేయడం.

**242.2.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ, జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డులకు ఎక్స్-అఫిషియో సభ్యుడిగా ఉండడం.

**242.3.** జిల్లా ఎస్.డి.ఎం.ఐ బోర్డు కోసం వార్షిక అసెంబ్లీ పత్రిక విషయంలో వ్రాతపూర్వక నివేదికను సిద్ధం చేయడం.

## Q. జిల్లా నజరేన్ యూత్ ఇంటర్నేషనల్ (NYI)

**243.** ఎన్.వై.ఐ ఆధ్వర్యంలో, ఎన్.వై.ఐ చార్టర్ కింద, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు, జిల్లా అసెంబ్లీ ఆధ్వర్యంలో జిల్లాపై నజరేన్ యువజన పరిచర్య నిర్వహించబడుతుంది. జిల్లా ఎన్.వై.ఐ, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఎన్.వై.ఐ సభ్యులు, స్థానిక గుంపులతో కూడి ఉంటుంది.

**243.1.** ఎన్, వై.ఐ జిల్లా పరిచర్య ప్రణాళిక (810.200–810.219) ప్రకారం జిల్లా ఎం.వై.ఐ తనను తాను నిర్వహించుకుంటుంది, ఇది జిల్లా యువజన పరిచర్య అవసరాలకు ప్రతిస్పందనగా (810.203 చూడండి) పనిచేస్తుంది. ఎన్.వై.ఐ చార్టర్, చర్చ్ ఆఫ్ ద చర్చ్ మాన్యువల్ లను అనుసరించి ఉంటుంది.

## R. జిల్లా నజరేన్ మిషన్స్ ఇంటర్నేషనల్ (NMI)

**244.** జిల్లా ఎన్.ఎం.ఐ లో డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సరిహద్దుల్లోని స్థానిక ఎన్.ఎం.ఐ ఉంటుంది. జిల్లా పరిచర్యలలో గ్లోబల్ ఎన్.ఎం.ఐ కి జిల్లా ఎన్.ఎం.ఐ ప్రాతినిధ్యం వహిస్తుంది. (811)

**244.1.** గ్లోబల్ ఎన్.ఎం.ఐ సమావేశం, జనరల్ బోర్డ్ గ్లోబల్ మిషన్ కమిటీ ఆమోదించిన ఎన్.ఎం.ఐ రాజ్యాంగం ద్వారా జిల్లా ఎన్.ఎం.ఐ నియంత్రించబడుతుంది. ఇది జిల్లా సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ, జిల్లా ఎన్.ఎం.ఐ కౌన్సిల్‌కు లోబడి ఉంటుంది. (811)

**244.2.** జిల్లా ఎన్.ఎం.ఐ అధ్యక్షుడు జీతం లేకుండా సేవలు అందిస్తాడు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సభ్యుడు ఎక్స్–అఫిషియో సభ్యుడిగా ఉంటాడు. (201)

## S. జిల్లాలో జీతాలు తీసుకొనే సహాయకులు

**245.** జిల్లా పరిపాలన యొక్క అధిక సామర్థ్యం కోసం జీతాలు తీసుకొనే సహాయకులు అవసరమైనప్పుడు, అటువంటి వ్యక్తులు, పరిచారకులూ లేక సాధారణ సభ్యులైనా అధికార పరిధిలో ఉన్న సాధారణ సూపరింటెండెంట్ వ్రాతపూర్వక

ఆమోదం పొందిన తరువాత, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ చేత నామినేట్ చేయబడతారు. వారిని జిల్లా సలహా బోర్డు ఎన్నుకుంటుంది. అటువంటి సహాయకుల ఉద్యోగం ఒక సంవత్సరానికి మించకూడదు కాని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సిఫారసు, జిల్లా సలహా బోర్డు మెజారిటీ ఓటు ద్వారా పునరుద్ధరించబడుతుంది. (211.16)

**245.1.** ఉపాధి కాలం ముగిసేలోపు అటువంటి సహాయకులను తొలగించడం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సిఫారసు, జిల్లా సలహా బోర్డు మెజారిటీ ఓటు ద్వారా నిర్ణయించబడాలి. (225.16)

**245.2.** అటువంటి జిల్లా సహాయకుల విధులు, సేవలను జిల్లా సూపరింటెండెంట్ నిర్ణయిస్తారు, పర్యవేక్షిస్తారు.

**245.3.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ రాజీనామా లేదా రద్దు చెయ్యబడడం తరువాత, జాతీయ కార్మిక చట్టం ప్రకారం నిర్దేశిస్తే తప్ప, జీతాలు తీసుకొనే సహాయకుల సేవా కాలం ముగిసినట్లుగా పరిగణించబడుతుంది. అయితే ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు వ్రాతపూర్వక ఆమోదంతో విధులలో ఉండవచ్చు, కాని కొత్త సూపరింటెండెంట్ విధులు చేపట్టిన తేదీ కంటే ఎక్కువగా మాత్రం ఉండకూడదు. (209.3–209.4)

**245.4.** జీతాలు తీసుకొనే జిల్లా సహాయకురాలి సేవ ఇతర జిల్లాలో ఎన్నికవడం, లేదా జిల్లా కార్యదర్శి లేదా జిల్లా కోశాధికారి వంటి నియమించబడిన కార్యాలయాలలో పనిచేయడాన్ని నిషేధించదు. జీతాలు తీసుకొనే జిల్లా సహాయకుడు జిల్లా సలహా బోర్డులో పనిచేయడానికి అర్హత లేదు.

## T. ఒక జిల్లా అస్తవ్యస్తత

**246.** ఒక జిల్లా ఇకపై కొనసాగకూడదని బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లకు స్పష్టంగా అనిపించినప్పుడు, వారి సిఫారసు మేరకు, చర్చ్ ఆఫ్ ద నజరేన్ జనరల్ బోర్డ్ మూడింట రెండు వంతుల అనుకూలమైన ఓటుతో అస్తవ్యస్తంగా ఉన్నదని అధికారపూరితంగా చెప్పవచ్చు.(200)

**246.1.** ఒక జిల్లా అధికారికంగా అస్తవ్యస్తంగా మారినట్లయితే, ఉనికిలో ఉన్న ఏదైనా సంఘ ఆస్తి ఇతర ప్రయోజనాలకు మళ్లించబడదు, అయితే ద చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., నియంత్రణ లోనికి తీసుకొనివెళ్ళబడాలి. జనరల్ అసెంబ్లీ నిర్దేశించినట్లు; ఆస్తి కలిగి ఉన్న సంరక్షకులు లేదా ఆస్తిని కలిగి ఉండటానికి తయారు చెయ్యబడిన సంస్థలు, అస్తవ్యస్తమైన జిల్లా కోసం ద చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్ ఆదేశం, నియమించబడిన ప్రతినిధి ఆదేశాల మేరకు మాత్రమే విక్రయించడం లేదా ఇతరులకు ఇచ్చివెయ్యడం జరుగుతుంది, అటువంటి ప్రతినిధికి అటువంటి నిధులను తిరిగి చెల్లించడం జరుగుతుంది. (106.2, 106.5, 225.6)

## III. సాధారణ ప్రభుత్వం
## A. జనరల్ అసెంబ్లీ విధులు, నిర్వహణలు

**300.** జనరల్ అసెంబ్లీ అనేది ద నజరేన్ చర్చ్ జనరల్ అసెంబ్లీ అనేది సంఘ రాజ్యాంగంలోని నిబంధనలకు లోబడి, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సర్వోతమమైన సిద్ధాంతం–సూత్రీకరణ, చట్టబద్ధత, ఎన్నుకునే అధికారం. (25–25.8)

**300.1.** సాధారణ సభకు సాధారణ పర్యవేక్షాణాధికారులు అధ్యక్షత వహిస్తారు. (25.5, 307.3)

**300.2.** సాధారణ సభ అధికారులను ఎన్నుకోవడమూ, సంస్థకు సంబంధించిన వ్యాపార లావాదేవీలను నిర్వహించడం చేస్తుంది. (25.6)

**300.3.** వ్యవస్థ నియమాలు.యోగ్యమైన చట్టానికి లోబడి, మాన్యువల్‌లోని సంఘ నిర్మాణమునకు సంబంధించి అదికరణాలూ, సంఘ చట్టాలూ, నజరేన్ చర్చ్ సమావేశాలూ, కార్యకలాపాలూ, స్థానిక, జిల్లాలకు సంబంధించిన సాధారణ సమావేశాలూ, సంస్థకు సంబంధించిన కమిటీలు, పార్లమెంటరీ విధానం కోసం రాబర్ట్ రూల్స్ ఆఫ్ ఆర్డర్ న్యూలీ రివైజ్డ్ (తాజా ఎడిషన్) ప్రకారం నియంత్రించడం జరుగుతుంది. (34)

## B. జనరల్ అసెంబ్లీ సభ్యత్వం

**301**. జనరల్ అసెంబ్లీ ప్రతి దశలోను 3 జిల్లాల నుండి సమాన సంఖ్యలో సేవకులూ, ఉద్యోగం చేస్తూ సేవ చేసే సామాన్య ప్రతినిధులతో కూడి ఉంటుంది, జిల్లా

పర్యవేక్షణాధికారి కేటాయించిన పరిచర్య వర్గ ప్రతినిధులలో ఒకరుగా ఉండి పనిచేస్తారు, కేటాయించిన మిగిలిన పరిచర్య ప్రతినిధులూ, ఇంకా డిస్ట్రిక్ట్ అసెంబ్లీలచే ఎన్నుకొనినట్టి ఉద్యోగం చేస్తూ సేవచేసే సామాన్య ప్రతినిధులు; సాధారణ పర్యవేక్షణాధికారులు; గౌరవ పురస్సరంగా ఉద్యోగ విరమణ పొందిన సాధారణ పర్యవేక్షణాధికారులు; అంతర్జాతీయ ఎన్.ఎం.ఐ. అధ్యక్షుడు; ఎన్.వై.ఐ యొక్క అంతర్జాతీయ ఆలోచన సభ పీఠం; ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోషన్ అధికారులు మరియు డైరెక్టర్లు ప్రపంచవ్యాప్తంగా బాధ్యత కలిగియుండి జనరల్ బోర్డ్ యొక్క ప్లీనరీకి నివేదికను అందిస్తారు; ప్రతి ప్రాంతం నుండి ప్రాంతీయ అంతర్జాతీయ విద్యా మండలి పాఠశాల అధ్యక్షులలో సగం మంది ఓటింగ్ సభ్యులు, ఇంక మిగిలిన సగం మంది ఓటింగ్ కాని సభ్యులు, అంతర్జాతీయ విద్యా మండలి నిర్ణయించే సంఖ్య, ఎంపిక, ప్రక్రియతో; ఆ ప్రాంతంలో పనిచేస్తున్న జనరల్ బోర్డ్–కమిషన్డ్ మిషనరీలచే ఎన్నుకోనిన జనరల్ బోర్డ్–కమిషన్డ్ మిషనరీ ప్రతినిధి. అటువంటి ఎన్నికలు లేనప్పుడు, మిషనరీ ప్రతినిధిని గ్లోబల్ మిషన్ కమిటీ ఎన్నుకుంటుంది.

**301.1**. ప్రతి దశ 3 జిల్లాలు సాధారణ సభకు ప్రాతినిధ్యం వహించేందుకు అర్హత ఉంటుంది: మొదటి 6,000 మందికి కేటాయించిన ఇద్దరు సేవకులూ, ఉద్యోగంలేదా ఇతరత్రా పనులను చేస్తూ సేవ చేసే ఇద్దరు సాధారణమైన లే పర్సన్ లు తక్కువగా ఉన్న సంఘ సభ్యులందరూ, తరవాత 4,000 మంది సభ్యులందరికి కేటాయించినఒక సేవకుడు, ఇతరత్రా పనులను చేస్తూ సేవ చేసే ఒక లే పర్సన్, తరువాత 5,000 మంది పూర్తి సభ్యులకు అదనంగా ఉంటారు. “ప్రత్యేకంగా నియమితులైన సేవకుల” లో పెద్దలు, డీకన్లు ఉంటారు. (దిగువ చార్ట్ చూడండి.)

పూర్తి సభ్యుల సంఖ్య: ప్రతినిధుల సంఖ్య

0–6,000:4 (ఉద్యోగం లేదా ఇతరత్రా పనులను చేస్తూ సేవ చేసే ఇద్దరు సాధారణమైన లే పర్సన్స్, ఇద్దరు పరిచారకులు)

6,001–10,000:6 (ముగ్గురు లే పర్సన్స్, ముగ్గురు పరిచారకులు)

10,001–15,000:8 (నలుగురు లే పర్సన్స్, నలుగురు పరిచారకులు)

15,001–20,000:10 (ఐదుగురు లే పర్సన్స్, ఐదుగురు పరిచారకులు)

20,001–25,000:12 (ఆరుగురు లే పర్సన్స్, ఆరుగురు పరిచారకులు)

25,001–30,000:14 (ఏడుగురు లే పర్సన్స్, ఏడుగురు పరిచారకులు)

30,001–35,000:16 (ఎనిమిది మంది లే పర్సన్స్, ఎనిమిదిమంది పరిచారకులు)

35,001–40,000:18 (తొమ్మిది మంది లే పర్సన్స్, తొమ్మిది మంది పరిచారకులు)

(40,000 కంటే ఎక్కువ ఉన్న ప్రతి 5,000 మంది సభ్యులకు, లే అదనపు ప్రతినిధి ఒకరు, పరిచర్యకు సంబంధించి సేవకుడైన అదనపు ప్రతినిధి ఒకరు)

**301.2.** ప్రతి దశలో2 జిల్లాలకు ఒక కేటాయించిన పరిచారకుడు, ఒక లే పర్సన్ సంబంధించిన ప్రతినిధి సాధారణ సభకు అర్హులు.ప్రత్యేకంగా కేటాయించిన పరిచారకుడైన ప్రతినిధి ఒకరు జిల్లా పర్యవేక్షణాధికారిగా ఉండాలి. ప్రతి ప్రతినిధికి ప్రత్యామ్నాయమనేది ఎన్నుకోవడం జరుగుతుంది.

**301.3.** ఒక దశకు సంబంధించి జిల్లాసాధారణ సభకు ఎన్నుకోబడనటువంటి ఒక ప్రతినిధికి అర్హత ఉంటుంది.జిల్లా పర్యవేక్షణాధికారి ప్రతినిధిగా ఉండాలి, వారు అతను లేదా ఆమె జిల్లాలో సభ్యత్వాన్ని కలిగి ఉండాలి. ఒకవేళ జిల్లాపై జిల్లా పర్యవేక్షణాధికారి తన సభ్యత్వాన్ని కలిగి ఉండకపోతే, జిల్లాలో సభ్యుడైన ఒకరిని ప్రత్యామ్నాయంగా ఎన్నుకోవడమవుతుంది.

**301.4.** నియమిత పరిచర్యసంబంధ ప్రతినిధిగా ఎన్నికైన వారి హక్కు – అతను లేదా ఆమెను ఎన్నుకొన్న డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కి ప్రాతినిధ్యం వహించడం వహించడానికి జనరల్ అసెంబ్లీకి ఎన్నికవుతారు. ఎన్నికయిన ప్రతినిధి జనరల్ అసెంబ్లీ సమావేశానికి ముందు చర్చ్ ఆఫ్ ద నజరేన్ నియమించిన పరిచర్యలో క్రియాశీలకంగానూ లేనట్లయితే లేదా ఆమె మరొక జిల్లాలో నూతన పరిచర్య నియామకానికి వెళ్ళినట్లయితే తన బాధ్యతనుండి తప్పుకోవాలి. జిల్లా ద్వారా ఎవరైనా అధికార పూరితంగా పదవీ విరమణ పొందినట్లయితే ఆ సభ్యుడు జనరల అసెంబ్లీ కి ప్రాతినిధ్యం వహించడానికి అర్హుడౌతాడు.

**301.5.** ఎన్నికైన సాధారణ ప్రతినిధి హక్కు– డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించడానికి ఎన్నికైన ప్రతినిధిగా ఉండి అతడు లేక ఆమె జనరల్ అసెంబ్లీ సమావేశానికి ముందు మరో ఇతర స్థానిక సంఘానికి తన సభ్యత్వాన్ని మార్చుకొన్నట్లయితే అ వ్యక్తి తొలగించబడతాడు.

## C.సాధారణ సభ స్థలమూ, సమయం

**302.** జనరల్ అసెంబ్లీ ప్రతి నాల్గవ సంవత్సరం, జూన్ నెలలో సాధారణ పర్యవేక్షణాధికారులతో కూడిన జనరల్ అసెంబ్లీ కమిషన్ నిర్ణయించిన ఒక సమయంలో, నిర్ణీతమైన ప్రదేశంలో జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు ఎన్నుకొనిన సమాన సంఖ్యతో కూడిన వ్యక్తులతో సమావేశమవుతారు.అత్యవసరమైన పరిస్థితుల్లోజనరల్ అసెంబ్లీ కమిషన్, జనరల్ అసెంబ్లీ సమావేశానికి సంబంధించిన సమయాన్ని, స్థలాన్ని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

302.1. జనరల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ కమిటీతో సంప్రదించి, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లకు అధికారం ఉంటుంది. సముచితమైనప్పుడు, జనరల్ అసెంబ్లీ కోసం ఒకేసారి ఏకకాలంలో సమావేశ ప్రదేశాన్ని, ప్రదేశాలను ఎంచుకోవడమవుతుంది. అటువంటి ఏకకాల ప్రదేశాల నుండి ప్రాథమిక ప్రదేశాలలోని ప్రతినిధుల ఓట్లను అధికారిక ఓటింగ్‌గా గుర్తించడమవుతుంది.

**302.2.** సాధారణ సభ దైవావేశంతో, ఆత్మీయ కూడికతో ప్రారంభమవుతుంది. వ్యాపారమూ, మరి ఇతర స్ఫూర్తిదాయకమైన సేవల లావాదేవీలకు సదుపాయం ఉంటుంది. వాయిదా వేసే సమయాన్ని సాధారణ సభ (జనరల్ అసెంబ్లీ) నిర్దేశిస్తుంది.(25.3)

## D. సాధారణ సభ ప్రత్యేక సమావేశాలు

**303.** అత్యవసర పరిస్థితుల్లో బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్, లేదా దానికి సంబంధించిన మెజారిటీ సభ్యులమూడింట రెండు వంతుల వ్రాతపూర్వక సమ్మతితోజనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశానికి పిలవడానికి అధికారం ఉంటుంది, సాధారణ పర్యవేక్షణాధికారులూ, బోర్డు ఎన్నుకున్న కమిషన్, ద్వారా సమయమూ, ప్రదేశము నిర్ణయించడం జరుగుతుంది.

**303.1.** జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశ విషయంలో, గత మునుపటి జనరల్ అసెంబ్లీ ప్రతినిధులూ, ప్రత్యామ్నాయాలు లేదా వారి తరుపున ఎన్నికైనా, అర్హత కలిగిన వారసులు ప్రత్యేక సమావేశానికి ప్రతినిధులుగా, ప్రత్యామ్నాయంగా పనిచేస్తారు.

## E. సాధారణ సభా ఏర్పాట్ల కమిటీ

**304.** జనరల్ అసెంబ్లీ సమావేశానికి కనీసం ఒక సంవత్సరం ముందు సాధారణ కార్యదర్శి, సాధారణ కోశాధికారి, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ నియమించిన ముగ్గురు వ్యక్తులు కలిసి సాధారణ సభా ఏర్పాట్ల కమిటీని ఏర్పాటు చేస్తారు.

**304.1.** జనరల్ అసెంబ్లీకి సంబంధించిన ఒప్పందాలకు అవసరమైన అన్ని వివరాలను ఏర్పాటు చేయడానికి సాధారణ సభా ఏర్పాట్ల కమిటీకి అధికారం ఉంటుంది.

**304.2.** సాధారణ సభ కోసం సాధారణ పర్యవేక్షణాధికారులతో సాధారణ సభా ఏర్పాట్ల కమిటీ ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తుంది, ప్రతి సాధారణ విషయాలకు ప్రాధాన్యత ఇస్తుంది; ప్రభు రాత్రి భోజన సంస్కారానికి సంబంధించిన పరిచర్య; మరి ఇతర మతపరమైన సేవలు; ఇవన్నీ సాధారణ సభ ఆమోదానికి లోబడి ఉంటుంది.

## F. సాధారణ సభ లావాదేవీలు

**305.** సాధారణ సభ లావాదేవీలు, చర్చి రాజ్యాంగంలోని 25.8 పేరాకు అనుగుణంగా ఉండాలి.

**305.1**. ఒక విషయాన్ని అధికారికంగా నివేదించడం(రిఫరెన్స్), రిఫరెన్స్ కమిటీ ద్వారా, తీర్మానాలు, సిఫార్సులు, ప్రత్యేక కమిటీ నివేదికలు, కమిషన్ ద్వారా స్థిరమైన అధికార పత్రాలుచట్టాన్ని అమలు చేయడం, లేదా ప్రత్యేక చట్టాన్ని అమలుచేసే కమిటీలకు లేదా అసెంబ్లీకి సమర్పించే ముందు ప్రాంతీయ సమావేశాల పరిశీలన చట్టాన్ని అమలు చేయడం. రిఫరెన్స్ కమిటీ ఒక నిర్దిష్ట ప్రాంతం/ప్రాంతాలను మాత్రమే ప్రభావితం చేసే చట్టాన్ని ఆ ప్రాంతం (ల) సమావేశపు సాధారణ అసెంబ్లీ ప్రతినిధులకు సమర్పించవచ్చు. మాన్యువల్‌ను ప్రభావితం చేసే మార్పులను మొత్తం జనరల్ అసెంబ్లీ అమలు చేయాలి.

**305.2.** హాజరైన వారు, లేదా ఓటు వేసిన దాని సభ్యుల మూడింట రెండు వంతుల ఓటు ద్వారా ఎన్నుకుంటారు, ఆరుగురు సాధారణ పర్యవేక్షణాధికారులు తదుపరి

సాధారణ సభ చివరి వాయిదా తరువాత 30 రోజుల వరకు, వారి వారసులును ఎన్నుకోని అర్హత పొందే వరకు పదవులలో కొనసాగుతారు;

a. మొదటగా, ప్రస్తుతం పనిచేస్తున్న సాధారణ పర్యవేక్షణాధికారులకు "అవును" లేదా "లేదు" అనే రహస్య ఓటింగ్ (బ్యాలెట్) ఉండాలి.

b. ప్రస్తుతం పనిచేస్తున్నసాధారణ పర్యవేక్షణాధికారులందరి రహస్య ఓటింగ్ పద్ధతి (బ్యాలెట్) ప్రక్రియ పూర్తయిన తర్వాత మిగిలి ఉన్న ఖాళీలు ఎన్నికలు పూర్తయ్యే వరకు రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా పూర్తి చేయడంతో భర్తీ అవుతాయి.

ఈ నిబంధన ప్రకారం అనర్హమైన వ్యక్తి మొదటి బ్యాలెట్‌లో ఓట్లు పొందిన సందర్భంలో, ఆ వ్యక్తి పేరు ఎన్నుకునే బ్యాలెట్ నుండి తొలగించడమవుతుంది. ఈ విధంగా మొదటి రహస్య ఓటింగు పద్ధతికి (బ్యాలెట్) సంబంధించిన నివేదిక, ఈ ప్రకటనను కలిగి ఉంటుంది: "భాద్యతాయుత స్థానం కోసం తగినంత అర్హత లేకపోవడం కారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పేర్లు తొలగించబడ్డాయి."

క్రమశిక్షణా కారణాల వల్ల ఎప్పుడైనా అతను లేదా ఆమె ఆధార పత్రాలను అప్పగించనివారు, సాధారణ పర్యవేక్షణాధికారి కార్యాలయపు ఎన్నికల అర్హతకు పెద్దలుగా పరిగణించబడరు. 35 ఏళ్లు దాటని లేదా 68 ఏళ్లు దాటిన ఏ వ్యక్తి జనరల్ సూపరింటెండెంట్ కార్యాలయానికి ఎన్నుకోబడరు. (25.4, 307.16, 900)

**305.3.** సూపరింటెండెంట్ వికలాంగులైతే లేదా రిటైర్డ్ హోదా మంజూరు చేయబడితే, గౌరవ పరస్పర పదవీ విరమణ సాధారణ పర్యవేక్షణాధికారిని ఎన్నుకోండి. తద్వారా గౌరవ పురస్పర పదవీ విరమణకులకు సంబంధించి ఎన్నికలు జీవిత కాలపరిమితి అని అర్థం. (314.1)

**305.4.** రిటైర్డ్ హోదాలో అటువంటి సంబంధాన్ని కోరిన జనరల్ సాధారణ సూపరింటెండెంట్, లేదా జనరల్ అసెంబ్లీ తీర్పులో ఉన్న వ్యక్తి, శారీరక వైకల్యం వల్ల అనర్హులుగా మారుతారు. లేదా అలాంటి జనరల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో పని కోసం తగిన శ్రద్ధ వహించకుండా నిరోధించేవి ఇతర అనర్హతలుగా ఉంటాయి. జనరల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో కనీసం ఒక సంవత్సరం పాటు పూర్తి కాలానికి పని చేసినవారుగా ఉండాలి. జనరల్ అసెంబ్లీల మధ్యకాలంలో జనరల్ సూపరింటెండెంట్ పదవీ విరమణ కోరితే, బోర్డ్ ఆఫ్ జనరల్

సూపరింటెండెంట్ల సిఫారసు మేరకు జనరల్ బోర్డు రెగ్యులర్ సమావేశంలో అభ్యర్ధనను మంజూరు చేయవచ్చు. (314.1)

**305.5.** పదవీ విరమణ చేసిన ప్రతి సాధారణ పర్యవేక్షణాధికారికి రిటైర్మెంట్ ఫించను ఏర్పాటు చేయండి.

**305.6.** తరువాత జనరల్ అసెంబ్లీ యొక్క తుది వాయిదా వరకు, ఇంకా వారి వారసులు ఎన్నుకోబడి అర్హత సాధించే వరకు పనిచేయడానికి 332.1–333.4 పేరాల్లో అందించినట్లు జనరల్ బోర్డ్‌ను ఎన్నుకోండి.

**305.7.** పిర్యాదు (అపీలు) చేసుకోడానికి సాధారణ న్యాయస్థానాన్ని ఎన్నుకోండి. దీనిని ఐదుగురు సేవకులతో కూడిన విధంగా ఎన్నుకోండి, తదుపరి సర్వసభ్య సమావేశం చివరి వాయిదా వరకు, వారి వారసులును ఎన్నుకోని వారు అర్హత పొందే వరకు పనిచేయడానికి బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లు అయిన వారు చైర్‌పర్సన్ మరియు కార్యదర్శిని ఎన్నుకోవాలి.(25.7, 611, 902)

**305.8.** సంఘ రాజ్యాంగానికి అనుగుణంగా లోబడి, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సాధారణ సంక్షేమమూ కోసం, క్రీస్తు పరిశుద్ధత కారణంగా జ్ఞానం నిర్దేశించవచ్చని పవిత్ర లేఖనాలకు అనుగుణంగా చెయ్యడం. (25.8)

## G. జనరల్ సూపరింటెండెంట్

**306.** జనరల్ సూపరింటెండెంటులు ముఖ్యంగా అపోస్తులసంబంధ, దర్శనంతో కూడిన ఆత్మీయ అపోస్తులుల గురుసంబంధమైన నాయకత్వాన్ని, దూరదృష్టి గల ఆధ్యాత్మిక నాయకత్వాన్ని అందించడం సాధారణ పర్యవేక్షణాధికారులపాత్రలు:

- విస్పష్టమైన వాక్కుతో కూడిన కర్తవ్యం
- దర్శనాన్ని అందించడం
- సంఘాధికారుల సభ్యులను అభిషేకించడం
- వేదాంత సమన్వయాన్ని ప్రచారం చేయడం
- జనరల్ పరిపాలనా పర్యవేక్షణ అధికార పరిధిని అందించడం.

**307.** సాధారణ పర్యవేక్షణ అధికారుల విధులు, అధికారాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**307.1**. జనరల్ అసెంబ్లీ ఆమోదించినట్లుగా శాంతిభద్రతలకు లోబడి నజరేన్ చర్చ్ సాధారణ పర్యవేక్షణను కలిగియుంటుంది.

**307.2.** సాధారణ సభ యొక్క అధికార పూర్వ సభ్యులుగా సేవ చేస్తారు. (301)

**307.3.** సర్వసభ్య సమావేశానికీ, నజరేన్ సంఘ జనరల్ బోర్డ్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.(300.1, 335.3)

**307.4.** సరైన రీతిలో పెద్దలుగా లేదా డీకన్‌లుగా ఎన్నుకోనిన వారిని, నియమించడానికి, లేదా ఇతరులను నియమించడానికి విచక్షణాధికారాన్ని కలిగియుంటారు. (320, 538.5–538.6)

**307.5.** బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల షెడ్యూల్ ప్రకారం ప్రతి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి అధ్యక్షత వహిస్తారు. ఒక సాధారణ సూపరింటెండెంట్ చైర్‌పర్సన్‌గా పనిచేయడానికి ఒక పెద్దని నియమించవచ్చు. (202, 214)

**307.6.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి అధ్యక్షత వహించే జనరల్ సూపరింటెండెంట్, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు, స్థానిక సంఘాల ప్రతినిధులతో కలిసి కాపర్లను పిలవబడని స్థానిక సంఘల పాస్టర్లను నియమించాలి. (218.1)

**307.7.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశాల మధ్య డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో ఉన్న ఖాళీలను బట్టి సాధారణ పర్యవేక్షణ అధికారులు జిల్లా సలహా కమిటిని సంప్రదించి జిల్లా పర్యవేక్షణ అధికారులను నియమించవచ్చు. పేరా 208 ప్రకారం, అర్హతగల పెద్దలందరూ ఆ జిల్లాతో పాటుగా పరిశీలనకు అర్హులు.(209, 239)

**307.8.** ప్రస్తుత సందర్భంలో తాత్కాలిక జిల్లా పర్యవేక్షణ అధికారిగా ఒకరు పూచీ ఉన్నట్లయితే, అధికార పరిధి కలిగిన సాధారణ పర్యవేక్షణ అధికారి, జిల్లా సలహా బోర్డుతో సంప్రదించి, తాత్కాలిక డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌గా పనిచేయడానికి అర్హతగల పెద్దవారిని నియమించవచ్చు. తాత్కాలిక అధికారి పూచీ అనే సమస్యను అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు నిర్ణయిస్తుంది. (209.2)

**307.9.** అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ దశ 3 లో ఉన్న సంఘాన్నీ సంక్షోభంలో ఉన్నట్టు ప్రకటించడానికి జనరల్ సూపరింటెండెంట్ బోర్డుకు సిఫారసు చేస్తాడు. (200.2, 322)

**307.10.** అధికార పరిధి ఉన్న సాధారణ పర్యవేక్షణ అధికారి వార్షిక, లేదా స్థానిక సంఘ ప్రత్యేక సమావేశానికి అధ్యక్షత వహించవచ్చు లేదా అలా చేయడానికి ఒక ప్రతినిధిని నియమించవచ్చు. (113.5)

**307.11.** బోర్డు ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ మినహా సాధారణ పర్యవేక్షణ అధికారి చెప్పిన బోర్డుల బైలా ద్వారా అందించబడకపోతే, నజరేన్ చర్చ్ ఏ బోర్డులోనైనా ఓటింగ్ సభ్యుడిగా ఉండకూడదు.(307.12)

**307.12.** సాధారణ పర్యవేక్షణ అధికారిగా పనిచేస్తున్నప్పుడు ఒక సాధారణ పర్యవేక్షణ అధికారి చర్చిలో ఇతర జనరల్ ఆఫీసులను కలిగి ఉండరు. (307.11)

**307.13.** సాధారణ పర్యవేక్షణ అధికారుల అన్ని అధికారిక చర్యలు సాధారణ సభకు సంబంధించి సమీక్ష, పునర్విమర్శకు అనుగుణంగాలోబడి ఉంటాయి.

**307.14.** సాధారణ పర్యవేక్షణ అధికారులకు సంబంధించి ఏదైనా అధికారిక చర్య బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ యొక్క మిగిలిన సభ్యుల ఏకగ్రీవ ఓటు ద్వారా రద్దు చేయబడవచ్చు..

**307.15.** సాధారణ పర్యవేక్షణ అధికారుల బోర్డు యొక్క మిగిలిన సభ్యుల ఏకగ్రీవ ఓటు ద్వారా, జనరల్ బోర్డ్ మూడింట రెండు వంతుల ఓటుతో సాధారణ పర్యవేక్షణ అధికారుల కార్యాలయం ఖాళీగా ఉందని ప్రకటించడం జరుగుతుంది.

**307.16.** సాధారణ సభ ద్వారా ఎన్నుకొనిన సాధారణ పర్యవేక్షణ అధికారులు, తదుపరి సర్వసభ్య సమావేశం చివరి వాయిదా తరువాత 30 రోజుల వరకు, వారి వారసులను ఎన్నుకొని వారు అర్హత పొందే వరకు పదవిలో కొనసాగుతారు. (305.2)

## H. గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందిన జనరల్ సూపరింటెండెంటులు

**314**. గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందిన జనరల్ సూపరింటెండెంటులు

కారులు, పదవీ విరమణ పొందిన సాధారణ పర్యవేక్షణ అధికారులందరు సాధారణ సభకు మాజీ అధికార సభ్యులు. (301)

**314.1**. రిటైర్డ్ హోదాలో ఉన్న సాధారణ పర్యవేక్షణ అధికారి, లేదా ఓటు వేసిన గౌరవ పరస్పరంగా పదవీ విరమణ పొందిన సాధారణ పర్యవేక్షణ అధికారులుబోర్డు సభ్యులుగా ఉండకూడదు. ఏదేమైనా, క్రియాశీలకమైన పనిలో కొనసాగుతున్న సాధారణ పర్యవేక్షణ అధికారి అనారోగ్యంతో ఉన్న, ఆసుపత్రిలో చేరిన లేదా ఇతర అనివార్యమైన అత్యవసర పరిస్థితుల వల్ల బలహీనత కలిగి ఉన్న, అట్టి వారు ఏదైనా నియామకానికి హాజరుకావలసిన అవసరం లేదు, పదవీ విరమణ పొందిన సాధారణ పర్యవేక్షణ అధికారులను తాత్కాలిక నియామకానికి పిలవడానికి జనరల్ సూపరింటెండెంట్ల బోర్డుకు అధికారం ఉంది. (305.3–305.5, 900.1)

## I.సాధారణ పర్యవేక్షణ అధికారుల సమాలోచన సభ

**315**. సాధారణ పర్యవేక్షణ అధికారులు సభ్యులకు ఒక సమాలోచన సభను, ప్రత్యేక అధికార పరిధి ఉన్న పని కలిగి ఉండటానికి ఏర్పాట్లు చేసి, వారికి కేటాయించే విధంగా నిర్వహించాలి.

**316.** ఖాళీగా ఉన్న ఉద్యోగ స్థానం. బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లలో ఖాళీ జరిగితే, సాధారణ సభ జరిగే సమావేశాల మధ్యకాలంలో, ఖాళీని భర్తీ చేయడానికి ఎన్నికలను పిలవాలనే ప్రశ్న అనేది బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లచే నిర్ణయించడమవుతుంది.బోర్డు నిర్ణయం అందిన తరువాత, ప్రధాన కార్యదర్శి జనరల్ బోర్డు సభ్యులందరికీ తెలియజేయాలి. ఎన్నిక కోసం పిలుపునిచ్చినప్పుడు, జనరల్ బోర్డ్ సభ్యులు మూడింట రెండు వంతుల ఓటుతో ఎన్నుకోవాలి, తదుపరి సాధారణ సభ తుది వాయిదా తరువాత 30 రోజుల వరకు, వారసుడుని ఎన్నుకోని అర్హత పొందే వరకు సాధారణ పర్యవేక్షణ అధికారి విధులను నిర్వర్తించడానికి నజరేన్ చర్చి పెద్దను ఎన్నుకోవాలి. (25.4, 305.2)

**316.1**. ప్రధాన కార్యదర్శి బ్యాలెట్ ఫలితాన్ని బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లకు నివేదించాలి, ఆ తరవాత బ్యాలెట్ ఫలితాలను ప్రకటించాలి.

**317**. బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల విధులు ఈ విధంగా ఉండాలి:

**317.1**. గ్లోబల్ చర్చ్ ఆఫ్ ద నజరేన్ అన్ని జిల్లాలకు, ఏజెన్సీలకు, పరిచర్య శాఖలకు వేదాంత విద్యను అందిస్తూ, పర్యవేక్షణ, మార్గదర్శకత్వం, సాధారణ సంఘానికి ప్రేరణ, నాయకత్వానికి తగిన శ్రద్ధను కలుగచేస్తారు.

**317.2**. గ్లోబల్ మిషన్ డైరెక్టర్, సంబంధిత జాతీయ పరిపాలనా డైరెక్టర్లు లేదా ప్రాంతీయ డైరెక్టర్లతో సంప్రదించి, భౌగోళిక ప్రాంతాల కేటాయింపులో మార్పులను జనరల్ బోర్డు ఆమోదానికి అనుగుణంగా లోబడి సిఫార్సు చేస్తారు.

**317.3**. సంఘపరమైన విధానాలు, ప్రణాళికలకు సంబంధించి ప్రాధమిక అధికారాన్ని కలిగి ఉండండి. ఇతర విషయాలపై జనరల్ బోర్డ్, దాని కమిటీలుకు, ఇంకా నజరేన్ సంఘం అన్ని సమాలోచన సభలకు సలహాలను ఇవ్వండి. సాధారణ పర్యవేక్షణ అధికారుల సమాలోచన సభ వారు సాధారణ సమాలోచన సభకు, కమిటీలకు సలహాలను ఇస్తారు.మిషనరీల నియామకం కోసం జనరల్ మిషన్ కమిటీకి, గ్లోబల్ మిషన్ కమిటీ చేసిన అన్ని నామినేషన్లను సాధారణ పర్యవేక్షణ అధికారులు ఆమోదించాలి లేదా తిరస్కరించాలి..

**317.4**. జనరల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ కమిటీతో కలిసి నామినేటింగ్ కమిటీగా, సాధారణ కార్యదర్శి, మరియు సాధారణ కోశాధికారి ఎన్నిక కోసం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పేర్లను సాధారణ సమాలోచన సభకు తీసుకురావడానికి దోహదపడాలి.

**317.5**. మూడింట రెండు వంతుల ఓటుతో ప్రధాన కార్యదర్శి, జనరల్ కోశాధికారి లేదా డిపార్ట్మెంట్ డైరెక్టర్ కార్యాలయం ద్వారా ఖాళీ ప్రకటించబడుతుంది.

**317.6**. సాధారణ సభ సమావేశాల మధ్యకాలంలో జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ సభ్యత్వంలో ఏర్పడే ఖాళీలను పూరించండి, న్యాయస్థానం సభ అధ్యక్షున్ని, మరియు కార్యదర్శిని ఎన్నుకొంటారు. (305.7, 612, 902)

**317.7**. సాధారణ సభలు లేదా సాధారణ సమాలోచన సభల మధ్యంతర కాలంలో ఏదైనా ప్రత్యేక కమిషన్ లేదా కమిటీలో సంభవించే ఖాళీలను పూర్తిచేస్తారు.

**317.8**. అంతర్జాతీయ విద్యా మండలితో అనుబంధంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థల సలహాదారులుగా పనిచేయడానికి సాధారణ పర్యవేక్షణ అధికారులను నియమిస్తారు. (905)

**317.9**. ప్రపంచవ్యాప్త అధికారుల అభివృద్ధి సంస్థతో కలిసి, పరిచర్య శాఖలో పనిచేస్తున్నవారి పరిచర్యకు సంబంధించిన విధులు, అధ్యయనాలు, ఇతరత్రా పనులను గావిస్తూ సేవచేస్తున్న లే పర్సన్స్కు సంబంధించిన విశ్వసనీయతతో కూడిన అధికార పాత్రల ఏర్పాట్లును చెయ్యడం. (529–530)

**317.10**. అంతర్జాతీయ సువార్త ప్రయోజనం నిమ్మితం ప్రపంచ సువార్త నిధి కోసమైన ప్రణాళికను చేయండి, సంరక్షించండి, ప్రోత్సహించండి. బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ మరియు జనరల్ బోర్డ్ నిధుల లక్ష్యాలను స్థాపించదానికి అధికారంకలిగి, స్థానిక చర్చిల కోసం ప్రపంచ సువార్త నిధికి బాధ్యతలు చేపట్టడం. (32.5, 130, 335.7)

**317.11**. అవసరానికి తగిన విధంగామాజీ పెద్ద లేదా డీకన్‌కు ఆధార పత్రాలను తిరిగి రాయడంలో ఆమోదించడం. (539.11, 540.8, 540.12)

**318**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ చట్టాలనూ, సిద్ధాంతాలనూ అర్థీకరిచదానికి, మాన్యువల్ నందు పొందుపరచబడిన వాటికి అర్థాన్ని చెప్పదానికి జనరల్ అసెంబ్లీ అభ్యర్ధన మేరకు జనరల్ సూపరింటెండెంట్ల బోర్డుకు అధికారం ఉంది.

**319**. జిల్లా కేంద్రాల ఆమోద ప్రణాళికల కోసం జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు పరిగణించాలి.బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లచే వ్రాతపూర్వకంగా ఆమోదించబడే వరకు ప్రణాళికలు నిర్వహించబడవు. (225.12)

**320**. విడాకులు తీసుకున్న వ్యక్తుల తీర్పు విషయంలో సాధారణ పర్యవేక్షణ అధికారుల సమాలోచన సభ విచక్షణాధికారాన్ని కలిగి ఉంటుంది. (307.4, 533.3, 534.3)

**321**. జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు వారు సాధారణ పర్యవేక్షణ అధికారి యొక్క న్యాయ అధికార పరిధినిబట్టి కలిగియున్న సిఫారసుపై జిల్లా సలహా కమిటీ మూడింట రెండు వంతుల ఓటు ద్వారా దశ 1 లేదా దశ 2, దశ 3 కు సంబంధించి జిల్లాకు చెందిన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ఖాళీగా ప్రకటించవచ్చు. (209.1, 239)

**322.3** వ దశ జిల్లాను సంక్షోభంలో ప్రకటించాలని సాధారణ పర్యవేక్షణ అధికారుల సమాలోచన సభ ఆమోదించవచ్చు. (200.2, 307.9)

**323** .ప్రతి సాధారణ సమావేశాన్ని అనుసరించి, సాధారణ పర్యవేక్షణ అధికారుల సమాలోచన సభఅధికారిక విడుదల తేదీని ప్రకటించినప్పుడు, నజరేన్ చర్చి సవరించిన మాన్యువల్ తగినన్ని భాషలలో ప్రభావవంతంగా ఉంటుంది..

**324**. సాధారణ పర్యవేక్షణ అధికారుల సమాలోచన సభసంఘు సేవలో ఏదైనా చేయటానికి అధికారం కలిగి ఉంటుంది, లేకపోతే అది అందించబడదు. ఇవన్ని సాధారణసంఘు క్రమానికి అనుగుణంగా, సంఘు రాజ్యాంగానికి లోబడి ఉంటుంది.

## J. ప్రధాన కార్యదర్శి

**325**. సాధారణ సమాలోచన సభ ద్వారా అనుబంధ చట్టాలను అందించినట్లు సాధారణ సమాలోచన సభ ద్వారా ఎన్నుకోనిన ప్రధాన కార్యదర్శి, తదుపరి సర్వసభ్య సమావేశం చివరి వాయిదా వరకు అనగా అతనికి బదులుగా వచ్చే ప్రధాన కార్యదర్శి ఎన్నుకోబడి అర్హత పొందే వరకు లేదా 317.5 పేరా ప్రకారం తొలగించబడే వరకు పనిచేస్తారు. (900.2)

**325.1**. ప్రధాన కార్యదర్శి ఉద్యోగ పదవిరీత్యా సాధారణ సమాలోచన సభ సభ్యుడుగా ఉండాలి. (301)

**325.2**. సాధారణ సమాలోచన సభ సమావేశాలు జరిగే మధ్యకాలంలో ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో ఖాళీ ఏర్పడితే, పేరా 317.4 లో ఇచ్చిన విధంగా ఎన్నిక తరువాత, సాధారణ సమాలోచన సభచేత ప్రధాన కార్యదర్శి ఉద్యోగం భర్తీ చేయడం జరుగుతుంది.(335.21)

**325.3**. ప్రధాన కార్యదర్శి బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్, జనరల్ బోర్డ్‌కు అనుకూలంగా ఉండాలి.

**326**. ప్రధాన కార్యదర్శి విధులు:

**326.1**. ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రధాన కార్యదర్శి పదవిరీత్యా జనరల్ బోర్డ్, జనరల్ అసెంబ్లీ, మరియు వారి కార్యకలాపాల పత్రికను రికార్డ్ చేసి సంరక్షించాలి. (331.2)

**326.2**. సంబంధిత చర్చ్ ఆఫ్ ద నజరేన్ సాధారణ గణాంకాలను నమోదు చేస్తూ, వాటిని భద్రపరచాలి.

**326.3**. జనరల్ అసెంబ్లీకి చెందిన పత్రాలను భద్రపరచండి, ఆ పత్రాలను అతని లేదా ఆమెకు బదులుగా వచ్చే వారికి అందజేయండి.

**326.4**. జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ తీసుకున్న అన్ని శాశ్వత రికార్డులనూ, నిర్ణయాలనూ భద్రపరచండి. (614)

**326.5**. సేవకులకు సంబంధించిన ఆధారాలను దాఖలు చేయడం, ఇవ్వడం, తొలగించడం, రాజీనామా చేయడం, వారు అందుకున్నవాటిలో ఏవైనా జిల్లా ద్వారా సరైన క్రమ పద్ధతిలో మాత్రమే వాటిని పంపిణీ చేయాలి. (539–539.3, 539.8)

**326.6**. జిల్లా గణాంక పటాల లెక్కలు తనిఖీ చెయ్యడం. (220.3)

**326.7**. జిల్లాలో పరిచర్య చేయడానికి లైసెన్స్ పొందిన వ్యక్తుల రికార్డులను నిర్వహించడం.

**326.8**. జనరల్ అసెంబ్లీ సమావేశంలో జరిగిన సంగతులను గూర్చిన తీర్మాన విషయాలను ప్రతినిధులకు అందుబాటులో ఉంచడం.

**326.9**. మాన్యువల్ తాజా అనువాదాన్ని అందుబాటులో ఉంచండి.

**326.10** కార్యాలయవిధులను నెరవేర్చడానికి అవసరమైన ఏవైనా సరే నమ్మకంగా చేయండి.

**327. సంఘానికి** చెందిన చట్టపరమైన పత్రాల విషయాలలో ప్రధాన కార్యదర్శి నమ్మకంగా ఉండాలి.

**327.1**. సంఘ ఉన్నతికి, అభివృద్ధికి సంబంధించి వాటికి సంబంధించిన చారిత్రక విషయాలను సేకరించడానికి ప్రధాన కార్యదర్శికి అధికారం ఉంది. వీటికి సంబంధించిన రికార్డులూ, వాటి సామాగ్రికి సంరక్షకుడిగా ఉండాలి.

**327.2**. 913 పేరా ప్రకారం ప్రధాన కార్యదర్శి చారిత్రక ప్రదేశాలు, వాటి గుర్తులకు సంబంధించిన రిజిస్టర్‌ను జాగ్రత్తగా ఉంచాలి.

**328**. జనరల్ అసెంబ్లీ ప్రారంభానికి ముందు జనరల్ సూపరింటెండెంట్లతో కలిసిఅవసరమైన నమూనాలు, మాదిరి పత్రాలను ప్రధాన కార్యదర్శి సిద్ధం చేయాలి, వీటిలో రూల్స్ ఆఫ్ ఆర్డర్ “మాన్యువల్” పునర్విమర్శ కోసం సంక్షిప్తీకరణ, జనరల్

అసెంబ్లీ పనిని వేగవంతం చేయడానికి ఇతర విషయాలు ఉన్నాయి. వీటికి అయ్యే ఖర్చు జనరల్ అసెంబ్లీ వ్యయ నిధి నుండి అందించబడుతుంది.

**328.1**. జనరల్ అసెంబ్లీ ఎన్నుకునేంతవరకు ప్రధాన కార్యదర్శికి ఎక్కువ మంది సహాయకులు ఉండవచ్చు, లేదా, జనరల్ అసెంబ్లీ సమావేశాల మధ్యకాలంలోబోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లను నియమించవచ్చు.

## K. ప్రధాన కోశాధికారి

**329.** జనరల్ బోర్డ్ అనుబంధ చట్టాల ప్రకారం జనరల్ బోర్డ్ చేత ఎన్నుకోబడిన ప్రధాన కోశాధికారి, తదుపరి జనరల్ అసెంబ్లీ సమావేశాల తుది వరకు, అనగా అతనికి బదులుగా ప్రధాన కోశాధికారినిఎన్నుకునే వరకు లేదా అర్హత సాధించే వరకు లేదా 317.5 పేరా ప్రకారం తొలగించబడే వరకు ఆ పనిలో కొనసాగుతారు. (900.3)

**329.1**. ప్రధాన కోశాధికారి ఉద్యోగ పదవిరీత్యా సాధారణ సమాలోచన సభ సభ్యుడుగా ఉండాలి.. (301)

**329.2**. గ్లోబల్ మినిస్ట్రీ సెంటర్ ఫైనాన్షియల్ ఆఫీసుకు, ముఖ్య పర్యవేక్షణ అధికారుల బోర్డుకుజనరల్ బోర్డ్ అధికార పరిధిలోని ప్రధాన పర్యవేక్షణ అధికారికి ప్రధాన కోశాధికారి అనుకూలంగా ఉండాలి.

**330**. ప్రధాన కోశాధికారి కర్తవ్యాలు:

**330.1**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ సాధారణ ప్రయోజనాలకు చెందిన నిధులను అదుపులో ఉంచడం.

**330.2**. గ్లోబల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ కమిటీ, అంతర్జాతీయ విద్య మరియు అధికార పెద్దల అభివృద్ధి కమిటీ, గ్లోబల్ మిషన్ కమిటీ, జనరల్ బోర్డ్‌కు చెందిన ఇతర నిధులను, లేదా దాని విభాగాలకు సంబంధించి దేనినైనా; అనగా ప్రధాన కార్యదర్శుల నిధి; ఆకస్మికంగా సంభవించే పరిస్థితులకు సంబంధించిన నిధి; సాధారణ అసెంబ్లీ వ్యయ నిధి; ధార్మికమైన సంఘ నిధులు; గ్లోబల్ ఎం.వై.ఐ నిధులు; గ్లోబల్ ఎన్.ఎం.ఐ నిధులన్నింటినిస్వీకరించడమూ, వాటిని పంపిణీ చేయడం. (331.3)

**330.3**. జనరల్ బోర్డ్ నిర్దేశించినట్లునమ్మకమైన సహవాసంలోని విధుల పనితీరు కోసం ఒడంబడిక పత్రాలను ఇవ్వడం.

**330.4**. అతను లేదా ఆమె నిధులు సంరక్షణ కోసం సంఘానికి, వాటి విభాగాలకు నివేదికలు ఇవ్వడం.

**330.5**. పెట్టుబడులతో సహా చర్చ్ ఆఫ్ ద నజరేన్ కు సంబంధించిన అన్ని ఆర్థిక వార్షిక నివేదికలను ప్రధాన మండలికి సమర్పించడం. (335.12)

**330.6.** సరైన భీమా పాలసీల ద్వారా వాస్తవమైన ఆస్థి విషయంలో (రియల్ ఎస్టేట్‌లో) పెట్టుబడి పెట్టిన యాన్యుటీ ఫండ్స్‌ను (ప్రతి సంవత్సరం చెల్లించే నిర్ణిత సాలువారి సొమ్ము) రక్షించండి, మరియు అలాంటి పాలసీలను కోల్పోకుండా నిరోధించడం.

## L. ప్రధాన మండలి

**331**. చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్ ., అమెరికాలోని మిస్సౌరీ రాష్ట్ర చట్టాల ప్రకారం విలీనమైన ఒక లాభాపేక్షలేని సంస్థ. 332.1 333.5 పేరాగ్రాఫ్లలో అందించిన విధంగా నియామికం చేయబడిన వ్యక్తుల నుండి జనరల్ అసెంబ్లీ బ్యాలెట్ ద్వారా ఎన్నుకోబడే సభ్యులతో జనరల్ బోర్డు ఉంటుంది. సంఘ ప్రాంతానికి ప్రతినిధిగా జనరల్ బోర్డ్ సభ్యునిగా ఎన్నుకోబడాలంటే, ఆ ప్రాంతంలోని నివాసంతో పాటు ఆ ప్రాంతంలోని స్థానిక సంఘ సభ్యునిగా ఉండాలి. (305.6, 334)

**331.1**. ద చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., లో ఉద్యోగి అయి జనరల్ బోర్డ్‌లో సభ్యుడిగా ఉండాలి లేకపోతే జనరల్ బోర్డు ఎన్నికలకు ఎవరూ అర్హులు కాదు.ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్ నుండి ఆర్థిక రాయితీని పొందే విద్యా సంస్థలతో ఉన్న సహా సంస్థలు, సాధారణ సంఘం నుండి నిర్వహణ నిధులను స్వీకరించే జిల్లాలు లేదా ఇతర సంస్థల నుండి వచ్చిన వ్యక్తులు కూడా అనర్హులు.

**331.2**. ప్రధాన కార్యదర్శి ద చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్, మరియు జనరల్ బోర్డుకు అధికారరీత్య కార్యదర్శిగా ఉండాలి.

**331.3**. ప్రధాన కోశాధికారి ద చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్, మరియు జనరల్ బోర్డుకు అధికారరీత్య కోశాధికారిగా ఉండాలి.జనరల్ బోర్డ్ కూడా ది చర్చ్ ఆఫ్ ద నజరేన్ విభాగం. (330.2)

**332**. జనరల్ బోర్డు కోసం నియామకాలు ఇక్కడే సిద్దపరచడం జరుగుతుంది:

**332.1**. సర్వసభ్య సమావేశానికి ప్రతినిధులు ఎన్నుకోబడిన తరువాత, ప్రతి దశ 3 జిల్లా ప్రతినిధులు ఈ క్రింది పద్ధతిలో జనరల్ బోర్డుకు నామినేషన్ కోసం అభ్యర్థులను ఎన్నుకుంటారు. ప్రతి దశ 3 జిల్లాలో ఇద్దరు కేటాయించిన సేవకులు, మరియు ఇద్దరు సాధారణ సేవకులు (లైపర్సన్) పేర్లు ఉండవచ్చు. అభ్యర్ధత్వం కోసం పేర్లను ఎన్నుకోవడంలో నియామకపు జిల్లా బహుళ సాంస్కృతిక కూర్పును పరిగణించాలి. ప్రాంతీయ సలహా మండలిని కలిగి ఉన్న ప్రాంతాల కోసం, ఈ అభ్యర్థుల పేర్లు మొదట జాతీయ బోర్డుకి, ఆ తరువాత ప్రాంతీయ సలహా మండలికి పంపడం జరుగుతుంది, ఇది ప్రతి సభ్యుని పేర్లు సంఖ్యను మూడుకు తగ్గించవచ్చు.ఆ తరువాత ప్రతి ప్రాంతం నుండి జనరల్ అసెంబ్లీ ప్రతినిధుల ప్రదర్శన నిమ్మితం బ్యాలెట్లలో ఉంచడానికి పేర్లు వెంటనే ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి పంపడం జరుగుతుంది. (205.23)

**332.2**. ప్రతి ప్రాంతం నుండి జనరల్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా నుండి ఈ క్రింది విధంగా జనరల్ అసెంబ్లీకి నామినేట్ చేస్తారు:

100,000 లేదా అంతకంటే తక్కువ సభ్యులతో ఉన్న ప్రతి ప్రాంతం ఒక పరిచారకున్ని, ఒక సాధరణ సేవకున్ని (లైపర్సన్) నామినేట్ చేస్తారు; అలాగే ఒక ప్రాంతంలో100,000 దాటి200,000 మందికి సభ్యులుగా ఇద్దరు నియమించబడిన పరిచారకులు, ఒక జిల్లా పర్యవేక్షణ అధికారి, ఒక కాపరి లేదా సువార్తికునితో పాటుగా ఇద్దరు సాధారణ సేవకులు నామినేట్ చేస్తారు; మరియు 200,000మంది సభ్యులు దాటిన ప్రాంతాలకు ఒక అదనపు సాధారణ సేవకున్ని, మరి అదనంగా కేటాయించిన సేవకున్ని ఈ క్రింది నిబంధనలతో నియమిస్తారు:

200,000 మంది పూర్తి సభ్యుల కంటే ఎక్కువ సభ్యత్వం ఉన్న ప్రాంతాలలో, కేటాయించిన ఒక సేవకుడైన కాపరి లేదా సువార్తికుడు; జిల్లా పర్యవేక్షణ అధికారి; మరియు నియమించిన మరో ఇతర విభానికి చెందిన సేవకుడైన ఉండవచ్చు. జనరల్ బోర్డులో ఏ జిల్లాకు ఇద్దరు సభ్యులకు మించి అర్హత ఉండదు, మరియు ఏ ప్రాంతానికి ఆరుగురు కంటే ఎక్కువ మంది సభ్యులకు అర్హాత ఉండదు (సంస్థాగత

ప్రతినిధులు, ఎం.ఎం.ఐ; ఎం.వై.ఐ సభ్యులను మినహాయించి). ఒక ప్రాంతంలోని ఇతర జిల్లాల అభ్యర్థుల కంటే ఒక జిల్లా నుండి ఇద్దరు అభ్యర్థులు ఎక్కువ ఓట్లు పొందినప్పుడు, మరొక జిల్లాలో తదుపరి అత్యధిక ఓట్లు పొందిన వారిని ఈ ప్రాంతం నుండి నామినీలుగా ఎన్నుకోవాలి.ప్ర తి ప్రాంతంలో సాధారణ సేవకులూ (లైపర్సన్), పాస్టరు లేదా సువార్తికుడు ఆయా వర్గీకరణలలో అత్యధిక ఓట్లు పొందిన జిల్లా పర్యవేక్షణ అధికారి జనరల్ అసెంబ్లీకి మెజారిటీ ఓటు ద్వారా నామినేట్ చేయబడతారు. ఆరుగురు సభ్యులను ఎన్నుకోవలసిన పెద్ద ప్రాంతాల సందర్భంలో, సాధారణ సేవకుడు (లైపర్సన్), ఇంకా అత్యధిక ఓట్లను పొందిన కేటాయించిన సేవకుడు అదనపు ప్రతినిధులుగా ఉంటారు.ఎన్నుకోబడిన ప్రతినిధులలో ఎక్కువమంది జనరల్ అసెంబ్లీకి హాజరుకాకుండా నిరోధించవచ్చని ప్రాంతీయ సలహా మండలి నిర్ణయిస్తే, ఓటింగ్ సాధారణ సమాలోచన సభ ప్రారంభానికి ఆరు నెలల ముందు పోస్టల్ లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా ప్రాంతీయ సభ్యుల ఓటింగ్ నిర్వహించబడుతుంది. జనరల్ అసెంబ్లీకి జనరల్ బోర్డ్ సభ్యులకు సంబంధించిన ఈ పోస్టల్ లేదా ఎలక్ట్రానిక్ నామినేషన్ జరిగే నిర్దిష్ట ప్రక్రియను ప్రాంతీయ సలహా మండలి ప్రతిపాదించింది, దీనిని అమలు చేయడానికి ముందుగా ఆమోదం కోసం ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి సమర్పించడం జరుగుతుంది. (305.6, 901)

**332.3**. అంతర్జాతీయ విద్యా మండలి జనరల్ అసెంబ్లీకి విద్యా సంస్థల నుండి నలుగురు వ్యక్తులనూ, ఇద్దరు నియమితులైన సేవకులనూ, ఇద్దరు సాధారణ సేవకులను ఎన్నికలకు నిలబడాలి. వారిలో జనరల్ అసెంబ్లీ ఇద్దరు ప్రతినిధులనూ, ఒక నియమించిన సేవకున్ని, ఒక సాధారణ సేవకున్ని జనరల్ బోర్డు కోసం ఎన్నుకోవడం జరుగుతుంది. (331.1)

**332.4**. ఎన్.వై.ఐ అంతర్జాతీయ సభ, ఎన్.వై.ఐ అంతర్జాతీయ సభ క్రొత్త అధ్యక్షున్ని ఎన్నికలకు నిలబెడుతుంది. కొత్తగా ఎన్నికైన అద్యక్షుడు జనరల్ బోర్డ్‌కు సేవ చేయలేకపోతే, ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్ సభ్యులు ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్ నుండి ఒక సభ్యుడిని ప్రతిపాదిస్తుంది. (343.4)

**332.5**. ఎన్.ఎం.ఐ గ్లోబల్ కౌన్సిల్, ఎన్.ఎం.ఐ గ్లోబల్ కౌన్సిల్ కి సంబంధించి ఒక సభ్యుడిని జనరల్ అసెంబ్లీ ఎన్నికలకు నిలబెడుతుంది. జనరల్ బోర్డ్ కోసం జనరల్ అసెంబ్లీ ఒక ప్రతినిధిని ఎన్నుకోవాలి. (344.3)

**332.6**. ఎస్.డి.ఎం.ఐ ప్రాంతీయ సమన్వయకర్తలూ, ఎస్.డి.ఎం.ఐ గ్లోబల్ డైరెక్టర్ ఒకరిని జనరల్ అసెంబ్లీకి ప్రతిపాదించాలి. జనరల్ బోర్డ్ కోసం జనరల్ అసెంబ్లీ ఒక ప్రతినిధిని ఎన్నుకోవాలి.

**333**. జనరల్ బోర్డ్‌కు జరిగే ఎన్నికలు ఇక్కడ చెప్పిన రీతిగా ఉండాలి:

**333.1**. ఆయా ప్రాంతాలు సమర్పించిన ప్రతి అభ్యర్ధిని రహస్య ఎన్నిక (బ్యాలెట్) ద్వారా అత్యధిక మంది వేసే ఓట్ల ద్వారా "అవును" అనే ఓటుతో జనరల్ అసెంబ్లీ ఎన్నుకుంటుంది.

**333.2**. అంతర్జాతీయ విద్యా మండలి సమర్పించిన అభ్యర్థుల నుండిజనరల్ అసెంబ్లీ ఇద్దరిని ఎన్నుకుంటుంది, వారిలో ఒకరు నియమించబడిన మంత్రి, ఇంకొకరు సాధారణ సేవకుడైన ఒక లైపర్సన్.

**333.3**. ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్ సమర్పించిన అభ్యర్థుల నుండిజనరల్ అసెంబ్లీ బ్యాలెట్ ద్వారా మెజారిటీ ఓటుతో "అవును" అనే ఓటుతో ఎన్నుకోవడం జరుగుతుంది. (343.4, 903)

**333.4**. గ్లోబల్ కౌన్సిల్ ఆఫ్ ఎన్.ఎం.ఐ. సమర్పించిన అభ్యర్థుల నుండిజనరల్ అసెంబ్లీ బ్యాలెట్ ద్వారా అత్యధిక మంది చేత "అవును" అనే ఓటుతో ఎన్నుకోవడం జరుగుతుంది.(344.3, 904)

**333.5**. ప్రాంతీయ ఎస్.డి.ఎం.ఐ. సమన్వయకర్తలూ, వారితో పాటు ఎన్.ఎం.ఐ. గ్లోబల్ డైరెక్టర్ సమర్పించినఅభ్యర్థుల నుండి జనరల్ అసెంబ్లీ బ్యాలెట్ ద్వారా మెజారిటీ "అవును" ఓటుతో ఎన్నుకోవడం జరుగుతుంది. (332.6)

**334**. జనరల్ బోర్డ్ సభ్యులు తదుపరి సర్వసభ్య సమావేశం ముగిసే వరకు అనగా వారి పదవులలో అర్హతనొందిన వేరొకరిని ఎన్నుకొని భర్తీ చేసే వరకు పదవిలో ఉంటారు.ఒకవేళ జనరల్ బోర్డ్ సభ్యుడు తన సంఘ సభ్యత్వాన్ని, లేదా అతను లేదా ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న నివాసిస్తున్న ప్రాంతం నుండి తరలించవలసి వస్తే, లేదా ఒక సేవకుడు ఎన్నికైన తరువాత ఆ సేవకునికి కేటాయించిన వర్గం నుండి మారితే, లేదా ఒక సేవకున్ని నియమించకపోతే, లేదా ఒక సాధారణ సేవకుడు (లైపర్సన్) ఒక జిల్లా పరిచారకునిగా లైసెన్స్‌ను అభ్యర్థిస్తే, అతను లేదా ఆమె

కలిగియున్న సభ్యత్వం వెంటనే రద్దు చేయడం జరుగుతుంది. అలా సృష్టించిన ఖాళీ వెంటనే భర్తీ చేయడం జరుగుతుంది. (331)

**334.1**. జనరల్ బోర్డ్ సభ్యత్వంలో ఏర్పడే ఖాళీలూ, దాని కమిటీలు కూడా జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు నామినేషన్‌పై నింపాలి, దానిని వారు ప్రధాన కార్యదర్శికి సమర్పించాలి, ప్రాంతీయ ప్రాతినిధ్యం కోసం జిల్లా సలహాదారుల నుండి అర్హత ఉన్న ఇద్దరు వ్యక్తుల పేర్లు, ఖాళీగా ఉన్న ప్రాంతంలోని జిల్లాల బోర్డులు ఒకదానిని మెజారిటీ ఓటుతో ఎన్నుకుంటాయి, ప్రతి దశ 2, మరియు 3 వ దశ జిల్లా సలహా బోర్డు ఒక ఓటుకు అర్హత కలిగియుంటాయి. విద్యా ప్రాతినిధ్యం కోసం, మెజారిటీ ఓటుతో ఒకరిని ఎన్నుకోవటానికి అభ్యర్థులను జనరల్ బోర్డ్‌కు సమర్పించాలి. ఎన్.వై.ఐ నుండి ప్రాతినిధ్యం కోసంమెజారిటీ ఓటుతో ఒకరిని ఎన్నుకోవటానికి ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్‌కు అభ్యర్థులను సమర్పించడం జరుగుతుంది. ఎన్.ఎం.ఐ నుండి ప్రాతినిధ్యం కోసం, అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి ఎన్.ఎం.ఐ గ్లోబల్ కౌన్సిల్ కు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ కమిటీ నుండి అభ్యర్థుల పేర్లను సమర్పించడం జరుగుతుంది, మరియు ఎన్.ఎం.ఐ ఎన్ గ్లోబల్ కౌన్సిల్ కు మెజారిటీ ఓటుతో ఒకరిని ఎన్నుకోవటానికి జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు ఆమోదంతో జరుగుతుంది. ఎస్.డి.ఎం.ఐ నుండి ప్రాతినిధ్యం వహించేందుకు, మెజారిటీ ఓటుతో ఒకరిని ఎన్నుకోవటానికి అభ్యర్థులను జనరల్ బోర్డ్‌కు సమర్పించాలి. (332.3–332.6)

**335.** జనరల్ బోర్డు విధులు. ది చర్చ్ ఆఫ్ ద నజరేన్ యొక్క జనరల్ బోర్డ్, ఇన్ కార్పోరేషన్., డైరెక్టర్ల బోర్డుగా పనిచేస్తుంది. మతపరమైన విధానాలూ, ప్రణాళికలకు సంబంధించి ప్రాథమిక అధికారాన్ని కలిగి ఉంటుంది.జాతీయ, ప్రాంతీయ, జిల్లాల, స్థానిక సంస్థలు అన్ని కూడా చర్చ్ ఆఫ్ ద నజరేన్ లక్ష్యాన్ని నెరవేర్చాలని జనరల్ బోర్డ్ ప్రోత్సహిస్తుంది, మరి ఆశిస్తుంది, ఇది వెస్లియన్ సంప్రదాయంలో ఉన్న క్రైస్తవ పవిత్రతను దేశాలన్నిటిలో క్రీస్తును పోలిన శిష్యులను చేసి ప్రచారం చేయడం ద్వారా సులభతరం చేస్తుంది.ఇది ప్రతి దేశం, ప్రాంతంలోని ప్రపంచ సంఘ పురోగతి. జనరల్ అసెంబ్లీ ఇచ్చిన సూచనలకు లోబడి, ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., అన్ని కమిటీల ఆర్థిక, భౌతిక వ్యవహారాలను జనరల్ బోర్డు ప్రోత్సహిస్తుంది.ఇది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., అన్ని కార్యకలాపాల ద్వారా, కార్యకలాపాలన్నిటిలో ఏకీకృత విధానాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా

రాజ్యాంగ కమిటీల ప్రణాళికలూ, కార్యకలాపాలను సమన్వయ పరచడం, పరస్పర సంబంధం కలిగియుండేలా ఏకీకృతం చేస్తుంది. ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్.,కు చట్టబద్ధంగా సంబంధించి అన్ని విభాగాలనూ, అన్ని సంస్థల ఖాతాలకు సంబంధించి ప్రత్యక్ష లెక్కల గణాంకాలు చేసే అధికారం కలిగి ఉంటుంది. ఇది ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్.,కు సంబంధించిన వ్యాపార, పరిపాలనా వ్యవహారాలను నిర్దేశిస్తుంది. అంతేకాదు దాని విభాగాలూ, సంస్థలన్నీ చట్టబద్ధంగా ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., చెందినవి. ఈ విభాగాలు, సంస్థలుజనరల్ బోర్డు సలహాలూ, సిఫారసులకు తగిన విధంగా పరిశీలనలను ఇవ్వాలి.

**335.1**. జనరల్ బోర్డుకు ఏదైనా కొనుగోలు, స్వంతం చేసుకోవడం, పట్టుకోవడం, నిర్వహించడం, తనఖా పెట్టడం, అమ్మడం, తెలియజేయడం, దానం చేసే అధికారం ఉంటుంది. లేదా సొంతమైనట్టి, లేక వ్యక్తిగతమైన ఆస్తి వంటి రెండింటినీ సంపాదించడం, రద్దు చేయడం, పారవేయడం, విక్రయించడం, రూపొందించడం, స్వాధీనం చేసుకోవడం, విరాళం ఇవ్వడం, లేదా ఏదైనా ప్రయోజనం కోసం నమ్మకంతో, లేదా ప్రయోజనాల అమలులో చట్టబద్ధమైన రుణాలు తీసుకోవటానికి ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., కు అధికారం ఉంది.

**335.2**. జనరల్ బోర్డ్ 316 మరియు 305.2 పేరాలు ప్రకారం జనరల్ సూపరింటెండెంట్ల బోర్డులో ఖాళీని భర్తీ చేయాలి.

**335.3**. జనరల్ అసెంబ్లీ తుది వాయిదాకు ముందు లేదా వెంటనే జనరల్ బోర్డ్ సమావేశమవుతుంది. అధికారులనూ, కమిటీలను, సభ్యులను ఎన్నుకోవడమూ దాని అధికరణాలూ, ఉప చట్టాల ప్రకారంనాలుగు సంవత్సారాల పాటు సేవ చేయడానికి, వారి తరువాత వారికి బదులుగా ఆ పదవులలోవారసులను ఎన్నుకోనెంత వరకు నిర్వహించాలి. జనరల్ సూపరింటెండెంట్లు జనరల్ బోర్డు సమావేశాలకు అధ్యక్షత వహించాలి.

**335.4**. సమావేశాలు.జనరల్ బోర్డు కనీసం మూడుసార్లు జనరల్ అసెంబ్లీ సమావేశాల మధ్యలో కలుసుకొంటారు. బోర్డు నియమ నిబంధనల చేత చెప్పబడిన సమయం, స్థలం నందు కలుసుకొంటారు. జనరల్ బోర్డు, దాని కమిటీకు

సంబంధించిన ఉన్నతమైన ప్రమాణాలకు సరిపడిన ప్రకారం క్రమమైన లేక ప్రత్యేక సమావేశం స్థలం, తారీకు, గంట ఏకగ్రీవంగా స్వీకరించబడుతుంది.

**335.5**. జనరల్ బోర్డు ప్రత్యేక సమావేశాలకు బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లు, అధ్యక్షుడు, లేదా కార్యదర్శి పిలవడం జరుగుతుంది.

**335.6.** ప్రపంచ సౌవార్తీకరణ నిధులు. చర్చ్ ఆఫ్ నజరేన్ కు సంబంధించిన ప్రతి స్థానిక సంఘం "ప్రపంచ దేశాలలో క్రీస్తును పోలిన శిష్యులను" చేసే ప్రయత్నంలో భాగమై ఉంది. ప్రపంచ సౌవార్తీకరణ నిధులుసాధారణ మిషనుకు సంబంధించిన కార్యకలాపాలనిర్వహణకు, వాటి ప్రచారం కోసం సంస్థ ద్వారా ఉపయోగించడం జరుగుతుంది. సాధారణ సంఘానికి కావలసిన వార్షిక బడ్జెట్లు వాటి సహకారం అంచనాలపై ఆధారపడి ఉంటాయి, సాధారణ సంఘ సంబంధిత విభాగాలూ, ఏజెన్సీల నుండి పెట్టుబడిగా పెట్టిన వాటిని ఆర్థిక నివేదికలను ప్రధాన కోశాధికారి పరిశీలించడం జరుగుతుంది. ఎప్పటికప్పుడు, జనరల్ బోర్డ్ ప్రపంచ సౌవార్తీకరణ నిధి నుండి ప్రతి విభాగానికి కేటాయించాల్సిన మొత్తాన్ని నిర్ణయిస్తుంది.

**335.7.** స్థానిక సంఘాలకు ప్రపంచ సౌవార్తీకరణ నిధికి నిధుల లక్ష్యాలూ, బాధ్యతలను ఏర్పాటు చేయడానికి జనరల్ బోర్డ్, మరియు బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లకు అధికారమూ, సాధికారిత ఉంది. (130, 317.10)

**335.8**. ఏదైనా విభాగం కోరిన ద్రవ్యపు మొత్తాన్ని పెంచడానికి లేదా తగ్గించడానికి జనరల్ బోర్డ్కు అధికారం ఉంటుంది. జనరల్ అసెంబ్లీ స్వీకరించిన ఆర్థికపరమైన అంశాలు జనరల్ బోర్డ్కు సూచించబడతాయి, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులతో ఏదైనా సంస్థ వార్షిక కేటాయింపు అనులోమానుపాతంలో సర్దుబాటు చేయడానికి అధికారం కలిగి ఉంటుంది, లేదా సంఘానికి సంబంధించిన మొత్తం ఆర్థిక నిబద్ధతకు అనుగుణంగా సంఘ యంత్రాంగంపై అధికారం కలిగియుంటుంది.

**335.9.** నజరేన్ థియోలాజికల్ సెమినరీ (యు.ఎస్.ఎ) కోసం వరల్డ్ ఎవాంజెలిజం ఫండ్ నుండి కేటాయింపులను జనరల్ బోర్డు ఆమోదించాలి. మరియు నజరేన్ బైబిల్ కాలేజ్ (యు.ఎస్.ఎ) నిధుల లభ్యతకు అనుగుణంగా మంచిది అని భావించవచ్చు.

**335.10**. జనరల్ బోర్డ్ ఏటా సమీక్షించి జీతాలలో తగిన సర్దుబాట్లు, మరియు జనరల్ అసెంబ్లీల మధ్యకాలంలో సాధారణ సూపరింటెండెంట్ల సంబంధిత ప్రయోజనాలు చేయాలి.

**335.11**. నివేదికలు.జనరల్ బోర్డ్ క్రమంగా జరిగే సమావేశంలో, ఆర్థిక నివేదికతో సహా గత సంవత్సరానికి సంబంధించి విభాగాల కార్యకలాపాలను గూర్చిన వివరణాత్మక నివేదికను అందుకుంటుంది. ప్రతి విభాగం తరువాతి సంవత్సరానికి ప్రతిపాదిత ఆదాయ వ్యయాల వివరణను (బడ్జెట్‌ను) కూడా సమర్పించాలి.

**335.12**. సాధారణ కోశాధికారి ఏటా జనరల్ బోర్డ్‌కు విశ్వసనీయ నిధులు, పెట్టుబడులతో సహా గత సంవత్సరంలో అతను లేదా ఆమె సంరక్షకుడిగా ఉన్న అన్ని నిధులకు సంబంధించిన రసీదులూ, పంపిణీలను గూర్చి, ట్రస్ట్ ఫండ్స్, పెట్టుబడులతో పాటుది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., విభాగాల బడ్జెట్లలో చేర్చని నిధులను తరువాతి సంవత్సరానికి, ప్రతిపాదిత వ్యయాల ప్రకటనతో పాటు వివరణాత్మకమైన ఆర్థిక నివేదికను సమర్పించాలి. అధికారిక విధులకు సంబంధించి నమ్మకమైన పనితీరు కోసం ప్రధాన కోశాధికారి జనరల్ బోర్డ్‌కు బాధ్యత వహించాలి. (330.5)

**335.13**. జనరల్ అసెంబ్లీ తుది వాయిదాకు ముందు లేదా వెంటనే జనరల్ బోర్డు సమావేశమవుతుంది. జనరల్ బోర్డ్ ఉప చట్టాలలో పేర్కొనిన విధంగా ఒక ప్రధానకార్యదర్శిని, ఒక ప్రధాన కోశాధికారిని ఎన్నుకోవాలి, వారు తదుపరి జనరల్ అసెంబ్లీ తుది వాయిదా వరకు, అనగా వారికి బదులుగా వారి తరువాత అర్హత సాధించి ఎన్నుకొనే వారు వచ్చే వరకు పదవిలో కొనసాగుతారు.

**335.14**. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న జనరల్ బోర్డ్ సభ్యులు, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్రతి ఒక సభ్యునితో కూడిన బోర్డ్ ఆఫ్ పెన్షన్స్ అండ్ బెనిఫిట్స్ యు.ఎస్.ఎ ని ఎన్నుకోవాలి.బోర్డ్ ఆఫ్ పెన్షన్స్ అండ్ బెనిఫిట్స్ యు.ఎస్.ఎ ఉప చట్టాలు అందించినట్లు, నామినేషన్లను బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ కు సమర్పించాలి.(337)

**335.15**. జనరల్ బోర్డ్ వారు ప్రతి జనరల్ అసెంబ్లీని అనుసరించి నజరేన్ పబ్లిషింగ్ హౌస్ బోర్డ్‌ను ఎన్నుకుంటుంది, వారు తదుపరి జనరల్ అసెంబ్లీని వాయిదా వేసే వరకు అనగా వారి తరువాత ఎన్నుకోబడి అర్హత సాధించిన వారు వచ్చే వరకు ఆ పనిలో కొనసాగుతారు.

**335.16**. ఒక నిర్దిష్ట ప్రాంతం/దేశాన్ని మాత్రమే ప్రభావితం చేసే జనరల్ బోర్డ్ ఎజెండా అంశం జనరల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల ఆమోదం మీద, స్థానిక సమావేశంలో జరిగిన ప్రాంతం/దేశం గూర్చి జనరల్ బోర్డు సభ్యులకు సూచించడం జరుగుతుంది.

**335.17**. జనరల్ బోర్డ్ అనేది జనరల్ అసెంబ్లీ లేదా జనరల్ బోర్డ్ చేత అధికారం పొంది ఏర్పాటైన అధికార వర్గం ఏదైనా, లేదా కమిటీ కొన్ని విభాగాలు, లేదా మొత్తంగా బోర్డుతో సంబంధం కలిగి ఉంటుంది. దీని కొరకు పనిని, బాధ్యతలను, బడ్జెట్‌ను కేటాయించాలి.

**335.18**. శాఖపరమైన డైరెక్టర్లు (Department Directors).జనరల్ బోర్డ్ కు సంబంధించి ఉపచట్టాలు జనరల్ బోర్డ్ పాలసీ మాన్యువల్‌లో పేర్కొన్న విధానాలకు అనుగుణంగా చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., డిపార్ట్మెంట్ డైరెక్టర్లను ఎన్నుకోవాలి, తరువాతి సర్వసభ్య సమావేశం చివరి వాయిదా వచ్చే వరకు అనగా వారికి బదులుగా వారసులను ఎన్నుకొని అర్హత సాధించే వరకు తప్ప కార్యాలయం నుండి తొలగించడం జరగదు. (317.5)

**335.19**. డిపార్ట్మెంట్ డైరెక్టర్లను ఈ క్రింది విధానాల ప్రకారం ప్రతిపాదించాలి: ప్రస్తుత డైరెక్టర్ ఉంటే, నామినేటింగ్ కమిటీ "అవును" లేదా "లేదు" ఓటును సిఫారసు చేయవచ్చు లేదా ఎక్కువ మంది అభ్యర్థులను సిఫారసు చేయవచ్చు.ఈ కార్యాలయలలో సమర్థులైన అభ్యర్థుల కోసం ఉపచట్టాలను అనుసరించి బైలాస్ అందించిన అన్వేషణ బృందంచే నిర్వహించబడుతుంది.ఈ కమిటీ రెండు లేదా అంతకంటే ఎక్కువ పేర్లను నామినేటింగ్ కమిటీవారి సిఫారసు కోసం, సహేతుకమైన హేతుబద్ధతతో పేర్కోవడం జరుగుతుంది.

**335.20**. శాసనాలను అమలుపరచే అధికారుల వేతనాలు (Executives' Salaries).జనరల్ బోర్డు వారు "పనితీరు మూల్యాంకనం" ను ఏర్పాటు చేస్తుంది.

దానిలో విభాగాల డైరెక్టరు, పరిచర్య/సేవ డైరెక్టర్లు ఉంటారు. బాధ్యత, యోగ్యతలను గుర్తిస్తూ వేతన పట్టికను తయారు చేస్తారు. జనరల్ బోర్డు ప్రతీ ఏటా సమీక్షిస్తారు, విభాగాల డైరెక్టర్లకు, ఇతర అధికారుల వేతనాలను ఆమోదిస్తారు. వారు జనరల్ బోర్డు ద్వారా ఎన్నికచేయ్యబడిన వారు, అధీకృతం చెయ్యబడినవారు.

**335.21.** జనరల్ బోర్డు లేక జనరల్ అసెంబ్లీ మధ్యంతర సమావేశాలలో జనరల్ బోర్డు నియమనిబంధనలలో అందించిన నియామకాలు, 317.4 పేరా ప్రకారం 335.13, 335.18 పేరాలలో నమోదు చేసిన కార్యాలయాలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేస్తారు. జనరల్ అసెంబ్లీ, జనరల్ బోర్డు లేక వాటి కమిటీల ఏర్పడిన ఇతర కార్యనిర్వాహక బాధ్యతలు భర్తీ చేస్తారు.

**336.** అధికారులందరి పదవీ విరమణ, 335.13, 335.18 పేరాలలో నమోదు చెయ్యబడిన ఇతర డైరెక్టరు ఎవరైనాగానీ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఇంక్ చేత నియమించబడిన ఏదైనా సంస్థ వారి 70 సంవత్సరాల జన్మదినం తరువాత జరిగే జనరల్ బోర్డు సమావేశంలో జరుగుతుంది. ఖాళీలు ఉన్నట్లయితే మాన్యువల్ విధానాల ప్రకారం పూర్తి చేస్తారు.

## M. పించెను పథకం

**337**. ప్రతి సంఘానికి సంబంధించిన పించెను పథకం విశ్వసనీయ బాధ్యతతో పెన్షన్ బోర్డు లేదా దానికి సరిపడ సమానమైన అధికారం కలిగిన సంస్థ ఉండాలి. సంస్థాగత, జిల్లా, బహుళ జిల్లాలు, జాతీయ, ప్రాంతీయ లేదా బహుళజాతి స్థాయిలలో పీంఛను పథకాన్ని వర్తింప చేయవచ్చు. (335.14)

**337.1.** జనరల్ బోర్డు ప్రపంచవ్యాప్తంగా పించెను కార్యక్రమాలకు సంబంధించిన సూచించిన మార్గదర్శకాలను ఏర్పాటు చేసి, నిర్వహించాలి. నష్టం లేదా ఆర్థిక మాంద్యం నుండి ఏ పెన్షన్ ప్రణాళికకు జనరల్ బోర్డు హామీ ఇవ్వదు. ఏదైనా పెన్షన్ ప్లాన్ నుండి వచ్చిన వ్యక్తికి డబ్బు చెల్లించటానికి జనరల్ బోర్డు హామీ ఇవ్వదు, మరియు ఏదైనా పెన్షన్ ప్లాన్ యొక్క ఫండ్ ఫండింగ్ విషయంలో బాధ్యత వహించదు. (32.5)

**337.2**. అన్ని పెన్షన్ ప్రణాళికలు అభ్యర్థించిన నమూనాలోనూ, నిర్దిష్టమైన రూపంలోనూ పెన్షన్లు మరియు బెనిఫిట్స్ ఇంటర్నేషనల్ ద్వారా వార్షిక నివేదికను జనరల్ బోర్డ్‌కు సమర్పించాలి. (32.5)

## N.ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., అనుబంధ సంస్థలు.

**338**. ద చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్ అనుబంధ సంస్థలు ఈ క్రింది సూత్రాల ప్రకారం నిర్వహించడం జరుగుతుంది, మరియు ఏర్పాటు చేయడం జరుగుతుంది:

a. ఒంటరి సభ్యుడు

   i. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో విలీనం చేసిన అన్ని అనుబంధ సంస్థల ప్రత్యేకమైన విభాగం "ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్."

b. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యత్వం

   1 కూర్పు: ప్రతి సంస్థ దాని అవసరాలూ, దాని ప్రయోజనాలకు అనుగుణంగా తగిన సంఖ్యలో డైరెక్టర్లను నిర్ణయిస్తుంది. కనీస అవసరాలు:

   1. బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ యొక్క ఒక డైరెక్టర్ ఎక్స్–అఫిషియో సభ్యుడు.

   2. 2.బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ నియమించిన ఒక పై పదవిలో ఉన్న సీనియర్ సంఘ సిబ్బంది.

   ii. కార్పొరేషనుకు సంబంధించిన ఇతర డైరెక్టర్లతో సంప్రదించి డైరెక్టర్లందరినీ జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు నామినేట్ చేయాలి.

   iii. డైరెక్టర్లందరినీ బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ ఎన్నుకోవాలి. ప్రత్యేక విభాగం తరపున వారి వారసులుగా వారి తరువాత ఎన్నుకొని అర్హత సాధించే వారు వచ్చే వరకు వారు పదవిలో ఉంటారు.

   iv. తొలగింపు: బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల ఓటు ద్వారా ప్రత్యేక విభాగం తరుపున ప్రత్యేక పిలుపు మేర ఒకటి లేదా

అంతకంటే ఎక్కువ మంది డైరెక్టర్లును ఏదైనా కారణంతో లేదా కారణం లేకుండా గాని ఎప్పుడైనా తొలగించవచ్చు.

c. అధికారులూ, శాసనాలను అమలుపరచే అధికారులు: ఉపచట్టాలు ప్రకారం ప్రతి వాస్తవికతను బట్టి అధికారుల సంఖ్య, వారి బిరుదులు నిర్ణయించడం జరుగుతుంది.

d. కార్పొరేషన్ సమావేశాలు (చట్టబద్దమైన సమావేశాలు):

  i. ప్రత్యేక విభాగపు సమావేశాలనేవి ఎప్పటికప్పుడు ప్రత్యేక విభాగం నిర్ణయించిన తేదీ, నిర్ణయించిన ప్రదేశంలో జరుగుతాయి(ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్.).

  ii. డైరెక్టర్ల సమావేశాలు కార్పొరేషన్ అభీష్టానుసారం జరుగుతాయి.

e. కార్పొరేషన్ అధికారులు: అనుబంధ బైలాకు అనుగుణంగా ఎంపిక చేయడమూ, తొలగించడం జరుగుతుంది.

f. ఆర్థిక సంవత్సరం: అన్ని అనుబంధ సంస్థలు ది చర్చ్ ఆఫ్ ద నజరేన్, ఇన్ కార్పోరేషన్., యొక్క ఆర్థిక సంవత్సరానికి సమానమైన ఆర్థిక సంవత్సరాన్ని స్వీకరించాలి.

g. రద్దు: కార్పొరేషన్ రద్దు అయిన తరువాత, దాని ఆస్తులన్నీ ప్రత్యేక విభాగానికి బదిలీ చేయడమవుతుంది.

h. సంఘు నిర్మాణానికి సంబంధించిన అధికరణాలూ, నిబంధనలు:

  i. ప్రత్యేక విభాగం అనేది జనరల్ బోర్డ్ యొక్క మూడింట రెండు వంతుల ఓటు ద్వారా అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయవచ్చు. సంఘు నిర్మాణానికి సంబంధించిన అధికరణాలూ, నిబంధనలు ప్రత్యేక విభాగానికి చెందినజనరల్ బోర్డు ఆమోదానికి లోబడి ఉంటాయి.

  ii. కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు మూడింట రెండు వంతుల ఓటు ద్వారా సవరణలు ప్రతిపాదించడమవుతుంది. అవి ప్రత్యేక విభాగానికి చెందిన జనరల్ బోర్డు ఆమోదానికి లోబడి ఉంటాయి.

## O.నజరేన్ పబ్లిషింగ్ హౌస్

**339**. నజరేన్ పబ్లిషింగ్ హౌస్ లక్ష్యం ప్రచురించడం లేదా వస్తువులు ఉత్పత్తి చేయడమూ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రయోజనం కోసం సంతృప్తికరంగా నిర్వహించడమూ, మరియు ఇతర క్రైస్తవ విపణులు చర్చిమిషన్‌కు అనుగుణంగా ఉండేలా చూడడం. మరియు చర్చ్ ఆఫ్ ద నజరేన్ దాని అనుబంధ సంస్థలు ఉపయోగించిన మీడియా ఆస్తులను రక్షించి, వాటిని నిర్వహించేందుకు చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఈ ప్రాధమిక బాధ్యతలను నజరేన్ పబ్లిషింగ్ హౌస్ కు అప్పగిస్తుంది.

## P. ద జనరల్ క్రిస్టియన్ యాక్షన్ కమిటీ

**340**. జనరల్ అసెంబ్లీ తరువాత, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లు జనరల్ క్రిస్టియన్ యాక్షన్ కమిటీని నియమిస్తారు, వారిలో ఒకరు ప్రధాన కార్యదర్శిగా ఉంటారు, వారు కమిటీ పనిని జనరల్ బోర్డ్‌కు నివేదిస్తారు.

### క్రైస్తవ కార్యాచరణ కమిటి (ద జనరల్ క్రిస్టియన్ యాక్షన్ కమిటీ)విధులు :

**340.1**. సంఘ సిద్ధాంతానికి అనుగుణంగా మద్యం, పొగాకు, మాదకద్రవ్యాలు, జూదం మరి ఇతర ప్రస్తుత నైతిక, సామాజిక సమస్యలకు సంబంధించి నిర్మాణాత్మక సమాచారాన్ని అందించి, అభివృద్ధి చేయండి. అదే విధంగా సమాచారాన్ని అన్ని వైపులకు వ్యాప్తి చేసి ప్రచారం చేయడం.

**340.2**. వివాహమును గూర్చిన పవిత్రతనూ, మరి క్రైస్తవ గృహ పరిశుద్ధతను గూర్చి నొక్కి చెప్పండి. అంతేకాక విడాకుల తీసుకోవడంలో ఉన్న సమస్యలనూ, దాని వలన కలిగే చెడు పరిణామాలను ఎత్తి చూపండి. ముఖ్యంగా, వివాహం అనేది జీవితకాల ఒడంబడికతో కూడిన బైబిలు ప్రణాళికని, అది మరణం ద్వారా మాత్రమే ఎడబాటు అవుతుందని కమిటీ వారు నొక్కి చెప్పడం.

**340.3**. పౌర సంబంధమైన, సామాజిక న్యాయం కోసం పనిచేసే సంస్థలలో నాయకత్వ స్థానాల్లో పనిచేయడానికి ప్రజలను ప్రోత్సహించడం.

**340.4**. ప్రభువు దినాన్ని ఏదో ఒక ఆచారంగా పాటించడమూ, రహస్యముగా చేసుకొన్న ఒప్పందాలతో కూడిన ప్రమాణాలు, వినోద కార్యకలాపాలు అనేవి క్రైస్తవ నీతిని, ఇతర ప్రాపంచికతను దెబ్బతీస్తాయని హెచ్చరించడం. (29.1)

**340.5**. క్రైస్తవ కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయడానికి ప్రతి జిల్లాకు సహాయం చేయండి మరియు ప్రోత్సహించండి; ప్రతి జిల్లా కమిటీకి, ప్రతి స్థానిక సంఘానికి ప్రచారం చేయాల్సిన ప్రస్తుత నైతిక సమస్యలకు సంబంధించిన సమాచారమూ, సామగ్రిని అందించి, ప్రోత్సహించడం.

**340.6**. జాతీయా, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన నైతిక సమస్యలను పర్యవేక్షించి, వాటి విషయంలో లేఖనాత్మకమైన దృక్పథాన్ని ప్రదర్శించడం.

## Q. దేవుని పిలుపుపై ఆసక్తి కలిగిన సువార్తికుల కమిటి

**341**. దేవుని పిలుపుపై ఆసక్తి కలిగిన సువార్తికుల కమిటి అనేది ఒక ఉజ్జీవ సమన్వయకర్తతో కూడి ఉంటుంది, అతను కమిటీకి ఉద్యోగ పదవిరీత్యా అధ్యక్షునిగా ఉంటారు, అలాగే నాలుగు సంవత్సరాల పదవీకాలంతో ఒక సువార్తికుడు, ఒక కాపరి ఉంటారు. యు.ఎస్.ఎ / కెనడా కార్యాలయ డైరెక్టర్, ఉజ్జీవ సమన్వయకర్తతో సంప్రదించి కమిటీకి అభ్యర్థుల జాబితాను ఆమోదమూ, నియామకం కోసం జనరల్ సూపరింటెండెంట్ల బోర్డుకు సమర్పించాలి. కమిటీ వ్యక్తిగతంగా "పదవీకాల సువార్తికుడు" హోదా కోసం ఆయా జిల్లా సమావేశాలచే సిఫారసు చేయబడిన సువార్తికులను ఇంటర్వ్యూ చేయాలి. ఈవిధంగా ఇతర ప్రాంతాలకు సువార్త నిమ్మితం ప్రయాణం చేసే వారి స్థితిని కూడా చర్చ్ ఆఫ్ ద నజరేన్ సమీక్షిస్తుంది. జనరల్ బోర్డ్ కమిటీ సువార్తికుల ప్రయాణమూ, మరియు పునరుద్ధరణలు రెండింటికీ సంబంధించిన సిఫార్సులను చేస్తుంది. యు.ఎస్.ఎ / కెనడా కార్యాలయ డైరెక్టర్ నుండి రివైవలిజం కోఆర్డినేటర్‌తో సంప్రదించి బోర్డు ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల నియామకం ద్వారా ఖాళీలు భర్తీ చేయబడతాయి. (317.7, 510.3)

## R. ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీ (అంతర్జాతీయ అధ్యయన సంబంధిత విద్యా సలహా మండలి)

**342**. జనరల్ అసెంబ్లీ తరువాత, అంతర్జాతీయ అధికారుల అభివృద్ధి నిర్వాహక అధికారి, ప్రాంతీయ విద్యా సమన్వయకర్తలతో సంప్రదించి, ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీలో పనిచేయడానికి అభ్యర్థుల జాబితాను సమర్పించాలి. కమిటీకి అభ్యర్థులుగా కాపరి సంబంధమైన, పరిపాలనా విభాగానికి చెందిన వారు, విద్యా విభాగానికి చెందిన వారు, సామాన్య సేవకులు (లే పర్సన్స్) ప్రతినిధులుగా

ఉండవచ్చు. ఈ కమిటీ కూర్పు ప్రపంచంలో ఉన్న చర్చికి గణనీయంగా ప్రాతినిధ్యం వహించాలి. నాలుగు ఏండ్ల పాటు సేవ చేయడానికి బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లు ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీని నియమించాలి.

అంతర్జాతీయ అధికారుల అభివృద్ధి నిర్వాహక అధికారి నిర్ణయించిన ప్రదేశంలో ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కంటే తక్కువ కాకుండా సమావేశమవుతారు. (529.1529.2, 529.5).

## S. గ్లోబల్ నజరేన్ యూత్ ఇంటర్నేషనల్

**343**. నజరేన్ యవనస్తుల పరిచర్య ప్రపంచవ్యాప్తంగా ఎన్.ఎం.ఐ ఆధ్వర్యంలో, ఎన్.వై.ఐ అధికార శాసనాన్ని బట్టి అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ అధికారం క్రింద నిర్వహించడం జరుగుతుంది. గ్లోబల్ నజరేన్ యూత్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా ఎన్.వై.ఐ స్థానిక సమూహాలతో, జిల్లా సంస్థల సభ్యులతో కూడి ఉంటుంది. గ్లోబల్ ఎన్.వై.ఐ ని అధికారికంగా ఏర్పాటు చేయడానికి, ఎన్.వై.ఐ గ్లోబల్ మినిస్ట్రీ ప్లాన్ జనరల్ అసెంబ్లీ ద్వారా అనుమతిస్తూ ఆమోదించింది.

**343.1**. గ్లోబల్ కౌన్సిల్ ఆఫ్ ఎన్.వై.ఐ తో సంప్రదించి, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ నిర్ణయించిన సమయంలో నాలుగేళ్ళకొకసారి గ్లోబల్ ఎన్.వై.ఐ కన్వెన్షన్ ఉండాలి. ఎన్.వై.ఐ గ్లోబల్ మినిస్ట్రీ ప్లాన్ (810) లో పేర్కొన్న విధంగా నాలుగేళ్ళకొకసారి జరిగే ఈ సమావేశం సభ్యులతో కూడి ఉంటుంది.

**343.2.** ఈ సమావేశం ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్ అధ్యక్షున్ని ఎన్నుకుంటుంది. గ్లోబల్ ఎం.వై.ఐ. ఉపాధ్యక్షుడు జనరల్ కౌన్సిల్ సమయంలో లేదా తరువాత జరిగిన మొదటి సమావేశంలో ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్ ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది. ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్ అధ్యక్షుడూ, ఉపాధ్యక్షుడూ పదవి రీత్యా సభ్యులుగా ఉంటూ వారు జీతం లేకుండా సేవ చేస్తారు.

**343.3**. ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్ నందు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఎన్.వై.ఐ గ్లోబల్ పరిచర్య ప్రణాళిక చేత నియమించబడిన వారుగా ప్రతీ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం కలిగియుంటారు. ఎన్.వై.ఐ డైరెక్టర్ అధికారపూరిత సభ్యులుగా ఉంటారు. గ్లోబల్ మిషను, ఎన్.వై.ఐ విషయంలో అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంటు ద్వారా జరిగే జనరల్ బోర్డుకు బాధ్యత వహిస్తుంది. ఎన్.వై.ఐ గ్లోబల్ కౌన్సిల్ జనరల్

అసెంబ్లీ కాలం ముగిసేంతవరకూ, వారి వారసులు ఎన్నిక కాబడి వారు అర్హత పొందేంత వరకూ పదవిలో ఉంటారు. (810)

**343.4**. గ్లోబల్ ఎన్.వై.ఐ కౌన్సిల్ ప్రతిపాదన చేత జనరల్ అసెంబ్లీ ద్వారా ఎన్నిక కాబడిన గ్లోబల్ ఎన్.వై.ఐ కౌన్సిల్ అధ్యక్షుడు చర్చ్ ఆఫ్ ద నజరేన్ జనరల్ బోర్డుకు ప్రాతినిధ్యం వహిస్తాడు. (332.4, 333.3)

**343.5**. గ్లోబల్ ఎన్.వై.ఐ ను జనరల్ అసెంబ్లీలో అతని లేదా ఆమె పదవీకాలం ముగిసే సమయానికి ఎన్.వై.ఐ యొక్క గ్లోబల్ కౌన్సిల్ అధ్యక్షులు ప్రాతినిధ్యం వహిస్తారు. (301).

## T. గ్లోబల్ కౌన్సిల్ ఆఫ్ ది నజరేన్ మిషన్స్ ఇంటర్నేషనల్ (NMI)

**344**. గ్లోబల్ ప్రెసిడెంట్, గ్లోబల్ డైరెక్టర్ ఎన్.ఎం.ఐ యొక్క రాజ్యాంగం ప్రకారం సూచించిన, ఎన్నుకొనిన సభ్యుల సంఖ్యతో గ్లోబల్ కౌన్సిల్ ఆఫ్ ది నజరేన్ మిషన్స్ ఇంటర్నేషనల్ (ఎన్.ఎం.ఐ ) ఉంటుంది.

344.1. గ్లోబల్ కౌన్సిల్ ఎన్.ఎం.ఐ రాజ్యాంగం చేత నిర్వహించబడుతుంది. గ్లోబల్ కౌన్సిల్ జనరల్ బోర్డ్ గ్లోబల్ మిషన్ కమిటీకి నివేదిక సమర్పించాలి. (811)

**344.2**. ఎన్.ఎం.ఐ గ్లోబల్ డైరెక్టర్ నామినేషన్ మరియు ఎన్నిక. గ్లోబల్ ఎన్.ఎం.ఐ డైరెక్టర్ పదవికి పని చేయగల శక్తి సామర్థ్యాలు ఉన్న అభ్యర్థులను గుర్తించడానికి గ్లోబల్ ఎన్.ఎం.ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ కలసి సెర్చ్ కమిటీని ఏర్పాటు చేస్తారు.

అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్‌తో కలసి జనరల్ బోర్డ్ కు సంబంధించిన గ్లోబల్ మిషన్ కమిటీ దానికి సమర్పించిన పేర్లను పరిశీలించి, బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల ద్వారా ఎన్నికలకు రెండు పేర్లను ఆమోదిస్తుంది.

జనరల్ బోర్డుకు సంబంధించిన గ్లోబల్ మిషన్ కమిటీ సమర్పించిన పేర్ల నుండి బ్యాలెట్ ద్వారా గ్లోబల్ సూపరింటెండెంట్ల బోర్డు గ్లోబల్ ఎన్.ఎం.ఐ డైరెక్టర్‌ను ఎన్నుకుంటుంది.

**344.3**. గ్లోబల్ కౌన్సిల్ ఆఫ్ ఎన్.ఎం.ఐ చేసిన ప్రతిపాదన ద్వారా జనరల్ అసెంబ్లీ ఎన్నుకున్న ఒక సభ్యుడు గ్లోబల్ ఎన్.ఎం.ఐ లో జనరల్ బోర్డుకు ప్రాతినిధ్యం వహిస్తారు. (332.5, 333.4)

**344.4**. జనరల్ అసెంబ్లీకి సంబంధించిన సాధారణ సమావేశానికి ముందు ఎన్.ఎం.ఐ గ్లోబల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు నాలుగేళ్ళకొకసారి సమావేశం జరుగుతుంది. ఈ సమావేశం రాజ్యాంగానికి అనుగుణంగా ఎన్.ఎం.ఐ గ్లోబల్ కౌన్సిల్‌ను ఎన్నుకుంటుంది. ఈ సమావేశంలో గ్లోబల్ ప్రెసిడెంటు ఎన్నుకోవడం జరుగుతుంది, అతను పదవి రీత్యా ఎన్.ఎం.ఐ గ్లోబల్ కౌన్సిల్ సభ్యుడు. (811)

## U. జాతీయ సమితులు

**345**. బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల సిఫారసుపై, ఆ దేశంలోని సంఘ పనిని, దానికి సంబంధించిన ఏదైనా ఒక వ్యూహాన్ని సులభతరం చేయడానికి ఇటువంటి సంస్థ ఒకటి అవసరమైనప్పుడు ఒక జాతీయ బోర్డు సృష్టించబడుతుంది. జాతీయ బోర్డుకు సంబంధించిన ప్రాంతీయ డైరెక్టరుతోను, ఆ దేశం యొక్క 3 వ దశ జిల్లా సలహా బోర్డు చేత విస్తరించబడే అధికారాన్ని కలిగి ఉంటుంది. ఏదైనా ప్రాంతీయ వ్యూహాన్ని నెరవేర్చడంలో సంఘం తరపున వ్యవహరించడానికి ప్రాంతమూ, ఆ దేశంలోని జిల్లాల పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ (ల) తో సంప్రదించాలి. ప్రాంతీయ డైరెక్టర్ అవసరమని భావించినప్పుడు, ఈ ప్రాంతానికి అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్‌తో సంప్రదించి, ఆ దేశంలోని నజరేన్ సంఘం రిజిస్టర్డ్ చట్టబద్ధమైన అధికారం కావచ్చు. చేయవలసిన పని, దాని నెరవేర్పు లేదా చట్టపరమైన అవసరాలకు ఇకపై అక్కడ అవసరం లేదని భావించినప్పుడు, జాతీయ బోర్డును జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు రద్దు చేయవచ్చు.

ప్రతి జాతీయ బోర్డు సభ్యత్వం, దాని నిర్మాణం జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు ద్వారా ఆమోదించిన పద్ధతిలోనే ఉండాలి.

సంస్థ యొక్క వ్యాసాల కాపీ లేదా అటువంటి బోర్డును చేర్చడం వెంటనే ప్రధాన కార్యదర్శికి దాఖలు చేయడం జరగాలి. ప్రధాన కార్యదర్శితో ఏవైనా మార్పులను దాఖలు చేయడం ద్వారా ఈ కథనాలు ప్రస్తుతానికి దాచిపెట్టడం జరగాలి. సంఘానికి సంబంధించిన పని, దాని కోసం తలపెట్టిన వ్యూహాన్ని సులభతరం చేయడానికి, జాతీయ బోర్డు లావాదేవీలు జరిపిన వ్యాపారం గురించి ఆ ప్రాంతీయ డైరెక్టర్‌తో సంప్రదించి నిర్వహించడం జరుగుతుంది. జాతీయ బోర్డు వార్షిక, ప్రత్యేక సమావేశాలను గూర్చిన విషయాలను మినిట్స్ రికార్డును జనరల్ బోర్డ్ సమీక్షించడానికీ, దానిపై వ్యాఖ్యానించడానికి ప్రధాన కార్యదర్శికి సమర్పించడానికి ముందుగానే ప్రాంతీయ సలహా మండలి పరిశీలించాలి. (32.5)

## V. ప్రాంతం

**346**. మూలాధారమూ, ఉద్దేశ్యం. ప్రపంచవ్యాప్తంగా సంఘం వృద్ధి చెందేందుకు, అనేక వ్యవస్థీకృతాలుగా చేసి జిల్లాల సమూహాన్ని భౌగోళిక ప్రాంతాలుగా గుర్తించి అభివృద్ధి చేశారు. జనరల్ బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల ఆమోదం ద్వారా నజరేన్ చర్చి, సాధారణ ప్రభుత్వానికి అనువైన జిల్లాల సమూహం, విస్తీర్ణమూ, సాంస్కృతిక గుర్తింపును కలిగి ఉన్న ప్రదేశాన్ని పరిపాలనా ప్రాంతంగా ఏర్పాటు చేయవచ్చు.

**346.1**. ప్రాంతీయ విధానం. బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్, మరియు ప్రాంతీయ సలహా మండలితో సంప్రదించి, సంస్థకు సంబంధించి ఒకదానికొకటి పోటీ లేకుండా ఉండే విధానాన్ని అనుసరించి, ప్రపంచంలోని ప్రత్యేక భౌగోళిక ప్రాంతాలలోని ప్రత్యేక అవసరాలూ, కార్య రూపం దాల్చడానికి ఉన్న సమస్యలు, అక్కడ కలిగివున్న వాస్తవాలు, విభిన్న సంస్కృతులు, విద్యా నేపథ్యాల ప్రకారం పరిపాలనా ప్రాంతాలను రూపొందించాలి. అటువంటి పరిస్థితులలో, జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు ఒక విధానాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇది విశ్వాస ప్రకటన, పవిత్రత సిద్ధాంతం, జీవనశైలికి నమ్మకంగా కట్టుబడి ఉండటం, చర్చించలేని కట్టుబాట్లను స్వీకరిస్తుంది, అంతేకాదు విస్తృతమైన మిషనరీ ప్రయత్నాలకు మద్దతు నిస్తుంది.

**346.2**. ప్రాంతాల ప్రధాన విధులు:

1. ముందుగా వెళ్లి మార్గనిర్దేశం చేయాల్సిన ప్రాంతాలు, జిల్లాల సంస్థల ద్వారా చర్చ్ ఆఫ్ ద నజరేన్ పనిని అమలు చేయడం;
2. యేసు గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి ప్రాంతీయ అవగాహన, సహవాసం, వ్యూహాలను అభివృద్ధి చేయండి. ప్రణాళిక, ప్రార్థన మరియు ప్రేరణ కోసం క్రమానుగతంగా జిల్లా మరియు సంస్థాగత ప్రతినిధులను ఏకతాటి పైకి తీసుకురావడం;
3. జనరల్ బోర్డ్ ఎన్నికలకు జనరల్ అసెంబ్లీ, గ్లోబల్ కన్వెన్షన్లకు వ్యక్తులను ప్రతిపాదించడం;
4. మాన్యువల్ నిబంధనలకు అనుగుణంగా, పాఠశాలలు మరియు కళాశాలలు లేదా ఇతర సంస్థలను స్థాపించడం మరియు నిర్వహించడం;

5. పాలసీకి అనుగుణంగా ఈ ప్రాంతం నుండి మిషనరీ అభ్యర్థులను నియమించడానికీ, పరీక్షించడానికి అధికారం కలిగి ఉండడం (346.3);
6. ప్రాంతీయ సలహా మండలి సమావేశాలూ, ప్రాంతీయ సమావేశాల కోసం ప్రణాళిక చేయడం;
7. 345 మరియు 346.3 పేరాల్లో పేర్కొన్న విధంగా జాతీయ బోర్డులను సులభతరం చేయడం.

**346.3**. ప్రాంతీయ సలహా మండలి. ఒక ప్రాంతానికి ప్రాంతీయ సలహా మండలి ఉండవచ్చు, దీని బాధ్యత ప్రాంతీయ వ్యూహాత్మక అభివృద్ధిలో ప్రాంతీయ డైరెక్టర్‌కు సహాయపడటం, ఈ ప్రాంతానికి వ్యూహాత్మక అభివృద్ధిలో ప్రాంతీయ డైరెక్టర్‌కు సహాయం చేయడమూ, ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి తీసుకొచ్చే ముందు జాతీయ బోర్డు మినిట్స్ రికార్డ్ ఆమోదం లేదా నిరాకరణను సమీక్షించడం, సిఫార్సు చేయడం, సిఫారసు కోసం మిషనరీ అభ్యర్థులను ఇంటర్వ్యూ చేయడం మరియు ప్రాంతీయ డైరెక్టర్, క్షేత్ర స్థాయి సమన్వయకర్తలు (ఫీల్డ్ స్ట్రాటజీ కోఆర్డినేటర్లు) మరియు పరిచర్య సంబంధిత సమన్వయకర్తల నుండి నివేదికలను స్వీకరించడం.

వ్యక్తిగత ప్రాంతాల అవసరాలు, అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా కౌన్సిల్‌ను రూపొందించడానికి ప్రాంతీయ సలహా మండలి సభ్యత్వం సరళంగా ఉంటుంది. ప్రాంతీయ డైరెక్టర్ కౌన్సిల్ సభ్యుల సంఖ్యను గ్లోబల్ మిషన్ డైరెక్టర్ మరియు అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ ఆమోదం కోసం సిఫారసు చేస్తారు. ఉద్యోగ పదవీరీత్యా ఆ ప్రాంతపు ఎక్స్-అఫిషియో సభ్యులు ఆ ప్రాంతం యొక్క అధికార పరిధిలో జనరల్ సూపరింటెండెంట్‌గా ఉంటారు, గ్లోబల్ మిషన్ డైరెక్టర్ మరియు ప్రాంతీయ డైరెక్టర్ అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. గ్లోబల్ మిషన్‌కు జవాబుదారీగా ఉన్న వ్యక్తులు ఆర్.ఎ.సి ఎన్నికలకు అభ్యర్థులు కాకూడదు, కానీ భోదకులుగా, మార్గదర్శకులుగా పనిచేయవచ్చు. ప్రాంతీయ సలహా మండలి సభ్యులను సాధారణ సభలో ప్రాంతీయ సమావేశాలకు బ్యాలెట్ ద్వారా ఎన్నుకుంటారు. ప్రాంతీయ సలహా మండలి జనరల్ అసెంబ్లీల మధ్య ఉన్న ఏదైనా ఖాళీని భర్తీ చేస్తుంది. (32.5)

**346.4**. ప్రాంతీయ అధికారి/సంచాలకుడు. గ్లోబల్ మిషన్ డైరెక్టర్‌తో సంప్రదించి ఒక ప్రాంతంలో బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ ఎన్నుకున్న డైరెక్టర్ ఉండవచ్చు. సంఘ పని, వ్యూహాలు, దాని కార్యక్రమాన్ని నెరవేర్చడంలో, ఆ

ప్రాంతంలోని జిల్లాలు, సంఘాలు, సంస్థలకు నాయకత్వం ఇవ్వడం ద్వారా చర్చ్ ఆఫ్ ద నజరేన్ విధానాలూ, అభ్యాసాలకు అనుగుణంగా పనిచేయడానికి జనరల్ బోర్డ్ ఆమోదించింది.

ప్రాంతీయ డైరెక్టర్‌ను తిరిగి ఎన్నుకునే ముందు, ప్రాంతీయ సలహా మండలితో సంప్రదించి గ్లోబల్ మిషన్ డైరెక్టర్, ఇంకా అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ సమీక్ష నిర్వహిస్తారు. సానుకూలమైన సమీక్ష తిరిగి ఎన్నికల సిఫారసు కోసం ఆమోదం పొందుతుంది.

ప్రతి ప్రాంతీయ డైరెక్టర్ గ్లోబల్ మిషన్ మరియు జనరల్ బోర్డ్‌కు పరిపాలనాపరంగా జవాబుదారీగా ఉండాలి. అధికార పరిధిలోఉన్న జనరల్ సూపరింటెండెంట్ల కూడా బోర్డుకు జవాబుదారీగా ఉండాలి

**346.5.** క్షేత్ర స్థాయి సమన్వయకర్త (ఫీల్డ్ స్ట్రాటజీ కోఆర్డినేటర్). అవసరమని భావించినప్పుడు, ప్రాంతీయ డైరెక్టర్ ఆ ప్రాంతంలో ఒక క్షేత్ర నిర్మాణాన్ని ఏర్పాటు చేయవచ్చు, మరియు గ్లోబల్ మిషన్ పాలసీ, మరియు ప్రొసీజర్ మాన్యువల్ ప్రకారం క్షేత్ర స్థాయి సమన్వయకర్తలను నియమించాలని గ్లోబల్ మిషన్ డైరెక్టర్‌కు సిఫారసు చేయవచ్చు. క్షేత్ర స్థాయి సమన్వయకర్త (ఫీల్డ్ స్ట్రాటజీ కోఆర్డినేటర్) ప్రాంతీయ డైరెక్టర్‌కు బాధ్యత వహిస్తారు.

**346.6**. అధ్యయన సలహా మండలి యొక్క ప్రాంతీయ విధానం (Regional Course of Study Advisory Committee). రీజినల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీ ప్రాంతీయ విద్యా సమన్వయకర్తతో కూడి ఉంటుంది, వారు కమిటీకి ఎక్స్-అఫిషియో చైర్‌పర్సన్‌గా ఉండవచ్చు, మరియు వారు ప్రాంతీయ డైరెక్టర్‌తో సంప్రదించి ఎంపిక చేసిన ప్రతినిధులు. కమిటీ సభ్యులు ఈ ప్రాంతానికి సేవకుని విద్యపై ఆసక్తి ఉన్న అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించాలి (అనగా, పాస్టర్, నిర్వాహకులు, విద్యావేత్తలు, లౌకికులు).

**346.7**. ప్రాంతీయ కోర్సు అధ్యయన సలహా మండలి ప్రధాన విధులు:

1. ఈ ప్రాంతంపై ఆర్డినేషన్ కోసం కనీస విద్యా ప్రమాణాలను వివరించే ప్రాంతీయ సోర్స్‌బుక్‌ను అభివృద్ధి చేయండి. ప్రాంతీయ సోర్స్‌బుక్ మాన్యువల్‌లో ఉన్న రీతిగా కనీస ప్రమాణాలను ప్రతిబింబించాలి.

ఆర్డినేషన్ కోసం అభివృద్ధి ప్రమాణాలపై అంతర్జాతీయ సోర్స్‌బుక్‌లో వివరించడం జరిగింది;

2. ఈ ప్రాంతంలోని సేవకుడు విద్యా కార్యక్రమాల కోసం ధృవీకరణ విధానాలను అభివృద్ధి చేయాలి, ప్రాంతీయ కోర్సు అధ్యయన సలహా కమిటీ, మరియు ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీకి సంబంధించిన కనీస ప్రమాణాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాలు ఉన్నాయని ధృవీకరించాలి;
3. సేవకుడు విద్యా కార్యక్రమాలలో ప్రమాణాలను వివరించడానికి ప్రాంతీయ విద్యా సిద్ధపరచి సహాయపడి వారితో సహకరించడం;
4. ప్రాంతీయ, అంతర్జాతీయ సోర్స్‌బుక్ ప్రమాణాలకు అనుగుణంగా పరిచర్య సంబంధిత విద్యా కార్యక్రమలను సమర్పించి వాటిని సమీక్షించాలి;
5. స్వీకరణ, ఆమోదం కోసం ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీకి ప్రాంతీయ సేవకుడు విద్యా కార్యక్రమాలను ఆమోదించాలి.

# భాగం V

# ఉన్నత విద్య

**సంఘం, కళాశాల /విశ్వవిద్యాలయం**
**అంతర్జాతీయ నజరేన్ విద్య సహా వ్యవస్థ**
**అంతర్జాతీయ విద్య సమితి**

## I. సంఘం, కళాశాల / విశ్వవిద్యాలయం

**400**. ద చర్చ్ అఫ్ ద నజరేన్, ప్రారంభం నుండి, ఉన్నత విద్యకు కట్టుబడి ఉంది. సంఘ విద్యార్థులనూ, పరిపాలనా, అధ్యాపక నాయకత్వమూ, ఆర్థికపరమైన సహకారమూ, ఆధ్యాత్మిక సహకారాన్ని కళాశాలకు/విశ్వవిద్యాలయానికి అందిస్తుంది. ఈ కళాశాల/విశ్వవిద్యాలయం సంఘ యువతకూ, సంఘంలోని పెద్దలలో చాలామందికి అవగాహన కల్పిస్తూ, ఆధ్యాత్మిక పరిపక్వత వైపుగా వారిని మార్గనిర్దేశం చేస్తుంది, అంతేకాదు సంఘాన్ని సుసంపన్నం చేసి, ప్రపంచాన్ని గూర్చి ఆలోచించే క్రీస్తు ప్రేమ కలిగిన పరిచారకులను పంపుతుంది. సంఘానికి సంబంధించిన కళాశాల/విశ్వవిద్యాలయం అనేది స్థానిక సమాజం కానప్పటికీ, అది సంఘంలోని అంతర్భాగమే; ఇది సంఘం కలిగియున్నభావాలను వ్యక్తీకరిస్తుంది.

చర్చ్ ఆఫ్ ద నజరేన్ మానవ జీవితపు విలువలనూ పెంచి, వారికి గౌరవాన్నీ కలిపిస్తూ, ఆధ్యాత్మికంగా, మేధోపరంగా, శారీరకంగా ప్రజలను విమోచించి, “పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమైనదై, ప్రతి సత్కార్యమునకు

సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును."(2 తిమోతి 2:21), అను రీతిగా వారిని సుసంపన్నం చేసి మంచి వాతావరణాన్ని వారికి కల్పించాల్సిన అవసరం ఉందని చర్చ్ ఆఫ్ ద నజరేన్ విశ్వసిస్తుంది. "స్థానిక సంఘం ప్రాథమిక పని, సాంప్రదాయ భావాలు ఏమిటంటే, సువార్త పరిచర్యా, క్రైస్తవ విద్యా, కనికరంతో కూడిన సేవలూ, ఆరాధనకు సంబంధించిన సేవలూ, చర్చ్ ఆఫ్ ద నజరేన్ దేవుని పట్ల ఉన్న ప్రేమనూ, ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ కార్యకలాపాలనుగూర్చి ఉదాహరణగా చెప్పవచ్చు.

స్థానిక సంఘం స్థాయిలో, మానవ అభివృద్ధికి సంబంధించి వివిధ దశలలో యువతకూ, పెద్దలకూ క్రైస్తవ విద్యలోని సువార్త ప్రభావాన్ని తీవ్రతరం చేస్తుంది. సంఘంలో సమూహంగా కూడుకొను వారి పిల్లలకు సంబంధించి సంరక్షణ/ పాఠశాల విద్యా కార్యక్రమాలు, వారు పుట్టినప్పటి నుండి మాధ్యమిక విద్య వరకు ఏదైనా సరే, లేదా అన్ని స్థాయిలకు సంబంధించి వారి లక్ష్యాలను పొందుపరుస్తుంది. సాధారణ సంఘం స్థాయిలో, సంస్థలకు ఉన్నత విద్యకు సంబంధించి చారిత్రాత్మక విద్యతో కూడిన అభ్యాసాన్ని అందించుట, సేవా పరిచర్యను నిర్వహించచడం జరుగుతుంది. అటువంటి సంస్థలు ఎక్కడ పనిచేస్తున్నాయో అక్కడ జనరల్ అసెంబ్లీ చేత స్థాపించడం జరిగినా, లేదా మాన్యువల్ (వివరణ పత్రం) ద్వారా వ్యక్తీకరించినా, అవన్నీ కూడా చర్చ్ ఆఫ్ ద నజరేన్ తాత్విక, వేదాంత ప్రణాళికలో భాగమై పనిచేస్తాయి.

**400.1. విద్యా కర్తవ్య ప్రకటన**. ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ యందు కొనసాగే విద్య వెస్లీయన్ మరియు పవిత్రత కొరకైన ఉద్యమాల ఆధీనములోని బైబిలు, వేదాంత నిబద్ధత యందు వేరుపారి మరియు పేర్కొనబడిన సంఘ శాఖ మిషన్ కు జవాబుదారితనము కలిగియున్నది. వాక్యానుసారంగానూ, వేదాంతపరంగానూ వెస్లీ సిద్ధాంతంలోనూ, పరిశుద్ధత ఉద్యమాలలో వేరుపారి, సంఘ శాఖ పరిచర్య ప్రకటనకు జవాబుదారిగా, వ్యక్తిగత, సామాజిక జీవితాలకు సంబంధించిన స్థిరమైన, అనుగుణమైన క్రైస్తవ అవగాహనలతో సంఘానికీ, లోకానికీ సేవ చెయ్యడంలో అంగీకరించేవారికీ, పోషించేవారికీ, సేవలో వ్యక్త పరచేవారికీ మార్గదర్శకం చెయ్యచెయ్యడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా, అటువంటి ఉన్నత విద్యాసంస్థలు పాఠ్యప్రణాళిక, నాణ్యమైన విద్య, విద్యావిషయక సాధన సాక్ష్యాలను అందించడానికి వెదకుతుంది, తాము ఎంచుకొనే వృత్తులలో, ఉద్యోగాలలో సమర్ధవంతంగా పని చేసేలా పట్టభద్రులను తగినంతగా సిద్ధం చేస్తుంది.

**400.2**. అంతర్జాతీయ విద్యా మండలి సిఫారసు మేరకు డిగ్రీని మంజూరు చేసే సంస్థలను స్థాపించడానికి జనరల్ అసెంబ్లీ అధికారం అవసరం..

అంతర్జాతీయ విద్యా మండలి సిఫారసుపై ప్రస్తుత బోర్డుల అభివృద్ధి, లేదా వాటి స్థితిని మార్చడానికి జనరల్ బోర్డు అధికారాన్ని మంజూరు చేయవచ్చు.

అంతర్జాతీయ విద్యా మండలి సిఫారసుపై తప్పించి, ఏ స్థానిక సంఘం గానీ, లేదా సంఘాలు ఏకీకరణమైన చోట గానీ, లేదా ఒక వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘం ముందుగా సంఘం తరపున ద్వితీయ శ్రేణి, లేదా పరిచర్యకు సంబంధించి సంస్థను స్థాపించలేరు లేదా పోషించడం (స్పాన్సర్) చేయలేరు.

## II. ప్రపంచ వ్యాప్త నజరేన్ విద్య సంబంధిత సహా వ్యవస్థ

**401.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రపంచ వ్యాప్త నజరేన్ విద్య సంబంధిత సహా వ్యవస్థకు అంతర్జాతీయ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్యక్షుడు, ప్రిన్సిపాల్, రెక్టర్ లేదా డైరెక్టర్ (నియమితులైనప్రతినిధిగా అతను/ఆమె) ప్రాంతీయ విద్యా సమన్వయ కర్తలు, విద్యా కమిషనర్, గ్లోబల్ మిషన్ డైరెక్టర్, అంతర్జాతీయ విద్యా మండలి అధికార పరిధిలో జనరల్ సూపరింటెండెంట్ ఉండాలి.

## III. అంతర్జాతీయ విద్యా సమితి

**402.** ఇంటర్నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చర్చ్ ఆఫ్ ద నజరేన్ యొక్క అంతర్జాతీయ విద్యా సమితిలోని విద్యా సంస్థలకు సాధారణ సంఘం న్యాయవాది ఉంటాడు.ఈ బోర్డు పన్నెండు మంది సభ్యులతో కూడి ఉంటుంది. ఎనిమిది మందిని జనరల్ బోర్డు ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది, ఈ సభ్యులుకు పదవి వలన గానీ, లేదా ఉద్యోగరీత్యా సంక్రమిస్తుంది (ఎక్స్‌ఫిషియో). జనరల్ బోర్డులో ఇద్దరు విద్యా ప్రతినిధులూ, ఒక గ్లోబల్ మిషన్ డైరెక్టర్, గ్లోబల్ అధికార పెద్దల అభివృద్ధి డైరెక్టర్, విద్యా కమిషనర్ ఉంటారు.విద్యా కమిషనర్, గ్లోబల్ మిషన్ డైరెక్టర్, జనరల్ బోర్డ్‌లోని ఇద్దరు విద్యా ప్రతినిధులు, అంతర్జాతీయ విద్యా మండలికి అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్లుగా ఉన్న కమిటీ, గ్లోబల్ మిషన్ ఎన్నికలకు జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు ఆమోదించిన ఎనిమిది మంది నామినీలను జనరల్ బోర్డ్‌కు సమర్పించాలి.

సంఘం అంతటా విస్తృత ప్రాతినిధ్యం ఉండేలా చేసే ప్రయత్నంలో, నామినేటింగ్ కమిటీ నామినీలను ఈ క్రింది విధంగా సమర్పించాలి. ఒక ప్రాంతీయ

విద్యా సమన్వయకర్త;అధికార పెద్దలలో మతాధికారులలో సభ్యులు కాని ముగ్గురు సాధరణ వ్యక్తులుగా ఉండి పరిచర్య చేయువారు; గ్లోబల్ మిషన్ ప్రాంతాల నుండి నియమించబడిన ఇద్దరు మంత్రులు, ఇక్కడ విద్యా సమన్వయకర్తగా ఎవరూ ఎంపిక చేయబడలేదు; "పెద్దలుగా" ఇద్దరునామినీలు. ప్రతి ప్రాంతానికి ప్రతినిధి వచ్చేవరకు, ఏ గ్లోబల్ మిషన్ ప్రాంతానికి ఒకటి కంటే ఎక్కువ మంది ఎన్నుకోబడిన సభ్యులు ఉండకూడదు.

నామినేషన్, ఎన్నికల ప్రక్రియ అంతటా సాంస్కృతిక దృక్పథమూ, లేదా విద్యావంతులుగా అనుభవం ఉన్న ఇద్దరు వ్యక్తుల ఎన్నికపైనే దృష్టి పెట్టాలి.

## అంతర్జాతీయ విద్యా మండలి యొక్క విధులు:

**402.1.** సంస్థలు చట్టపరమైన వారి సంబంధిత పాలక మండలి నియంత్రణలో ఉన్నాయని నిర్ధారించుకోండి, దీని రాజ్యాంగాలూ, ఉప-చట్టాలూ, ఆయా అధికార పత్రాలూ, లేదా సంఘ నిర్మాణ రాజ్యాంగ సూత్రాలు, ఆర్టికల్స్, ఇవన్నీ చర్చ్ఆఫ్ ద నజరేన్ చర్చ్ మాన్యువల్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉంటుంది.

**402.2.** నజరేన్ సంస్థల పాలక మండలి సభ్యులు స్థిరంగా ఉన్న చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యులుగా ఉండేలా చూసుకోండి. వారు విశ్వాస సూత్రాలకూ, పవిత్రీకరణ సిద్ధాంతంతో సహా సంఘ మాన్యువల్‌లో పేర్కొన్న విధంగా చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంప్రదాయలకు పూర్తి అనుగుణంగా ఉండాలి, వీలైనంత వరకు, ఉన్నత విద్యా బోర్డుల నియంత్రణ సభ్యత్వంలో ఉన్న సేవకులూ, ఉద్యోగానికి సంబంధించిన సామాన్య ప్రజలు సమానంగా ఉండాలి.

**402.3.** బహుమతులు, అభీష్టాల మేరకు ఇచ్చే విరాళాల ద్వారా విద్యా ప్రయోజనాల కోసం అందించబడే నిధులను స్వీకరించండి, జనరల్ బోర్డ్ అనుసరించే విధానానికి అనుగుణంగా ప్రతి విద్యా సంస్థకు ఈ నిధుల నుండి కేటాయింపులను ప్రతి ఏటా సిఫారసు చేయడం జరుగుతుంది. విద్యా ప్రమాణాలునూ, సంస్థ ప్రణాళికనూ, ఆర్థిక నివేదికలనూ ఇంటర్-నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో గనుక దాఖలు చేయకపోతే సంస్థలు క్రమబద్ధమైన మద్దతును పొందవు.

**402.4.** అన్ని అంతర్జాతీయ విద్యా సంస్థల నుండి ఈ క్రింది సమాచారాన్ని సంగ్రహించిన విద్యా కమిషనర్ నుండి వార్షిక నివేదికను స్వీకరించి, తగిన విధంగా

వ్యవహరిస్తుందింది. (1) వార్షిక గణాంక నివేదిక, (2) వార్షిక ఆడిట్ నివేదిక (3) ప్రస్తుత వార్షిక ఆర్థిక బడ్జెట్.

**402.5.** సంస్థలకు బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లు, జనరల్ బోర్డ్‌సలహాలు ఇచ్చే పాత్రను కలిగియున్నప్పటికీ, సహకారాన్ని ఇచ్చి, సంస్థ పక్షంగా వాదించే న్యాయవాదిని సిఫార్సు చేస్తుంది.

**402.6.** సంస్థలకూ, సంఘానికి మధ్య బంధాలను బలోపేతం చేయడానికి నజరేన్ విద్యా సంస్థలకు సంబంధించిన విషయాలలో సంఘానికి సేవ చేస్తుంది.

**402.7.** జనరల్ బోర్డ్ కేటాయించిన కమిటీకి సంబంధిత చర్చనీయాంశాలనూ, దాని సిఫార్సులను అందచేస్తుంది.

**403.** అన్ని సంస్థాగత రాజ్యాంగాలు, నియమ నిబంధనల రద్దుపై ఒక అధికరణ ఉండాలి, నిరుపయోగంగా పారవేసే వస్తువులు ఉంటే సంఘానికీ, విద్యా సంస్థల సేవలకు ఉపయోగించటానికి చర్చ్ ఆఫ్ ద నజరేన్ అటువంటి వస్తువులను తీసుకుంటుంది.

# భాగం VI

# క్రైస్తవ సేవ, పరిచర్య

సేవకుని విద్యార్హతలు, పిలుపు
పరిచర్య విధులు
సంఘాధికార పెద్దల సంబంధిత విద్య విధులు
అధికార పత్రాలూ, పరిచర్యకు సంబంధించిన నిబంధనలు

## I. సేవకుని విద్యార్హతలు, పిలుపు

గమనిక: ఈ కరదీపిక సంకలన కమిటీ (మాన్యువల్ ఎడిటింగ్ కమిటీ), ప్రారంభ పదాల ప్రామాణికతను పేరాకు 500, గుర్తించి, విలక్షణతను ప్రతిఫలింపచేసే భాషను ఉపయోగించడానికి ప్రయత్నించింది. ఏదేమైనా, ఈ మాన్యువల్‌లోని విభాగానికి చెందిన స్వభావాన్ని బట్టి, "సేవకుడు" లేదా "మినిస్టర్" అనే పదాలు సాధారణంగా లైసెన్స్ పొందిన, నియమితుడైన, లేదా నియమించడానికి ఆధారాలను కలిగి ఉన్న వ్యక్తిని సూచిస్తాయి.

**500.** ప్రజలందరికీ పరిచర్య చేయడానికి విశ్వాసులందరూ పిలుపు కలిగియున్నారని చర్చ్ ఆఫ్ ద నజరేన్ గుర్తించింది.

క్రీస్తు తన 12 మంది అపొస్తలులను ఎన్నుకొని నియమించినప్పటికీ, కొంతమంది పురుషులనూ, స్త్రీలను ఒక ప్రత్యేకమైనా, బహిరంగమైన పరిచర్యకు పిలిచాడని మేము ధృవీకరిస్తున్నాము. పరిశుద్ధాత్మచే ప్రకాశమానంగా వెలుగొందే

సంఘం అటువంటి దైవిక పిలుపును గుర్తించినప్పుడు, జీవితకాల పరిచర్యలో వ్యక్తి ప్రవేశానికి సంఘం ఆమోదించి, సహాయం చేస్తుంది.

**501. పరిచర్యలో మహిళల వేదాంత విద్య.** దేవుడు ఇచ్చిన ఆధ్యాత్మిక వరాలను సంఘంలో ఉపయోగించడానికి, చర్చ్ ఆఫ్ ద నజరేన్ మహిళల హక్కుకు మద్దతును ఇస్తుంది. అంతేకాదు చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరిధిలోని ప్రదేశాలకు నాయకులుగా ఎన్నికకావడానికీ, నియమితులవ్వడానికీ, లేదా అధికార పెద్దగా, సంఘ సంబంధిత డీకన్ కార్యాలయాలలో సహా కొనసాగే విధంగా మహిళల చారిత్రకమైన హక్కును ధృవీకరిస్తుంది.

క్రీస్తు విమోచన కార్యపు ఉద్దేశ్యం ఏమిటంటే, దేవుని సృష్టిని పతనం నుండి శాపం నుండి విడిపించడం. “క్రీస్తునందు”ఉన్నవారు నూతన సృష్టి(2 కొరింథీయులు 5:17).ఈ విమోచన సమాజంలో, సాంఘిక స్థితి, జాతి భేదం, లేదా లింగ భేదం ఆధారంగా ఏ మానవుడిని హీనంగా పరిగణించరాదు (గలతీయులు 3:26–28). తిమోతికి పౌలు హెచ్చరికలో స్పష్టంగా కనిపిస్తున్న వైరుధ్యాన్ని గుర్తించడం (1 తిమోతి 2:11–12), కొరింతు సంఘానికి హెచ్చరిక (1 కొరింథీ 14:33–34), పరిచర్యలో మహిళల పాత్రను పరిమితం చేస్తున్నట్లుగా వివరించడం, ఆధ్యాత్మిక నాయకత్వంలో స్త్రీ పాల్గొనడాన్ని ప్రశంసించే నిర్దిష్ట గ్రంథాలతో ఈ భాగాలు తీవ్రమైన విభేదాలను కలిగిస్తుందని మేము నమ్ముతున్నాము (యోవేలు2:28–29;అపొస్తలుల కార్యములు 2:17–18;21:8–9;రోమా16:1,3,7;ఫిలిప్పీయులు 4:2–3), వెస్లియన్ పవిత్రత సంప్రదాయపు అనుసరణలో ఆత్మను ఉల్లంఘిస్తుంది. చివరగా, లేఖనాలన్నిటా అగుపడిన దేవుని స్వభావానికి విరుద్ధంగా ఉంది, ఇది ప్రత్యేకించి యేసుక్రీస్తు వ్యక్తిత్వంలో వెల్లడైనది.

**502. అభిషేకము వేదాంత శాస్త్రము. విశ్వాసులందరి పరిచర్య**, విశ్వాసులందరి సార్వత్రిక యాజకత్వమునకు సంబంధించి లేఖనాల సిద్ధాంతాన్ని ధృవీకరించేటప్పుడు, అభిషేకము సంఘంలో పరిచర్య నాయకత్వం కోసం దేవుడు కొంతమంది స్త్రీ, పురుషులను పిలుస్తాడు, వరాలను ఇస్తాడు అనే బైబిల్ విశ్వాసాన్ని ఆర్డినేషన్ ప్రతిబింబిస్తుంది. ఆర్డినేషన్ అనేది సంఘం ప్రామాణీకరణ, అధికార పూరిత చర్య. ఇది పరిచర్య నాయకత్వానికి దేవుని పిలుపునూ, సువార్త, యేసుక్రీస్తు సంఘం గృహనిర్వాహకులుగానూ, ప్రకటించేవారిగానూ గుర్తించి, ధృవీకరిస్తుంది. పర్యవసానంగా, ఈ అభ్యర్థి బహిరంగ పరిచర్యకోసం పవిత్రతతో కూడిన

ఆదర్శప్రాయమైన జీవితాన్ని, వరాలనూ, కృపను కలిగి యుండి, జ్ఞానం కోసం దాహం కలిగి ఉన్నారని, ముఖ్యంగా దేవుని వాక్యానికి, స్థిరమైన వాక్యాన్ని అందించదానికి సామర్థ్యం కలిగియున్నారని సార్వత్రిక సంఘానికీ, ప్రపంచానికి ఆర్డినేషన్ సాక్ష్యమిస్తుంది. (అపో. కార్యములు 13:1–3; 20:28; రోమా 1:1–2; 1 తిమోతి 4:11–16; 5:22; 2 తిమోతి 1:6–7)

**502.1**. ద చర్చ్ అఫ్ నజరేన్ ఎక్కువగా ఆధ్యాత్మికమైన అర్హతలూ, స్వభావమూ, జీవన విధానలపైన ఈ పరిచర్య ఆధారపడి ఉంటుంది. (538.17)

**502.2.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ నందలి సువార్త పరిచారకుడు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానం కలిగి ఉండి, పరిశుద్ధాత్మతో బాప్తిస్మము లేదా నింపడం ద్వారా పూర్తిగా పవితుడై యుండాలి. సేవకునికి అవిశ్వాసుల పట్ల హృదయ పూర్వకమైన ప్రేమను కలిగివుండాలి, అంతేకాదు వారు నశించిపోతున్నారని నమ్ముతూ, రక్షణ సువార్తను ప్రకటించే పిలుపును కలిగి వుండాలి.

**502.3**. సేవకుడు సంఘానికి మాదిరిగా ఉండాలి. దేవుడు అనుగ్రహించు శక్తి చేత నిర్ణీతమైన సమమయాన్ని పాటించే వానిగానూ, వివేకం, చురుకుదనంతో కూడిన శ్రద్ధ, చిత్త శుద్ధి, స్వచ్ఛత, అవగాహన కలిగి, సహనం, దయ, ప్రేమతో నిండి ఉండాలి (2 కొరింథీయులు 6:6–7).

**502.4.** అదే విధంగా, విశ్వాసులు పరిపూర్ణతకు వెళ్ళవలసిన అవసరాన్ని పరిచర్య చేసే సేవకుడు లోతుగా అర్థం చేసుకొని, వారి జీవన విధానంలో క్రైస్తవ కృపను ఆచరణాత్మకంగా అభివృద్ధి చేయాలి."మీరు శ్రేష్ఠమైన కార్యములను వివేచింపగలవారగుటకు, మీ ప్రేమ తెలివితోను, సకలవిధములైన అనుభవజ్ఞానముతోను కూడినదై, అంతకంతకు అభివృద్ధిపొందవలెననియు..." (ఫిలిప్పీయులు 1:9). నజరేన్ చర్చ్ నందు పరిచర్య చేసేవారికి రక్షణా, క్రైస్తవ నీతి గూర్చి రెండింటిపై బలమైన ఆలోచన విధానాన్ని కలిగివుండాలి.

**502.5.** భవిష్యత్తులో పరిచర్యకు వచ్చే సేవకులకు మార్గదర్శకత్వం చేయడానికీ, సేవకు పిలుపునిచ్చే విధంగా పరిచారకుడు ఉండాలి.

**502.6.** పరిచర్యకు సంబంధించి దేవుని సేవకులైన వారికికృప వరాలూ, కరుణ సంబంధిత గుణాలను కలిగి ఉండాలి. ముఖ్యంగా ఆమె/అతడు దేవుని వాక్య జ్ఞానం

యెడల ఆసక్తి కలిగివుండాలి. సరైన తీర్పు తీర్చు వారిగానూ, విషయాల పట్ల మంచి అవగాహన కలిగిన వరుగానూ, మరి ముఖ్యంగా లేఖనాలలో వెల్లడించినట్లు రక్షణకు సంబంధించి స్పష్టమైన అభిప్రాయాన్ని కలిగియుండాలి. అతను/ఆమె పరిచర్య ద్వారా పరిశుద్ధులు జ్ఞానాభివృద్ధి నొంది నిష్టగా జీవిస్తారు. పాపులైన వారు, వారి పరిచర్యను బట్టి మార్పునొందుతారు. ఇంకా, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సువార్త సేవకుడు/సేవకురాలు ప్రార్థనలో ఇతరులకు మాదిరిగా ఉండాలి.

## II. పరిచర్యకు సంబంధించిన వర్గీకరణ
## A. సాధారణ సభ్యుల పరిచర్య

**503.** క్రైస్తవులందరూ తమను తాము క్రీస్తు సేవకులుగా భావించాలి.వారు దేవుని సేవ చేయుటకు తగిన మార్గాల గురించి దేవుని చిత్తాన్ని తెలుసుకోవాలి. (500)

**503.1.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ సాధారణ వ్యక్తులుగా ఉండి పరిచర్య కొనసాగించే వారిని గుర్తిస్తుంది. అట్టి వారు సంఘానికి తమకు కలిగిన వివిధ సామర్థ్యాలతో సేవ చేయవచ్చని కూడా ఇది గుర్తించింది. (ఎఫెసీయులు 4:11–12) సంఘం ఈ క్రింది పరిచర్యలను గుర్తించింది, ఇందులో కాపరి, సువార్తికుడు, మిషనరీ, ఉపాధ్యాయుడు, నిర్వాహకుడు, ప్రార్థనా మందిరంలో పరిచర్యను కొనసాగించడానికీ, ప్రత్యేక సేవకు సంబంధించి జిల్లా అసెంబ్లీలో వీరు కొనసాగవచ్చు.అయితే ఈ సేవకు సంబంధించిన పనిని కొనసాగించడానికి వీరికి సాధారణంగా శిక్షణ అవసరమై ఉంది. (605.3)

**503.2. సాధారణ పరిచారకుడు.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ లోని ఏ సభ్యుడైనా ఒక సంఘాన్ని స్థాపించు వానిగానూ, ఏదైనా వృత్తిలో ఉంటూ ఒక సంఘంలో కాపరిగా కొనసాగడమూ, ఉపాధ్యాయునిగానూ, సువార్తికునిగానూ, పాటలను పాడుచు ఉండే సువార్తికునిగానూ, గృహనిర్వాకునిగానూ, సంఘ సభ్యుల మధ్య సేవ కొనసాగించు వానిగానూ, లేదా ప్రత్యేకంగా ఇతర సేవలను చేసే వారుగానూ దేవుని పని చేయడానికి పిలుపు కలిగిన వానిగా ఉండాలి.

**503.3.** స్థానిక సంఘ సమితి కాపరి సిఫారసు మేరకుసాధారణ వ్యక్తులను మొదటగా వారి వ్యక్తిగత రక్షణ అనుభవాన్ని, వారి సామార్ధ్యాన్ని, సంఘంలో వారి ప్రమేయమూ, సేవ విషయంలో వారికున్న పరిజ్ఞానాన్ని పరిశీలించి అట్టి వారిని సాధారణ వ్యక్తుల (lay men) సేవ చేయడానికి పరిచారకునిగా ఆమోదించాలి.

**503.4.** స్థానిక సంఘ సమితి వారు, కాపరి గారి అనుమతి మేరకు సాధారణ వ్యక్తిగా ఉంటూ సేవ చేయడానికి వచ్చిన ప్రతి అభ్యర్థికి కాపరి, సంఘ బోర్డు కార్యదర్శి సంతకం చేసిన ధృవీకరణ పత్రాన్ని ఇవ్వవచ్చు.

**503.5.** నిరంతర శిక్షణతో కూడిన సేవ పరిచర్యకు సంబంధించి విద్యా కార్యక్రమంలో కనీసం రెండు పాఠ్యాంశాలను పూర్తి చేసి ఉంటే, కాపరి సిఫారసు మేరకు స్థానిక సంఘ కమిటీ, సాధారణ సభ్యునిగా ఉంటూ సేవ చేసే వారి ధృవీకరణ పత్రాన్ని ప్రతి ఏటా పునరుద్ధరించవచ్చు. వీరు ప్రతి ఏటా స్థానిక కమిటీకి నివేదికను సమర్పించాలి.

**503.6.** సాధారణ వ్యక్తుల చేసే పరిచర్య. సాధారణ వ్యక్తులు పరిచర్య కోసం సంఘాన్ని స్థాపించే వారుగానూ, వాక్యాన్ని అందించే కాపరిగానూ, ద్వి-వృత్తి చేసే కాపరిగానూ ఉంటూ, వారికి జిల్లాలో అప్పగించిన ఇతర పరిచర్య శాఖలో పనిచేస్తూ, ప్రామాణికంగా చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సును పూర్తి చేస్తారు. ఆవిధంగాపూర్తి చేసిన తర్వాత డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటు వారిచే సంతకం చేసిన ధృవీకరణ పత్రాన్ని జిల్లా సలహా బోర్డు ద్వారా సాధారణ వ్యక్తుల పరిచర్యకు వారిని జారీ చేయవచ్చు.

**503.7.** సాధారణ పరిచారకుడు. జిల్లా పర్యవేక్షణాధికారి, జిల్లా సలహా బోర్డు పర్యవేక్షణకు లోబడి సాధారణ వ్యక్తులు తాము సభ్యత్వం కలిగియున్న సంఘానికి వెలుపల అతను/ఆమె పరిచర్య చేయాడానికి నియమాకం జరుగుతుంది. వారు ప్రతి ఏటా జిల్లా పర్యవేక్షణాధికారికి, జిల్లా సలహా బోర్డు వారికి వార్షిక నివేదికను సమర్పించాలి. ఒకవేళ జిల్లాలో కేటాయించిన పని ఆగిపోయినప్పుడు, సాధారణ వ్యక్తులు తాము సభ్యత్వం కలిగియున్న సంఘంలో తిరిగి చేరడానికి, నివేదికను ఇచ్చేందుకు తెలపడం జరుగుతుంది.

**503.8.** ఆ విధంగా సాధారణ వ్యక్తులు తమ సాధారణ వ్యక్తుల పరిచర్యకు సంబంధించిన అద్యయనపు కోర్సు పూర్తి చేసిన తర్వాత, సాధారణ వ్యక్తులు తాము ఎంచుకొన్న పరిచర్య శాఖకు సంబంధించినిరంతర సాధారణ వ్యక్తుల పరిచర్య ట్రైనింగ్ కార్యాలయం ద్వారా ప్రత్యేకమైన అధ్యయనంలో ముందుకు సాగాలి.

**503.9.** బాప్తిస్మము, ప్రభు రాత్రి భోజన సంస్కారం వంటి ఆచారాలను నిర్వహించడానికి సాధారణ వ్యక్తులకు అధికారం లేదు. అంతేకాక వివాహ కార్యక్రమాలను అధికారికంగా కొనసాగించకూడదు.

## బి. అధికార పెద్దల పరిచర్య

**504.** ద చర్చ్ ఆఫ్ ద నజరేన్, పెద్దల బోధనా పరిచర్య క్రమాన్ని మాత్రమే గుర్తిస్తుంది. అధికార పెద్దగా ఉన్న సభ్యుడు సంఘానికి వివిధ సామర్థ్యాలతో సేవ చేయవచ్చని కూడా ఇది గుర్తించింది (ఎఫెసి 4:11–12). సంఘం ఈ క్రింది వర్గాల సేవలను గుర్తిస్తుంది, దీనిలో ఒక డిస్ట్రిక్ట్ అసెంబ్లీ పెద్ద, డీకన్ లేదా పరిస్థితులను బట్టి సేవ చేయడానికి అధికార పత్రం పొందిన సేవకుడు, లైసెన్స్ పొందిన సేవకుడు, కాపరి, సువార్తికుడు, మిషనరీ, ఉపాధ్యాయుడు, నిర్వాహకుడు, ప్రార్థనా మందిరానికి సంబంధించి ప్రత్యేకంగా సేవ చేయువారు. ఈ వర్గాలకు “కేటాయించిన సేవకుని” గా సేవ చేయడానికి సాధారణంగా, సేవకు శిక్షణ, ఆర్డినేషన్ (అభిషక్త నియామకం) అవసరం.ఆర్డినేషనుకు సంబంధించి రిసోర్స్ పుస్తకం ప్రతి వర్గానికి సంబంధించిన మార్గదర్శకాలను అందిస్తుంది. కేటాయించిన సేవకు పరిగణించాల్సిన అర్హతలను గుర్తించడంలో ఇది జిల్లా బోర్డులకు సహాయపడుతుంది. కేటాయించిన సేవకులు మాత్రమే డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో ఓటింగ్ సభ్యులు.

**504.1.** నిర్దిష్టమైన పనికి కేటాయించిన వ్యక్తులందరూ డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి ఏటా ఒక నివేదికను దాఖలు చేయాలి.

**504.2.** ఒక నిర్దిష్టమైన సేవకు కేటాయించిన వ్యక్తులందరూ ఏటా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా కార్యదర్శి సంతకం చేసిన సేవకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని, కేటాయించిన జిల్లా నుండి అభ్యర్థించవచ్చు, పొందవచ్చు.

**504.3.** పరిచర్యకు సంబంధించి ఒక ప్రత్యేకమైన సేవకు కేటాయించిన వ్యక్తులందరూ, ఏదైనా వైకల్యం (బలహీనత/అంగ వైకల్యం) సంభవించిన యెడల ఆమోదించిన వైద్య అధికారి ద్వారా “కేటాయించిన వికలాంగులు/బలహీనులు” జాబితాలోకి తీసుకోవచ్చు.

## III. పరిచర్య సంబంధిత బాధ్యతలు

**505.** పరిచర్యకు సంబంధించిన బాధ్యతలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**506. కార్య నిర్వాహకుడు**. కార్య నిర్వాహకుడైన వ్యక్తి ఒక పెద్దగానీ, లేదా డీకన్, జనరల్ అసెంబ్లీ చేత సాధారణ అధికారిగా ఎన్నుకోబడతారు; లేదా సాధారణ సంఘంలో సేవ చేయడానికి ఎన్నుకోబడిన లేదా నియమించబడిన అధికార పెద్దల సభ్యుడు. ఒక కార్య నిర్వాహకుడు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ చేత డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌గా ఎన్నుకోబడిన పెద్దవాడు కూడా కావచ్చు; లేదా అతను/ఆమె ఒక జిల్లాకు సంబంధించిన సేవలో ప్రాథమిక నియామకంగా ఎన్నుకోబడిన లేదా నియమించబడిన అధికార పెద్దలలో సభ్యుడు కూడా కావచ్చు. అలాంటి వ్యక్తిని సేవకు కేటాయిస్తారు.

**507. చాప్లిన్** (ప్రార్థనా మందిరంలో క్రైస్తవ సేవకుడు). ప్రార్థనా మందిరంలో గానీ, సైన్యంలోగానీ, ఒక సంస్థలో, లేదా పారిశ్రామిక ప్రార్థనా మందిరంలో ప్రత్యేక దైవిక పరిచర్యకు నియమించినట్టి ఒక సేవకుడు. ప్రార్థనా మందిరంలో సేవ చేయాలనుకునే సేవకులందరినీ వారి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదించాలి. ప్రార్థన మందిరంలో అతని లేదా ఆమె ప్రార్థనాధికారిగా సేవకు నియమితులైన వారు, తాము పనిచేస్తున్న చోట ఒక ప్రాథమిక నియామకంగా కేటాయించిన సేవకులు, ప్రతి ఏటా జిల్లా అసెంబ్లీకి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డుకు వారి సలహాలకు తగినట్లుగా నివేదికను ఇవ్వాలి. చర్చ్ ఆఫ్ ద నజరేన్‌తో అధికారికంగా సంప్రదించి సహవాస సభ్యులుగా చర్చ్ ఆఫ్ ద నజరేన్‌లోకి స్వీకరించవచ్చు, మాన్యువల్‌కు అనుగుణంగా మత ఆచారాలను, సేవ సంబంధమైన సంరక్షణతో కూడిన పరిచర్యను, దుఃఖంలో ఉన్నవారిని ఓదార్చడం, హెచ్చరికలు చేయడం, ప్రోత్సహించడం, మరి అన్ని విధాలుగా పాపుల ఒప్పుకోలు, విశ్వాసుల పవిత్రీకరణ, దేవుని ప్రజలను అత్యంత పవిత్రమైన విశ్వాసంతో పెంపొందించే విధంగా చేయాలి. (519, 538.9, 538.13)

**508**. పరిచారకురాలు (డీకెనెస్). నజరేన్ సంఘంలో సభ్యురాలిగా ఉన్న ఒక స్త్రీ. అనారోగ్యంతోనూ, అవసరతలో ఉన్నవారికి సేవ చెయ్యడంలోనూ, దుఃఖిస్తున్నవారిని ఆదరించడం, ఇతర క్రైస్తవ ఉపకార కార్యాలలో నిమగ్నం కావడానికి దైవికంగా నడిపించబడినట్లు నమ్ముతుంది. ఆమె జీవిత సామర్థ్యానికీ, కృపకూ,

ప్రయోజకత్వానికీ రుజువులను చూపించింది. 1985 కి ముందు సంవత్సరాల్లో లైసెన్స్ పొందినవారు లేదా డీకనెస్‌గా ప్రతిష్ట చెయ్యబడినవారు ఆ స్థాయిలో కొనసాగుతారు. అయితే ఆ స్త్రీలు క్రియాత్మక, కేటాయించబడిన పరిచర్యకు పిలువబడ్డారు, కాని బోధించడానికి పిలవబడలేదు, పరిచారకురాలి అభిషేకం కోసం ఆవశ్యకాలను పూర్తి చెయ్యాలి. కరుణా పరిచర్యల కోసం యోగ్యతలను కోరుతున్న స్త్రీలు సాధారణ పరిచారకురాలి ఆవశ్యకాలను అనుసరించాలి. (113.9, 503.2–503.9)

**509. విద్యావేత్త**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంబంధిత విద్యావేత్తయైన, ఒక అధికార పెద్దయైన, డీకన్ లేదా లైసెన్స్ పొందిన సేవకుడుయైన, విద్యా సంస్థలలో ఒకటైన పరిపాలనా సిబ్బందియైన లేదా అధ్యాపకులలో పనిచేయడానికి నియమించబడినట్టి వారిని, ఈ నియామకానికి విద్యావేత్తగా జిల్లా నియమించాలి.

**510. సువార్తికుడు**. భక్తిపరుడైన పెద్దగానీ, లేదా లైసెన్సు పొందిన సేవకుడు, సంఘం ద్వారా అధికారం పొంది ఇతర ప్రాంతాలలో యేసుక్రీస్తు సువార్తను వ్యాపింపచేయడానికీ, ప్రోత్సహించి, ఉజ్జీవపరచడానికి ప్రయాణిస్తూ, సువార్తను ప్రకటిస్తాడు. చర్చ్ ఆఫ్ ద నజరేన్ మూడు స్థాయిలలో సువార్త ప్రయాణాలను గుర్తించింది. దీనికి సేవకులుగా డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కేటాయించవచ్చు. సువార్తికునిగా రిజిస్టర్ అయిన వ్యక్తి, ప్రత్యేకంగా నియమించబడిన సువార్తికుడు, పరిమిత కాలానికి ఎంచుకొన్న సువార్తికుడు. సువార్త ప్రచారానికే సమయం కేటాయించుకొన్న సువార్తికుడు, స్థానిక సంఘానికి బయట ఉన్న అతను/ ఆమె, లేదా సంస్థలతో గానీ, వివిధ విభాగాలకు సంబంధించిన అతను/ఆమె గానీ, రిటైర్డ్ మెంట్ తో సంబంధాన్ని కొనసాగించని ప్రాధమిక నియామకం కలిగిన వారిని కేటాయించవచ్చు.

**510.1.** సువార్తికునిగా రిజిష్టర్ అయిన పెద్ద, లేదా జిల్లా నుంచి లైసెన్స్ పొందిన సేవకుడు, అతను/ఆమె ప్రాధమిక పరిచర్యగా సువార్త ప్రచారం కొనసాగించాలనే కోరికను సూచించవచ్చు. ఈ రిజిస్ట్రేషన్ ఒక సంవత్సరం పాటు ఉంటుంది. అసెంబ్లీకి ముందు సంవత్సరంలో జరిగిన ఆ సువార్త ప్రచారానికి సంబంధించిన నాణ్యమైన పని, పరిచర్య స్వభావమనే ఈ రెండింటిని బట్టి తదుపరి జిల్లా సమావేశాల ద్వారా ఈ పనికి సంబంధించి తదుపరి పునరుద్ధరణకు మంజూరు చేయడం జరుగుతుంది.

**510.2.** అధికారికంగా నియమితుడైనట్టి సువార్తికుడైన పెద్ద, రెండు పూర్తి సంవత్సరాలు పాటు, సువార్తికునిగా నమోదైన వారికి కావలసిన అన్ని అవసరాలను తీర్చాలి. కమిషన్ అనేది ఒక సంవత్సరం పాటు ఉండి, తదుపరి జిల్లా సమావేశాల ద్వారా అవసరాలను తీర్చడం కొనసాగించేవారికి పునరుద్ధరించబడుతుంది.

**510.3. పదవీకాలంలో ఉన్న సువార్తీకుడు.** పదవీకాలం సువార్తికుడు తన బాధ్యత కోసం దరఖాస్తు చేయడానికి ముందే నాలుగు పూర్తి సంవత్సరాలు, వరుస సంవత్సరాలు నియామక సువార్తీకుని ఆవశ్యకాలను పూర్తి చేసిన సంఘ పెద్ద. దీనిని జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు లేదా జిల్లా పరిచర్య బోర్డు సిఫార్సు చేస్తుంది, దేవుడు పిలుపు పొందిన సువార్తీకుని ఆసక్తి మేరకు బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల ఆసక్తి మేరకు కమిటీ ఆమోదిస్తుంది. సువార్తికుడు ఇకపై నియమించబడిన సువార్తికుడు ఆవశ్యకాలను నెరవేర్చకుండా ఉండేంత వరకూ లేక అతడు లేదా ఆమెకు పదవీ విరమణ హోదా లభించే వరకు ఈ బాధ్యతా హోదాలో కొనసాగుతారు. (231.2, 536)

**510.4.** సువార్తికుడు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కలిసి ఎన్నికల తరువాత ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి పదవీకాలంలో కొనసాగేసువార్తికునికి, సంఘం/ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం చేసే ప్రదేశం (pastoral) సంబంధాల సమీక్ష మాదిరిగానే ఒక సాధారణ స్వీయ-అంచనానూ, సమీక్షను నిర్వహిస్తారు. సమావేశాన్ని నిర్వహించడానికి, షెడ్యూల్ చేయడానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ బాధ్యత వహించాలి.ఈ సమావేశం సువార్తికుడితో సంప్రదించి షెడ్యూల్ చేయడం జరుగుతుంది. సమీక్ష పూర్తయిన తర్వాత, నిరంతర ఆమోదం కోసం అర్హత అవసరాలను అంచనా వేయడానికి ఫలితాల నివేదికను దేవుడు పిలుపు కలిగిన సువార్తికుని ఆసక్తి మేర కమిటీకి పంపడం జరుగుతుంది. (211.21)

**510.5.** సంఘం లేదా సంఘానికి సంబంధించి వివిధ విభాగాలలో పదవీ విరమణను కొనసాగించే ఒక పెద్ద గానీ, లేదా లైసెన్స్ పొందిన సేవకుడు గానీ సువార్త సమావేశాలకు సేవను కొనసాగించేలా దానిని పునరుద్ధరణ చేసుకోవడానికి వారు, పదవీ విరమణ అయిన తరువాత సౌవార్తీకరణ సేవ కోసం "రిటైర్డ్ ఇవాంజిలిజం సేవ" కు ధృవీకరణ పొందవచ్చు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సిఫారసు మేరకు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఓటు వేయడం ద్వారా ఇటువంటి ధృవీకరణ ఒక సంవత్సరానికి ఉంటుంది.

అంతేకాకుండా అసెంబ్లీకి ముందు సంవత్సరంలో వాస్తవంగా జరిగిన సువార్త ప్రచారపు పని ఆధారంగా తదుపరి జిల్లా సమావేశాల ద్వారా ఈ దృవీకరణ పునరుద్ధరించబడుతుంది.

**510.6.** సువార్త ప్రచార రంగంలోకి ప్రవేశించాలనుకునే పెద్ద లేదా లైసెన్స్ పొందిన సేవకుడు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సిఫారసు మేరకు అంతర్జాతీయ అధికార పెద్దల అభివృద్ధి కార్యాలయం గుర్తించవచ్చు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సిఫారసు మేరకు జిల్లా అసెంబ్లీ ద్వారా రిజిస్ట్రేషన్ లేదా కమిషన్ ఓటు వేయబడుతుంది.

**510.7.** సువార్తికుల ధృవీకరణ కోసం అయిన మార్గదర్శకాలూ, వారి విధులూ, నియామకం గూర్చి సోర్స్ బుక్ (మూల/ఆధార గ్రంధం) నందు ఉంటాయి.

**511. క్రైస్తవ విద్యా సంబంధిత సేవకుడు**. స్థానిక సంఘక్రైస్తవ విద్యా కార్యక్రమాల పరిచర్యలో సామర్ధ్యం కలిగి పనిచేసే అధికార పెద్ద అయిన సభ్యుడిని క్రైస్తవ విద్యా సంబంధింత సేవకునిగా నియమించవచ్చు.

**511.1**. 1985 కి ముందు సంవత్సరాల్లో, లైసెన్స్ పొందిన లేదా క్రైస్తవ విద్య సంబంధిత సేవకునిగా నియమితుడైన వ్యక్తి స్థిరంగా కొనసాగుతాడు. ఏదేమైనా, క్రైస్తవ విద్య సేవకునిగా ఆ విధిని కొనసాగించాలని కోరుకునే వ్యక్తులు ఈ పరిచర్యకు సంబంధించి డీకన్ క్రమాన్ని క్రమబద్ధీకరించడానికి తమ విశ్వసనీయతకు సంబంధించి కావలసిన వాటిని పూర్తి చేయాలి.

**512. సంగీత పరిచారకుడు**. నజరేన్ సంఘ సభ్యులలో ఎవరినైనా సంగీత పరిచర్యకు పిలుపువున్నట్లుగా భావిస్తున్న చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యుడిని డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఒక సంవత్సరం పాటు ఆ వ్యక్తిని సంగీత పరిచారకునిగా నియమించవచ్చు, అలాంటి వ్యక్తి:

1. సభ్యత్వం ఉన్న స్థానిక సంఘంకు సంఘ బోర్డు అటువంటి వ్యక్తిని సిఫారసు చేయాలి.
2. కృపను గూర్చి, తలంతులను గూర్చివాటి ఉపయోగార్ధమై సాక్ష్యాన్ని ఇవ్వాలి.
3. సంగీత పరిచర్యలో కనీసం ఒక సంవత్సరం అనుభవం ఉండాలి.

4. గుర్తింపు పొందిన ఉపాధ్యాయుని క్రింద ఒక సంవత్సరం స్వర అధ్యయనం చేయడం, ఇంకా సక్రమమైన అధ్యయనం లేదా సంగీత కళాకారులకు సూచించిన సమానమైన కోర్సును అభ్యసిస్తూ ఉండాలి, లేదా పూర్తి చేసి ఉండాలి.
5. సంగీత పరిచారకునిగా క్రమం తప్పకుండా ఆ పనిలో నిమగ్నమై ఉండాలి.
6. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ పరివేక్షణలో, ఆ వ్యక్తి అతను లేదా ఆమె సంఘ సభ్యత్వాన్ని కలిగి ఉండి, వారికి సంబంధించిన పరిజ్ఞానమూ, ఆధ్యాత్మిక అర్హతలను పరిశీలించి ఆ పనిని గురించినసామర్ధ్యాన్ని జాగ్రత్తగా వహించాలి. (205.10)

**512.1.** ఈ పరిచర్య శాఖకు సంబంధించి వారి ప్రాధమిక నియామకం, వృత్తిగా నిర్వహించే వ్యక్తులు మాత్రమే కేటాయించిన సేవకులుగా పరిగణించాలి.

**513. మిషనరీ** (పంపబడిన సేవకుడు).మిషనరీగా వెళ్ళే వ్యక్తి అధికార పెద్దలలో సభ్యుడుగా గానీ, లేదా గ్లోబల్ మిషన్ పర్యవేక్షణలో సేవకునిగా చేసే సాధారణ వ్యక్తులై ఉండాలి. అట్టి నియామకానికి ఎంపికైన సేవకుడు, ఆ పనికి సంబంధించి విశ్వాస యోగ్యమైన నిదర్శనను కలిగిన వారిని సేవకునిగా పరిగణించాలి.

**514. కాపరి (పాస్టర్).** కాపరి నిర్దేశితంగా నియమించినట్టి ఒక పెద్ద గానీ, లేదా లైసెన్స్ పొందిన సేవకుడు (పెద్దగా అతని విధి విధానం) అయిన వ్యక్తి, దేవుని పిలుపూ, ప్రజల మద్దతు మేరకు స్థానిక సంఘ పర్యవేక్షణతో, స్థానిక సంఘానికి కాపరిగా నియమితుడైన సేవకుడు. (115, 213, 533.4)

## 515. కాపరి (పాస్టర్) ప్రధాన విధులు:

**515.1.** ప్రార్ధన.

**515.2**. దేవుని వాక్యాన్ని ప్రకటించడం.

**515.3.** సేవ పరిచర్య కోసం పవిత్రులను సిద్ధం చేయండి.

**515.4.** ప్రభు భోజనమూ, బాప్తిస్మము వంటి సంస్కరాలను నిర్వహించడం. కనీసం మూడు నెలల కొకమారు ప్రభు భోజన సంస్కారం నిర్వహిస్తుండాలి. ఈ విధమైన కృపా సాధనాలకు సంబంధించిన ప్రత్యేక సందర్భాల వైపు వెళ్ళటానికి మరింత

తరుచుగా సంఘ కాపరులు ప్రోత్సహించాలి. పేరా 532.7 లోని నిబంధనలను ప్రకారం జిల్లా లైసెన్స్ పొందని స్థానిక సేవకుడు, ఈ సంస్కారాన్ని సంబంధిత లైసెన్సు పొందిన జిల్లా సేవకులచే ఈ కార్యక్రమాని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలి. స్థానిక సంఘ కాపరిగా ఉండేందుకు లైసెన్సు పొందిన సేవకుడు, బాప్తిస్మము, ప్రభు భోజనం వంటి సంస్కారాలు చేయడానికి అర్హులు కారు. కాపరి పర్యవేక్షణలో, ప్రభు రాత్రి భోజన సంస్కారాన్ని స్వదేశానికి వెళ్ళే వ్యక్తికి ఇచ్చేలా పరిగణనలోకి తీసుకోవాలి.

**515.5.** కాపరిగా ఉన్న వ్యక్తి గృహ సందర్శనాల ద్వారా ప్రజలను దర్శించి వారిని గూర్చి శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా అవసరతలో ఉన్న వారినీ, రోగగ్రస్తులైన వారిని దర్శించాలి.

**515.6.** ఎవరైతే దుఖంలో ఉన్నారో వారిని ఆదరించాలి.

**515.7.** గొప్ప ఓర్పుతో, సరైన బోధతో, సూచనలతో సరిదిద్దండి, గద్దించండి, మందలించండి, ప్రోత్సహించండి.

**515.8.** పాపుల మారుమనస్సు నిమిత్తం, వారి పరిపూర్ణమైన జీవిత పవిత్రీకరణకోసం, ఇంకా దేవుని ప్రజలు పరిశుద్ధతలో కట్టబడే విధంగా వేడుకోండి. (19)

**515.9.** క్రైస్తవ సంప్రదాయమైన వివాహాలకు సంబంధించిన విషయాలపై తగిన శ్రద్ధ వహించాలి. క్రైస్తవ వివాహంలోని పవిత్రతను, వారి స్వంత వైవాహిక స్థితిపై జాగ్రత్తగా దృష్టి పెట్టి, అన్ని రకాల కమ్యూనికేషన్స్ అనగా మాటల ద్వారా, భావాల ద్వారా, రాతపూర్వకమైన సమాచారాన్ని అందిస్తూ, వివాహానికి ముందుగా సూచలను ఇస్తూ, ఇతరులకు పరిచర్య చేయడం ద్వారా క్రైస్తవ సంప్రదాయంలో వివాహ వేడుకను గంభీరంగా కొనసాగించాలి. (538.19)

**515.10.** క్రైస్తవ పరిచర్య పట్ల ప్రజలు అనుభూతి చెందుతున్నారు అనే పిలుపును పెంపొందించుకొని, అలాంటి వారికి సలహాలిస్తూ, పరిచర్య కొరకు తగిన విధంగా సిద్ధపరచి వారిని నడిపిస్తారు.

**515.11.** దేవునికీ, సంఘానికి సంబంధించిన జీవితకాల అభ్యాస కార్యక్రమాల కోసం అంచనాలను వేసి వేరవేరుస్తారు. (538.18)

**515.12.** పరిచర్య కొనసాగించే సంవత్సరాలలో అతను లేదా ఆమె తమ స్వంత పిలుపుని స్థిరపరుచుకొని, వారు తమ ఆత్మను సుసంపన్నం చేసే వ్యక్తిగత భక్తి జీవితాన్ని కొనసాగించాలి. వారు వివాహితులైతే, ఆ వివాహ సంబంధం యొక్క సమగ్రతనూ, శక్తివంతమైన వివాహ బాంధావ్యన్ని కాపాడుకోవాలి.

## 516. కాపరి (పాస్టర్) పరిపాలనా విధులు:

**516.1.** 107 మరియు 107.1 పేరాలు ప్రకారం వ్యక్తులను స్థానిక సంఘ సభ్యులుగా స్వీకరించాలి,

**516.2**. స్థానిక సంఘానికి సంబంధించిన అన్ని విభాగాల పనులను చూస్తూ కాపరి జాగ్రత్త వహించాలి.

**516.3.** పేరా 145.8 కు అనుగుణంగా సండే స్కూల్ / బైబిల్ స్టడీస్ / చిన్న సమూహాల ఉపాధ్యాయులను నియమించాలి.

**516.4.** 1–21, 28–33 పేరాల్లోని చర్చ్ ఆఫ్ ద నజరేన్ రాజ్యాంగమూ, క్రైస్తవ ప్రవర్తనకు సంబంధించిన ఒడంబడికను సమాజానికి తెలిసేలా చదవండి, ఈ రెంటిని కలుపుకొని, మాన్యువల్‌లోని ఈ విభాగాన్ని ప్రతి సంవత్సరమూ, లేదా సంవత్సరం లోపల ముద్రించి పంపిణీ చేయాలి. (114)

**516.5.** స్థానిక సంఘం అన్ని విభాగాల నుండి సిద్దపరచిన గణాంక నివేదికలన్నిటినీ పర్యవేక్షించాలి. అటువంటి నివేదికలన్నింటినీ జిల్లా కార్యదర్శి ద్వారా డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సమర్పించాలి. (114.1)

**516.6.** జిల్లా, సాధారణ సంఘం ప్రచార లక్ష్యాలూ, కార్యక్రమాలకూ అనుగుణంగా స్థానిక సంఘానికి సంబంధించి సువార్త, విద్య, భక్తి, విస్తరణ కార్యక్రమాలకు సంబంధించి నాయకత్వపు తర్ఫీదు ఇవ్వాలి.

**516.7.** స్థానిక సంఘం, దాని సంబంధిత విభాగాల స్థితిగతులపై నివేదికనూ, అధ్యయనం లేదా అమలు కోసం భవిష్యత్తు అవసరాలకు సంబంధించి ప్రాంతాలతో సహా ఒక నివేదికను సిద్దపరచి సహా వార్షిక సంఘం సమావేశానికి సమర్పించాలి.

**516.8.** సంఘం సభ్యునిపై దాఖలు చేసిన కేసులో విచారణకై ముగ్గురు సంఘ సభ్యులతో కూడిన ఒక దర్యాప్తు కమిటీని నియమించాలి. (605)

**516.9.** స్థానిక ఎన్.ఎం.ఐ ద్వారా సేకరించిన అన్ని ప్రపంచ సౌవార్తీకరణ నిధులను (డబ్బును) వెంటనే సాధారణ కోశాధికారికి పంపడం జరుగుతుంది; అంతేకాకుండా జిల్లా మంత్రిత్వ శాఖ కోసమైన నిధులన్ని వెంటనే జిల్లా కోశాధికారికి పంపడం జరుగుతుంది. (136.2)

**516.10.** స్థానిక సంఘాలలో చెల్లింపులు చేసే ఉద్యోగులందరినీ సంఘ బోర్డుకు ఎంపిక చేసి, అలాగే వారిని పర్యవేక్షించాలి. (159.1–159.3)

**516.11.** మాన్యువల్‌లో రియల్ ఎస్టేట్, తనఖాలు, తనఖాల విడుదలలు, ఒప్పందాలూ, ఇతర చట్టపరమైన పత్రాలకు సంబంధించి అన్ని ఒప్పందాలుపై సంఘ కార్యదర్శితో కలిసి సంతకం చేయండి.(102.3, 103–104.3)

**516.12.** స్థానిక సంఘ సభ్యుడు లేదా స్నేహితుడు అదే అసెంబ్లీ జిల్లాలోని మరొక ప్రాంతంలోని విభాగానికి వెళ్ళినప్పుడు, మునుపటి స్థానిక సంఘంతో కీలకమైన అనుబంధం సాధ్యం కాదు, కాబట్టి అట్టి సభ్యుని లేదా స్నేహితుడి చిరునామాను సమీప సంఘ కాపరికి తెలియజేస్తుంది.

**516.13.** ప్రపంచ సౌవార్తీకరణ నిధి వర్తించే ఏదైనా జిల్లాలోని పరిచర్యకు సంబంధించిన నిధులూ, ప్రాంతీయ లేదా జాతీయ బోర్డులచే స్థాపించినట్టి ఏదైనా నిధులతో సహా స్థానిక సంఘానికి కేటాయించిన అన్ని లక్ష్యాలకు ఆ నిధులను సంఘం బోర్డుతో కలిసి ఏర్పాటు చేయండి, ఇంకా వాటిని సర్దుబాటు చేస్తుంది. (32.2, 130, 153)

**516.14.** ఏ సభ్యుడైన తన సభ్యత్వం, ప్రశంసల సర్టిఫికేట్ లేదా రిలీజ్ లేఖను అభ్యర్థించినప్పుడు సంఘ కాపరి ఇవ్వవచ్చును.(111–111.1, 112.2, 815–818)

**516.15.** కాపరి అతను లేదా ఆమె ఎక్స్–అఫిషియో (అధికారారీత్య), స్థానిక సంఘ అధ్యక్షుడు, సంఘ బోర్డు చైర్‌పర్సన్, అందరి చేత సంఘంలో ఎన్నుకోబడిన, లేదా స్టాండింగ్ బోర్డు, లేదా కమిటీలలో సభ్యుడు, స్థానిక సంఘ అన్ని రికార్డులకు సంబంధించిన సమాచారాన్ని కలిగి ఉండి, సేవ చేస్తారు.(127, 145, 150, 151, 152.1)

**517.** స్థానిక సంఘ అన్ని విభాగాల అధిపతుల నామినేషను, లేదా నజరేన్ సంఘ పిల్లల సంరక్షణ / పాఠశాల (పుట్టుక నుండి మాధ్యమిక విద్య వరకు) సంస్థలో కాపరి మాట్లాడేందుకు హక్కు ఉంటుంది.

**518.** కాపరి, అతని లేదా ఆమె కుటుంబంలోని సభ్యులు ఆర్థికపరమైన ఆవాంతరాలను సృష్టించడం, నిధులు ఖర్చు చేయడం, డబ్బును లెక్కించడం లేదా సంఘ ఆర్థిక ఖాతాలకు అనియంత్రిత కలిగి ఉండటం నిషేధించడమైంది. సంఘ బోర్డు లేదా సంఘ సమావేశం, మెజారిటీ ఓటుతో, జిల్లా సలహా బోర్డు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నుండి మినహాయింపును అభ్యర్థించవచ్చు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా మండలిలో ఎక్కువ మంది మినహాయింపును ఆమోదిస్తే, సంఘ బోర్డు కార్యదర్శికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అభ్యర్థనకు వ్రాతపూర్వకమైన అనుమతి ఇస్తారు, వారు చర్యను సంఘం రికార్డులలో నమోదు చేస్తారు. తక్షణ కుటుంబం జాబితాలో జీవిత భాగస్వామి, పిల్లలు, తోబుట్టువులు లేదా తల్లిదండ్రులు ఉంటారు. (129.1, 129.21–129.22)

**519.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు ఐక్య సలహా కోసం కాపరి ఎల్లప్పుడూ తగిన గౌరవం చూపాలి. (225.2, 538.2)

**520.** ఒకవేళ లైసెన్స్ పొందిన లేదా నియమితుడైన సేవకుడు మరొక సంఘం నుండి విశ్వాసయోగ్యమైన ఆనవాలులను కనపరిస్తే, జిల్లా అసెంబ్లీ సమావేశాల మధ్యకాలంలోస్థానిక చర్చిలో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి. జిల్లా సలహా బోర్డు నుంచి అనుకూలమైన సిఫార్సును పొందకుండా కాపరి అటువంటి దరఖాస్తుదారుని స్వీకరించలేరు. (107, 228)

**521.** కాపరి ఇట్టి కార్యాలయం అమలుపరచడం కోసం జిల్లా అసెంబ్లీకి అనుకూలంగా ఉండాలి, అతను లేదా ఆమె ప్రతిఏటా రిపోర్ట్ చేయాలి, వ్యక్తిగత క్రైస్తవ అనుభవానికి సంబంధించి సంక్షిప్త సాక్ష్యం ఇవ్వాలి.(205.3, 532.8, 538.9)

**522.** స్వతస్సిద్ధంగా అతను లేదా ఆమె కాపరిగా సేవ చేస్తున సంఘంలో సభ్యులవుతారు. లేదా, అతను/ఆమె ఇష్టపడే సంఘ బాధ్యతలో ఒకటి కంటే ఎక్కువ సంఘాల విషయంలో సభ్యులవుతారు. (538.8)

**523.** సేవకు సంబంధించి ఒక కాపరి లేదా అసోసియేట్ కాపరులకు సంబంధించిఒక శాఖ ఉంటుంది, వీరికి ఆమోదించి సంతకం చేసిన తగిన పాలక లైసెన్స్ ఏజెన్సీలచే గుర్తించినట్టి సేవకు సంబంధించిన శాఖల ప్రత్యేక విభాగాలలో పని చేయవచ్చు. సంఘానికి సంబంధించి ఈ స్థాయి సంబంధమైన సేవలకు పిలిచే సంఘాధికారుల సభ్యుడిని, దానికి కేటాయించిన సేవకునిగా పరిగణించవచ్చు

**524. కావలసినది అందించే కాపరి**. ఈ విధంగా సంఘంలో అవసరమైన వాటిని అందించే కాపరిని నియమించే అధికారం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు ఉంటుంది, వారు ఈ క్రింది నిబంధనలకు లోబడి పనిచేస్తారు:

1. సంఘంలో అవసరమైన వాటిని అందించే కాపరి మరే ఇతర నియామకంలో పనిచేస్తున్న అధికారులలోని ఒక చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యుడు కావచ్చు, స్థానిక సేవకుడు లేదా చర్చ్ ఆఫ్ ద నజరేన్ లో ఏదైనా పని చేయుచూ సేవను చేస్తున్న వ్యక్తి, మరొక సంఘం నుండి బదిలీయైన సేవకుడు కావచ్చు.
2. సంఘంలో ఉన్నత స్థానమైన వేదికపై నిలబడి ఆధ్యాత్మిక పరిచర్యను అందించేందుకు తాత్కాలికంగా ఒక కాపరి నియమించబడతారు, అయితే సంఘ పరిచర్యకు సంబంధించిన సంఘ సంస్కారాలు నిర్వహించడానికి లేదా వివాహాలు చేయటానికి వారికి అధికారం ఉండదు, ఆ అధికారం అతనికి లేదా ఆమెకు వేరే ప్రాతిపదికన కట్టుబడి ఉంటే తప్ప, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ చేత అధికారం ఇవ్వకపోతే, అతను లేదా ఆమె నివేదికల దాఖలు చేయడం తప్ప కాపరికి సంబంధించిన పరిపాలనా పనితీరును నిర్వహించరు.
3. సంఘంలో అవసరమైన వాటిని అందించే కాపరి సంఘ సభ్యత్వం అతను లేదా ఆమె పనిచేస్తున్న సంఘానికి స్వయం సిద్ధంగా బదిలీ చేయబడదు.
4. అతను లేదా ఆమె వేరే హక్కు ద్వారా ఓటింగ్ సభ్యులైతే తప్ప సంఘంలో అవసరమైన వాటిని పొందుపరచడానికి నియమితులైన కాపరి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నాన్‌వోటింగ్ (ఓటు వేయని) సభ్యుడిగా ఉండాలి.
5. ఈ విధంగా నియమితులైన కాపరిని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఎప్పుడైన తొలగించవచ్చు లేదా భర్తీ చేయవచ్చు.

**525. తల్లిదండ్రుల అనుబంధ సమాజానికి సంబంధించిన కాపరి**. తల్లిదండ్రుల–అనుబంధ సమాజానికి నాయకత్వం వహించే పెద్ద లేదా జిల్లా లైసెన్స్ పొందిన సేవకుడుతనకు కేటాయించిన పరిచర్యకు సేవకునిగా ఉండాలి. తల్లిదండ్రుల అనుబంధ సమాజం కాపరి జిల్లా చేత నియమించబడవచ్చు.

**526. తాత్కాలిక కాపరి**. ఒక సంఘ పెద్దను డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు సిఫారసు ద్వారా కేటాయించిన చోటుకు తాత్కాలికంగా జిల్లా అసెంబ్లీ ఆమోదించవచ్చు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, స్థానిక సంఘ బోర్డు పిలిచినప్పుడు అట్టి వారు సేవ చేయవచ్చు. (212.1)

**527**. **పాటల సువార్తికుడు**. పాటలకు సంబంధించిన సువార్తికుడు చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యుడై ఉండి, అతను/ఆమె కలిగియున్న సమయంలోని ఎక్కువ భాగాన్ని సంగీతం ద్వారా సువార్త పరిచర్యకు కేటాయించడం. విశ్వాసయోగ్యమైన నిదర్శనం కలిగి సువార్త పరిచర్యలో చురుకుగా పాల్గొన్నవ్యక్తియై ఉండి, సంఘం లేదా దానికి సంబంధించిన విభాగాలు లేదా సంస్థలతో రిటైర్డ్ సంబంధాన్ని కొనసాగించని వారిని కేటాయించిన పరిచర్యకు నియమించడం జరుగుతుంది.

**527.1.** పాటల సువార్తికునికి సంబంధించిన విధుల ధృవీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు, విధానాలు సోర్స్‌బుక్ ఆన్ ఆర్డినేషన్‌లో ఉన్నాయి.

**528. ప్రత్యేక సేవ**. క్రియాశీలకమైన సేవలో ఉన్న సంఘం అధికారుల సభ్యులను ప్రత్యేక సేవకు నియమించాలి, ఇటువంటి సేవను జిల్లా అసెంబ్లీ ఆమోదించినట్లయితే, జిల్లా చేత కేటాయించిన సేవకునిగా జాబితాలో ఉంటుంది. చర్చ్ ఆఫ్ ద నజరేన్ తో సంబంధాన్ని కొనసాగించడానికి నియమితులైన ప్రత్యేక సేవకుల అవసరం, ప్రతి సంవత్సరం జిల్లా సలహా బోర్డు, జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా శాఖకు లిఖితపూర్వకంగా సమర్పించడం అనేది చర్చ్ ఆఫ్ ద నజరేన్‌తో వారు కొనసాగిస్తున్న విధానంలో జరుగుతుంది.

**528.1.** సంఘానికి సంబంధించి ఒక అధికార పెద్దలలోని సభ్యుడు తమకు కలిగిన పరిచర్యా సామర్థ్యాన్ని బట్టి విద్యా సంస్థ, సువార్త, లేదా మిషనరీ సంస్థతో సేవ చేయడానికి అతన్ని లేదా ఆమెని జిల్లా సలహా బోర్డు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ వారు జాగ్రత్తగా పరిశీలించిన తరువాత తగిన పరిచర్యకు ఆమోదించడం జరుగుతుంది. ఇది

సంఘానికి నేరుగా సంబంధం లేకుండా, 538.13కు అనుగుణంగా ప్రత్యేక సేవకు నియమించడం జరుగుతుంది.

**528.2.** స్వల్ప కాలానికి లేదా గైర్హాజరైన సెలవులకు మధ్య అధికార పెద్దగా ఉన్న సభ్యుడిని జిల్లా సలహా బోర్డు సిఫారసు మేరకు ప్రత్యేక సేవకు నియమించవచ్చు.

## IV. అధికార పెద్దల విద్యార్హతలు
## A. నిరూపితమైన పరిచర్య కోసం విద్యా పునాదులు

**529.** పవిత్రమైన దేవుని సందేశాన్ని, సువార్త అవకాశాలు ఉన్న కొత్త ప్రదేశాలలో విస్తరింపచేయడానికీ, వ్యాపింపచేయడానికి క్రైస్తవ విద్య చాలా ముఖ్యమైనది. గనుక దీనిని దేవుని పిలుపు కలిగిన సేవకుల కొరకు రూపొందించడం జరిగింది. మత్తయి 28:19–20లోని వచనంను అనుసరించి క్రీస్తు తన సంఘానికి ఆజ్ఞాపించిన ఆదేశానుసారంగా "సమస్త దేశాలలో క్రీస్తులాంటి శిష్యులను చేయటం" అనే ప్రాముఖ్యమైన లక్ష్యాన్ని స్పష్టమైన అవగాహనతో మేము గుర్తించాము. ఇందులో ఎక్కువ భాగం ప్రధానంగా వేదాంత విద్య, బైబిలు సంబంధిత ప్రవర్తన, ఇది చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరిచర్యలో సేవకులుగా నియమించడానికి దారితీస్తుంది. జిల్లా అధ్యయన బోర్డు సంబంధిత శాఖ ప్రతి విద్యార్థి అతను లేదా ఆమె ధృవీకరించినట్టి అధ్యయానానికి సంబంధించిన కోర్సులో పురోగతిని నిర్ణయిస్తుంది.

**529.1.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రపంచవ్యాప్తంగా అనేక రకాల విద్యాసంస్థలూ, ఇంకా అనేక విధములైన కార్యక్రమాలను అందిస్తుంది. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో కలిగిన వనరులు ఆధారంగా పరిచర్యకు సంబంధించిన విద్యా సంస్థలను అందించడానికి ఒకటి కంటే ఎక్కువ కార్యక్రమాలను అభివృద్ధి చేసే విధంగా అనుమతిస్తాయి. ప్రపంచంలో అతను/ఆమె కలిగి ఉన్న సంఘం ద్వారా ధృవీకరించిన అధ్యయానానికి సంబంధించి అత్యంత ప్రాముఖ్యమైన విద్యా ప్రయోజనాన్ని పొందాలని భావిస్తున్నారు. అలా సాధ్యం కానప్పుడు, దేవుడు పిలిచిన ప్రతి వ్యక్తిని సాధ్యమైనంతవరకు సంఘంలో శక్యమైన పరిచర్య చేయడానికి నిర్వహణకు సంబంధించిన వ్యవస్థలలో ఉపయోగించుకుంటుంది. విద్యార్థులు చేయగలిగిన ప్రామాణికమైన అధ్యయన కోర్సును, జిల్లా పరిచర్య అధ్యయన బోర్డ్ వారి నిర్వహణలో పర్యవేక్షిస్తారు లేదా నజరేన్ ఉన్నత విద్యా సంస్థ అభివృద్ధి చేసే పంపిణీ చేస్తారు. ఆ విధంగా చెల్లుబాటు అయ్యే అధ్యయనపు ప్రతి వ్యక్తీకరణ

ఇంటర్నేషనల్ సోర్స్ బుక్ ఆన్ డెవలప్మెంటల్ స్టాండర్డ్స్ ఫర్ ఆర్డినేషన్, ప్రాంతీయ సోర్స్ బుక్ ఆన్ ఆర్డినేషన్లో పేర్కొన్న సాధారణ ప్రమాణాలను కలిగి ఉండాలి

**529.2.** లైసెన్స్ పొందిన సేవకుడు అధ్యయనం చేసిన కోర్సును సంతృప్తికరంగా పూర్తి చేసినప్పుడు, ఆ సంబంధిత విద్యను అందచేసిన వారు లైసెన్స్ పొందిన సేవకునికి పూర్తి చేసిన ధృవీకరణ పత్రాన్ని జారీ చేయాలి. ప్రామాణికమైన అధ్యయనం నుండి గ్రాడ్యుయేషన్ కోసం జిల్లా అసెంబ్లీకి లైసెన్స్ పొందిన సేవకునికి సిఫారసును పరిగణనలోకి తీసుకునే బాధ్యతను జిల్లా అధ్యయన బోర్డుకి సమర్పించాలి.

**529.3. పరిచర్య సిద్ధపాటు కోసం సాధారణ పాఠ్య ప్రణాళిక భాగాలు.** పాఠ్యాంశాలు తరచుగా అకాడెమిక్ ప్రోగ్రామ్‌లు, కోర్సు కంటెంట్‌గా మాత్రమే భావించబడుతున్నప్పటికీ దాని భావన చాలా గొప్పది. బోధకుని స్వభావమూ, విద్యార్థులకూ బోధకునికి మద్య ఉన్న సంబంధం, పర్యావరణమూ, విద్యార్థుల గత అనుభవాలతో కలిపి కోర్సుకు సంబంధించిన పూర్తి పాఠ్యాంశాలను రూపొందించడం జరిగింది. ఏదేమైనా, సేవా పరిచర్య తయారీకి సంబంధించి పాఠ్యాంశాల్లో ప్రాథమిక విద్యను అందించే కనీస కోర్సులు ఉంటాయి. సాంస్కృతిక వ్యత్యాసాలూ, వివిధ రకాల వనరులు, పాఠ్యాంశాల నిర్మాణాలలో విభిన్న వివరాలు అవసరం. ఏదేమైనా, గ్లోబల్ అధికారుల అభివృద్ధి ఆమోదం పొందే నిర్దేశిత శాఖకు విద్యా పునాదులు అందించే అన్ని కార్యక్రమాలకు సంబందించి వాటిసామర్థ్యం, సందర్భం పట్ల జాగ్రత్తగా శ్రద్ధ వహించాలి. ప్రామాణికంగా చెల్లుబాటు అయ్యే విద్య ఉద్దేశ్యం ఏమిటంటే, నాలుగు అంశాలను వివిధ స్థాయిలలో కలిగి ఉంటుంది. సేవకులైన వారు చర్చ్ ఆఫ్ ద నజరేన్ మిషన్ ప్రకటన నెరవేర్చడానికి సహాయపడుతుంది.ఈ విధంగా బోర్డు జనరల్ సూపరింటెండెంట్స్ అంగీకరించారు:

"చర్చ్ ఆఫ్ ద నజరేన్ లక్ష్యం సమస్త దేశాలలో క్రీస్తులాంటి శిష్యులను చేయడమే."

"చర్చ్ ఆఫ్ ద నజరేన్ ప్రాధమిక లక్ష్యం క్రైస్తవ పవిత్రతను పరిరక్షించడం, ప్రచారం చేయడం ద్వారా దేవుని రాజ్యాన్ని పురోగమింపజేయడం."

"చర్చ్ ఆఫ్ ద నజరేన్ కలిగి వున్న క్లిష్టమైన లక్ష్యాలు 'పవిత్రమైన క్రైస్తవ సహవాసం, పాపుల మార్పు, విశ్వాసుల పరిపూర్ణమైన పవిత్రీకరణ, పరిశుద్దతలో

వారి ఎదుగుదల, వారి నిరాడంబరత, ప్రతి జీవికి సువార్త ప్రకటించడంతో పాటు ఆదిమ క్రొత్త నిబంధన సంఘంలో కలిగివున్న ఆత్మీయ బలం.” (19).

అంగీకారయోగ్యమైన అధ్యయనం (కోర్సు) ఈ క్రింది వర్గాలలో వివరించడం జరిగింది:

- **సారాంశం** - పాత, క్రొత్త నిబంధనల భావం, క్రైస్తవ విశ్వాసపు వేదాంతం, సంఘ చరిత్ర, మిషన్ గూర్చిన పరిజ్ఞానమనేది పరిచర్యకు అవసరం. లేఖనాన్ని ఎలా అర్థం చేసుకోవాలో, మన వెస్లియన్ విలక్షణతలు, పరిశుద్ధతను గూర్చిన సిద్ధాంతం, చర్చ్ ఆఫ్ ద నజరేన్ చరిత్ర, దాని వ్యవస్థీకృతను ఈ కోర్సులలో చేర్చాలి.
- **యోగ్యత** – మౌఖిక, వ్రాతపూర్వక సంభాషణలో నైపుణ్యాలు; నిర్వహణ, నాయకత్వం; ఆర్థికస్థితి; విశ్లేషణాత్మకమైన ఆలోచన కూడా పరిచర్యకు అవసరం. ఈ ప్రాంతాలలో సాధారణ విద్యతో పాటు, బోధన, మతసంబంధ సంరక్షణ, కౌన్సెలింగ్, బైబిల్ వివరణ, ఆరాధన, సమర్థవంతమైన సువార్త, జీవిత వనరులకు సంబంధించి బైబిల్ గృహనిర్వహకత్వం, క్రైస్తవ విద్య, సంఘ పరిపాలనలో నైపుణ్యాలను అందించే కోర్సులు తప్పనిసరిగా చేర్చబడాలి. అంగీకారాయోగ్యమైన అధ్యయనం నుండి పట్టభద్రుడయ్యేందుకు విద్యార్థులకు సేవా విధానాలు, పద్ధతులు, సామర్థ్య అభివృద్ధిలో నిర్దేశించడానికివిద్యను అందించు వారి నుంచి ఇంకా స్థానిక సంఘ భాగస్వామ్యం అవసరం.
- **ప్రవర్తన** – కుటుంబ సంబంధాలలో వ్యక్తిగతమైన ఎదుగుదలతో కూడిన ప్రవర్తన, నీతి, ఆధ్యాత్మిక స్థితి, పరిచర్యకు ఎంతో అవసరం. క్రైస్తవ నీతి, ఆధ్యాత్మిక నిర్మాణం, మానవ అభివృద్ధి, సేవకు సంబంధించిన వ్యక్తిత్వం, వివాహం, కుటుంబమును గూర్చినట్టి క్రియాశీల శాస్త్రం వంటి రంగాలను సూచించే కోర్సులు తప్పనిసరిగా చేర్చాలి.
- **సందర్భం** - సేవకుడు చరిత్ర, సమకాలీన సందర్భాలను రెంటిని అర్థం చేసుకోవాలి. ఇంకా ప్రపంచ దృష్టికోణం, సామాజిక వాతావరణం, సంఘం సాక్ష్యమిచ్చే సంస్కృతిని అర్థం చేసుకోవాలి. ఆంత్రోపాలజీ, సోషియాలజీ, క్రాస్–కల్చరల్ కమ్యూనికేషన్, మిషన్లు, సాంఘిక అధ్యయనాల సమస్యలను పరిష్కరించే కోర్సులు తప్పనిసరిగా చేర్చాలి.

**529.4.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ కాని పాఠశాలల్లో లేదా నజరేనేతర ఆధ్వర్యంలో అనుసరించే నిర్దేశిత పరిచర్య ప్రాంతం లేదా భాషా సమూహం అభివృద్ధి చేసిన ఆర్డినేషన్ పై సోర్స్‌బుక్‌లో పేర్కొన్న పాఠ్య అవసరాలకు అనుగుణంగా జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు అంచనా వేస్తుంది.

**529.5.** అన్ని కోర్సులు, విద్యా అవసరాలు ఇంకా అధికారిక పరిపాలనా నిబంధనలు గ్లోబల్ అధికారుల అభివృద్ధి సహకారంతో ప్రాంతం లేదా భాషా సమూహం అభివృద్ధి చేసిన ప్రాంతీయ సోర్స్‌బుక్ ఆన్ ఆర్డినేషన్‌లో ఉండాలి. అవసరమైన పునర్విమర్శలతో కూడిన ఈ ప్రాంతీయ సోర్స్‌బుక్‌ను ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీ ఆమోదించింది. దీనితో పాటు గ్లోబల్ అధికారుల అభివృద్ధి, జనరల్ బోర్డు, జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు కూడా ఆమోదించింది. సోర్స్‌బుక్ మాన్యువల్‌కు అనుగుణంగా ఉండాలి. ఇంటర్నేషనల్ సోర్స్‌బుక్ ఆన్ డెవలప్‌మెంటల్ స్టాండర్డ్స్ ఫర్ ఆర్డినేషన్, గ్లోబల్ అధికారుల అభివృద్ధి ద్వారా ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీతో ఉత్పత్తి అవుతుంది. ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీని బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ నియమిస్తారు.

**529.6.** పరిచర్య కోసం అంగీకారయోగ్యమైన అధ్యయనపు అవసరాలను ఒక సేవకుడు నెరవేర్చిన తర్వాత, దేవుడు అతన్ని లేదా ఆమెను పిలిచిన పరిచర్యను మెరుగుపరచడానికి వారు తమ జీవితకాల అభ్యాస పద్ధతిని కొనసాగిస్తారు. ప్రతి సంవత్సరం 20 గంటల జీవితకాల అభ్యాసం లేదా ప్రాంతం లేదా భాషా సమూహం నిర్ణయించిన సమానమైన కనీస నిరీక్షణ, వారి ప్రాంతీయ సోర్స్‌బుక్ ఆన్ ఆర్డినేషన్‌లో పేర్కొనడం జరిగింది. నియమించినట్టి లేదా నియమించనటువంటి లైసెన్స్ పొందిన సేవకులందరూ జిల్లా అసెంబ్లీకి తమ నివేదికలో భాగంగా జీవితకాల అభ్యాస కార్యక్రమంలో వారి పురోగతిని నివేదించాలి. అతను లేదా ఆమె జీవితకాల అభ్యాస కార్యక్రమంపై నవీనమైన నివేదిక సంఘం/కాపరి సంబంధమైన సమీక్ష ప్రక్రియలో, కాపరిని పిలిచే ప్రక్రియలో ఉపయోగించడమవుతుంది. ప్రాంతం/భాషా సమూహం కోసం ప్రాంతీయ సోర్స్‌బుక్ ఆన్ ఆర్డినేషన్‌లో యోగ్యతలను ఆపాదిన్చాదంలోనూ ఇంకా రిపోర్టింగ్ ప్రక్రియలోనూ వివరాలు ఉంటాయి.

**529.7.** వరుసగా రెండు సంవత్సరాలకు పైగా జీవితకాల అభ్యాస అవసరాలను పూర్తి చేయడంలో విఫలమైతే, నియమితులైన సేవకులు తమ సాధారణ సమావేశ సమయంలో జిల్లా పరిచర్య అధ్యయన బోర్డుతో సమావేశం కావాలి. అవసరమైన

జీవితకాల అభ్యాసాన్ని పూర్తి చేయడంలో జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు సేవకునికి మార్గదర్శకత్వం ఇవ్వాలి. (115, 123, 515.11, 538.18)

## B. ప్రతిష్టితమైన పరిచర్య కోసం విద్యా సంస్థలకు సంబంధించిసాంస్కృతిక అనుకూల సవరణ

**530.** ప్రపంచవ్యాప్తంగా ఉన్న విభిన్న సంస్కృతి సందర్భాలు ఉన్న ఒక పాఠ్యాంశాన్ని అన్ని ప్రపంచ ప్రాంతాలకు అనువుగా మార్చాలి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతం కూడా నిర్దిష్టమైన పాఠ్య ప్రణాళికతో కూడిన అవసరాలను అభివృద్ధి చేస్తుంది, వనరులూ, ఆ ప్రపంచ అంచనాలను కూడిన వనరులను ప్రతిబింబించే విధంగా సంబంధిత పరిచర్య శాఖకు విద్యా పునాదులు అందిస్తుంది. ప్రాంతీయంగా రూపొందించిన కార్యక్రమాన్ని అమలు చేయడానికి ముందు ఇంటర్నేషనల్ కోర్సు ఆఫ్ స్టడీ అడ్వైజరీ కమిటీ, జనరల్ బోర్డ్, జనరల్ సూపరింటెండెంట్ల ఆమోదం అనేది అవసరం. ప్రపంచ ప్రాంతాలలో కూడా సాంస్కృతిక అంచనాలతో కూడిన వనరులు ఉన్నాయి. పర్యవసానంగా సంస్కృతికి సంబంధించి దానిలో ఉన్న సున్నితత్వం, అవశ్యకత వంటి సంబంధిత విషయాలు విద్యా పునాదుల కోసం పరిచర్య శాఖ ప్రాంతీయ నిబంధనలను కలిగి ఉంటుంది, వీటిని జిల్లా మంత్రి అధ్యయన బోర్డు నిర్దేశిస్తుంది, పర్యవేక్షిస్తుంది. పరిచర్యకు సంబంధించి ఆ శాఖ ద్వారా విద్యా పునాదులు అందించే ప్రతి ప్రాంతపు సంస్కృతి అనుసరణలను ప్రాంతీయ విద్యా సమన్వయకర్తతో సంప్రదించి గ్లోబల్ మతాధికారుల అభివృద్ధితోనూ, అంతర్జాతీయ అధ్యయన సలహా కమిటీతో కలసి ఆమోదిస్తుంది. (529.5)

**530.1.** పెద్దలూ, డీకన్‌లుగా విశ్వసనీయతను కోరుకునేవారికి పూర్తి చేయడానికి అవసరమైన విధానాలతో పాటు, వర్గాలూ, పరిచర్య శాఖలోని వారి పాత్రల ధృవీకరణ, ప్రామాణికంగా చెల్లుబాటు అయ్యే అధ్యయనాలకు సంబంధించి ప్రాంతీయ సోర్స్‌బుక్ ఆన్ ఆర్డినేషన్‌లో కనుగొవచ్చు.

**530.2.** ప్రామాణికంగా చెల్లుబాటు అయ్యే అన్ని అధ్యయన కోర్సులు ప్రాంతీయ సోర్స్‌బుక్ ఆన్ ఆర్డినేషన్ చేత నిర్వహించబడతాయి. (529.2–529.3, 529.5)

## V. యోగ్యతా పత్రాలూ, పరిచర్యకు సంబంధించిన విధులు
## A. స్థానిక సేవకుడు

**531.** కాపరి ఆదేశాల మేరకు ఒక స్థానిక సేవకుడైన వ్యక్తి చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘ సభ్యుడుగా స్థానిక సంఘం బోర్డు పరిచర్యకులైసెన్స్ పొందే అవకాశం కల్పిస్తుంది, తద్వారా సేవకుని ఉపాధి అభివృద్ధికి వీలు కల్పిస్తుంది. అతను/ఆమె జీవితకాల అభ్యాస ప్రక్రియలోకి ప్రవేశిస్తున్నారు.

**531.1.** ఒక వ్యక్తి సంఘంలో బోధించడానికి లేదా జీవితకాల పరిచర్యను కొనసాగించాలని దేవుని పిలుపు పొందిన చర్చ్ ఆఫ్ ద నజరేన్ లోని ఏ సభ్యుడైన స్థానిక సంఘ కమిటీ ద్వారా ఒక సంవత్సరం పాటు స్థానిక సంఘం నందు నియమితుడై సేవకునిగా కొనసాగడానికి కాపరి సిఫార్సు చేసి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదించినట్లయితే అలా చేయ వచ్చు. లైసెన్స్ మంజూరు చేయడానికి ఆ అభ్యర్థి మొదట అతని/ఆమె రక్షణకు సంబంధించిన వ్యక్తిగత అనుభవం, బైబిల్ సిద్ధాంతాల పరిజ్ఞానమూ, సంఘ క్రమం గురించి పరిశీలించాలి, అతను/ఆమె పిలుపు కృప, తలాంతులు ద్వారా నిరూపితమవ్వాలి. అతను/ఆమె స్థానిక సంఘంచే ద్వారా నిర్వహించే తగిన తనిఖీకి లోనవుతారు. స్థానిక సేవకుడు తన వార్షిక సంఘ సమావేశాలలో స్థానిక సంఘానికి ఒక నివేదిక ఇవ్వాలి. (113.9, 129.12, 211.12)

**531.2.** స్థానిక సేవకునికి సంఘ బోర్డు వారు కాపరి, సంఘ బోర్డు కార్యదర్శి సంతకం చేసిన లైసెన్స్ జారీ చేస్తుంది. జిల్లా లైసెన్స్ లేని వ్యక్తిని సేవకునిగా సంఘం పంపిస్తే, ఆ వ్యక్తికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సిఫారసుపై స్థానిక సేవకునిగా లైసెన్స్ లేదా లైసెన్స్ పునరుద్ధరణను జిల్లా సలహా బోర్డు జారీ చేయవచ్చు. (211.12, 225.13)

**531.3.** ఒక పెద్దను కాపరిగా కలిగియున్న స్థానిక సంఘం కాపరి సిఫారసు మేరకు ఆ పెద్ద స్థానిక సేవకునిగా ఉండేందుకు లైసెన్స్ పునరుద్ధరించవచ్చు, లేదా స్థానిక సంఘ బోర్డు పునరుద్ధరించవచ్చు. కాపరి సిఫారసు మేరకు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ద్వారా లైసెన్స్ పునరుద్ధరణను ఆమోదిస్తారు.(129.12, 211.12)

**531.4.** స్థానిక సేవకులు జిల్లా పరిచర్యల అధ్యయన బోర్డు ఆదేశాల మేరకు ప్రామాణికంగా చెల్లుబాటు అయ్యే అధ్యయనం చేస్తారు. ప్రామాణికంగా చెల్లుబాటు

అయ్యే అధ్యయన కోర్సులో స్థానిక సేవకుడు అవసరమైన అధ్యయనాలలో కనీసం రెండు కోర్సులు పూర్తి చేయకపోతే, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ వ్రాతపూర్వకమైన అనుమతి లేకుండా రెండు సంవత్సరాలవరకు వారి లైసెన్స్ పునరుద్ధరించబడదు.

**531.5.** ఒక స్థానిక సేవకుడుకనీసం ఒక పూర్తి సంవత్సరం ఆ సంబంధిత పరిచర్యలో పనిచేసి, అవసరమైన అధ్యయనాలలో ఉత్తీర్ణత సాధించి, ఆ తరువాత సంఘ బోర్డు మినిస్టర్ లైసెన్స్ కోసం డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సిఫారసు చేయవచ్చు. ఆ విధంగా పొందకపోతే, అతను/ఆమె పూర్వ సంబంధాన్ని కొనసాగించాలి. (129.12, 529, 532.1)

**531.6.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీ నియమాకం తరువాత సప్లయి కాపరిగా నియమితుడైన స్థానిక సేవకుడు అతను/ఆమె ఈ వృత్తిలో కొనసాగాలంటే జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు లేదా జిల్లా పరిచర్యల యోగ్యతల బోర్డు ఆమోదించాలి. (212, 231.5, 524)

**531.7.** బాప్తిస్మము, ప్రభు రాత్రి భోజన సంస్కారాల కార్యక్రమాలు నిర్వహించే అర్హత స్థానిక సేవకునికి ఉండదు. ఇంకా వివాహా కార్యక్రమాలలో అధికారికంగా ఉండకూడదు. (532.7)

## B. లైసెన్సు సేవకుడు

**532.** లైసెన్స్ పొందిన సేవకుడు అంటే పిలుపూ, తలంతులు గుర్తించి లైసెన్స్ ఇవ్వడం ద్వారా జిల్లా అసెంబ్లీ అధికారికంగా గుర్తించిన వ్యక్తి. జిల్లా లైసెన్స్ పొందిన సేవకుని ఒక పెద్ద సేవా రంగానికి, లేదా స్థానిక సేవకునికి సంబంధించిన హక్కుల కంటే ఎక్కువ హక్కులూ, బాధ్యతలనూ అధికారికంగా ఇస్తూ నియమిస్తుంది. ఒకరిని పెద్దగా లేదా డీకన్‌గా ప్రతిష్ఠించే దిశగా ఇది అడుగువేస్తుంది . జిల్లా మినిస్ట్రీయల్ లైసెన్స్‌లో పెద్దగా లేదా డీకన్‌గా జిల్లా ఆర్డినేషన్‌కు సిద్ధమవుతున్నారా లేదా అని సూచించే ఒక ప్రకటన ఉంటుంది. (532.7)

**532.1.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యులు జీవితకాల పరిచర్యకు పిలుపు నిచ్చినప్పుడు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అందించిన వారు సేవకులుగా లైసెన్స్ పొందవచ్చు:

1. ఒక పూర్తి సంవత్సర కాలం పాటు స్థానిక సేవకునిగా లైసెన్స్ కలిగియుంటారు;

2. వారు ప్రామాణికంగా చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సులో నాలుగవ వంతు పూర్తి చేస్తారు.అంతేకాదు చర్చ్ ఆఫ్ ద నజరేన్ మాన్యువల్, చరిత్ర, పవిత్రతను గూర్చిన సిద్ధాంతం, దానికి సంబంధించిన ప్రశంసలు, గ్రహణశక్తి, అనువర్తించుకోవడం వంటి సంబంధిత భాగాలను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ధృవీకరించబడిన అధ్యయానాలను ప్రదర్శించగలరు;
3. వారు సభ్యులుగా ఉన్న స్థానిక సంఘపు సంఘం బోర్డు పని కోసం సిఫారసు చేయబడతారు, డిస్ట్రిక్ట్ మినిస్టర్ లైసెన్స్ సిఫారసు కోసం దరఖాస్తును జాగ్రత్తగా నింపాలి;
4. వారు కృపతో కూడిన సాక్ష్యలనూ, వారు కలిగియున్న వరాలనూ పొందుపరచాలి;
5. జిల్లా సలహా మండలి నిర్ణయించిన తగిన నేపథ్య తనిఖీలతో సహా వారి ఆధ్యాత్మిక, మేధోపరమైన ఇతర పనికి సంబంధించి వారు సంఘం సభ్యత్వాన్ని కలిగి ఉన్న డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆదేశాల మేరకు జాగ్రత్తగా పరిశీలించాలి;
6. లైసెన్స్ పొందిన సేవకులూ, ఆర్డినేషన్ అభ్యర్థుల కోసం సూచించిన అంగీకారయోగ్యంగా చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సును వెంటనే కొనసాగిస్తామని హామీ ఇవ్వాలి;
7. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ద్వారా విధించిన అనర్హత డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా మండలి వ్రాతపూర్వకమైన వివరణ ద్వారా అనర్హత విధించిన చోట తొలగించడం జరుగుతుంది. వారి వివాహ సంబంధం జిల్లా లైసెన్సుకు అనర్హం కాదు;
8. మునుపటి విడాకుల విషయంలో, సహాయక పత్రాలతో పాటు జిల్లా సేవకుడు క్రెడెన్షియల్స్ బోర్డు లేదా డిస్ట్రిక్ట్ బోర్డ్ ఆఫ్ మినిస్ట్రీకి సంబంధించిన బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లకు ఇవ్వడం జరుగుతుంది, అంతేకాదు లైసెన్స్ పొందటానికి ఉన్న అవరోధం తొలగిపోతుంది.

చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘంలో ప్రామాణికమైన అధ్యయనపు కోర్సులో నాలుగవ వంతుకు సమానమైన దానిని సేవకుడు పూర్తి చేసి ఉండాలి. అభ్యర్థి ఒక

వ్యవస్థీకృతమైన సంఘాన్ని నడిపిస్తున్నాడు, ఆమోదితమైన అధ్యయనాల వ్యవస్థలో నమోదై, అభ్యర్థి ఏటా అవసరమైన కనీస అధ్యయనాలను నెరవేర్చినట్లయితే, ఈ అవసరానికి మినహాయింపులూ, వీటికి సంబంధించిన లైసెన్స్ పునరుద్ధరణ కోసమైన మాన్యువల్ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా డిస్ట్రిక్ట్ బోర్డు ఆఫ్ మినిస్ట్రీ ఆమోదం ద్వారా పొందవచ్చు.

ఒకరు రక్షణ పొందక మునుపు తమ నేరపూరితమైన దుష్ప్రవర్తన నేపద్యాన్ని వెల్లడిస్తే, ఈ వాస్తవ విషయాన్ని డిస్ట్రిక్ట్ మినిస్టీరియల్ క్రెడెన్షియల్స్ బోర్డు లేదా డిస్ట్రిక్ట్ బోర్డ్ ఆఫ్ మినిస్ట్రీ దరఖాస్తుదారుని స్వయంచాలకంగా మినహాయించినట్లు వ్యాఖ్యానించకూడదు. పేరా 540.9 లోని నిబంధనల క్రింద లోబడి చెయ్యాలి. (129.14, 207.6, 531.5)

**532.2.** ఇతర సంఘాల నుండి లైసెన్స్ పొందిన సేవకులు, చర్చ్ ఆఫ్ ద నజరేన్‌తో ఐక్యంగా ఉండాలని కోరుకుంటారు, వారు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ద్వారా సేవకులుగా లైసెన్స్ పొందవచ్చు. అది కూడా వారు గతంలో తమ సభ్యత్వాన్ని కలిగి ఉన్న సంఘం ద్వారా వారికి జారీ చేసిన ఆధారాలను సమర్పించినట్లయితే; అవి వాటిని మరింతగా అందించిన:

1. చర్చ్ ఆఫ్ ద నజరేన్ నందు ప్రామాణికంగా చెల్లుబాటు అయ్యే కోర్సుకు నాల్గవ వంతుకు సమానమైన అధ్యయన కోర్సులో ఉత్తీర్ణతను స్థానిక సేవకులు సాధించి, చర్చ్ ఆఫ్ ద నజరేన్ మాన్యువల్, చరిత్ర, ప్రశంసలు, గ్రహణశక్తి, అనువర్తనను, పవిత్ర సిద్ధాంతాన్ని ప్రామాణికమైన అధ్యయన సంబంధిత భాగాలను విజయవంతంగా పూర్తి చేయవచ్చు;
2. లోకల్ చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘ బోర్డ్ సిఫార్సు చేయడం వలన వారు అందులో సభ్యులు;
3. వారు కృపను గూర్చి, వారు కలిగిన తలాంతులు వాటి ఉపయోగాలుగూర్చి సాక్ష్యం కలిగియుండాలి;
4. అటువంటి పని కోసం వారి ఆధ్యాత్మిక స్థితి, మేధో జ్ఞానం, ఇతర అర్హతలు గురించి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆదేశాల మేరకు జాగ్రత్తగా పరిశీలించాలి;

5. లైసెన్స్ పొందిన సేవకులూ, ఇంకా ఆర్డినేషన్ అభ్యర్థుల కొరకు సూచించిన ప్రామాణికమైన అధ్యయనపు కోర్సును వెంటనే కొనసాగిస్తామని హామీ ఇవ్వాలి;
6. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ద్వారా విధించిన అనర్హత డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా మండలి వ్రాతపూర్వకమైన వివరణ ద్వారాఅనర్హత విధించిన చోట తొలగించడం జరుగుతుంది. వారి వివాహ సంబంధం జిల్లా లైసెన్సుకు అనర్హం కాదు;
7. మునుపటి విడాకుల విషయంలో, సహాయక పత్రాలతో పాటు జిల్లా సేవకుడు క్రెడెన్షియల్స్ బోర్డు లేదా డిస్ట్రిక్ట్ బోర్డ్ ఆఫ్ మినిస్ట్రీకి సంబంధించిన బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లకు ఇవ్వడం జరుగుతుంది, అంతేకాదు లైసెన్స్ పొందటానికి ఉన్న అవరోధం తొలగిపోతుంది.(532.1)

**532.3.** లైసెన్సు సేవకుని లైసెన్స్ తదుపరి జిల్లా అసెంబ్లీ ముగియడంతో ముగుస్తుంది. దీనిని జిల్లా అసెంబ్లీ ఓటు ద్వారా పునరుద్ధరించి, తిరిగి అందించడం జరుగుతుంది:

1. ఆ విధంగా పునరుద్ధరణ నొందిన అభ్యర్థి డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో డిస్ట్రిక్ట్ మినిస్టర్ లైసెన్స్ కోసం దరఖాస్తును జాగ్రత్తగా;
2. ధృవీకరించినట్టి అధ్యయనానికి సంబంధించిన కోర్సులో అభ్యర్థి కనీసం రెండు కోర్సులు పూర్తి చేసి ఉండాలి; మరియు
3. కాపరి అభ్యర్థిత్వం కోసం అతను లేదా ఆమె సభ్యులుగా ఉన్న స్థానిక సంఘం, సంఘ బోర్డు ద్వారా లైసెన్స్ పునరుద్ధరణ కొరకు సిఫారసు చేసుకోవచ్చు.

ఒకవేళ, అతను/ఆమె అవసరమైన అధ్యయన కోర్సులో ఉత్తీర్ణత సాధించక పోతే, ఈ వైఫల్యానికి వ్రాతపూర్వక వివరణ సమర్పించిన తర్వాత మాత్రమే డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ద్వారా లైసెన్స్ పునరుద్ధరించడం జరుగుతుంది. ఇటువంటి వివరణ డిస్ట్రిక్ట్ మినిస్ట్రీయల్ క్రెడెన్షియల్స్ బోర్డు లేదా డిస్ట్రిక్ట్ బోర్డ్ ఆఫ్ మినిస్ట్రీకి సంతృప్తికరంగా ఉండి జనరల్ సూపరింటెండెంట్ ఆమోదం పొందుతుంది. లైసెన్స్ పునరుద్ధరణకు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అభీష్టానుసారం వ్యతిరేకంగా ఓటు వేయవచ్చు.

డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ద్వారా రిటైర్డ్ సంబంధంలో ఉన్నట్టి లైసెన్స్ పొందిన సేవకులు ధృవీకరించినట్టి అధ్యయనం నుండి పట్టభద్రులైన యెడల జిల్లా సలహా బోర్డు సిఫారసుతోడిస్ట్రిక్ట్ మినిస్టర్ లైసెన్స్ కోసం దరఖాస్తు దాఖలు చేయకుండానే వారి లైసెన్స్‌ను పునరుద్ధరించాలి. (205.4)

**532.4.** ఆర్డినేషన్ అర్హత సాధించడానికి, అభ్యర్థులు మొదటి జిల్లా లైసెన్స్ మంజూరు చేసిన 10 సంవత్సరాలలోపు ప్రామాణికమైన అధ్యయనం నుండి గ్రాడ్యుయేషన్ సాధించాలి. ఏదైనా మినహాయింపు కోసం, లేదా ఏదైనా అసాధారణ పరిస్థితుల కారణంగా, అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్ ఆమోదానిక లోబడి, డిస్ట్రిక్ట్ మినిస్ట్రీయల్ క్రెడెన్షియల్స్ బోర్డు లేదా డిస్ట్రిక్ట్ బోర్డు ఆఫ్ మినిస్ట్రీ మంజూరు చేయవచ్చు.

నిర్దేశిత కాల పరిమితిలో ప్రామాణికమైన కోర్సును పూర్తి చేయడంలో విఫలమైనందుకు ఆర్డినేషన్‌ను కొనసాగించని లేదా ఆర్డినేషన్ నుండి అనర్హులు అయిన లైసెన్స్ పొందిన సేవకులు డిస్ట్రిక్ట్ అడ్వైజరీ బోర్డ్, డిస్ట్రిక్ట్ మినిస్ట్రీయల్ క్రెడెన్షియల్స్ బోర్డు లేదా డిస్ట్రిక్ట్ బోర్డు ఆఫ్ మినిస్ట్రీ సిఫారసుపై ఆ సేవకుని లైసెన్స్ పునరుద్ధరణకై మంజూరు చేయవచ్చు. ప్రామాణికమైన అధ్యయనం నుండి పట్టభద్రుడైన సేవకునిపై ఇటువంటి సిఫార్సు నిరంతరం ఉంటుంది. లేదా గత సంవత్సరంలో ప్రామాణికమైన కోర్సులో కనీసం రెండు కోర్సులు పూర్తి చేసి ఉండాలి.

**532.5.** కాపరులుగా పనిచేస్తున్న లైసెన్స్ పొందిన సేవకుల విషయంలో, సేవకుని లైసెన్స్ పునరుద్ధరణసిఫారసు జిల్లా సలహా బోర్డు చేస్తుంది. అదే విధంగా కాపరులుగా పనిచేస్తున్న స్థానిక సేవకుల విషయంలో, సేవకుని లైసెన్స్ మంజూరు చేయడానికి కావలసిన సిఫారసు కూడా డిస్ట్రిక్ట్ అడ్వైజరీ బోర్డు చేస్తుంది. (225.13)

**532.6.** అధికార పరిధి కలిగిన జనరల్ సూపరింటెండెంట్ ప్రతి లైసెన్స్ పొందిన సేవకునికి సంబంధించిన లైసెన్స్ జారీ చేయాలి, దానిపై అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, ఇంకా జిల్లా కార్యదర్శి సంతకాలు ఉంటాయి.

**532.7.** లైసెన్స్ పొందిన సేవకులకు వాక్యాన్ని బోధించేందుకు, వారు కలిగియున్న కృపా వరాలు క్రీస్తు శరీరానికి సంబందించిన వివిధ పరిచర్యలలో ఉపయోగించుకునే అధికారం ఉంటుంది. అదనంగా, వారు తమ సభ్యత్వాన్ని కలిగి ఉన్న జిల్లాచే

గుర్తించబడిన పరిచర్యకు సంబంధించి ఒక శాఖలో పనిచేస్తే, అట్టి లైసెన్స్ పొందిన సేవకులు తమ సొంత సంఘాలలో బాప్తిస్మము, ప్రభురాత్రి భోజనం వంటి సంస్కారాల పరిచర్య ధర్మాలను నిర్వహించడానికీ, ఇంకా రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా వివాహాలలో అధికారికంగా పాల్గోని వివాహకర్తగా వ్యవహరించేందుకు అధికారం కలిగి ఉంటారు.(511–512, 515, 515.4, 523, 532.8, 533533.2, 534–534.2, 700, 701, 705)

**532.8.** లైసెన్స్ పొందిన సేవకులందరూ వారి జిల్లాలోని జిల్లా అసెంబ్లీలో పరిచర్యకు సంబంధించి సేవకునిగా సభ్యత్వాన్ని కలిగి ఉండాలి. ప్రతి ఏటా వారు సంస్థకు నివేదికను సమర్పించాలి. డిస్ట్రిక్ట్ మినిస్టర్ లైసెన్స్ కోసం దరఖాస్తుపై నివేదికలు సమర్పించాలి. దానిని పునరుద్ధరిస్తే తగిన వార్షిక నివేదిక ఫారమ్‌లో ఇవ్వాలి.(201, 205.3, 521)

**532.9.** లైసెన్స్ పొందిన సేవకుడు చర్చ్ ఆఫ్ ద నజరేన్ కాకుండా వేరే డినామినేషన్ లేదా సంఘంతో కలసినట్లితే లేదా అతను/ఆమె జిల్లా సలహా బోర్డు ఆమోదం లేకుండా లేదా ఇతర జనరల్ సూపరింటెండెంట్ల వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఇతర క్రైస్తవ పరిచర్యలో నిమగ్నమైతే, అతను/ఆమెను నజరేన్ చర్చ్ శాఖ నుండి, సభ్యత్వం నుండి వెంటనే బహిష్కరించడం జరుగుతుంది. దాని చర్చా తీరానాలలో డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఈ క్రింది విధంగా ప్రకటన చేస్తుంది: “మరొక సంఘం, డినామినేషనుకు సంబంధించిన శాఖతో ఏకం కావడం వలన చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యత్వం మరియు మినిస్ట్రీకి సంబంధించిన శాఖల నుండి బహిష్కరించడం జరిగింది.” (107, 112)

## C. పరిచారకుడు (డీకన్)

**533. పరిచారకుడు (డీకన్).** క్రైస్తవ పరిచర్యలో కృపా తలాంతులు కలిగి, వాటిని పరిచర్యలో కనబరుస్తూ, సరైన శిక్షణా, అనుభవం కలిగిన పరిచారకుడిని డీకన్ అంటారు. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఎన్నిక ద్వారా క్రీస్తు పరిచర్యకు ప్రత్యేకించబడిన వారు. అంతేకాక పరిచర్యకు సంబంధించి కొన్ని విధులను నిర్వహించడానికి డీకనుకు అధికారం మివ్వడం జరిగింది.

**533.1.** బోధించేందుకు డీకనుకు ఒక నిర్దిష్టమైన పిలుపుతో కూడిన ఆధారం లేదు. అటువంటి ప్రత్యేకమైన పిలుపుకు జీవితకాల పరిచర్యకు దేవుడు వ్యక్తులను పిలుస్తాడని, అలాంటి పరిచర్యకు పిలువబడే వ్యక్తులు లేఖనాలపట్ల వారు కలిగియున్న అనుభవం ఆధారంగా సంఘం గుర్తించి, ధృవీకరించాలి. సంఘంచే ఏర్పరచి నిర్ణయించిన భాధ్యతలు వారికి అప్పగించాలి, వారి అవసరతలు కూడా తీర్చాలి. ఇది మినిస్ట్రీకి సంబంధించిన ఉత్తరువులు.

**533.2.** డీకన్ అను వారు సంఘంచే గుర్తించబడి విద్యా అవసరతలను తీరుస్తూ, తనకు కలిగిన కృపా వరాలను ప్రదర్శించాలి. బాప్తిస్మము, ప్రభురాత్రి భోజనం వంటి సంస్కారాల సంఘ ఆచారాలను నిర్వహించడానికీ, రాష్ట్ర చట్టాలు నిషేధించని వివాహ కార్యక్రమాలలో ఆరాధన నిర్వహించడానికీ, బోధించడానికి అధికారాన్ని డీకనుకు అప్పగించాలి. సంఘానికి సంబంధించి ప్రభురాత్రి భోజన సంస్కారమూ, ఇంకా పరిచర్యకు సంబంధించిన వివిధ శాఖలలో ఈ వ్యక్తి తనకు కలిగిన తలాంతులనూ, కృపా వరాలను ఉపయోగించవచ్చని దీని అర్థం. క్రీస్తు శరీరం అనే సంఘానికి గుర్తుగా, డీకన్ అనే అతను/ఆమె కలిగియున్న వరాలను సంస్థాగత సంఘం వెలుపల కూడా ఉపయోగించవచ్చు. (515.4, 515.9)

**533.3.** ఈ పరిచర్య చేయు డీకన్ అనే అభ్యర్థికి దేవుడే పిలుపునిచ్చాడు. అభ్యర్థి సాధారణంగా జిల్లా లైసెన్స్ కలిగియుంటారు. అంతేకాదు ఒక సమయంలో మూడు సంవత్సరాల కన్నా తక్కువ కాకుండా లైసెన్స్ కలిగి ఉన్నారు. అదనంగా, అభ్యర్థి అతను లేదా ఆమె సభ్యత్వం కలిగి ఉన్న స్థానిక సంఘపు సంఘం బోర్డు లేదా జిల్లా సలహా బోర్డు ద్వారా జిల్లా లైసెన్స్ పునరుద్ధరణకు సిఫార్సు చేయడం జరుగుతుంది. అభ్యర్థికి సంబంధించిన మరిన్ని విషయాలు:

1. సంఘానికి సంబంధించిన అన్ని అవసరాలను డీకన్ ఒకే విధంగా నెరవేర్చాలి,
2. డీకన్ నియామకం కొరకు లైసెన్సు పొందిన అభ్యర్థులకు సూచించినట్టి ప్రామాణికమైన అధ్యయన కోర్సునూ విజయవంతంగా పూర్తి చేయాలి. మరియు

3. జిల్లా పరిచర్య ఆధారాల తనికీ బోర్డు లేదా జిల్లా బోర్డుకు సంబంధించిన డిస్ట్రిక్ట్ అసెంబ్లీ పరిచర్య శాఖ జాగ్రత్తగా పరిగణించి, అనుకూలంగా నివేదికనివ్వాలి

డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో మూడింట రెండు వంతుల ఓట్ల ద్వారా అభ్యర్థిని పెద్దల క్రమాన్ని బట్టి ఎన్నుకోవచ్చు. ఎన్నికలకు అర్హత సాధించాలంటే, అభ్యర్థి వరుసగా మూడు సంవత్సరాలకు తక్కువ కాకుండా కేటాయించిన సేవకునిగా ఉండాలి. అభ్యర్థి ప్రస్తుతం కేటాయించిన పరిచర్యకు సంబంధించిన శాఖలో పనిచేస్తూ ఉండాలి. పార్ట్‌టైమ్ కొనసాగుతుంటే స్థానిక సంఘం పరిచర్యలో వారు కలిగియున్న స్థాయిని బట్టి, వరుస సంవత్సరాల సేవా సమయం పొడిగించడం జరుగుతుందని అర్థం చేసుకోవాలి. వారి కలిగియున్న సాక్ష్యమూ, వారి సేవా పిలుపుని ప్రదర్శిస్తాయి గనుక పరిచర్యకు తగిన అన్ని ఇతర పనులకు ఇది ప్రాధాన్యమైనది. అంతేకాకుండా, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఏదైనా అనర్హతను విధించిన చోటే డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లాకు సంబంధించిన జిల్లా సలహా మండలి లిఖితపూర్వకంగా తొలగించాలి, అప్పుడు అక్కడ డీకన్ క్రమాన్ని బట్టి ఎన్నికలకు అర్హులు. అదనంగా, అభ్యర్థి వివాహ సంబంధం తప్పనిసరిగా ఉండాలి. అతను లేదా ఆమె అలా కొనసాగని పక్షంలో వారి నియామకానికి అనర్హులు. (205.6, 320, 529)

**533.4.** అతను/ఆమె చేయు పరిచర్యను అనుసరించి, నిర్దేశించిన డీకన్ బోధనా పరిచర్యకు పిలుపు ఉన్నట్లు అనిపిస్తే, ఆ విశ్వసనీయతను బట్టి డీకనుకు సంబంధించిన అధికార పత్రాలు తిరిగి రాగానే అతడు/ఆమె పెద్దగా నియమితులుకావచ్చు.

## D. సంఘ పెద్ద

**534.** దేవుని వాక్యాన్ని బోధించేందుకు దేవుని పిలుపు, తలాంతులు కలిగిన పరిచారకుడు ఒక సంఘ పెద్దయైయున్నాడు. అతను కలిగియున్న సరైన శిక్షణ, అనుభవం నిరూపించడం వలనఅందులో కొనసాగడం జరుగుతుంది. జిల్లా అసెంబ్లీ ఓటు ద్వారా, పవిత్రమైన పరిచర్యకు సంఘం ద్వారా క్రీస్తు సేవకు నియమించడం జరుతుంది. అంతేకాదు క్రైస్తవ పరిచర్యకు సంబంధించిన అన్ని విధులను నిర్వహించడానికి పూర్తిగా అధికారమివ్వడం జరిగింది.

**534.1.** మేము ఒక భోదనా పరిచర్యతో కూడిన క్రమాన్ని గుర్తించాము – సంఘ పెద్ద. ఇది సంఘంలో శాశ్వతంగా ఉండే ఒక క్రమం. సంఘ పెద్ద సంఘాన్ని చక్కగా పాలించడం, వాక్యాన్ని బోధించడం, బాప్తిస్మం, ప్రభు రాత్రి భోజనం వంటి సంఘ సంస్కారాలను నిర్వహించడమూ, వివాహ సంబంధమైన విషయాలను గంభీరంగా చెప్పగలగాలి. ఇవి అన్ని సంఘమునకు శిరస్సు సమస్తమును తన అధీనంలో ఉంచుకున్న యేసు క్రీస్తు పేరట జరగాలి.(31, 514–515.3, 515.4, 515.9, 538.15)

**534.2.** ఈ అధికారపూరితమైన పరిచర్యకు పిలుపొందిన వ్యక్తి వాక్య నిర్వాహకునిగానూ, దానిని జీవితకాలమంతయు పూర్ణ శక్తితో ప్రకటించువానిగా ఉండాలని సంఘం ఆశిస్తోంది.

**534.3.** ఒక సంఘ పెద్దయైన అభ్యర్థి ఈ పరిచర్యకు సంబంధించిన దేవుని పిలుపును బహిరంగంగా ప్రకటిస్తాడు. వీరు ఒకసారే పొందిన జిల్లా లైసెన్సు మూడు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా ఉంటుంది. అదనంగా, అతను లేదా ఆమె తాము స్థానికంగా సభ్యత్వం కలిగి ఉన్నసంఘానికి సంబంధించిన సంఘ బోర్డు లేదా జిల్లా సలహా బోర్డు ద్వారా జిల్లా లైసెన్స్ పునరుద్ధరణకు సిఫార్సు పొందుతారు. అభ్యర్థిని గురించి మరింత సమాచారం:

1. సంఘమునకు కావలసిన అన్ని అవసరాలను ఒకే విధంగా నెరవేరుస్తారు,
2. సంఘ పెద్ద నియామకం కొరకు లైసెన్సు పొందిన అభ్యర్థులకు సూచించినట్టి ప్రామాణికమైన అధ్యయన కోర్సునూ విజయవంతంగా పూర్తి చేయాలి.
3. జిల్లా పరిచర్య ఆధారాల తనికీ బోర్డు లేదా జిల్లా బోర్డుకు సంబంధించిన జిల్లా అసెంబ్లీ పరిచర్య శాఖ జాగ్రత్తగా పరిగణించి, అనుకూలంగా నివేదికనివ్వాలి.

డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో మూడింట రెండు వంతుల ఓట్ల ద్వారా అభ్యర్థిని పెద్దల క్రమాన్ని బట్టి ఎన్నుకోవచ్చు. ఎన్నికలకు అర్హత సాధించాలంటే, అభ్యర్థి వరుసగా మూడు సంవత్సరాలకు తక్కువ కాకుండా కేటాయించిన సేవకునిగా ఉండాలి. అభ్యర్థి ప్రస్తుతం కేటాయించిన పరిచర్యకు సంబంధించిన శాఖలో పనిచేస్తూ ఉండాలి. పార్ట్‌టైమ్ కొనసాగుతుంటే ఆ విషయంలో, స్థానిక సంఘం పరిచర్యలో వారు

కలిగియున్న స్థాయిని బట్టి, వరుస సంవత్సరాల సేవా సమయం పొడిగించడం జరుగుతుందని అర్థం చేసుకోవాలి. వారి కలిగియున్న సాక్ష్యమూ, వారి సేవా పిలుపుని ప్రదర్శిస్తాయి గనుక పరిచర్యకు తగిన అన్ని ఇతర పనులకు ఇది ప్రాధనమైంది. అంతేకాకుండా, జిల్లా అసెంబ్లీ ఏదైనా అనర్హతను విధించిన చోటే జిల్లా సూపరింటెండెంట్, జిల్లాకు సంబంధించిన జిల్లా సలహా మండలి లిఖితపూర్వకంగా తొలగించాలి, అప్పుడు అక్కడ పెద్దల క్రమాన్ని బట్టి ఎన్నికలకు అర్హులు. అదనంగా, అభ్యర్థి వివాహ సంబంధం తప్పనిసరిగా ఉండాలి. అతను లేదా ఆమె అలా కొనసాగని పక్షంలో వారి నియామకానికి అనర్హులు. (205.6, 320, 529)

## E . ఆధారపత్రాల గుర్తింపు

**535.** ఇతర క్రైస్తవ సంఘాల నుండి నియమితులైన సేవకులు, చర్చ్ ఆఫ్ ద నజరేన్ వారితో ఐక్యంగా ఉండాలనీ వారి ఆర్డినేషన్ పత్రాలను సమర్పించాలని కోరుకుంటే, వారి ప్రవర్తనకు సంబంధించి జిల్లా పరిచర్య ఆధార పత్రాల తణికీ బోర్డు లేదా జిల్లా బోర్డు పరిచర్య శాఖ వారి సంతృప్తికరమైన తణికి తర్వాత అట్టి వారి ప్రవర్తనను, వ్యక్తిగత అనుభవం, సిద్ధాంతం జిల్లా అసెంబ్లీ గుర్తించవచ్చు. వీటిని అందించింది:

1. ప్రామాణికమైన అధ్యయనానికి సంబంధించిన కోర్సులను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా వారు చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంబంధిత మాన్యువల్, చరిత్ర, పవిత్ర సిద్ధాంతానికి సంబంధించిన ప్రశంసలు, గ్రహణశక్తి, అనువర్తనాన్ని ప్రదర్శించాలి;
2. వారు డిస్ట్రిక్ట్ అసెంబ్లీతో నియమాక / గుర్తింపుకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని జాగ్రత్తగా నింపాలి.
3. పేరా 533–533.3 లేదా 534–534.3 లో చెప్పినట్లుగా వారు నియామకం కోసం అన్ని అవసరాలను పొందుపరచాలి;
4. అభ్యర్థి ప్రస్తుతం పరిచర్య శాఖలో ముందుగా అప్పగించిన పనిచేస్తూ ఉండాలి. (205.7, 228, 529, 532.2)

**535.1.** అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా కార్యదర్శి సంతకాన్ని కలిగి ఉన్న ఆర్డినేషన్ సర్టిఫికేట్ గుర్తింపును అధికార

పరిధి ఉన్న జనరల్ సూపరింటెండెంట్ నియామక సర్టిఫికేట్ గుర్తింపును నియమించిన సేవకునికి జారీ చేయాలి. (538.6)

**535.2.** మరొక సంఘం నుండి ఒక సేవకుని ఆధారాలు పత్రాలు తణికి అయినప్పుడు, చర్చి జారీ చేసిన అధికార పత్రం అతనికి/ఆమెకు తిరిగి వ్రాత పూర్వకంగా ఉంటుంది లేదా ఈ క్రింది విధంగా అధికార పత్రం వెనుక వైపు స్టాంప్ చేయబడుతుంది:

క్రొత్త ఆధారాలకు ప్రాతిపదికగా (తేదీ), (సంవత్సరం) చర్చ్ ఆఫ్ ద నజరేన్ డిస్ట్రిక్ట్ అసెంబ్లీచే అధికారికంగా గుర్తింపు పొందింది.

జనరల్ సూపరింటెండెంట్ (సాధారణ పర్యవేక్షణ అధికారి)
డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ (జిల్లా పర్యవేక్షణ అధికారి)
డిస్ట్రిక్ట్ సెక్రటరీ (జిల్లా కార్యదర్శి)

## F. పదవీ విరమణ నొందిన సేవకుడు

**536.** పదవీ విరమణ చేసిన సేవకుడు అంటే జిల్లా అధికార తణికీ బోర్డ్ లేదా జిల్లా పరిచర్య శాఖ సిఫారసు మేరకు పరిచర్య సభ్యత్వం కలిగి పదవీ విరమణ చేసిన అతను/ఆమె డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ద్వారా పదవీ విరమణ సంబంధంలో ఉండినట్టి వ్యక్తి. హోదాలో ఏదైనా మార్పును గూర్చి జిల్లా పరిచర్య ఆధారాల తణికి బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ సిఫారసు మేరకు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆమోదించాలి.

**536.1.** పరిచర్య నుంచి కొంత కాలం తాత్కాలికంగా తప్పుకొన్న సేవకుని పదవీ విరమణ బలవంతంగా చేయబడదు లేదా డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో కలిగియున్నసభ్యత్వాన్ని కోల్పోవడం జరగదు. పదవీ విరమణ సంబంధాన్ని అభ్యర్థించే సమయంలో లేదా సాధారణ రిటైర్మెంట్ కోసం వయస్సులో "కేటాయించిన" పనిలో కొనసాగుతున్న సేవకున్ని "పదవీ విరమణ కేటాయింపు" సంబంధాలలో కొనసాగే విధంగా ఉంచవచ్చు. "పదవీ విరమణ కేటాయింపు" సేవకుడు జిల్లా అసెంబ్లీ సభ్యుడుగా ఉంటాడు. ఏదేమైనా, పై పరిస్థితులలో దేనినైనా "కేటాయించని" హోదాలో ఉన్న సేవకుడు "పదవీ విరమణ కేటాయించని" సంబంధంలో ఉంచడం జరుగుతుంది. "పదవీ విరమణ చేయని" సేవకుడు జిల్లా అసెంబ్లీ సభ్యుడు కాదు. (201, 538.9)

**536.2.** రిటైర్డ్ సేవకులు (కేటాయించిన లేదా కేటాయించని) ఏటా డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నివేదికను సమర్పించాల్సిన బాధ్యత ఉంది. తమ నియంత్రణకు మించిన పరిమితుల కారణంగా రిపోర్ట్ చేయలేకపోతున్న రిటైర్డ్ సేవకుల విషయంలో, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ, జిల్లా పరిచర్య ఆధారాల తణికి బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ వారి సిఫారసు మేరకు, అటువంటి సేవకునికి "మినహాయింపు" హోదాను ఇవ్వవచ్చు, తద్వారా ప్రతి ఏటా వార్షిక నివేదిక సమర్పించాల్సిన వారి బాధ్యత నెరవేరుతుంది. (538.9)

## G. సేవకుల బదిలీ

**537.** అధికార పెద్దలలోని సభ్యుడైన (clergy) ఒకరు మరొక జిల్లాకు బదిలీ కావాలని కోరినప్పుడు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఓటు ద్వారా లేదా జిల్లా సలహా మండలి పరిచర్య శాఖకు సంబంధించిన సేవకుని సభ్యత్వ బదిలీ సమావేశాల మధ్య జారీ చేయడం జరుగుతుంది, దీనిలో అతను లేదా ఆమె సంబంధిత పరిచర్య సభ్యత్వం జరుగుతుంది. ఇటువంటి బదిలీని డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశమయ్యే ముందు మధ్యంతర కాలంలో జిల్లా సలహా బోర్డు తీసుకోవచ్చు. ఇటువంటి బదిలీని డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమావేశమయ్యే ముందు మధ్యంతర కాలంలో జిల్లా సలహా బోర్డు అందుకోవచ్చు. పరిచర్య అధికార తనీకి బోర్డు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీ వారి తుది ఆమోదానికి లోబడి, జిల్లాపై పూర్తి హక్కులూ, సభ్యత్వ హక్కులను అతనికి/ఆమెకి మంజూరు చేయడం జరుగుతుంది. (205.8–205.9, 226, 231.9–231.10)

**537.1.** ప్రామాణికమైన అధ్యయనంలో లైసెన్సు పొందిన సేవకులు తమ శ్రేణికి సంబంధించి వివరణాత్మక రికార్డును, జారీ చేసిన డిస్ట్రిక్ట్ అసెంబ్లీ పరిచర్య అధ్యయన బోర్డు కార్యదర్శి చేత ధృవీకరించినప్పుడు మాత్రమే లైసెన్స్ పొందిన సేవకుల బదిలీ చెల్లుతుంది. ఏ జిల్లా స్వీకరిస్తుందో ఆ జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు కార్యదర్శిద్వారా జిల్లా కార్యదర్శికి లైసెన్సుదారుడి తరగతికి సంబంధించిన శ్రేణి రికార్డు అందుకున్నట్లు తెలియజేయాలి. బదిలీ అయ్యే సేవకున్ని స్వీకరించే జిల్లాకు ప్రామాణికంగా చెల్లుబాటు అయ్యే అధ్యయన కోర్సులో, తన తరగతుల రిపోర్టింగ్ నివేదించే విషయాన్ని ఆ జిల్లాకు బదిలీ అయినసేవకుడే చురుకుగా కొనసాగించాలి.. (233.1–233.2)

**537.2.** బదిలీ అందుకున్న డిస్ట్రిక్ట్ అసెంబ్లీ బదిలీ చేయబడిన వ్యక్తి సమ్మతి మేర సభ్యత్వం బదిలీ అని జారీ చేసిన డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి తెలియజేస్తుంది. సంబంధిత

చిరునామాకు బదిలీ అయ్యే అతను/ఆమె డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఓటు ద్వారా బదిలీ అందుకునే వరకు జారీ చేసే డిస్ట్రిక్ట్ అసెంబ్లీలోనే సభ్యుడిగా ఉండాలి. అటువంటి బదిలీ డిస్ట్రిక్ట్ అసెంబ్లీ జారీ చేసిన తేదీ తరువాత వచ్చే పాలక సభా సమావేశపు కాలం ముగిసే వరకు మాత్రమే చెల్లుతుంది. (205.8, 226, 231.10)

## H. సాధారణ నిబంధనలు

**538.** ఈ కింది నిర్వచనాలు చర్చ్ ఆఫ్ ద నజరేన్ సేవకులకు సంబంధించిన సాధారణ నిబంధనలు:

**అధికార పెద్దల సభ్యులు-** సంఘ పెద్దలు, డీకనులు, లైసెన్స్ కలిగిన సేవకులు. (530, 531, 532)

**సాధారణ సభ్యులు** – సంఘాధికారులలో సభ్యులు కాని చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యులు.

**క్రియాశీలకమైన** – కేటాయించిన పాత్రను నెరవేర్చిన అధికార పెద్దల సభ్యుడు.

**కేటాయించబడినవారు** – 50 505–528 పేరాలలోని జాబితాలో కేటాయించినపనికి సంబంధించి ఒకదానిలో క్రియాశీలకంగా ఉన్న అధికార పెద్దల సభ్యుని స్థితి.

**కేటాయించబడనివారు -** 50 505–528 పేరాలలోని జాబితాలో కేటాయించిన పనికి సంబంధించి ఒక పనిలో క్రియాశీలకంగా చురుకుగా ఉండి ప్రస్తుతం క్రియాశీలకంగా లేని అధికార పెద్దల సభ్యుని స్థితి.

**పదవీ విరమణ కేటాయింపు -** పదవీ విరమణ నొందిన అధికార పెద్ద పదవీ విరమణ కాలంలో అతని అభ్యర్ధన మేరకు నియమించబడిన పదవీ విరమణ సభ్యునిహోదా.

**పదవీ విరమణ చెంది కేటాయింపు లేకపోవడం** ——పదవీ విరమణ నొందిన అధికార పెద్ద పదవీ విరమణ కాలంలో అతనికి హోదా కేటాయించబడని స్థితి.

**సేవకుల నమోదు జాబితా -** నియమితులైన సేవకులూ, లైసెన్సు కలిగిన సేవకులూ, అధికార పెద్దలుగా మంచి అనుభవం కలిగిన వారూ, ఇంకా తమ ఆధారాలను దాఖలు చేయని సేవకులకు సంబంధించిన జిల్లా జాబితా.

**మంచి స్థిరత్వం -** ఆరోపణలు పెండింగ్‌లో లేని అధికార పెద్దలూ, ఇంకా ప్రస్తుతం క్రమశిక్షణలో లేని అధికార పెద్దల స్థితి.

**తొలగింపు** – సేవకుల ఉద్యోగ విధులను సూచించే జాబితా నుండి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ చర్య ద్వారా అధికార పెద్దలుగా దాఖలైన వారిని తొలగించిన, వారు రాజీనామా చేసిన, లేదా ఆధార పత్రాల తణికి ద్వారా లొంగిపోయిన లేదా వారి ఆధారాలను నిలిపివేసిన లేదా ఉపసంహరించుకున్న వారి పేర్లు గల ఉద్యోగ విధులను సూచించే జాబితా.

**క్రమశిక్షణ** - క్రమశిక్షణ క్రమశిక్షణా చర్యల ద్వారా అధికార పెద్దలలో సభ్యుడిగా ఉండటానికి పూర్తిగా లేదా పాక్షికంగా హక్కులు, అధికారాలు, బాధ్యతల నుండి ఉపశమనం పొందిన అధికార పెద్దల స్థితి.

**తాత్కాలికంగా విధుల నుండి తొలగింపు** - విశ్వసనీయంగా లొంగిపోవడాన్ని మినహాయించి క్రమశిక్షణా చర్యల పరంపర ఒక సేవకుని తిరిగి తన పదవిలో కొనసాగించేందుకు, సంబంధిత షరతులు నెరవేరే వరకు అధికార పెద్దలలో సభ్యునిగా ఉన్న హక్కులు, అధికారాలు, బాధ్యతల నుండి తాత్కాలికంగా తొలగించడం.

**బహిష్కరణ** – విశ్వసనీయతను వదులుకొన్న అధికార పెద్దకు, అతను కలిగియున్న ఉన్న అధికార స్థితిగతులు రద్దుగావించి, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యత్వం నుండి తొలగించడం.

**అధికార పత్రాల దాఖలు** —– అధికార పెద్దల పరిచర్యకు సంబంధించి పరిచర్య శాఖలో మందకొడితనంగా ఉన్న కారణంగా, అతనికి ఉన్న హక్కులు, అధికారాలు, బాధ్యతలను గూర్చి ప్రధాన కార్యదర్శికి దాఖలు అవ్వడం ద్వారా వదులుకుంటారు. ఆధారా పత్రాలను దాఖలు చేసిన వ్యక్తి అధికార పెద్దల్లోని సభ్యునిగా ఉంటాడు మరియు 539.10 పేరా ప్రకారం తిరిగి అతనికి సభ్యుడిగా ఉండటానికి హక్కులు, అధికారాలు, బాధ్యతలు ఉండవచ్చు. ఇది 539.10 ప్రకారం జరగాలి. (539, 539.1).

**యోగ్యతలను సమర్పించడం** – దుష్ప్రవర్తన, ఆరోపణలు, ఒప్పుకోలు, క్రమశిక్షణా బోర్డు చర్య ఫలితంగా లేదా పరిచర్యలో నిష్క్రియాత్మకత తప్పించి మరే ఇతర స్వచ్ఛంద చర్యలనైనా సంఘాధికారులలో సభ్యుల హక్కులు, అధికారాలు, బాధ్యతలనుండి తప్పించబడతాడు. యోగ్యతలు అర్పించిన సభ్యుడు సంఘాధికారుల క్రమశిక్షణలో ఉన్నాడు. సంఘాధికారులలో సభ్యుడిగా ఉన్న వ్యక్తి తిరిగి మంచి స్థానంలోనికీ, తన యోగ్యతలు తిరిగి పొందదానికి అతని హక్కులూ, అధికారాలూ,

బాధ్యతలూ, సంఘాధికారులలో ఒకనిగా ఉండడం తిరిగి పునరిద్ధరించబడుతుంది. (539.1, 539.5)

**ఉపసంహరించిన ఆధారాలు** —— ది చర్చ్ ఆఫ్ నజరేన్ పరిచర్య శాఖ, ఇంకా సభ్యత్వం నుండి బహిష్కరణకు లోనైన అధికార పెద్దల విశ్వసనీయత స్థితి, విశ్వసనీయత రద్దు చేయబడిన సేవకుని పేరు ఉద్యోగుల జాబితా నుండి తొలగించడం జరుగుతుంది.

**విశ్వసనీయతను తిరిగి పొందుకోవడం** – విశ్వసనీయతను దాఖలు చేసిన, సస్పెండ్ చేసిన, లొంగిపోయిన, రాజీనామా చేసిన లేదా ఉపసంహరించబడిన ఒక సేవకుడు అధికార పెద్దలలో సభ్యునిగా కలిగియున్న ఉన్న హక్కులు, అధికారాలు, బాధ్యతలను తిరిగి పొందుకోవడం స్థాపించే చర్య.

**తిరిగి పొందడం -** అధికార పెద్దల సభ్యునిగా ఉన్నవాని హక్కులూ, అధికారాలూ, బాధ్యతలు గురించి, అతను లేదా ఆమె జీవిత భాగస్వామి, లేదా వారి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యం కోలుకోవడమూ, లేదా ఉపశమనం స్వచ్ఛదంగా గానీ లేదా మరొక విధంగా గానీ సేవకునికి సహాయం చేసే ప్రక్రియ. ఈ విషయాలలో సేవకుడు విశ్వస్యనీయతకు తిరిగి పూర్వ స్థితికి వచ్చే దిశగా ప్రయత్నాలు నిర్ణయించే ప్రక్రియసముచితము మరి మంచిది.

**పునఃస్థాపన** – అధికార పెద్దలలో సభ్యునిగా ఉన్న వాని హక్కులు, అధికారాలు, బాధ్యతలను ఒక సేవకునికి మంజూరు చేయడం, అంతేకాక వారి విశ్వసనీయత దాఖలు చేయడం, తాత్కలికంగా ఉద్యోగ బాధ్యతల నుంచి తొలగించండం, లొంగిపోవడం, రాజీనామా చేయడం లేదా ఉపసంహరించుకోవడం, మంచి స్థితికి పునరుద్ధరించడం, అవసరమైన అన్ని ఆమోదాలు విషయం

**పునస్థాపన చేయడం.** ఆరోపణలు/అభియోగాలు——చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యునిపై ఆరోపణలు చేస్తూ చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంబంధించి కనీసం ఇద్దరు సభ్యులు సంతకం చేసిన వ్రాతపూర్వక పత్రం, ఇది నిరూపితమైతే, మాన్యువల్ నిబంధనల ప్రకారం సభ్యుడు క్రమశిక్షణకు లోనవుతాడు.

**జ్ఞానము** – ఒకరి స్వంత అనుభవాల అభ్యాసం ద్వారా నేర్చుకున్న వాస్తవాల అవగాహన.

**సమాచారం -** ఇతరుల నుండి నేర్చుకున్న వాస్తవాలు.

**విశ్వాసం** - జ్ఞానమూ, సమాచారాల ఆధారంగా మంచి విశ్వాసంతో గమ్యం చేరుకోవడం.

**దర్యాప్తు బృందం** - ఆరోపించిన లేదా అనుమానిత దుష్ప్రవర్తనకు సంబంధించి సమాచారాన్ని సేకరించడానికి మాన్యువల్ ప్రకారం నియమించబడిన కమిటీ.

**ఆరోపణలు** – చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యుడి ప్రవర్తనను ప్రత్యేకంగా వివరించే వ్రాతపూర్వక పత్రం, ఇది నిరూపితమైతే మాన్యువల్ నిబంధనల ప్రకారం క్రమశిక్షణకు ఆధారం అవుతుంది.

**538.1.** డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సంబంధించిన జిల్లా సలహా బోర్డు, సాధారణ పర్యవేక్షణాధికారి వ్రాతపూర్వక అనుమతి లేకుండా మరొక సమూహంతో క్రమం తప్పకుండా స్వతంత్ర సంఘం కార్యకలాపాలను నిర్వహిస్తే అధికార పెద్దల సభ్యుడు క్రమశిక్షణ చర్యకు లోబడాలి. జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు యొక్క వ్రాతపూర్వక ఆమోదం కలిగియుండాలి.(538.13, 606.1)

**538.2.** అధికార పెద్దల సభ్యుడు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు వారి సంయుక్త సలహా కోసం ఎల్లప్పుడూ తగిన గౌరవం చూపాలి. (519)

**538.3.** వికలాంగ లేదా వృద్ధులైన సేవకుల సహాయంవారికీ ఏదైనా మద్దతు ఇవ్వడం కోసం ప్రస్తుతం లేదా ఇకపై ముందుగా కలిగియున్న ఏదైనా ప్రణాళిక విషయమై కేటాయించిన నిధులపై ఆధారపడిన అధికార పెద్దల సభ్యుడు లేదా అతను లేదా ఆమె తనకు గల హక్కును ప్రస్తావించిన యెడల డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అనుమతితో ఆ సేవకుడు, కాపరి, సువార్తికుడు లేదా ఏ ఇతర గుర్తింపు పొందిన సేవకునికి చేసే సాధారణ మంజూరు, ఇది వారి క్రియాశీలకమైన సేవపై మాత్రమే ఆధారపడియుంటుంది. పార్ట్ టైమ్, లేదా అప్పుడప్పుడు సేవలో ఉన్న వారికి ఈ నియమం మినహాయించడమవుతుంది.

**538.4.** లైసెన్సు కలిగి క్రియాశీలకంగా నిర్దిష్టమైన చర్చ్ ఆఫ్ ద నజరేన్ కాపరి లేదా సంఘంతో కలిసియున్న కాపరి జిల్లా అసెంబ్లీలో ఓటింగ్ సభ్యుడిగా ఉండాలి. (201)

**538.5.** సంఘ క్రమానికి సంబంధించిన ఆదేశాలను అనుసరించి డీకన్ లేదా పెద్దగా ఎన్నుకోనే అభ్యర్థిని, సభాధ్యక్షునిగా అధ్యక్ష్యత వహిస్తున్న సాధారణ పర్యవేక్షణాధికారి

ఆదేశాల మేరకు, జనరల్ సూపరింటెండెంట్, అధికార పెద్దల చేతులు ఉంచే మతపరమైన కార్యక్రమంతో వారిని నియమిస్తారు. (307.4)

**538.6.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా కార్యదర్శుల సంతకాన్ని కలిగియున్న ఆర్డినేషన్ సర్టిఫికేట్ దానిని పొందిన వ్యక్తికి అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ జారీ చేయాలి. (535.1)

**538.7.** ఒకవేళ డీకన్ లేదా సంఘ పెద్దకు సంబంధించిన ఆర్డినేషన్ సర్టిఫికేట్ తప్పుగా గానీ చిన్నాభిన్నంగా గానీ లేదా పాడైన యెడల జిల్లా సలహా బోర్డు సిఫారసుపై నకిలీ ధృవీకరణ పత్రం ఇవ్వడమవుతుంది. ఇటువంటి సిఫారసు నేరుగా అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్‌కు ఇవ్వాలి. వారి ఆమోదం, అధికారం మేరప్రధాన కార్యదర్శిచే నకిలీ ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు. సర్టిఫికేట్ వెనుక భాగంలో, డూప్లికేట్ అనే పదంతో పాటు అసలు సంఖ్యను గుర్తించాలి. అసలు సర్టిఫికెట్‌పై సంతకం చేసిన జనరల్ సూపరింటెండెంట్, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా జిల్లా కార్యదర్శి అందుబాటులో లేనట్లయితే, అధికార పరిధి కలిగిన జనరల్ సూపరింటెండెంట్, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లాకు సంబంధించిన జిల్లా కార్యదర్శిచే నకిలీ ధృవీకరణ పత్రాన్ని ఇస్తారు. దాని వెనుక వైపు ఈ క్రింది స్టేట్‌మెంట్ అధికార పరిధి కలిగిన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా కార్యదర్శి, సాధారణ పర్యవేక్షణాధికారి సంతకంతో రాసిఉన్న లేదా ముద్రించియున్న, లేదా రాయడం, ముద్రించడం రెండింటిలోనూ వుంటుంది.

(నెల), (సంవత్సరం), క్రీస్తు శకం (రోజు) రోజు (ఆర్డైనింగ్ ఆర్గనైజేషన్) చేత (పేరు) కి ఇచ్చిన ఆర్డినేషన్ యొక్క అసలు సర్టిఫికేటును భర్తీ చేయడానికి ఈ సర్టిఫికేట్ ఇవ్వబడింది, ఆ తేదీ (అతడు లేదా ఆమె) అభిషేకించబడ్డాడు, (అతడు లేదా ఆమె) ఒరిజినల్ ఆర్డినేషన్ సర్టిఫికేట్ మీద (జనరల్ సూపరింటెండెంట్), (డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్) మరియు (జిల్లా కార్యదర్శి) సంతకం చేశారు.

అసలు సర్టిఫికేట్ (తప్పిపోయింది, పాడైపోయింది, నాశనం చేయబడింది) ..

...................., జనరల్ సూపరింటెండెంట్

...................., డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్

....................., జిల్లా కార్యదర్శి

**538.8.** అధికార పెద్దలందరూ (నియమించిన, నియమించని) చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘంలో చురుకైన సభ్యులుగా ఉండాలి, అక్కడ వారికి సంబంధించిన హాజరు నమోదు, దశం భాగమూ, సంఘ పరిచర్య శాఖలలో పాల్గొనడంలో విశ్వాసపాత్రులుగా ఉంటారు. ఏవైనా అవసరానికి కావలసిన మినహాయింపులు జిల్లా సలహా బోర్డు ఆమోదం ద్వారా మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. అతను లేదా ఆమె తమ ఆధార పత్రాలు ఉన్న జిల్లాలోని స్థానిక నజరేన్ సంఘంలో సభ్యత్వం లేని అధికార పెద్దలలో ఎవరికైన మినహాయింపు పొందని వారు జిల్లా సలహా బోర్డు ద్వారా క్రమశిక్షణ చర్యకు లోబడి ఉండాలి. (522, 538.10)

**538.9.** పెద్దలందరూ, డీకన్లు వారి చర్చి సభ్యత్వం ఉన్న వారి జిల్లాకి సంబంధించిన డిస్ట్రిక్ట్ అసెంబ్లీలో తమ పరిచర్య సభ్యత్వాన్ని కలిగి ఉండాలి, వారు ఏ శాఖకు సంబంధించిన ఉంటారో అక్కడ వారు ప్రతి ఏటా నివేదికను సమర్పించాలి. వరుసగా రెండు సంవత్సరాలు అతను/ఆమె తమ డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి వ్యక్తిగతంగా లేదా లేఖ ద్వారా నివేదిక సమర్పించని సంఘ పెద్ద లేదా డీకెన్ లను ఎన్నుకొనినా, దానిలో సభ్యత్వాన్ని కోల్పోతారు. (201, 205.3, 521, 536.1)

**538.10.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఇతర సంఘంతో లేదా ఇతర క్రైస్తవ శాఖతో లేదా ఇతర క్రైస్తవ పరిచర్యతో డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సంబంధించిన జిల్లా సలహా బోర్డు వారి ఆమోదం పొందకుండా అతను/ఆమె కలిసిన అధికార పెద్దలలోని సభ్యుని సభ్యత్వాన్ని నిలిపివేస్తారు. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ దాని తీర్మానాల నమోదు పుస్తకంలోనికి దానిని ప్రవేశపెట్టడానికి ఈ క్రింది ప్రకటనను చేస్తుంది: "మరొక ఇతర సంఘం, వర్గం లేదా పరిచర్య శాఖతో ఏకం కావడం ద్వారా చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యత్వం, పరిచర్య శాఖ నుండి బహిష్కరించడమైంది." (107, 112)

**538.11.** అధికార పెద్దలలో సభ్యుడైన అతను లేదా ఆమె నిలకడతో కూడిన మంచి స్థితిలో లేనప్పుడు అట్టి వారు స్థానిక సంఘ సభ్యత్వం నుండి వైదొలిగిన లేదా బహిష్కరణకు గురైన, లేదా అతను/ ఆమె పరిచర్య నుంచి ఉపసంహరించుకున్న సంబంధిత డిస్ట్రిక్ట్ అసెంబ్లీ యొక్క జిల్లా సలహా బోర్డు, అధికార పరిధి కలిగిన జనరల్ సూపరింటెండెంట్ ఆమోదంతో మాత్రమే చర్చ్ ఆఫ్ ద నజరేన్ తో తిరిగి కలుసుకోవచ్చు. లేదా సభ్యత్వం నుండి బహిష్కరించడం అవుతుంది. గతంలో పరిచర్య చేసిన సేవకుడు అయిన వ్యక్తి తదుపరి సంఘటనల అనంతరం సంఘంలో

సామాన్య సభ్యునిగా ఉండాలని లేదా, కొనసాగాలని కోరుకోనిన యెడల డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ ఆమోదంతో, లేదా షరతుపై జిల్లా సలహా బోర్డు తన అనుమతి ఇవ్వవచ్చు. ఈ తిరిగి పునప్రవేశ ప్రక్రియకు అనుగుణంగా అన్ని విషయాలలో చురుకుగా, స్థిరంగా పాల్గొనడానికి క్రమశిక్షణతో కూడిన షరతులతో అతను లేదా ఆమె సుముఖతను ధృవీకరించాలి. (539.6)

**538.12.** (538.11) డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి సంబంధించిన సేవకుల ఉద్యోగ విధులు, పని సమయాలు సూచించే జాబితా నుండి తొలగించబడిన ఒక సంఘ పెద్ద, డీకన్ అతను లేదా ఆమె ఆధారాల పత్రాలు దాఖలు చేయని యెడల డిస్ట్రిక్ట్ అసెంబ్లీ వ్రాతపూర్వక సమ్మతిని అనగా పేరు తొలగించబడింది, లేక అందించబడింది అనే దృవీకరణ పొందకుండా మరే ఇతర జిల్లాలోనూ వారిని గుర్తించడం జరగదు. సమావేశాల మధ్య న్యాయపరమైన విధానాన్ని బట్టి బదిలీ చేయాలన్న అభ్యర్ధనపై జిల్లా సలహా బోర్డు వ్యవహరించవచ్చు. (538.11)

**538.13.** అధికార పెద్దలలో ఒక సభ్యుడు ఈ క్రింది వాటిని చేయడానికి జిల్లా సలహా బోర్డు వారి వార్షిక వ్రాతపూర్వక అనుమతి కలిగి ఉండాలి:

- చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఆదేశాల మేరకు కాకుండా, స్వతంత్రంగా సంఘ కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహించాలి, లేదా
- స్వతంత్ర ప్రణాళికలతో కూడిన సంఘ కార్యకలాపాలు లేదా అనధికార సంఘ కార్యకలాపాలను కొనసాగించాలి. లేదా
- స్వతంత్ర సంఘం లేదా ఇతర సంఘ సమూహంలతో, లేదా ఇతర క్రైస్తవ పరిచర్య చేయు నిర్వహణ సిబ్బందితో సంబంధం కలిగి ఉండాలి.

అధికార పెద్దలలో ఒకరు ఈ క్రమాలకు అనుగుణంగా అవసరమైన విషయాలను పాటించడంలో విఫలమైతే, అతను లేదా ఆమెను జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా బోర్డు పరిచర్య శాఖ యొక్క మొత్తం సభ్యత్వం యొక్క మూడింట రెండు వంతుల ఓటు ద్వారా, ఇంకా డిస్ట్రిక్ట్ అసెంబ్లీ చర్య ద్వారా చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యత్వం, పరిచర్య శాఖ నుండి బహిష్కరణకు గురౌతారు. ఏదైనా నిర్దిష్టమైన కార్యాచరణ విషయమై "స్వతంత్ర మిషన్" లేదా "అనధికార సంఘ కార్యకలాపాలు"

అవునా, కాదా అనే దానిపై బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ తుది నిర్ణయం ఉంటుంది. (112–112.1, 532.9)

**538.14.** స్వతంత్ర సంఘలు చేయు కార్యకలాపాల్లో పాల్గొనడానికి అధికార పెద్దల సభ్యునికి అనుమతి ఇచ్చే ముందు, జిల్లా సలహా బోర్డు తప్పనిసరిగా ఒకటి కంటే ఎక్కువ జిల్లాలలో లేదా ఇతర జిల్లాలలో పాల్గొనవలసి వచ్చినప్పుడు జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు వారి వ్రాతపూర్వక ఆమోదాన్ని అభ్యర్థించాలి. ఈ విషయమై బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లు సంబంధిత జిల్లా సలహా బోర్డులకు ఆమోదం కోసం చేసిన అభ్యర్థన పెండింగ్‌లో ఉందని తెలియజేయాలి

**538.15.** నియమితుడైన సేవకుడు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ లేదా జనరల్ సూపరింటెండెంట్ ద్వారా న్యాయపరమైన అధికార పరిధిని బట్టి స్థానిక సంఘాన్ని ప్రారంభించవచ్చు. అధికారిక సంస్థ నివేదికలను ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ దాఖలు చేయాలి. (100, 211.1)

**538.16.** 505–528 పేరాల్లో నిర్వచించిన నియమితుడైన సేవకుని విధులకు సంబంధించి ఒకదానిలో అతను లేదా ఆమె ప్రాథమిక వృత్తి వంటి పరిచర్య శాఖలో చురుకుగా పనిచేస్తున్నా, లేక ఉపాధిని నిర్వహిస్తున్న కాపరి ఇతరమైన వాటికి కేటాయించిన సేవకుడు కావడం వల్ల అసెంబ్లీలో సభ్యత్వం ఉండాలి.

**538.17.** సంప్రదింపులు, సలహాలు, లేదా ఆధ్యాత్మిక పరమైన దిశను నిర్దేశించే విషయాలలో ఒక సేవకునికి వెల్లడించిన సమాచారం సాధ్యమైనంతగా కఠినమైన విశ్వాసంతో దాచబడుతుంది, చట్ట ప్రకారం తప్ప ఆ వ్యక్తికి సంబంధించిన సమాచారం అనుమతి లేకుండా బహిర్గతం చేయకూడదు.

సాధ్యమైనప్పుడల్లా, లేదా వీలైనంత త్వరగా, గోప్యతను ఉల్లంఘించే పరిస్థితులను సేవకుడు గోప్యతను మీరకుండా వెల్లడించాలి :

1. ప్రస్తుత పరిస్థితులలోస్వయంగా గానీ, లేదా ఇతరులకు హాని కలిగించే విధంగా స్పష్టమైన ఏదైనా ముప్పు ఉన్నప్పుడు సేవకుడు వెల్లడించాలి.
2. స్థానిక చట్ట ప్రకారం యుక్త వయస్సు రాని వారిని, వికలాంగుడైన వ్యక్తిని, వృద్ధుడుని నిందించడం, లేదా హాని పొందడానికి అవకాశం ఉన్న వ్యక్తిపై దుర్వినియోగం లేదా నిర్లక్ష్యం తిట్టడం జరిగిందనే అనుమానం ఉన్నప్పుడు అట్టి నివేదికకు సంబంధించిన నిజాయితీని

నిర్ధారించడం లేదా నివేదికకు సంబంధించిన సందర్భాన్ని పరిశోధించడం సమాచారం చెప్పేవారి బాధ్యత కాదు, కానీ దానికి సంబంధించిన తగిన అధికారులకు అనుమానానికి సంబంధించిన సమాచారం తెలపడం మాత్రమే. ఒక రాష్ట్రం లేదా దేశానికి చెందిన సొంత దేశీయ చట్టం ప్రకారం మెజారిటీ వయస్సు సాధించకపోతే, యుక్త వయస్సు రాని వారి (మైనర్) వయస్సు 18 ఏళ్లలోపు ఉన్న వ్యక్తిగా చెప్పడమైంది.

3. కోర్టు ఉత్తర్వులలో ఉన్నప్పుడు చట్టపరమైన కేసులలో సాక్ష్యాలను అందించాలి. సేవకులు సభ అంగీకారం మేర రాసి పెట్టిన ప్రకటనలు, అందుకున్న సమాచార సమ్మతికి సంబంధించిన కనీస రికార్డులను భద్రంగా ఉంచాలి. వృత్తిపరమైన పరిచయం నుండి ఉత్పన్నమయ్యే జ్ఞానం బోధన, రచన, ధర్మోపదేశాలు లేదా ఇతర రాజకీయ సంబంధమైన వివరణలు ఉపయోగమవుతాయి. ఇవి ఒక వ్యక్తికి సంబంధించిన బహిర్గతమైన, గోప్యత పాటించిన విషయాలు రెండింటినీ పూర్తిగా రక్షించడానికి చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే జరుగుతుంది.

యుక్త వయస్సు రాని వారికి సలహాలూ, సంప్రతింపులు చేస్తున్నప్పుడు, యుక్త వయస్సు రానివారి సంక్షేమానికి తీవ్రమైన ముప్పు ఉందనీ, లేదా ఆరోగ్యపరమైన శ్రేయస్సు గురించి తల్లిదండ్రులకు లేదా చట్టపరమైన సంరక్షకుడికి రహస్య సమాచారం తెలియచేయడం అవసరమని ఒక సేవకుడు కనుగొంటే, అట్టి సేవకుడు ఆ అవసరమైన సమాచారాన్ని వెల్లడిచేసి వారిని రక్షించాలి.

**538.18.** సంఘ పెద్దలూ, డీకన్లు అందరూ సంవత్సరానికి 20 గంటల జీవితకాల అభ్యాసంలో పాల్గొంటారు, వీటిని జిల్లా పరిచర్య అధ్యయన బోర్డు నిర్వహిస్తుంది. (529.6)

**538.19.** జాగ్రత్తతో కూడిన సలహా సంప్రతింపుల ద్వారా మాత్రమే బైబిల్ ప్రాతిపదికన అర్హత పొందినవారికి ఒక సేవకుడు వివాహన్ని గంభీరంగా చేయవచ్చు. ఒక పురుషునికి ఒక స్త్రీని జతపరచే విధంగా మాత్రమే బైబిల్ వివాహం ఉంది. (31, 515.9)

**538.20.** ప్రతి జిల్లా సేవకునికి, వారి కుటుంబాలకూ, వారితో ప్రమేయం ఉన్న ఏ సమాజానికైనా సకాలంలో సమాచార పూర్వకమైన ప్రతిస్పందనను అందించడంలో, మార్గనిర్దేశం చేయడంలో వ్రాతపూర్వకమైన, సమగ్రమైన ప్రణాళికను కలిగి ఉండాలి. అది జిల్లా ప్రణాళిక మాన్యువల్ ఆదేశాలకు అనుగుణంగా ఉండాలి. హక్కులు, అధికారాలు, బాధ్యతలను ఉపయోగించుకునే అర్హత లేని ఏ సేవకుడైన వాస్తవాలు, పరిస్థితులకు అనుగుణంగా వారి రికార్డులను ఉంచడానికి, నిర్వహించడానికి ఒక నిబంధనను కలిగి ఉండాలి. ఈ రికార్డులో ప్రశ్నార్థకమైన అధికార పెద్దల స్థితి, తిరిగి మరల పొందుకొనే వర్గానికి ఎంపికైన వ్యక్తుల పేర్లు, నియామక తేదీకి సంబంధించిన అన్ని విధాలైన అధికారిక చర్యలు పేరా 540.1 ప్రకారం అందించడం జరుగుతుంది. అదేవిధంగా (225.5) I. ప్రకారం పరిచర్యకు సంబంధించిన ఆధార పత్రాల దాఖలు, తాత్కాలికంగా ఉద్యోగ బాధ్యతల నుంచి తొలగించడం, రాజీనామా లేదా ఉపసంహరణలనుఅందించడం జరుగుతుంది.

**539.** అధికార పెద్దలలోని సభ్యుల ఆధార పత్రాలను, వారి అనుభవాలకు సంబంధించిన విషయాలను దాచి ఉంచడానికి ప్రధాన కార్యదర్శికి అధికారం ఉంది. అధికార పెద్దలలోని సభ్యుడు పరిచర్య కాలంలో మందకొడితనంగా ఉన్న కారణంగావాటిని దాఖలు చేయాలని కోరుకుంటారు. ఆధార పత్రాలను దాఖలు చేసే సమయంలోక్రమశిక్షణను నివారించే ఉద్దేశ్యంతో ఆధార పత్రాలు దాఖలు చేయబడలేదని జిల్లా సలహా బోర్డు ప్రధాన కార్యదర్శికి ధృవీకరించాలి. ప్రధాన కార్యదర్శికి తమ ఆధారాలను దాఖలు చేసే అధికార పెద్దవాటిని తిరిగి పొందవచ్చు. (539.10)

**539.1**. పదవీ విరమణ హోదా మంజూరు కానీ మంచి అనుభవం ఉండినప్పటికీ, అట్టి వారు వరుసగా నాలుగు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు నియమితులు కాని వారు ఇకపై అధికార పెద్దలలోని సభ్యునిగా పాల్గొనరు మరియు అతను లేదా ఆమె ఆధారాల పత్రాలను దాఖలు చేయవలసి ఉంటుంది. "(ప్రశ్నలో ఉన్న సంఘ పెద్ద లేదా డీకన్) ఆధార పత్రాలను జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ దాఖలు చేసింది" అని జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ వారు, డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నివేదిక ఇవ్వాలి.ఈ చర్యను పక్షపాతం లేనిదిగా పరిగణించాలి. దాఖలైన వ్యక్తి అతను లేదా ఆమెను తిరిగి ఉద్యోగంలో పెట్టవచ్చు. (539.10)

**539.2.** మంచి స్థితిలో ఉన్న సేవకుడు చర్చ్ ఆఫ్ ద నజరేన్ లోని అధికార పెద్ద సభ్యుడిగా కాకుండా వేరే పిలుపును అనుసరించి లేదా వృత్తికి సంబంధించి దానిలో కొనసాగించడానికీ, లేదా తనకు కేటాయించిన పరిచర్య శాఖ నుండి ఒకవేళ విరమించుకొన్నప్పుడు, అతను లేదా ఆమె సభ్యునిగా ఉన్న తమ హక్కులు, అధికారాలు, బాధ్యతలను వదులుకొని రాజీనామా చేయవచ్చు. అతను లేదా ఆమె ఉంటున్న డిస్ట్రిక్ట్ అసెంబ్లీ వారికి సంబంధించిన ఆధార పత్రాలను స్వీకరించి వాటిని ప్రధాన కార్యదర్శి దగ్గర ఉంచాలి. జిల్లా చర్చా తీర్మానాల రికార్డులలో, వారిని గూర్చి, "అతను/ఆమె సేవకుల ఉత్తర్వులకు రాజీనామా చేసినందున ఉద్యోగ విధులను సూచించే జాబితా పట్టి నుండి వీరిని తొలగించడమైంది" అని చూపాలి. ఆ విధంగా రాజీనామా చేసిన అధికార పెద్దలు తిరిగి వారి ఆధార పత్రాలను పొందవచ్చు. (539.11)

**539.3.** పదవీ విరమణ చేయని నిర్ణయించిన సేవకుడు క్రియాశీలకమైన సేవా పరిచర్యను విరమించి, పూర్తి కాలపు లౌకిక సంబంధమైన ఉద్యోగం తీసుకుంటే, రెండేళ్ల వ్యవధి తరువాత అతను లేదా ఆమె తమ సభ్యత్వానికి రాజీనామా చేయాలనీ రెండు సంవత్సరాల వ్యవధి తరువాత అతను లేదా ఆమె సంఘాధికారుల సభ్యుని పదవికి రాజీనామా చేయాలని లేదా అతను లేదా ఆమె ఆధారాలను ప్రధాన కార్యదర్శికి దాఖలు చేయాలని జిల్లా పరిచర్య ఆధారాల బోర్డ్, లేదా జిల్లా బోర్డు పరిచర్య శాఖ కోరవచ్చు. అట్టి సభ్యుడు లేదా అతను లేదా ఆమె తమ ఆధారాలను ప్రధాన కార్యదర్శికి దాఖలు చేయాలి. ఈ రెండు సంవత్సరాలు సభ్యునిగా కొనసాగిన తాత్కాలిక కార్యకలాపాలు ముగిసిన వెంటనే నిలిపివేయడమవుతుంది. జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ ఈ చర్యను గూర్చి డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి నివేదికను అందచేయాలి. ఈ చర్యను పక్షపాత రహితంగా పరిగణించాలి.

**539.4.** అధికార పెద్దగ ఉన్న సభ్యుడు, అతను లేదా ఆమె తమ నివాసాన్ని మార్చితే, అలా తమ చిరునామాకు సంబంధించిన రికార్డులను ఒక సంవత్సరంలో జిల్లా పరిచర్య ఆధారాల బోర్డుకు, లేదా జిల్లా పరిచర్య బోర్డుకు 532.8, 538.9 పేరాల్లో అవసరమైన వార్షిక నివేదికను సమర్పించడంలో విఫలమైతే అట్టి వారి పేరును ఉద్యోగ విధులను సూచించే జాబితాలో నుండి తొలగించవచ్చు. అట్టి అధికార పెద్దగా ఉన్న సభ్యుని హక్కులు, అధికారాలు, బాధ్యతల నుంచి తాత్కాలికంగా

నిలిపివేయవచ్చు. అలా తాత్కాలికంగా నిలిపివేసే చర్యను జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా మంత్రిత్వ శాఖల బాధ్యత.

**539.5.** స్థానిక సంఘం నుండి ప్రశంసల సర్టిఫికేట్ పొందిన అధికార పెద్దయిన సభ్యుడు అతను లేదా ఆమె తదుపరి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ సమయానికి చర్చ్ ఆఫ్ ద నజరేన్ కి సంబంధించిన మరొక సంఘంలో చేరక, లేదా అతను లేదా ఆమె చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘం నుండి వైదొలిగినట్లు వ్రాతపూర్వకంగా ప్రకటించిన వారు, లేదా వారు సభ్యునిగా లేదా సేవకునిగా మరొక సంఘంలో చేరినప్పటికీ, తన పదవికి రాజీనామా చేయని వారిని జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ సిఫారసుపై డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆదేశాల మేరకు చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరిచర్య నుండి బహిష్కరించబడవచ్చు, ఇంకా అట్టి వారిని స్థానిక సంఘానికి సంబంధించిన సభ్యత్వం నుండి, ఉద్యోగ విధులను సూచించు జాబితా పట్టిక నుండి వారి పేరును తొలగించవచ్చు. (111.1, 815)

**539.6.** మంచి గుర్తింపు స్థితిలో లేని అధికార పెద్దలలోని సభ్యుణ్ణి జిల్లా సలహా బోర్డు ఆమోదం పొందిన తరువాత మాత్రమే అతను లేదా ఆమె తమ అధికారానికి రాజీనామా చేయవచ్చు. (540)

**539.7**. 539.5 మరియు 540.10 పేరాల్లో అందించినట్లుగా లేదా 606–609 పేరాల ప్రకారం క్రమశిక్షణా చర్యల ద్వారా అధికార పెద్దగా ఉన్న సభ్యుడిని చర్చ్ ఆఫ్ ద నజరేన్ పరిచర్య శాఖ నుండి బహిష్కరించవచ్చు.

**539.8.** ఒక సంఘ పెద్ద లేదా డీకన్ బహిష్కరించడమైనప్పుడు, అతను లేదా ఆమె బహిష్కరించబడిన సమయంలో ఉన్న అధికార పెద్ద డీకన్ లేదా సంఘ పెద్ద సభ్యత్వం కలిగి ఉన్న జిల్లాలోని డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఉత్తర్వులకు లోబడివారిని గూర్చిన ఆధారాలను జాబితా చేసి వాటిని భద్రపరచడానికి ప్రధాన కార్యదర్శికి పంపాలి. (326.5)

**539.9.** సంఘంలో మంచి స్థితి కలిగియుండని అధికార పెద్ద తన పరిచర్యలో సరిగ్గా లేనప్పుడు కాపరులు, స్థానిక సంఘ బోర్డులు, సంఘంలో నియామకాలను నిర్ణయించే ఇతరులు అట్టి సభ్యున్ని ఏ పరిచర్యలోనూ, లేదా మరే ఇతర పదవిలోనైనా (ఆరాధన, ఆదివారం బడి తరగతులు, బైబిలు స్టడీ కొనసాగించాదమూ, చిన్న

గుంపులకు బోధించడం వంటివి) పాల్గొనకూడదు, అట్టి వారు తిరిగి మంచి గుర్తింపు కలిగిన స్థితికి వచ్చే ఏ చిన్న సమూహానికి కూడా నాయకత్వం వహించకూడదు. ఈ నిషేధానికి మినహాయింపులు, సభ్యునిగా ఉన్న హక్కులు, అధికారాలు బాధ్యతల నుండి తొలగింపు పొందినప్పుడు ఆ సేవకునికి జిల్లాకు సంబంధించి అధికార పరిధిలోఉన్న డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ వ్రాతపూర్వక అనుమతి అవసరం. (540.4)

**539.10. దాఖలు చేసిన ఆధార పత్రాల పునఃస్థాపితం**. సరైన మంచి స్థితిలో ఉన్న ఒక సంఘ పెద్ద లేదా డీకన్ తన ఆధారాలను దాఖలు చేసినప్పుడు, ఆ దాఖాలైన ఆధారాలను బట్టి డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆదేశాల ఉత్తర్వుల మేర సంఘ పెద్ద లేదా డీకన్‌కు తిరిగి ఇవ్వడమవుతుంది. అతను లేదా ఆమె ఆధారాలను తిరిగి ఇవ్వడానికి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు సిఫార్సు చేసి ఉండాలి. జిల్లా సమావేశాల మధ్య సేవకుడు దాఖలు చేసిన ఆధారాలను తిరిగి ఇవ్వడానికి జిల్లా సలహా బోర్డు ఓటు వేయవచ్చు.

**539.11. రాజీనామా చేసిన లేదా ఉపసంహరించబడిన ఆధారాలు పునఃస్థాపన**. ఒక సంఘ పెద్ద లేదా డీకను ఎవరైనా మంచి స్థితిలో ఉన్నప్పుడు, అతను లేదా ఆమె పరిచర్య శాఖకు రాజీనామా చేసిన, లేదా వేరొక సంఘం, ఇతర పరిచర్య శాఖతో ఐక్యమైన వారి ప్రమాణ పత్రాలను రద్దు చేస్తారు. అట్టివారు ఆర్డినేషన్/గుర్తింపు ప్రశ్నాపత్రం, పరిచర్య శాఖ ప్రతిజ్ఞలను సమర్పించిన తరువాత డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ద్వారా అతను లేదా ఆమె ఆధార పత్రాలను తిరిగి పొందవచ్చు, జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ అధికార పరిధిలోని జనరల్ సూపరింటెండెంట్ ముందస్తు అనుమతితో పరిశీలించి, అనుకూలంగా సిఫారసు చేస్తుంది.(539.2)

**539.12.** మంచి గుర్తింపు స్థితి కలిగి మరణించిన సేవకుని ఆర్డినేషన్ పత్రాలు, ధృవీకరించిన ఇతర ఆధార పత్రాలను సేవకుని కుటుంబం, జనరల్ సూపరింటెండెంటుకు రాసుకొన్న వ్రాతపూర్వక అభ్యర్ధన మేర, ఏ జిల్లాలో ఆ సేవకుని పత్రాలు దాఖలైనవో అక్కడి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదం పొందిన తరువాత సేవకుని కుటుంబానికి పంపించవచ్చు.

**539.13. విడిపోవడం లేదా విడాకులు**. విడాకుల కోసం అభ్యర్ధన దాఖలు చేసినా, చట్టపరమైన ఎడబాటు కోరిన, లేదా సేవకుడు తన వివాహాన్ని రద్దుపరచుకొనినా, లేదా భౌతికంగా ఎడబాటైనా, లేదా అతను/ఆమె జీవిత భాగస్వామితో కలిసి

కాపురం చేయడం నిలిపివేసినా, అట్టి సేవకుడు 48 గంటల్లో చేయవలసిన విషయాలు, (a) వారు తీసుకొన్న చర్యకు సంబంధించిన విషయాన్ని డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు తెలియజేస్తూ డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌ను సంప్రదించాలి; (b) పరస్పరం అంగీకారాన్ని బట్టి ఒక స్థలం, సమయంలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, ఒక జిల్లా సలహా బోర్డు సభ్యుడుతో కలవడానికి ఏర్పాటు చేయవచ్చు, లేదా పరస్పరం అంగీకరించే సమయం, స్థలాన్ని ఏర్పాటు చేయలేకపోతే, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నియమించిన సమయం, ప్రదేశంలో కలవవచ్చు; (సి) తీసుకున్న చర్యకు సంబంధించిన పరిస్థితులను వివరించండి (వైవాహిక సంఘర్షణను వివరించండి), వైవాహిక సంఘర్షణను వివరిస్తూ అధికార పెద్దలలో సభ్యునిగా కొనసాగించడానికి అనుమతించాలంటే దానిపై సమర్థమైన బైబిల్ ఆధారాన్ని చూపుతూ వివరించండి. మంచి అనుభవం కలిగిన అధికార పెద్దగా వ్యవహరించండి. ఒకరు పైన పేర్కొన్న ఉపభాగాలను పాటించడంలో విఫలమైతే, క్రమశిక్షణ చర్యకు కారణం అవుతుంది. చురుకైన, క్రియారహితమైన, లేదా పదవీ విరమణ చేసిన, కేటాయించిన లేదా నియమించబడని సేవకులందరూ ఈ నిబంధనలకు లోబడి ఉండాలి. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా సలహా బోర్డు వారి ఐక్య సలహాకు తగిన గౌరవం చూపాలి. జిల్లా సలహా మండలి ధృవీకృత ఓటు లేకుండా అధికార పెద్దగా ఏ క్రియాశీలకమైన లేదా వారికి కేటాయించిన పరిచర్యలో కొనసాగలేరు.

## J. సంఘాధికార సభ్యుల పునరుద్ధరణ

**540.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ తన సొంత సేవకులలో ఎవరైన విశ్వసనీయమైనా, లేదా స్వచ్ఛందంగా లేదా ఇతరత్రాల విధంగా విరమించుకొనిన, వారు సభ్యునిగా ఉండటానికి హక్కులు, అధికారాలు, బాధ్యతల నుండి తొలిగిన సేవకులలో ఎవరికైనా దయ పునరుద్ధరించేందుకు దేవుని విమోచనతో కూడిన స్వస్థత, నిరీక్షణను విస్తరించే బాధ్యత చర్చ్ ఆఫ్ ద నజరేన్ గుర్తించింది. సేవకుని జీవిత భాగస్వామి, సమాజం, కుటుంబం సభ్యులు దేవుని ప్రేమపూర్వకమైన సంరక్షణను స్వీకరించడానికి సంఘం తన బాధ్యతను కూడా అంగీకరించింది. ఈ కారణంగా, సేవకున్ని మంచి స్థితికి తీసుకు రావడానికి దారితీసే ప్రక్రియను రెండు విభిన్న దశల్లో నిర్వహించాలి:

1. మరల పొందుట. సేవకుని దుష్ప్రవర్తన తీవ్రతతో సంబంధం లేకుండా, అతను లేదా ఆమె చివరిగా సేవకు తిరిగి వచ్చే అవకాశం, లేదా

ప్రారంభం నుంచి ఉన్న అతను లేదా ఆమె కలిగియున్న గ్రహణశక్తి, సేవకుని శ్రేయస్సుకు సంబంధించి (ఆధ్యాత్మికంగా మరియు ఇతరత్రా) అతను లేదా ఆమె జీవిత భాగస్వామి, కుటుంబం 540.1–540.7 పేరాల ప్రకారం శ్రద్ధగా, ప్రార్థనతో కోలుకొనేలా నమ్మకంగా అనుసరించాలి. ఇటువంటి పునరుద్ధరణ ఈ దశ ఏకైక లక్ష్యం.

2. సేవకుడు తన విశ్వసనీయతకు తిరిగి వచ్చేందుకూ, సేవకుని జీవిత భాగస్వామికి, వారి కుటుంబానికి కావలసిన ఆరోగ్యమూ, శ్రేయస్సు పునరుద్ధరింపచేసి తిరిగి మంచి స్థితికి వచ్చిన తదుపరి వారి సిఫార్సు ఒక ప్రక్రియలో పరిగణించడం జరుగుతుంది. (540.6–540.12)

**540.1. రికవరీ బృందం నియామకం**. అధికార పెద్దల దుష్ప్రవర్తన స్పష్టంగా కనిపించినప్పుడు, అతను లేదా ఆమె జీవిత భాగస్వామి, కుటుంబం, సంఘం, సమాజం కొరకు దయాపూరితంగా సకాలంలో, సరైన జోక్యంతో కూడిన ప్రతిస్పందన చాలా అవసరం. ఇటువంటి పరిణామాలు చాలా అరుదుగా సంభవిస్తుండడం వలన, దానికి సంబంధించిన పని సులభతరం చేయడానికి అధికార పెద్దలు, సామాన్య ప్రజలలోఇద్దరిని ముందస్తుగా ఎంపిక చేసి సిద్ధపరచడమనేది జిల్లా ప్రతిస్పందన ప్రణాళికలో ఒక ముఖ్యమైన అంశం. జిల్లా సలహా మండలిని సంప్రదించి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఈ వ్యక్తులను నియమిస్తారు. అధికార పెద్దల దుష్ప్రవర్తనతో కూడిన పరిస్థితులు తలెత్తినప్పుడు, రికవరీ బృందంగా వ్యవహరించే ఈ వ్యక్తులను డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ వీలైనంత త్వరగా జిల్లా ప్రణాళికకు అనుగుణంగా నియమించాలి. అలా రంగంలో దించిన రికవరీ బృందంలో ముగ్గురు కంటే తక్కువ మంది ఉండకూడదు. (211.20, 225.5, 540)

**540.2. రికవరీ బృందం విధులు**. సేవకుడు, అతని సహచర జీవిత భాగస్వామి, కుటుంబ ఆరోగ్యం, శ్రేయస్సును పునరుద్ధరించడానికి రికవరీ బృందం బాధ్యత వహిస్తుంది. అధికార పెద్దలలో సభ్యునిగా ఉండటానికి హక్కులు, అధికారాలు, బాధ్యతలు సేవకునికి తిరిగి ఇవ్వాలా వద్దా అని నిర్ణయించే బాధ్యత లేదా అధికారమనేది వారికి అనుమతించినంత వరకు మాత్రమేవారికి విధులు ఉన్నాయి:

1. సేవకుని జీవిత భాగస్వామి, కుటుంబ సభ్యులతో పాటు సేవకుని గూర్చి కూడా శ్రద్ధ వహించాలి;

2. రికవరీ ప్రక్రియ, ప్రయోజనంపై సేవకునికి, అతని జీవిత భాగస్వామికి స్పష్టత ఇవ్వాలి;
3. సేవకుని ఆర్థిక, గృహ, వైద్య, భావోద్వేగ, ఆధ్యాత్మికత, ఇతరత్రా అవసరాలను తీర్చడానికి ఒక ప్రణాళికను అభివృద్ధి చేసి జిల్లా, సంఘం సమిష్టి కృషిని సమన్వయం చేయాలి. సాధారణంగా దుష్ప్రవర్తన స్పష్టంగా అగుపడే సమయంలో అత్యవసర పరిస్థితులు తలెత్తుతాయి;
4. సేవకుడు, అతని జీవిత భాగస్వామికి సంబంధించివారి శ్రేయస్సు, ఆరోగ్యపరమైన పురోగతిపై క్రమం తప్పకుండా నివేదిక సమర్పించాలి. దానితోపాటు జిల్లా–ఆమోదించిన ప్రణాళికను అమలు చేయాలి;
5. పని పురోగతి సాధించింది, లేదా పూర్తయిందో అనే విషయాన్ని సేవకునికి, అతని జీవిత భాగస్వామికి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు, జిల్లా బోర్డుకు తెలియచేయాలి;
6. సేవకున్ని మంచి స్థితికి తీసుకువచ్చే పరిశీలన సముచితమా, కాదా అనే సిఫార్సు, తరువాత అధికార పెద్దకు ఉండే హక్కులు, అధికారాలు, బాధ్యతలు తిరిగి పొందుకోడానికి సేవకుడు చేసుకొన్న దరఖాస్తు, పునర్నియామకం గురించి పరిగణలోకి తీసుకోవడం వంటి విషయాలను జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ లేదా నియమించిన కమిటీకి సమర్పించాలి.

**540.3.** ఒకవేళ సేవకుడు క్రమశిక్షణకు లోబడిన లేదా రికవరీ ప్రక్రియకు స్పందించకపోయినా, సేవకుని జీవిత భాగస్వామి, కుటుంబ సభ్యుల పునరుద్ధరణకు మరింత కృషి చేయాలి. రికవరీ ప్రయత్నాలను సమీక్షించిన తరువాత సేవకుని జీవిత భాగస్వామి, కుటుంబ శ్రేయస్సు కోసం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ దాని పునరుద్ధరణ ప్రయత్నాలను నిలిపివేయవచ్చు, ముగించవచ్చు లేదా మళ్ళించవచ్చు.

ఒక జిల్లా రికవరీ బృందాన్ని నియమించకపోతే, లేదా నియమించిన రికవరీ బృందం సేవకున్ని క్రమశిక్షణలో ఉంచిన తేదీ నుండి 180 రోజులలోపు తన బాధ్యతలను చేపట్టడంలో విఫలమైతే, క్రమశిక్షణలో ఉన్న సేవకుడు మరొక సూపరింటెండెంట్ల బోర్డుకు, మరొక జిల్లాకు బదిలీ చేయమని పిటిషన్ ఇవ్వవచ్చు. అధికార పెద్దలలో సభ్యునిగా ఉన్న హక్కులు, అధికారాలు, బాధ్యతలను తిరిగి పునరుద్ధరించడానికి, అతను లేదా ఆమె కోలుకునే ప్రయత్నాలను సులభతరం చేసే

విషయం ఏదైనా దరఖాస్తుపై ఉన్నప్పటికీ, పునరుద్ధరించడానికి అతని లేదా ఆమె దరఖాస్తుపై జిల్లా స్పందించడంలో విఫలమైతే ఈ ఎంపిక సేవకునికి కూడా అందుబాటులో ఉంటుంది. (540–540.2, 540.4540.12)

**540.4.** సరిగ్గా నిలకడ లేని అధికార పెద్దకు సంఘంలో లేదా ఆరాధనలోనూ, బోధ చేయడంలోనూ, ఆరాధన నడిపించడంలోనూ, సండే స్కూల్ తరగతిని నడుపుటలోనూ, బైబిలు అధ్యయన నిర్వహించడంలోనూ, చిన్న సమూహానికి నాయకత్వం వహించడంలోనూ ఏవిధమైన అధికారం కలిగి ఉండరు, జిల్లా నియమించిన రికవరీ బృందం యొక్క అనుకూలమైన సిఫారసుతోజిల్లా సలహా బోర్డు, జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా పరిచర్య శాఖ, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్ సమ్మతితో అట్టివారు కేటాయించిన పనిలో మాత్రమే కొనసాగాలి. రికవరీ ప్రక్రియలో వ్యక్తిగతంగా అతను, లేదా అతని జీవిత భాగస్వామి, కుటుంబం తగినంత పురోగతి సాధించారని అనుకూలమైన సిఫారసు సూచిస్తే, వ్యక్తిగతమైన నమ్మకంతో సేవ చేయడానికి మరోసారి అనుమతి ఇవ్వవచ్చు లేదా రికవరీ బృందం అనుకూలమైన సిఫారసుపై జిల్లా కేటాయించిన చోట నియామకం ఇవ్వవచ్చు. విశ్వసనీయత లేదా అధికారంతో పనిచేయడానికి కావలసిన అనుమతి అనేది పరిమితులతోనూ, లేదా పరిమితులు లేకుండానూ కూడా మంజూరు చేయవచ్చు, రికవరీ బృందంతో సంప్రదించి డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఉపసంహరించుకోవచ్చు. (606.1–606.2, 606.5, 606.11–606.12)

**540.5.** పేరా 540.6 లో అందించిన విధంగా సరైన మంచి స్థితిలో పునరుద్ధరించేందుకు క్రమశిక్షణలో ఉన్న ఒక సేవకుడు దరఖాస్తు చేసిన తరువాత పేరా 540.8 లోని నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తును పరిగణించాలని రికవరీ బృందం డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్, జిల్లా బోర్డుకు లేదా నియమించిన కమిటీకి సిఫారసు చేయవచ్చు.

రికవరీ బృందం తన ప్రయత్నాలను చేసి ముగించిన తరువాత క్రమశిక్షణ చర్యలో ఉన్న సేవకుడు తిరిగి పునరుద్ధరించుకోడానికి దరఖాస్తు చేసుకోపోతే, ఆ సేవకునిపై క్రమశిక్షణ చర్య ఉంటుంది. 1) చర్చ్ ఆఫ్ ద నజరేన్ చర్చ్ సంఘ సభ్యత్వం, పరిచర్య శాఖ నుండి అట్టి సేవకున్ని బహిష్కరించడమవుతుంది; లేదా 2) తన విశ్వసనీయతకు రాజీనామా చేసి సంఘంలో సామాన్య సభ్యునిగా ఉండటానికి

అనుమతి ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ క్రమశిక్షణలో ఉన్న సేవకుడు తన విశ్వసనీయతకు రాజీనామా చేసిన చోట గణనీయమైనా, నిరంతరమైన పునరుద్ధరణకు ఆధారాలు ఉన్న పరిస్థితులలో, అటువంటి పురోగతిని సముచితంగా గుర్తించి, కొనసాగించేలా శ్రద్ధ వహించాలి.(539.5, 540.10)

**540.6. మంచి స్థితికి పునరుద్ధరించడానికి దరఖాస్తు.** అధికార పెద్దలలో సభ్యునిగా ఉన్నసేవకుడు తన హక్కులు, అధికారాలు, బాధ్యతల విషయమై ఉపశమనం పొంది మంచి స్థితికి పునరుద్ధరించడానికి 540.7 పేరా ప్రకారం తన అర్హత అవసరాలకు అనుగుణంగా అతను లేదా ఆమె తన ఆధార పత్రాలను తిరిగి ఇవ్వడానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇటువంటి దరఖాస్తును జిల్లా అసెంబ్లీ తదుపరి షెడ్యూల్ సమావేశానికి కనీసం ఆరు నెలల ముందు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు సమర్పించాలి, జిల్లా ఆమోదించిన ప్రణాళికకు కట్టుబడి ఉండాలి. ఆ తరువాత 30 రోజుల్లోగా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ దరఖాస్తు రసీదును అంగీకరించాలి.

**540.7.** సేవకుడు సరైన మంచి స్థితి పునరుద్ధరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చు.ఆ సేవకుని కొరకు కేటాయించిన రికవరీ బృందం అటువంటి దరఖాస్తుకు అనుకూలంగా తీర్పును ఇస్తే, ఆ సేవకుడు తన ఆధార పత్రాల తణికీకి తిరిగి రావచ్చు. రికవరీ ప్రక్రియలో సేవకుడు కనీసం రెండు సంవత్సరాలు చురుకుగా, స్థిరంగా పాల్గొన్నారని వారి పర్యవేక్షణలో ధృవీకరించవచ్చు. అటువంటి రికవరీ ప్రక్రియలో సేవకుడు కనీసం నాలుగు సంవత్సరాలు చురుకుగా, స్థిరంగా పాల్గొనడానికి గట్టిగా ప్రయత్నిస్తే, రికవరీ బృందం అనుకూలమైన తీర్పుతో అనుకూలపరచవచ్చు.

సేవకుడు పునరుద్ధణ దరఖాస్తు చేసుకోవడానికి ముందు రికవరీ బృందంతో మొదటి అధికారిక సమావేశం ప్రారంభమవుతుంది లేదా దరఖాస్తు చేసుకొన్న 60 రోజుల తరువాత రికవరీ బృందాన్ని సేవకునికి కేటాయిస్తారు. రికవరీ ప్రక్రియలో సేవకుడు పాల్గొనకుండా వాయిదా వేసినప్పుడు లేదా అంతరాయం కలిగించిన సందర్భాల్లో, దరఖాస్తు చేయడానికి ముందు పరిస్థితి సంతృప్తికరంగా ఉందో లేదో రికవరీ బృందంతో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ సంప్రదించి నిర్ణయిస్తాడు. (538, 540.3)

**540.8. సరైన మంచి స్థితి పునరుద్ధరణ దరఖాస్తుకు ప్రతిస్పందన.** జిల్లా పరిచర్య ఆధారాల తణికి బోర్డు లేదా జిల్లా పరిచర్య బోర్డు, లేదా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్

నియమించిన కమిటీ, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నుంచి అందుకున్న పునరుద్ధరణ దరఖాస్తును పరిగణించాలి మరియు:

1. ఆజ్ఞానుకూలంగా అన్ని షరతులను నెరవేర్చిన తరువాత, అప్లికేషన్ చెల్లుబాటులో ఉందని ధృవీకరించండి;
2. రికవరీ బృందం సిఫార్సును అభ్యర్థించండి మరియు అంచనా వేయండి;
3. మంచి స్థితికి పునరుద్ధరించాలని కోరుతున్న సేవకున్ని మౌఖిక పరీక్ష (ఇంటర్వ్యూ) చేయండి, మౌఖిక పరీక్ష(ఇంటర్వ్యూ) చేయడానికి తగిన ఇతర వ్యక్తులను పరిగణలోకి తీసుకోండి;
4. అధికార పెద్దగా ఉండే హక్కులు, అధికారాలు, బాధ్యతలను సేవకునికి తిరిగి ఇవ్వాలా వద్దా అని నిర్ణయించిన తరవాత అధికార పత్రం ఇవ్వడమవుతుంది.

తదుపరి షెడ్యూల్ చేసిన డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి కనీసం 180 రోజుల ముందుగానే దరఖాస్తు సమర్పించిన యెడల ఆ దరఖాస్తుకు సంబంధించిన పరిశీలన పూర్తవుతుంది. డిస్ట్రిక్ట్ అసెంబ్లీ కంటే ముందు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌కు సిఫారసు చేయడమవుతుంది. లైంగిక దుష్ప్రవర్తన కారణంగా విశ్వసనీయతను కోల్పోయిన సేవకునికి, అధికార పెద్ద సభ్యునికి ఉండవలసిన హక్కులు, అధికారాలు, బాధ్యతలను తిరిగి ఉండేలా సిఫారసు చేయడానికి జిల్లా సలహా బోర్డు వారి మూడింట రెండు వంతుల అనుమతి అవసరం. తిరిగి మంచి స్థితికి రావడానికి సేవకుడు దరఖాస్తు చేసిన తేదీ నుండి ఒక సంవత్సరంలోపు ఆ సిఫారసును జనరల్ సూపరింటెండెంట్ల బోర్డుకి సమర్పించాలి. ఈ పేరాలో పేర్కొన్న చట్టాలకు మినహాయింపులు అధికార పరిధిలోని సాధారణ సూపరింటెండెంట్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి కలిగి ఉండాలి. (540.2, 540.3, 540.6, 540.7, 540.12)

**540.9.** యుక్త వయస్సు రాని మైనర్లతో లైంగిక దుష్ప్రవర్తనకు పాల్పడిన వ్యక్తిని (అధికార పెద్దలలో సభ్యుని) తిరిగి మంచి స్థితి అనే పునరుద్ధరణ చర్యకు తీసుకురాకూడదు, లేదా సేవకునిగా ఉండటానికి అనుమతి ఇవ్వకూడదు. పరిచర్య శాఖకు సంబంధించి ఏ పదవిలోనైనా పనిచేయాలి అంటేస్థానిక సంఘంలో ఎన్నుకోవడం జరగాలి, ఏవిధమైన నాయకత్వ పాత్రకు నియమించకూడదు.ఆయా రాష్ట్రాల, దేశాల సొంత దేశీయ చట్టం ప్రకారం యుక్త వయస్సును పరిగణలోకి

తీసుకోవాలి. యుక్త వయస్సు రాని మైనర్ల వయస్సును 18 సంవత్సరాలుగా పరిగణించడం జరిగింది.(129.30, 600, 606.1–606.2, 606.5, 606.11–606.12, 916)

**540.10.** కాలపరిమితిలో సమర్పించిన, మంచి స్థితికి తీసుకు వచ్చే పునరుద్ధరణ చర్యకు సంబంధించిన దరఖాస్తును పరిగణనలోకి తీసుకున్న జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా పరిచర్య శాఖ లేదా కమిటీ, ఈ క్రింది వాటిలో దేనినైనా డిస్ట్రిక్ట్ సూపరింటెండెంటుకు, తగిన జిల్లా బోర్డులకు సిఫారసు చేయాలి.

1. ఆ సేవకున్ని మంచి స్థితికి తీసుకురావడమూ, అతని లేదా ఆమె అధికార పాత్రలు తిరిగి ఇవ్వడం;
2. మంచి స్థితికి తీసుకు వచ్చే పునరుద్ధరణ చర్యకు సంబంధించి, సేవకుడు తిరిగి దరఖాస్తు చేయడానికి ముందు నిర్ణీత సమయం వరకు రికవరీ ప్రక్రియలో కొనసాగుతాడు;
3. రికవరీ వ్యవధి పొడిగించడమూ, రికవరీ ప్రణాళిక సవరించడం (పరిచర్య శాఖలో తిరిగి నిమగ్నమవ్వడం, కొత్త రికవరీ బృందాన్ని కేటాయించడం లేదా వ్యక్తిగత, వైవాహిక లేదా కుటుంబ సమస్యలను పరిష్కరించడంవంటివి);
4. సేవకుడు క్రమశిక్షణ చర్య క్రింద కొనసాగుతాడు;
5. సేవకుడు మంచి స్థితికి తీసుకురాని యెడల తగిన సాక్ష్యాలను గుర్తించి, సేవకుని రాజీనామాకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది;
6. అట్టి సేవకున్ని చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యత్వం నుండి, పరిచర్య శాఖ నుండి బహిష్కరించడం జరుగుతుంది. (539.5, 540.7, 540.12)

**540.11.** క్రమశిక్షణ చర్య క్రింద ఉన్న సేవకుని మంచి స్థితికి తీసుకు వచ్చే పునరుద్ధరణ చర్యకు సంబంధించిన రెండు దరఖాస్తులు తిరస్కరించడమైతే, రికవరీకి బాధ్యతను బదిలీ చేయమని జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు మరొక జిల్లాకు ఒక అభ్యర్థనను మంజూరు చేయవచ్చు. అధికార పెద్దగా ఉన్నసభ్యుని హక్కులు, అధికారాలు, బాధ్యతలను తిరిగి పునరుద్ధరించడానికి మూడవ దరఖాస్తు కూడా తిరస్కరించడమైతే, జిల్లా సలహా బోర్డు ఆమోదం పొందిన తరువాత ఆ సేవకుడు సంఘంలోని సభ్యునిగా కొనసాగవచ్చు.(538.13, 539.6)

**540.12. అధికార పెద్ద హక్కులూ, అధికారాలూ, బాధ్యతల పునరుద్ధరణ.** మంచి స్థితిని కోల్పోయిన అధికార పెద్దలలోని సభ్యుడు తిరిగి మంచి స్థితికి తీసుకు వచ్చే పునరుద్ధరణ చర్యకు దరఖాస్తు చేసిన ఫలితంగా అధికార పెద్దకు ఉన్న హక్కులు, అధికారాలు, బాధ్యతలను తిరిగి స్థాపించమని సిఫార్సు చేయవచ్చు, ఆ విధంగా మంచి స్థితికి తీసుకు వచ్చే పునరుద్ధరణ చర్యను కొనసాగించవచ్చు. ఆ విధమైన చర్య ఈ క్రింది ప్రక్రియ ద్వారా మాత్రమే తిరిగి ఇవ్వవచ్చు:

1. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదం;
2. జిల్లా పరిచర్య ఆధారాల బోర్డు లేదా జిల్లా పరిచర్య ఆమోదం;
3. జిల్లా సలహా బోర్డు వారి మూడింట రెండు వంతుల ఆమోదం;
4. జనరల్ సూపరింటెండెంట్ల బోర్డు ఆమోదం;
5. ఎక్కడైతే మంచి స్థితి కోల్పోయారో ఆ జిల్లా అసెంబ్లీ ఆమోదం. (606.1–606.2, 606.5, 606.11–606.12)

# భాగం VII

# న్యాయ సంబంధ పరిపాలన

సాధ్యంకాగల దుష్ప్రవర్తన పరిశోధన, సంఘ క్రమశిక్షణ
సాధ్యంకాగల దుష్ప్రవర్తన స్పందన
నమ్మదగిన లేదా అధికారంలో ఉన్న ఒక వ్యక్తి ద్వారా జరిగిన
దుష్ప్రవర్తనకు స్పందన
సాధారణ సభ్యుని వివాదాస్పద క్రమశిక్షణ
సంఘాదికారుల సభ్యుని వివాదాస్పద క్రమశిక్షణ
విధాన నియమాలు
జిల్లా అభ్యర్థనల కోర్టు
సాధారణ అభ్యర్థనల కోర్టు
హక్కుల హామీ

## I. సాధ్యంకాగల దుష్ప్రవర్తన పరిశోధన, సంఘం క్రమశిక్షణ

**600.** సంఘ క్రమశిక్షణ లక్ష్యాలు సంఘ సమగ్రతను కొనసాగించడం, అమాయకులను హాని నుండి రక్షించడం, సంఘ సాక్ష్యం ప్రభావాన్ని కాపాడడం, అజాగ్రత్తను హెచ్చరించడం, సరిదిద్దడం, దోషులను రక్షణలోనికి తీసుకురావడం, పునరావాసం కల్పించడం. దోషులు, పునరావాసం పొందినవారిని సమర్థవంతమైన సేవకు పునరుద్ధరించడం, సంఘ ఖ్యాతిని, వనరులను రక్షించడం. తమ సభ్యత్వ నిబంధనలను ఉల్లంఘించే సంఘ సభ్యులు లేదా ఇష్టపూరితంగానూ, నిరంతరమూ

తమ సభ్యత్వ నిబందందనలను ఉల్లంఘించే సంఘ సభ్యులు దయతోనూ, నమ్మకంగానూ వ్యవహరించబడడం. హృదయంలో పవిత్రత, జీవితంలో పవిత్రత క్రొత్త నిబంధన ప్రమాణం ఉండాలి, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘం స్వచ్ఛమైన పరిచర్యను నొక్కి చెబుతుంది, సంఘాధికారులలో సభ్యునిగా దాని ఆధారాలను కలిగియుండేలా ఉండాలి. వారు సిద్ధాంతంలో సనాతన ధర్మంగా, జీవితంలో పవిత్రంగా ఉండాలని కోరుకుంటారు. అందువల్ల క్రమశిక్షణ ఉద్దేశ్యం శిక్షార్హమైనది లేదా ప్రతీకారం తీర్చుకోవడం కాదు, కానీ ఈ లక్ష్యాలను నెరవేర్చడంగా ఉండాలి. సంఘం కోసం నిలువబడడం, సంఘంతో నిరంతర సంబంధాన్ని నిర్ణయించడం కూడా క్రమశిక్షణా ప్రక్రియ పని.

## II. సాధ్యమయ్యే దుష్ప్రవర్తనకు స్పందన

**601.** ప్రతిస్పందించడానికి అధికారం ఉన్న వ్యక్తి ఎప్పుడైనా వివేకవంతుడు విశ్వసనీయమని నమ్ముతున్న సమాచారం గురించి తెలుసుకున్నప్పుడు ప్రతిస్పందన సరైనదిగా ఉండాలి. అదనంగా, ఒక వివేకవంతుడైన వ్యక్తి సంఘం విషయంలో దుష్ప్రవర్తనకు గురయ్యే అవకాశం ఉందని, లేదా ఒక వ్యక్తికి మరొక వ్యక్తి చేసిన దుష్ప్రవర్తన ఫలితంగా సంఘంలో నమ్మకం లేదా అధికారంలో ఉన్న వ్యక్తికి హాని కలుగుతుందని విశ్వసించే సమాచారం కూడా సరైనదిగానే ఉంటుంది.

**601.1.** సంఘం కోసం ప్రతిస్పందించడంలో అధికారం లేని వ్యక్తి మరొక జ్ఞానవంతుడైన వ్యక్తి విశ్వసనీయమని తలంచిన సమాచారం గురించి తెలుసుకున్నప్పుడు, నమ్మకం లేదా ఆధికారంలో ఉన్న వ్యక్తి ద్వారా సంఘంలో సంభవించిన దుష్ప్రవర్తనకు జ్ఞానవంతుడైన వ్యక్తి తెలుసుకొనేలా అవుతుంది, సమాచారం కలిగియున్న వ్యక్తి సమాచారం గురించి స్పందించే అధికారం ఉన్న సంఘం ప్రతినిధికి తెలియపరుస్తాడు.

**601.2.** సంఘంలో దుష్ప్రవర్తనకు పాల్పడే వ్యక్తి లేదా వ్యక్తుల స్థానం చేత ప్రతిస్పందించడానికి అధికారం ఉన్న వ్యక్తి ఈ క్రింది విధంగా నిర్ణయించబడతారు.

చిక్కుకున్న వ్యక్తి

ప్రతిస్పందించడానికి అధికారం ఉన్న వ్యక్తి

సభ్యుడు కాని వ్యక్తి

ప్రశ్నార్థకమైన ప్రవర్తన జరిగిన చోట స్థానిక సంఘ కాపరి

సాధారణ సభ్యుడు

సాధారణ వ్యక్తి సభ్యుడిగా ఉన్న సంఘ కాపరి

సంఘాధికారుల జిల్లా సభ్యుడు

చిక్కుకున్న వ్యక్తి సభ్యుడుగా ఉన్న చోట సూపరింటెండెంట్ (జిల్లా సలహా బోర్డుకు సంబంధించి) లేదా వ్యక్తి సంఘ సిబ్బందిగా ఉన్న సంఘంలో సంఘ కాపరి.

డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్

అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్

ప్రాంతీయ డైరెక్టర్

అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్

క్షేత్రస్థాయి వ్యూహాత్మక సమన్వయకర్త

అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్

మరొక విధంగా నిర్వచించబడక పోయినట్లయితే

ప్రధాన కార్యదర్శి

ప్రతిస్పందించడానికి అధికారం ఉన్న వ్యక్తి కూడా జిల్లా, క్షేత్రం, ప్రాంతీయ, ప్రపంచ కోణాలలో నాయకత్వంలోని సంబంధిత వ్యక్తులకు సకాలంలో తెలియజేయాలి. ప్రతిస్పందించడానికి అధికారం ఉన్న వ్యక్తి ఏదైనా నిజనిర్ధారణ లేదా ప్రతిస్పందనలో ఇతరుల సహాయాన్ని నమోదు చేయవచ్చు.

**601.3.** ఎటువంటి ఆరోపణలు చేయకపోతే, హానిని నివారించడానికి లేదా ఇంతకుముందు చేసిన హాని ప్రభావాన్ని తగ్గించడానికి చర్య అవసరమా కాదా అని నిర్ణయించడం దర్యాప్తు ఉద్దేశ్యం. హానిని నివారించడానికి లేదా హాని ప్రభావాన్ని తగ్గించడానికి తదుపరి చర్య అవసరం లేదని వివేకవంతుడు విశ్వసించిన పరిస్థితులలో, ఆరోపణలు దాఖలు చేయకపోతే దర్యాప్తు కొనసాగదు. దర్యాప్తులో తెలుసుకొన్న వాస్తవాలు ఆరోపణకు ఆధారం కావచ్చు.

## III. నమ్మదగిన లేదా అధికారంలో ఉన్న ఒక వ్యక్తి ద్వారా జరిగిన దుష్ప్రవర్తనకు స్పందన

**602.** ప్రతిస్పందించడానికి అధికారం ఉన్న వ్యక్తి నమ్మకం లేదా అధికారం ఉన్న వ్యక్తి దుష్ప్రవర్తన వలన అమాయక వ్యక్తులకు హాని జరిగిందని సూచించే వాస్తవాలు తెలుసుకున్నప్పుడు, సంఘం తగిన విధంగా స్పందించడానికి చర్యలు తీసుకోవాలి. తగిన ప్రతిస్పందన దుష్ప్రవర్తన బాధితులకు అదనపు హాని జరగకుండా నిరోధించడానికి, దుష్ప్రవర్తన ఫలితంగా బాధపడే బాధితులు, నిందితుల ఇతరుల అవసరాలకు స్పందించడానికి ప్రయత్నిస్తుంది. నిందితుడి జీవిత భాగస్వామి, కుటుంబ అవసరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ప్రతిస్పందన స్థానిక సంఘం, జిల్లా సాధారణ సంఘం, ప్రజా సంబంధాలు, బాధ్యత నుండి రక్షణ, సంఘం సమగ్రత భద్రతకు సంబంధించినదిగా ఉంటుంది.

సంఘం కోసం స్పందించే వారు చెప్పేదానికీ, చేసేదానికీ పౌర చట్టం ప్రకారం పరిణామాలు ఉంటాయని అర్థం చేసుకోవాలి. ప్రతిస్పందించాల్సిన సంఘం బాధ్యత క్రైస్తవ అంశంపై ఆధారపడి ఉంటుంది. సంఘం బోర్డు చర్య లేకుండా స్థానిక సంఘానికీ ఆర్థిక బాధ్యతను స్వీకరించే అధికారం ఎవరికీ లేదు లేదా జిల్లా సలహా బోర్డు చర్య లేకుండా జిల్లా విషయం బాధ్యత తీసుకోడానికి అధికారం లేదు. తీసుకోవలసిన చర్య సరైనదా కాదా అనే అనిశ్చిత స్థితిలో ఉన్న వ్యక్తి తగిన నిపుణుడి నుండి సలహా తీసుకోవడాన్ని పరిగణించాలి.

**602.1.** ప్రతి స్థానిక సంఘంలో, తలెత్తే ఏదైనా సంక్షోభానికి ప్రతిస్పందనను సంఘం బోర్డు రూపొందించడం సముచితం; అయితే ఏదేమైనా, బోర్డు సమావేశం జరగడానికి ముందు స్పందించడం అవసరం కావచ్చు. ప్రతి స్థానిక సంఘానికి అత్యవసర ప్రతిస్పందన ప్రణాళికను కలిగి ఉండటం మంచిది.

**602.2.** ప్రతి జిల్లాలో సంక్షోభానికి స్పందించే ప్రాథమిక బాధ్యత జిల్లా సలహా బోర్డుపై ఉంటుంది. ఏదేమైనా, బోర్డు సమావేశం జరగడానికి ముందు స్పందించడం అవసరం కావచ్చు. ఒక జిల్లా అత్యవసర ప్రతిస్పందన ప్రణాళికను అనుసరించడం తెలివైన పని. ఈ ప్రణాళికలో సలహాదారులు, సామాజిక కార్యకర్తలు, సమాచారానని అందించడంలో శిక్షణ పొందినవారు, వర్తించే చట్టం గురించి తెలిసినవారుగా

ప్రత్యేక అర్హతలు కలిగిన వ్యక్తులతో కూడిన ప్రతిస్పందన బృందం జిల్లా సలహా బోర్డు నియామకంలో ఉండవచ్చు.

**603.** సంఘంలో సంఘర్షణ పరిష్కారం, సయోధ్యపరచడం. సంఘంలో కూడా అసమ్మతి అనేది ఒక భాగం.

ఏదేమైనా, ఈ అసమ్మతి సంఘర్షణగా మారి, లేదా సంఘం సహవాసానికి భంగం కలిగించే సంఘర్షణగా మారినప్పుడు, అనధికారిక వివేచన ప్రక్రియ ఏదైనా అధికారిక పరిష్కార ప్రక్రియకు ముందు ఉండాలి. అనధికారికమైనా, అధికారికమైనా, పరిష్కారం, సయోధ్యలే లక్ష్యంగా ఉండాలి.

**603.1.** అనధికారిక ప్రక్రియ: సంఘంలో సంఘర్షణ తలెత్తినప్పుడు, ప్రజలందరితో శాంతియుతంగా జీవించాలనే కోరికతో వివేచన, సలహాల సమయాన్ని కలిగియుండాలి. పాల్గొన్న వ్యక్తులందరూ ఈ విషయాన్ని ప్రార్థనలో ప్రభువుకు సమర్పించమని ప్రోత్సహించబడాలి. వాస్తవానికి మొత్తం ప్రక్రియను ప్రార్థనలో నిండిపోవాలి. సంఘర్షణలో ఉన్న వ్యక్తులు సయోధ్య ఆశతో ఒకరినొకరు వినయంతో సంప్రదించాలి.

**603.2.** సాధారణ ప్రక్రియ: ఈ ప్రక్రియ విఫలమైతే, వ్యక్తులు సయోధ్య అధికారిక ప్రక్రియను ప్రారంభించాలని నిర్ణయించుకోవచ్చు. ఈ విషయం సంఘంలోని పరిణతి చెందిన, నిష్పాక్షికమైన వ్యక్తుల ప్రతినిధి సమూహంతో మధ్యవర్తిత్వం వహించాలి. లోపం నిర్ణయించబడితే, ఈ సమూహం 604 పేరాలో వివరించిన విధంగా తగిన చర్యను సిఫారసు చేయవచ్చు.

**604.** ఒప్పందం ద్వారా క్రమశిక్షణా విషయాల పరిష్కారం. ఈ మాన్యువల్‌లో వివరించిన క్రమశిక్షణా ప్రక్రియ నిందితులు ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పుడు దుష్ప్రవర్తన ఆరోపణలను పరిష్కరించడానికి తగిన ప్రక్రియను అందించడానికి ఉద్దేశించబడింది. అనేక సందర్భాల్లో, క్రమశిక్షణా విషయాలను ఒప్పందం ద్వారా పరిష్కరించడం సముచితం. ఒప్పందం ద్వారా క్రమశిక్షణా విషయాలను పరిష్కరించే ప్రయత్నాలు ప్రోత్సహించబడతాయి, ఆచరణాత్మకమైనప్పుడల్లా వాటిని అనుసరించాలి.

**604.1.** స్థానిక బోర్డు క్రమశిక్షణా పరిధిలో ఉన్న ఏదైనా విషయం సంఘం బోర్డు, జిల్లా సూపరింటెండెంట్

ఆమోదించినట్లయితే, నిందితుడూ, కాపరి మధ్య వ్రాతపూర్వక ఒప్పందం ద్వారా పరిష్కరించబడుతుంది. అటువంటి ఒప్పందం నిబంధనలు స్థానిక బోర్డ్ ఆఫ్ డిసిప్లిన్ చర్య వలె అదే ప్రభావాన్ని కలిగి ఉంటాయి.

**604.2.** జిల్లా సలహా బోర్డు, అధికార పరిధిలో ఉన్న జనరల్ సూపరింటెండెంట్ ఈ ఒప్పందాన్ని ఆమోదించినట్లయితే నిందితుడు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ మధ్య వ్రాతపూర్వక ఒప్పందం ద్వారా జిల్లా బోర్డు క్రమశిక్షణా పరిధిలో ఉన్న ఏదైనా విషయం పరిష్కరించబడుతుంది. అటువంటి ఒప్పందం నిబంధనలు జిల్లా బోర్డు క్రమశిక్షణా చర్యకు సమానమైన ప్రభావాన్ని కలిగి ఉంటాయి.

## IV. సాధారణ సభ్యుని వివాదాస్పద క్రమశిక్షణ

**605.** ఎవరైనా సాధారణ సభ్యుడు క్రైస్తవ వ్యతిరేక ప్రవర్తనకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటే, అలాంటి ఆరోపణలు వ్రాతపూర్వకంగా ఉంచబడతాయి అవి కనీసం ఆరు నెలలు నమ్మకమైన హాజరులో ఉన్న కనీసం ఇద్దరు సభ్యులచే సంతకం చేయబడతాయి. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదానికి లోబడి కాపరి స్థానిక సంఘంలోని ముగ్గురు సభ్యుల దర్యాప్తు కమిటీని నియమించాలి. కమిటీ తన దర్యాప్తు వ్రాతపూర్వక నివేదికను తయారు చేస్తుంది. ఈ నివేదికను మెజారిటీ సభ్యులతో సంతకం చేసి సంఘం బోర్డులో దాఖలు చేయాలి. దర్యాప్తు తరువాత దానిని అనుసరించి, స్థానిక సంఘంలో మంచి స్థితిలో ఉన్న ఇద్దరు సభ్యులు నిందితులపై చెయ్యబడిన అభియోగాలపై సంతకం చేసి సంఘ బోర్డులో దాఖలు చేయవచ్చు. ఆ తరువాత, సంఘ బోర్డు డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదానికి లోబడి, ఐదుగురు సభ్యుల స్థానిక క్రమశిక్షణా మండలిని నియమిస్తుంది, వీరు ఎటువంటి ముందు అభిప్రాయాలూ, లేకుండా కేసును న్యాయమైన, నిష్పాక్షికంగా విధానంలో వింటారు, దానిని విచారించగలరు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ అభిప్రాయంలో సంఘ పరిమాణం, ఆరోపణల స్వభావం లేదా నిందితుల ప్రభావం కారణంగా స్థానిక సంఘం నుండి ఐదుగురు సభ్యులను ఎన్నుకోవడం ఆచరణీయం కాదు. డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ కాపరిని సంప్రదించిన తరువాత, ఒకే జిల్లాలోని ఇతర సంఘాల నుండి ఐదుగురు సాధారణ సభ్యులను క్రమశిక్షణా బోర్డుగా నియమిస్తారు. ఈ బోర్డు ఆచరణీయంగా తలంచిన వెంటనే ఒక విచారణను నిర్వహిస్తుంది సమస్యలను నిర్ణయిస్తుంది. సాక్షుల సాక్ష్యాలను వినిన తరువాత

సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, క్రమశిక్షణా బోర్డు నిందితులను విడుదల చెయ్యాలి లేదా వాస్తవాలు సరైనవిగా స్థిరపడినప్పుడు క్రమశిక్షణను స్థిరపరచాలి. నిర్ణయం ఏకగ్రీవంగా ఉండాలి. క్రమశిక్షణ స్థానిక సంఘంలో మందలించడం, తాత్కాలికంగా తొలగించండం లేదా సభ్యత్వం నుండి బహిష్కరించడం వంటి చర్యలు తీసుకోవచ్చు. (516.8)

**605.1.** స్థానిక క్రమశిక్షణా నిర్ణయం నుండి వచ్చిన అభ్యర్ధనను నిందితులు లేదా సంఘం బోర్డు 30 రోజుల్లోగా జిల్లా అబ్యార్ధనల కోర్టుకు తీసుకెళ్లవచ్చు.

**605.2.** ఒక సాధారణ సభ్యుడు స్థానిక క్రమశిక్షణా బోర్డు చేత స్థానిక సంఘ సభ్యత్వం నుండి బహిష్కరించబడినప్పుడు, అతడు లేక ఆమె అదే జిల్లాలోని చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘంతో తిరిగి జిల్లా సలహా బోర్డు ఆమోదంతో మాత్రమే కలుసుకోవచ్చు. అటువంటి సమ్మతి మంజూరు చేయబడినట్లయితే సంఘ సభ్యుల స్వీకరణ ఆమోదిత పత్రాన్ని ఉపయోగించి అతడు లేదా ఆమె ఆ స్థానిక సంఘ సభ్యత్వంలోకి స్వీకరించబడతారు. (21, 28–33, 112.1112.4, 704)

**605.3.** నాయకత్వ బాధ్యతలలో పనిచేస్తున్న సాధారణ సభ్యులు అధిక ప్రమాణాలకు లోబడి ఉంటారు. దుష్ప్రవర్తన జరిగినప్పుడు, ప్రభావం తరచుగా చాలా తీవ్రంగా ఉంటుంది. మైనర్లతో సంబంధం ఉన్న లైంగిక దుష్ప్రవర్తనకు పాల్పడిన వ్యక్తిని మైనర్లతో బాధ్యత స్థానంలో లేదా వారి పరిచర్య స్థానంలో సేవ చెయ్యడానికి అనుమతించబడరు. లేదా స్థానిక సంఘంలో ఏదైనా నాయకత్వ పాత్రకు ఎన్నుక చెయ్యబడరు, లేదా నియమించబడరు. మైనర్ వయస్సు ఒక రాష్ట్రం లేదా దేశం తమ సొంత దేశీయ చట్టం ప్రకారం మెజారిటీ వయస్సు పొందకపోవడం జరిగితే తప్పించి అది 18 ఏళ్లలోపు ఉన్న వ్యక్తులుగా నిర్వచించబడింది. (503.1)

## V. సంఘాధికారుల సభ్యుని వివాదాస్పద క్రమశిక్షణ

**606.** చర్చ్ ఆఫ్ ద నజరేన్ శాశ్వతత, ప్రభావశీలత ఎక్కువగా సంఘాధికారుల ఆధ్యాత్మిక అర్హతలు, స్వభావం, దాని సంఘ సభ్యుల జీవన విధానంపై ఆధారపడి ఉంటుంది. సంఘాధికారుల సభ్యులు అధిక పిలుపుని కోరుకుంటారు అభిషిక్తులైన వ్యక్తులుగా వ్యవహరిస్తారు, వీరిలో సంఘ నమ్మకం ఉంటుంది. వారు సేవచేస్తున్న వారి విషయంలో ఉన్నతమైన వ్యక్తిగత ప్రమాణాలను కలిగియుండాలనే పిలుపుని

అంగీకరిస్తారు, వారిపై అధిక అంచనాలు ఉన్నందున, సంఘాధికారుల సభ్యులు, వారి పరిచర్య ఏదైనా దుష్ప్రవర్తన ఆరోపణలకు విలక్షణంగా నిస్సాహాయస్థితిని కలిగియుంటాయి. అందువల్ల దేవుని ప్రజలకు సరిపడిన బైబిల్ జ్ఞానం, పరిపక్వతతో ఈ క్రింది విధానాలను ఉపయోగించవలసిన బాధ్యత సభ్యులపై ఉంది.

**606.1.** సంఘాధికారులలో ఒక సభ్యుడు పరిచర్య విషయంలోగానీ లేదా చర్చ్ ఆఫ్ ద నజరేన్ సిద్ధాంతాలకు విరుద్ధంగా బోధించాడనే ఆరోపించబడినట్లయితే, అలాంటి ఆరోపణలు లిఖితపూర్వకంగా ఇవ్వబడతాయి, కనీసం మంచి స్థితిలో ఉన్న ఇద్దరు సభ్యులచే సంతకం చేయబడతాయి. లైంగిక సంబంధ దుష్ప్రవర్తన ఆరోపణలు దానిలో పాల్గొనడానికి అంగీకరించిన ఏ వ్యక్తి చేతనైనా సంతకం తీసుకోకూడదు. లిఖితపూర్వక ఆరోపణను డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో దాఖలు చెయ్యబడాలి, నిందితుడు పరిచర్య సభ్యత్వం ఉన్న జిల్లాలోని జిల్లా సలహా బోర్డుకు నివేదిస్తారు.

అసలైన నోటీసు ఇచ్చే ఏ పద్ధతి ద్వారా అయినా ఆచరణాత్మకంగా ఆరోపణలు దాఖలు చేసినట్లు జిల్లా సలహా బోర్డు నిందితులకు లిఖితపూర్వక నోటీసు ఇవ్వాలి. అసలు నోటీసు ఆచరణాత్మకం కానప్పుడు, ఆ ప్రాంతంలో చట్టపరమైన నోటీసులను అందించడానికి ఆచారంలో ఉన్న పద్ధతిలో నోటీసు ఇవ్వబడుతుంది. నిందితులకు అతడు లేదా ఆమె న్యాయవాదికి ఆరోపణలను పరిశీలించడానికి అభ్యర్థించిన వెంటనే దాని వ్రాతపూర్వక కాపీని స్వీకరించే హక్కు ఉంటుంది. (540.4, 540.9, 540.12)

**606.2.** సంఘాధికారుల సభ్యుడిపై వచ్చిన ఆరోపణపై చేసిన వ్యక్తి సంతకం సంతకం చేసిన వ్యక్తి ధృవీకరణను కలిగి ఉంటుంది, సంతకం చేసిన వ్యక్తి తెలివితేటలు, సమాచారం, సహేతుకమైన విచారణ తర్వాత ఏర్పడిన నమ్మకానికి, ఆరోపణలు వాస్తవంలో పాతుకొని ఉన్నాయి. (540.4, 540.12)

**606.3.** డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌పై లిఖితపూర్వక ఆరోపణలు దాఖలు చేసి, జిల్లా సలహా మండలికి సమర్పించబడినప్పుడు, జిల్లా సలహా బోర్డు ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మందితో నియమించబడిన సేవకుల కమిటీని నియమిస్తుంది. జిల్లా సలహా బోర్డు భావించినట్లు ఇద్దరు సాధారణ వ్యక్తుల కంటే తక్కువ కాకుండా దానిలో ఉన్న వాస్తవాలనూ, పరిస్థితులనూ విచారణ చెయ్యడం, వారి పరిశోధనలను లిఖితపూర్వకంగా నివేదించడానికి కమిటీలో ఎక్కువమంది సంతకం చేయడం సముచితం. కమిటీ నివేదికను పరిశీలించిన తరువాత, అభియోగాలకు కారణాలు

ఉన్నట్లు కనిపిస్తే, అలాంటి ఆరోపణలు ఇద్దరు అభిషక్త సేవకుల తీసుకోబడతాయి, సంతకం చేయబడతాయి. అసలు నోటీసు ఇచ్చే ఏ పద్ధతి ద్వారా అయినా జిల్లా సలహా బోర్డు దాని నిందితుడు నోటీసును ఆచరణాత్మకంగా ఇవ్వాలి. అసలు నోటీసు ఆచరణాత్మకం కానప్పుడు, ఆ ప్రాంతంలో చట్టపరమైన నోటీసులను అందించడం ఆచారం ప్రకారం నోటీసు ఇవ్వబడుతుంది. ఆరోపణల వివరాలు పరిశీలించబడడానికి అభ్యర్థించిన వెంటనే దాని ప్రతిని స్వీకరించడానికి నిందితుడికీ, అతని న్యాయవాదికీ హక్కు ఉంటుంది. ఇక్కడ పేర్కొన్న విధంగా అతనికి లేదా ఆమెకు సమాచారం ఇవ్వని ఆరోపణలకు సమాధానం ఇవ్వడానికి ఏ నిందితుడు అవసరం లేదు. (225.3)

**606.4.** దర్యాప్తు తరువాత, సంఘాధికారుల సభ్యుడిపై వచ్చిన ఆరోపణలు వాస్తవిక ఆధారం లేకుండానే ఉన్నాయనీ, అవి చెడు నమ్మకంతో దాఖలు చేయబడితే, దాఖలు చెయ్యబడిన ఆరోపణలపై సంతకం చేసిన వారిపై క్రమశిక్షణా చర్యలకు కారణమవుతుంది.

**606.5.** కేసు ఛార్జీలు దాఖలు చేయబడినప్పుడు, జిల్లా సలహా మండలి ఐదుగురు కేటాయించిన అభిషిక్త సేవకులను నియమిస్తుంది, ఇద్దరు సాధారణ సభ్యుల కంటే తక్కువ కాకుండా ఉంటారు. ఎందుకంటే కేసును విచారించడం, సమస్యలను నిర్ణయించడం జిల్లాకు సూచించబడింది. సూచించబడిన ఈ వ్యక్తులు సంఘం చట్టాల ప్రకారం కేసును విచారించడానికీ, పరిష్కరించడానికీ, జిల్లా బోర్డు క్రమశిక్షణను కలిగి ఉంటారు. నియమించబడిన సేవకుడు లేదా లైసెన్స్ పొందిన సేవకుల విచారణలో ఏ జిల్లా సూపరింటెండెంట్ ప్రాసిక్యూటర్‌గా లేదా ప్రాసిక్యూటర్‌కు సహాయకుడిగా పనిచేయకూడదు. ఈ క్రమశిక్షణా మండలికి ఈ ఆరోపణలకు సంబంధించి నిందితులను నిరూపించడానికి, తప్పించడానికీ లేదా నేరానికి అనుగుణంగా క్రమశిక్షణను నిర్వహించడానికి అధికారం ఉంటుంది. ఇటువంటి క్రమశిక్షణ దోషపూరిత వ్యక్తి రక్షణకూ, పునరావాసానికి దారితీసే క్రమశిక్షణను అందిస్తుంది. క్రమశిక్షణలో పశ్చాత్తాపం, ఒప్పుకోలు, పునఃస్థాపన, తాత్కాలికంగా తప్పించడం, యోగ్యతలను తొలగించడానికి సిఫారసు, పరిచర్య నుండి బహిష్కరించడం లేదా సంఘ సభ్యత్వం నుండి తప్పించడం, లేదా అవి రెండూ, వ్యక్తిగత లేదా బహిరంగ మందలింపు, లేదా తాత్కాల తొలగింపు, లేదా పరిశీలనా సమయంలో క్రమశిక్షణ తొలగింపు, వాయిదా వెయ్యడం తో సహా తగిన ఇతర క్రమశిక్షణలు ఉంటాయి. (225.4, 540.4, 540.12,606.11–606.12)

**606.6.** నిందితుడు లేదా జిల్లా సలహా బోర్డు ఆవిధంగా అభ్యర్థిస్తే క్రమశిక్షణ బోర్డు ఒక ప్రాంతీయ క్రమశిక్షణ బోర్డు అవుతుంది. ప్రతి కేసుకు నిందితుడైన సేవకుడు తన సభ్యత్వాన్ని కలిగి ఉన్న జిల్లా అధికార పరిధిలో ఉన్న ప్రాంతీయ బోర్డు జనరల్ సూపరింటెండెంట్ చేత నియమించబడుతుంది.

**606.7.** ఒక దశ 1 జిల్లా చేత మిషనరీకు వ్యతిరేకంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోరాదని ఇది సూచించబడింది.

**606.8.** క్రమశిక్షణా బోర్డు నిర్ణయం ఏకగ్రీవంగా, సభ్యులందరిచే వ్రాయబడి, సంతకం చేయబడాలి, ప్రతి విచారణలోనూ, వివరాలలోనూ, "దోషి" లేదా "దోషి కాదు" అని రాయడం ఉంటుంది.

**606.9.** క్రమశిక్షణా మండలి ద్వారా ఇక్కడ అందించబడిన ఏదైనా విచారణ ఎల్లప్పుడూ జిల్లా పరిధిలో నిర్వహించబడుతుంది, ఆరోపణలు వినడానికి బోర్డు ద్వారా నిర్దేశించబడిన స్థలంలో ఆరోపణలు దాఖలు చెయ్యబడాలి.

**606.10.** ఎటువంటి విచారణ వద్ద విచారణ విధానం ఇకపై అందించిన విధాన నియమాల ప్రకారం ఉండాలి. (225.3–225.4, 532.9, 538.13, 609)

**606.11**. ఒక సేవకుడు అనాలోచితంగా ప్రవర్తించినట్లు అభియోగాలు మోపబడి, అపరాధభావాన్ని అంగీకరించినప్పుడు, లేదా అభియోగాలు మోపబడకుండా నేరాన్ని అంగీకరించినప్పుడు, 606.5 పేరాలో ఇవ్వబడిన ఏవైనా విభాగాలను జిల్లా సలహా బోర్డు అంచనా వేయవచ్చు. (540.4, 540.12)

**606.12.** ఒక సేవకుడు అనాలోచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చినప్పుడు నేరాన్ని అంగీకరించినప్పుడు, లేదా క్రమశిక్షణా బోర్డు ముందు తీసుకురావడానికి ముందు నేరాన్ని అంగీకరిస్తే, 606.5 పేరాలో అందించిన ఏవైనా విభాగాలను జిల్లా సలహా బోర్డు అంచనా వేయవచ్చు. (540.4, 540.12)

**607.** జిల్లా క్రమశిక్షణ బోర్డు నిందితులు, జిల్లా సలహా బోర్డు లేదా ఆరోపణలపై సంతకం చేసిన వారి నిర్ణయాన్ని అనుసరించి ప్రాంతీయ న్యాయస్థానానికి అభ్యర్థించడానికి అర్హత ఉంటుంది. అటువంటి నిర్ణయం తీసుకున్న 30 రోజులలోపు అప్పీల్ ప్రారంభమవుతుంది, కేసు మొత్తం రికార్డును, అందులో తీసుకున్న అన్ని చర్యలను కోర్టు సమీక్షిస్తుంది. ఏ వ్యక్తి హక్కుకైనా పక్షపాతపూర్వకంగా ఏదైనా

గణనీయమైన లోపాన్ని కోర్టు కనుగొంటే, అది సరిదిద్దబడుతుంది, మునుపటి విచారణ లేదా నిర్ణయం ద్వారా ప్రతికూలంగా ప్రభావితమైన వ్యక్తికి ఉపశమనం కలిగించే విధంగా కొత్త విచారణను నిర్వహించాలని ఆదేశించడం ద్వారా అలాంటి లోపాన్ని సరిదిద్దుతుంది.

**608.** క్రమశిక్షణా మండలి నిర్ణయం, నిందితుడైన సేవకునికి ప్రతికూలంగా ఉన్నప్పుడు, పరిచర్య నుండి తాత్కాలికంగా తప్పించడం లేదా ఆధారాలను రద్దు చేయడానికి ఈ నిర్ణయం అందించినప్పుడు, ఆ సేవకుడు వెంటనే అన్ని పరిచర్య కార్యకలాపాలను నిలిపివేస్తారు; అలా చేయడానికి నిరాకరించడం వలన అభ్యర్థన చేసే హక్కును కోల్పోతారు.

**608.1.** క్రమశిక్షణా బోర్డు నిర్ణయం యోగ్యతలను తాత్కాలికంగా నిలిపి వెయ్యడం లేదా రద్దు చేయడానికి అవకాశాన్ని కల్పించినప్పుడు, నిందితుడైన సేవకుడు అభ్యర్ధించాలనుకుంటే, అతను లేదా ఆమె అప్పీల్ చేసిన కోర్టు కార్యదర్శికి దాఖలు చేయాలి, అప్పీల్ నోటీసు సమయంలో దాఖలు చేయబడింది, పరిచారకునిగా అతని లేదా ఆమె వ్రాతపూర్వక యోగ్యతలు, అతడు లేదా ఆమె అప్పీల్ హక్కు ఈ నిబంధనను అనుసరించి ఈ షరతు క్రమపరచబడుతుంది. అటువంటి ఆధారాలను దాఖలు చేసినప్పుడు, కేసు ముగిసే వరకు దానిని ఆ కార్యదర్శి సురక్షితంగా ఉంచాలి, ఆ తరువాత అదే ప్రధాన కార్యదర్శికి పంపబడుతుంది లేదా కోర్టు ఆదేశించినట్లు సేవకునికి తిరిగి ఇవ్వబడుతుంది.

**608.2.** ప్రాంతీయ అభ్యర్ధనల కోర్టు నిర్ణయాల నుండి నిందితుడు లేదా క్రమశిక్షణ బోర్డు జనరల్ అప్పీల్స్ కోర్టుకు అభ్యర్ధించవచ్చు. ఇటువంటి అబ్యార్ధనలు జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌కు ఇతర అప్పీళ్ల మాదిరిగానే ఉంటాయి.

## VI. విధాన నియమాలు

609. జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ క్రమశిక్షణా బోర్డులు, అప్పీల్ కోర్టుల ముందు అన్ని విధానాలనూ నియంత్రించే ఏకరీతి విధాన నియమాలను అవలంబిస్తుంది. అటువంటి నియమాలను అవలంబించిన తరువాత, ప్రచురించిన తరువాత, అవి అన్ని న్యాయ కార్యకలాపాలలో తుది అధికారంగా ఉంటాయి. ముద్రిత విధానం నియమాలను ప్రధాన కార్యదర్శి సరఫరా చేయాలి. అటువంటి నిబంధనలలో మార్పులు లేదా సవరణలను జనరల్ అప్పీల్స్ కోర్టు ఎప్పుడైనా స్వీకరించవచ్చు,

వీటిని స్వీకరించి ప్రచురించినప్పుడు, అవి అన్ని సందర్భాల్లోనూ ప్రభావవంతంగానూ, అధికారికంగానూ ఉంటాయి. ఆ తరువాత తీసుకొన్న విచారణలలో తీసుకొన్న విధానాలు అటువంటి మార్పుకూ లేదా సవరణకూ అనుగుణంగా ఉండాలి. (606.1)

## VII. జిల్లా అభ్యర్ధనల కోర్టు

**610.** ప్రతి వ్యవస్థీకృత జిల్లాలో 205.22 పేరా ప్రకారం డిస్ట్రిక్ట్ అసెంబ్లీ చేత ఎన్నుకోబడిన డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్‌తో సహా ఇద్దరు సాధారణ సభ్యులు, ముగ్గురు అభిషక్త సేవకులతో కూడిన జిల్లా అప్పీల్స్ కోర్టు ఉండాలి. ఈ బోర్డు స్థానిక సభ్యుల క్రమశిక్షణా చర్యలకు సంబంధించి సంఘ సభ్యుల విజ్ఞప్తులను విచారించాలి. అప్పీల్ నోటీసు అటువంటి చర్య తర్వాత 30 రోజులలోపు లేదా అప్పీలుదారునికి దాని అవగాహన ఉన్న తరువాత వ్రాతపూర్వకంగా ఇవ్వాలి. అటువంటి నోటీసు జిల్లా అప్పీల్స్ కోర్టుకు లేదా దాని సభ్యునికి పంపబడుతుంది, అటువంటి నోటీసు యొక్క నకలు స్థానిక సంఘ కాపరి, సంబంధిత సంఘ బోర్డు కార్యదర్శికి పంపబడుతుంది. (205.22)

**610.1.** సాధారణ సభ్యుడ్ని క్రమశిక్షణ చెయ్యడానికి నియమించబడిన క్రమశిక్షణా బోర్డు చర్య నుండి సాధారణ సభ్యులూ, సంఘాల అభ్యర్ధనలన్నిటినీ వినడానికీ, నిర్ణయం తీసుకోడానికీ జిల్లా అభ్యర్ధనల కోర్టుకు అధికార పరిధి ఉంటుంది.

## VIII. సాధారణ అభ్యర్ధనల కోర్టు

**611.** జనరల్ అసెంబ్లీ ప్రతి చాతుర్వార్షిక సమయంలో సాధారణ అభ్యర్ధనల కోర్టుకు సేవ చెయ్యడానికి ఐదుగురు సభ్యులను ఎన్నుకొంటుంది, వారి వారసులు ఎన్నుకోబడి అర్హత సాధించే వరకు వారు ఉంటారు. ఈ కోర్టుకు ఈ క్రింది విధమైన అధికార పరిధి ఉంటుంది:

**611.1.** జిల్లా క్రమశిక్షణ బోర్డ్ లేదా ప్రాంతీయ అభ్యర్ధనల కోర్టులకు సంబంధించిన నిర్ణయం నుండు అభ్యర్ధనలన్నిటినీ వినడానికీ, నిర్ణయం తీసుకోవడం. అటువంటి నిర్ణయాలు కోర్టు ద్వారా నిర్ణయించబడినప్పుడు అవి అధికారికమైనవిగానీ అంతిమమైనవి గానూ ఉంటాయి. (305.7)

**612.** జనరల్ అసెంబ్లీ సమావేశాల మధ్య మధ్యంతర కాలంలో జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌లో ఉన్న ఖాళీలు బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్ల నియామకం ద్వారా భర్తీ చేయబడతాయి. (317.6)

**613.** జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ సభ్యుల అనుదిన కరువు భత్యాలు సంఘ జనరల్ బోర్డ్ సభ్యులకున్న వాటి మాదిరిగానే ఉండాలి, కోర్టు సభ్యులు కోర్టు అధికారిక పనిలో నిమగ్నమై ఉన్నప్పుడు, దాని కోసమైన చెల్లింపులు సాధారణ కోశాధికారి చేత చేయబడాలి.

**614.** జనరల్ అభ్యర్థనల కోర్టు అన్ని శాశ్వత రికార్డులు, నిర్ణయాలకు ప్రధాన కార్యదర్శి ముఖ్య నిర్వహణాధికారి ఉంటాడు. (326.4)

## IX. ప్రాంతీయ అభ్యర్థనల కోర్టు.

**615.** ప్రతి ప్రాంతానికి ప్రాంతీయ అభ్యర్థనల కోర్టు ఉండాలి. ప్రతి ప్రాంతీయ అభ్యర్థనల కోర్టు ప్రతి జనరల్ అసెంబ్లీని అనుసరించి బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లచే ఎన్నుకోబడిన ఐదు లేదా అంతకంటే ఎక్కువ నియమితులైన సేవకులను కలిగి ఉంటుంది. ఖాళీలను బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్స్ భర్తీ చేయాలి. సంఘ మాన్యువల్, జ్యుడిషియల్ మాన్యువల్ రెండింటిలో, జనరల్ అభ్యర్థనల కోర్ట్, ప్రాంతీయ అభ్యర్థనల కోర్టు నియమాలు ఒకే విధంగా ఉంటాయి. కోర్టుకు సూచించిన అభ్యర్థనలకు కొనసాగించడానికి అర్హమైన కోరంకు ఐదు అవసరం.

## X. హక్కుల హామీ

**616.** నిందితుడైన సేవకుడు లేదా సాధారణ సభ్యుల మీద పెండింగ్‌లో ఉన్న ఆరోపణల న్యాయమైన, నిష్పాక్షిక విచారణకు హక్కు నిరాకరించబడదు లేదా అనవసరంగా వాయిదా వేయబడదు. అమాయకులు విడుదల పొందడానికీ, దోషులను క్రమశిక్షణకు తీసుకురావడానికి వ్రాతపూర్వక ఆరోపణలకు ముందస్తు విచారణ ఇవ్వబడుతుంది. ప్రతి నిందితుడు దోషిగా నిరూపించబడే వరకు వారి అమాయకత్వాన్ని నిరూపించుకోవడానికి అర్హులు. ప్రతి అభియోగం, వివరాలు దోషిని నైతిక నిశ్చయతకు, సహేతుకమైన సందేహానికి మించి నేరాన్ని రుజువు చేసే భారాన్ని దోషవిచారణ విధానం కలిగి ఉంటుంది.

**616.1.** సాధారణ అభ్యర్ధనల కోర్టుకు అభ్యర్థించే ఉద్దేశ్యంతో, విచారణలో ఇచ్చిన అన్ని సాక్ష్యాల వివరాలతో ఒక సేవకుని కోసం కేసు నివేదికను తయారుచేయడానికి ఖర్చు, విచారణ తీసుకోవడం, దానికి సంబంధించిన క్రమశిక్షణా చర్యలు తీసుకొనే జిల్లా భరించాలి. అభ్యర్ధన చేసే ప్రతీ సేవకునికి అతడు అతని లేదా ఆమె విజ్ఞప్తిపై మౌఖిక, వ్రాతపూర్వక వాదనను సమర్పించే హక్కు ఉంటుంది, కాని ఈ హక్కును నిందితులు వ్రాతపూర్వకంగా వదులుకోవచ్చు.

**616.2.** ఒక సేవకుడు అభ్యర్ధించగల అత్యున్నత న్యాయస్థానం సాధారణ అభ్యర్ధనల కోర్టు. సాధారణ సభ్యులు అభ్యర్ధించడానికి గల అత్యున్నత న్యాయస్థానం జిల్లా అభ్యర్ధనల కోర్టు.

**616.3.** ఒక సేవకుడునీ, లేదా సాధారణ సభ్యుగానీ దుష్ప్రవర్తన లేదా సంఘ మాన్యువల్ విషయంలో ఉల్లంఘన ఆరోపణలు, తమకు వ్యతిరేకంగా ఆరోపణలు ఉన్నవారు అతడు లేదా ఆమె వారిమీద నిందలు మోపెవారిని ముఖా ముఖిగా కలుసుకోవడం, దోష నిరూపణ కోసం సాక్ష్యులును సాక్షులను అడ్డంగా పరిశీలించే హక్కు ఉంటుంది.

**616.4.** క్రమశిక్షణా బోర్డు ముందు ఏదైనా సాక్షి యొక్క సాక్ష్యం క్రమశిక్షణా బోర్డు ముందు ఏదైనా సాక్షి తన సాక్ష్యాన్ని ప్రమాణం లేదా గంభీరమైన ధృవీకరణ కింద ఇవ్వని పక్షంలో ఆ సాక్ష్యం స్వీకరించబడదు లేదా సాక్ష్యంగా పరిగణించబడదు.

**616.5.** ఆరోపణలకు సమాధానం ఇవ్వడానికి క్రమశిక్షణా మండలి ముందుకు తీసుకురాబడిన ఒక సేవకుడూ లేదా సాధారణ సభ్యుడూ తన సొంత ఎంపిక న్యాయవాది ద్వారా ప్రాతినిధ్యం వహించే హక్కును కలిగి ఉంటారు, అలాంటి సలహాదారుడు చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘంలో మంచి స్థితిలో సభ్యుడిగా ఉండాలి. క్రమమైన వ్యవస్థీకృత సంఘంలో వ్రాతపూర్వక ఆరోపణలు పెండింగ్‌లో లేని పూర్తి సభ్యుడు మంచి స్థితిలో ఉన్నవ్యక్తిగా పరిగణించబడతారు.

**616.6.** ఆరోపణలు దాఖలు చేయడానికి ఐదేళ్ళకు ముందు జరిగిన ఏదైనా చర్యకు సంబంధించిన ఆరోపణలకు ఒక పరిచారకుడు లేదా సాధారణ సభ్యుడూ సమాధానం ఇవ్వనవసరం లేదు. ఆరోపణలకు ఐదు సంవత్సరాల కన్నా ఎక్కువ సంభవించిన ఏ విషయానికైనా దాఖలు చెయ్యబడిన ఎటువంటి విచారణలో

ఎటువంటి ఆధారాలు పరిగణించబడవు. అయితే అటువంటి అన్యాయం చెందిన వ్యక్తి 18 ఏళ్లలోపు వారైతే లేదా దోష ఆరోపణ చెయ్యడంలో మానసికంగా వైకల్యం చెందినవాడిగా కనిపిస్తున్నట్లయితే లేదా ఆరోపణలు చేయడం, అటువంటి ఐదేళ్ల పరిమితి కాలాలు బాధిత వ్యక్తి 18 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు అమలు పరచబడడం ప్రారంభం కావు లేదా మానసికంగా సమర్థుడయ్యేంత వరకూ ఆరంభం కావు. మైనర్ వయస్సు 18 ఏళ్లలోపు ఉన్న వ్యక్తిగా నిర్వచించబడుతుంది, తరువాత ఒక రాష్ట్రం లేదా దేశం తమ సొంత దేశీయ చట్టం ప్రకారం మెజారిటీ వయస్సుగా గుర్తించకుండా ఉన్నట్లయితే మైనరు వయస్సు 18 సంవత్సరాలుగా పరిగణించబడుతుంది.

ఒక సేవకుడు సమర్థ అధికారం ఉన్న న్యాయస్థానం చేత నేరానికి పాల్పడినట్లు రుజువైనట్లయితే అతడు లేదా ఆమె తన ఆధారాలను జిల్లా సూపరింటెండెంట్‌కు అప్పగించాలి. అటువంటి సేవకుని అభ్యర్థన మేరకు, క్రమశిక్షణా బోర్డు ఇంతకుముందు పాల్గొనకపోతే, జిల్లా సలహా బోర్డు దోషిగా తేలిన పరిస్థితులను పరిశీలిస్తుంది, తగినది అనిపిస్తే ఆధారాలను పునరుద్ధరించవచ్చు.

**616.7.** ఒక సేవకుడు లేదా సాధారణ సభ్యుడు ఒకే నేరానికి రెండుసార్లు ప్రమాదంలో పడకూడదు. అయితే అటువంటి వ్యక్తిని విచారణ లేదా కొనసాగింపులో ప్రమాదంలో ఉంచినట్లు పరిగణించరాదు, అక్కడ అభ్యర్థనల కోర్టు ఒక క్రమశిక్షణా మండలి ముందు అసలు విచారణలో చేసిన తిప్పివేయదగిన లోపాన్ని కనుగొంటుంది.

# భాగం VIII

## సంఘ సంస్కారాలు, విధులు

గమనిక: మాన్యువల్‌లోని సంఘ సంస్కారాలు, విధులు విభాగంలో ఏదైనా
అంశాన్ని సవరించడానికి లేదా చేర్పులు చేయడానికి, ఒక సాధారణ అసెంబ్లీ
చర్య అవసరం.
ప్రభువు బల్ల
విశ్వాసుల బాప్తిస్మం
శిశువుల బాప్తిస్మం లేదా యువజనుల బాప్తిస్మం
శిశువుల లేదా చిన్నపిల్లల సమర్పణ
సంఘ సభ్యుల స్వీకరణ
వివాహం
సమాధి కార్యక్రమం
అధికారుల నియామకం
స్థానిక సంఘము, సంస్థ
సంఘ అంకిత భావాలు

### I. సంఘ సంస్కారాలు
### 700. ప్రభు రాత్రి భోజనం

(ప్రభు రాత్రి భోజన సంస్కార క్రమాన్ని 1 కొరింథీయులకు 11:23–29; లూకా 22:14–20, లేక ఇతర సంబంధిత వాక్య భాగాన్ని చదివి బోధించడం ద్వారా ప్రారంభించ వచ్చు. కాపరి ఈ క్రింది ఆహ్వానాన్ని చదవాలి.)

ప్రభు రాత్రి భోజనం అన్నది మన ప్రభువైన యేసుక్రీస్తు చేత స్థాపించబడిన సంస్కారము. ఆయన శ్రమలు, త్యాగపూరిత మరణము, పునరుత్థానమును సూచించుచూ, ఆయన తిరిగి వచ్చునని శుభ నిరీక్షణను కలిగించును. ఆయన తిరిగి వచ్చు వరకు ప్రభువు మరణమును ఇది ప్రచురము గావించును.

ఈ భోజనము పరిశుద్ధాత్మ ద్వారా కృపా సాధనంగా క్రీస్తు మనకు ఇవ్వబడుచున్నాడు. క్రీస్తు చేసిన కార్యమును బట్టి మనము భక్తి శ్రద్ధలతో, ప్రశంస కృతజ్ఞతలతో స్వీకరించాలి.

ఎవరైతే నిజంగా వారి పాపముల నిమిత్తం పశ్చాత్తాప పడి క్షమాపణతో క్రీస్తు రక్షణను స్వీకరించిన వారందరూ క్రీస్తు మరణ, పునరుత్థానంలో పాలు పొందుటకు ఆహ్వానించబడుతున్నారు. మనం జీవితం రక్షణలో పునరుద్ధరించబడి ఆత్మ చేత ఏకము చెయ్యబడుటకు మనము బల్ల యొద్దకు చేరితిమి.

సంఘం ఐక్యతతో, క్రీస్తు మరణం, పునరుత్థానం, తిరిగి వచ్చునన్న విశ్వాసమును ఒప్పుకొనుచున్నాము.

(కాపరి పశ్చాత్తాపముతో కూడిన ఒప్పుకోలు ప్రార్థన మరియు పరిశుద్ధ దేవునికి సమర్పణ ప్రార్థన ఈ క్రింది విధముగా అందరి పక్షముగా చేయుదురు.)

"ప్రభువా, మేము మీ ప్రియ కుమారుడైన యేసుక్రీస్తు నామమున మీ బల్ల యొద్ద కూడియున్నాము, ఆయన మీ ఆత్మ ఆత్మ అభిషేకము పొందిన వాడై బీదలకు సువార్త, చెరలోని వారికి విడుదల, నలిగిన వారికి స్వాతంత్ర్యం ప్రకటించెను. ఆయన రోగులకు స్వస్థత, ఆకలి గొనిన వారికి ఆహారం ఇచ్చి, పాపులతో బస చేసి పాప క్షమాపణకై నూతన నిబంధనను స్థాపించేను. ఆయన తిరిగి వచ్చునన్న నిరీక్షణతో మేము జీవించుచున్నాము. "

ప్రభువైన యేసు తాను అప్పగింప బడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానిని విరిచి యిది మీకొరకైన నా శరీరము, నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను.

ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని ఈ పాత్ర నా రక్తమువలననైన క్రొత్తనిబంధన, మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది

త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు, అని చెప్పెను.

(మత్తయి 26:27–29, లూకా 22:19)

అందువల్ల, క్రీస్తు శరీరముగా మేము స్తుతులతో, కృతజ్ఞతతో మీకు అర్పించుకోడానికి కూడికొనియున్నాము. మీ పరిశుద్ధాత్మను, మీ ఆత్మ వరములను మాపై కుమ్మరించండి. క్రీస్తు రక్తం ద్వారా విమోచించబడి లోకానికి క్రీస్తు శరీరంగా ఉండటానికి మీ ఆత్మ శక్తితో మేము ఆయన శరీరమునూ, రక్తమును స్వీకరించుచున్నాము. మీ ఆత్మ ద్వారా మమ్ములను క్రీస్తులో ఒకటిగా, ఒకరితో ఒకరిగా, క్రీస్తు తుది విజయంలో వచ్చేవరకు ప్రపంచానికి క్రీస్తు పరిచర్యలో ఒకరిగా చేయుమని తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ పేరిట ప్రార్థించుచున్నాము. ఆమేన్.

ఇప్పుడు, మన రక్షకుడైన క్రీస్తు మనకు బోధించినట్లు, మనం ప్రార్థన చేద్దాం:

(ఇక్కడ సంఘం ప్రభువు ప్రార్థన ప్రార్థించవచ్చు)

పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడునుగాక, నీ రాజ్యము వచ్చునుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక!

మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా యెడల అపరాధములు చేసినవారిని మేము క్షమించియున్న ప్రకారము మా అపరాధములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక కీడు నుండి మమ్మును తప్పించుము. ఎందుకనగా రాజ్యము, శక్తియు, మహిమయు, నిరంతరము నీవియై ఉన్నవి. ఆమెన్.

(రొట్టెలో పాల్గొనడానికి ముందు, కాపరి ఇలా చెప్పవలెను.)

మన ప్రభువైన యేసుక్రీస్తు శరీరము, మీ కోసం విరుగగొట్టబడి, నిత్యజీవము వరకు మిమ్మును నిందారహితులుగా కాపాడుతుంది.

క్రీస్తు మీకొరకు చనిపోయాడని జ్ఞాపకంతో దీనిని తిని కృతజ్ఞత కలిగి యుండండి.

(పాత్రలో పాల్గొనే ముందు, కాపరి ఇలా చెప్పవలెను.)

మన ప్రభువైన యేసుక్రీస్తు రక్తము, మీ కొరకు చిందించబడింది, నిత్యజీవము వరకు మిమ్మును నిందారహితులుగా కాపాడుతుంది. క్రీస్తు మీ కోసం మరణించాడని జ్ఞాపకంతో దీనిని త్రాగి కృతజ్ఞత కలిగి యుండండి .

అందరూ పాల్గొన్న తరువాత, కాపరి కృతజ్ఞతతో, నిబద్ధత ముగింపు ప్రార్థన అర్పింపవచ్చు. ఆ తరువాత ఆశీర్వాదము ఇవ్వవలెను. (29.5, 515.4, 532.7, 533.2, 534.1)

గమనిక: ప్రభువు రాత్రి సంస్కారంలో పులియబెట్టని ద్రాక్షారసాన్ని మాత్రమే వాడాలి.

## 701. విశ్వాసులకు బాప్తిస్మం

ప్రియమైనవారలారా: క్రైస్తవ బాప్తిస్మ సంఘ సంస్కారము యేసు క్రీస్తు మరణం, పునరుత్థానం యందు విశ్వాసం ద్వారా పాల్గొనడానికి ఆయన శరీరమైన సంఘంలో కలిసిపోవడాన్ని సూచిస్తుంది. ఇది యేసుక్రీస్తును ప్రభువు, రక్షకుడిగా ప్రకటించే కృపా సాధనం.

క్రీస్తుయేసులో బాప్తిస్మం తీసుకున్న వారందరూ ఆయన మరణంలో బాప్తిస్మం తీసుకుంటారని అపొస్తలుడైన పౌలు ప్రకటించాడు. బాప్తిస్మం ద్వారా ఆయనతో సమాధి చేయబడి క్రీస్తు మృతులలోనుండి లేచినట్లే, జీవితపు కొత్తదనంలో నడవడానికి మనం కూడా లేపబడ్డాము. ఆయన మరణంలో మనం ఆయనతో ఐక్యంగా ఉన్నందున, ఆయన పునరుత్థానంలో కూడా ఆయనతో కూడా ఐక్యంగా ఉంటాం.

మీరు ఇప్పుడు బాప్తిస్మం తీసుకునే క్రైస్తవ విశ్వాసం, అపొస్తలుల విశ్వాసంలో ధృవీకరించబడింది, ఇది మనం ఒప్పుకుందాము:

(విశ్వాసం యొక్క ఒప్పుకోలుతో కాపరి సంఘాన్ని నడిపిస్తాడు.)

“ఆకాశమును భూమిని సృష్టించిన, సర్వశక్తిగల తండ్రి అయిన దేవున్ని, మరియు తన అద్వితీయ కుమారుడు, మన ప్రభువైన, యేసు క్రీస్తుని మేము విశ్వసించుచున్నాము. ఆయన (యేసు క్రీస్తు) పరిశుద్ధాత్మ ద్వారా గర్భం ధరించి, కన్య మరియకు పుట్టెను, పొంతి పిలాతు కాలమందు శ్రమ పడి, సిలువ వేయబడి, మరణించి, సమాధి చేయబడెను. మూడవ రోజున మృతులలోనుండి లేచెను. ఆయన పరలోకానికి ఆరోహణుడై, దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు.

సజీవులకును, మృతులకును తీర్పుతీర్చుటకు ఆయన అక్కడనుండి వచ్చును. పరిశుద్ధాత్మను, ప్రభువైన యేసు క్రీస్తు సంఘమును, పరిశుద్ధుల సహవాసమును, పాపపక్షమాపణను, శరీర పునరుత్థానము మరియు నిత్యజీవమును మేము విశ్వసించుచున్నాము.”

మీరు ఈ విశ్వాసంలోనికి బాప్తిస్మం తీసుకుంటున్నారా?

ప్రతిస్పందన: ఆ ప్రకారమే తీసుకొందును.

యేసుక్రీస్తును మీ ప్రభువుగానూ, రక్షకుడిగానూ మీరు అంగీకరిస్తున్నారా, ఆయన మిమ్మును రక్షించెనని నమ్ముతున్నారా?

ప్రతిస్పందన: నేను విశ్వాసం ద్వారా నమ్ముతున్నాను.

యేసుక్రీస్తు సంఘ సభ్యునిగా, మీరు మీ జీవితంలోని అన్ని రోజులు ఆయనను అనుసరిస్తారా, దేవుని యొక్కయూ, పొరుగువారి దయలోనూ, ప్రేమలోనూ పెరుగుతారా?

ప్రతిస్పందన: నేను దేవుని సహాయంతో ఆలాగే చేస్తాను.

కాపరి, వ్యక్తి పూర్తి పేరును చెప్పి ఇష్టపడే బాప్తిస్మాన్ని– చిలకరింపు, పోయడం లేదా ముంచడం – ఉపయోగించి ఇలా చెబుతారు:

...........(పేరు), అను నీకు తండ్రి, కుమారా, పరిశుద్ధాత్మ పేరిట నేను బాప్తిస్మాన్ని ఇచ్చుచున్నాను. ఆమెన్.

## 702. శిశువుల బాప్తిస్మం లేదా యువజనుల బాప్తిస్మం

(సమర్పించు వారు తమను తాము చిన్నబిడ్డతో (లేదా పిల్లలతో) సమర్పించినప్పుడు కాపరి ఇలా అంటారు.)

ప్రియమైనవారలారా: క్రైస్తవ సంఘ సంస్కారము అనేది కృప అనే క్రొత్త ఒడంబడిక యొక్క సంకేతం మరియు ముద్ర. బాప్తిస్మం దేవుని పునరుత్పత్తి కృపను ఇస్తుందని మనం భావించినప్పటికీ, క్రైస్తవ బాప్తిస్మం ద్వారా ముందుగా వెళ్ళెడి దేవుని కృప ఆధారంగా క్రైస్తవ విశ్వాస సమాజ సంఘంలో ఈ చిన్న బిడ్డను/యువజనునిని దేవుడు అంగీకరించుచున్నాడని గ్రహింప చేస్తుంది.

బాప్తిస్మం కోసము ఈ బిడ్డను అప్పగించడంలో మీరు మీ వ్యక్తిగత క్రైస్తవ విశ్వాసానికి మరియు క్రీస్తును రక్షకుడిగా జ్ఞానానికి అతని (ఆమె) జీవితంలో ప్రారంభంలోనే మార్గనిర్దేశం చేయాలనే మీ ఉద్దేశ్యానికి సాక్ష్యమిస్తున్నారు. ఈ మేరకు అతను (ఆమె) నేర్చుకోగలిగిన వెంటనే అతనికి (ఆమెకు) నేర్పించడం మీ కర్తవ్యం, ఈ పరిశుద్ధ సంఘ సంస్కారము, స్వభావం, ముగింపు, అతడు (ఆమె) దారి తప్పకుండా ఉండడానికి అతని (ఆమె) విద్యను గమనించడానికి; అతని (ఆమె) అడుగులను

పరిశుద్ధ స్థలానికి నడిపించడానికి; అతన్ని (ఆమెను) చెడు సహచరులు, అలవాట్ల నుండి నిరోధించడానికి; మీలో ఉన్నంత వరకు ప్రభువు యొక్క పెంపకంలోనూ, ఉపదేశంలోనూ అతన్ని (ఆమెను) పైకి తీసుకురావడానికి, దేవుని సహాయంతో మీరు చేయుదురా?

అలా అయితే, "మేము అలాగే చేయుదము" అని సమాధానం ఇవ్వండి.

(కాపరి అప్పుడు తల్లిదండ్రులను లేదా సంరక్షకులను పిల్లల పేరు పెట్టమని కోరవచ్చును, ఆపై పిల్లలకి బాప్తిస్మం ఇవ్వాలి, అతని (ఆమె) పూర్తి పేరును పునరావృతం చేసి ఇలా చెబుతారు.)

.............(పేరు), అను నీకు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ పేరిట నేను బాప్తిస్మమిస్తున్నాను. ఆమెన్.

కాపరి: బాప్తిస్మం ఈ బిడ్డను క్రైస్తవ విశ్వాస సంఘంలోకి అంగీకరించడాన్ని కూడా సూచిస్తుంది. కావునా సంఘమా! నేను ఇప్పుడు మిమ్ములను అడుగుతున్నాను; ఈ బిడ్డకు వారి బాధ్యతలను నెరవేర్చడానికీ, ఆధ్యాత్మిక పరిపక్వత వైపు అతని (ఆమె) పెరుగుదలను పెంపొందించడం ద్వారా సహాయం చేయడానికి ఈ తల్లిదండ్రులు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని ఆదరించడానికీ, ప్రోత్సహించడానికీ క్రీస్తు శరీరంగా మీరు కట్టుబడి ఉంటారా?

ప్రతిస్పందన: మేము కట్టుబడి ఉంటాము.

(కాపరి అప్పుడు ఈ క్రింది ప్రార్థన చేయవచ్చు లేదా ఒక సమగ్ర ప్రార్థనను ఉపయోగించవచ్చు.)

పరలోకపు తండ్రీ, మీరు ఈ బిడ్డను మీ ప్రేమ పూర్వక సంరక్షణలోకి నడిపించుమని మేము వినయంగా ప్రార్థిస్తున్నాము. మీ పరలోక కృపతో అతన్ని (ఆమెను) సమృద్ధిగా వృద్ధి చెయ్యండి. చిన్ననాటి ఉపద్రవములనుండి అతన్ని (ఆమెను) సురక్షితంగా కాపాడండి. యవ్వన ప్రలోభాల నుండి అతన్ని (ఆమెను) విడిపించండి; రక్షకుడిగా క్రీస్తు వ్యక్తిగత జ్ఞానానికి అతన్ని (ఆమెను) నడిపించండి; అతనికి (ఆమెకు) జ్ఞానమందునూ, వయసునందునూ, దేవుని దయాయందునూ, మనుష్యుల దయయందునూ వృద్ధి చెయ్యండి. చిట్ట చివరి వరకు పట్టుదలతో ఉండడానికి అతనికి (ఆమెకు) సహాయం చెయ్యండి. ఈ తల్లిదండ్రులు మంచి సలహాలతోనూ, ఆదర్శవంతముగా ఇతని (ఈమె) విషయంలో, మరియు దేవుడైన

మీ విషయంలో వారి విధులను విశ్వాసముతో నిర్వహించునట్లు నడిపించండి. మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట ప్రార్థిస్తున్నాము తండ్రీ. ఆమెన్.

## II. విధులు

## 703. శిశువుల లేదా యువజనుల ప్రతిష్టత

(తల్లిదండ్రులు లేదా సంరక్షకులు తమను తాము చిన్న బిడ్డతో (లేదా పిల్లలతో) సమర్పించినప్పుడు కాపరి ఇలా చెబుతారు.)

"అప్పుడు ఆయన వారిమీద చేతులుంచి ప్రార్థన చేయవలెనని కొందరు చిన్నపిల్లలను ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి. ఆయన శిష్యులు, తీసికొని వచ్చిన వారిని గద్దింపగా యేసు చిన్నపిల్లలను అటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి; పరలోకరాజ్యము ఈలాటి వారిదని వారితో చెప్పి వారిమీద చేతులుంచెను" (మత్తయి 19:13–14).

ఈ బిడ్డను ప్రతిష్ఠించడంలో మీరు క్రైస్తవ్యంపై మీ విశ్వాసాన్ని మాత్రమే కాకుండా, అతను (ఆమె) ముందుగానే దేవుని చిత్తాన్ని తెలుసుకొని అనుసరించాలని, క్రైస్తవునిగా జీవితం, మరణం, నిత్య ఆశీర్వాదానికి రావాలని మీరు కోరుచున్నారు.

ఈ పరిశుద్ధ కార్యము వృద్ధి పొందడానికి తల్లిదండ్రులు (సంరక్షకులు), అతనికి (ఆమెకు) దేవుని భయం ముందుగానే నేర్పించడం, అతని (ఆమె) విద్యను గమనించడం, అతడు (ఆమె) నడిపించబడటం మీ కర్తవ్యం. దారి తప్పిన అతని (ఆమె) యవ్వన మనస్సును పరిశుద్ధ గ్రంథమునకు, మరియు అతని (ఆమె) అడుగులను పరిశుద్ధ స్థలానికి మళ్ళించడానికి; అతన్ని (ఆమెను) చెడు సహచరులు, అలవాట్ల నుండి నిరోధించడానికి; మీలో ఉన్నంతవరకు, ప్రభువు యొక్క పెంపకం, ఉపదేశంలో అతన్ని (ఆమెను) పైకి తీసుకురావడానికి, దేవుని సహాయంతో మీరు అలా చేయుదురా?

అలా అయితే, "మేము చేయుదుము" అని సమాధానం ఇవ్వండి.

కాపరి: నేను ఇప్పుడు సంఘమును అడుగుతున్నాను; ఈ బిడ్డకు వారి బాధ్యతలను నెరవేర్చడానికి, ఆధ్యాత్మిక పరిపక్వత వైపు అతని (ఆమె) పెరుగుదలను పెంపొందించడం ద్వారా సహాయం చేయడానికి ఈ తల్లిదండ్రులు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని ఆదరించడానికి మరియు ప్రోత్సహించడానికి మీరు క్రీస్తు శరీరంగా మీరే కట్టుబడి ఉంటారా?

ప్రతిస్పందన: మేము కట్టుబడి యున్నాము.

కాపరి: మా ప్రేమగల పరలోకపు తండ్రి, మేము ఇక్కడ మరియు ఇప్పుడు, ఇతనిని (ఈమెను) తండ్రి, కుమారుడు పరిశుద్ధాత్మ నామములో మీకు ప్రతిష్ఠించు చున్నాము. యేసు నామమున ఆమెన్.

అప్పుడు కాపరి ఈ క్రింది ప్రార్థన చేయవచ్చు, లేదా ఒక సమగ్ర ప్రార్థనను ఉపయోగించవచ్చు.

పరలోకపు తండ్రీ, మీరు ఈ బిడ్డను మీ ప్రేమ పూర్వక సంరక్షణలోకి నడిపించుమని మేము వినయంగా ప్రార్థిస్తున్నాము. మీ పరలోక కృపతో అతన్ని (ఆమెను) సమృద్ధిగా వృద్ధి చెయ్యండి. చిన్ననాటి ఉపద్రవములనుండి అతన్ని (ఆమెను) సురక్షితంగా కాపాడండి. యవ్వన ప్రలోభాల నుండి అతన్ని (ఆమెను) విడిపించండి; రక్షకుడిగా క్రీస్తు వ్యక్తిగత జ్ఞానానికి అతన్ని (ఆమెను) నడిపించండి; అతనికి (ఆమెకు) జ్ఞానమందునూ, వయసునందునూ, దేవుని దయాయందునూ, మనుష్యుల దయయందునూ వృద్ధి చెయ్యండి. చిట్ట చివరి వరకు పట్టుదలతో ఉండడానికి అతనికి (ఆమెకు) సహాయం చెయ్యండి. ఈ తల్లిదండ్రులు మంచి సలహాలతోనూ, ఆదర్శవంతముగా ఇతని (ఈమె) విషయంలో, మరియు దేవుడైన మీ విషయంలో వారి విధులను విశ్వాసముతో నిర్వహించునట్లు నడిపించండి. మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట ప్రార్థిస్తున్నాము తండ్రీ. ఆమెన్.

## 704. సంఘ సభ్యుల ఆహ్వానం

కాబోయే సభ్యులు క్రైస్తవ విశ్వాసాన్ని ప్రకటించారని, నజరేన్ సంఘపు సిద్ధాంతం, అభ్యాసాలలో బోధించబడ్డారని భావిస్తున్నారు. వారు సంఘం ముందు నిలబడటానికి ముందుకు రావచ్చు, కాపరి వారికి ఈ క్రింది విధంగా బోధిస్తారు:

ప్రియమైనవారలారా: యేసుక్రీస్తు సంఘంలో మనకు ఉన్న ప్రత్యేక హక్కులు, ఆశీర్వాదాలు పరిశుద్ధమైనవి, విలువైనవి. కేవలం దేవుని కుటుంబం అనుట మాత్రమే కాకుండా పరిశుద్ధమైన సహవాసం, సంరక్షణ, సలహాలు ఇందులో ఉన్నాయి.

వాక్యపు బోధనలు, సహవాస ఆరాధన ప్రేరణతో కాపరి ద్వారా దైవిక సంరక్షణ ఉంది. మరియు దేని ద్వారా సాధ్యము కాని సహకార, సేవా విజయము ఇందులో కలవు.

★ఈ రోజు మనం సంఘపు సిద్ధాంతాలను, అభ్యాసాలను మళ్ళీ ధృవీకరిస్తున్నాము. మనము తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మడు అను ఏక దేవుణ్ణి విశ్వసిస్తున్నాము మానవులు పాపంలో పుట్టారని మనం నమ్ముతున్నాము; వారికి క్రీస్తు ద్వారా క్షమాపణ, పరిశుద్ధాత్మ ద్వారా నూతన జన్మ అవసరం; దీని తరువాత పరిశుద్ధాత్మతో నింపబడడం ద్వారా హృదయం ప్రక్షాళన లేదా సంపూర్ణ పవిత్రీకరణ అనే లోతైన పని ఉంది, ఈ కృపా కార్యములకు పరిశుద్ధాత్మ సాక్ష్యమిస్తాడు. మన ప్రభువు తిరిగి వస్తారని మనం నమ్ముతున్నాము, చనిపోయినవారు లేవనెత్తబడి, అందరూ వారు పొందవలసిన బహుమానములకు లేక శిక్షలకు తుది తీర్పులోనికి తీసుకొని రాబడతారు.

★ గమనిక: కాపరి ఈ క్రింది అంగీకార ప్రకటన (మాన్యువల్ పేరా 20) ను ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు.

ఈ రోజు మనం నజరేన్ సంఘపు విశ్వాసపు అంగీకారపు ప్రకటనను మళ్ళీ ధృవీకరిస్తున్నాము:

ఒకే దేవుడు ఉన్నాడు, ఆయన –తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మడు; పాత, క్రొత్త నిబంధన గ్రంథాలు, దైవిక ప్రేరణతో ఇవ్వబడినవి, విశ్వాసం, క్రైస్తవ జీవనానికి అవసరమైన అన్ని సత్యాలను కలిగి ఉంటాయి; మానవజాతులు పతనమైన స్వభావంతో పుడతారు, అందువల్ల చెడు వైపు మొగ్గు చూపుతారు, అవి నిరంతరం ఉంటాయి; చివరకు పశ్చాత్తాపం లేక నిరాశాజనకంగా శాశ్వతంగా నశిస్తారు; యేసుక్రీస్తు ద్వారా ప్రాయశ్చిత్తం మొత్తం మానవ జాతికి; ఎవరైతే పశ్చాత్తాపపడి ప్రభువైన యేసుక్రీస్తును నమ్ముతారో వారు సమర్థించబడతారు. పునరుజ్జీవింప బడతారు, పాపం ఆధిపత్యం నుండి రక్షించబడతారు; ప్రభువైన యేసుక్రీస్తుపై విశ్వాసం ద్వారా విశ్వాసులు పూర్తిగా పునరుజ్జీవింప బడిన తరువాత పవిత్రం చేయబడాలి; పరిశుద్ధాత్మ నూతన జన్మకూ, విశ్వాసుల సంపూర్ణ పరిశుద్ధతకు సాక్ష్యమిస్తాడు. మన ప్రభువు తిరిగి వస్తాడు, చనిపోయినవారు లేవనెత్తబడతారు, అంతిమ తీర్పు జరుగుతుంది (మాన్యువల్ పేరాలు 20.1–20.8).

మీరు ఈ సత్యాలను హృదయపూర్వకంగా నమ్ముతున్నారా? అలా అయితే, “నేను నమ్ముతున్నాను” అని సమాధానం ఇవ్వండి.

యేసుక్రీస్తును మీ ప్రభువుగానూ, రక్షకుడిగానూ మీరు అంగీకరిస్తున్నారా? ఆయన ఇప్పుడు మిమ్మల్ని రక్షిస్తున్నాడని మీరు నమ్ముతున్నారా?

ప్రతిస్పందన: నేను విశ్వాసం ద్వారా నమ్ముతున్నాను.

క్రైస్తవ బాధ్యత, ప్రవర్తన ఒడంబడికల ద్వారా వ్యక్తీకరించబడినట్లుగా, నజరేన్ సంఘముతో ఐక్యమవ్వాలని కోరుకుంటూ, మీ దేవుడైన యెహోవాను పూర్ణ హృదయంతో, ఆత్మతో, మనస్సుతో, శక్తితో సేవించడానికి, మిమ్ములను వలె మీ పొరుగువారిని ప్రేమించటానికి మీరు కట్టుబడి ఉన్నారా? నజరేన్ సంఘపు సిద్ధాంతం, సహవాసం, పనిలో వ్యక్తీకరించినట్లు మీరు దేవుని కార్యమునకు కట్టుబడి ఉన్నారా? సంఘపు సాక్ష్యాలను పెంచే విధంగా మీరు నజరేన్ సంఘ బోధనలకు మద్దతు ఇస్తారా, దేవుని సహాయంతో, మీ అవగాహనా, అభ్యాసంలో పెరగడానికి ప్రయత్నిస్తారా? వినయపూర్వకమైన నడక, దైవిక సంభాషణ, పరిశుద్ధ సేవ ద్వారా దేవుణ్ణి మహిమపరచడానికి, మీ వనరులను భక్తితో ఇవ్వడం ద్వారా; కృప ద్వారా నమ్మకంగా పాల్గొనడానికి మీరు అన్ని విధాలుగా ప్రయత్నిస్తారా? మీరు మీ జీవితంలోని అన్ని రోజులలో యేసుక్రీస్తును అనుసరిస్తారా, అన్ని చెడుల నుండి దూరంగా ఉండి, మన ప్రభువు భయంతో హృదయం, జీవితం పరిపూర్ణమైన పరిశుద్ధతను కోరుకుంటారా?

ప్రతిస్పందన: "నేను ఆ ప్రకారమే చేస్తాను."

కాపరి అప్పుడు వ్యక్తి లేదా వ్యక్తులతో ఇలా చెప్పాలి:

నజరేన్ సంఘలోనికి ఈ స్థానిక సంఘం ప్రయోజనాలు, బాధ్యతలతో నేను మిమ్మల్ని స్వాగతిస్తున్నాను. సంఘపు శిరస్సు అయిన గొప్ప అధిపతి మిమ్మల్ని ఆశీర్వదించి, అన్ని మంచి పనులలో విశ్వాసపాత్రంగా ఉండటానికి మిమ్మల్ని అనుమతించి, మీ జీవితం, సాక్ష్యం, పేదలూ, అణగారినవారి సంరక్షణలోనూ, ఇతరులను క్రీస్తు వైపు నడిపించడంలో ప్రభావవంతంగా ఉంచును గాక!

## 705. వివాహం

వివాహానికి సంబంధించిన విభిన్న ప్రపంచ, సాంస్కృతిక సందర్భాలను గుర్తించి, చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఈ క్రింది సూత్రాలను సూచిస్తుంది:

- భార్యాభర్తల మధ్య సమానత్వం

- క్రీస్తు, ఆయన సంఘం మధ్య ఒడంబడిక సంబంధాన్ని ప్రతిబింబించే ఒడంబడిక సంబంధం
- చట్టబద్ధంగానూ, సాంస్కృతికంగానూ తగిన భాష వాడకం. ఈ ఆచారం ఏ దేశం చట్టపరమైన అవసరాలను తొలగించదు లేదా భర్తీ చేయదు.

(కాపరి యొక్క సలహాల మార్గదర్శకత్వము ద్వారా వివాహం కోసం నియమించబడిన రోజు, సమయం వద్ద, వివాహం చేసుకోవలసిన వ్యక్తులు – చట్టం ప్రకారం అర్హత సాధించి ఉండాలి. వారిరువురు కాపరికి ఎదురుగా నిలువబడి యుండాలి. కాపరి సమాజాన్ని ఉద్దేశించి ఈ క్రింది విధంగా ప్రసంగించాలి.)

ప్రియమైన వారలారా! మనం ఇక్కడ దేవుని దృష్టిలో, చేరియున్న సాక్షుల సమక్షంలో,............ అను వరుడిని, ..........అను వధువుతో క్రైస్తవ పరిశుద్ధ వివాహము ద్వారా జతపరచబడుటకు మనము కూడి యున్నాము. ఇది పాపము లేని ఏదేనులో క్రీస్తుకునూ, తన సంఘముకునూ మధ్య ఉన్న ఆధ్యాత్మిక ఐక్యతను సూచించుచూ దేవుని చేత స్థాపించబడిన కుటుంబ వ్యవస్థగా అన్నింటిలో ఘనమైనదిగా ఉన్నది. ఈ పరిశుద్ధ వ్యవస్థను క్రీస్తు తన ఉనికిని, మొదటి అద్భుతంగా గలిలయలోని కానాలో అలంకరించారు. పవిత్రం చేసారు. హెబ్రీయుల పత్రికలో వివాహం అన్నిటిలో ఘనమైనదని ప్రశంసించబడెను.

ఈ పరిశుద్ధ వ్యవస్థలోకి ప్రస్తుతం ఉన్న ఈ ఇరువురు వ్యక్తులు చేరడానికి వచ్చారు.

(వివాహం చేసుకోవాలనే జంటను ఉద్దేశించి, కాపరి ఇలా చెప్పాలి.)

.......(పురుషుడి పేరు) మరియు .....(స్త్రీ పేరు), మీరు దేవుని సన్నిధిలో నిలబడినప్పుడు మీ ఇద్దరినీ నేను కోరుతున్నాను మరియు ఆజ్ఞాపిస్తున్నాను, వివాహానికి నిబద్ధత శాశ్వతత్వానికి నిబద్ధత అని గుర్తుంచుకోవాలి. మీ వివాహం జీవితాంతం ఉంటుందని, మరణం తప్ప మరి ఎవరునూ మిమ్మల్ని వేరు చేయజాలరని దేవుని చేత ఉద్దేశింప బడింది.

ఈ రోజు మీరు చేయ్యబోవు ప్రతిజ్ఞలు ఉల్లంఘన లేకుండా ఉంచబడి, దేవుని చిత్తాన్ని తెలుసుకోవటానికీ, చేయటానికీ మీరు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తే, మీ జీవితాలు ఆయన ఆశీర్వాదాన్ని పొందుతాయి. మీ గృహం ఆయన శాంతితో నింపబడుతుంది..

(ఆజ్ఞను అనుసరించి కాపరి ఆ వ్యక్తితో ఇలా చెప్పాలి.)

..........(పురుషుడి పేరు), అను నీవు పరిశుద్ధ వ్యవస్థలో దేవుని శాసనం తరువాత కలిసి జీవించడానికి .... (స్త్రీ పేరు) అను ఈ స్త్రీని నీవు వివాహం చేసుకొని ఈమెను మాత్రమే భార్యగా కలిగి యుందువా?

ప్రతిస్పందన: నేను ఆలాగుననే చేసుకొందును.

..........(స్త్రీ పేరు), అను నీవు పరిశుద్ధ వ్యవస్థలో దేవుని శాసనం తరువాత కలిసి జీవించడానికి .... (పురుషుని పేరు) అను ఈ పురుషుని నీవు వివాహం చేసుకొని ఇతనిని మాత్రమే భర్తగా కలిగి యుందువా?

ప్రతిస్పందన: నేను ఆలాగుననే చేసుకొందును.

(అప్పుడు కాపరి సంఘమును చూచి అడగాలి,)

..... (పురుషుని పేరు) అను ఈ పురుషుడు ...... (స్త్రీ పేరు) అను స్త్రీ క్రైస్తవ పరిశుద్ధ వివాహం చేసికొనుటకు ప్రభువు సన్నిధిలో సమ్మతిని తెలియజేసి యున్నారు.

మీలో ఎవరైననూ ఈ పరిశుద్ధ వివాహ జరుగకూడదని ఏ న్యాయమైన హేతువైననూ, ఆక్షేపణ అయిననూ ఉన్నయెడల దానిని ఇప్పుడే వెల్లడి చెయ్యవలెను. (కొంత సమయం ఇచ్చి ఎవరూ లేని పక్షంలో) లేని యెడల ఇక యెప్పటికినీ మౌనముగా ఉండవలెను.

కాపరి: పురుషుని తల్లి దండ్రులు/కుటుంబపెద్దలు ముందుకు రండి. (అని పిలిచి వారిని పురుషుని పక్కన నిలువబెట్టవలెను.)

స్త్రీ యొక్క తల్లి దండ్రులు/కుటుంబపెద్దలు ముందుకు రండి. (అని పిలిచి వారిని స్త్రీ పక్కన నిలువబెట్టవలెను.)

కాపరి: పురుషుని యొక్క తల్లిదండ్రులను కుటుంబ పెద్దలను చూచి, ......... (పురుషుని పేరు) అను ఈ పురుషుని ...... (స్త్రీ పేరు) నకు ఇచ్చి వివాహము జరుపించుటకు మీకు సమ్మతమేనా?

ప్రతిస్పందన: మాకు సమ్మతమే

కాపరి: స్త్రీ యొక్క తల్లిదండ్రులను కుటుంబ పెద్దలను చూచి, .......... (స్త్రీ పేరు) అను ఈ స్త్రీని ...... (పురుషుని పేరు) నకు ఇచ్చి వివాహము జరుపించుటకు మీకు సమ్మతమేనా?

ప్రతిస్పందన: మాకు సమ్మతమే

కాపరి: ఈ స్త్రీని ఈ పురుషునికి ఇచ్చుటకు స్త్రీ పక్షముగా ఎవరు ఇచ్చెదరు?

(స్త్రీ తండ్రి లేక పెద్దలలో ఒకరు ముందుకు వచ్చి స్త్రీ కుడిచేతిని పురుషుని కుడి చేతికి అందించవలెను. వారిరువురు చేతులు పట్టుకొని ఎదురెదురుగా నిలువ బడియుండగా)

(కాపరి ఈ క్రింది ప్రమాణములను పురుషుని చేత మరియు స్త్రీ చేత చేయించ వలెను.)

.......(పురుషుని పేరు) అను నేను ఈ పరిశుద్ధ కుటుంబ వ్యవస్థలో .....(స్త్రీ పేరు) అను ఈమెను మాత్రమే నా భార్యగా చేసుకొని కలిమియందునూ, లేమియందునూ, ఆరోగ్యమందునూ, అనారోగ్యమందునూ, మరణము మనలను ఎడబాపు వరకు నిన్నే ప్రేమించి నా ఆస్థి అంతటిలోనూ, నా జీవితములోనూ, నిన్నే నా జీవిత భాగస్వామిగా చేసుకొని నిన్ను మాత్రమే హత్తుకొని యుందునని దేవుని పరిశుద్ధ శాసనము ప్రకారం ప్రమాణము చేయుచున్నాను.

.......(స్త్రీ పేరు) అను నేను ఈ పరిశుద్ధ కుటుంబ వ్యవస్థలో .....(పురుషుని పేరు) అను ఇతనిని మాత్రమే నా భర్తగా భార్యగా చేసుకొని కలిమియందునూ, లేమియందునూ, ఆరోగ్యమందునూ, అనారోగ్యమందునూ, మరణము మనలను ఎడబాపు వరకు నిన్నే ప్రేమించి నా ఆస్థి అంతటిలోనూ, నా జీవితములోనూ, నిన్నే నా జీవిత భాగస్వామిగా చేసుకొని నిన్ను మాత్రమే హత్తుకొని యుందునని దేవుని పరిశుద్ధ శాసనము ప్రకారం ప్రమాణము చేయుచున్నాను.

(ప్రమాణముల తరువాత వారిరువురు చేతులు కలిపియుండగానే కాపరి వారిరువురి చేతులపై తన చేతిని ఉంచి ఈ క్రింది ప్రార్థన చేయును.)

కాపరి: ఓ ప్రభువా, వీరు మీ సన్నిధిలో చేసిన ప్రమాణముల ప్రకారము క్రైస్తవ పరిశుద్ధ వివాహములో జతపరచమని ప్రార్థించు చున్నాను. యేసు నామమున ఆమెన్.

(వారు తమ చేతులను తీసివేసి కాపరి ఎదురుగా నిలువబడగా కాపరి ఉంగరము లేక మంగళ సూత్రము కొరకు స్వంత మాటలచే ప్రార్థించి సన్నిధిలో ఉన్న సేవకులందరి యెద్ద నుండి ఆ ఉంగరం లేక మంగళ సూత్రముపై వారి ఆశీర్వాదమును గైకొనును.)

(తరువాత, కాపరి పురుషునికి ఇచ్చి స్త్రీకి ధరింప చేయును. ధరింప చేసిన అనంతరము కాపరి ఈ క్రింది ప్రార్థన దంపతులచే చేయించును.)

పురుషుడు: (ఉంగరమును లేక మంగళసూత్రమును పట్టుకొని చెప్పవలసిన ప్రమాణం)

"నిత్య నిబంధనకు గురుతుగానూ, పరిశుద్ధ వివాహ బంధముగానూ నేను నిన్ను ప్రేమించి, ఈ ఉంగరమును/మంగళ సూత్రమును నీకు ధరింప చేసి యున్నాను. ఈ విధముగా ఆ దేవుని సన్నిధిలో ప్రమాణము చేసి యున్నాను.

స్త్రీ: (మంగళ సూత్రమును పురుషుడు పట్టుకొని యుండగా ఆమె కూడా దానిని పట్టుకొని చెప్పవలసిన ప్రమాణం)

నిత్య నిబంధనకు గురుతుగానూ, పరిశుద్ధ వివాహ బంధముగానూ నేను నిన్ను ప్రేమించి, ఈ ఉంగరమును/మంగళ సూత్రమును నేను నీ చేత ధరింప చేసికొని యున్నాను. ఈ విధముగా ఆ దేవుని సన్నిధిలో ప్రమాణము చేసి యున్నాను.

(నూతన దంపతులు కాపరి ముందు మోకరించి యుండగా)

కాపరి: నిత్య దేవుడునూ, కుటుంబాలను పరిశుద్ధ వివాహము ద్వారా నిర్మించు వాడునైన దేవా! ఈ నూతన దంపతులను ఆశీర్వదించి, క్రైస్తవ విలువలతో, క్రైస్తవ సంఘములో వృద్ధి నొందింప చేసి సమాజములో మంచి సాక్ష్యముతోనూ, మీ కృప ద్వారా కుటుంబము విస్తరింప బడునట్లుగా గర్భాఫల బహుమానములతో క్షేమాభివృద్ధి కలుగజేయమని కానా వివాహపు అధిపతి అయిన యేసు క్రీస్తు నామమున ప్రార్థన చేయుచున్నాము తండ్రీ. ఆమెన్

ఆశీర్వాదం: తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడైన త్రియేక దేవుడు మిమ్మును ఆశీర్వదించి సంరక్షించి దీవించును గాక! ఆమెన్. (532.7, 533.2, 534.1, 538.19)

## 706. సమాధి కార్యక్రమం

ప్రియమైనవారలారా: మరణించిన ప్రియ సహోదరునికి/సహోదరికి/బాలునికి/ బాలికకు మన తుది నివాళి అర్పించడానికి ఈ రోజు మనం సమావేశమయ్యాము. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు, మేము ప్రత్యేకంగా మా లోతైన మరియు హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము. ఇలాంటి సమయంలో ఆదరించే దేవుని వాక్యాన్ని మీతో పంచుకొనెదము.

మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాస ముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును." (యోహాను 14:1–3).

అందుకు యేసు పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును; బ్రదికి నాయందు విశ్వాస ముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు. " (యోహాను 11:25–26).

(కాపరి సొంత మాటలలో లేదా కింది వాటిలో):

సర్వశక్తిమంతుడైన దేవుడు, మా పరలోకపు తండ్రీ, మేము మీపై పూర్తిగా ఆధారపడుతూ, ఈ దుఃఖ విశ్రాంతిలోకి వస్తున్నాము. మీరు మమ్మల్ని ప్రేమిస్తున్నారని మాకు తెలుసు, మరణపు నీడను కూడా ఉదయపు వెలుగులోకి మీరు మార్చగలరు. భక్తితోనూ, విధేయతా హృదయాలతో మీ ముందు వేచి ఉండటానికి ఇప్పుడే మాకు సహాయపడండి. దేవా, మీరు మా ఆశ్రయము, బలము, ఇబ్బందుల సమయంలో ప్రస్తుత సహాయం. నీ సమృద్ధి దయ మాకు అనుగ్రహించండి. ఈ రోజు దుఃఖిస్తున్నవారికి నీ నిరంతర కృపలో ఓదార్పు, ఆదరణ కలుగును గాక. మన ప్రభువైన యేసుక్రీస్తు నామంలో మేము వినయంగా ప్రార్థిస్తున్నాము. ఆమెన్.

(గ్రంథంలో నుండి ప్రత్యేక వాక్యభాగాలు లేదా కీర్తన.)

మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక.

మృతులలోనుండి యేసుక్రీస్తు తిరిగి లేచుటవలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరముచొప్పున మనలను మరల జన్మింప జేసెను. కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధగానున్న రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసముద్వారా దేవుని శక్తిచేత కాపాడబడు మీకొరకు, ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది. ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరమునుబట్టి నానా విధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది. నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణ మగును. మీరాయనను చూడకపోయినను ఆయనను ప్రేమించుచున్నారు; ఇప్పుడు ఆయనను కన్నులార చూడకయే విశ్వసించుచు, మీ విశ్వాసమునకు ఫలమును, అనగా ఆత్మరక్షణను పొందుచు, చెప్పనశక్యమును మహిమా యుక్తమునైన సంతోషముగలవారై ఆనందించుచున్నారు." (1 పేతురు 1:3–9).

(ఉపయోగించబడే ఇతర భాగాలు: మత్తయి 5:3–4, 6, 8; కీర్తనలు 27:3–5, 11, 13–14; 46:1–6, 10–11.)

సందేశం

ఒక కీర్తన లేదా ప్రత్యేక పాట

ముగింపు ప్రార్థన

★ ★ ★

సమాధి వద్ద:

ప్రజలు సమావేశమైనప్పుడు, కాపరి ఈ క్రింది ఏదైనా లేదా అన్ని వాక్యభాగాలను చదవవచ్చు:

అయితే నా విమోచకుడు సజీవుడనియు, తరువాతఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును. ఈలాగు నా చర్మము చీకిపోయిన తరువాత

శరీరముతో నేను దేవుని చూచెదను. నామట్టుకు నేనే చూచెదను.మరి ఎవరును కాదు నేనే కన్నులార ఆయననుచూచెదనునాలో నా అంతరింద్రియములు కృశించియున్నవి!" (యోబు 19:25–27).

"ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్ప పాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము."

"ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్య మైనది అమర్త్యతను ధరించు కొనినప్పుడు, విజయమందు మరణము మింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక. కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థముకాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి." (1 కొరింథీయులు 15:51–52, 54–58).

"అంతట ఇప్పటినుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే; వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు." (ప్రకటన 14:13).

(సమాధితోటలో సమాధి యొద్ద భౌతిక కాయ పెట్టెను ఉంచి కాపరి చెప్పు మాటలు)

కాపరి:

మనల్ని విడిచిపెట్టి ప్రభువు నందు నిద్రించిన ఈ సహోదరుడు/సహోదరి/బాలుడు/బాలిక యొక్క ఆత్మ ప్రభువునందు చేరినదని విశ్వాసము మనము కలిగియున్నాము. దేవుని మాట ప్రకారముగా, మన్ను మంటికి చేరవలసి యున్నది, ఆత్మ తనను దయచేసిన దేవుని యొద్దకు చేరవలసి ఉన్నది. ఆ ప్రకారము ఇతని/ఈమె ఆత్మ దేవుని యొద్దకు చేరి యుండగా ఈ మృత శరీరమును మట్టికి అప్పగించు చున్నాము.

(భౌతిక కాయ పెట్టెను మూసి వేసి సమాధి గుంటలో పెట్టవలెను. ఆ తరువాత కాపరి మట్టిని చేత బట్టి భూమికి అప్పగించెడి ఈ క్రింది ప్రార్థన చేయును.)

కాపరి: ఓ దేవా, సృష్టికర్త, నీవు మనుషులను పుట్టింప చేయువాడవు. నరులారా తిరిగి రండని పిలుచువాడవు. ఆ ప్రకారము మనుషులను గిట్టింప చేసేడి వాడవు. మీ చిత్తము ప్రకారము మీ పిలుపు మేరకు మీ యందు నిద్రించిన ఈ మా సహోదరుడు/సహోదరి/బాలుడు/బాలిక మృత శరీరమును (గుంటలో పెట్టెపై మట్టిని వేయుచూ) మట్టికి మన్ను గానూ, బూడిదకు బూడిదగానూ, దుమ్ముకు దుమ్ముగానూ భూమికి అప్పగించు చున్నాను. మృతుల పునరుత్థానము కలుగునప్పుడు ఇతడు/ఈమె పునరుత్థానము నొందునను క్రైస్తవ విశ్వాసమును ప్రకటించుచూ యేసు నామమున ప్రార్థించు చున్నాను. ఆమెన్

ఆశీర్వాదం:

"గొఱ్ఱల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసు క్రీస్తుద్వారా తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్తప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగునుగాక. తండ్రి, కుమారా, పరిశుద్ధ నామమున ఆమేన్." (హెబ్రీయులు 13:20–21).

## 707. అధికారుల స్థాపన

తగిన కీర్తన పాడిన తరువాత, కార్యదర్శి వ్యవస్థాపించాల్సిన అధికారుల పేర్లు, స్థానాలను చదవండి. వీరు ముందుకు వచ్చి సంఘం ఎదురుగా, కాపరి ఎదురుగా నిలబడవచ్చు. ప్రతి ఒక్కరికీ ఒడంబడిక కార్డు ఇవ్వాలి. కాపరి అప్పుడు ఇలా చెప్పాలి:

క్రైస్తవ సేవ యొక్క నిర్దిష్ట ప్రాంతాల కోసం కొంతమంది సేవకులను వేరుచేసే దేవుని పద్ధతిని గుర్తించి, తరువాతి సంవత్సరానికి మన సంఘంలో సేవ చేయడానికి సరిగ్గా ఎంపిక చేయబడిన ఈ అధికారులను (మరియు/ లేదా ఉపాధ్యాయులను) వ్యవస్థాపించిన ఈ క్షణానికి మనం వచ్చాము. దేవుని సూచనలను ఆయన పరిశుద్ధ వాక్యం నుండి పరిశీలిద్దాం.

"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్త మైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి." (రోమా 12:1–2).

"దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను3 నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము." (2 తిమోతి 2:15).

"సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానము చేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి." (కొలొస్సయులు 3:16).

"వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను." (గలతీయులు 6:6).

బలిపీఠం ముందు నిలబడిన మీరు సంఘం, ఎన్.ఎం.ఐ; ఎన్.వై.ఐ; ఎస్.డి.ఎం.ఐ. వ్యవహారాలను చూసుకునే పనిని మీరే స్వీకరించాల్సిన ముఖ్యమైన క్షణానికి మనం ఇప్పుడు వచ్చాము. మన ప్రభువు సేవ కోసం ప్రత్యేక అవకాశాలుగా మీరు ఇప్పుడు ఊహిస్తున్న పనులను మీరు చూడవచ్చు, మీ సంబంధిత విధుల నిర్వహణలో మీకు ఆనందం, ఆధ్యాత్మిక ఆశీర్వాదం లభిస్తుంది.

మీది సులువైన పని కాదు, ఎందుకంటే సంఘ కొనసాగింపు, ఆత్మల గమ్యం మీ చేతుల్లో ఉంది. క్రైస్తవ పాత్ర యొక్క అభివృద్ధి మీ బాధ్యత, రక్షింపబడనివారిని యేసుక్రీస్తు వైపుకు నడిపించడం మీ అత్యున్నత లక్ష్యం. దేవుడు తన మహిమ కొరకు తన పనిని చేస్తున్నప్పుడు మీకు జ్ఞానం మరియు బలాన్ని ఇస్తాడు.

మీకు ఒడంబడిక ముద్రించిన కార్డు ఇవ్వబడింది. మనం దానిని కలిసి చదువుదాము, మనం అలా చేస్తున్నప్పుడు, దానిని వ్యక్తిగత నిబద్ధతతో చేద్దాం.

## సేవకుల నిబంధన

నేను ఇప్పుడు ఊహిస్తున్న కార్యాలయానికి ఎంపిక చేయబడినప్పుడు సంఘం నాపై ఉంచిన విశ్వాసాన్ని పరిశీలిస్తే, ఇదే నా నిబంధన:

నజరేన్ సంఘపు ఆదర్శాలు, ప్రమాణాలకు అనుగుణంగా క్రైస్తవ జీవన, ఉదాహరణపు ఉన్నత ప్రమాణాలను నిర్వహించడం.

ప్రార్థన, బైబిల్ పఠనం కోసం ప్రతి రోజు ఖచ్చితమైన సమయాన్ని కేటాయించడం ద్వారా నా వ్యక్తిగత క్రైస్తవ అనుభవాన్ని పెంపొందించుకోవడం.

సండే స్కూల్, ఆదివారం ఉదయం, ఆదివారం సాయంత్రం బోధనా సేవలు, సంఘపు వార మధ్య ప్రార్థన సమావేశానికి అడ్డంకి ఉంటే తప్ప తప్పక హాజరు అవుతాను.

నేను నియమించబడిన, లేదా నియమించబడే వివిధ బోర్డులు, కౌన్సిల్స్ లేదా కమిటీల సమావేశాలకు నమ్మకంగా హాజరు కావడం.

నేను పేర్కొన్న సమయంలో హాజరు కాలేకపోతే నా ఉన్నతాధికారికి తెలియజేయడం లేదా ఈ కార్యాలయంలో నా బాధ్యతలను నిర్వర్తించడం.

నా కార్యాలయపు విధులను నిర్వర్తించడంలో నాకు సహాయపడే తెగల ప్రచురణలు, ఇతర పుస్తకాలను సాహిత్యాన్ని విస్తృతంగా చదవడం.

అవకాశం కల్పించడబడినపుడు నిరంతర సాధారణ సభ్యుల శిక్షణా కోర్సుల్లో పాల్గొనడం ద్వారా నన్ను నా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవటం. ఇతరుల ఆధ్యాత్మిక సంక్షేమం పట్ల చురుకైన ఆసక్తిని వ్యక్తం చేయడం ద్వారా, సంఘంలో జరిగే అన్ని సువార్త సమావేశాలకు హాజరుకావడం, మద్దతు ఇవ్వడం ద్వారా ప్రజలను యేసుక్రీస్తు వైపు నడిపించే ప్రయత్నం.

(కాపరి తగిన ప్రార్థన చేస్తారు, ప్రత్యేక అంకితభావ గీతం పాడవచ్చు, ఆ తర్వాత కాపరి ఇలా చెబుతారు.)

మీ ప్రత్యేకమైన పనులలో ఈ సంఘపు పనిని ముందుకు తీసుకువెళ్ళే పనికి మీ హృదయాలను, చేతులను ప్రతిజ్ఞ చేసిన తరువాత, మీరు ఎన్నుకోబడిన లేదా నియమించబడిన సంబంధిత స్థానాల్లో మిమ్మల్ని ఇక్కడ వ్యవస్థాపించాను. మీరు ఇప్పుడు ఈ సంఘపు సంస్థాగత నిర్మాణం, నాయకత్వంలో కీలకమైన భాగం. మీరు,

ఉదాహరణకు, సూత్రం ద్వారా, శ్రద్ధగల సేవ ద్వారా, ప్రభువు ద్రాక్షతోటలో సమర్థవంతమైన పనివారుగా ఉండండి.

(కాపరి సంఘం నిలువబడమని కోరి, వారిని ఈ క్రింది విధంగా ప్రసంగించాలి.)

రాబోయే సంవత్సరానికి మీ సంఘ నాయకులు చేసిన ప్రతిజ్ఞ, ఒడంబడికను మీరు విన్నారు. ఒక సంఘంగా, వారికి మద్దతుగా విశ్వసనీయంగా ఉండాలని నేను ఇప్పుడు మిమ్మల్ని కోరుతున్నాను. మనం వారిపై వేసిన భారం అధికం, వారికి మీ సహాయం, ప్రార్థనలు అవసరం. మీరు ఎల్లప్పుడూ వారి సమస్యలను అర్థం చేసుకోండి. వారి వైఫల్యాలను సహించండి. మీ సహాయం కోరినపుడు ఆనందంగా ఇవ్వండి, తద్వారా, మనం కలిసి పనిచేస్తున్నప్పుడు, క్రీస్తు చేతిలో ఓడిపోయిన వారిని గెలిపించడంలో మన సంఘ సమర్థవంతమైన సాధనంగా ఉండవచ్చు.

(కాపరి అప్పుడు ముగింపు ప్రార్థన చేయవచ్చు లేదా సంఘం ప్రభువు ప్రార్థనను కలిసి చేస్తుంది.)

## 708. స్థానిక సంఘ సంస్థ

డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్: క్రీస్తులో ప్రియమైన వారిని, చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘం (పేరు) సంఘాన్ని అధికారికంగా నిర్వహించడం అనే ప్రత్యేక ప్రయోజనం కోసం మనం ఈ ప్రభువు దినోత్సవంలో సమావేశమవుతున్నాము. నిజానికి మీరు ఇప్పటికే సంఘంగా ఉన్నారు, కాని నేడు ఈ సంఘపు జీవితం కొత్త స్థాయికి వెళుతుంది, ఎందుకంటే మీరు నజరేన్ సంఘపు రాజ్యాంగం, పరిపాలనకు అనుగుణంగా వ్యవస్థీకృత సంఘపు హక్కులు, అధికారాలు, బాధ్యతలను స్వీకరిస్తారు.

నజరేన్ ప్రపంచ కుటుంబం తరపున, మీ దృష్టి, మీ విశ్వాసం, మీ శ్రద్ధగల శ్రమకు నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను, మీరు రాజ్యపు ప్రామాణికమైన వ్యక్తీకరణగా జీవించే విశ్వాస సంఘంగా ప్రపంచంలో దేవుని రాజ్యంగా ఉండటానికి చేతితో, హృదయపూర్వకంగా కలిసి పనిచేశారు. ఈ సంస్థ చర్య ద్వారా, మన ఉమ్మడి లక్ష్యాన్ని నెరవేర్చడంలో ప్రపంచ నజరేనుల కుటుంబంతో పంచుకోవాలనే మీ ఉద్దేశాన్ని మీరు ప్రకటిస్తున్నారు: "దేశాలలో క్రీస్తులాంటి శిష్యులను చేయటం."

ఈ మిషన్‌లో మూడు ప్రధాన విలువలు మాకు మార్గనిర్దేశం చేస్తాయి:

**మనం క్రైస్తవ ప్రజలము.** చారిత్రాత్మక త్రిత్వ సిద్ధాంతాలను ధృవీకరించడంలో మనం ప్రతిచోటా క్రైస్తవులతో నిలబడతాము, వెస్లియన్–పరిశుద్ధత సంప్రదాయంలో

మన ప్రత్యేక వారసత్వాన్ని ఎంతో విలువైనదిగా భావిస్తున్నాము. క్రీస్తును మనకు ప్రకటించినట్లుగా, "మన రక్షణకు అవసరమైన అన్ని విషయాలు" బైబిలును మన సత్యానికి ప్రాథమిక వనరుగా చూస్తాము.

**మనం పరిశుద్ధ ప్రజలము**. దేవుని కృప పాపాలకు క్షమాపణ మాత్రమే కాకుండా విశ్వాసం ద్వారా మన హృదయాలను శుద్ధి చేస్తుంది. పరిశుద్ధాత్మ ఈ దయగల చర్య ద్వారా, మనము పరిశుద్ధమై, ప్రపంచంలో క్రీస్తులాంటి జీవితాలను గడపడానికి అధికారం పొందాము.

**మనం మిషన్ ప్రజలము**. సమాధాన పరచు రాజ్య పరిచర్యలో పాల్గొనడానికి దేవుడు మనలను పిలుస్తున్నారని మనం నమ్ముతున్నాము. సువార్త ప్రకటించడం ద్వారా, కరుణ, న్యాయం ద్వారా, యేసు నమూనా తరువాత శిష్యులను చేయడం ద్వారా మనం దీన్ని చేస్తాము.

కాపరికి, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్: కాపరి, దయచేసి మీరు ఇప్పుడు (పేరు) చర్చ్ ఆఫ్ ద నజరేన్ యొక్క చార్టర్ సభ్యులుగా ఉన్నవారిని సమర్పిస్తారా?

కాపరి: (డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ పేరు), ఈ సంఘంలోని చార్టర్ సభ్యులను మీకు సమర్పించడం నా గౌరవం. నజరేన్ సంఘ సభ్యులుగా మా ఉమ్మడి కర్తవ్యానికి కట్టుబడి ఉన్న క్రీస్తులోని సోదరులు, సోదరీమణులుగా నేను వారిని మీకు అభినందిస్తున్నాను.

(కాపరి పేర్లు చదువుతాడు లేదా ప్రతి సభ్యుడు లేదా కుటుంబాన్ని పరిచయం చేస్తాడు.)

డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్: సహోదరులారా, సోదరీలారా మీ సభ్యత్వ ప్రమాణాలను పునరుద్ఘాటించమని నేను ఇప్పుడు మిమ్మల్ని అడుగుతున్నాను.

యేసుక్రీస్తును మీ ప్రభువు, రక్షకుడిగా మీరు అంగీకరిస్తున్నారా, ఆయన ఇప్పుడు మిమ్మల్ని రక్షిస్తున్నాడని మీరు నమ్ముతున్నారా?

ప్రతిస్పందన: నేను విశ్వాసం ద్వారా నమ్ముతున్నాను.

నజరేన్ సంఘం నమ్మకం అంగీకరించిన ప్రకటనను మీరు ధృవీకరిస్తున్నారా?

ప్రతిస్పందన: నేను ధృవీకరిస్తున్నాను.

క్రైస్తవ పాత్ర యొక్క ఒడంబడిక, క్రైస్తవ ప్రవర్తన ఒడంబడికలో పేర్కొన్న విధంగా నజరేన్ సంఘానికి సంబంధించి దేవుని సహవాసం, సేవకి మీరే ఇవ్వడానికి మీరు ఒడంబడిక చేస్తున్నారా? వినయపూర్వకమైన నడక, దైవిక సంభాషణ, పరిశుద్ధ సేవ ద్వారా దేవుణ్ణి మహిమపరచడానికి మీరు అన్ని విధాలుగా ప్రయత్నిస్తారా? మీ

మార్గాలను భక్తితో ఇవ్వడం ద్వారా; దయ ద్వారా, నమ్మకమైన హాజరు ద్వారా; అన్ని చెడులకు దూరంగా, ప్రభువు భయంతో హృదయం, జీవితం యొక్క పరిపూర్ణమైన పరిశుద్ధతను మీరు తీవ్రంగా కోరుకుంటారా?

ప్రతిస్పందన: నేను కోరుకుంటున్నాను.

డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్: అందువల్ల, నజరేన్ (పేరు) జిల్లా సంఘపు సూపరింటెండెంట్‌గా నాకు అప్పగించిన అధికారం ద్వారా, నేను దీని ద్వారా (పేరు) చర్చ్ ఆఫ్ ద నజరేన్ యొక్క అధికారిక సంస్థను ప్రకటిస్తున్నాను. నజరేన్ సమ్మేళనాల ప్రపంచ కుటుంబానికి స్వాగతం. ప్రభువు తన గొప్ప దయతో ప్రతిరోజూ తన చిత్తాన్ని చేయటానికి మిమ్మల్ని సన్నద్ధం చేస్తాడు. క్రీస్తు సమాధానం మీకు కలుగును గాక.

## 709. సంఘ సమర్పణ

కాపరి: ప్రభువు చేతితో అభివృద్ధి చెందారు, ఆయన కృపా శక్తితో ఈ భవనాన్ని ఆయన పేరు కీర్తికి పూర్తి చేయగలిగారు, ఈ నిర్మాణాన్ని ఆయన రాజ్య సేవకు అంకితం చేయడానికి మనం ఇప్పుడు దేవుని సన్నిధిలో నిలబడ్డాము.

మన తండ్రి అయిన దేవుని మహిమకు, ప్రతి మంచి, పరిపూర్ణమైన బహుమతి ఆయన నుండి వస్తుంది. మన ప్రభువు, రక్షకుడైన యేసుక్రీస్తు గౌరవానికి; పరిశుద్ధాత్మ ప్రశంసలు, కాంతి మూలం, జీవితం, శక్తి–మన పరిశుద్ధీకరణ,

సంఘం: మేము ఇప్పుడు ఆనందంతో కృతజ్ఞతతో ఈ భవనాన్ని వినయంగా అంకితం చేస్తున్నాము.

కాపరి: ఈ సంఘాన్ని ప్రేమించి, సేవ చేసిన, ఇప్పుడు మనం అనుభవిస్తున్న వారసత్వాన్ని స్థాపించిన, ఇప్పుడు సంఘ విజయోత్సవంలో భాగమైన వారందరి జ్ఞాపకార్థం,

సంఘం: మేము ఈ భవనాన్ని (పవిత్ర స్థలాన్ని, విద్యా భవనం, ఫెలోషిప్ హాల్ మొదలైనవి) కృతజ్ఞతగా అంకితం చేస్తున్నాము.

కాపరి: ప్రార్థన, పాటల్లో ఆరాధన కొరకు, వాక్య బోధన కొరకు, లేఖనాల బోధన కొరకు, విశ్వాసుల సహవాసం కొరకు,

సంఘం: మేము ఈ దేవుని ఇంటిని గంభీరంగా అంకితం చేస్తున్నాము.

కాపరి: దుఃఖించేవారి సౌలభ్యం కోసం, బలహీనుల బలోపేతం కోసం, శోదించబడిన వారి సహాయం కోసం, ఈ గోడల లోపల వచ్చే వారందరికీ ఆశనూ, ధైర్యాన్నీ ఇవ్వడం కోసం,

సంఘం: మేము ఈ సహవాసం, ప్రార్థన స్థలాన్ని అంకితం చేస్తున్నాము.

కాపరి: పాపం నుండి రక్షణలోకి సంబంధించిన సువార్తను పంచుకోవడం కోసం, లేఖనాత్మక పరిశుద్ధతను వ్యాప్తి చేయడం కోసం, ధర్మానికి బోధన ఇవ్వడం, మన తోటివారి సేవ కోసం,

సంఘం: మేము ఈ భవనాన్ని భక్తితో అంకితం చేస్తున్నాము.

ఒకే స్వరంలో: మేము, సేవకులతో కలిసి, ఇప్పుడు చేతులు, హృదయాలలో చేరి, ఈ భవనం వేరుగా ఉంచబడిన ఉన్నత, పరిశుద్ధ ప్రయోజనాల కోసం కొత్తగా అంకితం చేస్తున్నాము. ఈ స్థలంలో ప్రభువు నామము మహిమపరచబడుతుందని, ఆయన రాజ్యం అభివృద్ధి చెందుతుందని చివరికి మన నమ్మకమైన భక్తి, నమ్మకమైన నాయకత్వం, శ్రద్ధగల సేవను మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము. మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా. ఆమెన్.

# భాగం IX

# అధికార పత్రం & పరిచర్య ప్రణాళికలు/రాజ్యాంగం/నియమాలు

నజరేన్ యూత్ ఇంటర్నేషనల్
నజరేన్ మిషన్స్ ఇంటర్నేషనల్
సండే స్కూల్, డిసైపుల్ షిప్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్
ఈ భాగం ప్రస్తుతం ఈ భాషలో అందుబాటులో లేదు. దీనిని ఇంగ్లీషులో WWW.NAZARENE.ORG లో చూడవచ్చు

# భాగం X

# పత్రాలు

స్థానిక సంఘం
డిస్ట్రిక్ట్ అసెంబ్లీ అధికారిక పత్రాలు

## I. స్థానిక సంఘం

గమనిక: స్థానిక సంఘం అవసరాన్ని బట్టి ఈ క్రింది పత్రాలను సిద్ధం చేసి వినియోగించవచ్చును

### 813. స్థానిక సేవకుని లైసెన్సు

......(పేరు) స్థానిక చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘానికి ఒక సంవత్సరం కాపరిగా ఉండడానికి అనుమతి పొందినట్లు ధృవీకరించుచున్నాము. అతడు లేక ఆమె స్ఫూర్తీ, ఆచరణా క్రీస్తు సువార్తగా మారాలి, సంఘం లక్ష్యపెట్టే వారి ఉపదేశాలు, అతడు లేదా ఆమె వైఖరి, అభ్యాసాలూ క్రీస్తు సువార్తగా ఉండడడం తప్పించి స్థిరపరచబడిన పరిశుద్ధ లేఖన బోధలకు వారి ఉపదేశాలు అనుగుణంగా ఉండాలి.

(పేరు) చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘ బోర్డు ఉత్తర్వుల ద్వారా (స్థలం) నందు ఈ దినం (రోజు), (సంవత్సరం)

......................, చైర్‌పర్సన్

......................., కార్యదర్శి

## 814. డిస్ట్రిక్ట్ అసెంబ్లీకి లైసెన్స్ సిఫార్సు

జిల్లా లైసెన్స్ సేవకుల కోసం ఈ పత్రాన్ని ప్రతీ సంవత్సరం పూర్తి చేయాలి. తగిన బోర్డుని ఎంచుకోండి.

☐ చర్చ్ బోర్డ్ ఆఫ్ (పేరు) చర్చ్ ఆఫ్ ద నజరేన్. (మాన్యువల్ 533.3, 534.3 చూడండి)

☐ జిల్లా సలహా బోర్డు (జిల్లా పేరు) (మాన్యువల్ 225.13, 533.3, 534.3 చూడండి) (పేరు)ను

☐ మినిస్టీరియల్ క్రెడెన్షియల్స్ (అధికార పత్రాల) బోర్డ్ లేదా జిల్లా బోర్డు ఆఫ్ మినిస్ట్రీ

☐ జిల్లా అసెంబ్లీ

☐ జిల్లా పరిచారకుని లైసెన్స్

☐ జిల్లా పరిచారకుని లైసెన్స్ పునరుద్ధరణ

☐ పరిచారకుని లైసెన్స్ పునరుద్ధరణ

☐ క్రైస్తవ విద్య డైరెక్టర్ లైసెన్స్ పునరుద్ధరణ

కోసం

503–528 పేరాగ్రాఫు నుండి ఈ పరిచర్య బాధ్యత అధికార పత్రాలలో ఒక దానిని ఎంచుకోండి.

☐ PAS–కాపరి

☐ PSV-FT— (PASTORAL SERVICE FULL-TIME) కాపరి సంపూర్ణకాల సేవ

☐ PSV–PT—(PASTORAL SERVICE PART–TIME) కాపరి సంపూర్ణకాల సేవ (సహాయక కాపరి, సంఘానికి సంబందించిన కాపరి

పరిచర్యలను జరిగించడం, తగిన పాలక, లైసెన్సింగ్, ఆమోదించే ఏజెన్సీలచే గుర్తించబడి, ఆమోదించబడిన పరిచర్య ప్రత్యేక

రంగాలలో పాల్గొనడం)

☐ CED – క్రైస్తవ విద్య పరిచారకుడు (స్థానిక సంఘ పాఠశాల ద్వారా నియమితులైన పరిచారకులు) * EDU - విద్య (చర్చ్ ఆఫ్ ద నజరేన్ విద్యా సంస్థలలో ఒకటైన పరిపాలనా సిబ్బంది లేదా అధ్యాపకులుగా పనిచేయడానికి నియమించబడింది)

☐ EVR—(EVANGELIST, REGISTERED) సువార్తికుడు, నమోదుకాబడినవారు (అతడు లేక ఆమె వారి ప్రాథమిక పరిచర్యగా

ప్రయాణాలు చేస్తూ సువార్తను ప్రకటించడానికి తీర్మానించుకొన్నవారు, ఉజ్జీవాన్ని కలిగిస్తూ దేశంలోనూ, విదేశాలలోని

సువార్తను విస్తరించడం)

☐ SER—(SONG EVANGELIST, REGISTERED) గాన సువార్తీకుడు (సంగీతం వారి ప్రాథమిక బాధ్యతగా ఎంచి సంగీతం ద్వారా తమ సమయంలోని అధిక భాగాన్ని అర్పిస్తారు)

☐ GA—(GENERAL ASSIGNMENT) సాధారణ బాధ్యత, మిషనరీ (సంఘం కోసం పరిచర్య చెయ్యడానికి ప్రపంచ మిషను కమిటీ ద్వారా నియమితులు)

☐ GA——సాధారణ బాధ్యత, ఇతరములు (సాధారణ సంఘంలో సేవ చెయ్యడానికి నియమితులు లేక ఉద్యోగులుగా చేరినవారు)

☐ SPC—(SPECIAL SERVICE) ప్రత్యేక పరిచర్య, ఇంటర్ డినామినేషనల్ (క్రియాశీలక సేవలో అందించబడని విధంగా, జిల్లా సలహా మండలి సిఫారసు మేరకు డిస్ట్రిక్ట్ అసెంబ్లీ ఆమోదించాలి. ఎస్.పి.సి.గా నియమించబడిన వ్యక్తులు చర్చ్ ఆఫ్ ద నజరేన్ తో సంబంధాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉంది. ప్రతీ సంవత్సరం చర్చ్ ఆఫ్ ద నజరేన్‌తో వారి కొనసాగుతున్న సంబంధ స్వభావం జిల్లా సలహా మండలికి లిఖితపూర్వకంగా సమర్పించబడుతుంది.)

☐ STU——విద్యార్థి

☐ U——నియామకం జరుగలేదు

**533.3.** 534.3 పేరాలలో అభిషేకం కోసం కనీస అవసరాలనూ, 159–159.3 పేరాలలో సంబంధం క్రమబద్ధీకరణ కోసం విధానాలనూ, అవి చెల్లించినప్పటికీ లేక చెల్లించకపోయినప్పటికీ వాటిని సమీక్షించండి. అభ్యర్థి యొక్క పరిచర్య చరిత్రను స్థిరపరచడానికీ, నిర్వహించడానికీ ఇది చాలా ముఖ్యమైనది.

సిఫారసు జిల్లా సేవకుని లైసెన్స్ కోసం అయితే, ఈ కిందివాటిలో ఒకదాన్ని ఎంచుకోండి (532).

☐ అభ్యర్థి సంఘ పెద్దగా అభిషేకం కోసం సిద్ధమవుతున్నాడు

☐ అభ్యర్థి పరిచారకుని(డీకన్) గా అభిషేకం కోసం సిద్ధమవుతున్నాడు

☐ అభ్యర్థి అభిషేకం కోసం సిద్ధపడడం లేదు

PSV-FT లేదా PSV-PT పరిచర్య బాధ్యత నియామకం రాబోయే సంవత్సరానికి సిఫారసు చేయబడినట్లయితే, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నుండి వ్రాతపూర్వక అనుమతి లభించిందా (129.27; 159–159.2)?

☐ అవును ☐ కాదు

పైన సూచించిన విధంగా "STU" లేదా "U" కాకుండా వేరే నియామకం అయినట్లయితే, సంఘ బోర్డు, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆమోదించిన విధంగా అభ్యర్థితో ఉన్న అధికారిక సంబంధాన్ని వివరించండి.

―――――――――――

―――――――――――

―――――――――――

అటువంటి అభ్యర్థన కోసం అన్ని ఆవశ్యకాలను నెరవేర్చినట్లు మేము ధృవీకరిస్తున్నాము. ఈ (తేదీ) బోర్డు ఓటు ద్వారా, డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ నుండి అనుమతి లేఖను స్వీకరించడం ద్వారా ఈ (తేదీ).

.........................., చైర్‌పర్సన్

............................, కార్యదర్శి

☐ సూచించబడింది ☐ నివేదించబడింది ☐ స్థానభ్రంశం ................

గమనిక: దయచేసి లైసెన్సింగ్ కోసం సిఫారసు, వ్యక్తిగత పరిచర్య బాధ్యత ధృవీకరణ కోసం సిఫారాసు రెండింటినీ గుర్తించండి.

## 815. సిఫారసు సర్టిఫికేట్

(సభ్యుడి పేరు) నజరేన్ చర్చి (నగరం లేదా చర్చి పేరు) లో సభ్యుడని ఇది ధృవీకరిస్తుంది. ఈ ధృవీకరణ పత్రం ఎవరికి ఇవ్వబడుతుందో వారి క్రైస్తవ విశ్వాసాన్ని ఈ పత్రం సిఫారసు చేస్తుంది.

............................, కాపరి

............................, (తేదీ)

గమనిక: సిఫారసు సర్టిఫికేట్ ఇచ్చినప్పుడు, సిఫారసు పత్రం ఇస్తున్న స్థానిక సంఘంలో ఆ వ్యక్తి సభ్యత్వం ముగుస్తుంది. (111.1)

## 816. విడుదల పత్రం

ఈ తేదీ వరకు (సభ్యుని పేరు) చర్చ్ ఆఫ్ ద నజరేన్ (నగరం లేదా చర్చి పేరు) వద్ద ఉంది. అతని లేదా ఆమె మనవి మేరకు విడుదల పత్రాన్ని మంజూరు చేసినట్లు ఇది ధృవీకరిస్తుంది.

......................, కాపరి

.......................(తేదీ)

గమనిక: విడుదల లేఖ జారీ చేసిన వెంటనే సభ్యత్వం ముగుస్తుంది. (112.2)

## 817. సభ్యుల బదిలీ

(సభ్యుడి పేరు) నజరేన్ చర్చి (నగరం లేదా చర్చి పేరు) లో సభ్యుడని ఇది ధృవీకరిస్తుంది. అతని లేదా ఆమె అభ్యర్థన మేరకు, (పేరు లేదా స్థానం) చర్చ ఆఫ్ ద నజరేన్ (జిల్లా పేరు) లో ఉన్న చర్చ్ ఆఫ్ ద నజరేన్ కి బదిలీ చేయబడెను.

ఈ బదిలీ పత్రాన్ని స్వీకరించిన స్థానిక సంఘం ఈ మనవిని అంగీకరించినప్పుడు, ఈ స్థానిక సంఘంలో సభ్యత్వం నిలిచిపోతుంది.

.............................., కాపరి

.............................., చిరునామా

.............................., తేదీ

గమనిక: బదిలీ మూడు నెలల వరకు చెల్లుతుంది. (111)

## 818. బదిలీ అంగీకరించబడింది

(సభ్యుని పేరు) (తేదీ) న (పేరు లేదా ప్రదేశం) వద్ద చర్చ్ ఆఫ్ ద నజరేన్ చేత సభ్యత్వం పొందిందని ఇది ధృవీకరిస్తుంది.

.........................., కాపరి

..........................., చిరునామా

..........................., తేదీ

## II జిల్లా అసెంబ్లీ

**819.** అధికారిక పత్రాలు జిల్లా ఫారాలను ప్రధాన కార్యదర్శి, 17001 ప్రైరీ స్టార్ పార్క్‌వే, లెనెక్సా, కెఎస్ 66220, యుఎస్ఎ నుండి పొందవచ్చు.

## III. ఛార్జీల బిల్లులు
## సెక్షన్ 1. సంఘ సభ్యుడి విచారణలో
## సెక్షన్ 2. ఒక పరిచారకుని విచారణలో
## సెక్షన్ 3. లైసెన్స్ పొందిన పరిచారకుని విచారణలో

**820.** అధికారిక పత్రాలను ప్రధాన కార్యదర్శి, 17001 ప్రైరీ స్టార్ పార్క్‌వే, లెనెక్సా, కెఎస్ 66220, యుఎస్ఎ నుండి పొందవచ్చు.

# భాగం IX

# అనుబంధం

సాధారణ అధికారులు
పరిపాలన సంబంధ బోర్డులు, కౌన్సిల్స్, విద్యా సంస్థలు
పాలన సంబంధ విధానాలు
ప్రస్తుత నైతిక, సాంఘిక సమస్యలు

## I. సాధారణ అధికారులు

### 900. జనరల్ సూపరింటెండెంట్లు

| | |
|---|---|
| యుజినియో ఆర్. దువార్టే, | గుస్టావో ఎ. క్రోకర్ |
| డేవిడ్ డబ్ల్యూ. గ్రేవ్స్, | ఫిలిమో ఎం. చాంబో |
| డేవిడ్ ఎ. బుసిక్, | కార్లా డి. సన్‌బర్గ్ |

### 900.1. జనరల్ సూపరింటెండెంట్లు ఎమెరిటి, విశ్రాంత అధికారులు

రిటైర్డ్ యూజీన్ ఎల్. స్టోవ్, ఎమెరిటస్
జెరాల్డ్ డి. జాన్సన్, ఎమెరిటస్
డోనాల్డ్ డి. ఓవెన్స్, ఎమెరిటస్
జిమ్ ఎల్. బాండ్, ఎమెరిటస్
డబ్ల్యూ. టాల్మాడ్జ్ జాన్సన్, ఎమెరిటస్
జేమ్స్ హెచ్. డీహెల్, ఎమెరిటస్
పాల్ జి. కన్నింగ్హామ్, ఎమెరిటస్

నినా జి. గుంటర్, ఎమెరిటా
జెస్సీ సి. మిడ్డెండోర్ఫ్, ఎమెరిటస్
జెర్రీ డి. పోర్టర్, ఎమెరిటస్
జె. కె. వారిక్, ఎమెరిటస్

**900.2. జనరల్ సెక్రటరీ**

డేవిడ్ పి. విల్సన్

**900.3. జనరల్ కోశాధికారి**

కీత్ బి. కాక్స్
చర్చ్ ఆఫ్ ద నజరేన్
గ్లోబల్ మినిస్ట్రీ సెంటర్
17001 ప్రైరీ స్టార్ పార్క్వే
లెనెక్సా, కెఎస్ 66220, యుఎస్ఎ

## II. పరిపాలన సంబంధ బోర్డులు, కౌన్సిల్స్, విద్యా సంస్థలు

## 901. జనరల్ బోర్డు

### ప్రాంతాల సంఘ సభ్యులు

| పరిచారకుడు | సాధారణ సభ్యులు |
|---|---|
| | ఆఫ్రికా ప్రాంతం |
| ఆర్సెనియో జెరెమియాస్ మంజతే | సిబోంగిలే గుమెడ్జే |
| సోలమన్ ఎన్డ్లోవు | బెంజమిన్ లమ్ గా |
| స్టాన్లీ ఉషే | ఏంజెలా ఎం పెరీరా బి డి వి మోరెనో |
| | ఆసియా–పసిఫిక్ ప్రాంతం |
| కాఫోవా మురార్ | లియోనిలా డోమెన్ |
| మిన్–గ్యూ షిన్ | జౌంగ్ వాన్ లీ |
| | కెనడా ప్రాంతం |
| డి. ఇయాన్ ఫిట్జ్‌ప్యాట్రిక్ | డేవిడ్ డబ్ల్యు. ఫాక్ |
| | సెంట్రల్ యు.ఎస్.ఎ ప్రాంతం |
| రాన్ బ్లేక్ | జూడీ హెచ్. ఓవెన్స్ |
| | తూర్పు మధ్య యు.ఎస్.ఎ ప్రాంతం |
| డి. జాఫ్రీ కున్సెల్మాన్ | కార్సన్ కాజిల్మాన్ |

| | |
|---|---|
| | *తూర్పు యు.ఎస్.ఎ ప్రాంతం* |
| శామ్యూల్ వాసెల్ | లారీ బోలింగర్ |
| | *యురేషియా ప్రాంతం* |
| సంజయ్ గవాలి | డేవిడ్ డే |
| డేవిడ్ మోంట్‌గోమేరీ | వినయ్ గవాలి |
| మేరీ షార్ | క్రిస్టోఫ్ నిక్ |
| | *మెసోఅమెరికా ప్రాంతం* |
| ఎలియాస్ బెటాన్జోస్ | కార్మెన్ ఎల్. చెకో డి అకోస్టా |
| వల్లియెర్ పియరీ | అబ్రహం ఫెర్నాండెజ్ గామెజ్ |
| ఆంటోనీ సెయింట్ లూయిస్ | ప్లినియో ఇ. ఉరిజార్ గార్సియా |
| | *ఉత్తర మధ్య యు.ఎస్.ఎ ప్రాంతం* |
| జిమ్ బాండ్ | లారీ మెక్ఇన్టైర్ |
| | *వాయువ్య యు.ఎస్.ఎ ప్రాంతం* |
| రాండాల్ జె. క్రాకర్ | జోయెల్ కె. పియర్సాల్ |
| | *దక్షిణ అమెరికా ప్రాంతం* |
| అడాల్బెర్టో హెర్రెర క్యూలో | గాల్దినా అరైస్ |
| ఫెర్నాండో ఒలివెరా | జాకబ్ రివెరా మదీనా |
| అమాడే టీక్సీరా | ఎమెర్సన్ నాటాల్ |
| | *దక్షిణ మధ్య యు.ఎస్.ఎ ప్రాంతం* |
| టెర్రీ సి. రోలాండ్ | చెరిల్ క్రౌచ్ |
| | *ఆగ్నేయ యు.ఎస్.ఎ ప్రాంతం* |
| లారీ డి. డెన్నిస్ | మైఖేల్ టి. జాన్సన్ |
| డ్వైట్ ఎం. గుంటర్ II | డెన్నిస్ మూర్ |
| | *నైరుతి యు.ఎస్.ఎ ప్రాంతం* |
| రాన్ బెనిఫీల్ | డేనియల్ స్పైట్ |

**విద్య**

| | |
|---|---|
| జాన్ బౌలింగ్ | బాబ్ బ్రోవర్ |

**నజరేన్ మిషన్స్ ఇంటర్నేషనల్**
**ఫిలిప్ వెదరిల్**
**నజరేన్ యూత్ ఇంటర్నేషనల్**
**అడియల్ టీక్సీరా**
**సండే స్కూల్, డిసైపుల్ షిప్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్**
**మిలోన్ పట్వారీ**

## 902. జనరల్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్

హన్స్–గుంటర్ మోహ్న్, చైర్‌పర్సన్
డి. ఇయాన్ ఫిట్జ్‌ప్యాట్రిక్
బ్రియాన్ పావెల్
జనైన్ మెట్‌కాల్ఫ్, కార్యదర్శి
డోనా విల్సన్

## 903. గ్లోబల్ కౌన్సిల్ ఆఫ్ నజరేన్ యూత్ ఇంటర్నేషనల్

గ్యారీ హార్ట్కే, నజరేన్ యూత్ ఇంటర్నేషనల్ డైరెక్టర్
అడియల్ టీక్సీరా, కౌన్సిల్ చైర్
రోనాల్డ్ మిల్లెర్, ఆఫ్రికా
జనరీ సుయత్ డి గోడోయ్, ఆసియా–పసిఫిక్
డియెగో లోపెజ్, యురేషియా
మిల్టన్ గే, మెసోఅమెరికా
క్రిస్టియానో మాల్టా, దక్షిణ అమెరికా
జస్టిన్ పికార్డ్, యు.ఎస్.ఎ / కెనడా

## 904. గ్లోబల్ కౌన్సిల్ ఆఫ్ నజరేన్ మిషన్స్ ఇంటర్నేషనల్

లోలా బ్రికీ, గ్లోబల్ డైరెక్టర్
ఫిలిప్ వెదరిల్, అధ్యక్షుడు
డేవిడ్ డి కోకర్, ఆఫ్రికా ప్రాంతం
పౌలిన్ షెప్పర్డ్, ఆసియా–పసిఫిక్ ప్రాంతం
పెన్నీ యురే, కెనడా ప్రాంతం
కార్లా లోవెట్, సెంట్రల్ యుఎస్ఎ రీజియన్
కాథీ పెల్లీ, ఈస్ట్ సెంట్రల్ యుఎస్ఎ రీజియన్
షారన్ కెస్లర్, తూర్పు యుఎస్ఎ ప్రాంతం

కాథీ టారెంట్, యురేషియా ప్రాంతం
బ్లాంకా కాంపోస్, మీసోఅమెరికా ప్రాంతం
రోండా రోడెస్, నార్త్ సెంట్రల్ యుఎస్ఎ రీజియన్
డెబ్రా వోల్కర్, వాయువ్య యుఎస్ఎ ప్రాంతం
ఆంటోనియో కార్లోస్, దక్షిణ అమెరికా ప్రాంతం
మేరీ రానియన్, సౌత్ సెంట్రల్ యుఎస్ఎ రీజియన్
తెరెసా హాడ్జ్, ఆగ్నేయ యుఎస్ఎ ప్రాంతం
మార్తా లండ్క్విస్ట్, నైరుతి యుఎస్ఎ ప్రాంతం
వెర్న్ వార్డ్, గ్లోబల్ మిషన్ డైరెక్టర్
అధికార పరిధిలో జనరల్ సూపరింటెండెంట్ (సలహాదారు)

## 905. ఉన్నత విద్య యొక్క నజరేన్ సంస్థలు గ్లోబల్ నజరేన్ విద్య సహవ్యవస్థ

***ఆఫ్రికా ప్రాంతం***

ఆఫ్రికా నజరేన్ విశ్వవిద్యాలయం
నైరోబి, కెన్యా – తూర్పు ఆఫ్రికాకు సేవలు అందిస్తోంది
తూర్పు ఆఫ్రికా నజరేన్ బైబిల్ కాలేజ్
నైరోబి, కెన్యా — తూర్పు ప్రాంతానికి సేవలు అందిస్తోంది
నజరేన్ థియోలాజికల్ కాలేజీ
హనీద్యూ, దక్షిణాఫ్రికా — దక్షిణ ప్రాంతానికి సేవలు అందిస్తోంది
నజరేన్ థియోలాజికల్ కాలేజ్ ఆఫ్ సెంట్రల్ ఆఫ్రికా
మాలావి, మధ్య ఆఫ్రికా — దక్షిణ ప్రాంతానికి సేవలు అందిస్తోంది
నజరేన్ థియోలాజికల్ ఇన్స్టిట్యూట్
మధ్య, పశ్చిమ ప్రాంతాలకు సేవలు అందిస్తోంది
సెమినారియో నజారెనో డి కాబో వెర్డే
శాంటియాగో, కేప్ వెర్డే
సెమినారియో నజరేనో ఎమ్ మొనాంబిక్
మాపుటో, మొజాంబిక్ – సోఫోన్ ప్రాంతానికి సేవలు అందిస్తుంది
దక్షిణ ఆఫ్రికా నజరేన్ విశ్వవిద్యాలయం
మంజిని, స్వాజిలాండ్ – దక్షిణ ఆఫ్రికాకు సేవలు అందిస్తోంది

### *ఆసియా-పసిఫిక్ ప్రాంతం*

ఆసియా–పసిఫిక్ నజరేన్ థియోలాజికల్ సెమినరీ
రిజాల్, ఫిలిప్పీన్స్
ఇండోనేషియా నజరేన్ థియోలాజికల్ కాలేజీ
యోగ్యకర్త, ఇండోనేషియా
జపాన్ నజరేన్ థియోలాజికల్ సెమినరీ
టోక్యో, జపాన్
కొరియా నజరేన్ విశ్వవిద్యాలయం
చోంగ్ నామ్, కొరియా
మెలనేషియా నజరేన్ బైబిల్ కళాశాల
మౌంట్ హగెన్, పాపువా న్యూ గినియా
మెలనేషియా నజరేన్ టీచర్స్ కాలేజీ
మౌంట్ హగెన్, పాపువా న్యూ గినియా
నజరేన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్
మౌంట్ హగెన్, పాపువా న్యూ గినియా
నజరేన్ థియోలాజికల్ కాలేజీ
థోర్న్‌ల్యాండ్స్, క్వీన్స్లాండ్, ఆస్ట్రేలియా
ఫిలిప్పీన్ నజరేన్ బైబిల్ కళాశాల
బాగ్యుయో సిటీ, ఫిలిప్పీన్స్
దక్షిణ పసిఫిక్ నజరేన్ థియోలాజికల్ కళాశాల
సువా, ఫిజీ
ఆగ్నేయాసియా నజరేన్ బైబిల్ కళాశాల
బ్యాంకాక్, థాయిలాండ్
తైవాన్ నజరేన్ థియోలాజికల్ కాలేజీ
పీటౌ, తైవాన్
విస్సాన్ నజరేన్ బైబిల్ కళాశాల
సిబూ సిటీ, ఫిలిప్పీన్స్

### *యురేషియా ప్రాంతం*

తూర్పు మధ్యధరా నజరేన్ బైబిల్ కళాశాల

కరాక్, జోర్డాన్ – తూర్పు మధ్యధరాకు సేవలు అందిస్తోంది
యూరోపియన్ నజరేన్ కళాశాల
యూరప్, యురేషియా ప్రాంతాలకు సేవలు అందిస్తోంది
నజరేన్ నర్సుల శిక్షణ కళాశాల
వాషిమ్, మహారాష్ట్ర, ఇండియా
నజరేన్ థియోలాజికల్ కాలేజ్ మాంచెస్టర్
మాంచెస్టర్, ఇంగ్లాండ్
దక్షిణ ఆసియా నజరేన్ బైబిల్ కళాశాల
బెంగళూరు, భారతదేశం — భారతదేశం, దక్షిణ ఆసియాకు సేవలు అందిస్తోంది

**మెసోఅమెరికా ప్రాంతం**

కరేబియన్ నజరేన్ కళాశాల
శాంటా క్రజ్, ట్రినిడాడ్ – ఇంగ్లీష్, డచ్, ఫ్రెంచ్ యాంటిలిస్‌లకు సేవలు అందిస్తోంది
ఇన్స్టిట్యూటో బాబ్లికో నజారెనో
కోబన్, ఆల్టా వెరాపాజ్, గ్వాటెమాల – ఉత్తర గ్వాటెమాలలో సేవలు అందిస్తోంది
సెమినైర్ థియోలాజిక్ నజరేన్ డి హైతీ
పెషన్-విల్లే, హైతీ – హైతీ దేశానికి సేవలు అందిస్తోంది
సెమినారియో నజారెనో డి లాస్ అమెరికాస్
శాన్ జోస్, కోస్టా రికా – లాటిన్ అమెరికా, మధ్య ప్రాంతాలకు సేవలు అందిస్తోంది
సెమినారియో నజరేనో డొమినికానో
శాంటో డొమింగో, డొమినికన్ రిపబ్లిక్ – డొమినికన్ రిపబ్లిక్ దేశానికి సేవలు అందిస్తోంది
సెమినారియో నజరెనో మెక్సికో
మెక్సికో సిటీ డి.ఎఫ్., మెక్సికో ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు సేవలు అందిస్తోంది
సెమినారియో టియోలాగికో నజరెనో

గ్వాటెమాల సిటీ, గ్వాటెమాల – సెంట్రల్ అమెరికా ప్రాంతానికి సేవలు అందిస్తోంది
సెమినారియో టియోలాగికో నజారెనో క్యూబానో
లా లిసా, లా హబానా, క్యూబా – క్యూబా దేశానికి సేవలు అందిస్తోంది

### *దక్షిణ అమెరికా ప్రాంతం*

ఫకుల్డేడ్ నజరేనా డో బ్రసిల్
సావో పాలో, బ్రెజిల్ – బ్రెజిల్ దేశానికి సేవలు అందిస్తోంది
సెమినారియో బాబ్లికో నజరెనో చిలీ
శాంటియాగో, చిలీ – చిలీ దేశానికి సేవలు అందిస్తోంది
సెమినారియో నజరేనో బొలివియానో
లా పాజ్, బొలీవియా – బొలీవియా దేశానికి సేవలు అందిస్తోంది
సెమినారియో టియోలాగికో నజరేనో డెల్ కోనో సుర్
బ్యూనస్ ఎయిర్స్, అర్జెంటీనా — దక్షిణ కోన్ ప్రాంతానికి సేవలు అందిస్తోంది
సెమినారియో టియోలాగికో నజరేనో డెల్ పెరే
చిక్లాయో, పెరూ – పెరూ దేశానికి సేవలు అందిస్తోంది
సెమినారియో టియోలాగికో నజరేనో డో బ్రసిల్
సావో పాలో, బ్రెజిల్ – బ్రెజిల్ దేశానికి సేవలు అందిస్తోంది
సెమినారియో టియోలాగికో నజరేనో సుడామెరికానో
క్విటో, ఈక్వెడార్ — ఉత్తర ఆండియన్ ఫీల్డ్‌కు సేవలు అందిస్తోంది

### *యు.ఎస్.ఎ/కెనడా ప్రాంతం*

అంబ్రోస్ విశ్వవిద్యాలయ కళాశాల
కాల్గరీ, అల్బెర్టా, కెనడా
తూర్పు నజరేన్ కళాశాల
క్విన్సీ, మసాచుసెట్స్, యు.ఎస్.ఎ
మిడ్అమెరికా నజరేన్ విశ్వవిద్యాలయం
ఒలాతే, కాన్సాస్, యు.ఎస్.ఎ
మౌంట్ వెర్నాన్ నజారేన్ విశ్వవిద్యాలయం
మౌంట్ వెర్నాన్, ఒహియో, యు.ఎస్.ఎ

నజరేన్ బైబిల్ కళాశాల
లెనెక్సా, కాన్సాస్, యు.ఎస్.ఎ
నజరేన్ థియోలాజికల్ సెమినరీ
కాన్సాస్ సిటీ, మిస్సోరీ, యు.ఎస్.ఎ
వాయువ్య నజరేన్ విశ్వవిద్యాలయం
నాంపా, ఇడాహో, యు.ఎస్.ఎ
ఆలివెట్ నజరేన్ విశ్వవిద్యాలయం
బోర్బోన్నైస్, ఇల్లినాయిస్, యు.ఎస్.ఎ
పాయింట్ లోమా నజరేన్ విశ్వవిద్యాలయం
శాన్ డియాగో, కాలిఫోర్నియా, యు.ఎస్.ఎ
దక్షిణ నజరేన్ విశ్వవిద్యాలయం
బెథానీ, ఓక్లహోమా, యు.ఎస్.ఎ
ట్రెవెక్కా నజరేన్ విశ్వవిద్యాలయం
నాష్విల్లె, టేనస్సీ, యు.ఎస్.ఎ

## III పరిపాలనా సంబంధ విధానాలు

**906. వార్షికాలు:** సంఘం జనరల్ బోర్డ్, సంస్థలు వార్షిక స్వీకర్త మరణం ద్వారా అది వారి చట్టబద్ధ ఆస్తిగా మారే వరకు వార్షిక బహుమతులు ఉపయోగించకుండా నిషేధించబడ్డాయి. ఇటువంటి బహుమతులు సాధారణంగా దేశ న్యాయస్థానాలు ద్వారా ట్రస్ట్ నిధులుగా అంగీకరించబడేలా నిధులలో జాగ్రత్తగా పెట్టుబడి పెట్టాలి. (2017)

**907. ఋణం**. రుణాలను కొట్టి వేసే ఉద్దేశం కోసం ఏ సంస్థ అయినా ధార్మిక వాగ్దానాలను సమానాంతరం చెయ్యదు. (2017)

## 908. బైబిల్ సొసైటీలు.

### 1. ఆమోదించబడిన బైబిల్ సొసైటీలు

చర్చ్ ఆఫ్ ద నజరేన్ బైబిలు గ్రంథాన్ని దేవుని లిఖిత పూర్వక ప్రత్యక్షతగా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుంది, ప్రభువైన యేసుక్రీస్తుకు నూతన అనుచరులను గెలవడానికి ఇది

ప్రాథమిక మాధ్యమం అని మేము విశ్వసిస్తున్నాము. లేఖనాల విషయంలో అధికమైన ప్రతుల అవసరత పెరుగుతున్నందున, ఇది తీర్మానించబడింది.

మొదట, జనరల్ అసెంబ్లీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న యునైటెడ్ బైబిల్ సొసైటీల పరిచర్యకు హృదయపూర్వక ఆమోదాన్నీ, సానుభూతినీ తెలియజేస్తుంది.

రెండవది, ప్రపంచ వ్యాపిత బైబిల్ ఆదివారం పాటించడాన్ని మేము ఆమోదిస్తున్నాము, ఈ రోజున క్రైస్తవ ప్రజల జీవితాలలో లేఖనాలు ప్రాముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించవలసి ఉన్నదని వారి గమనాన్ని ఈ దినం నడిపిస్తుంది.

## 2. బైబిల్ సొసైటీల కోసం కానుకలు

ద చర్చ్ ఆఫ్ నజరేన్ సంఘం ప్రతి సంవత్సరం డిసెంబర్ రెండవ ఆదివారం ఈ ముఖ్యమైన విషయాన్ని బోధించడానికీ, ప్రతి దేశంలో ఉన్న బైబిల్ సొసైటీకి కానుకలు తీసుకోవడానికి నిర్దేశించింది. ఎన్నుకోబడిన బైబిల్ సొసైటీ ప్రపంచ వ్యాపిత సమైక్య బైబిల్ సొసైటీల సహవాసంలో సభ్యులుగా ఉంటుంది (సహసభ్యులు లేక సంపూర్ణ సభ్యులు). సభ్య సొసైటీ హాజరుకాని పక్షంలో జిల్లా నియమించిన ఇతర బైబిల్ సొసైటీ సభ్యునిగా ఉంటుంది, మన సంఘాలన్నీ అటువంటి అర్పణలో పాల్గొనడానికి ప్రత్యేక ప్రయత్నం చేయాలి. అన్ని సంఘాలు తమ జిల్లా కార్యాలయాన్ని వారి దేశ బైబిల్ సొసైటీలకు కానుకలను పంపించడంలోని సూచనల కోసం సంప్రదించాలి (2017) అని తీర్మానించబడింది.

**909. మాన్యువల్ సంకలనం తీర్మానం**. మాన్యువల్‌లో మార్పులకు సంబంధించి ఇరవై తొమ్మిదవ సర్వసభ్య అసెంబ్లీ ఆచరణ నమోదు గ్రంథంలో కనిపించే వాక్యాలకు విరుద్ధమైన ప్రకటనలను సమన్వయం చేయడానికి బోర్డ్ ఆఫ్ జనరల్ సూపరింటెండెంట్లు మాన్యువల్ సంకలన కమిటీని నియమించి దానికి అధికారం ఇస్తారు. అర్థాన్ని మార్పు చెయ్యకుండా భాషను మార్పు చెయ్యడానికీ, ప్రస్తుత మాన్యువల్ భాగంలో ఇటువంటి సంపాదకీయ మార్పులు చేయడానికీ, అర్థాన్ని మార్పు చెయ్యకుండా భాషను సరిచేయ్యడానికి కొత్తగా స్వీకరించిన సమాచరంలో సంపాదకీయ మార్పులు చెయ్యడానికి ఈ కమిటీకి అధికారం ఇవ్వడానికి తీర్మానం జరిగింది.

మాన్యువల్ ఎడిటింగ్ కమిటీకి ఇరవై తొమ్మిదవ సర్వసభ్య సమావేశం అనుసరించే ఏవైనా చర్యలకు అనుగుణంగా మాన్యువల్ యొక్క పేరాగ్రాఫ్‌లూ, విభాగాలూ, ఇతర విభాగాల సంఖ్యను సవరించడానికీ, గందరగోళ పరచే పదాలు

లేదా వ్యక్తీకరణల స్థానంలో అర్థం కాగల పదాలు, వ్యక్తీకరణలు ప్రత్యామ్నాయంగా మార్చడానికీ అధికారం ఉంది. అంతే కాకుండా ఇరవై తొమ్మిదవ సర్వసభ్య సమావేశం ఆమోదించిన ఏదైనా చర్యలకు అనుగుణంగా సూచికను సిద్ధం చేయడం కూడా వారి బాధ్యత అని తీర్మానం చెయ్యడం అయ్యింది.

మాన్యువల్ అన్ని అనువాదాలను పర్యవేక్షించడం మాన్యువల్ సంకలనం కమిటీ బాధ్యత తీర్మానించబడింది. పరిష్కరించబడింది. (2017)

**910. మాన్యువల్ అనుబంధం సమీక్ష**. అనుబంధంలోని III, IV విభాగాలలో (పేరాలు 906–933) మిగిలిన ఏ అంశం అయినా మూడు చాతుర్వార్షికాల కోసం మరొక పరిగణన లేకుండా సూచన కోసం జనరల్ అసెంబ్లీ నియమించిన సరియైన కమిటీకి ఒక తీర్మానంలా రిఫరెన్సు కమిటి అదే పరిగణన కోసం సూచిస్తుంది. (2013)

**911. కమిటీల పదవీకాలం**. ఏదైనా ప్రయోజనం కోసం ఏర్పాటు చెయ్యబడిన ప్రత్యేక కమిటీ, మరొక విధంగా పేర్కొనకపోతే, అది తదుపరి జనరల్ అసెంబ్లీ వద్ద నిలిచిపోతుంది. (2017)

**912. జనరల్ అసెంబ్లీ పని**
(2017 జనరల్ అసెంబ్లీ నియమాల శాసనం నుండి)

## తీర్మానాలు, దరఖాస్తులు

**నియమం 14. సాధారణ సమావేశానికి తీర్మానాలను సమర్పించడం**. జిల్లా అసెంబ్లీ చేత ఆమోదించబడిన కమిటీ, ప్రాంతీయ మండలి, జనరల్ బోర్డ్ లేదా దాని గుర్తింపు పొందిన విభాగాలు, అధికారిక బోర్డులు లేదా సాధారణ సంఘ విచారణ సంఘాలు, గ్లోబల్ ఎన్.ఎమ్.ఐ కన్వెన్షన్, గ్లోబల్ ఎన్.వై.ఐ కన్వెన్షన్ లేదా జనరల్ యొక్క ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు జనరల్ అసెంబ్లీ పరిశీలనల కోసం కింది నిబంధనలకు అనుగుణంగా తీర్మానాలనూ, దరఖాస్తులనూ ప్రవేశపెట్టవచ్చు.

A. తీర్మానాలు, దరఖాస్తులు ప్రధాన కార్యదర్శి చేత పూర్తి చెయ్యబడిన అధికారిక పత్రంలో ముద్రించబడతాయి లేదా టైపు చేయబడతాయి.

B. సమర్పించిన ప్రతి తీర్మానం లేదా దరఖాస్తులో విషయం, ప్రవేశపెట్టిన ప్రతినిధుల పేరు, దానిని ప్రవేశపెడుతున్న గుంపు పేరులు ఉంటాయి.

C. చర్య జరిగించాలని చేసిన తీర్మానాలన్నిటిలో దానికి అయ్యే ఖర్చులలో ఆ పని పూర్తి చెయ్యడంలో అంచనా వ్యయాన్ని పొందుపరచాలి.

D. సంఘ మాన్యువల్‌లో మార్పుల కోసం తీర్మానాలు తప్పనిసరిగా వ్రాతపూర్వకంగా సమర్పించబడాలి, మార్పుచెయ్యబడవలసిన మాన్యువల్ పేరాగ్రాపులు, విభాగాలు, పాఠం భాగాల వివరం ఇవ్వాలి.

E. అసెంబ్లీ సమావేశానికి ముందు డిసెంబర్ 01 లోపు వాటిని సంఖ్యలో చేర్చడానికి ప్రధాన కార్యదర్శికి సమర్పించాలి. నియమం 24, మాన్యువల్ 305.1 ప్రకారం సూచన కోసం రిఫరెన్స్ కమిటీకి పంపాలి.

F. మాన్యువల్ లో లేని తీర్మానాలు ఖచ్చితంగా దానికి సంబంధించిన చట్టాన్ని రూపొందించే బాధ్యత తీసుకొనే సంస్థ పేరును సూచించాలి.

**నియమం 15.** ఆలస్య సూచన కోసం తీర్మానాలు, దరఖాస్తులు. తీర్మానాలు, దరఖాస్తులు, ఇతర అంశాలను జూన్ 01 లోపు శాసన కమిటీకి సూచించడం కోసం ప్రధాన కార్యదర్శికి సమర్పించవచ్చు. జనరల్ అసెంబ్లీ సమావేశానికి ముందే సమావేశమయ్యే గ్లోబల్ కన్వెన్షన్ నుండి తీర్మానాలు పరిశీలన కోసం పొందుపరచబడతాయి.

**నియమం 16.** మాన్యువల్ మార్పులు. జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాలు ఇతర మాన్యువల్ నిబంధనలతో సమన్వయపరచడానికి మాన్యువల్ సంకలన కమిటీకి సమర్పించబడతాయి.

**913.** చారిత్రాత్మక స్థలాలు, మైలురాళ్ళు. జిల్లా మరియు ప్రాంతీయ అసెంబ్లీలు సమావేశాలు చారిత్రాత్మక ప్రాముఖ్యత గల ప్రదేశాలను తమ సరిహద్దుల్లోని చారిత్రక ప్రదేశాలుగా పేర్కొనవచ్చు. ఒక చారిత్రక ప్రదేశంగా గుర్తించబడటానికి ముందు ఒక ప్రదేశం చారిత్రాత్మక ప్రాముఖ్యతను సాధించిన తర్వాత కనీసం 50 సంవత్సరాలు గడిచిపోవాలి. ఒక చారిత్రక ప్రదేశం నిర్దేశించబడడానికి దానికి అసలు భవనాలు లేదా నిర్మాణాలను కలిగి యుండనవసరం లేదు. అసెంబ్లీ కార్యదర్శి కొత్తగా నియమించబడిన చారిత్రక స్థలాలను గురించి ప్రధాన కార్యదర్శికి నివేదిస్తాడు, దాని విషయంలో జరిగిన చర్యలను గురించీ, ఆ ప్రదేశం సమాచారం గురించీ, దాని ప్రాముఖ్యతను నివేదిస్తారు. జిల్లా, ప్రాంతీయ సమావేశాలు సంఘ శాఖాపరమైన గుర్తింపు ఉన్న స్థలాలను చారిత్రాత్మక మైలు రాళ్ళుగా పరిగణించాలని జనరల్ అసెంబ్లీని అడగవచ్చు. నామ నిర్దేశనాలు (నామినేషన్) గతంలో

నియమించబడిన చారిత్రక ప్రదేశాలకు పరిమితం చేయబడ్డాయి. జనరల్ సూపరింటెండెంట్లు లేదా నామినేషన్లను పరీక్షించడం కోసం నియమించిన కమిటీ జనరల్ అసెంబ్లీ పరిశీలన పొందే ముందు నామినేషన్‌తో అంగీకరించాలి.

ప్రధాన కార్యదర్శి చారిత్రక ప్రదేశాలు, మైలురాళ్లకు సంబంధించి రిజిస్టర్‌ను కొనసాగించాలి, వాటిని తగిన విధంగా ప్రచారం చేయాలి (పేరా 327.2). (2009)

## IV. ప్రస్తుత నైతిక, సామాజిక సమస్యలు

**914. ఇంద్రియ విరాళం**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ వ్యక్తిగతంగా అభ్యంతరం చెప్పని తన సభ్యులు శరీర అవయవ దానాలను జీవన వీలునామా, ట్రస్టుల ద్వారా ఇవ్వడానికి ప్రోత్సహిస్తుంది.

అంతేకాకుండా, అవయవాలను స్వీకరించడానికి అర్హత ఉన్నవారికి నైతికంగానూ, నిర్దిష్టజాతికి సంబంధించినదిగానూ పంపిణీ చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. (2013)

**915. వివక్ష**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ అన్ని జాతుల ప్రజల పట్ల క్రైస్తవ కరుణలోని చారిత్రాత్మక స్థానాన్ని పునరుద్ఘాటిస్తుంది. దేవుడు మనుష్యులందరి సృష్టికర్త అని మేము విశ్వసిస్తున్నాము. ఒకే రక్తం కలిగిన వారుగా మనుష్యులందరూ సృష్టించబడ్డారు.

జాతి, రంగు, లింగం, లేదా మతం అనే తేడా లేకుండా ప్రతి వ్యక్తికి చట్టం ముందు సమానత్వం ఉండాలని మేము విశ్వసిస్తున్నాము. దీనిలో ఓటు హక్కు, ఒకని సామర్థ్యం మేరకు అన్ని విద్యావకాశాలకూ, అన్ని ప్రజా సౌకర్యాలకూ, సమాన అవకాశాలకూ సమాన సౌలభ్యం ఉండాలి. ఏదైనా ఉద్యోగం లేదా ఆర్థిక విచక్షత నుండి జీవనోపాధి సంపాదించుకోడానికి సమాన అవకాశం ఉండాలి అని మేము విశ్వసిస్తున్నాము.

జాతిపర అవగాహన, సామరస్యాన్ని ప్రోత్సహించే విద్యా కార్యక్రమాలను కొనసాగించాలనీ, వాటిని బలోపేతం చేయాలని ప్రతిచోటా మా సంఘాలను మేము బతిమాలుచున్నాము. హెబ్రీయులు 12:14 వచనంలోని లేఖనాత్మక ఉపదేశము మన ప్రజల చర్యలకు మార్గనిర్దేశం చేయాలని కూడా మేము భావిస్తున్నాము. చర్చ్ ఆఫ్ ద నజరేన్ లోని ప్రతీ సభ్యుడు ఇతరుల పట్ల వారి వ్యక్తిగత వైఖరులనూ, చర్యలనూ వినయంగా పరీక్ష చేసుకోవాలని మేము కోరుతున్నాము, సంఘ జీవితంలోనూ, సమాజ జీవితంలోనూ ప్రతిఒక్కరూ పూర్తిగా పాల్గొనాలనే లక్ష్యాన్ని

సాధించడం మొదటి అడుగుగా గుర్తించాలని చెపుతున్నాము. సరియైన జీవితానికి హృదయంలోనూ, జీవితంలోనూ పరిశుద్ధత ఆధారం అనే మా నమ్మకాన్ని నొక్కి చెపుతున్నాము. ప్రభువైన యేసుక్రీస్తుకు సంపూర్ణంగా సమర్పించుకోవడం ద్వారా జాతిపర గుంపులు, వ్యక్తుల మధ్య క్రైస్తవ దాతృత్వం కలుగుతుందని మేము మేము విశ్వసిస్తున్నాము నిజమైన క్రైస్తవ సారాంశంలో ఒకరు తన పూర్ణ హృదయంతోనూ, ఆత్మతోనూ, మనసుతోనూ, బలంతోనూ దేవుని ప్రేమించడమూ, తనను వలే తన పొరుగువానిని ప్రేమించడమూ ఉంటుంది.

అందువల్ల, మేము జాతిపరమైనా, మరియు జాతి ఉదాసీనత, మినహాయింపు, అణచివేత లేదా అణచివేతను దేవునికి మరియు మన తోటి మానవులకు వ్యతిరేకంగా చేసిన తీవ్రమైన పాపంగా త్యజించాము. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి రకమైన జాత్యహంకార వారసత్వాన్ని మేము విలపిస్తున్నాము మరియు పశ్చాత్తాపం, సయోధ్య మరియు బైబిల్ న్యాయం ద్వారా ఆ వారసత్వాన్ని ఎదుర్కోవటానికి ప్రయత్నిస్తాము. గత మరియు ప్రస్తుత జాత్యహంకార పాపానికి మనం బహిరంగంగా లేదా రహస్యంగా సహకరించిన ప్రతి ప్రవర్తనకు పశ్చాత్తాపం చెందడానికి మేము ప్రయత్నిస్తాము; ఒప్పుకోలు, విలాపాలలో మేము క్షమాపణ, సయోధ్య కోసం ప్రయత్నిస్తాము.

అంతేకాకుండా, జాతిపరమైన, తెగల గుంపులకు సంబందించిన వివక్షత, బహిష్కరణ, బానిసత్వం లేక అణచివేతలకు చెందిన ఎటువంటి రూపం అయినా దెవునికీ, తోటి మానవునికీ వ్యతిరేకమైన భయంకర పాపం అనీ అటువంటి వాటిని విడిచిపెడుతున్నాము. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి రకమైన జాత్యహంకార వారసత్వాన్ని గురించి మేము విలపిస్తున్నాము. పశ్చాత్తాపం, సమాధాన పరచడం, బైబిల్ న్యాయం ద్వారా ఆ వారసత్వాన్ని ఎదుర్కోవటానికి చూస్తున్నాము. గతంలోనూ, ప్రస్తుతంలోనూ జాత్యహంకార పాపానికి మనం బహిరంగంగా గానీ, లేదా రహస్యంగా గానీ సహకరించిన ప్రతీ ప్రవర్తనను గురించి పశ్చాత్తాపపడటానికి వెదకుతున్నాము.

అంతేకాకుండా, జాతిపరమైన, తెగల సంబంధమైన అవమానం, అణచివేతకు కారణమైన వ్యక్తిగత, సంస్థాగత, నిర్మాణాత్మక పక్షపాతాలను అధిగమించడానికీ, దానికి వ్యతిరేకంగా నిలబడటానికి మానవ పోరాటం తప్పించి సయోధ్య లేదని మేము గుర్తిస్తున్నాము. పక్షపాత చర్యలనూ, ముందుగా కలిగి యున్న అభిప్రాయాల నిర్మాణాలను గుర్తించడానికీ, వాటిని తొలగించడానికీ, క్షమాపణ, సమాధాన

పరచడం కోసమైన సందర్భాలను అందించడానికీ, అట్టడుగున ఉన్నవారిని సాధికారత సాధించడానికి చర్యలు తీసుకోవాలని మేము ప్రతిచోటా నజరేనులకు పిలుపు ఇస్తున్నాము. (2017)

**916. నిస్సహాయుల దుర్వినియోగం**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ ఏ వయస్సు లేదా లింగానికి చెందిన ఏ వ్యక్తినైనా దుర్వినియోగం చేయడాన్ని ద్వేషిస్తుంది. దాని ప్రచురణల ద్వారానూ, సరియైన విద్యా సమాచారాన్ని అందించడం ద్వారానూ ప్రజలు అవగాహన పెంచుకోవాలని పిలుపునిస్తుంది.

చర్చ్ ఆఫ్ ద నజరేన్ సంఘం తన అధికారం క్రింద పనిచేసే వారందరూ లైంగిక దుష్ప్రవర్తన, నిస్సహాయుల దుర్వినియోగంలనుండి నిషేధించబడ్డారని తన చారిత్రాత్మక విధానాన్ని పునరుద్ఘాటిస్తుంది. ప్రజలను నమ్మకం లేదా అధికారం ఉన్న స్థానాల్లో ఉంచినప్పుడు, సాధారణంగా గత ప్రవర్తన భవిష్యత్ ప్రవర్తనకు నమ్మకమైన సూచిక అని చర్చ్ ఆఫ్ ద నజరేన్ భావిస్తుంది. గతంలో నమ్మకం, అధికారం స్థానాల్లో లైంగిక దుష్ప్రవర్తన లేదా నిస్సహాయుల విషయంలో దుర్వినియోగానికి పాల్పడిన వారి విషయంలో భవిష్యత్తు తప్పుడు ప్రవర్తన విషయంలో తగిన చర్యలు తీసుకోనకపోతే చర్చ్ ఆఫ్ ద నజరేన్ వారినుండి అధికార స్థానాలను తొలగిస్తుంది. అపరాధం చేసిన వ్యక్తి ద్వారా పశ్చాత్తాపపు వ్యక్తీకరణ భవిష్యత్ తప్పుడు ప్రవర్తనకు అవకాశం ఉందనే భావనను అధిగమించడానికి సరిపోదు, తప్పుడు దుష్ప్రవర్తన పునరావృతం కాదనే సూచన కొరకై పశ్చాత్తాపం వ్యక్తీకరణలతో పాటు తగినంత సమయం వరకు ప్రవర్తనా మార్పును గమనించి నిర్ధారించవచ్చును. (2009)

**917. పేదల విషయంలో బాధ్యత**. ఈ ప్రపంచంలోని పేదలతో ప్రత్యేక సంబంధం కలిగి ఉండాలని యేసు తన శిష్యులను ఆజ్ఞాపించాడని చర్చ్ ఆఫ్ ద నజరేన్ విశ్వసిస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తు సంఘం మొదట, తనను తాను సరళంగానూ, సంపద, దుబారాకు ప్రాధాన్యత ఇవ్వనిదిగానూ ఉండాలి. రెండవది, పేదల సంరక్షణ, ఆహారం, దుస్తులు, ఆశ్రయం కోసం తనను తాను సమర్పించుకోవాలి. బైబిల్ అంతటా, ప్రభువైన యేసు జీవితం, ఆయన మాదిరి అంతటిలోనూ దేవుడు పేదలు, అణచివేతకు గురైనవారు, సమాజంలో తమ కోసం మాట్లాడుకోలేని వారితో ఐక్యపరచుకొంటూ వారికి సహాయం చేసాడు. అదే విధంగా, మనం కూడా, పేదలతో ఐక్యపరచుకోడానికీ, సౌఖ్యమైన స్థానాలలోనుండి సహాయాన్ని వారికి ఇవ్వడంలో

వారితో సంఘీభావంలోకి ప్రవేశించడానికి మనం పిలువబడ్డాము. పేదలకు మనం చేసే దయగల పరిచర్యలో దానధర్మాలు, పేదలకు అవకాశాలు కల్పించడం, సమానత్వం, పేదలకు న్యాయం అందించే పోరాటం ఉన్నాయి. ప్రేమ ద్వారా పనిచేసే విశ్వాసాన్ని కోరుకునే ప్రతి విశ్వాసి జీవితంలో పేదల విషయంలో క్రైస్తవ బాధ్యత తప్పనిసరి అని మేము ఇంకా విశ్వసిస్తున్నాము.

చివరగా, క్రైస్తవ పవిత్రతను పరిచర్య నుండి పేదలకు విడదీయరానిదిగా మేము అర్థం చేసుకున్నాము, ఆ పవిత్రత క్రైస్తవుడిని తన వ్యక్తిగత పరిపూర్ణతకు మించి, మరింత న్యాయమైన, సమానంగా ఉండే సమాజం, ప్రపంచాన్ని సృష్టించేలా చేస్తుంది. పవిత్రత, మన ప్రపంచంలోని ప్రజల తీరని ఆర్థిక అవసరాల నుండి విశ్వాసులను దూరం చేయకుండా, అటువంటి అవసరాలను తగ్గించే సేవలో మన మార్గాలను ఉంచడానికీ, ఇతరుల అవసరాలకు అనుగుణంగా మన కోరికలను సర్దుబాటు చేయడానికి మనల్ని ప్రేరేపిస్తుంది. (2013)

(నిర్గమకాండము 23:11; ద్వితీయోపదేశకాండము 15:7; కీర్తనలు 41:1;82:3; సామెతలు 19:17; 21:13; 22:9; యిర్మీయా 22:16; మత్తయి 19:21; లూకా 12:33; అపొస్తలుల కార్యములు 20:35; 2 కొరింథీయులు 9:6; గలతీయులు 2:10)

**918. స్త్రీ పురుషులను కలుపుకొని ఉండే భాష**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ వ్యక్తులను గురించి ప్రస్తావించేటప్పుడు స్త్రీ పురుషులను కలుపుకొని ఉండే భాషను ధృవీకరిస్తుంది, దాని వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రచురణలు, మాన్యువల్, బహిరంగ భాష 501 పేరాలో వ్యక్తీకరించినట్లుగా లింగ సమానత్వానికి ఈ నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. భాషా మార్పులు ఏ లేఖనాత్మక ఉల్లేఖనాలకూ లేదా దేవుని సూచనలకు వర్తించవు. (2009)

**919. సంఘం, మానవ స్వేచ్ఛ**. మన గొప్ప క్రైస్తవ వారసత్వాన్ని అర్థం చేసుకోవాలి, భద్రపరచాలి అనే భారంతో రాజకీయ, మత స్వేచ్ఛ రెండూ మానవజాతి దేవుని సృష్టిగా మానవజాతి హుందాతనం బైబిలు అంశాల మీదా, ఒకరి స్వంత మనస్సాక్షి పవిత్రత మీదా ఆధారపడి ఉన్నాయని మేము జ్ఞాపకం చేస్తున్నాము. ఈ బైబిల్ భావనలకు మద్దతుగా తగిన కార్యకలాపాల్లో పాల్గొనాలనీ, ఈ విలువైన స్వేచ్ఛకు బెదిరింపులకు వ్యతిరేకంగా ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని మేము మా ప్రజలను ప్రోత్సహిస్తున్నాము.

ఈ స్వేచ్ఛలు నిరంతరం ప్రమాదంలో ఉన్నాయి, కాబట్టి ప్రభుత్వ బాధ్యతలు అన్ని స్థాయిలలో ఈ సూత్రాలను విశ్వసిస్తూ, దేవునికీ, తమను ఎన్నుకొన్న ప్రజలకూ మాత్రమే జవాబుదారీగా, ప్రజల విశ్వాసాన్ని కొనసాగించే వారిని ఎన్నుకోవాలని మేము కోరుతున్నాము. అంతేకాకుండా, మత సమూహాలు ప్రత్యేక సహాయాలను కోరుతూ ఈ సూత్రాలపై ఏదైనా దాడులను మేము వ్యతిరేకిస్తాము. రాజకీయ లేదా సామాజిక నిర్బంధాల ద్వారా, అలాంటి స్వేచ్ఛను విషయంలో నిరాకరించబడిన మా సహోదర సహోదరీలకు మేము సంఘీభావం తెలుపుతున్నాము.

ప్రవచనాత్మకంగానూ, నిరంతరం "నీతి ఒక రాజ్యాన్ని హెచ్చిస్తుంది" అని ప్రజలకు గుర్తు చేయడమే సంఘం బాధ్యత అని మేము విశ్వసిస్తున్నాను. (సామెతలు 14:34). (2017)

**920. మానవ స్వేచ్ఛ ధృవీకరణ, ప్రకటన.** అయితే, నజరేనులుగా, మేము పవిత్ర జీవితం, సంపూర్ణత, పునరుద్ధరణ జీవితానికైన దైవిక పిలుపును హత్తుకొంటాము. అక్కడ అన్ని విషయాలూ, మనుష్యులందరూ దేవునితో సమాధానపడతారు. ప్రతిస్పందనగా, పరిశుద్ధాత్మ అట్టడుగున ఉన్నవారికీ, అణచివేతకు గురైనవారికీ, నలిగిపోయినవారికీ, గాయపడినవారికీ స్వేచ్ఛను తీసుకొని వస్తాడు, దేవుని పాలనలో అన్ని విషయాలు పునరుద్ధరించబడే వరకు సరైన అన్యాయాలకు న్యాయం చేస్తుంది, పాపము ద్వారా కలిగే స్వార్థ ప్రభావాన్ని నిలిపివేస్తుంది. మన వెస్లియన్ పవిత్ర వారసత్వం, స్వభావానికి అనుగుణంగా, ఆధునిక బానిసత్వం, చట్టవిరుద్ధమైన లేదా బలవంతపు శ్రమ, మానవులు, శరీరాల అక్రమ రవాణాలు సమకాలీన శాపంగా మేము ఎదుర్కొంటాము.

ఈ ధృవీకరణలకు అనుగుణంగా, ఇంటర్నేషనల్ చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యులూ, సమాజాలు ఈ విధంగా చెయ్యడానికి తీర్మానం చేస్తున్నాము:

1. పవిత్రమైన ప్రజలుగా, న్యాయం కోసం అన్వేషణలో గతంలో జరిగిన అన్యాయాల గురించి పశ్చాత్తాపం చెందడానికీ, మన వర్తమానాన్ని సవరించడానికీ, న్యాయమైన భవిష్యత్తును సృష్టించడానికి పిలువబడ్డామని గుర్తిస్తాము.
2. ఇతరులను హింసించేవారిని పరిగణించడానికి పిలుపు.
3. చట్టవిరుద్ధమైన లేదా బలవంతపు శ్రమ, అవయవాల వ్యాపారం, లైంగిక బానిసత్వంలో చిక్కుకున్నవారి విషయంలో కరుణగల సంరక్షణను

చూపడం. (ఇంకా మనకు తెలియకుండా ఉద్భవిస్తున్న ఇతర అణచివేతలతో పాటు);

4. అణగారినవారి ఆక్రందనలను చురుకుగానూ, వివరంగానూ వినడం.

5. అన్యాయాలను ఖండించండి, అన్యాయానికి కారణాలకు వ్యతిరేకంగా వినయంగా పనిచేయడం

6. స్వేచ్ఛ వైపు కలిసి వెళ్ళడానికి వారిని బందిస్తున్న వాటికి వ్యతిరేకంగా మన సోదరి, సోదరుడితో సంఘీభావంగా వ్యవహరించడం.

7. విముక్తి, పునరుద్ధరణ, స్వస్థత, స్వేచ్ఛలను తీసుకొని వచ్చే దైవిక అభ్యాసాల ద్వారా నిస్సహాయులతో పాటు రావడం. (1 యోహాను 3:8).

మా వెస్లియన్-పవిత్రత క్రైస్తవ వారసత్వంపై నిర్మించబడింది మరియు పవిత్రతకు పిలుపునిచ్చాము, మేము ఈ క్రింది ధృవీకరణలు చేస్తున్నాము:

1. న్యాయం, సయోధ్య, స్వేచ్ఛను వెంబడించడం దేవుని పవిత్రత ప్రజలలో ప్రతిబింబిస్తుందని మేము ధృవీకరిస్తున్నాము. అన్ని రకాల బానిసత్వం, అక్రమ రవాణా మరియు అణచివేతను నిర్మూలించడానికి మరియు ఆశాజనక ప్రత్యామ్నాయాలను అందించే ఉద్దేశపూర్వక నెట్‌వర్క్‌లు, సంభాషణలు, చర్యలలో పాల్గొనడానికి మేము, మా మత వనరులను కట్టుబడి ఉన్నాము.

2. సంఘాలు దేవుని పవిత్ర ప్రేమ యొక్క ప్రేరణకు విశ్వసనీయంగా స్పందించాలని మేము ధృవీకరిస్తున్నాము. ఆర్థిక, రాజకీయ, స్వార్థ, మరియు దుష్ట వ్యవస్థలు మరియు వ్యక్తులచే అణచివేతకు గురైన, ఖైదు చేయబడిన, అక్రమ రవాణా చేయబడిన మరియు దుర్వినియోగం చేయబడిన వారి ఏడుపులను వినే పవిత్ర దేవునికి, ఆలోచన, మాట, దస్తావేజులలో నమ్మకమైన సాక్షులుగా పిలువబడతాము. కరుణతో, న్యాయంతో వినయంగా స్పందించమని దేవుడు మనలను పిలుస్తున్నాడు.

3. న్యాయంగా వ్యవహరించడం అనేది మన తక్షణ పరిసరాలలో ఉన్నవారి పట్ల దయగల సంరక్షణను కలిగి ఉంటుందని, అన్యాయానికి పేరు పెట్టగలదని, దానికి కారణమయ్యే శక్తులను ఖండించమని మేము ధృవీకరిస్తున్నాము. న్యాయంగా వ్యవహరించడం, దయగల ప్రేమ తరచుగా దేవుని ప్రజలను ఆనాటి పాలక శక్తులు, సంస్థానాలతో

విభేదిస్తుంది. దేవుని న్యాయం మమ్మల్ని సమానమైన చికిత్సకు, మరొకరి తేడాలను సహించటానికి లేదా అణగారిన, అణచివేత దారుని బాధ్యతనూ తిప్పికొట్టడానికి మించి పిలుస్తుంది. యేసు ఉదాహరణ ద్వారా, మనం ఒక న్యాయం కోసం పిలువబడతాము, తద్వారా మరొకరి కొరకు మనల్ని మనం వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాము.

4. క్రైస్తవ న్యాయం వ్యక్తిగత, సామూహిక ఒప్పుకోలు, పశ్చాత్తాపం, క్షమాపణ రెండింటికీ లోతైన చర్యల అవసరం అని మేము ధృవీకరిస్తున్నాము.

5. మేము జీవితంలోని అన్ని రంగాలలో న్యాయమైన, ఆశాజనక అభ్యాసాల కోసం వాదించాలని మేము ధృవీకరిస్తున్నాము. క్రీస్తు యొక్క దయగల ఆశను, ప్రజలందరికీ ప్రేమను ప్రతిబింబిస్తూ, అమానవీయ పరిస్థితులను తీసుకువచ్చే పరిస్థితులతో మేము గుర్తించాము. మేము వినని వారి కోసం మాట్లాడుతాము, విముక్తి, పునరుద్ధరణ, వైద్యం, స్వేచ్ఛను తీసుకువచ్చే పద్ధతులను అందించడం ద్వారా బలహీనమైన వారితో పాటు వస్తాము.

6. అణచివేతకు, అన్యాయానికి ఆశాజనక ప్రత్యామ్నాయాన్ని రూపొందించే ప్రజలు కావాలని మేము పిలుస్తున్నామని మేము ధృవీకరిస్తున్నాము. పవిత్ర జీవితాలలో పవిత్ర దేవుణ్ణి ప్రతిబింబించేలా పిలుస్తాము, ప్రజలు, పరిస్థితులు, వ్యవస్థలు, దేశాలకు ఉద్దేశ్యం మరియు ఆచరణలో న్యాయం తీసుకువస్తాము. మేము అన్ని బాధలను అంతం చేయకపోవచ్చు, క్రీస్తు శరీరముగా, అన్ని విషయాలను పునరుద్ధరించే విమోచన సంస్థ విధానాన్ని నయం చేయడంలో దేవుని పవిత్రతను తీసుకురావాలని మేము ఒత్తిడి చేయబద్ధాము.

7. సహకార నెట్‌వర్క్‌గా మనం లోతుగా ఆలోచించాలి, సమగ్రంగా పని చేయాలి, స్థానికంగానూ, ప్రపంచవ్యాప్తంగా నిమగ్నమవ్వాలని మేము ధృవీకరిస్తున్నాము. సంక్లిష్ట సమస్యలు ఆధునిక బానిసత్వాన్ని నడిపిస్తాయి. అందువల్ల, బహుళ పరిష్కారాలు చేపట్టాలి. క్రైస్తవ సమాజంలో మనం ఎవరు అనే దాని నుండి సహజంగానే మనం చేసే పనుల్లోకి ప్రవహిస్తుంది.

కాబట్టి మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము:

1. కరుణతో పనిచేయడానికీ, అణచివేత వ్యవస్థలను ప్రవచనాత్మకంగా సవాలు చేయడానికి మా వెస్లియన్–పవిత్రత గుర్తింపుకు అనుగుణంగా వ్యక్తులుగానూ, సంస్థలుగానూ కలిసి పని చెయ్యడం, విడిగా పని చెయ్యడం.
2. సహకరించడం, ప్రోత్సహించడం, వనరులు సమకూర్చడం, ప్రణాళిక చెయ్యడం, సమర్థవంతమైనా, జ్ఞానయుక్తమైనా, నిలిచియుండే చర్యలో పాల్గొనడం.
3. ఆరాధించే సమాజంగా శ్రమించడం, ప్రభువైన క్రీస్తు కేంద్రంగా, నిరీక్షణా కదలికగా పరిశుద్ధాత్మ శక్తితో నింపబడడం
4. లోతుగా ఆలోచించడం, నిరీక్షణతో ప్రార్థించడం, ధైర్యంగా వ్యవహరించడం.

దీని కోసం దేవుని పాలన “పరలోకంలో ఉన్నట్టు భూమిమీదకు వచ్చేంత వరకూ” మేము జీవిస్తాము, శ్రమిస్తాము. (2017)

**921. బాలలు, యువత విలువ.** ప్రతి క్రైస్తవుడూ “తమకోసం మాట్లాడలేని వారి కోసం, నిరాశ్రయులందరి హక్కుల కోసం మాట్లాడాలని” (సామెతలు 31:8) బైబిలు ఆజ్ఞాపిస్తుంది. షెమా (ద్వితీయోపదేశకాండము 6:4–7; 11:19) వచన భాగం మన పిల్లలకు దేవుని కృపను తెలియజేయమని హెచ్చరిక ఇస్తుంది. కీర్తన 78:4 వచనం ఇలా ప్రకటిస్తుంది, “యెహోవా స్తోత్రార్హక్రియలను ఆయన బలమును ఆయన చేసిన ఆశ్చర్యకార్యములను దాచకుండ వాటిని వారి పిల్లలకు మేము చెప్పెదము.” ప్రభువైన యేసు దీనిని లూకా 18:16 లో ధృవీకరిస్తున్నాడు, “అయితే యేసు వారిని తనయొద్దకు పిలిచి చిన్న బిడ్డలను ఆటంకపరచక వారిని నాయొద్దకు రానియ్యుడి, దేవుని రాజ్యము ఈలాటివారిది.”

బైబిలు దృక్పథానికి ప్రతిస్పందనగా, బాలలు దేవునికి ప్రాముఖ్యమనీ, ఆయన రాజ్యానికి ప్రాధాన్యత గలవారనీ చర్చ్ ఆఫ్ ద నజరేన్ గుర్తిస్తుంది. బాలలందరినీ లక్ష్యం చెయ్యాలనీ దేవుడు మనలను నడిపిస్తున్నాడనీ మేము విశ్వసిస్తున్నాము. ప్రేమించడానికీ, పోషించడానికీ, సంరక్షించడానికీ, సమర్థించడానికీ, మార్గనిర్దేశం చేయడానికీ, వారి కోసం వాదించడానికి దేవుడు మనలను నడిపిస్తున్నాడు. బాలలకు రక్షణ జీవితం, కృపలో ఎదగడం పరిచయం చెయ్యడం దేవుని ప్రణాళిక. రక్షణ,

పవిత్రత, శిష్యత్వం సాధ్యం అవుతాయి, బాలల జీవితాలకు అవి అత్యవసరం. బాలలు ముగింపుకు సాధనం కాదు కాని వారు ప్రభువైన క్రీస్తు శరీరంలో పూర్తిగా పాల్గొనేవారని మేము గుర్తించాము. బాలలు శిక్షణలో శిష్యులు, వేచి ఉన్న శిష్యులు కాదు. అందువల్ల, ప్రతి స్థానిక సంఘం లోని బాలలకూ, వారి కుటుంబాలకూ పరిపూర్ణమైనదీ, మార్పును కలిగించేదీ అయిన పరిచర్య ప్రాధాన్యత అయ్యింది. ఇది ఈ విధంగా స్పష్టం అవుతుంది:

- పూర్తి చిన్నబిడ్డకు సమర్థవంతమైన, సాధికారిక పరిచర్యలను అందించడం – శారీరకంగానూ, మానసికంగానూ, భావోద్రేకంగానూ, సామాజికంగానూ, ఆధ్యాత్మికంగానూ ఉండే పరిచర్యలు
- బాలలను ప్రభావితం చేసే ప్రస్తుత సామాజిక న్యాయం సమస్యలపై క్రైస్తవ స్థానాలను వ్యక్తీకరించడం
- విశ్వాస సమాజం పరిచర్యకూ, ఉద్దేశం కేంద్రానికీ బాలలను సంబంధ పరచడం
- బాలలను శిష్యులనుగా తయారు చెయ్యడం, వారు ఇతరులను శిష్యులుగా తయారు చెయ్యడం
- తమ బాలల ఆత్మీయ నిర్మాణాన్ని పోషించడానికి తల్లిదండ్రులను సంసిద్ధులుగా చెయ్యడం.

సంఘం విద్యాసంస్థలు (బైబిల్ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, సెమినరీలు) విద్యార్థులను నాయకత్వం కోసం సిద్ధం చేస్తున్నందున, బాలల విలువను తెలియజేసే ఉద్దేశాన్నీ, దర్శనాన్నీ కొనసాగించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయి. వాక్యానుసారంగానూ, వేదాంతపర అక్షరాస్యత పరంగానూ బాలల తరువాతి తరాన్నీ, యువజనులనూ లేవనెత్తడానికీ, సౌవార్తీకరణలో, శిష్యత్వంలో, సమాజాలను మార్పుచేయ్యడంలో యెరిగిన సవాళ్లు, కనిపించని సవాళ్ళను ఎదుర్కోడానికీ అవి స్థానిక సంఘాలతోనూ, కుటుంబాలతోనూ కలుస్తాయి. బాలలు, యవనస్తులు ప్రేమించబడేలా, విలువను పొందేలా అంతర తరం విశ్వాస సమాజాన్ని చర్చ్ ఆఫ్ ద నజరేన్ ముందుగా ఎదురుచూస్తుంది. అక్కడ వారికి పరిచర్య దొరుకుతుంది, అనేక రకాల మార్గాలూ, విధానాల ద్వారా సంఘ కుటుంబంలో చేర్చబడతారు, ఇతరుల వయస్సు, వృద్ధి సామర్థ్యాలు, ఆత్మీయ వరాలతో స్థిరమైన విధానాలో పరిచర్య చెయ్యడానికి వారికి అవకాశాలు ఉన్నాయి. (2009)

**922. యుద్ధం, సైన్య సేవ**. ఆదర్శవంతమైన ప్రపంచ పరిస్థితి అంటే శాంతి అనీ, ప్రపంచంలోని దేశాలు శాంతిగా ఉంచడంలోనూ, దానిలోని వ్యవస్థలన్నీ శాంతి సందేశాన్ని ప్రచురించడంలో అటువంటి విధానాలను వెదికేందుకు క్రైస్తవ సంఘం దాని ప్రభావాన్ని వినియోగించవలసిన పూర్తి బాధ్యత కలిగియున్నదని చర్చ్ ఆఫ్ ద నజరేన్ విశ్వసిస్తుంది. అయితే ఈ క్రైస్తవ ఆదర్శాలకు వ్యతిరేకంగా ఉన్న దుష్ట శక్తులు, తత్వాలు చురుకుగా సంఘర్షణ పూరితంగా ఉన్న ప్రపంచంలో మనం నివసిస్తున్నామని మేము జీవిస్తున్నాము, అటువంటి అంతర్జాతీయ అత్యవసరాలు తలెత్తుతున్నాయని, ఒక దేశం దాని ఆదర్శాలు, దాని స్వేచ్ఛ, రక్షణ కోసం యుద్ధాన్ని ఆశ్రయించాల్సిన అవసరం ఉంది అని మేము గ్రహించాము.

ఈ విధంగా శాంతి కోసం కట్టుబడి ఉన్నప్పటికీ, క్రైస్తవుని అత్యున్నత విధేయత దేవునికే ఇవ్వవలసి ఉన్నాడని చర్చ్ ఆఫ్ ద నజరేన్ గుర్తిస్తుంది, అందువల్ల యుద్ధం విషయంలో సైనిక సేవలో పాల్గొనడానికి సంబంధించి దాని సభ్యుల మనస్సాక్షిని బంధించడానికి ఇది ప్రయత్నించదు. ఒక పౌరుడిగా వ్యక్తిగత క్రైస్తవుడు క్రైస్తవ విశ్వాసం, క్రైస్తవ జీవన విధానానికి అనుగుణమైన అన్ని విధాలలో తన సొంత దేశానికి సేవ చేయటానికి కట్టుబడి ఉంటాడని చర్చ్ ఆఫ్ ద నజరేన్ నమ్ముతుంది.

క్రైస్తవ బోధన పెరుగుదల, భూమి మీద శాంతి ఉండడం కోసం క్రైస్తవ కోరికగా కొన్ని రకాల సైనిక సేవలకు మనస్సాక్షికి అభ్యంతరం ఉన్న మా సభ్యత్వ వ్యక్తులలో కూడా ఉన్నారని మేము గుర్తించాము. అందువల్ల చర్చ్ ఆఫ్ ద నజరేన్ తన సభ్యులలో మనస్సాక్షి సంబంధ అభ్యంతరాలు ఉన్నవారికి యుద్ధం చెయ్యని మత సంస్థల సభ్యులకు వలే సైనిక సేవకు సంబంధించిన మినహాయింపులు, పరిగణనలు ఉంటాయని చెపుతుంది.

చర్చ్ ఆఫ్ ద నజరేన్, దాని ప్రధాన కార్యదర్శి ద్వారా, ఒక రిజిష్టరును ఏర్పాటు చేయాలి, దానిలో చర్చ్ ఆఫ్ ద నజరేన్ సభ్యులని రుజువులను అందించే వ్యక్తులు మనస్సాక్షి వ్యతిరేకులుగా తమ నమ్మకాలను నమోదు చేయవచ్చు. (2017)

**923. సృష్టి**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ సృష్టి విషయంలో బైబిల్ వృత్తాంతాన్ని విశ్వసిస్తుంది ("ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృష్టించెను" – ఆదికాండము 1:1). సృష్టి స్వభావానికి సంబంధించిన శాస్త్రీయ వివరణకు మేము సిద్ధంగా ఉన్నాము, అయితే సృష్టి మూలాన్ని వ్యతిరేకించే వివరణనూ, దేవుడు సృష్టికర్తగా తిరస్కరించే మానవజాతి వ్యాఖ్యానాన్ని వ్యతిరేకిస్తున్నాము. (హెబ్రీయులు 11:3). (1, 5.1, 7) (2017)

**924. సృష్టి పట్ల శ్రద్ధ**. దేవుని సృష్టి పట్ల లోతైన ప్రశంసతో, ఆయన కార్యాన్ని పరిరక్షించడంలో సహాయపడే గృహనిర్వాహకత్వ లక్షణాలను కనుపరచడానికి మేము ప్రయాసపడాలని మేము విశ్వసిస్తున్నాము. మన పరిసరాల సమగ్రతను నిలబెట్టుకోవడంలో మాకు భాగం ఉందని గుర్తించి, అలా చేసే వ్యక్తిగత, సామూహిక బాధ్యతలను మేము అంగీకరిస్తాము. (2009)

(ఆదికాండము 2:15, కీర్తనలు 8:3-9; 19:1-4; 148)

**925. పరిశుద్ధాత్మతో బాప్తిస్మం సాక్ష్యం**. పరిశుద్ధాత్మ హృదయంలో ఉంది నివసించడం ద్వారా నూతన జన్మకూ, తదుపరి హృదయ ప్రక్షాళన కార్యానికీ, సంపూర్ణ పరిశుద్ధతకూ పరిశుద్ధాత్మ సాక్ష్యం ఇస్తాడని చర్చ్ ఆఫ్ ద నజరేన్ విశ్వసిస్తుంది. సంపూర్ణ పరిశుద్ధత లేక పరిశుద్ధాత్మ నింపుదలకు వాక్యానుసార రుజువు అపొస్తలుల కార్యములు 15:8-9 లో చెప్పినట్లుగా "మరియు హృద యములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్టుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి, వారినిగూర్చి సాక్ష్య మిచ్చెను. వారి హృదయములను విశ్వాసమువలన పవిత్ర పరచి మనకును వారికిని ఏ భేదమైనను కనుపరచలేదు," విశ్వాసం ద్వారా ఆదిమ పాపం నుండి హృదయాన్ని శుద్ధి చెయ్యడం అని మేము ధృవీకరిస్తున్నాము. ఈ ప్రక్షాళన పవిత్ర జీవితంలో ఆత్మ ఫలం ద్వారా వ్యక్తమవుతుంది. " అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయా ళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహము.ఇట్టివాటికి విరోధమైన నియమమేదియులేదు. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛల తోను దురాశలతోను సిలువవేసి యున్నారు." (గలతీయులు 5:22-24).

ఒక ప్రత్యేకమైన లేదా ఏదైనా ఆరోపించిన భౌతిక సాక్ష్యం, లేదా "ప్రార్థన భాష" కూడా ఆత్మతో బాప్తిస్మం సాక్ష్యం అని ధృవీకరించడం వాక్యానుసార, చారిత్రాత్మక సంఘ స్థానానికి విరుద్ధం. (2009)

**926. అశ్లీల సాహిత్యం**. అశ్లీలత అనేది సమాజంలోని నైతికతను దెబ్బతీసే దుష్టత్వం. మానవజాతి గౌరవాన్ని దిగజార్చే, ముద్రించిన, దృశ్యమాన పదార్థాలు, వివాహం పవిత్రత, లైంగికత్వం సంపూర్ణత విషయంలో లేఖనాత్మక దృక్పథానికి విరుద్ధం.

మేము దేవుని స్వరూపంలో సృష్టించబడ్డామనీ, అశ్లీలత దిగజారుస్తుంది, స్వార్థపూరిత అవసరాలకు వినియోగిస్తుంది, పురుషులు, స్త్రీలు, బాలలను

దుర్వినియోగానికి గురిచేస్తుంది, అశ్లీల పరిశ్రమ దురాశతో ప్రేరేపించబడింది, కుటుంబ జీవితానికి ఇది శత్రువు, హింస వలన నేరాలకు దారితీసింది, మనస్సులను విషతుల్యం చేస్తుంది, మరియు శరీరాన్ని అపవిత్రం చేస్తుంది అని మేము విశ్వసిస్తున్నాము.

దేవుడిని సృష్టికర్తగానూ, విమోచకుడిగా ఘనపరచడానికీ గౌరవించటానికి, అశ్లీలతకు ప్రతివిధ చట్టబద్ధమైన మార్గాల ద్వారా చురుకైన వ్యతిరేకతను మేము బతిమాలుతున్నాము, ఈ దుష్టత్వంలో పాల్గొన్నవారిని క్రీస్తు కోసం చేరుకోవడానికి సానుకూల ప్రయత్నాలు చేయమని మేము కోరుతున్నాము. (2009)

**927. దుస్తులలో క్రైస్తవ నిరాడంబరత** బహిరంగ ప్రదేశాల్లో దుస్తుల పట్ల పెరుగుతున్న నిర్లజ్జతను గుర్తిస్తూ, క్రైస్తవ నిరాడంబరత అనేది పవిత్రత వ్యక్తీకరణ అని మన ప్రజలకు జ్ఞాపకం చేస్తున్నాము, బహిరంగంగా అన్ని సమయాలలో క్రైస్తవ నిరాడంబరత ఆచరించాలని బతిమాలుతున్నాము. (2017)

**928. ఆరోగ్యవంతంగా ఉండడం**. పరిశుద్ధాత్మ పరివర్తన శక్తి ద్వారా సమతుల్యత, ఆరోగ్యం, పరిపూర్ణంగా ఉండడానికి విశ్వాసులందరిని దేవుని వాక్యం పిలుస్తుంది. తిండిపోతుతనం అనేది శరీరం, సమాజం, ఆధ్యాత్మిక జీవితానికి హాని కలిగించడానికి అది దహించి వేసే హానికర పద్ధతి. జన్యుశాస్త్రం, సాంస్కృతిక పరిమితులు లేదా శారీరిక పరిమితుల కారణంగా ఊబకాయం తలెత్తవచ్చు, మరోవైపు, తిండిపోతుతనం దేవుని మంచి సృష్టిని వినియోగించే జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. ఆహారం, వనరులు, వ్యక్తులకూ, సమాజానికి హాని కలిగించే సంబంధాలు. క్రైస్తవ గృహనిర్వాహకత్వ అభ్యాసం పరిశుద్ధాత్మ ఆలయంగా మన శరీరాలను ఆరోగ్యంగానూ, దృఢత్వంతో కొనసాగించాలని పిలుపునిస్తుంది. దేవుడు అనుగ్రహించే సంబంధాలూ, వనరులతో మితమైన జీవితాన్ని జీవించాలని కోరుతుంది. (2009)

(సామెతలు 23:19–21; మత్తయి 11:19; 23:25; 1 కొరింథీయులు 9:27; గలతీయులు 5:23; ఫిలిప్పీయులకు 3:19; తీతు 1:8; 2:12; హెబ్రీయులు 12:16; 2 పేతురు 1:6)

**929. మాదక ద్రవ్యాల దుర్వినియోగం**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ మాదకద్రవ్య దుర్వినియోగాన్ని సామాజిక ప్రాణాంతకతగా తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. సంఘ

సభ్యులు తమ క్రైస్తవ అనుభవం, పవిత్ర జీవితంతో చురుకైన, ఎక్కువగా కనిపించే పాత్ర పోషించాలనీ, మాదకద్రవ్య దుర్వినియోగానికి సంబంధించిన విద్య, పునరావాసంలో పాల్గొనాలని, వాటి విషయంలో పొందికలేమిని ప్రోత్సహిస్తున్నాము. (2013)

**930. మద్యపానం అసాంఘీరించబడడం**. చర్చ్ ఆఫ్ ద నజరేన్ మద్యపాన వినియోగాన్ని అసాంఘీకరించడాన్ని బహిరంగంగా బలపరుస్తుంది. "మద్యపాన సంస్కృతి" విషయంలో సామాజిక ఆమోదయోగ్యత ప్రకటనలు, మాధ్యమ ప్రచారాలను ఎదుర్కోవటానికి పౌర, కార్మిక, వ్యాపారం, వృత్తిపరమైన, సామాజిక, స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలు ఇటువంటి అసాంఘీకరించే కార్యకలాపంలో సహాయం చేయమని వారిని మేము ప్రోత్సహిస్తున్నాము. (2013)

**931. పొగాకు వినియోగం, ప్రచారం**. ఆరోగ్య విషయంలో ప్రమాదంగానూ, సామాజిక దుర్మార్గంగా ఉన్న పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా మాట్లాడటం కొనసాగించాలని చర్చ్ ఆఫ్ ద నజరేన్ తన ప్రజలను బతిమాలుతుంది. మన చారిత్రాత్మక దృక్పథం దేవుని వాక్యంపై ఆధారపడింది, ఇక్కడ మన దేహాలను పరిశుద్ధాత్మకు ఆలయాలుగా కొనసాగించాలని మనం హెచ్చరించబడుతున్నాము. (1 కొరింథీయులు 3:16–17; 6:19–20).

పొగాకును అన్ని రకాలుగా ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తున్న మా వైఖరికి వైద్య ఆధారాలు, ప్రపంచవ్యాప్తంగా అనేక సామాజిక, ప్రభుత్వ, ఆరోగ్య సంస్థలచే నమోదు చేయబడిన సమాచారం బలంగా మద్దతు ఇస్తున్నాయి. అది ఒక పెద్ద ఆరోగ్య ప్రమాదమని వారు చూపించారు. దాని వినియోగం తీవ్రమైన, శాశ్వతమైన సాధారణ శారీరక శరీరధర్మ శాస్త్రంలో మార్పులను కలిగిస్తుందని నిశ్చయంగా చూపించారు.

పొగాకు ప్రకటనల కోసం ఖర్చు చేసే మిలియన్ డాలర్లు, దాని జంట దుష్టత్వం, మద్యపానీయం ద్వారా మన యువత బాగా ప్రభావితమయ్యారని మేము గుర్తించాము. పత్రికలలో, బిల్ బోర్డులలోనూ, రేడియో, టెలివిజన్, ఇతర మాధ్యమాలలో పొగాకు, మద్య పానీయాలు, ఆల్కహాల్ మొదలైనవాటి విషయం అన్ని ప్రకటనలపై నిషేధాన్ని మేము ఆమోదిస్తున్నాము. (2013)

**932. హెచ్ఐవి / ఎయిడ్స్ (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ / అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సిండ్రోమ్)**. 1981 నుండి, మన ప్రపంచం హెచ్ఐవి /

ఎయిడ్స్ (HIV / AIDS) అని పిలువబడే అత్యంత వినాశకరమైన వ్యాధిని ఎదుర్కొంటూ ఉంది. హెచ్ఐవి / ఎయిడ్స్ (HIV / AIDS) బాధితుల లోతైన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, క్రైస్తవ కరుణ హెచ్ఐవి / ఎయిడ్స్ (HIV / AIDS) గురించి ఖచ్చితంగా తెలియజేయడానికి మనల్ని ప్రేరేపిస్తుంది. ప్రపంచంలోని ఏ దేశమైనా ఈ బాధితుల పట్ల ఆయనకున్న ప్రేమను, ఆందోళనను తెలియజేయడానికి క్రీస్తు మనకు ఒక మార్గాన్ని తెలియజేస్తాడు. (2013)

**933. సోషల్ మీడియా వాడకం.** మొట్టమొదట, మేము పంచుకునే సమాచారం గౌరవప్రదంగా ఉండాలి. అంతర వ్యక్తిత్వ సంబంధాలన్నిటి మాదిరిగానే, మన సామాజిక మాధ్యమంలోని సమాచారం కూడా మనం ప్రయాస పడుతున్న పవిత్ర హృదయ ప్రతిబింబంగా ఉండాలని మేము నమ్ముతున్నాము. సంఘ అధికారులు, సాధారణ, సామాజిక మాధ్యమాలలో వారి కార్యకలాపాలు క్రీస్తు స్వారూప్యాన్ని, సంఘ రూపాన్నీ ఏ విధంగా ప్రభావితం చేస్తాయో, వారి సమాజాల మధ్య సౌవార్తీకరణను ఏవిధంగా ప్రభావితం చేస్తాయో గమనం కలిగి యుండాలి. మన కార్యకలాపాలు జీవితాన్ని ఇచ్చేవిగానూ, ధృవీకరించేవిగానూ ఉండాలి, వ్యక్తులందరినీ ఉద్ధరించడానికి ప్రయత్నించాలి. (2017)

(సామెతలు 15:4, 15:28, 16:24; ప్రసంగి 5:2–4; మత్తయి 15:11; గలతీయులు 5:13–15; ఎఫెసీయులు 4:29; కొలొస్సయులు 4:62; 2 తిమోతి 2:16; యాకోబు 3:1–13)

## ఖాళీగా ఉన్న పారాగ్రాఫుల అనుబంధం

36–99, 160–199, 247–299, 308–313, 347–399, 404–499,541–599, 617–699, 710–799, 800–809, 821–899, 934–999